శ్రీరస్తు

శ్రీమద్రామాయణాంతర్గత

బాలకాండము.

చదలువాడ సుందరరామశాస్త్రులుగారి

ఆంధ్ర తాత్పర్యసహితము

V.R.N... LIBRARY
Acc No

294.5922
SUN

చెన్నపురి:

...స్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

All Rights Reserved] *[Price Rs. 6-50 n].*

CI

శ్రీమద్రామాయణాంతర్గత

బాలకాండము.

శ్రీ చదలువాడ సుందరరామశాస్త్రులుగారి

ఆంధ్రతాత్పర్యసహితము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N00012

V.R.N. MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. DL-12

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే బ్రకటితము.

1963

All Rights Reserved.

296.5922
SUN

PRINTED BY
V. VENKATESWARA SASTRULU TRUST
FOR V. RAMASWAMY SASTRULU & SONS,
AT THEIR 'VAVILLA' PRESS
MADRAS–1963.

A0UA104B107

శ్రీరస్తు

శ్రీరామాయణవైభవమ్

శ్రీరామప్రాతిపదిక మవశేనాపి సంగృణన్,
ముక్తిం ప్రాప్నోతి మనుజః కిం పున ర్బుద్ధిపూర్వకమ్. ౧
రాశబ్దోచ్చారణాదేవ పాతకా దేహపఞ్జరాత్,
నిర్యాన్త్యాయాన్తి పాపాని మవర్ణాదర్శనాత్పునః. ౨
రాశబ్దోచ్చారణే జాతే వక్త్రాత్పాపం విగచ్ఛతి,
మకారశ్రవణే జాతే భస్మీభావం గమిష్యతి. ౩
రామేతి రామచంద్రేతి రామభద్రేతి వా మనుమ్,
యావజ్జీవం జపన్మర్త్యో జీవన్ముక్తో న సంశయః. ౪
రామాయణస్య మాహాత్మ్యం వక్తుం వర్షశతైరపి,
అశక్యం విస్తరా ద్వక్తుం సంక్షేపా ద్వచ్మి సాంప్రతమ్. ౫
గామాయణస్య వాక్యం వా పాదం వా పదమేవ వా,
భుక్త్యన్తేతు ప్రయుంజానో బ్రహ్మభూయాయ కల్పతే. ౬
ఇత్యుమాసంహితాయాం శ్రీరామాయణవైభవం

సమాప్తమ్.

శ్రీరస్తు

బాలకాణ్డస్థ శ్లోకసర్గాదీనాం పారాయణ శ్రవణాదిఫలమ్.

ఉమాసంహితాయామ్.

'తపస్స్వాధ్యాయ నిరత' మితి శ్లోకస్య వై శ్రుతేః,
తపసాం సిద్ధి మాప్నోతి స్వాధ్యాయస్య చ మానవః. ౧
శ్రుత్వా సంక్షేపకం కావ్యం ప్రత్యహం శ్రావయేత వా,
పఠేద్వా ప్రత్యహం మర్త్యో బ్రహ్మభూయాయ కల్పతే. ౨
'పఠన్ద్విజ' ఇతి ప్రోక్త శ్లోకస్య పఠనా త్సదా,
సర్వజ్ఞత్వ మవాప్నోతి నాత్ర కార్యా విచారణా. ౩
'మానిషాద ప్రతిష్ఠాం త్వ'మితిశ్లోకస్య వైశ్రుతేః,
వాగ్మినాం ప్రవరో మర్త్యో లోకే భూత్వా చరిష్యతి. ౪

బ్రహ్మాండపురాణే.

తస్మాదిదం బాలకానాం పాఠ్యమాదరతః పురః,
కృత్స్నశాస్త్రేషు నిపుణో భవిష్యతి న సంశయః. ౫
వక్తా సభాసు సర్వత్ర భవిష్యతి చ వల్లభః,
అయోధ్యావర్ణనం శ్రుత్వా ముచ్యేత సకలాఘతః. ౬

మహాభూతసముత్థానం యే శృణ్వంతి మహీతలే,
తేషాం భూతాదిసంభూతా నాస్తి పీడా కదాచన. ౭
నృపాంగనానాం రాజ్ఞా తు పాయసస్య ప్రభేదనమ్,
శృణోతి యా స్త్రీ పుత్రం సా లభతే నచిరాదిహ. ౮
రామాదీనాం చతుర్ణాం తు ప్రసూతిం యశ్శృణోతిహి,
సపుత్రపౌత్రై స్సంయుక్త స్థిత్వా రామపదం వ్రజేత్. ౯
ఋషేః పూజాం సమాకర్ణ్య ఋణాన్ముక్తో భవేన్నరః,
తాటకాఖ్యానమాకర్ణ్య పాపం తరతి మానవః. ౧౦
తాటకావధ మాకర్ణ్య హ్యవిద్యానాశమాప్నుయాత్,
'సహత్వా రాక్షసా న్సర్వా'నితిశ్లోకాదివర్తినః. ౧౧
శ్రవణేన సకారస్య దూరతో యాతి పాతకమ్,
శైలేంద్రో హిమవాన్నామ ధాతూనా మాకరోమహాన్. ౧౨
ఇత్యుపక్రమ్య గంగాయా వైభవస్య శ్రుతేర్నరః,
విముక్తభవబంధస్తు గంగాసాయుజ్య మాప్నుయాత్. ౧౩
సగరస్యాశ్వమేధస్య శ్రుత్వా విధి మనుత్తమం,
బ్రహ్మహత్యాదిపాపేభ్యో ముక్తా స్స్యుశ్శ్రద్ధయా నరాః. ౧౪
సగత్వా నగరం రాజా ఇత్యుపక్రమ్య శృణ్వతః,
పితర స్స్వర్గ మాయాంతి నిరయస్థా అనూదకాః. ౧౫
శ్రుత్వా రుద్రస్య చరితం రుద్రలోకం గమిష్యతి,
కుమారసంభవం భక్త్యా యశ్శృణోతి నరోత్తమః. ౧౬
భక్తశ్చ యః కార్తికేయే కాకుత్థ్స భువి మానవః,

ఆయుష్మా న్పుత్రపౌత్రైశ్చస్కాందసాలోక్యతాం వ్రజేత్. ౧౭
శాపముక్తిశ్చ భార్యాయాశ్శ్రితా చేద్గౌతమస్యహ,
నరగి పాపాద్విముచ్యేత నారీవా వ్యభిచారణాత్. ౧౮
‘ఇమౌకుమారా’విత్యాది జనకేన సుభాషితమ్,
హారేస్త్సవం సమాకర్ణ్య ముచ్యతే సర్వబంధనాత్. ౧౯
‘విశ్వామిత్రస్తుధర్మాత్మే’ త్యత్రాద్యక్షరసంశ్రవాత్,
నష్టపాపో విదోషస్సన్సోమలోకే మహీయతే. ౨౦
‘ప్రపామధ్యే’త్యుపక్రమ్య జానక్యా మంగళోత్సవమ్,
శ్రుత్వావివాహసమయే భర్తాదీర్ఘాయురాప్నుయాత్. ౨౧
‘రామ దాశరథే వీర వీర్యంతే శ్రూయతేఽద్భుతమ్,’
ఇత్యాదిశ్రవణా త్పుంసాం బ్రహ్మతేజోఽభివర్ధతే. ౨౨
కాణ్డాన్తం శ్రావయేద్వాపి శృణుయాద్వా నరర్షభః,
ఉపేత్య భార్యాం హృద్యాం చ రమతే ప్రీతిపూర్వకమ్. ౨౩

ఇతి శ్రీబాలకాణ్డఫలశ్రుతి స్సమాప్తా.

శ్రీ ర స్తు

ఆంజనేయస్తోత్రమ్.

శృణు దేవి ప్రవక్ష్యామి స్తోత్రం సర్వభయాపహమ్,
సర్వకామప్రదం నృణాం హనూమత్ స్తోత్ర ముత్తమమ్. ౧
తప్తకాంచనసఙ్కాశం నానారత్నవిభూషితమ్,
ఉద్యద్బాలార్కవదనం త్రినేత్రం కుణ్డలోజ్జ్వలమ్. ౨
మౌఞ్జీకౌపీనసంయుక్తం హేమయజ్ఞోపవీతినమ్,
పిఙ్గళాక్షం మహాకాయం టఙ్కశైలేన్ద్రధారిణమ్. ౩
శిఖానిక్షిప్తవాలాగ్రం మేరుశైలాగ్రసంస్థితమ్,
మూర్తిత్రయాత్మకం పీనం మహావీరం మహాహనుమ్. ౪
హనూమన్తం వాయుపుత్రం నమామి బ్రహ్మచారిణమ్,
త్రిమూర్త్యాత్మకమాత్మస్థం జపాకుసుమసన్నిభమ్. ౫
నానాభూషణసంయుక్త మాఞ్జనేయం నమామ్యహమ్,
పఞ్చాక్షరస్థితం దేవం నీలనీరదసన్నిభమ్. ౬
పూజితం సర్వదేవైశ్చ రాక్షసాన్తం నమామ్యహమ్,
అచలద్యుతిసఙ్కాశం సర్వాలఙ్కారభూషితమ్. ౭
షడక్షరస్థితం దేవం నమామి కపినాయకమ్,
తప్తస్వర్ణమయం దేవం హరిద్రాభం సురార్చితమ్. ౮
సున్దరం. సాబ్జనయనం త్రినేత్రం తం నమామ్యహమ్,

అష్టాక్షరాధిపం దేవం హీరవర్ణసముజ్జ్వలమ్. ౯
నమామి జనతావంద్యం లఙ్కాప్రాసాదభంజనమ్,
అతసీపుష్పసఙ్కాశం దశవర్ణాత్మకం విభుమ్. ౧౦
జటాధరం చతుర్బాహుం నమామి కపినాయకమ్,
ద్వాదశాక్షరమన్త్రస్య నాయకం కున్తధారిణమ్. ౧౧
అఙ్కుశఞ్చ దధానఞ్చ కపివీరం నమామ్యహమ్,
త్రయోదశాక్షరయుతం సీతాదుఃఖనివారణమ్. ౧౨
పీతవర్ణం లసత్కాయం భజే సుగ్రీవమన్త్రిణమ్,
మాలామన్త్రాత్మకం దేవం చిత్రవర్ణం చతుర్భుజమ్. ౧౩
పాశాఙ్కుశాభయకరం ధృతటఙ్కం నమామ్యహమ్,
సురాసురగణైస్సర్వైస్సంస్తుతం ప్రణమామ్యహమ్. ౧౪
ఏవం ధ్యాయేన్నరో నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే,
ప్రయాతి చిన్తితం కార్యం శీఘ్రమేవ నసంశయః. ౧౫
అష్టమ్యాం వా చతుర్దశ్యాం మర్కవారే విశేషతః,
సన్ధ్యాపూజాం ప్రకుర్వీత ద్వాదశ్యాఞ్చ విశేషతః. ౧౬
అర్కమూలేన కుర్వీత హనుమత్ప్రతిమాం సుధీః,
పూజయేత్తత్ర విద్వాంసో రక్తవస్త్రేణ వేష్టయేత్. ౧౭
బ్రాహ్మణాన్భోజయేత్పశ్చాత్తత్ప్రీత్యై సర్వకామదామ్,
యఃకరోతి నరో భక్త్యా పూజాం హనుమతస్సుధీః. ౧౮
న శస్త్రభయ మాప్నోతి భయం వాప్యన్తరిక్షజమ్,
అక్షాది రాక్షసహరం దశకణ్ఠదర్ప
నిర్మూలనం రఘువరాంఘ్రిసరోజభక్తమ్,

సీతాఽవిషహ్యఘనదుఃఖనివారకం తం
వాయోస్సుతం గిలితభాను మహం నమామి. ౧౯

మాం పశ్యపశ్య హనుమన్ నిజదృష్టిపాతైః
మాం రక్ష రక్ష పరితో రిపుదుఃఖపుంజాత్,
వశ్యాం కురు త్రిజగతీం వసుధాధిపానామ్
మే దేహి దేహి మహతీం వసుధాం శ్రియం చ. ౨౦
ఆపద్భ్యో రక్ష సర్వత్ర ఆంజనేయ నమోఽస్తుతే,
బన్ధనం ఛ్ఛేదయాజస్రం కపివీర నమోఽస్తుతే, ౨౧
దుష్టరోగాన్ హన హన రామదూత నమోఽస్తుతే,
ఉచ్చాటయ రిపూ న్సర్వా న్మోహనం కురు భూభుజామ్. ౨౨
విద్వేషిణో మారయ త్వం త్రిమూర్త్యాత్మక సర్వదా,
సఞ్జీవపర్వతోద్ధార మనోదుఃఖం నివారయ. ౨3
ఘోరానుపద్రవాన్ సర్వాన్ నాశయాక్షాసురాన్తక,
ఏవం స్తుత్వా హనూమన్తం నర శ్శ్రద్ధాసమన్వితః. ౨౪
పుత్రపౌత్రాదిసహితో సర్వసౌఖ్య మవాప్నుయాత్.

ఇత్యుమాసంహితాయాం ఆంజనేయస్తోత్రమ్
సమ్పూర్ణమ్.

శ్రీ ర స్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీమద్రామాయణ పారాయణక్రమః.

సద్గురుసకాశాల్లబ్ధోపదేశో వక్ష్యమాణరీత్యా శ్రీరామాయణపారాయణం కుర్యాత్ - దేశకాలౌసంకీర్త్య—

అస్యశ్రీరామాయణమహామంత్రస్య, వాల్మీకిర్భగవాన్ ఋషిః; అనుష్టుప్ఛందః; శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేతశ్రీరామచంద్రోదేవతా; రాం బీజం; శ్రీం శక్తిః; మం కీలకం! మమ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్రప్రసాదసిద్ధ్యర్థేపారాయణజపేవినియోగః; రాం అంగుష్ఠాభ్యాన్నమః, రీం తర్జనీభ్యాంస్వాహా; రూం మధ్యమాభ్యాం వషట్! రైం అనామికాభ్యాం హుం; రౌం కనిష్ఠికాభ్యాం వౌషట్; రః కరతలకరపృష్ఠాభ్యాంఫట్, రాంహృదయాయనమః! రీం శిరసే స్వాహా! రూం శిఖాయై వషట్; రైం కవచాయ హుం! రౌం నేత్రత్రయాయ వౌషట్; రః అస్త్రాయ ఫట్! లోకత్రయేణ దిగ్బంధః.

ధ్యానమ్.

కాలాంభోధరకాంతికాంత మనిశం వీరసనాధ్యాసినం
ముద్రాం జ్ఞానమయీం దధాన మపరంహస్తాంబుజంజానుని,
సీతాంపార్శ్వగతాంసరోరుహకరాం విద్యున్నిభాం రాఘవం
పశ్యంతం మకుటాంగదాదివివిధాకల్పోజ్జ్వలాంగం భజే.

అథ మానసికపూజా.

లంపృథివ్యాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే గంధం సమర్ప యామి-హం ఆకాశాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే పుష్పం సమర్పయామి-యం వాయ్వాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే ధూపమాఘ్రాపయామి - రం అగ్న్యాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే దీపం దర్శయామి - వం అమృతాత్మనే శ్రీరామ చంద్రపరబ్రహ్మణే అమృతోపహారం సమర్పయామి - సం సర్వా త్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే సర్వోపచారపూజాస్సమర్ప యామి - ఇతిమానసికపూజా.

మూలమంత్రః.

ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథి ర్యది,
పౌరుషేచాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణిమ్,

ఇతి, యథాశక్తి జపిత్వా, శ్రీరామాయణపారాయణంకు ర్యాత్. అనంతరం, పునః, ధ్యానం, మానసికపూజాం, హృద యాదిన్యాసం చ కుర్యాత్ - లోకత్రయేణ దిగ్విమోకః.

గుహ్యాతిగుహ్యగోప్తాత్వం గృహాణాస్మత్కృతం జపమ్,
సిద్ధి ర్భవతు మేదేవ త్వత్ప్రసాదా ద్రఘూద్వహ.

ఇతి పారాయణం శ్రీరామచంద్రాయ సమర్పయేత్.

శ్రీరామచంద్రార్పణమస్తు.

దేవతా ప్రార్థనా.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయేనమః.

వాల్మీకి ప్రార్థనా.

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్.
వాల్మీకే ర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వ న్రామకథానాదం కో నయాతి పరాం గతిమ్.

ఆంజనేయ ప్రార్థనా.

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలా రత్నం వందేఽనిలాత్మజమ్.
మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి.

శ్రీరామాయణ ప్రశంసా.

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్సాక్షా ద్రామాయణాత్మనా.

శ్రీమద్బ్రహ్మాతదేవబీజ మమలం యస్యాఙ్కుర శ్ఛిన్మయః
కాండై స్సప్తభి రన్వితోఽతివితతో ఋష్యాలవాలోదితః,
పత్రై స్తత్వసహస్రకై స్సువిలసచ్ఛాఖాశతైః పంచభిః
స్వాత్మప్రాప్తిఫలప్రదో విజయతే రామాయణస్వస్తరుః.

యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్యక్పిబత్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై రత్యన్తసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమాన్విష్ణోః పదం శాశ్వతమ్.

వాల్మీకిగిరిసంభూతా రామాంభోనిధిసంగతా,
శ్రీమద్రామాయణీ గంగా పునాతు భువనత్రయమ్.

శ్రీ ర స్తు

శ్రీమద్రామాయణే, బాలకాండే

ప్రథమస్సర్గః.

మూలమ్.

తపస్స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్. ౧

కోన్వస్మింత్సాంప్రతం లోకే గుణవాన్కశ్చ వీర్యవాన్,
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః? ౨

చారిత్రేణ చ కో యుక్తస్సర్వభూతేషు కో హితః,
విద్వాన్కః కస్సమర్థశ్చ కశ్చైకప్రియదర్శనః? ౩

ఆత్మవాన్కో జితక్రోధో ద్యుతిమాన్కోఽనసూయకః,
కస్య బిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే? ౪

ఏత దిచ్ఛామ్యహం శ్రోతుం పరం కౌతూహలం హి మే,
మహర్షే త్వం సమర్థోఽసి జ్ఞాతు మేవంవిధం నరమ్. ౫

శ్రీ ర స్తు

శ్రీమద్రామాయణము, బాలకాండము

ప్ర థ మ స ర్గ ము.

(తా త్ప ర్య ము)

వాల్మీకిమహాముని తపోవిశేషముచేత నిష్కల్మషుఁడై, వేదాంత పరమార్థము దెలిసికొనఁగోరి, మహాశ్రోత్రియుఁడును, బ్రహ్మనిష్ఠాగ్రగణ్యుఁడు నగు నారదమహామునిని భక్తితో నిట్లని యడిగెను. ౧

ఇమ్మహీతలమ్మున, శ్లాఘ్యగుణములు గలవాఁడును, పరాక్రమవంతుఁడును, ధర్మమెఱిఁగినవాఁడును, ఉపకారము మఱవనివాఁడును, సత్యవాదియు, అచలసంకల్పుండు నెవ్వఁడు? ౨

పరంపరాగత మగు సదాచారసంపత్తితోఁ గూడియుండువాఁడును, సమస్తభూతములయెడఁ బ్రేమఁ బాటించువాఁడును, విద్వాంసుండును, నేరుపరియు, అభినవవిలసనంబుల దర్శనీయుండును ఎవ్వఁడు? 3

ధైర్యశాలియు, వశీకృతామర్షుఁడును, మనోహరకాంతిమంతుండును, అసూయారహితుండును, కోపము గలుగుచుండఁగ దేవతలనేని రణంబున భయంపడఁజేయువాఁడును ఎవ్వఁడు? ౪

మహర్షీ! నాకు ఏవంవిధగుణగణవిశిష్ట మహామానుషరూపవస్తువును విన మిక్కిలి యాశయగుచున్నది కదా. నీవు ఈలాటి నరు నెఱుంగ నేర్పరివి.

శ్రుత్వా చైతత్త్రిలోకజ్ఞో వాల్మీకి ర్నారదో వచః,
శ్రూయతామితి చా మంత్ర్య ప్రహృష్టో వాక్య మబ్రవీత్.

బహవో దుర్లభాశ్చైవ యేత్వయా కీర్తితాగుణాః,
మునేవక్ష్యామ్యహం బుద్ధ్వా తైర్యుక్తశ్శ్రూయతాన్నరః. ౭

ఇక్ష్వాకువంశప్రభవో రామో నామ జనై శ్శ్రుతః,
నియతాత్మామహావీర్యో ద్యుతిమా న్ధృతిమా న్వశీ. ౮

బుద్ధిమా న్నీతిమా న్వాగ్మీ శ్రీమాన్ శత్రు నిబర్హణః,
విపులాంసో మహాబాహుః కంబుగ్రీవో మహాహనుః. ౯

మహోరస్కో మహేష్వాసో గూఢజత్రు రరిందమః,
ఆజానుబాహు స్సుశిరా స్సులలాట స్సువిక్రమః. ౧౦

సమ స్సమవిభక్తాంగ స్స్నిగ్ధవర్ణః ప్రతాపవాన్,
పీనవక్షా విశాలాక్షో లక్ష్మీవాన్ శుభలక్షణః. ౧౧

లోకమున నన్నింటిని ఎఱింగియున్న నారదమహర్షి, వాల్మీకిమహామునియొక్క ప్రశ్నమును విని, 'ఇదిగో! వినవలసినది' అని వారి నభిముఖీకరించుకొని, 'ఈవాల్మీకి, సమస్తగుణసంపన్నుఁ డైన మనుష్యునిఁ దెలిసికొనఁ గోరెను. ఈగుణములు సార్వభౌమసామాన్యునియందు దొరకొనవు. సమస్త జగద్రక్షణార్థము మనుష్యరూపముతో నవతరించిన సాక్షాన్నారాయణమూర్తి, యొకఁడే యిట్టి గుణములు కలిగినవాఁడు కావున, భగవద్గుణకీర్తనము ఘటిల్లె నని సంతోషించి, ఇట్లని ప్రత్యుత్తరమును జెప్పెను. ౬

ఓవాల్మీకిమహామునీ ! నీ వడిగినగుణములు అనంతములు. సాధారణులయందు దొరకొనవు. అట్టిగుణములతోఁ గూడిన మహాపురుషుని నిశ్చయించి చెప్పెదను, సావధానముగా వినుము. ౭

ఇక్ష్వాకుమహారాజువంశమునఁ బుట్టిన రామచంద్రుఁడుగదా లోకులచేత నారాయణాపరావతారమూర్తి యని నిర్ణయింపఁబడినవాఁడు. నిశ్చితమగు స్వభావముగలవాఁడు. కొలదికిమించు శక్తికలవాఁడు. ప్రశస్తమగు ప్రకాశముకలవాఁడు. ధైర్యశాలి. ఇంద్రియజేత. ౮

మఱియుఁ, ప్రశస్తమతిమంతుఁడు. ప్రసిద్ధనీతిమంతుఁడు. వక్త. అఖండైశ్వర్యశాలి. శత్రునిషూదనుఁడు. ఉన్నతస్కంధుఁడు. మహాబాహువు. శంఖముఁ బోలుకంఠము గలవాఁడు. గొప్పవి యగు చెక్కిళ్లపై భాగములు గలవాఁడు. ౯

మఱియు, వెడందరొమ్ముగలవాఁడు. గొప్పవిల్లుకలవాఁడు. కన్పడని మూపులసంధియెముకలుగలవాఁడు. కామక్రోధాద్యరిషడ్వర్గంబులఁ బోకార్చువాఁడు. మోకాళ్లవఱకు దిగజాఱు నిడుదలగు భుజములుకలవాఁడు. మహారాజలక్షణలక్షిత మగు శిరంబుగలవాఁడు మంచినడతగలవాఁడు. ౧౦

మఱియు, సమానుఁడు. న్యూనాధికములుగాక విభజింపఁబడిన కరచరణాద్యవయవములు గలవాఁడు. నునుపైనవర్ణము కలవాఁడు. ప్రశస్తపరాక్రమవంతుఁడు. పీనోరస్కుఁడు. దీర్ఘము లగు నేత్రములు కలవాఁడు. కాంతిమంతుఁడు. మంగళకరము లగు లక్షణములు గలవాఁడు. ౧౧

ధర్మజ్ఞస్సత్యసంధశ్చ ప్రజానాం చ హితే రతః,
యశస్వీ జ్ఞానసంపన్న శ్శుచి ర్వశ్య స్సమాధిమాన్. ౧౨

ప్రజాపతిసమ శ్శ్రీమాన్ ధాతా రిపునిషూదనః,
రక్షితా జీవలోకస్య ధర్మస్య పరిరక్షితా. ౧౩
రక్షితా స్వస్య ధర్మస్య స్వజనస్య చ రక్షితా,
వేదవేదాంగతత్త్వజ్ఞో ధనుర్వేదే చ నిష్ఠితః. ౧౪
సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞ స్స్మృతిమా న్ప్రతిభానవాన్,
సర్వలోకప్రియ స్సాధు రదీనాత్మా విచక్షణః. ౧౫

సర్వదాభిగతస్సద్భి స్సముద్ర ఇవ సిన్ధుభిః,
ఆర్యస్సర్వసమశ్చైవ సదైకప్రియదర్శనః. ౧౬

స చ సర్వగుణోపేతః కౌసల్యానందవర్ధనః,
సముద్ర ఇవ గాంభీర్యే ధైర్యేణ హిమవానివ. ౧౭

విష్ణునా సదృశో వీర్యే సోమవత్ప్రియదర్శనః,
కాలాగ్నిసదృశః క్రోధే క్షమయా పృథివీసమః. ౧౮

ధనదేన సమస్త్యాగే సత్యే ధర్మ ఇవాపరః,

తమేవం గుణసంపన్నం రామం సత్యపరాక్రమమ్. ౧౯
జ్యేష్ఠం శ్రేష్ఠగుణై ర్యుక్తం ప్రియం దశరథస్సుతమ్,
ప్రకృతీనాం హితైర్యుక్తం ప్రకృతిప్రియకామ్యయా. ౨౦
యౌవరాజ్యేన సంయోక్తు మైచ్ఛత్ప్రీత్యా మహీపతిః,

మఱియు, ఆర్తత్రాణాదిధర్మముల నెఱింగినవాఁడు. జనులకు సేమముచేయుటయందే ఆసక్తిగలవాఁడు. కీర్తిమంతుఁడు. జ్ఞాని. శుద్ధుఁడు. ఆశ్రితపరతంత్రుఁడు. ఆశ్రితావన చింతనుఁడు. ౧౨

మఱియు, బ్రహ్మసముఁడు. సర్వాతిశాయి. పోషకుఁడు. శత్రువుల నిరసించువాఁడు. రక్షకుఁడు. ధర్మముల విశేషించి రక్షించువాఁడు. ౧౩

మఱియు, స్వధర్మపరిపాలకుఁడు. స్వజనరక్షకుఁడు. వేద వేదాంగాదిసిద్ధాంతము నెఱింగినవాఁడు. ధనుర్వేదంబునను సమర్థుఁడు. ౧౪

మఱియు, సమస్తశాస్త్రాభిప్రాయ సిద్ధాంతజ్ఞుఁడు. మేధావంతుఁడు. ప్రతిభావంతుఁడు. సర్వజనహితుఁడు. ప్రత్యుపకారి. కలఁగని నెమ్మనము గలవాఁడు. చక్కఁగ మాటలాడువాఁడు. ౧౫

మఱియు, సతతము, సముద్రము నదులచేతఁ బలె సత్పురుషులచేతఁ బొందఁబడినవాఁడు. పూజ్యుఁడు. అంతట సమానబుద్ధిగలవాఁడు. ఎల్లప్పుడుఁ జూడఁదగినవాఁడు. ౧౬

ఆ శ్రీరాముఁడే సమస్తకల్యాణగుణపరిపూర్ణుఁడు. పుత్త్రుఁడై కౌసల్యకు ఆనందము వృద్ధిపఱచువాఁడు. గాంభీర్యమున సముద్రమువంటివాఁడు. ధైర్యమున హిమవంతునిఁ బోలినవాఁడు. ౧౭

పరాక్రమమున విష్ణువుతో సమానుఁడు. చంద్రుఁడువలెఁ జూడఁదగువాఁడు. క్రోధము గలుగుచుండఁగా ప్రలయకాలాగ్నిఁ బోలినవాఁడు. ఓర్పున భూమితో సమానుఁడు. ౧౮

దానమందు కుబేరుఁ బోలినవాఁడు. సత్యమున ధర్మదేవతవలె నున్నవాఁడు. ౧౮½

దశరథమహారాజు, ఈలాటిగుణములుకలవాఁడు, అమోఘవిక్రమవంతుఁడు, కుమారులలోఁ బెద్దవాఁడు, గుణగరిష్ఠుఁడు, ప్రియుఁడు సర్వజనప్రియకారి యగు రాముని ప్రజలకు ప్రీతిచేయవలయుననుకోరికచే ప్రేమతో యువరాజును జేయ నిచ్ఛగించెను. ౧౯-౨౦½

తస్యాభిషేకసంభారాన్దృష్ట్వా భార్యాథ కైకయీ. ౨౧
పూర్వం దత్తవరా దేవీ వరమేన మయాచత,
వివాసనం చ రామస్య భరతస్యాభిషేచనమ్. ౨౨
స సత్యవచనాచ్చైవ ధర్మపాశేన సంయతః,
వివాసయామాస సుతం రామం దశరథః ప్రియమ్. ౨౩

స జగామ వనం వీరః ప్రతిజ్ఞా మనుపాలయన్,
పితుర్వచననిర్దేశాత్కైకేయ్యాః ప్రియకారణాత్. ౨౪

తం వ్రజంతం ప్రియో భ్రాతా లక్ష్మణోఽనుజగామహ,
స్నేహాద్వినయసంపన్నస్సుమిత్రానందవర్ధనః. ౨౫
భ్రాతరం దయితో భ్రాతు స్సౌభ్రాత్రమనుదర్శయన్,

రామస్య దయితా భార్యా నిత్యం ప్రాణసమాహితా. ౨౬
జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితా,
సర్వలక్షణసంపన్నా నారీణా ముత్తమా వధూః. ౨౭

సీతాప్యనుగతా రామం శశినం రోహిణీ యథా,
పౌరైరనుగతో దూరం పిత్రా దశరథేన చ. ౨౮

ఇట్టిసమయంబున బ్రియ యగు కైకయి యువరాజ్యాభిషేకోప
కరణములఁ జూచి, తొలుత వరము దీసికొన్నది గనుక నే శ్రీరామవనప్రవా
సమును, భరతరాజ్యాభిషేకమును వరముగా నడిగెను. ౨౧, ౨౨

సమస్తజనులను సంతోషింపఁ జేయుచుండు నాదశరథమహారాజు
సత్యవాక్యుఁడు కావున, పూర్వము తాను కైక కిచ్చిన వరద్వయమునం జేసి,
ధర్మము నతిక్రమింపలేక, తనకుఁ బ్రియపుత్త్రుఁ డైనను రాముని వనమునకుఁ
బంపెను. ౨౩

ఆరాముఁడు, అతిపరాక్రమశాలియైనను, కైకేయికి సంతోషము
గలిగించుటకై, తండ్రిగారు మాటమాత్రము చెప్పినంతనే, తాను 'తద్బ్రూహి
వచనం దేవి రాజ్ఞోయదభికాంక్షితం, కరిష్యేప్రతిజానే చరామోద్విర్నాభి
భాషతే' (తల్లీ! రాజుగారి కేదియిష్టమో, ఆమాటను జెప్పుము. దానిఁ జేసెదను.
ఆప్రకారము ప్రతిజ్ఞ చేయుచున్నాను. రాముఁడు రెండువిధములుగ మాట
లాడువాఁడు కాఁడు) అని కైకేయీసమ్ముఖమునఁ జేసినప్రతినను బాలింపుచు,
వనమునుగూర్చి వెళ్లెను. ౨౪

ఆరాముఁ డరణ్యమునకు వెళ్లుచుండఁగా నతని కిష్టుఁడును, అను
జుఁడు నగు సుమిత్త్రాపుత్త్రుఁ డైన లక్ష్మణుఁడు, రామునియందు సహజ ప్రీతి
గలవాఁడు కావున, నతనికిఁ గైంకర్యము సేయఁగోరి మంచి తోడఁబుట్టుఁ
దనమును జనులకుఁ దెలియఁజేయుచు, భక్తితో వెంబడించెను. ౨౫

రామునకుఁ బ్రియభార్యయుఁ బ్రాణసమానురాలును, ఎల్లప్పుడు
హితకారిణియు నై, జనకకులమందుఁ బుట్టి తిలోత్తమవలె సర్వోత్తరసౌందర్య
శాలినియై, సర్వలక్షణములును గలిగి యుత్తమవనితయై వెలిఁగెడు సీతాదేవి
యును, చంద్రుని రోహిణి వెంబడించునట్లు, రాముని వెంబడించెను. ౨౬, ౨౭

'పునర్విశ్లేషభీరుత్వం పరమాభక్తిరుచ్యతే' (మఱల వియోగము
నందు భయము గలుగుట 'పరమాభక్తి' యని చెప్పఁబడుచున్నది.) అన్నట్లు
పరమభక్తివలన, బాలవృద్ధావశేషముగ, సమస్తపౌరులును, దశరథుఁడును
దూరమువఱకు రాముని వెంబడించిరి. ౨౮

శృంగిబేరపురే సూతం గంగాకూలే వ్యసర్జయత్,
గుహమాసాద్య ధర్మాత్మా నిషాదాధిపతిం ప్రియమ్. ౨౯
గుహేన సహితో రామో లక్ష్మణేన చ సీతయా,
తే వనేన వనం గత్వా నదీస్తీర్త్వా బహూదకాః. ౩౦
చిత్రకూట మనుప్రాప్య భరద్వాజస్య శాసనాత్,
రమ్యమావసథం కృత్వా రమమాణా వనే త్రయః. ౩౧
దేవగంధర్వసంకాశా స్తత్ర తే న్యవసన్సుఖమ్,
చిత్రకూటం గతే రామే పుత్రశోకాతుర స్తథా. ౩౨
రాజా దశరథ స్స్వర్గం జగామ విలపన్ సుతమ్,
మృతే తు తస్మిన్ భరతో వసిష్ఠప్రముఖై ర్ద్విజైః. ౩౩
నియుజ్యమానో రాజ్యాయ నైచ్ఛ ద్రాజ్యం మహాబలః,
స జగామ వనం వీరో రామపాదప్రసాదకః. ౩౪
గత్వాతు సుమహాత్మానం రామం సత్యపరాక్రమమ్,
అయాచద్భ్రాతరం రామమార్యభావపురస్కృతః. ౩౫
త్వమేవ రాజా ధర్మజ్ఞ ఇతి రామం వచోఽబ్రవీత్.

రామోఽపి పరమోదారస్సుముఖ స్సుమహాయశాః. ౩౬
న చైచ్ఛత్పితురాదేశాద్రాజ్యం రామో మహాబలః,

ధర్మాత్ముఁడైన రాముఁడు గంగాతీరమం దున్న శృంగిబేర మనెడు పట్టణమందు, బోయవాండ్రకుఁ బ్రభు వగు గుహునిఁ జేరి, తనసారథి యగు సుమంత్రుని నయోధ్యకుఁ బంపెను. ఆగుహుఁడు, రాముని, సీతాలక్ష్మణులతోఁ గూడఁ గంగానదిని దాఁటించెను. ౨౯ ౪

ఆ సీతారామలక్ష్మణులు, ఒకవనమునుండి మఱియొక వనముఁజేరుచు, గొప్పగొప్పనదులఁ దాఁటుచు, భరద్వాజమహామునిని సందర్శించి, వారి యాజ్ఞచేఁ జిత్రకూటపర్వతమునకుఁ బోయి యం దొకపర్ణశాల నిర్మించుకొని యయోధ్యలో సమస్తసుఖముల ననుభవించినవారైనను, వారుమువ్వురు, నా చిత్రకూటవనములో, దేవగంధర్వసమాను లై, యెంతమాత్రమును దుఃఖము లేక సుఖముగాఁ గ్రీడింపుచుండిరి. ౩౦, ౩౧ ౪

రాముఁడు చిత్రకూటమునకు వెళ్లినవెనుక, దశరథమహారాజు, పుత్రశోకముచేఁ బీడితుఁడై, పుత్రునిఁగూర్చి యేడ్చుచు మృతిఁబొందెను.

దశరథుఁడు మృతిబొందినవెనుక, భరతుఁడు, రాజ్యముసేయ సమర్థుఁడైనను, వసిష్ఠాదులుఁగూడఁ దన్ను రాజ్యముసేయు మని నియోగించినను, రామునియందలి గౌరవముచే రాజ్యమున కొప్పలేదు. ౩౩ ౪

రాగద్వేషాదులను జయించిన యాభరతుఁడు రామునిప్రసాదమును గోరి యరణ్యమునకు వెళ్లెను. ౩౮

ఆభరతుఁడు, వినయముతోఁ గూడుకొనినవాఁడై, పూజ్యం బగు హృదయమును ఎడతెగని సత్యవ్రతమును గల తనభ్రాత యగు రామునిఁజేరి, యిట్లని ప్రార్థించెను. ౩౯

'నీవు సమస్తధర్మముల నెఱింగినవాఁడవు. జ్యేష్ఠుఁ డుండఁగాఁ గనిష్ఠుఁడు రాజు గాఁగూడ దను ధర్మము నీకుం దెలిసియే యున్నది. కాఁబట్టి నీవే రాజు, నీవుతప్ప మఱి యెవ్వరును, రాజు కాఁదగరు' అని భరతుఁడు రామునితోఁ జెప్పెను. ౩౯ ౪

రాముఁడు, తాను, సమస్తజనులకు సంతోషమునే గలిగించువాఁడైనను, తనయొక్క సాయుజ్యముమొదలగు సమస్తాభీష్టముల నాశ్రితుల

పాదుకేచాస్య రాజ్యాయ న్యాసం దత్త్వా పునఃపునః. ౩౭
నివర్తయామాస తతో భరతం భరతాగ్రజః,

సకామ మనవాప్యైవ రామపాదావుపస్పృశన్. ౩౮
నందిగ్రామేఽకరో ద్రాజ్యం రామాగమనకాంక్షయా,
గతే తు భరతే శ్రీమాన్ సత్యసంధో జితేంద్రియః. ౩౯
రామస్తు పునరాలక్ష్య నాగరస్య జనస్య చ,
తత్రాగమన మేకాగ్రే దండకాన్ప్రవివేశహ. ౪౦

కిచ్చువాఁడైనను, యాచితో మోదమాదత్తే వాంఛితాదధికప్రదః, అనుసృత్య ప్రియం బ్రూతే తస్మాత్కర్ణోఽధికోఽర్జున’ (యాచింపఁబడినవాఁడై సంతోషమునొందును, కోరినదానికన్న నెచ్చుగా నిచ్చును. అనుసరించి ప్రియముగా మాటలాడును. కాఁబట్టి ఓ అర్జునుఁడా! కర్ణుం డధికుఁడు.) అని భారతమునం దున్నట్టు యాచనమాత్రముననే ‘యాచకులమనోరథమును బూర్ణముచేయు నంతభాగ్యము నాకుఁగలిగెనుగదా!” అనిసంతోషమునొందువాఁడైనను, ‘నహ్యార్థినః కార్యవశాదుపేతాః కకుత్స్థవంశే విముఖాః ప్రయాంతి’ (కకుత్స్థవంశమునందుఁ గార్యార్థమై వచ్చిన యాచకులు, విముఖులై పోవరుగదా.) అని విష్ణుపురాణమందున్నట్లు, పురాణప్రసిద్ధమైన దానజనితమగు కీర్తిగలవాఁడైనను, ఆశ్రితాభీష్టముల నెఱవేర్చుటకు సమర్థుఁడైనను, భరతుఁ డెంత ప్రార్థించినను దండ్రిపనుపునం జేసి, రాజ్యమును గోరలేదు. ౩౬

అయితే, రాముఁడు, రాజ్యము సేయుఁటకుఁగాఁ దనపాదుకలను భరతునకుఁ దాను వచ్చునంతవఱకును దనకుఁ బ్రతినిధిగా నుంచుకొనుమని యిచ్చి, అటువెనుక నతని నయోధ్యకుఁ బొమ్మని నానావిధములుగా బోధించి పంపెను. ౩౭

ఆభరతుఁడు రామకైంకర్యము సేయవలెనను తనమనోరథమును బొందకయే వెళ్లి, రామపాదుకలను సేవింపుచు, రాముఁడులేని యయోధ్యలో నుండరోసి, నందిగ్రామమందు, రామాగమనమును గోరుచు రాజ్యముచేసెను.

భరతుఁడు వెళ్లఁగానే, రాముఁడు, భరతుఁడు వచ్చినపుడు తనకుఁ గలిగిన ప్రతిజ్ఞాభంగభయముఁబోవుటచే సర్వాతిశాయియగు కాంతిగలిగినవాఁడై ప్రియానుజుఁడగుభరతుఁ డెంత నిర్బంధించినను గొంచెమైనఁ దనస్థిరమైన ప్రతినను జలింపనీయక, కౌసల్య, భరతుఁడు, వీరు చేసిన ప్రార్థనలు, రాజ్యాంగీకారమం దవకాశమునకు వ్యాజముగా నుండినను, రాజ్యభోగములం దెంతమాత్రమును జాపలమునొందక, యాచిత్రకూటపర్వతమునందుఁ దానుండుటయందఱకును దెలిసియున్నందున, అయోధ్యలో నుండు జనులుగాని, భరతుఁడుగాని మఱల నచ్చటికి వత్తురని యూహించి, పిత్రాజ్ఞాపరిపాలనమందు సావధానుఁడై దండకావనమును బ్రవేశించెను. ౩౯, ౪౦

ప్రవిశ్యతు మహారణ్యం రామో రాజీవలోచనః,
విరాధం రాక్షసం హత్వా శరభంగం దదర్శహ. ౪౧
సుతీక్ష్ణం చాప్యగస్త్యం చ అగస్త్యభ్రాతరం తథా,
అగస్త్యవచనాచ్చైవ జగ్రాహైంద్రం శరాసనమ్. ౪౨
ఖడ్గం చ పరమప్రీత స్తూణీచాక్షయసాయకౌ,
వసత స్తస్య రామస్య వనే వనచరైస్సహ. ౪౩
ఋషయోఽభ్యాగమ న్సర్వే వధాయాసురరక్షసామ్,
స తేషాం ప్రతిశుశ్రావ రాక్షసానాం తథా వనే. ౪౪
ప్రతిజ్ఞాతశ్చ రామేణ వధ స్సంయతి రక్షసామ్,
ఋషీణా మగ్నికల్పానాం దండకారణ్యవాసినామ్. ౪౫
తేన తత్రైవ వసతా జనస్థాననివాసినీ,
విరూపితా శూర్పణఖా రాక్షసీ కామరూపిణీ. ౪౬
తతశ్శూర్పణఖావాక్యాదుద్యుక్తాన్సర్వరాక్షసాన్,
ఖరం త్రిశిరసం చైవ దూషణం చైవ రాక్షసమ్. ౪౭
నిజఘాన రణే రామ స్తేషాం చైవ పదానుగాన్,
వనే తస్మి న్నివసతా జనస్థాననివాసినామ్. ౪౮
రక్షసాం నిహతా న్యాస న్సహస్రాణి చతుర్దశ,

కమలములవంటి నేత్రములు గల రాముఁడు దండకారణ్యమును, ప్రవేశించుచునే, విరాధుఁడను రాక్షసునిఁ జంపి, శరభంగులవారిని సుతీక్ష్ణ మహామునిని, అగస్త్యమహర్షిని, అగస్త్యభ్రాతయగు సుదర్శనమహామునిని చూచెను. ౪౧

అగస్త్యుఁడు తన కింద్రునిచే నివ్వఁబడిన విల్లు, కత్తి యుద్ధములో నెంత ప్రయోగించినను తగ్గనిబాణములుగల యమ్ములపొదులు రెండు, వీటిని బుచ్చుకొనుమని చెప్పఁగా, రాముఁడు తనపరాక్రమమునకుఁ దగినయీ యుధములు దొరకొనినందుకు సంతసించినవాఁడై, వానినిబుచ్చుకొనెను. ౪౩

ఆశరభంగమహామునియొక్క తపోవనమునందు రాముఁడు వాసము సేయుచుండఁగాఁ, జుట్టుప్రక్కల నుండు సమస్తఋషులును, అసురులను రాక్షసులను వధింపుమని ప్రార్థించుటకొఱకు, రామునిసమీపమునకు వచ్చిరి.

ఆ రాముఁడు రాక్షసనివాసభూతమైన దండకారణ్యమందు ఋషులు తన్నుఁ బ్రార్థించినట్లు అంగీకరించెను. ౪౪

అగ్నిహోత్రమువలెఁ బరిశుద్ధస్వభావులై దండకారణ్యమందు వాసముచేయుచుండు ఋషులకొఱకు, 'యుద్ధమునందు రాక్షసులఁ దప్పక వధించెద' నని రాముఁడు ప్రతిజ్ఞ చేసెను. ౪౫

రాముఁ డాదండకారణ్యములోనే వాసము చేయుచు, నాదండకారణ్యములో రావణుని సేనానివేశస్థానమగు జనస్థానమందు వాసముచేయుచుఁ గామరూపిణియై యున్న ఘూర్పణఖ యను రక్కసిని, ముక్కుఁ జెవులుఁగోసి విరూపిణిగాఁ జేసెను. ౪౬

ఘూర్పణఖ విరూపితయైన పిమ్మట, ఆ ఘూర్పణఖయొక్క మాట విని యుద్ధమునకు వచ్చిన, ఖరుని, త్రిశిరుని, దూషణుని, వారిసైన్యములను, నిశ్శేషముగా, రాముఁడు యుద్ధమునందుఁ జంపెను. ౪౭

రాముఁడు, తా నాదండకారణ్యములో నుండఁగా, జనస్థానమునందు వాసము సేయువారలలోఁ బదునాలుగువేలరాక్షసులను జంపెను. ౪౮

తతో జ్ఞాతివధం శ్రుత్వా రావణః క్రోధమూర్ఛితః. ౪౯
సహాయం వరయామాస మారీచంనామ రాక్షసమ్

వార్యమాణ స్సుబహుశో మారీచేన సరావణః. ౫౦
న విరోధో బలవతా క్షమో రావణ తేన తే,

అనాదృత్య తు తద్వాక్యం రావణః కాలచోదితః. ౫౧
జగామ సహమారీచ స్తస్యాశ్రమపదం తదా,

తేన మాయావినా దూర మపవాహ్య నృపాత్మజౌ. ౫౨
జహార భార్యాం రామస్య గృధ్రం హత్వాజటాయుషమ్,

గృధ్రం చ నిహతం దృష్ట్వా హృతాం శ్రుత్వా చ మైథిలీమ్.
రాఘవ శ్శోకసంతప్తో విలలాపాకులేంద్రియః,

తత స్తేనైవ శోకేన గృధ్రం దగ్ధ్వా జటాయుషమ్. ౫౪
మార్గమాణో వనే సీతాం రాక్షసం సందదర్శహ,
కబంధన్నామరూపేణ వికృతం ఘోరదర్శనమ్. ౫౫

తంనిహత్య మహాబాహు ర్దదాహ స్వర్గతశ్చ సః,

రామునిచే ఖరాదులు చచ్చినవెనుక, రావణుఁడు, తనదాయాదులగు ఖరాదులమరణమును విని, చాలఁ గోపముగలవాఁడై, సీత నపహరించుటయందుఁ దనకుఁ దోడుగానుండుటకు మారీచుఁ డను రాక్షసునిఁ గోరెను.

ఆమారీచుఁడు 'ఓరావణా! మహాబలవంతులైన ఖరుఁడు మొదలగుపదునాలుగువేల రాక్షసులను జంపినట్టి బలవంతుఁడైన యారామునితోడి పగ నీకుఁ దగదు. సీతను అపహరింపవలదు' అని పలుమాఱు రావణు నడ్డగించెను. ౫౦౪

రావణుఁడు, తనకు మృత్యువు సమీపములో నున్నందున, నా మారీచునిమాట నెంతమాత్ర మొప్పుకొనక, ఆమారీచునివెంటఁబెట్టుకొని, యప్పుడు రామునియాశ్రమమునకు వెళ్లెను. ౫౧౪

మాయకాఁడైన మారీచుఁడు దన మాయచే రామలక్ష్మణులను దూరము గొనిపోవఁగా, నారావణుఁడు రామునిభార్యయగు సీతాదేవి నపహరించి, యాసీతాదేవిని విడిపించుటకై యుద్ధమునకు వచ్చిన జటాయువును జంపెను.

రాముఁడు, చచ్చుటకు సిద్ధమై పడియున్న జటాయువును జూచి, ఆజటాయువువలన రావణుఁడు సీతాదేవి నపహరించిన సంగతిని విని, మిక్కిలి దుఃఖితుఁడై, ఇంద్రియములను వశములో నుంచలేక యేడ్వసాగెను. ౫౩౪

అంత, రాముఁడు, ఆదుఃఖముతోనే, జటాయువు గద్దయైనను, దనతండ్రిగారికి మిత్రుఁడై తనకార్యమునకుఁగా యుద్ధము చేసి చచ్చినందున, నాజటాయువునకు, దహనసంస్కారము చేసి, అరణ్యమందు సీతాదేవిని వెదకుచు, వికృతిరూపుఁడై చూపరులకు భయముఁ బుట్టించునట్టి కబంధుఁడను రాక్షసునిఁ జూచెను. ౫౮, ౫౯

బలిష్ఠములైన బాహువులుగల యారాముఁడు కబంధునిఁ జంపి వానిని దహనక్రియతో సంస్కరించెను. ఆకబంధుఁడును, రామునిచే దహనసంస్కారమును బొంది స్వర్గమునకు వెళ్లెను. ౫౫౪

సచాస్య కథయామాస శబరీం ధర్మచారిణీమ్. ౫౬
శ్రమణీం ధర్మనిపుణామభిగచ్ఛేతి రాఘవ,

సోఽభ్యగచ్ఛ న్మహాతేజా శ్శబరీం శత్రుసూదనః. ౫౭

శబర్యా పూజిత స్సమ్య! గ్రామో దశరథాత్మజః,

పంపాతీరే హనుమతా సంగతో వానరేణహ. ౫౮

హనుమద్వచనాచ్చైవ సుగ్రీవేణ సమాగతః,

సుగ్రీవాయచ తత్సర్వం శంస ద్రామో మహాబలః. ౫౯
ఆదిత స్తద్యథా వృత్తం సీతాయాశ్చ విశేషతః,

సుగ్రీవశ్చాపి తత్సర్వం శ్రుత్వా రామస్య వానరః. ౬౦
చకార సఖ్యం రామేణ ప్రీతశ్చైవాగ్నిసాక్షికమ్,

తతో వానరరాజేన వైరానుకథనం ప్రతి. ౬౧
రామాయావేదితం సర్వం ప్రణయాద్దుఃఖితేన చ,

ఆ కబంధుఁడు స్వర్గమునకుఁ బోవుచు, 'ఓరాముఁడా! ధర్మ సూక్ష్మముల నెఱింగి, సమస్తధర్మముల నాచరించుచు, సన్యాసాశ్రమము నవ లంబించియున్న, యొక శబరజాతిస్త్రీ యున్నది. నీ వాబిడ్డవద్దకుఁ బొమ్ము. నిన్నుఁ జాల సత్కరించును.' అని రామునకుఁ జెప్పెను. ౫౬౪

ఆరాముఁడు, తాను మహాతేజుండును, సమస్తశత్రువుల బాధించు వాఁడు నైనను, భక్తపరాధీనుఁడు గావున, నది నీచజాతిలోఁ బుట్టిన దైనను, ఆశబరస్త్రీవద్దకుఁ బోయెను. ౫౭

ఆశబరస్త్రీ, యాతిథ్యాదిపూజలచే దశరథపుత్త్రుఁ డగురామునిఁ జక్కఁగా సత్కరించెను. ౫౭౪

రాముఁడు, విరహిజనులకుఁ జాలబాధ గలిగించునట్టి పంపాతీర మందుఁ జరింపుచు, లోకప్రసిద్ధమైన పరాక్రమముగల హనుమంతుఁ డను వానరునితోఁ జేరెను. సంతోషము! ౫౮

రామునకు, హనుమంతుని స్నేహమువలన, సుగ్రీవునితోఁగూడ, స్నేహము సమకూరెను. ౫౮౪

మహాబలుఁ డైన రాముఁడు జన్మము మొదలు, తనవృత్తాంతమంత యును సుగ్రీవునకును హనుమంతునకును జెప్పి, మఱివిశేషముగా సీతా వృత్తాంతమును నడచినది నడచినట్లు వారలకుఁ దెలియఁజేసెను. ౫౯౪

సుగ్రీవుఁడు రామవృత్తాంతమంతయును విని, తనవలెనే దుఃఖితుఁ డైన [illegible]బలునితోడ మైత్రి గలిగిన దని సంతోషించి, యగ్నిహోత్రుని సాక్షిగా నుంచుకొని మునితో మైత్రి గావించెను. ౬౦౪

అంతట, పరమస్నేహితుఁ డైన రాముఁడు సమీపమం దుండుటచే, దుఃఖము బైటికుబ్బఁగాఁ దల్లడిల్లుచున్న సుగ్రీవునిఁ జూచి, యారాముఁడు 'నీకును వాలికిని విరోధ మెట్లుకలిగె' నని యడిగెను. అందు కాసుగ్రీవుఁడు, స్నేహమువలన, రహస్యములనుసగా దాఁపక, సమాచారమంతయు రాము నకుఁ జక్కఁగాఁ దెలియఁజెప్పెను. ౬౧౪

ప్రతిజ్ఞాతం చ రామేణ తదా వాలివధం ప్రతి. ౬౨

వాలినశ్చ బలం తత్ర కథయామాస వానరః,

సుగ్రీవ శ్శంకితశ్చాసీ న్నిత్యం వీర్యేణ రాఘవే. ౬౩

రాఘవప్రత్యయార్థం తు దుందుభేః కాయముత్తమమ్,
దర్శయామాస సుగ్రీవో మహాపర్వతసన్నిభమ్. ౬౪

ఉత్ స్మయిత్వా మహాబాహుః ప్రేక్ష్యచాస్థి మహాబలః,
పాదాంగుష్ఠేన చిక్షేప సంపూర్ణం దశయోజనమ్. ౬౫

బిభేద చ పున స్సాలాన్ సప్తైకేన మహేషుణా,
గిరిం రసాతలం చైవ జనయన్ ప్రత్యయం తదా. ౬౬

తతః ప్రీతమనాశ్చైవ విశ్వస్త స్సమహాకపిః,
కిష్కింధాం రామసహితో జగామ చ గుహాం తదా. ౬౭

తనకును వాలికిని విరోధము గలిగినరీతిని సుగ్రీవుఁడు చెప్పిన వెనుక, రాముఁడు 'వాలిని దప్పక చంపెద' నని ప్రతిజ్ఞ చేసెను. ౬౧

ఋశ్యమూకమందు, సుగ్రీవుఁడు అరుణోదయము మొదలు సూర్యోదయములోపల నాలుగు సముద్రములయందును అర్ఘ్యములు విడుచుట మొదలగు వాలియొక్క బలమునంతయు రామునకుఁ జెప్పెను. ౬౨

సుగ్రీవుఁడు, రామునిఁ జూచినది మొదలుకొని, 'యితఁడు వాలిని జంప సమర్థుఁడో' యని సందేహించుచుండెను. ౬౩

సుగ్రీవుఁడు, రామునియందుఁ దనకు నమ్మకము గలుగుటకై పూర్వము వాలిచే దూరముగా విసరివైవఁబడి గొప్పకొండవలె నున్న దుందుభి యను రాక్షసుని కళేబరమును రామునకుఁ జూపెను. ౬౪

లెక్కింపరాని బలముగలవాఁడును, ఆబలమునకుఁ దగినట్లు కార్యము సేయ సమర్థములైన బాహువులు గలవాఁడు నగు రాముఁడు, అస్థిమయమైన యాదుందుభికళేబరమును జూచి, 'ఇది యెంతమాత్రము' అని నవ్వి, కొంచెమైనను దక్కువలేకుండఁ బదియోజనముల దూరములోఁబడునట్లు దానిఁ దన పాదాంగుష్ఠముతో నెత్తి చిమ్మెను. ౬౫

అప్పు డారాముఁడు, దుందుభికళేబరమును జిమ్ముటచేత సుగ్రీవునకుఁ దనయందు నమ్మకము గలుగకపోవుటనుజూచి యతనికిఁ దనయందు నమ్మకమును బుట్టించుటకై ఏడుమద్దిచెట్లను, ఆసమీపమందుండు కొండను, అధోలోకములలో నాఱవదియగు రసాతలలోకమును ఒకబాణముచే ఛేదించెను.

సప్తసాలములను, సమీపపర్వతమును, రసాతలలోకమును నొకబాణముచే ఛేదించిన వెనుక సుగ్రీవుఁడు, రాముఁడు వాలిని జంపఁగలం డని నమ్మినవాఁడై తనకు శీఘ్రముగా రాజ్యము ప్రాప్తమగు నని సంతోషించి, రాముని వెంటఁబెట్టుకొని, తనకు రామునితోడు లేక యెంతమాత్రమును జొరుట కశక్యమైన కిష్కింధాపట్టణమును బ్రవేశించెను. ౬౬

తతో౽గర్జ ద్ధరివరస్సుగ్రీవో హేమపింగళః,

తేన నాదేన మహతా నిర్జగామ హరీశ్వరః. ౧౮

అనుమాన్య తదా తారాం సుగ్రీవేణ సమాగతః,

నిజఘాన చ తత్రైవం శరేణైకేన రాఘవః. ౧౯

తతస్సుగ్రీవవచనాద్ధత్వా వాలిన మాహవే,
సుగ్రీవమేవ తద్రాజ్యే రాఘవః ప్రత్యపాదయత్. ౨౦

సచ సర్వాన్ సమానీయ వానరాన్ వానరర్షభః,
దిశః ప్రస్థాపయామాస దిదృక్షుర్జనకాత్మజామ్. ౨౧

తతో గృధ్రస్య వచనాత్సంపాతేర్హనుమాన్బలీ,
శతయోజనవిస్తీర్ణం పుప్లువే లవణార్ణవమ్. ౨౨

తత్ర లంకాం సమాసాద్య పురీం రావణపాలితామ్,
దదర్శ సీతాం ధ్యాయంతీ మశోకవనికాం గతామ్. ౨3

కిష్కింధను బ్రవేశించుచునే రామసాహాయ్యమునం జేసి, సంతోషాతిశయమున బంగారువంటి వన్నెగలిగి ప్రకాశించుచుఁ, దనకన్న నెక్కుడైనవానరుఁడు లేఁడని తలంచి సింహనాదము చేసెను. ౬౭½

ఎప్పటికన్నను విలక్షణముగా నుండు సుగ్రీవునిసింహనాదమును విని, వాలి, గృహమునుండి బయలువెడలి వచ్చెను. ౬౮

ఇంటినుంచి బయలు వెడలునప్పుడు వాలి, 'సుగ్రీవునకు బలవంతుఁడగు రాముఁడు సహాయుఁడుగానున్నాఁడని మన యంగదునివలనఁ దెలియవచ్చుచున్నది, కాఁబట్టి నీ విప్పుడు యుద్ధమునకు బోవలదు' అని యడ్డగించు తనభార్యయగు తారను, రాముఁడు పరమధార్మికుఁడు, కాఁబట్టి నన్నేమి యుఁజేయఁడు' అని యొప్పించి, సుగ్రీవునితో యుద్ధము సేయసాగెను. ౬౮½

అతిపూజ్య మగు రఘువంశమునందుఁ బుట్టుటచే సకలధర్మసూక్ష్మముల నెఱింగిన రాముఁడు, యుద్ధభూమియందుఁ జాల వరబలముగలిగి సుగ్రీవునితో యుద్ధము సేయుచున్న వాలిని, ఒకబాణముతోనే చంపెను. ౬౯

రాముఁడు సుగ్రీవుని ప్రార్థనప్రకారము, సుగ్రీవునితో యుద్ధము సేయుచుండునపుడు వాలిని జంపి, యావెనుక నావాలిరాజ్యమందు సుగ్రీవునే పట్టాభిషిక్తుఁ జేసెను. ౭౦

వానరప్రభువైన యాసుగ్రీవుఁడును, రామునకుఁ బ్రత్యుపకరింపఁదలంచినవాఁడై, సీతాదేవిని వెదకిచూచి వచ్చుటకుఁగా, సమస్తవానరులను రప్పించి నాలుగుదిక్కులకును బంపెను. ౭౧

సుగ్రీవుఁడు వానరుల నాలుగు దిక్కులకును బంపినపిమ్మట, బలవంతుఁడగు హనుమంతుడు, సంపాతియనెడు గద్ద బోధించిన ప్రకారము, నూఱుయోజనముల వెడల్పుగల యుప్పుసముద్రమును దాఁటెను. ౭౨

ఆహనుమంతుఁడు సముద్రమును దాఁటి, రావణునిచేఁ బాలింపఁబడుచుండు లంకాపురిఁ జేరి, యచ్చట, నశోకవనిక యనెడు రావణునియంతఃపురోద్యానమున నెప్పుడును రామునే స్మరింపుచున్న సీతాదేవిని జూచెను. ౭౩

నివేదయిత్వాఽభిజ్ఞానం ప్రవృత్తిం చ నివేద్య చ,
సమాశ్వాస్య చ వైదేహీం మర్దయామాస తోరణమ్. ౭౪

పంచ సేనాగ్రగాన్ హత్వా సప్త మంత్రిసుతానపి,
శూరమక్షం చ నిష్పిష్య గ్రహణం సముపాగమత్. ౭౫

అస్త్రేణోన్ముక్తమాత్మానం జ్ఞాత్వా పైతామహాద్వరాత్,
మర్షయన్రాక్షసాన్వీరో యంత్రిణస్తాన్ యదృచ్ఛయా. ౭౬
తతో దగ్ధ్వా పురీం లంకామృతే సీతాం చ మైథిలీమ్,
రామాయ ప్రియమాఖ్యాతుం పునరాయాన్మహాకపిః. ౭౭

సోఽభిగమ్య మహాత్మానం కృత్వా రామం ప్రదక్షిణమ్,
న్యవేదయదమేయాత్మా దృష్టా సీతేతి తత్త్వతః. ౭౮

తతస్సుగ్రీవసహితో గత్వా తీరమ్మహోదధేః,
సముద్రం క్షోభయామాస శరైరాదిత్యసన్నిభైః. ౭౯

దర్శయామాస చాత్మానం సముద్రస్సరితాం పతిః,
సముద్రవచనాచ్చైవ నళం సేతుమకారయత్. ౮౦

ఆహనుమంతుఁడు, రాముఁడు తన చేతి కిచ్చిన యంగుళీయకమును సీతాదేవికి గుఱుతుగా సమర్పించి, సుగ్రీవునకును రామునకును సఖ్యముగలిగి నది మొదలుగ వృత్తాంతమంతయును విన్నవించి, 'రాముఁడు శీఘ్రముగా వచ్చును దుఃఖింపకు' మని యాబిడ నూఱడించి, ఆయశోకవనబహిర్ద్వారమును చూర్ణముచేసెను. ౭౪

ఆహనుమంతుఁడు, సేనాపతుల నైదుపురను, మంత్రిపుత్రుల నేడ్వురను జంపి శూరుఁ డగు నక్షకుమారుని వధించి వానిశరీరమును ముద్దగాఁజేసి యింద్రజిత్తుచేఁ బ్రయుక్తమైన బ్రహ్మాస్త్రమునకుఁ గట్టుపడెను. ౭౫

సురాసురులకు సగా ప్రవేశింపఁగూడని లంకాపురిని బ్రవేశించి సీతం గాంచుటచేఁ బ్రసిద్ధమగు పరాక్రమముగల హనుమంతుఁడు, పూర్వము తనకు బ్రహ్మదేవుఁ డిచ్చిన వరముయొక్క మహిమవలన, తన్ను బ్రహ్మాస్త్రబంధము వదలిపోవుట నెఱింగి, తన్నుఁ ద్రాటిచేఁగట్టి యీడ్చుకొనిపోవుచున్న రాక్షసులను వధించుటకు సమర్థుం డైనను, రావణునిఁ జూడఁగోరి, వారిని మన్నించుచు, తాను రావణునితో మాటలాడినవెనుక, సీతాదేవియుండు ప్రదేశమును విభీషణగృహమును మాత్రము విడిచి, లంకాపురినంతయుఁ గాల్చి, రామునకీ సంతోషవార్తను జెప్పుటకై, మఱల రాముని సమీపమునకు వెళ్లెను. ౭౬, ౭౭

అతిబుద్ధిశాలియగు హనుమంతుఁడు, సీతావియోగము గలిగినను ఎంతమాత్రమును దగ్గని ధైర్యముగల రాముని వద్దకుఁబోయి, యాతనివలగొని 'చూడఁబడెను సీత' యని యథార్థముగా విన్నవించెను. ౭౮

హనుమంతుఁడు సీతావృత్తాంతమును జెప్పిన వెనుక నే, రాముఁడు సుగ్రీవునివెంటఁబెట్టుకొని సముద్రతీరముఁజేరి, సముద్రుఁడు తనకు వశముగా నుండుటఁ జూచి కోపించి, సూర్యునివలెఁ దీక్ష్ణములైన బాణములచే, నా సముద్రునిఁ గలఁతపడఁజేసెను. ౭౯

నదీనాయకుఁ డగు సముద్రుఁడు, రామునికోపమునకు భయంపడి నిజరూపమును, రామునకుఁ జూపెను. ఆరాముఁడును, సముద్రునిమాటప్రకారము, నళునిచే సేతువు కట్టించెను. ౮౦

తేన గత్వా పురీం లంకాం హత్వా రావణమాహవే,
రామస్సీతామనుప్రాప్య పరాం వ్రీడాముపాగమత్. ౮౧

తాముకాచ తతో రామః పరుషం జనసంసది,

అమృష్యమాణా సా సీతా వివేశ జ్వలనం సతీ. ౮౨

తతోఽగ్నివచనాత్సీతాం జ్ఞాత్వా విగతకల్మషామ్,
బభౌ రామస్సంప్రహృష్టః పూజితస్సర్వదైవతైః. ౮౩

కర్మణా తేన మహతా త్రైలోక్యం సచరాచరమ్,
సదేవర్షిగణం తుష్టం రాఘవస్య మహాత్మనః. ౮౪

అభిషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రం విభీషణమ్,
కృతకృత్యస్తదా రామో విజ్వరః ప్రముమోద హ. ౮౫

దేవతాభ్యో వరం ప్రాప్య సముత్థాప్యచ వానరాన్,
అయోధ్యాం ప్రస్థితో రామః పుష్పకేణ సుహృద్వృతః. ౮౬

రాముఁడా సేతుమార్గముననే లంకాపురిఁజేరి, యుద్ధమునందు రావణుని వధించి, సీతాదేవినిబొంది యటువెనుక, 'పరగృహములోఁ జాలఁగాలము వసించినభార్య నెట్లు పరిగ్రహింతు' నని యధికముగా సిగ్గుపడెను. ౧౧

అందువలన రాముఁడు, మహాపాతివ్రత్యముతోఁ గూడి యున్న యాసీతాదేవితో, దేవతలు వానరులు రాక్షసులు వినుచుండఁ గ్రూరముగా మాటలాడెను. ౧౧౪

ఆసీతాదేవి పతివ్రతకావున, రాముఁడు తనయందు దోషము దలంచుటకు సహింప లేక, యగ్నిహోత్రముఁ జొచ్చెను. ౧౨

సీతాదేవి యగ్నిప్రవేశము చేసినవెనుక, రాముఁ డగ్నిహోత్రుని మాటను బట్టి, సీతాదేవిని గరణత్రయమందును ఎంతమాత్రము దోషగంధము లేని దానిఁగా నెఱింగి, 'ప్రియురాలగు సీతాదేవి, పరిశుద్ధురాలై పరిగ్రహింపఁదగియున్నదిగదా' యని సంతోషించి, సమస్తదేవతల చేతను బూజింపఁబడిన వాఁడై ప్రకాశించెను. ౧౩

మహాధైర్యశాలియగు రాముఁడు, దుర్జయుండును లోకకంటకుఁడు నగు రావణునిఁ జంపుటచే, జంగమస్థావరాత్మకము లైన మూఁడులోకములును, దేవతాఋషిసమూహసహితముగా సంతోషించినవి. ౧౮

రాముఁడు, తన ప్రతిజ్ఞాప్రకారము విభీషణుని లంకాపురిలో రాక్షసరాజుగా నభిషిక్తుని జేసి కృతకృత్యుఁడై తండ్రి, ఒకకొడుకు చనిపోయిన పిమ్మట మఱియొకకొడుకునకు, ఉత్సవకాలము వచ్చినప్పుడు సంతోషమునిండి యున్నను చనిపోయిన కొడుకును దలంచుకొని దుఃఖమునొందునట్లు, రాజ్యాభిషేకమును బొందకయె చని పోయిన జటాయువును దలంచుకొని దుఃఖించుచు సంతసించెను. ౧౭

రాముఁడు రావణవధానంతరము విజయలక్ష్మీవిరాజమానుఁ డైన తన్నుఁ జూడవచ్చిన దేవతలవలన వరముఁ బొంది, యావరముచే యుద్ధమునందుఁజచ్చినవానరులనందఱ బ్రతికించికొని, సుగ్రీవవిభీషణాది స్నేహితులతోఁ గూడి పుష్పకవిమానారూఢుఁడై యయోధ్యనుగూర్చి పయనమైపోయెను. ౧౯

భరద్వాజాశ్రమం గత్వా రామస్సత్యపరాక్రమః,
భరతస్యాంతికం రామో హనూమంతం వ్యసర్జయత్. ౮౭

పునరాఖ్యాయికాం జల్పన్ సుగ్రీవసహితశ్చ సః,
పుష్పకం తత్సమారుహ్య నందిగ్రామం యయౌ తదా. ౮౮
నందిగ్రామే జటాం హిత్వా భ్రాతృభిస్సహితోఽనఘః,
రామస్సీతామనుప్రాప్య రాజ్యం పునరవాప్తవాన్. ౮౯

ప్రహృష్టముదితో లోకస్తుష్టః పుష్టస్సుధార్మికః,
నిరామయో హ్యరోగశ్చ దుర్భిక్షభయవర్జితః. ౯౦

న పుత్రమరణం కించిద్ద్రక్ష్యంతి పురుషాః క్వచిత్,
నార్యశ్చావిధవా నిత్యం భవిష్యంతి పతివ్రతాః. ౯౧
న చాగ్నిజం భయం కించిన్నాప్సు మజ్జంతి జంతవః,
న వాతజం భయం కించిన్నాపి జ్వరకృతం తథా. ౯౨
న చాపి క్షుద్భయం తత్ర న తస్కరభయం తథా,

సత్యవ్రతుఁ డగు రాముఁడు, భరద్వాజమహామునియొక్క యాశ్రమమునకు వెళ్ళి, వారియాజ్ఞచే నచ్చోట నొకదినముండఁగోరి, తనరాక భరతునకుఁ దెలియుటకై, యతనియొద్దకు హనుమంతుని ముందుగాఁబంపెను. ౮౭

ఆరాముఁడు, సుగ్రీవవిభీషణాదులఁ గూడి పుష్పకవిమానారూఢుఁడై, పూర్వవృత్తాంతములను జెప్పుకొనుచు నందిగ్రామమునకు వెళ్లెను. ౮౮

పాపరహితుఁ డగు రాముఁడు, తోడంబుట్టువులఁ గూడి, నందిగ్రామమందు జటను విడిచి, మునివేషమును విడుచుటచే, సీతాదేవి ననుకరింపుచు, మఱల రాజ్యమును బొందెను. ౮౯

రాముఁడు రాజ్యాభిషిక్తుఁ డగుచుండఁగా లోకమునకంతయు, నానందాతిశయమున గగుర్పాటు గలిగెను. 'ఇచ్ఛామోహి మహాబాహుంరఘు వీరం మహాబలం, గజేన మహతాయాంతంరామం ఛత్రావృతాననం' (మహాబాహువును మహాబలుఁడును రఘువీరుఁడు నగు రాముఁడు, పట్టాభిషిక్తుఁడై, మహాగజము నెక్కి శ్వేతచ్ఛత్రచ్ఛాయచేఁ గప్పఁబడిన ముఖము గలిగియుండఁ గోరెదము. అని యయోధ్యాకాండములోఁ జెప్పఁబడినట్లు తమకోరిక సఫలమగుటచే లోకమంతయుఁ బ్రీతియుక్తమయ్యె, సంతోషాతిశయమునం జేసి స్థావరజంగమాత్మకమైన ప్రపంచముయొక్క శరీరమంతయు వృద్ధిఁబొందెను. ప్రజలందఱుఁ జక్కఁగా ధర్మము నాచరించు చుండిరి. లోకమందుఁ బీడావ్యాధిదుర్భిక్షయములును దొలంగిపోయెను. ౯౦

రాముఁడు దొరతనము సేయునపుడు తండ్రి బ్రతికియుండఁగాఁ బుత్రుఁడు చావఁబోఁడు, స్త్రీలందఱు విధవలు కాకుండఁ బతివ్రతలై యుందురు.

రామరాజ్యమందు, కొంచెమైన నగ్నిభయము గలుగదు. ప్రాణులు నీళ్లలోమునిఁగి చావరు. ఎంతమాత్రమును వాయుభయము కలుగదు. స్వల్పమైనను జ్వరభయము జనింపదు. ప్రాణులు, ఎప్పుడును సిద్ధభోజనులుగా నున్నందున, ఆఁకలిదుఃఖమెట్టిదో యెఱుంగఁజాలరు. రాముఁడు దుష్టులఁ గఠినముగా శిక్షించువాఁడు కావునఁ బ్రజలకు దొంగలభయము కొంచెమైనను గలుగదు. ౯-౨౪

నగరాణి చ రాష్ట్రాణి ధనధాన్యయుతాని చ. ౯౩

నిత్యం ప్రముదితాస్సర్వే యథాకృతయుగే తథా,

అశ్వమేధశతైరిష్ట్వా తథా బహుసువర్ణకైః. ౯౪
గవాం కోట్యయుతం దత్వా బ్రహ్మలోకం ప్రయాస్యతి,
అసంఖ్యేయం ధనం దత్వా బ్రాహ్మణేభ్యో మహాయశాః. ౯౫

రాజవంశాన్ శతగుణాన్ స్థాపయిష్యతి రాఘవః,
చాతుర్వర్ణ్యంచ లోకేఽస్మిన్ స్వేస్వేధర్మే నియోక్ష్యతి. ౯౬

దశవర్షసహస్రాణి దశవర్షశతాని చ,
రామో రాజ్యముపాసిత్వా బ్రహ్మలోకం గమిష్యతి. ౯౭
ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వేదైశ్చ సమ్మితమ్,
యః పఠేద్రామచరితం సర్వపాపైః ప్రముచ్యతే. ౯౮

ఏతదాఖ్యానమాయుష్యం పఠన్రామాయణన్నరః,
సపుత్రపౌత్రస్సగణః ప్రేత్య స్వర్గే మహీయతే. ౯౯

పఠన్ ద్విజో వాగృషభత్వమీయాత్
స్యాత్ క్షత్రియో భూమిపతిత్వమీయాత్,

పట్టణములును, దేశములును ధనధాన్యములుగలిగి సమృద్ధములుగా నుండును. ౯౨

సమస్తజనులును సంపూర్ణమైన ధర్మముగల కృతయుగమునందు సంతోషముగలిగియుండునట్లు, రాముఁడు రాజ్యపాలనము సేయుచుండఁగాఁ ద్రేతాయుగమందును సంతోషముగలిగియుండెదరు. ౯౩

మహాయశుం డగు రాముఁడు, అనేక శతాశ్వమేధముల చేతను, అనేక బహుసువర్ణకములచేతను దేవతలఁ బూజించి, పదివేలకోట్ల గోవులను లెక్కింపరాని ధనమును బ్రాహ్మణుల కిచ్చి, శాశ్వత మగు తనస్థానమును బొందఁగలఁడు. ౯౪, ౯౫

రాముఁడు క్షత్రియులకు రాజ్యముల నిచ్చి నూఱింతలుగా వారి వంశమును వృద్ధిఁబొందించును. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులను వారివారి వర్ణాశ్రమములకుఁ దగిన ధర్మములోఁ బ్రవర్తింపఁ జేయును. ౯౬

రాముఁడు పదునొకండువేల సంవత్సరములు రాజ్యమును, ప్రజలకు సుఖము గలుగునట్లు పాలించి, వైకుంఠమును బొందఁగలఁడు. ౯౭

పరిశుద్ధిసాధనమును సమస్తపాపములఁ బోఁగొట్టునదియుఁ, బుణ్యప్రదమును సర్వవేదసదృశము నగు నీసంక్షేపరూపమైన రామచరిత్రమును, ఎవ్వఁడు భక్తియుక్తుఁడై వేదములఁబఠించునట్లు నియమముతోఁ బఠించునో, సమస్తపాపములచేతను విడువఁబడును. ౯౮

ఆయుర్వృద్ధికరంబును, వాస్తవార్థప్రతిపాదకము నగు నీరామాయణమును బఠించు మనుష్యుఁడు, ఈలోకమందుఁ బుత్రపౌత్రమిత్రభృత్యబంధువులతోఁ గూడి సమస్తభోగముల ననుభవించి, అంతమందు స్వర్గలోకమునుబొంది, దేవతలచేఁ బూజింపఁ బడుచుండును. ౯౯

ఈరామాయణమును, బ్రాహ్మణుఁడు పఠించినట్టైన, నష్టాదశవిద్యాపారంగతుఁ డగును. క్షత్రియుఁడు పఠించినట్టైన, భూమండలాధిపత్యమును

వణిగ్జనః పణ్యఫలత్వమీయాత్
జనశ్చ శూద్రోఽపి మహత్త్వమీయాత్. ౧౦౦

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే, బాలకాండే
సంక్షేపో నామ ప్రథమస్సర్గః.

ద్వితీయస్సర్గః.

నారదస్య తు తద్వాక్యం శ్రుత్వా వాక్యవిశారదః,
పూజయామాస ధర్మాత్మా సహశిష్యో మహామునిః. ౧

యథావత్పూజిత స్తేన దేవర్షి ర్నారద స్తథా,
ఆపృష్ట్వైవ చాభ్యనుజ్ఞాతస్స జగామ విహాయసమ్. ౨

స ముహూర్తం గతే తస్మిన్ దేవలోకం ముని స్తదా,
జగామ తమసాతీరం జాహ్నవ్యా స్త్వవిదూరతః. ౩

స తు తీరం సమాసాద్య తమసాయా మహామునిః,
శిష్యమాహ స్థితం పార్శ్వే దృష్ట్వా తీర్థమకర్దమమ్. ౪
అకర్దమమిదం తీర్థం భరద్వాజ నిశామయ,
రమణీయం ప్రసన్నాంబు సన్మనుష్యమనో యథా. ౫

బొందును. వైశ్యుఁడు పఠించినట్టైన, వాణిజ్యమునందు లాభమును బొందును. శూద్రుఁడు పఠించినట్టైన, శూద్రకులములోఁ బూజ్యుఁ డగును. ౧౦౦

ఇట్లు, ఋషిప్రోక్తమైన రామాయణ మను నాదికావ్యమునందలి బాలకాండమునందు రామాయణకథాసంక్షేప మని ప్రసిద్ధమైన మొదటిసర్గము ముగిసినది.

ద్వితీయసర్గము

సమస్తశాస్త్రార్థములఁ దెలిసికొని జ్ఞానమును గలిగించునట్టి కర్మానుష్ఠానము సేయుచున్న వాల్మీకిమహర్షి, బ్రహ్మోపదేశాచార్యుఁ డైన నారదమహర్షి యుపదేశించిన వేదాంతార్థమును వినినంతనె, తాను బ్రహ్మానుభవమును బొందుటయేకాక, శిష్యులకును ఆయర్థము నుపదేశించి, శిష్యునితోఁ గూడినవాఁడై యెల్లప్పుడు నావేదాంతపరమార్థానందమునే యనుభవింపుచుండెను. ౧

దేవర్షి యగు నారదమహాముని, వాల్మీకిచే యథోచితముగఁ బూజింపఁబడినవాఁ డై, యావాల్మీకిని ఆలింగనాదులచే సంతోషపఱచి, వారి యనుజ్ఞనుబొంది, యాకాశమార్గమున దేవలోకమునకు వెళ్లెను. ౨

ఆనారదమహాముని శీఘ్రములోనే బ్రహ్మలోకమునకు వెళ్లినవెనుక వాల్మీకి మాధ్యాహ్నికస్నానమునకై, గంగానదికి సమీపమందుండు తమసానదీతీరముఁ జేరెను. 3

ఆవాల్మీకిమహాముని, తమసానదీతీరముఁజేరి యందు బురదలేనిరేవును జూచి, పక్కనున్న తన శిష్యుఁ డగు భరద్వాజునితో నిట్లని చెప్పెను. ౪

ఓ భరద్వాజుఁడా! సత్పురుషునిహృదయమువలె నిష్పంకమై, నిర్మలమై, మనోహరమై యుండు నీరేవును జూడుము. ౫

న్యస్యతాం కలశస్తాత దీయతాం వల్కలం మమ,
ఇదమేవావగాహిష్యే తమసాతీర్థముత్తమమ్. ౬

ఏవముక్తో భరద్వాజో వాల్మీకేన మహాత్మనా,
ప్రాయచ్ఛత మునేస్తస్య వల్కలం నియతో గురోః. ౭
స శిష్యహస్తాదాదాయ వల్కలం నియతేంద్రియః,
విచచార హ పశ్యంస్తత్సర్వతో విపులం వనమ్. ౮

తస్యాభ్యాశే తు మిథునం చరంతమనపాయినమ్,
దదర్శ భగవాంస్తత్ర క్రౌంచయోశ్చారునిస్వనమ్. ౯

తస్మాత్తు మిథునాదేకం పుమాంసం పాపనిశ్చయః,
జఘాన వైరనిలయో నిషాదస్తస్య పశ్యతః. ౧౦

తం శోణితపరీతాంగం వేష్టమానం మహీతలే,
భార్యాతు నిహతం దృష్ట్వా రురావ కరుణాం గిరమ్. ౧౧
వియుక్తా పతినా తేన ద్విజేన సహచారిణా,
తామ్రశీర్షేణ మత్తేన పత్రిణా సహితేనవై. ౧౨

తదాతు తం ద్విజం దృష్ట్వా నిషాదేన నిపాతితమ్,
ఋషేర్ధర్మాత్మనస్తస్య కారుణ్యం సమపద్యత. ౧౩

'నాయనా! జలపాత్రమును గ్రిందనుంచుము. నాకు నారచీర నిమ్ము. శ్రేష్ఠమైన యీతమసాతీర్థమునందే స్నానముచేసెదను.' అని వాల్మీకి శిష్యునితోఁ జెప్పెను. ౬

ఈప్రకారము, మహాత్ముఁ డగు వాల్మీకి యడుగఁగా, గురువిధేయుం డైన భరద్వాజుఁ డావాల్మీకికి నారచీరనిచ్చెను. ౭

ఆవాల్మీకి, భరద్వాజుని చేతినుంచి నారచీరను బుచ్చుకొని తా నింద్రియనిగ్రహము గలవాఁ డైనను, విశాలమగు నావనము నంతయుఁ జూచుచు సంచరించెను ఆశ్చర్యము. ౮

శాపానుగ్రహాది మాహాత్మ్యముగల వాల్మీకిమహర్షి, యావనములో నాతమసాతీర్థమునకు సమీపముననే, సంచరించుచు మనోహరంబుగఁ గూయుచున్నవియు, క్షణకాలమైన నెడఁబాటు లేనివియు నగు క్రౌంచపక్షి దంపతులం జూచెను. ౯

సమస్త జంతువులయందును సహజమైన పగగలిగి క్రూరముగా జీవించుచు నొక బోయవాఁడు, ఆక్రౌంచపక్షిదంపతులను డగ్గఱి, యం దొకటైన పురుషపక్షిని, దానింజూచుచున్న వాల్మీకి మహామునినిగూడ నాదరింపక చంపెను. ౧౦

భార్యయగు క్రౌంచి, ప్రశస్తములగు ఱెక్కలను, ఎఱ్ఱనితలయును గలిగి రతిపరవశతచేఁ బ్రకాశింపుచుఁ దనకుఁ బెనిమిటియై సహచారియై మనః ప్రియమై యున్న క్రౌంచముచే విడువఁబడినదై, బోయవానిచేఁ జంపఁబడి నేలంబొరలుచు నెత్తుటందోఁగిపడియున్న యాక్రౌంచమును జూచి, కనికరము పుట్టునట్టు లేడ్చెను. ౧౧, ౧౨

అప్పుడు బోయవానిచేఁ బడఁద్రోయఁబడిన యాక్రౌంచమును జూచి ధర్మస్వభావముగల యావాల్మీకిమహర్షికి దయపుట్టెను. ౧౩

తతః కరుణవేదిత్వాదధర్మోఽయమితి ద్విజః,
నిశామ్య రుదతీం క్రౌంచీమిదం వచనమబ్రవీత్. ౧౪

మానిషాద ప్రతిష్ఠాం త్వ మగమశ్శాశ్వతీస్సమాః,
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్. ౧౫

తస్యైవం బ్రువతశ్చింతా బభూవ హృది వీక్షతః,
శోకార్తేనాస్య శకునేః కిమిదం వ్యాహృతం మయా. ౧౬

చింతయన్ స మహాప్రాజ్ఞశ్చకార మతిమాన్ మతిమ్,
శిష్యం చైవాఽబ్రవీద్వాక్యమిదం స మునిపుంగవః. ౧౭

పాదబద్ధోఽక్షరసమస్తంత్రీలయసమన్వితః,
శోకార్తస్య ప్రవృత్తో మే శ్లోకో భవతు నాన్యథా. ౧౮

శిష్యస్తు తస్య బ్రువతో మునేర్వాక్యమనుత్తమమ్,
ప్రతిజగ్రాహ సంహృష్టస్తస్య తుష్టోఽభవద్గురుః. ౧౯

సోఽభిషేకం తతః కృత్వా తీర్థే తస్మిన్ యథావిధి,
తమేవ చింతయన్నర్థముపావర్తత వై మునిః. ౨౦

48(a)



వాల్మీకిమహాముని మగక్రౌంచపక్షినిఁజంపిన
బోయవానిని శపించుట—పుట. 48. బాల.

A

48(b)

అటుపిమ్మట, ఆవాల్మీకిమహాముని యేడ్చుచున్న క్రౌంచిని జూచి, దయగలవాఁడై, "రతికాలమందుఁ జంపుట పాడికాదు" అని తలంచుచు నిట్లని చెప్పెను. ౧౪

నిర్భాగ్యుఁ డైన యోబోయవాఁడా! క్రౌంచపక్షిదంపతుల దగ్గఱి యందు మన్మథపరవశమగు నొకదానిం జంపితివి, కావున నీవు, శాశ్వతకాలము ప్రతిష్ఠనుబొందక పోయెదవుగాక అని పలికెను. ౧౫

ఆక్రౌంచదంపతులను జూచి 'మానిషాదే' త్యాదివాక్యమును బలికిన యావాల్మీకిమహర్షికి హృదయమునందు "ఈపక్షిం జూచి దుఃఖితుఁడ నైన నే నెట్టివాక్యమును బలికితిని?" అని చింత పుట్టినది. ౧౬

మహాపండితుఁడును బుద్ధిమంతుఁడు నగు వాల్మీకిమహాముని యీప్రకార మాలోచన సేయుచు వక్ష్యమాణప్రకారముగ నిశ్చయించి శిష్యునితో నిట్లని చెప్పెను. ౧౭

దుఃఖితుఁడ నైన నాముఖమువలన నిర్గమించి నాలుగు పాదములు గలదై ప్రతిపాదమును సమసంఖ్యగల యక్షరముతోఁగూడినదై వీణయం దారోపించి నృత్తగీతవాద్యములతోఁ బాడఁదగియున్న యీగ్రంథము శ్లోకమను పేరం బ్రసిద్ధమగుఁ గాక! మఱి వేఱు పేరం జెప్పందగదు. ౧౮

భరద్వాజుఁడు తనగురువు వాల్మీకిమహామునిచేఁ జెప్పఁబడి, శ్రీమద్రామాయణార్థ సంగ్రహమగుటచే సర్వోత్తమమై వెలుఁగుచున్న 'మానిషాదే' త్యాది వాక్యమును, వాగ్విధేయముగాఁ జేసికొనెను; వాల్మీకి మహామునియును అందుకుఁ దన శిష్యునియందుఁ బ్రీతిగలవాఁడాయెను. ౧౯

పిమ్మట వాల్మీకిమహాముని యాతమసాతీర్థమునందు యథాశాస్త్రముగ మాధ్యాహ్నికస్నాన మొనరించి యాకస్మికముగఁ దన నోటనుండి ఛందోబద్ధము బరమార్థప్రతిపాదకమునగు శ్లోకము వెడలుటను గుఱించియే చింతించుచు నాశ్రమముదట్టు మఱలెను. ౨౦

భరద్వాజ స్తతశ్శిష్యో వినీతశ్శ్రుతవాఙ్ మునిః,
కలశం పూర్ణమాదాయ పృష్ఠతోఽనుజగామహ. ౨౧

స ప్రవిశ్యాశ్రమపదం శిష్యేణ సహ ధర్మవిత్,
ఉపవిష్టః కథాశ్చాన్యాశ్చకార ధ్యానమాస్థితః. ౨౨

ఆజగామ తతో బ్రహ్మా లోకకర్తా స్వయంప్రభుః,
చతుర్ముఖో మహాతేజా ద్రష్టుం తం మునిపుంగవమ్. ౨౩

వాల్మీకిరథ తం దృష్ట్వా సహసోత్థాయ వాగ్యతః,
ప్రాంజలిః ప్రయతో భూత్వా తస్థౌ పరమవిస్మితః. ౨౪

పూజయామాస తం దేవం పాద్యార్ఘ్యాసనవందనైః,
ప్రణమ్య విధివచ్చైనం పృష్ట్వాఽనామయమవ్యయమ్. ౨౫

వాల్మీకిమహాముని యాశ్రమముతట్టు మఱలఁగానే వినయసంపన్నుండై సమస్తశాస్త్రముల నెఱింగి, బ్రహ్మానుసంధానము సేయుచు వాల్మీకికి శిష్యుఁడై యున్న భరద్వాజుఁడు జలపూర్ణమగు కలశమును దీసికొని, యావాల్మీకిని వెంబడించెను. ౨౧

సమస్త ధర్మముల నెఱింగిన యా వాల్మీకిమహాముని శిష్యునితోఁ గూడ నాశ్రమమును బ్రవేశించి, సుఖాసనంబునఁ గూర్చుండి, అకారణముగ బోయవాఁడు చారుస్వరం బగు క్రౌంచమును జంపుట, ఆకస్మికముగఁ దననోట ఛందోబద్ధమును విచిత్రార్థప్రతిపాదకము నగు శ్లోకరూపవాక్యము వెడలుట వీటినిగుఱించి చింతింపుచునే బ్రహ్మయజ్ఞపారాయణము మొదలగు క్రియాకలాపము నిర్వర్తించెను. ౨౨

అటువెనుక, సమస్తలోకములను సృజించువాఁడును సమస్తలోకముల కధిపుండును నాలుగు మోములచే నొక్కట నాలుగు వేదముల నుచ్చరింప సమర్థుండును మహాప్రభావుండు నగు బ్రహ్మదేవుఁడు మునిశ్రేష్ఠుఁ డైన యావాల్మీకిమహామునిం జూడ నేతెంచెను. ౨౩

వాల్మీకిమహాముని బ్రహ్మదేవునిఁ జూచుచునే, "ఊర్ధ్వం ప్రాణాహ్యుత్క్రామంతియూనస్థవిరఆగతే, ప్రత్యుత్థానాభివాదాభ్యాం పునస్తాన్ ప్రతిపద్యతే" (ముదుసలివాఁడు దగ్గఱకు వచ్చుచుండఁగనే ప్రాయపువాని ప్రాణంబులు పైకిఁ బోవంజూచును. అతం డెదుర్కొనుట నమస్కరించుటలచే మఱల, వానిఁ బొందును.) అను శాస్త్రమురీతిని, దనప్రాణములు పోఁ జూచు నను భయంబున దిగ్గనలేచి, మిక్కిలి యాశ్చర్యమునుబొందినవాఁడై మౌనము ధరించి, చేమోడ్పు గీలుకొల్పి పరిశుద్ధహృదయుండై నిలిచెను.

వాల్మీకిమహాముని బ్రహ్మదేవుని యథాశాస్త్రముగ నమస్కరించి, యవిచ్ఛిన్నమగు కుశలమును బృచ్ఛించి, యర్ఘ్యపాద్యాసనముల చేతను స్తుతులచేతను బూజించెను. ౨౪

అథోపవిశ్య భగవానాసనే పరమార్చితే,
వాల్మీకయే మహర్షయే సందిదేశాసనం తతః,

బ్రహ్మణా సమనుజ్ఞాతస్సోఽప్యుపావిశదాసనే, ౨౬॥
ఉపవిష్టే తదా తస్మిన్ సాక్షాల్లోకపితామహే,
తద్గతేనైవ మనసా వాల్మీకిర్ధ్యానమాస్థితః. ౨౭॥
పాపాత్మనా కృతం కష్టం వైరగ్రహణబుద్ధినా,
యస్తాదృశం చారురవం క్రౌంచం హన్యాదకారణాత్. ౨౮॥

శోచన్నేవ ముహుః క్రౌంచీముపశ్లోకమిమం పునః,
జగావంతర్గతమనా భూత్వా శోకపరాయణః. ౨౯॥

తమువాచ తతో బ్రహ్మా ప్రహసన్మునిపుంగవమ్,
శ్లోకఏవ త్వయా బద్ధో నాత్ర కార్యా విచారణా. ౩౦॥

మచ్ఛందాదేవ తే బ్రహ్మన్ ప్రవృత్తేయం సరస్వతీ,
రామస్య చరితం సర్వం కురు త్వమృషిసత్తమ. ౩౧॥

ధర్మాత్మనో గుణవతో లోకే రామస్య ధీమతః,
వృత్తం కథయ ధీరస్య యథా తే నారదాచ్ఛ్రుతమ్. ౩౨॥
రహస్యంచ ప్రకాశంచ యద్వృత్తం తస్య ధీమతః,
రామస్య సహసౌమిత్రే రాక్షసానాంచ సర్వశః. ౩౩॥
వైదేహ్యాశ్చాపి యద్వృత్తం ప్రకాశం యదివా రహః,
తచ్చాప్యవిదితం సర్వం విదితం తే భవిష్యతి. ౩౪॥

భగవంతుఁ డగు బ్రహ్మదేవుఁడు పరమపూజిత మగు, నుత్తమాసన మందుఁ గూర్చుండి, ఋషిశ్రేష్ఠుం డగు వాల్మీకిమహామునిం గూర్చుండ నియోగించెను. ౨౬

సర్వలోకంబులకును పితామహుం డైన బ్రహ్మదేవుఁడు ప్రత్యక్షముగాఁ గూర్చుండియున్నను వాల్మీకి మహాముని యాక్రౌంచమునందే మనస్సునుంచి చింతింపసాగెను. ౨౭

రతిపరవశమై మనోహరముగఁ గూయుచుండునట్టి క్రౌంచమును నిష్కారణముగఁ జంపఁ గలిగిన పాపస్వరూపుఁడును వైరోపజీవియు నగు నాబోయవాఁడు భయంకర మగు కార్యముఁ జేసెను అని చింతించెను. ౨౮

దుఃఖపరవశుం డగు వాల్మీకిమహర్షి హృదయగతమగు 'మా నిషాదే' త్యాదిశ్లోకార్థమును జింతింపుచు మఱల నాయాఁడు క్రౌంచపక్షిని దలంచి పలుమాఱు దుఃఖింపుచు, 'మానిషాదే' త్యాది శ్లోకమును బఠించెను. ౨౯

వాల్మీకి యాశ్లోకమును బఠింపఁగా విని, బ్రహ్మదేవుఁడు, మునిశ్రేష్ఠుఁ డగు నా వాల్మీకిని జూచి, "ఇతఁడు నాదునియోగంబునఁ దనజిహ్వాగ్రమం దవతీర్ణ యగు సరస్వతీదేవి నెఱుంగఁడు" అని నవ్వుచు, "నీచే గ్రథితం బైన వాక్యము శ్లోకమేయగును. ఈవిషయంబునఁ జింతింపవలదు" అని చెప్పెను.

ఓవాల్మీకి మహామునీ! నాయొక్క యిచ్ఛవలననే నీముఖమునుండి యీ 'మానిషాదే' త్యాదిశ్లోకము వెడలినది; ఋషిశ్రేష్ఠుఁడా! నీవు రామకథ నంతయు శ్లోకరూపముగాఁ జేయుఁము. ౩౦

ధర్మస్వభావుండును లోకమునందుఁ బ్రశస్తంబులగు సమస్తగుణములు గలవాఁడును బండితుండును ధైర్యశాలియు నగు రాముని చరిత్రమును నీవు నారదునివలన వినినట్లు చెప్పుము. ౩౨

లక్ష్మణసహితుఁ డైన రామునియొక్కయు రాక్షసులయొక్కయు సీతాదేవి యొక్కయు భరతాదుల యొక్కయు రహస్యముగాఁగాని ప్రకాశముగాఁ గాని నడచినచరిత్ర మంతయు నిప్పుడు నీకుఁ దెలియకున్నను ఇఁక స్పష్టముగాఁ దెలియఁ బోవుచున్నది. ౩౩, ౩౪

న తేవాగనృతా కావ్యే కాచిదత్ర భవిష్యతి,
కురు రామకథాం పుణ్యాం శ్లోకబద్ధాం మనోరమామ్. ౩౫॥

యావత్ స్థాస్యంతి గిరయస్సరితశ్చ మహీతలే,
తావద్రామాయణకథా లోకేషు ప్రచరిష్యతి. ౩౬॥

యావద్రామాయణకథా త్వత్కృతా ప్రచరిష్యతి,
తావదూర్ధ్వమధశ్చ త్వం మల్లోకేషు నివత్స్యసి. ౩౭॥

ఇత్యుక్త్వా భగవాన్ బ్రహ్మా తత్రైవాంతరధీయత,
తతస్సశిష్యో భగవాన్మునిర్విస్మయమాయయౌ. ౩౮॥

తస్య శిష్యాస్తతస్సర్వే జగుశ్శ్లోకమిమం పునః,
ముహుర్ముహుః ప్రీయమాణాః ప్రాహుశ్చ భృశవిస్మితాః. ౩౯॥
సమాక్షరైశ్చతుర్భిర్యః పాదైర్గీతో మహర్షిణా,
సోఽనువ్యాహరణాద్భూయశ్శ్లోకశ్శ్లోకత్వమాగతః. ౪౦॥
తస్య బుద్ధిరియం జాతా మహర్షేర్భావితాత్మనః,
కృత్స్నం రామాయణం కావ్యమీదృశైః కరవాణ్యహమ్. ౪౧॥

ఉదారవృత్తార్థపదైర్మనోరమై
స్తదాస్య రామస్య చకార కీర్తిమాన్,
సమాక్షరైశ్శ్లోకశతైర్యశస్వినో
యశస్కరం కావ్యముదారధీర్మునిః. ౪౨॥

ఈకావ్యమందు నీవు చెప్పిన యొకమాటయైన నసత్యము కానేరదు; నీవు శ్లోకములచే రామకథను జేయుము. అది వినువారి సమస్తపాపములఁ బోఁగొట్టుచు వినిన యుత్తరక్షణమునందే పరమానందమును బుట్టించుచుండును.

పర్వతములును నదులును భూతలమం దెంతవఱకుండఁగలవో? అంతవఱకు నీవు చేసిన రామాయణము సప్తలోకములయందును బ్రచారమును బొందఁగలదు. (ఈరామాయణం బెంతవఱకుఁ బ్రచారముగలిగియుండునో? అంతవఱకును నీదు కీర్తి లోకంబులయందు వ్యాపించి యుండును.) ౩౬౫

నీవు చేసినరామాయణం బెంతవఱకుఁ బ్రచారము గలిగియుండునో అంతవఱకు నాచే సృజింపఁబడిన యూర్ధ్వలోకముల యందును అధోలోకములయందును ఎదురులేక సంచరింపుచుండఁగలవు అని చెప్పెను. ౩౭౫

ఈప్రకారము వాల్మీకి కుపదేశించి, బ్రహ్మదేవుఁ డాయాసనము నందుండియే అంతర్ధానము బొందెను; ఆపిమ్మట బ్రహ్మదేవుఁ డుపదేశించిన యర్థమును దలంచి, వాల్మీకిమహాముని శిష్యునితోఁగూడి నాశ్చర్యమును బొందెను. ౩౮౫

ఆవెనుక వాల్మీకి శిష్యులందఱును మాటిమాటికి సంతసింపుచు మఱల నీ 'మానిషాదే' త్యాది శ్లోకమును బఠించి, యొండొరులకుఁ జెప్పికొనిరి. ౩౯౫

సమానమైన సంఖ్యగల నాలుగు పాదములతో వాల్మీకిచేఁ జెప్పఁబడిన శ్లోకలక్షణముగలిగి యున్నశ్లోకము శిష్యులచే మాటిమాటికిఁ బఠింపఁబడుటం బట్టి మఱల శ్లోకమైనది. ౪౦౫

వాల్మీకిమహాముని పరమాత్మధ్యానము సేయుచు "రామాయణకావ్యమునంతయుఁ దఱచుగా 'మానిషాదే' త్యాదిశ్లోకమువంటి శ్లోకములతోఁ జేసెద" నను బుద్ధి కలవాఁడయ్యెను. ౪౧౫

కీర్తిమంతుఁడును మహాబుద్ధిమంతుఁడు నగు వాల్మీకిమహాముని యశస్వియగు రాముని మాహాత్మ్యమును దెలుపునట్టికావ్యమును మనోహరములైనవియును ఉత్తమములగు పద్యముల నర్థముల శబ్దములం బ్రకాశింపుచున్నవియును సమాక్షరములు గలిగినవియు నగు ననేక శతశ్లోకములతోఁ జేసెను. ౪౨౫

తదుపగతసమాససంధియోగం
సమమధురోపనతార్థవాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరసశ్చ వధం నిశామయధ్వమ్. ౪౩౫

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
బాలకాండే, ద్వితీయస్సర్గః.

తృతీయస్సర్గః

శ్రుత్వా వస్తుసమగ్రం తద్ధర్మాత్మా ధర్మసంహితమ్,
వ్యక్తమన్వేషతే భూయో యద్వృత్తం తస్య ధీమతః. ౧

ఉపస్పృశ్యోదకం సమ్యఙ్మునిస్స్థిత్వా కృతాంజలిః,
ప్రాచీనాగ్రేషు దర్భేషు ధర్మేణాన్వేషతే గతిమ్. ౨

రామలక్ష్మణసీతాభీ రాజ్ఞా దశరథేన చ,
సభార్యేణ సరాష్ట్రేణ యత్ప్రాప్తం తత్ర తత్త్వతః. ౩
హసితం భాషితం చైవ గతిర్యా యచ్చ చేష్టితమ్,
తత్సర్వం ధర్మవీర్యేణ యథావత్సంప్రపశ్యతి. ౪
స్త్రీతృతీయేన చ తదా యత్ప్రాప్తం చరతా వనే,
సత్యసంధేన రామేణ తత్సర్వం చాన్వవేక్షితమ్. ౫

తతః పశ్యతి ధర్మాత్మా తత్సర్వం యోగమాస్థితః,
పురా యత్తత్ర నిర్వృత్తంపాణావామలకం యథా. ౬

జనులారా! శాస్త్రప్రాప్తము లైన సమాసములు సంధులును వ్యుత్పత్తి యును గలిగి, సమములును మధురములును స్పష్టార్థములు నగు వాక్యములతోఁ గూడియుండునట్లు రావణవధమునుగుఱించి వాల్మీకిచేఁ జేయఁబడిన రామ చరిత్రమును (రామాయణమును) వినుఁడు. ౪౩౫

ఇట్లు ఋషిప్రోక్తమైన రామాయణ మను నాదికావ్యమునందలి
బాలకాండమునందు రెండవసర్గము ముగిసినది.

మూడవసర్గము

ధర్మస్వభావుఁడైన వాల్మీకి నారదుఁడు చెప్పఁగా ధర్మసహితం బగు రామకథను సమగ్రముగ వినియును అంతకన్న నధికమైన చరిత్రభాగమును దెలియఁగోరి యాలోచించెను. ౧

వాల్మీకి చక్కఁగా జలము నాచమించి, తూర్పుమొగములగు కొనలు గలుగునట్లు పఱచిన దర్భలయందుండి చేమోడ్పుగీలించి, బ్రహ్మప్రసాదము నందు మనస్సునిడి, శ్రీరామచరిత్రము నాలోచించెను. ౨

దశరథమహారాజును రామలక్ష్మణసీతాదేవులును రాజ్యములో నేమేమి చేసిరో నవ్వులును మాటలు గమనములు చేష్టలు ఇవి మొదలగు వాటి నంతయు బ్రహ్మానుగ్రహబలముచే వాల్మీకి యథార్థముగా నడిచినట్లు చక్కఁగాఁ దెలిసికొనెను. ౩, ౪

వాల్మీకి, సత్యప్రతిజ్ఞుఁడగు రాముఁడు సీతాలక్ష్మణులతోఁగూడి యర ణ్యములో సంచరింపుచుండునపుడు చేసినకార్యముల నన్నియునుగూడఁ దెలిసికొనెను. ౫

అటుపిమ్మట ధర్మాత్ముం డగు వాల్మీకి, పూర్వము రామాదులకు జరిగిన వృత్తాంతమంతయు నఱచేతియందలి యుసిరికకాయవలెఁ దెలిసికొనెను. ౬

తత్సర్వం తత్త్వతో దృష్ట్వా ధర్మేణ స మహాద్యుతిః,
అభిరామస్య రామస్య చరితం కర్తుముద్యతః. ౭

కామార్థగుణసంయుక్తం ధర్మార్థగుణవిస్తరమ్,
సముద్రమివ రత్నాఢ్యం సర్వశ్రుతిమనోహరమ్. ౮

స యథా కథితం పూర్వం నారదేన మహర్షిణా,
రఘువంశస్య చరితం చకార భగవానృషిః. ౯

జన్మ రామస్య సుమహద్వీర్యం సర్వానుకూలతామ్,
లోకస్య ప్రియతాం క్షాంతిం సౌమ్యతాం సత్యశీలతామ్. ౧౦

నానాచిత్రకథాశ్చాన్యా విశ్వామిత్రసమాగమే,
జానక్యాశ్చ వివాహం చ ధనుషశ్చ విభేదనమ్. ౧౧

రామరామవివాదం చ గుణాన్దాశరథేస్తథా,
తథాభిషేకం రామస్య కైకేయ్యా దుష్టభావతామ్. ౧౨

విఘాతం చాభిషేకస్య రాఘవస్య వివాసనమ్,
రాజ్ఞః శోకవిలాపం చ పరలోకస్య చాశ్రయమ్. ౧౩

ప్రకృతీనాం విషాదం చ ప్రకృతీనాం విసర్జనమ్,
నిషాదాధిపసంవాదం సూతోపావర్తనం తథా. ౧౪

గంగాయాశ్చాపి సంతారం భరద్వాజస్య దర్శనమ్,
భరద్వాజాభ్యనుజ్ఞానాచ్చిత్రకూటస్య దర్శనమ్. ౧౫

వాస్తుకర్మనివేశం చ భరతాగమనం తథా,
ప్రసాదనం చ రామస్య పితుశ్చ సలిలక్రియామ్. ౧౬

మహాతేజుం డగు వాల్మీకి యారామచరిత్రమునంతయు ధర్మశక్తిచే యథార్థముగాఁ దెలిసికొని, ధర్మార్థకామమోక్షంబు లగు చతుర్విధపురుషార్థంబుల విస్తరించి యిచ్చుటంబట్టి రత్నాకరంబగు సముద్రంబునుబోలియున్నది యును వినువారియొక్క కర్ణహృదయంబులెల్ల నానందింపఁజేయునదియును శ్రుతిరహస్యార్థప్రతిపాదకంబు నగు సమస్తగుణంబులచే నొప్పుచున్న రాముని చరిత్రంబుఁ జేయ నారంభించెను. ౭, ౮

భగవంతుఁ డగు నావాల్మీకిమహర్షి, నారదమహాముని మునుపు తనకుఁ జెప్పియుండినట్లు రఘువంశమందుఁ బుట్టిన రామునిచరిత్రమును జేసెను. ౯

రామునియవతారమును, అతని మహాపరాక్రమమును, అతఁ డందఱు ననుకూలముగనుండుటను, అతఁడు లోకమునకంతయుఁ బ్రియుఁడగుటను, అతని యోర్పును, అతని సత్యస్వభావతను, అతని సౌందర్యమును, ౧౦.

విశ్వామిత్రమహర్షితోఁ గూటమికల్గుచుండ నెన్నియోవింతలగు కథలును, సీతమున్నగువారి కల్యాణమును, ఈశ్వరధనుర్భంగమును, ౧౧.

పరశురామభంగంబును, శ్రీరామగుణములను, పట్టాభిషేకప్రయత్నమును, కైకేయిచెడుగు బుద్ధిని, ౧౨

రాజ్యాభిషేక భంగమును, శ్రీరామవనవాసమును, దశరథుని పుత్రశోకము, స్వర్గతిని, ౧౩

జనవిషాదమును, స్వజనవిరహమును, నిషాదపతి సంభాషణమును, సారథి మఱలుట, ౧౪

గంగామహానది దాటుటను, భరద్వాజమహర్షిని జూచుటను, వారి యనుమతిచే చిత్రకూటపర్వతమును జూచుటను, ౧౫

పర్ణశాలానిర్మాణమును, భరతుఁడు శ్రీరామసన్నిధికి వచ్చుటను, రాముని వేఁడుకొనుటను, పితృతర్పణమును, ౧౬.

పాదుకా ఽగ్ర్యాభిషేకం చ నందిగ్రామనివాసనమ్,
దండకారణ్యగమనం విరాధస్య వధం తథా. ౧౭

దర్శనం శరభంగస్య సుతీక్ష్ణేన సమాగమమ్,
అనసూయా సహాస్యా మప్యంగరాగస్య చార్పణమ్. ౧౮

అగస్త్యదర్శనం చైవ జటాయో రభిసంగమమ్,
పంచవట్యాశ్చ గమనం శూర్పణఖ్యాశ్చ దర్శనమ్. ౧౯
శూర్పణఖ్యాశ్చ సంవాదం విరూపకరణం తథా,
వధం ఖరత్రిశిరసో రుత్థానం రావణస్య చ. ౨౦
మారీచస్య వధం చైవవై దేహ్యా హారణం తథా,
రాఘవస్య విలాపంచ గృధ్రరాజనిబర్హణమ్. ౨౧
కబంధదర్శనంచైవ పంపాయాశ్చాపి దర్శనమ్,
శబర్యా దర్శనంచైవ హనూమద్దర్శనం తథా. ౨౨
ఋశ్యమూకస్య గమనం సుగ్రీవేణ సమాగమమ్,
ప్రత్యయోత్పాదనం సఖ్యం వాలిసుగ్రీవనిగ్రహమ్. ౨౩
వాలిప్రమథనం చైవ సుగ్రీవప్రతిపాదనమ్,
తారావిలాపం సమయం వర్షరాత్రనివాసనమ్. ౨౪
కోపం రాఘవసింహస్య బలానాముపసంగ్రహమ్,
దిశః ప్రస్థాపనం చైవ పృథివ్యాశ్చ నివేదనమ్. ౨౫
అంగుళీయకదానంచ ఋక్షస్య బిలదర్శనమ్,
ప్రాయోపవేశనం చాపి సంపాతేశ్చాపి దర్శనమ్. ౨౬
పర్వతారోహణం చాపి సాగరస్యచ లంఘనమ్,
సముద్రవచనాచ్చైవ మైనాకస్య చ దర్శనమ్. ౨౭

భరతుఁడు శ్రేష్ఠము లైన రామపాదుకలకుఁ బట్టాభిషేకము సేయుటను, నంది గ్రామమందు నివసించుటను, రాముఁడు దండకారణ్యమునకుఁ బోవుటను, విరాధునిం జంపుటను, ౧౭

రాముఁడు శరభంగుని జూచుటను, సుతీక్ష్ణునితోఁ జేరుటను, సీతాదేవి యనసూయాదేవితోఁ గూడఁ గూర్చుండుటను, ఆ యనసూయాదేవి సీతాదేవికిఁ జందనంపుమైపూఁత నిచ్చుటను, ౧౮

అగస్త్యమహామునిని జూచుటయును, జటాయుసమాగమమును, పంచవటీగమనమును, శూర్పణఖను జూచుటను, ౧౯

శూర్పణఖా సంభాషణమును, శూర్పణఖాకర్ణనాసాచ్ఛేదమును, ఖరత్రిశిరోసురసంహారమును, రావణుని ప్రయాణమును, ౨౦

మారీచుని జంపుటను, సీతాపహరణమును, రాముఁడు విలపించుటను, జటాయు మరణమును, ౨౧

కబంధుని జూచుటను, పంపానదిం గనుఁగొనుటను, శబరి నవలోకించుటను, హనుమంతు వీక్షించుటను, ౨౨

ఋశ్యమూకపర్వతమునకుఁ బోవుటను, సుగ్రీవుని చేరికను, వాని నమ్మించుటను, స్నేహమును, వాలీ సుగ్రీవుల యుద్ధమును, ౨౩

వాలీసంహరణమును, సుగ్రీవునకు రాజ్యమునిచ్చుటను, తార యేడ్చుటను, రామసుగ్రీవుల సంకేతమును, వర్షాకాలయాపనమును, ౨౪

రామచంద్రుని కోపమును, సైన్యముఁ గూర్చుటను, అచ్చటచ్చటికి సైన్యములఁ బంపుటను, దేశస్థితిఁ జెప్పుటను, ౨౫

రాముఁడు హనుమంతున కుంగరమునిచ్చుటను, హనుమదాదులు ఋక్షబిల మను నొక గొప్ప గుహను జూచుటను, వారలు సీతం గానక మరణార్థము సిద్ధపడుటను, వారలు సంపాతిం జూచుటను, ౨౬

మహేంద్రపర్వత మెక్కుటను, హనుమంతుఁడు సముద్రము దాఁటుటను, సముద్రుని మాటమీఁద మైనాకపర్వతమును జూచుటను, ౨౭

సింహికాయాశ్చ నిధనం లంకామలయదర్శనమ్,
రాత్రౌ లంకాప్రవేశంచ ఏకస్యాథ విచింతనమ్. ౨౮
దర్శనం రావణస్యాపి పుష్పకస్య చ దర్శనమ్,
ఆపానభూమిగమన మవరోధస్య దర్శనమ్. ౨౯
అశోకవనికాయానం సీతాయాశ్చాపి దర్శనమ్,
అభిజ్ఞానప్రదానం చ రావణస్య చ దర్శనమ్. ౩౦
రాక్షసీతర్జనం చైవ త్రిజటాస్వప్నదర్శనమ్,
మణిప్రదానం సీతాయా వృక్షభంగం తథైవచ. ౩౧
రాక్షసీవిద్రవం చైవ కింకరాణాం నిబర్హణమ్,
గ్రహణం వాయుసూనోశ్చ లంకాదాహాభిగర్జనమ్. ౩౨
ప్రతిప్లవనమేవాథ మధూనాం హరణం తథా,
రాఘవాశ్వాసనం చాపి మణినిర్యాతనం తథా. ౩౩
సంగమం చ సముద్రేణ నళసేతోశ్చ బంధనమ్,
ప్రతారంచ సముద్రస్య రాత్రౌ లంకావరోధనమ్. ౩౪

విభీషణేన సంసర్గం వధోపాయనివేదనమ్,
కుంభకర్ణస్య నిధనం మేఘనాదనిబర్హణమ్. ౩౫
రావణస్య వినాశంచ సీతావాప్తిమరేః పురే,
విభీషణాభిషేకంచ పుష్పకస్యచ దర్శనమ్. ౩౬
అయోధ్యాయాశ్చ గమనం భరతేన సమాగమమ్,
రామాభిషేకాభ్యుదయం సర్వసైన్యవిసర్జనమ్,
స్వరాష్ట్రరంజనం చైవ వైదేహ్యాశ్చ విసర్జనమ్. ౩౭½

సింహికామరణమును, లంకాస్థితమలయపర్వతదర్శనమును, రాత్రి లంకఁ జొచ్చుటను, హనుమంతుని యాలోచనమును, ౨౮

రావణునిఁ జూచుటను, పుష్పకము గనుటను, మద్యము త్రావు చోటికేగుటను, అంతఃపురము వీక్షించుటను, ౨౯

అశోకవనమునకు వెళ్లుటను, సీతాదేవిని జూచుటను, ఉంగర మొసఁగుటను, మఱియు రావణాసురుని జూచుటను, 3౦

రాక్షసుల యదల్పును, త్రిజట కలను జూచుటను, సీతాదేవి హనుమంతునికి శిరోరత్నమిచ్చుటను, చెట్లను బడఁగొట్టుటను, 3౧

రాక్షసస్త్రీలపలాయనమును, రావణభటుల జంపుటను, హనూమద్బంధనమును. లంకాదాహమువలన గర్జనమును, 3౨

మఱల సముద్రము దాఁటుటను, తేనెఁద్రావుటను, రామునికి శిరోరత్నము నప్పగించుటను, 33

రాముఁడు ససైన్యముగ సముద్రముఁజేరుటను, నళుఁడు సేతువు బంధించుటను, ఎల్లరు సముద్రముదాఁటుటను, రాత్రివేళ కపులు లంకను ముట్టడించుటను, 3౪

విభీషణునితోడఁ గలయికను, వాఁడు రావణుని జంపువెరవును జెప్పుటను, కుంభకర్ణ మరణమును, ఇంద్రజిన్నిధనమును, 3౫

రావణసంహారమును, లంకాపట్టణమున సీతను పొందుటను, విభీషణ పట్టాభిషేకమును, కుబేరునిపుష్పకమును జూచుటను, 3౬

అయోధ్యాపురప్రవేశమును, భరతునితో చేరుటను, శ్రీరామసామ్రాజ్య పట్టాభిషేకమును, సైన్యము నెల్లను బంపించుటను, స్వరాజ్యరంజనమును, సీతను వదలుటను, 3౭

అనాగతంచ యత్కించి ద్రామస్య వసుధాతలే,
తచ్చకారోత్తరే కావ్యే వాల్మీకిర్భగవానృషిః. ౩౯

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
బాలకాండే, తృతీయస్సర్గః.

చతుర్థస్సర్గః

ప్రాప్తరాజ్యస్య రామస్య వాల్మీకిర్భగవానృషిః,
చకార చరితం కృత్స్నం విచిత్రపదమాత్మవాన్. ౧

చతుర్వింశత్సహస్రాణి శ్లోకానాముక్తవానృషిః,
తథా సర్గశతాన్ పంచ షట్కాండాని తథోత్తరమ్. ౨
కృత్వాపి తన్మహాప్రాజ్ఞస్సభవిష్యం సహోత్తరమ్,
చింతయామాస కోన్వేతత్ప్రయుంజీయాదితి ప్రభుః. ౩

తస్య చింతయమానస్య మహర్షేర్భావితాత్మనః,
అగృహ్ణీతాం తతః పాదౌ మునివేషౌ కుశీలవౌ. ౪

కుశీలవౌతు ధర్మజ్ఞౌ రాజపుత్రౌ యశస్వినౌ,
భ్రాతరౌ స్వరసంపన్నౌ దదర్శాశ్రమవాసినౌ. ౫
సతు మేధావినౌ దృష్ట్వా వేదేషు పరినిష్ఠితౌ,
వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః. ౬
కావ్యం రామాయణంకృత్స్నంసీతాయాశ్చరితంమహత్,
పౌలస్త్యవధ మిత్యేవ చకార చరితవ్రతః. ౭

సీతా విసర్జనమునకుఁ బూర్వము జరిగిన కథాభాగము షట్కాండములయందును, సీతావిసర్జనము మొదలగు భవిష్యత్కథాభాగము నుత్తరకాండము నందును, భగవంతుఁ డగు వాల్మీకిమహర్షి యభివర్ణించెను. ౩౮-౪

ఇది పరమార్థచంద్రికాఖ్యానంబను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు బాలకాండమున మూఁడవసర్గ ముగిసినది.

నాల్గవసర్గము

భగవంతుఁడును "నానృషిః కురుతే కావ్యం" (ఋషిగానివాఁడు కావ్యము సేయఁజాలఁడు) అనునట్లు, ఋషియగుటంజట్టి కావ్యము సేయ సమర్థుండునగు వాల్మీకి, రాముఁడు రాజ్యమును బాలింపుచుండఁగా, నతనిచరిత్రమంతయు విచిత్రంబులగు శబ్దములతోఁ జేసెను. ౧

వాల్మీకిమహర్షి ఇరువదినాలుగువేల శ్లోకములును, ఐదునూఱుల సర్గలును, ఏడు కాండములును ఉండునట్లు రామాయణమును జేసెను. ౨

పండితశ్రేష్ఠుఁడును సమర్థుండునగు వాల్మీకి, శ్రీరామపట్టాభిషేకమునకు వెనుకటికథలను అశ్వమేధము సేయుటకు వెనుకటి భవిష్యత్కథలనుం జేర్చి, యారామకథనంతయుఁ జేసి, "దీని నెవ్వఁడు పఠించి లోకమునందుఁ బ్రవర్తిల్లఁ జేయును" అని యాలోచించెను. 3

ఆవాల్మీకిమహాముని తగినశిష్యుఁడు దొరకొనుటకై పరమాత్మయందు మనసునిడి చింతింపు చుండఁగా, మునివేషముల ధరించియుండు కుశలవులను రాజపుత్రులు, ఆవాల్మీకిపాదముల కభివందనముఁ జేసిరి. ౪

వాల్మీకియు, ధర్మముల నెఱింగినవారును, రాచకొమరులును, కీర్తిమంతులును, తోఁబుట్టువులును, శారీరసౌష్ఠవముగలవారునగు వారిని జూచెను. ౫

స్వతంత్రుఁ డగు వాల్మీకి, బుద్ధిశాలురును సాంగంబుగ వేదాధ్యయనముఁ జేసినవారలునగు నా కుశలవులం జూచి, తాను సీతాచరిత్రమును రావణవధమునుంగుఱించి రచించిన రామాయణం బను మహాకావ్యము నాకుశలవులకుఁ దెలియఁజెప్పెను. ౬, ౭

పాఠ్యే గేయే చ మధురం ప్రమాణైస్త్రిభిరన్వితమ్,
జాతిభిస్సప్తభిర్బద్ధం తంత్రీలయసమన్వితమ్. ౮
రసైశ్శృంగారకారుణ్యహాస్యవీరభయానకైః,
రౌద్రాదిభిశ్చ సంయుక్తం కావ్యమేతదగాయతామ్. ౯
తౌ తు గాంధర్వతత్త్వజ్ఞౌ మూర్ఛనాస్థానకోవిదౌ,
భ్రాతరౌ స్వరసంపన్నౌ గంధర్వావివ రూపిణౌ. ౧౦
బింబాదివోద్ధృతౌ బింబౌ రామదేహాత్తథాపరౌ. ౧౧

తౌ రాజపుత్రౌ కార్త్స్న్యేన ధర్మ్యమాఖ్యానముత్తమమ్,
వాచోవిధేయం తత్సర్వం కృత్వా కావ్యమనిందితౌ. ౧౨
ఋషీణాం చ ద్విజాతీనాం సాధూనాం చ సమాగమే,
యథోపదేశం తత్త్వజ్ఞౌ జగతుస్సుసమాహితౌ. ౧౩
మహాత్మానౌ మహాభాగౌ సర్వలక్షణలక్షితౌ. ౧౩½

తౌ కదాచిత్సమేతానామృషీణాం భావితాత్మనామ్,
ఆసీనానాం సమీపస్థావిదం కావ్యమగాయతామ్. ౧౪½

తచ్ఛ్రుత్వా మునయస్సర్వే బాష్పపర్యాకులేక్షణాః,
సాధుసాధ్వితి తావూచుః పరం విస్మయమాగతాః. ౧౫½

తే ప్రీతమనసస్సర్వే మునయో ధర్మవత్సలాః,
ప్రశశంసుః ప్రశస్తవ్యౌ గాయమానౌ కుశీలవౌ. ౧౬½

అహో గీతస్య మాధుర్యం శ్లోకానాం తు విశేషతః,

గానశాస్త్ర రహస్యముల నెఱిఁగి షడ్జాదిస్వరముల యుత్పత్తిస్థానంబులఁ దెలిసికొని, నాటకయోగ్యము లైన యభినయములతో, మనోహరంబగు కంఠంబున మధురస్వరంబుగ భాషింపుచు, మానుషవేషధారులగు గంధర్వులంబోలె వెలుంగుచున్నవారును మూలబింబం బగు రామదేహంబువలన సంగ్రహింపఁబడిన ప్రతిబింబముల ట్లున్నవారలు నగు నాకుశలవులు,మనోహరంబుగఁ బఠించుటకును బాడుటకునుదగి, ద్రుతమధ్యవిలంబితముల నొప్పుచు షడ్జాదిసప్తజాతులుగలిగి, శృంగారాది నవరసంబులచే రమణీయం బైన యీ రామాయణ కావ్యమును బాడిరి. ౮-౧౧

మిక్కిలి బుద్ధిశాలురును సమస్తశుభలక్షణములతోను గూడినవారునగు నారాచకొమరులు, రామాయణముయొక్క యథార్థార్థము దెలిసికొని, సావధానులై, సమస్తస్థలములయందును ధర్మమయమై యుత్తమమై పూర్వముజరిగిన చరిత్రమును జెప్పుచున్న యీరామాయణ మహాకావ్యమునంతయు నోటికి వచ్చునట్లుచేసికొని, ఋషులును ద్విజులును సాధువులును జేరుకాలముల యందుఁ బాడసాగిరి. ౧౨, ౧౩½

ఆకుశలవులు ఒకానొకప్పుడు పరమజ్ఞానులగు ఋషులుకొందఱు సభ చేరి కూర్చుండియుండఁగా, వారిసమీపమందుండి యీరామాయణకావ్యమును బాడిరి. ౧౪½

ఆఋషులు, వారి పాటను విని, మిగుల నాశ్చర్యమునుబొంది, కన్నుల నానందబాష్పములు గాఱఁగా నాకుశలవులఁ జూచి, బలే! బలే! అని మెచ్చుకొనిరి. ౧౫½

ధర్మైకబుద్ధిగల ఆఋషులందఱును సంతసించి, మధురముగా రామాయణమును బాడుటం బట్టి కొనియాడందగి యున్న కుశలవులను బ్రశంసించిరి. ౧౬½

ఈపాట మిక్కిలి మధురముగా నున్నది. శ్లోకములు మఱియు మధుర

చిరనిర్వృత్తమప్యేతత్ప్రత్యక్షమివ దర్శితమ్. ౧౭॥

ప్రవిశ్య తావుభౌ సుష్ఠు భావం సమ్యగగాయతామ్,
సహితౌ మధురం రక్తం సంపన్నం స్వరసంపదా. ౧౮॥

ఏవం ప్రశస్యమానౌ తౌ తపశ్శ్లాఘ్యైర్మహాత్మభిః,
సంరక్తతరమత్యర్థం మధురం తావగాయతామ్. ౧౯॥
ప్రీతః కశ్చి న్మునిస్తాభ్యాం సంస్థితః కలశం దదౌ,
ప్రసన్నో వల్కలం కశ్చిదదౌ తాభ్యాం మహాయశాః. ౨౦॥

ఆశ్చర్యమిదమాఖ్యానం మునినా సంప్రకీర్తితమ్,
పరం కవీనామాధారం సమాప్తం చ యథాక్రమమ్. ౨౧॥
అభిగీతమిదం గీతం సర్వగీతేషు కోవిదౌ,
ఆయుష్యం పుష్టిజనకం సర్వశ్రుతిమనోహరమ్. ౨౨॥
ప్రశస్యమానౌ సర్వత్ర కదాచిత్తత్ర గాయకౌ,
రథ్యాసు రాజమార్గేషు దదర్శభరతాగ్రజః. ౨౩॥
స్వవేశ్మ చానీయ తతో భ్రాతరౌ స కుశీలవౌ,
పూజయామాస పూజార్హౌ రామశ్శత్రునిబర్హణః. ౨౪॥
ఆసీనః కాంచనే దివ్యే స చ సింహాసనే ప్రభుః,
ఉపోపవిష్టస్సచివై ర్భ్రాతృభిశ్చ పరంతపః. ౨౫॥
దృష్ట్వాతు రూపసంపన్నౌ తావుభౌ నియతస్తథా,
ఉవాచ లక్ష్మణం రామశ్శత్రుఘ్నం భరతం తథా. ౨౬॥
శ్రూయతామిదమాఖ్యానమనయోర్దేవవర్చసోః,
విచిత్రార్థపదం సమ్యగ్గాయకౌ తావచోదయత్. ౨౭॥

ములుగా నున్నవి. ఈకావ్యము రామకథ పెద్దకాలమునకుమునుపు నడచిన దైనను ఇప్పుడు కట్టెదుట నడచుచుండునట్లు తేటగాఁ దెల్పుచున్నది. ౧౬

ఆకుశలవులు ఇద్దఱును సమమైన లయముగలిగి యేకకంఠులై, కవి యభిప్రాయము రీతిని ఆయారసముల నావిష్కరించుచు, మనోహరముగా షడ్జాదిస్వరములతోఁగూడి, రాగయుక్తమైయుండునట్లు పాడిరి. ౧౭

మిక్కిలియుఁ దపస్వులును బుద్ధిశాలురునగు మహర్షు లీప్రకారము శ్లాఘింపుచుండఁగా, మఱింత మంచిరాగములతో మిక్కిలి మధురముగాఁ బాడిరి.

ఒకానొక మహర్షి సంతసించి, ప్రేమాతిశయంబున లేచి, యాకుశలవులకు జలపాత్రము నిచ్చెను; మహాయశుండగు మఱియొకండు సంతుష్టుఁడై నారచీర నిచ్చెను. ౨౦

"సమస్తగానములయందును సమర్థులైన ఓకుశలవులారా! వాల్మీకి మహామునిచే వరుసదప్పక రచింపఁబడి, కవులకుఁ బరమాధారంబై, యాశ్చర్యావహంబై వెలుఁగుచున్న, శ్రీరామచరిత్రరూపమగు సీరామాయణంబును, ఆయుర్వృద్ధికరంబును బుష్టిప్రదంబును యుక్తస్వరావయవంబులచే నొప్పుచున్నదియు సత్యుత్తమంబు నగు గానముచేఁ బాడితిరి" అని, అశ్వమేధయజ్ఞవాటమునందును రాజమార్గాదులయందును గొనియాడఁబడుచుండుకుశలవులను రాముఁడు తానశ్వమేధయాగము సేయుచున్నప్పుడు చూచెను. ౨౧-౨౩

శత్రువులఁ జంపునట్టి యారాముఁ డాకుశలవులను దాను జూచినవెనుకనే, వారిం దన యశ్వమేధశాలాగృహమునకు రప్పించి శ్లాఘించెను. ౨౪

యజ్ఞదీక్షితుండగు రాముఁడు, దశరథునిచే స్వర్గమునుండితీసికొని రాఁబడిన స్వర్ణమయసింహాసనమునందుఁ గూర్చుండి, తోఁబుట్టువులు మంత్రులునుఁ గొలువ నిండుకొలువుండి, యతిసుందర రూపులగు నాకుశలవులం జూచి, "ఆశ్చర్యావహంబులగు శబ్దార్థంబులనొప్పు ప్రబంధమును వీరు గానము సేయఁగా వినుఁడు" అని తోడంబుట్టువులకుఁ జెప్పి, యాకుశలవుల గానము సేయ నియోగించెను. ౨౫-౨౬

తౌ చాపి మధురం రక్తం స్వఞ్చితాయతనిస్వనమ్,
తంత్రీలయవదత్యర్థం విశ్రుతార్థ మగాయతామ్. ౨౮॥

హ్లాదయత్సర్వగాత్రాణి మనాంసి హృదయాని చ,
శ్రోత్రాశ్రయసుఖం గేయం తద్బభౌ జనసంసది. ౨౯॥

ఇమౌ మునీ పార్థివలక్షణాన్వితౌ
కుశీలవౌ చైవ మహాతపస్వినౌ,
మమాపి తద్భూతికరం ప్రవక్ష్యతే
మహానుభావం చరితం నిబోధత. ౩౦॥

తతస్తు తౌ రామవచః ప్రచోదితా
వగాయతాం మార్గవిధానసంపదా,
స చాపి రామః పరిషద్గతశ్శనై
ర్బుభూషయా సక్తమనా బభూవ. ౩౧॥

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే, బాలకాండే,
చతుర్థస్సర్గః.

పంచమస్సర్గః

సర్వాపూర్వమియం యేషామాసీ త్కృత్స్నా వసుంధరా,
ప్రజాపతిముపాదాయ నృపాణాం జయశాలినామ్. ౧

ఆకుశలవులును మనోహరముగా, రాగయుక్తముగా, మిక్కిలి యొప్పా నారవముగలుగునట్లుగ, వీణె మొదలగువాని తంతువులకును తాలమున కనుగుణముగను, స్పష్టమగు నర్థము గలుగునట్లుగాఁ బాడిరి. ౨౮౪

వీనుల కానందముగలుగఁజేయు నాకుశలవులగానము, వినువారి సమస్తావయవములను, మనస్సులను, మనస్సుల కధిష్ఠానభూతములైన హృదయములను సంతసింపఁజేయుచు, జనసమాజమందంతటను బ్రకాశించెను. ౨౯౪

ఓజనులారా! ఈకుశలవులు, సాధారణముగ మునులుగా నగుపడినను రాజలక్షణములు గలిగియున్నారు. గాయకులుగానున్నను గొప్పతపస్సుగల వారలుగా నున్నారు. వీరలు, సీతావిరహముచేఁ బీడింపఁబడుచున్న నాకును గొంతసౌఖ్యము నిచ్చునదియు మహాప్రభావంబునగు సీతాచరిత్రమును జెప్పఁ బోయెదరు కాఁబట్టి, సావధానముగా వినుఁడు. ౩౦౪

అంత రాముఁడు ప్రేరేపింపఁగానే, యాకుశలవులు, "మార్గము, దేశి" యనెడు గానప్రకారములు రెంటిలోను, ముఖ్యమైనమార్గమును బట్టి పాడ నారంభించిరి. అంత రాముఁడును, "దిగ్గనలేచి వెళ్లినచో సభికులును లేనం జూతురు, దాన రసభంగ మగు" నని, మెల్లగా సింహాసనమునుండి డిగ్గి సభఁ జేరి, యాశ్రోత్రానంద మనుభవింపఁగోరి, వారి పాటను విన నాసక్తుఁడయ్యెను.

శ్రీవాల్మీకిప్రోక్తంబు నాదికావ్యంబు నగు శ్రీమద్రామాయణమునందు
బాలకాండ నాల్గవసర్గ ముగిసినది.

అయిదవసర్గము

జయశాలురైన యేరాజులదిగా నీభూమియంతయు, మనుప్రజాపతి మొదలుకొని, ఇతరరాజుల కెవ్వరికిని సంబంధము లేనట్లుండినదో (అని మూఁడవశ్లోకంబుతో నన్వయము.) ౧

యేషాం స సగరో నామ సాగరో యేన ఖానితః,
షష్టిః పుత్రసహస్రాణి యం యాంతం పర్యవారయన్. ౨

ఇక్ష్వాకూణామిదం తేషాం రాజ్ఞాం వంశే మహాత్మనామ్,
మహదుత్పన్నమాఖ్యానం రామాయణమితి శ్రుతమ్. 3
తదిదం వర్తయిష్యామి సర్వం నిఖిలమాదితః,
ధర్మకామార్థసహితం శ్రోతవ్యమనసూయయా. ౪

కోసలో నామ ముదితస్స్ఫీతో జనపదో మహాన్,
నివిష్టస్సరయూతీరే ప్రభూతధనధాన్యవాన్. ౫

అయోధ్యా నామ నగరీ తత్రాసీల్లోకవిశ్రుతా,
మనునా మానవేంద్రేణ యాపురీ నిర్మితా స్వయమ్. ౬
ఆయతా దశచ ద్వేచ యోజనాని మహాపురీ,
శ్రీమతీ త్రీణి విస్తీర్ణా సువిభక్తమహాపథా. ౭
రాజమార్గేణ మహతా సువిభక్తేన శోభితా,
ముక్తపుష్పావకీర్ణేన జలసిక్తేన నిత్యశః. ౮

తాంతు రాజా దశరథో మహారాష్ట్రవివర్ధనః,
పురీమావాసయామాస దివం దేవపతిర్యథా. ౯

కవాటతోరణవతీం సువిభక్తాంతరాపణామ్,
సర్వయంత్రాయుధవతీముపేతాం సర్వశిల్పిభిః. ౧౦

ఎవ్వనిచేఁ ద్రవ్వింపఁబడిన సముద్రము "సాగర" మను పేరును బొందెనో, ఎవ్వఁడు యుద్ధమునకు అఱువేలకుమారులతో వెళ్లుచుండెనో; అట్టిసగరచక్రవర్తి యెవ్వరివంశమునఁ బుట్టెనో-("అటువంటి" అని పై శ్లోకముతో నన్వయము). ౨

అటువంటి మహాత్ములైన యిక్ష్వాకువంశపురాజుల వంశమునందు, రామాయణమను పేరం బ్రసిద్ధమగు నీపూజ్యప్రబంధము పుట్టినది. ౩

సాక్షాద్బ్రహ్మప్రసాదమునఁ బుట్టిన యీరామాయణమును నేను లోకమునం బ్రవర్తిల్లఁజేసెద, ధర్మకామార్థప్రదంబగు దీనినంతయుఁ దక్కువపడకుండ, నసూయలేని వారలై వినవలయును. ౪

అధికంబులగు ధనధాన్యంబులచే సమృద్ధమై యెప్పుడును సంతసంబునం బొదలెడి జనులతో నొప్పుచున్న కోసలదేశం బను నొకగొప్పదేశము సరయూనదీతీరంబునం గలదు. ౫

ఆకోసలదేశమందు మొట్టమొదట మనుష్యులకందఱకును రాజుగా నుండిన వైవస్వతమనువుచే సంకల్పమాత్రమున నిర్మింపఁబడి, పండ్రెండుయోజనంబుల నిడుపును మూఁడుయోజనంబుల తనర్పును గలిగి, వంకరలేనట్లు చక్కఁగా నేర్పఱుపంబడిన గొప్పమార్గంబులచే నొప్పుచు, ఎల్లప్పుడును రాజపురుషులు పరిమళార్థమై పుష్పంబుల వెదఁజల్లఁ జల్లఁదనంబునకై యుదకంబునందడుపఁ గమ్మనితావిగలిగి చల్లగావిసరు మందమారుతంబుల శోభిల్లుచున్న రాజవీథిం దేజరిల్లుచు, లోకత్రయంబునను వినుతికెక్కిన యయోధ్య యనెడు నొక్కపట్టణంబు గలదు. ౬-౭

గొప్ప రాజ్యమును ధర్మముతోఁ బాలించి వృద్ధిఁబొందింపఁగలిగినట్టి దశరథుఁ డను నొకరాజు స్వర్గమునందు దేవేంద్రుఁడుంబోలె, నాయయోధ్యాపురియందు వాసముచేసెను. ౮

నగరమునకు వెలుపలితలుపులును, దారుబంధములు గలదియును, చక్కఁగ నేర్పఱుపఁబడిన యంతరములుగల యంగడివీథులు గలదియును,

సూతమాగధసంబాధాం శ్రీమతీమతులప్రభామ్,
ఉచ్చాట్టాలధ్వజవతీం శతఘ్నీశతసంకులామ్. ౧౧

వధూనాటకసంఘైశ్చ సంయుక్తాం సర్వతః పురీమ్,
ఉద్యానామ్రవణోపేతాం మహతీం సాలమేఖలామ్. ౧౨

దుర్గగంభీరపరిఘాం దుర్గామన్యైర్దురాసదామ్,
వాజివారణసంపూర్ణాం గోభిరుష్ట్రైః ఖరైస్తథా. ౧౩

సామంతరాజసంఘైశ్చ బలికర్మభిరావృతామ్,
నానాదేశనివాసైశ్చ వణిగ్భిరుపశోభితామ్. ౧౪
ప్రాసాదై రత్నవికృతైః పర్వతైరుపశోభితామ్,
కూటాగారైశ్చ సంపూర్ణామింద్రస్యేవామరావతీమ్. ౧౫

చిత్రామష్టాపదాకారాం నరనారీగణైర్యుతామ్,
సర్వరత్నసమాకీర్ణాం విమానగృహశోభితామ్. ౧౬

గృహగాఢామవిచ్ఛిద్రాం సమభూమౌ నివేశితామ్,
శాలితండులసంపూర్ణామిక్షుకాండరసోదకామ్. ౧౭

దుందుభీభిర్మృదంగైశ్చ వీణాభిః పణవైస్తథా,
నాదితాం భృశమత్యర్థం పృథివ్యాం తామనుత్తమామ్. ౧౮
విమానమివ సిద్ధానాం తపసాధిగతం దివి,
సునివేశితవేశ్మాంతాం నరోత్తమసమావృతామ్. ౧౯

సమస్తములగు యంత్రములు ఆయుధములు గలదియును, సర్వశిల్పులతోఁ గూడినదియును, ౧౦

స్తోతలచేతను కొలమును బొగడువారిచేతను నిండియుండునదియును, సమృద్ధిగలదియును, అసమానమగు కాంతిగలదియు, ఉన్నతములగు కోటబురుజులును టెక్కెములుఁగలదియు కొలఁదికిమించు ఘరంగులు కలదియు, ౧౧

అంతటను స్త్రీలచే నాటకములచే నిండినదియు, ఆరామములతోను మామిడితోఁటలతోను గూడినదియును, విశాలమయినదియును, ప్రాకారమే మొలనూలుగాఁగలదియును, ౧౨

చొఱరానిలోఁతగు నగడ్తగలదియును, ఇతరులకు ప్రవేశింపఁగూడనిదియును, మెండుగ గుఱ్ఱములు ఏనుఁగులు గలదియును, అట్టులనే ఆవులు ఒంటెలు గాడిదలు వెల్లి గొల్లగ గలదియును, ౧౩

కప్పముఁ గట్టుచిఱురాజులచే నిండినదియు, నానాదేశవాసులగు వైశ్యులతోఁ గూడినదియు, ౧౪

రతనములచేఁ గట్టఁబడిన రాచవారియిండ్లచేతను, క్రీడసేయు కొండలచేతను మించునదియు, మేడలపై మేడలచేత నిండినదియు, ఇంద్రుని యమరావతీపట్టణమువలె నొప్పునదియు, ౧౫

విచిత్రమయినదియు, జూదమాడు పీటవంటియాకారముగలదియును, ఉత్తమసుందరీజనముల గూడినదియు, సర్వవిధరత్నములచే మెఱయునదియు, చక్రవర్తిగృహంబులచే ప్రకాశించునదియు, ౧౬

దట్టముగ నిండ్లుగలదియు, దోసములేనిదియు, సమప్రదేశమున నిర్మింపఁబడినదియు, మిక్కిలి తెల్లవరిబియ్యముకలదియు, చెఱకుపాలఁబోలు నీళ్లుకలదియు, ౧౭

భేరీవీణామృదంగపణవాదుల చప్పుళ్లచే నిండినదియు, తనకన్న మఱియొక పట్టణము శ్రేష్ఠమయినది లేనిదియు, ప్రసిద్ధమయినదియు, ౧౮

స్వర్గమునఁ దపస్సుచేఁ బొందఁబడిన తపస్సిద్ధుల విమానమువలె నున్నదియు, చక్కఁగ నేర్పఱుపఁబడిన గృహప్రదేశములు గలదియు, ఉత్తమపురుషులచే నిండినదియు, ౧౯

యేచ బాణైర్న విధ్యంతి వివిక్తమపరాపరమ్,
శబ్దవేధ్యం చ వితతం లఘుహస్తా విశారదాః. ౨౦
సింహవ్యాఘ్రవరాహాణాం మత్తానాం నర్దతాం వనే,
హంతారో నిశితైశ్శస్త్రైర్బలాద్బాహుబలైరపి. ౨౧
తాదృశానాం సహస్రైస్తామభిపూర్ణాం మహారథైః,
పురీమావాసయామాస రాజా దశరథస్తదా. ౨౨

తామగ్నిమద్భిర్గుణవద్భిరావృతాం
ద్విజోత్తమైర్వేదషడంగపారగైః,
సహస్రదైస్సత్యరతైర్మహాత్మభి
ర్మహర్షికల్పైః ఋషిభిశ్చ కేవలైః. ౨౩

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే, బాలకాణ్డే,
పఞ్చమస్సర్గః.

షష్ఠస్సర్గః

తస్యాం పుర్యామయోధ్యాయాం వేదవిత్సర్వసంగ్రహః,
దీర్ఘదర్శీ మహాతేజాః పౌరజానపదప్రియః. ౧
ఇక్ష్వాకూణామతిరథో యజ్వా ధర్మరతో వశీ,
మహర్షికల్పో రాజర్షిస్త్రిషు లోకేషు విశ్రుతః. ౨
బలవాన్నిహతామిత్రో మిత్రవాన్విజితేంద్రియః,
ధనైశ్చ సంగ్రహైశ్చాన్యైశ్శక్రవైశ్రవణోపమః. ౩

Acc NO 12

తాము నేర్పరితనముతో నతివేగముగ బాణప్రయోగము సేయఁగలిగి యున్నను, ధార్మికులైనందున నొంటరియైనవానిఁగాని, తండ్రులును గొడుకులును దోడంబుట్టువులును లేనివానిఁగాని, కండ్లకగుపడక, మఱుఁగుననుండి ధ్వనిమాత్రము గుఱిగాఁ గొట్టఁదగినవానిఁగాని, పరుగెత్తువానిఁగాని, యుద్ధమునందు బాణముచేనైనఁ బ్రహరింపనోడువారును, వనమునందు మదించి యథేచ్ఛముగ గర్జించుచున్న సింగములు పులులు మొదలగు క్రూర మృగంబులఁ బట్టి బలాత్కారముగ నాయుధములతోఁగాని తమ భుజబలంబులతోఁగాని చంపఁగలవారునగు గొప్పశూరులచే నిండియున్న యాయయోధ్యాపట్టణమందు దశరథమహారాజు వాసము సేయుచుండెను. ౨౦-౨౨

ఆహితాగ్నులును, సద్గుణవంతులును, వేదాధ్యయన సంపన్నులును, షడంగ పారగులును, అనంతముగ దానము చేయువారును, కల్ల లాడనివారును, మహానుభావులును, కేవలము ఋషులైనను మహర్షులతో సమానులగు బ్రాహ్మణ క్షత్రియవైశ్యులచేత వసింపఁబడు నాయయోధ్యాపట్టణము దశరథమహారాజు అధిష్ఠించియుండెను. ౨౩

శ్రీవాల్మీకి ప్రోక్తంబు నాదికావ్యంబు నగు శ్రీరామాయణమునందు బాలకాండమందు అయిదవసర్గ ముగిసెను.

ఆఱవసర్గము

దశరథమహారాజు ఆయయోధ్యాపురంబున నివసించుచు, వేదవేదార్థంబుల నెఱింగి, పండితులు శూరులు మొదలగువారి నెల్ల యథోచితంబుగ నాదరింపుచుఁ, బెద్దకాలంబునకుఁ బిమ్మట రాఁబోవునర్థము నెఱింగి యెచ్చరికతోఁ బ్రవర్తిల్లుచుఁ, బట్టణవాసులయందును గ్రామవాసులయందు నేకరీతిగఁ బ్రీతి నెఱపుచు, నెల్ల జనంబుల స్వాధీనులుగాఁ జేసికొని, యాహితాగ్నియై ధర్మరతుండై, రాజర్షియై మహర్షియుం బోలెఁ బ్రకాశింపుచు, మూఁడు లోకంబులయందును దన పేరు ప్రసిద్ధి వహింప మహాపరాక్రముఁడై చలంబున శత్రువులఁ

యథా మనుర్మహాతేజా లోకస్య పరిరక్షితా,
తథా దశరథో రాజా వసన్ జగదపాలయత్. ౪

తేన సత్యాభిసంధేన త్రివర్గ మనుతిష్ఠతా,
పాలితా సా పురీ శ్రేష్ఠా ఇంద్రేణేవామరావతీ. ౫

తస్మిన్పురవరే హృష్టా ధర్మాత్మానో బహుశ్రుతాః,
నరాస్తుష్టా ధనైస్స్వైస్స్వైరలుబ్ధాస్సత్యవాదినః. ౬

నాల్పసన్నిచయః కశ్చిదాసీత్తస్మిన్ పురోత్తమే,
కుటుంబీ యో హ్యసిద్ధార్థోఽగవాశ్వధనధాన్యవాన్. ౭

కామీ వా న కదర్యో వా నృశంసః పురుషః క్వచిత్,
ద్రష్టుం శక్యమయోధ్యాయాన్నావిద్వాన్న చ నాస్తికః. ౮

సర్వే నరాశ్చ నార్యశ్చ ధర్మశీలాస్సుసంయతాః,
ఉదితాశ్శీలవృత్తాభ్యాం మహర్షయ ఇవామలాః. ౯

నాకుండలీ నామకుటీ నాస్రగ్వీ నాల్పభోగవాన్,
నామృష్టో నానులిప్తాంగో నాసుగంధశ్చ విద్యతే. ౧౦

జక్కడిచి, యింద్రకుబేరులుంబోలె వివిధధనంబులఁ గూడఁబెట్టుచు నిక్ష్వాకు వంశపురాజులలోపల నతిరథుండై, జితేంద్రియుండై మహాతేజుండగు వైవస్వతమనువుం బోలె భూమండలముం బాలింపుచుండెను. ౧-౪

ఆదశరథమహారాజు సత్యమునందు శ్రద్ధగలిగి, ధర్మార్థకామంబులననుసరింపుచు, నింద్రుఁ డమరావతీపురిని బాలించునట్లు, ఆయయోధ్యాపట్టణమును బాలించెను. ౫

ఆయయోధ్యా పట్టణమందు మనుష్యులందఱును మనస్సంతోషము గలిగి ధర్మస్వభావులై, యధికముగ శాస్త్రాభ్యాసముచేసి, మేరమీఱిన యాశ లేక తమ వర్ణాశ్రమధర్మములకుఁదగినట్లు తమకు దొరకొనుధనంబులం దృప్తిం బొందుచు సత్యవాదులై యుండిరి. ౬

కొంచెముగాఁ గోశముగలిగి, ధర్మార్థకామముల బొందనేరక, గోవులును గుఱ్ఱములును ధనధాన్యములు నేమియు లేక, గొప్పకుటుంబము గలిగియుండు వాఁ డెవ్వఁడును లేఁడు. ౭

ఆయయోధ్యాపట్టణమందు, ఒకానొకచోటనైనను గాముకుఁడు గాని యతిలోభంబునఁ దన్ను ధర్మమును గొడుకులను భార్యను దలిదండ్రులను దోఁబుట్టువులనుం బీడించువాఁడుగాని, పండితుఁడు కానివాఁడుగాని, నాస్తికుఁడుగాని యొకఁడైనను దొరకొనఁడు. ౮

ఆయయోధ్యాపట్టణమందుఁ, బురుషులును స్త్రీలునందఱును, ధర్మగుణము నింద్రియనిగ్రహమును గలవారలై, పుట్టిననాఁటనుండి మంచిస్వభావమును మంచియాచారమునుగలిగి, మహర్షులుంబోలెఁ బరిశుద్ధులుగా నుండిరి.

కర్ణభూషణములేనివాఁడును, శిరోభూషణములేనివాఁడును, పుష్పమాల లేనివాఁడును, అల్పసుఖియుం, అభ్యంగరహితుఁడును, మైపూతలేనియొడలుగలవాఁడును, పరిమళద్రవ్యము లేనివాఁడును ఆయయోధ్యలో లేఁడు. ౧౦

నామృష్టభోజీ నాదాతా నాప్యనంగద నిష్కధృక్,
నాహస్తాభరణో వాపి దృశ్యతే నాప్యనాత్మవాన్. ౧౧

నానాహితాగ్నిర్నాయజ్వా న క్షుద్రో వా న తస్కరః,
కశ్చిదాసీదయోధ్యాయా న్నచ నిర్వృత్త సంకరః. ౧౨
స్వకర్మనిరతా నిత్యం బ్రాహ్మణా విజితేంద్రియాః,
దానాధ్యయనశీలాశ్చ సంయతాశ్చ పరిగ్రహే. ౧౩

న నాస్తికో నానృతకో న కశ్చిదబహుశ్రుతః,
నాసూయకో నచాశక్తో నావిద్వాన్ విద్యతే తదా. ౧౪

నాషడంగవిదత్రాసీన్నావ్రతో నాసహస్రదః,
న దీనః క్షిప్తచిత్తో వా వ్యథితో వాపి కశ్చన. ౧౫

కశ్చిన్నరో వా నారీ వా నాశ్రీమాన్ నాప్యరూపవాన్,
ద్రష్టుం శక్యమయోధ్యాయాం నాపి రాజన్యభక్తిమాన్. ౧౬
వర్ణేష్వగ్ర్యచతుర్థేషు దేవతాతిథిపూజకాః,
కృతజ్ఞాశ్చ వదాన్యాశ్చ శూరా విక్రమసంయుతాః. ౧౭
దీర్ఘాయుషో నరాస్సర్వే ధర్మం సత్యం చ సంశ్రితాః,
సహితాః పుత్రపౌత్రైశ్చ నిత్యం స్త్రీభిః పురోత్తమే. ౧౮

మఱియుఁ గడుపునిండ భుజింపనివాఁడును, దానము చేయనివాఁడును, బాహుపురులను రొమ్మున ధరింపఁదగినపతకము ధరింపనివాఁడును, కడియములులేనివాఁడును, ఇంద్రియవశీభూతుండును గానరాఁడు. ౧౧

ఆహితాగ్ని కానివాఁడును, యాగము చేయనివాఁడును, నీచుఁడును, దొంగయు, వర్ణసంకరము చేయువాఁడును నాయయోధ్యాపురంబున లేఁడు. ౧౨

ఆయయోధ్యాపట్టణమందు బ్రాహ్మణులందఱు నెల్లప్పుడును దమ కర్మముల ననుష్ఠింపుచు, జితేంద్రియులై యతిథుల కభీష్టంబుల నొసంగుచు, వేదంబులఁ బఠింపుచుఁ, గొంచెముగఁ బరిగ్రహము సేయుచు (అని గోవిందరాజాభిప్రాయము) స్వభార్యామాత్రగాములై పరదారపరాఙ్ముఖులై యున్నారు (అని మహేశ్వరతీర్థాభిప్రాయము.) ౧౩

ఆదశరథుఁడు పరిపాలించునప్పుడు నాస్తికుఁడును, కల్లలాడువాఁడును, మిగుల శాస్త్రాభ్యాసము లేనివాఁడును, పరుల మేలోర్వనివాఁడును, అసమర్థుఁడును, జ్ఞానహీనుఁడును లేఁడు. ౧౪

ఆ యయోధ్యలో షడంగముల నెఱుఁగనివాఁడును, వ్రతముల సలుపనివాఁడును, సహస్రజనులకు దానము సేయనివాఁడును, దైన్యముగలవాఁడును, కలఁతపడు చిత్తముగలవాఁడును, రోగియు నొకఁడేని లేఁడు. ౧౫

అయోధ్యాపట్టణమందు సమస్త పురుషులును, సమస్త స్త్రీలును గాంతియును రూపమునుం గలిగి రాజభక్తియుక్తులై యుండిరి. ౧౬

అయోధ్యాపట్టణమందు క్షత్రియ వైశ్య శూద్రులందఱును దేవతల నతిథులఁ బూజింపుచు, నుపకారజ్ఞులై యత్యంతముగా దానము సేయుచు, మిక్కిలి పరాక్రమముగలిగి యుద్ధములందు వెనుదీయని వారైనను, ఎల్లయుద్ధములందును జయము గొనుచుండుటంబట్టి దీర్ఘకాలము జీవింపుచు, ధర్మము సత్యంబు నవలంబించి కొడుకులును మనుమలునుం గలిగి, తమకు సన్యాసాశ్రమము నిషిద్ధమైనందున నెల్లప్పుడును గృహస్థాశ్రమమందే వర్తింపుచు నుండిరి. ౧౭,౧౮

క్షత్రం బ్రహ్మముఖం చాసీద్వైశ్యాః క్షత్రమనువ్రతాః,
శూద్రాస్స్వధర్మనిరతా స్త్రీన్ వర్ణానుపచారిణః. ౧౯

సా తేనేక్ష్వాకునాథేన పురీ సుపరిరక్షితా,
యథా పురస్తాన్మనునా మానవేన్ద్రేణ ధీమతా. ౨౦

యోధానామగ్నికల్పానాం పేశలానామమర్షిణామ్,
సంపూర్ణా కృతవిద్యానాం గుహా కేసరిణామివ. ౨౧

కాంభోజవిషయే జాతై ర్బాహ్లీకైశ్చ హయోత్తమైః,
వనాయుజైర్నదీజైశ్చ పూర్ణా హరిహయోత్తమైః. ౨౨

వింధ్యపర్వతజైర్మత్తైః పూర్ణా హైమవతైరపి,
మదాన్వితైరతిబలై ర్మాతంగైః పర్వతోపమైః. ౨౩
ఐరావతకులీనైశ్చ మహాపద్మకులైస్తథా,
అంజనాదపి నిష్పన్నై ర్వామనాదపిచ ద్విపైః. ౨౪

భద్రైర్మంద్రైర్మృగైశ్చైవ భద్రమంద్రమృగైస్తథా,
భద్రమంద్రైర్భద్రమృగైర్మృగమంద్రైశ్చ సా పురీ,
నిత్యమత్తైస్సదా పూర్ణా నాగైరచలసన్నిభైః. ౨౫
సా యోజనే చ ద్వే భూయస్సత్యనామా ప్రకాశతే,

క్షత్రియులు బ్రాహ్మణుల ననుసరించియుండిరి, వైశ్యు లాక్షత్రియుల ననువర్తింపుచుండిరి. శూద్రులు బ్రాహ్మణులను క్షత్రియులను వైశ్యులనుం గొలుచుచు, నామువ్వురుని సేవించుటయనెడు తమ ధర్మమందు వ్యవస్థితులుగా నుండిరి. ౧౯

బుద్ధిమంతుఁడును మనుష్యులకుఁ ప్రభువు నగు వైవస్వత మనువు, పూర్వ మయోధ్యానగరము నెట్లు రక్షించెనో, ఆప్రకారముననే యిక్ష్వాకు వంశమురాజులలో మేటి యగు నాదశరథుఁ డయోధ్యానగరమును రక్షింపుచుండెను. ౨౦

ఆయయోధ్యాపట్టణమందు సమస్తశస్త్రవిద్యల నభ్యసించి శౌర్యంబున నిప్పువలెఁ బరిభవింప నశక్యులై, కొంచెమైనను కౌటిల్యములేక చాలఁ గోపముగలిగి వఱలుచున్న భటులు పర్వతగుహాయందు సింగంబులుం బోలె నిండియుండిరి. ౨౧

ఆయయోధ్యయందుఁ గాంభోజ బాహ్లీక వనాయు సింధు దేశములందుఁబుట్టి యుచ్చైశ్శ్రవముతో సరియై వెలుఁగుచున్న శ్రేష్ఠములైన గుఱ్ఱములు మెండుగా నిండి యుండినవి. ౨౨

ఆ యయోధ్యయందు వింధ్యపర్వతమునందుఁ బుట్టిన మత్తగజములును, హిమవద్గిరియందు జనియించిన యతిబలాఢ్యములగు మదపుటేనుఁగులును, ఐరావతవంశమునందు సంభవించిన మత్తేభంబులును, పుండరీకకులంబునం దుత్పత్తినొందిన మాతంగంబులును, అంజన వామన సంతతులంగల్గిన కుంజరంబులును నిండియుండినవి. ౨౩, ౨౪

ఆయయోధ్యాపట్టణమందు "భద్రములు, మంద్రములు, మృగములు, భద్రమంద్రమృగములు, భద్రమంద్రములు, భద్రమృగములు, మృగమంద్రములు" అను గజజాతులలో నన్నిటియందును ఎల్లప్పుడు మదించి పర్వతములుం బోలె నున్నతములైయుండు నేనుఁగులును నిండియుండినవి. ౨౫

ప్రపంచమునంతయుఁ బాలింపుచుండిన దశరథమహారాజునకు నివాసస్థానమైన యయోధ్యాపురము పట్టణమునకు వెలుపలనైతము రెండుయోజన

యస్యాం దశరథో రాజా వసన్ జగదపాలయత్. ౨౬½

తాం పురీం స మహాతేజా రాజా దశరథో మహాన్,
శశాస శమితామిత్రో నక్షత్రాణీవ చంద్రమాః. ౨౭½

తాం సత్యనామాం దృఢతోరణార్గళాం
గృహైర్విచిత్రైరుపశోభితాం శివామ్,
పురీమయోధ్యాం నృసహస్రసంకులాం
శశాస వై శక్రసమో మహీపతిః. ౨౮½

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
బాలకాండే, షష్ఠస్సర్గః.

సప్తమస్సర్గః

తస్యామాత్యా గుణైరాసన్నిక్ష్వాకోస్తు మహాత్మనః,
మంత్రజ్ఞాశ్చేంగితజ్ఞాశ్చ నిత్యం ప్రియహితే రతాః. ౧

అష్టౌ బభూవుర్వీరస్య తస్యామాత్యా యశస్వినః,
శుచయశ్చానురక్తాశ్చ రాజకృత్యేషు నిత్యశః. ౨

ధృష్టిర్జయంతో విజయస్సిద్ధార్థో హ్యర్థసాధకః,
అశోకో మంత్రపాలశ్చ సుమంత్రశ్చాష్టమోఽభవత్. ౩

ములదూరము శత్రువులకెదిరింప నశక్యమై తనదు 'అయోధ్య' యనెడు నామ ధేయశబ్దముయొక్క యర్థము యథార్థముగాఁ దనయం దున్నదని తెల్పుచుఁ బ్రకాశించుచున్నది. ౨౬

అధికంబగు పరాక్రమముగలిగి జనరంజనసామర్థ్యముతో వెలుంగు చున్న దశరథమహారాజు శత్రువులం జక్కడిచి చంద్రుఁడు తనభార్యలగు నక్షత్రంబులంబోలె జనులకందఱకును సౌఖ్యంబు గలుగఁ జేయుచు, నా యయోధ్యను బాలింపుచుండెను. ౨౭

శత్రువుల కెదిరింప నశక్యమైనందున యథార్థమగు 'అయోధ్య' అను పేరం బరఁగుచు దిటవు గలద్వారములు గడియప్రాకులు నాశ్చర్యకరము లైన గృహంబులుంగలిగి యెల్లప్పుడు మంగళోపేతమై వేనవేలమనుష్యులచే నిండియున్న యాయయోధ్యను, ఇంద్రతుల్యుం డగు దశరథమహారాజు పాలింపుచుండెను. ౨౮

ఇట్లు వాల్మీకిమహర్షిప్రోక్తమైన శ్రీరామాయణ మను నాదికావ్యమందలి
బాలకాండమున నాఱవసర్గ ముగిసినది.

ఏడవసర్గము

అతిబుద్ధిశాలి యగు నాదశరథమహారాజునకుఁ బ్రజ్ఞాదిబలముచేఁ గార్యాలోచనవిధము నెఱింగి ముఖవికాసాదులచేఁ బరుల యభిప్రాయములం దెలిసికొనుచు రాజునకు మేలుసేయు నాసక్తులైన మంత్రు లుండిరి. ౧

పరాక్రమమును గొప్పకీర్తియును గల దశరథునకుఁ బరిశుద్ధులును ఎల్లప్పుడును రాచకార్యములందు మిక్కిలి యాసక్తులు నగు నెనమంద్రు మంత్రు లుండిరి. ౨

వారలలో ధృష్టియనువాఁడు మొదటివాఁడు, జయంతుఁడు రెండవ వాఁడు, విజయుఁడు మూఁడవవాఁడు, సిద్ధార్థుఁడు నాలవవాఁడు, అర్థసాధకుఁడు ఐదవవాఁడు, అశోకుఁడు ఆఱవవాఁడు, మంత్రపాలుఁ డేడవవాఁడు, సుమంత్రుఁ డెనిమిదవవాఁడు నైరి. 3

ఋత్విజౌ ద్వావభిమతౌ తస్యాస్తామృషిసత్తమౌ,
వసిష్ఠో వామదేవశ్చ మంత్రిణశ్చ తథాపరే. ౪

విద్యావినీతా హ్రీమంతః కుశలా నియతేంద్రియాః,
శ్రీమంతశ్చ మహాత్మానశ్శాస్త్రజ్ఞా దృఢవిక్రమాః. ౫
కీర్తిమంతః ప్రణిహితా యథావచనకారిణః,
తేజఃక్షమాయశః ప్రాప్తాస్స్మితపూర్వాభిభాషిణః. ౬

క్రోధాత్కామార్థహేతోర్వా న బ్రూయురనృతం వచః. ౬½

తేషామవిదితం కించిత్స్వేషు నాస్తి పరేషు వా,
క్రియమాణం కృతం చాపి చారేణాపి చికీర్షితమ్. ౭½

కుశలా వ్యవహారేషు సౌహృదేషు పరీక్షితాః,
ప్రాప్తకాలం తు తే దండం ధారయేయుస్సుతేష్వపి. ౮½

కోశసంగ్రహణే యుక్తా బలస్య చ పరిగ్రహే,
అహితం చాపి పురుషం న విహింస్యురదూషకమ్. ౯½

వీరాశ్చ నియతోత్సాహా రాజశాస్త్రమనుష్ఠితాః,
శుచీనాం రక్షితారశ్చ నిత్యం విషయవాసినామ్. ౧౦½

బ్రహ్మక్షత్రమహింసంతస్తే కోశం సమపూరయన్,
సుతీక్ష్ణదండాస్సంప్రేక్ష్య పురుషస్య బలాబలమ్. ౧౧½

ఆ దశరథమహారాజునకు వసిష్ఠుఁడనియు, వామదేవుఁడనియు నిద్దఱు మహర్షులు ప్రధానపురోహితులుగ నుండిరి. అట్లే యితరులైన పురో ౪
హితులును మంత్రులు నుండిరి.

ఆమంత్రులు సమస్తవిద్యలందును నేర్పరులై, యకార్యములవలన లజ్జచే నివర్తిల్లుచు, యుక్తాయుక్త పర్యాలోచనమునందు సమర్థులై, యుక్తంబగు నింద్రియవ్యాపారముగలిగి శ్రీమంతులై, బుద్ధిమంతులై, సమస్తశాస్త్రముల నెఱింగి పరాక్రమమునం దెదురులేక, ప్రజలచేఁ గీర్తితులై, రాజకార్యములం దప్రమత్తులై, మాటదాఁటక జరిగించుచుఁ, బ్రతాపంబున నొర్పునం గీర్తి వహించి, మాత్సర్యములేక చిఱునవ్వుతో మాటలాడుచు నుండిరి. శ్లో, ౬

ఆమంత్రులు కోపమువలన నైనను, కామనిమిత్తమైనను, అర్థనిమిత్త ౬౹
మైనను అసత్యము పలుకరు.

తమరాజ్యములందును బరరాజ్యములందును చేయఁబడుచుండు నదిగాని, చేయఁబడినదిగాని, చేయ నిచ్ఛింపఁబడినదిగాని, యేదియైనను వేగు ౭౹
వానిమూలముగా నామంత్రులు తెలిసికొననిది లేదు.

వ్యవహారములందు సమర్థులును, న్యాయవిచారణమున మిత్రశత్రులందును సమముగానుండువారు నగు నామంత్రులు తమకొడుకులైన నప ౮౹
రాధము చేసినచో, సరియైనదండమును విధింతురు.

ఆమంత్రులు బొక్కసమును వృద్ధిఁబొందింపుచు, సైన్యముల సంగ్రహించి కాపాడుచుఁ, దమకు శత్రువైనను, అపరాధము సేయనివాని నెంత ౯౹
మాత్రమును బీడింపరు.

ఆమంత్రులు శత్రువులజయింప సమర్థులై, యెల్లప్పుడును మిక్కిలి సంతోషముతోఁ బ్రయత్నములు సేయుచు, నీతిశాస్త్రోక్తపద్ధతిని గార్యములనడుపుచు, సమస్తస్థలములయందు నుండు సాధుపురుషుల సంరక్షింపుచు నుండిరి.

ఆమంత్రులు బ్రాహ్మణక్షత్రియులఁ బీడింపక, అపరాధిబలాబలములఁ జక్కఁగాఁ బరీక్షించి, ప్రబలునకుఁ దీవ్రశిక్షయును దుర్బలునకు మృదు ౧౦౹
శిక్షయు విధింపుచు బొక్కసమును నిండింపుచుండిరి.

శుచీనామేకబుద్ధీనాం సర్వేషాం సంప్రజానతామ్,
నాసీత్పురేవా రాష్ట్రేవా మృషావాదీ నరః క్వచిత్. ౧౨½

కశ్చిన్న దుష్టస్తత్రాసీత్పరదారరతో నరః,
ప్రశాంతం సర్వమేవాసీద్రాష్ట్రం పురవరం చ తత్. ౧౩½

సువాససస్సు వేషాశ్చ తే చ సర్వేసుశీలినః,
హితార్థం చ నరేంద్రస్య జాగ్రతో నయచక్షుషా. ౧౪½

గురౌ గుణగృహీతాశ్చ ప్రఖ్యాతాశ్చపరాక్రమే,
విదేశేష్వపి విజ్ఞాతాస్సర్వతో బుద్ధినిశ్చయాత్. ౧౫½

సంధివిగ్రహతత్త్వజ్ఞాః ప్రకృత్యా సంపదాఽన్వితాః,
మంత్రసంవరణే శక్తాశ్శక్తాస్సూక్ష్మాసు బుద్ధిషు. ౧౬½

నీతిశాస్త్రవిశేషజ్ఞాస్సతతం ప్రియవాదినః. ౧౭

ఈదృశైస్తైరమాత్యైస్తు రాజా దశరథోఽనఘః,
ఉపపన్నో గుణోపేతైరన్వశాసద్వసుంధరామ్. ౧౮
అవేక్షమాణశ్చారేణ ప్రజా ధర్మేణ రంజయన్,
ప్రజానాం పాలనం కుర్వన్న ధర్మాన్ పరివర్జయన్. ౧౯

ఆమంత్రులందఱుఁ బరస్పర మసూయపడక యేకకంఠులై, యైకమత్యముగలిగి, రాజ్యతంత్రములు విచారింపుచుండఁగా నయోధ్యాపట్టణమందును, దేశములయందును, ఏమూలయందైనను దబ్బఱలాడు మనుష్యుఁడు లేకపోయెను. ౧౨॥

ఆరాజ్యమునం దొకానొకఁడేనియు కుటిలుఁడుగాని పరభార్యాసక్తుఁడుగాని లేకుండెను. ఆపట్టణశ్రేష్ఠమును ఆదేశమును దశరథపాలితమగు ప్రదేశ మంతయును మిక్కిలి శాంతముగనే యుండెను. ౧౩॥

ఆమంత్రులందఱును, మంచివస్త్రములు మంచి యలంకారములు మంచి యాచారములుఁ గలిగి, రాజునకు మేలుగలుగుటకై యెల్లప్పుడును రాజనీతి యుక్తముగానే యెంతమాత్రము నేమఱక ప్రవర్తింపుచుండిరి. ౧౪॥

ఆమంత్రులందఱును గురుజనమందు గుణములమాత్రము గ్రహించి దోషంబుల గణింపక గౌరవము నెఱపుచు, "గొప్పపరాక్రమము గలవా"రని వినుతినొందినవారై, అన్నివిషయములందు నిశ్చయజ్ఞానము గలిగియుండుటం బట్టి యెల్ల దేశంబులందునుం బ్రసిద్ధులై యుండిరి. ౧౫॥

ఆమంత్రులందఱును, ఎప్పుడు ఎవనితో సంధి సేయవలెనో, ఎప్పుడు ఎవనితో యుద్ధము సేయవలెనో ఆనిర్ణయమంతయును నెఱింగినవారలై, పుట్టిననాటనుండి స్వతస్సిద్ధం బగు నైశ్వర్యంబునఁ బొదలుచు, మంత్రరహస్యంబుల నెవ్వరికిఁ దెలియరాకుండునట్లు మఱుఁగుపఱచుటకు దురవగాహంబులగు సూక్ష్మార్థంబుల నిర్ణయించుటకు నతిసమర్థులై యుండిరి. ౧౬

ఆమంత్రులందఱును ఎవ్వని నెట్లు ఎప్పుడు శిక్షింపదగునో ఆ నీతివిశేషముల నెఱింగినవారై, ఎల్లప్పుడును అందఱకు నింపు జనించునటులు మాటలాడువారుగా నుండిరి. ౧౭

పాపరహితుఁ డగు దశరథమహారాజు సద్గుణగణమండనులగు నీలాటి మంత్రులతోఁ గూడినవాఁడై భూమిని బరిపాలించెను. ౧౮॥

పురుషశ్రేష్ఠుఁ డైన యాదశరథమహారాజు, వేగువాండ్రవలన నిఖిల దేశవృత్తాంతంబుల నెఱుంగుచు, నపరాధులనెల్ల దండించి ప్రజలకు సంతో

విశ్రుతస్త్రిషు లోకేషు వదాన్యస్సత్యసంగరః,
స తత్ర పురుషవ్యాఘ్రశ్శశాస పృథివీమిమామ్. ౨౦

నాధ్యగచ్ఛద్విశిష్టంవా తుల్యంవా శత్రుమాత్మనః,
మిత్రవాన్నతసామంతః ప్రతాపహతకంటకః. ౨౧

స శశాస జగద్రాజా దివం దేవపతిర్యథా. ౨౧½
తైర్మంత్రిభిర్మంత్రహితే నివిష్టైః
వృతోఽనురక్తైః కుశలైస్సమర్థైః,
స పార్థివో దీప్తిమవాప యుక్త
స్తేజోమయైర్గోభిరివోదితోఽర్కః. ౨౨½

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
బాలకాణ్డే, సప్తమస్సర్గః.

అష్టమస్సర్గః

తస్య త్వేవం ప్రభావస్య ధర్మజ్ఞస్య మహాత్మనః,
సుతార్థం తప్యమానస్య నాసీద్వంశకరస్సుతః. ౧

చింతయానస్య తస్యైవం బుద్ధిరాసీన్మహాత్మనః,

షము కల్పించుచు, ప్రజలకు సౌఖ్యముగలుగునట్లు రక్షింపుచు, నధర్మమును బాఱందోలి తనకీర్తి మూఁడులోకంబులయందును వినుతికెక్క మహాదాతయై, సత్యప్రతిజ్ఞుఁడై, యయోధ్యానగరంబున నివసించి యీభూమండలంబంతయుఁ బాలింపుచుండెను. ౧౯, ౨౦.

మిత్రసంపన్నుఁ డగు దశరథమహారాజు సామంత ప్రభువులందఱుఁ బాదానతులై, దన్నుఁ గొల్చుచుండఁ, బేరు వినినంతనె తన ప్రతాపముఁ దలఁచి, శత్రువులందఱు ఱిచ్చవడి పాఱిపోవ, నిష్కంటకుఁడై పుడమిఁ బాలింపుచుఁ, దనకన్న నధికుఁడుగాని సమానుఁడుగాని యగు శత్రువెట్టివాఁడో యెఱుఁగలేనివాఁ డాయెను. ౨౧.

ఆదశరథమహారాజు దేవేంద్రుఁడు స్వర్గమునువలె జగత్తును పరిపాలించెను.

ఆలోచనమందును దనకు మేలుసేయుటయందు నభినివిష్టులై, తనయం దనురాగముగలిగి, సమస్తకార్యములయందును సమర్థులై యుండు మంత్రులతోఁ గూడియున్న యాదశరథమహారాజు, తేజోరూపంబులగుటం జేసి పరులఁ బరిభవింప సమర్థములైన కిరణములతోఁ గూడి యుదయించిన బాలసూర్యుఁడుఁబోలెఁ బ్రకాశించెను. ౨౨-౨౪

ఇట్లు వాల్మీకిమహర్షిప్రోక్తమైన శ్రీరామాయణమను నాదికావ్యమునందలి
బాలకాండమున నేడవసర్గము ముగిసినది.

ఎనిమిదవసర్గము

ఇట్టిప్రభావముగల యాదశరథమహారాజు ధర్మముల నెఱింగి ప్రవర్తింపుచు, ధర్మస్వభావము గలిగి, సంతానముగలుగుటకుఁ బ్రతిబంధకములు లేకపోయినను దనకుఁ బుత్రుఁడు గలుగమిం జేసి పరితపింపుచున్నను, వానికి వంశకరుఁ డగు కుమారుఁడు జనింపలేదు. ౧.

పుత్రుఁడు కలుగలే దని చింతింపుచున్న మహాబుద్ధిశాలి యగు నాదశరథ

సుతార్థం హయమేధేన కిమర్థం న యజామ్యహమ్. ౨

స నిశ్చితాం మతిం కృత్వా యష్టవ్యమితి బుద్ధిమాన్,
మన్త్రిభిస్సహ ధర్మాత్మా సర్వైరేవ కృతాత్మభిః. 3
తతోఽబ్రవీదిదం రాజా సుమన్త్రం మన్త్రిసత్తమమ్,
శీఘ్రమానయ మే సర్వాన్ గురూంస్తాన్ సపురోహితాన్. ౪

తతస్సుమన్త్ర స్త్వరితం గత్వా త్వరితవిక్రమః,
సమానయత్స తాన్ సర్వాన్ సమస్తాన్వేదపారగాన్. ౫
సుయజ్ఞం వామదేవం చ జాబాలిమథ కాశ్యపమ్,
పురోహితం వసిష్ఠం చ యే చాన్యే ద్విజసత్తమాః. ౬
తాన్ పూజయిత్వా ధర్మాత్మా రాజా దశరథ స్తదా,
ఇదం ధర్మార్థసహితం శ్లక్ష్ణం వచనమబ్రవీత్. ౭
మమ లాలప్యమానస్య పుత్రార్థన్నాస్తి వై సుఖమ్,
తదహం హయమేధేన యక్ష్యామీతి మతిర్మమ. ౮
తదహం యష్టుమిచ్ఛామి శాస్త్రదృష్టేన కర్మణా,
కథం ప్రాప్స్యామ్యహం కామం బుద్ధిరత్ర విచార్యతామ్. ౯

తతస్సాధ్వితి తద్వాక్యం బ్రాహ్మణాః ప్రత్యపూజయన్,
వసిష్ఠప్రముఖాస్సర్వే పార్థివస్య ముఖాచ్చ్యుతమ్. ౧౦

ఊచుశ్చ పరమప్రీతాస్సర్వే దశరథం వచః,
సంభారాస్సంభ్రియంతాం తే తురగశ్చ విముచ్యతామ్. ౧౧

మహారాజునకు ఇదివఱకు నే నేల యశ్వమేధయాగముచే దేవతల నారాధింపలేదు ? అని తలంపు వొడమినది. ౨

బుద్ధిశాలియు ధర్మస్వభావుఁడు నగు నాదశరథమహారాజు, మంత్రకార్యంబుల నారితేరి యెంతకుచుం జాలియున్న మంత్రులందఱితో 'యాగము సేయవలసినది' అని గట్టిగా నాలోచనచేసి, యాపిమ్మట మంత్రిశ్రేష్ఠుఁడగు సుమంత్రునకు, 'మాగురువులఁ బురోహితుల నందఱిం దోడితెమ్ము' అని యాజ్ఞాపించెను. 3, ౪

అనంతరము శీఘ్రగతిగల సుమంత్రుఁడు వెళ్లి, సుయజ్ఞుని వామదేవుని జాబాలికాశ్యపులు పురోహితుఁడగు వసిష్ఠుని యింక నేయేవేదాధ్యయనసంపన్నులగు బ్రాహ్మణోత్తములుగలరో వారినెల్లరను దోడితెచ్చెను. ౫, ౬

ధర్మస్వభావుఁడగు దశరథుఁడు వారలఁ బూజించి ధర్మార్థములతోఁ గూడి మనోహరమగు వాక్య మీలాగున చెప్పెను. ౭

పుత్రులకొఱకు మిక్కిలి విలపించుచున్న నాకు సుఖము కలుగనేలేదు. అందువలన అశ్వమేధయాగముచే దేవతల నారాధించెదను. అని నాతలంపు. ౮

కావున శాస్త్రములఁ జూడఁబడిన క్రియాకలాపములచే యాగము చేయుటకుఁ గోరుచున్నాను. నే నెట్లు నాకోర్కెబడయఁగలను? ఈవిషయమున విచారింపఁబడుగాక. ౯

అంతట వసిష్ఠుఁడుమొదలుగా బ్రాహ్మణులందఱును, సాధూద్రాజముఖంబునుండి బయలువెడలిన ధర్మిష్ఠమగు నావాక్యమును, 'చక్కఁగానున్నది' అని శ్లాఘించిరి. ౧౦

మిక్కిలి ప్రీతులగుచును దశరథునిఁగూర్చి పల్కిరి. ౧౦½

ఆప్రసిద్ధములగు యజ్ఞోపకరణములు సంపాదింపఁబడుఁగాక గుఱ్ఱము విడువఁబడుఁగాక. ౧౧

సర్వథా ప్రాప్స్యసే పుత్రానభిప్రేతాంశ్చ పార్థివ,
యస్య తే ధార్మికీ బుద్ధిరియం పుత్రార్థమాగతా. ౧౨
తతః ప్రీతోఽభవద్రాజా శ్రుత్వా తద్ద్విజభాషితమ్,
అమాత్యాంశ్చాబ్రవీద్రాజా హర్షపర్యాకులేక్షణః. ౧౩

సంభారాస్సంభ్రియంతాం మే గురూణాం వచనాదిహ,
సమర్థాధిష్ఠితశ్చాశ్వస్సోపాధ్యాయో విముచ్యతామ్. ౧౪

సరయ్వాశ్చోత్తరే తీరే యజ్ఞభూమిర్విధీయతామ్,
శాంతయశ్చాభివర్ధంతాం యథాకల్పం యథావిధి. ౧౫
శక్యః ప్రాప్తుమయం యజ్ఞస్సర్వేణాపి మహీక్షితా,
నాపరాధో భవేత్కష్టో యద్యస్మిన్ క్రతుసత్తమే. ౧౬
ఛిద్రం హి మృగయంతేఽత్ర విద్వాంసో బ్రహ్మరాక్షసాః,
నిహతస్య చ యజ్ఞస్య సద్యః కర్తా వినశ్యతి. ౧౭

తద్యథా విధిపూర్వం మే క్రతురేష సమాప్యతే,
తథా విధానం క్రియతాం సమర్థాః కరణేష్విహ. ౧౮

తథేతి చాబ్రువన్ సర్వే మంత్రిణః ప్రత్యపూజయన్,
పార్థివేంద్రస్య తద్వాక్యం యథాజ్ఞప్తం నిశమ్య తే. ౧౯
తథా ద్విజాస్తే ధర్మజ్ఞా వర్ధయంతో నృపోత్తమమ్,

రాజా! పుత్త్రార్థము నీ కిట్టిధార్మికబుద్ధి జనించినది. కావున నన్ని విధంబుల నుత్తమగుణు లగు కుమారులం బడసెదవు. ౧౨

అనంతరము దశరథమహారాజు బ్రాహ్మణోత్తములమాటల విని సంతోషముచే కలఁతపడిన కనుఁగవలు కలవాఁడై మంత్రులతో (ముందుచెప్పఁబోవు మాదిరి) చెప్పెను. ౧౩

ఇప్పుడు నాగురువుల వాక్యమునలన కార్యోపకరణములు సంపాదింపఁబడుఁగాక. నేర్పరులచే రక్షింపఁబడినదియు, గురువుతోఁ గూడిన గుఱ్ఱము విడువఁబడుఁగాక. ౧౪

సరయూనదికి ఉత్తరపుఁదిశగట్టునందు యాగభూమి చేయఁబడుగాక, తచ్ఛాంతులును యథాశాస్త్రముగ యథాక్రమముగ వృద్ధినొందెడుఁగాక. ౧౫

ఈయశ్వమేధయాగమునం దపాయకరమైన యపచారము గలుగుటకవకాశము లేకున్నట్టైన, దీని సమస్తరాజులును జేయ సమర్థులు కాఁగలరు.

బ్రాహ్మణులుగానుండి యాగములు చేయుటయందుఁ బ్రమాదంబులు గలుగుటంజేసి రాక్షసత్వంబు నొందిన బ్రహ్మరాక్షసులు, యాగములందుఁ గలుగు నపరాధంబులఁ జక్కఁగా నెఱింగియున్నవారు కావున, నీయశ్వమేధయాగము సేయునప్పుడును, అపరాధంబులనే వెదకుచు యాగమును జెఱుపం జూతురు. యాగముచెడినచో దానియజమానుఁడును అప్పుడే నశించును. ౧౬

కావున ఎట్లు నా ఈ యశ్వమేధయాగము శాస్త్రప్రకారము తుదముట్టునో, అట్లు తగుప్రయత్నము చేయఁబడుఁగాక. మీరలు కార్యభారములయందు నేర్పరులరు. ౧౭

దశరథమహారాజు వాక్యమును విని, యామంత్రులందఱును 'ఆజ్ఞాప్రకారము చేసెదము' అని మనవిచేసి శ్లాఘించిరి. ౧౮

ధర్మజ్ఞులగు నాబ్రాహ్మణు లందఱును, దశరథమహారాజునకు 'నీవు కోరినపద్ధతినే, యజ్ఞము నిర్విఘ్నముగాఁ దుదముట్టెడు' నని యాశీర్వా

అనుజ్ఞాతా స్తతస్సర్వే పునర్జగ్ముర్యథాగతమ్. ౨౦

విసర్జయిత్వా తాన్ విప్రాన్ సచివానిదమబ్రవీత్,
ఋత్విగ్భిరుపదిష్టోఽయం యథావత్క్రతురాప్యతామ్. ౨౧

ఇత్యుక్త్వా నృపశార్దూలస్సచివాన్ సముపస్థితాన్,
విసర్జయిత్వా స్వం వేశ్మ ప్రవివేశ మహాద్యుతిః. ౨౨
తతస్స గత్వా తాః పత్నీర్నరేంద్రో హృదయప్రియాః,
ఉవాచ దీక్షాం విశత యక్ష్యేఽహం సుతకారణాత్. ౨౩

తాసాం తేనాతికాంతేన వచనేన సువర్చసామ్,
ముఖపద్మాన్యశోభంత పద్మానీవ హిమాత్యయే. ౨౪

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
బాలకాణ్డే, అష్టమస్సర్గః.

నవమస్సర్గః

ఏతచ్ఛ్రుత్వా రహస్సూతో రాజానమిదమబ్రవీత్. ౪

ఋత్విగ్భిరుపదిష్టోఽయం పురావృత్తో మయా శ్రుతః. ౧

సనత్కుమారో భగవాన్ పూర్వం కథితవాన్ కథామ్,
ఋషీణాం సన్నిధౌ రాజన్ తవ పుత్రాగమం ప్రతి. ౨

దయచేసి, యతనిచే ననుజ్ఞాతులై వచ్చునపుడు తమకుఁగలిగిన గౌరవము లతో వెళ్లిరి. ౨౦

దశరథమహారాజు ఆబ్రాహ్మణులనందఱం బంపి, "ఋత్విక్కులు చెప్పిన ప్రకారము, యాగోపకరణద్రవ్యంబుల నన్నింటిని సంపాదింపుఁడు" అని మంత్రుల కాజ్ఞాపించెను. ౨౧

తేజశ్శాలి యగు దశరథమహారా జీప్రకారముగచెప్పి చెంగటనున్న మంత్రులవదలి తనయిల్లు సేరెను. ౨౨

అంతట నాదశరథమహారాజు ఇంటిలోనికివెళ్లి, తన మనఃప్రియలగు కౌసల్యాదిపత్నులం జూచి "మీరు దీక్షనొందుఁడు, నేను బుత్రుఁడుగలుగుట కై యాగము చేసెదను" అని చెప్పెను. ౨౩

అతిమనోహరం బగు నామాటను వినఁగానే, హేమంతఋతువు గడ చినపిదపఁ గమలములు ప్రకాశించునట్టు, లాదశరథకాంతల ముఖములు ప్రకాశించినవి. ౨౪

ఇది శ్రీవాల్మీకిప్రోక్తం బగు శ్రీరామాయణ మను నాదికావ్యమునందు
బాలకాండమున నెనిమిదవసర్గము.

తొమ్మిదవసర్గము

సారథి యగు సుమంత్రుఁ డీవార్త విని వక్ష్యమాణప్రకారము రాజును గూర్చి పలుకుచున్నాఁడు. ౧

ఈవసిష్ఠాదిమహర్షు లుపదేశించిన పుత్రప్రాప్త్యుపాయమును నేను బూర్వము ఇతిహాసరూపముగా వినియున్నాను. ౧

మున్ను భూతభవిష్యద్వర్తమాన జ్ఞానాదిమాహాత్మ్యములు గల సనత్కు మారమహర్షి, ఋషులందఱును వినుచుండ నీపుత్రప్రాప్తినిగుఱించి జరుగఁబోవు నొక్కకథను జెప్పెను. ౨

కాశ్యపస్య తు పుత్రోఽస్తి విభండక ఇతి శ్రుతః,
ఋశ్యశృంగ ఇతి ఖ్యాతస్తస్య పుత్రో భవిష్యతి. ౩
స వనే నిత్యసంవృద్ధో మునిర్వనచరస్సదా,
నాన్యం జానాతి విప్రేంద్రో నిత్యం పిత్రనువర్తనాత్. ౪

ద్వైవిధ్యం బ్రహ్మచర్యస్య భవిష్యతి మహాత్మనః,
లోకేషు ప్రథితం రాజన్ విప్రైశ్చ కథితం సదా. ౫

తస్యైవం వర్తమానస్య కాలస్సమభివర్తత,
అగ్నిం శుశ్రూషమాణస్య పితరం చ యశస్వినమ్. ౬

ఏతస్మిన్నేవ కాలేతు రోమపాదః ప్రతాపవాన్,
అంగేషు ప్రథితో రాజా భవిష్యతి మహాబలః. ౭

తస్య వ్యతిక్రమాద్రాజ్ఞో భవిష్యతి సుదారుణా,
అనావృష్టిస్సుఘోరా వై సర్వభూతభయావహా. ౮
అనావృష్ట్యాం తు వృత్తాయాం రాజా దుఃఖసమన్వితః,
బ్రాహ్మణాన్ శ్రుతవృద్ధాంశ్చ సమానీయ ప్రవక్ష్యతి. ౯
భవంతశ్శ్రుతధర్మాణో లోకచారిత్రవేదినః,
సమాదిశంతు నియమం ప్రాయశ్చిత్తం యథా భవేత్. ౧౦
వక్ష్యంతి తే మహీపాలం బ్రాహ్మణా వేదపారగాః. ౧౦½

విభండకసుతం రాజన్ సర్వోపాయైరిహానయ. ౧౧

కాశ్యపమహర్షికి విభండకుఁడను తనయుఁడు గలఁడు. అతనికి ఋశ్యశృంగుఁ డను ప్రసిద్ధుఁడగు పుత్రుఁడు కాఁగలఁడు ౩

ఆఋశ్యశృంగమహాముని విడువక యడవిలోనే పెరిఁగి యడవిలోనే యెల్లప్పుడును సంచరింపుచు నడవిలోనుండు తండ్రిగారినే యనుసరింపుచు నుండుటంజేసి యడవికన్న నితరములగు నగరగ్రామములనుగాని యందుండు విశేషపదార్థములనుగాని యెఱుంగక యుండును. ౪

ఆఋశ్యశృంగుఁడు లోకంబులందుఁ బ్రసిద్ధమై బ్రాహ్మణులచేఁ గొని యాడంబడురీతిని బ్రతిత్వమునను బ్రాజాపత్యత్వమునను రెండువిధముల బ్రహ్మచర్యముల నొందఁగలఁడు. ౫

ఆఋశ్యశృంగ మహాముని యగ్నిహోత్రమును గీర్తిసంపన్నుం డగు తండ్రిని సేవింపుచుఁ గొంతకాలము బ్రతిత్వం బనెడు బ్రహ్మచర్యమం దుండఁ గలఁడు. ౬

ఈకాలమందే యంగదేశమందు మహాపరాక్రమమును మహాబలమునుం గలిగి, జగద్విఖ్యాతుఁడై యుండు రోమపాదుం డను రాజొకం డుండఁగలఁడు. ౭

ఆరోమపాదుఁడు ధర్మము నతిక్రమించుటంజేసి పెక్కుదేశంబులం బెద్దకాలముదనుక సర్వప్రాణిభయంకరం బైన యనావృష్టి జనింపఁగలదు. ౮

అనావృష్టిరాఁగానే యారోమపాదుఁడు దుఃఖమునొంది, వేదశాస్త్ర సంపన్నులగు బ్రాహ్మణుల రావించి యిట్లని యడుగును. ౯

మీరు సమస్తధర్మంబుల లోకాచారంబుల నెఱుంగుదురు. ఈయనావృష్టికిఁ గారణమైన పాపముపోవునట్లు ఒక నియమమును నా కుపదేశింపుఁడు.

వేదాంతమును చక్కఁగ నెఱింగిన యాబ్రాహ్మణులు ఆరోమపాదుని గూర్చి యిట్లని చెప్పఁగలరు. ౧౦

రోమపాదమహారాజా! ఏయుపాయముచేతనైనను విభండకమహామునికొడుకైన ఋశ్యశృంగు నిచ్చటికిఁ దోడితెమ్ము; అట్లుచితసత్కారంబు

ఆనాయ్యచ మహీపాల ఋశ్యశృంగం సుసత్కృతమ్,
ప్రయచ్ఛ కన్యాం శాంతాం వై విధినా సుసమాహితః. ౧౨
తేషాంతు వచనం శ్రుత్వా రాజా చింతాం ప్రపత్స్యతే,
కేనోపాయేన వై శక్య ఇహానేతుం స వీర్యవాన్. ౧౩

తతో రాజా వినిశ్చిత్య సహమంత్రిభిరాత్మవాన్,
పురోహితమమాత్యాంశ్చ తతః ప్రేష్యతి సత్కృతాన్. ౧౪
తేతు రాజ్ఞో వచశ్శ్రుత్వా వ్యథితా వినతాననాః,
న గచ్ఛేమ ఋషేర్భీతా అనునేష్యంతి తం నృపమ్. ౧౫

వక్ష్యంతి చింతయిత్వా తే తస్యోపాయాంశ్చ తత్క్షమాన్,
ఆనేష్యామో వయం విప్రం న చ దోషో భవిష్యతి. ౧౬

ఏవమంగాధిపేనైవ గణికాభిః ఋషేస్సుతః,
ఆనీతోఽవర్ష యద్దేవశ్శాంతా చాస్మై ప్రదీయతే. ౧౭

ఋశ్యశృంగస్తు జామాతా పుత్రాంస్తవ విధాస్యతి,
సనత్కుమారకథితమేతావద్వ్యాహృతం మయా. ౧౮
అథ హృష్టో దశరథస్సుమంత్రం ప్రత్యభాషత,
యథర్శ్యశృంగస్త్వానీతో విస్తరేణ త్వయోచ్యతామ్. ౧౯

ఇతి శ్రీమద్బాలకాణ్డే, నవమస్సర్గః.

లతోఁ దోడితెచ్చి విచారముదక్కి, యాయనకు నీకూఁతురైన శాంతను యథావిధిగ నొసంగుము. ౧౧, ౧౨

ఆబ్రాహ్మణులమాటను వినఁగానే రోమపాదుండు "ఏయుపాయమున జితేంద్రియుండగు నాఋశ్యశృంగు నిటకుఁ దోడితేఁదగు" నని యాలోచింపఁ గలఁడు. ౧౩

పిమ్మట మంత్రులతో నాలోచించి, నిశ్చయించి, మంత్రులనుం బురోహితునిం బూజించి, ఋశ్యశృంగునిం దోడితెచ్చుటకు వారిం బంపఁగలఁడు.

ఆపురోహితమంత్రులును రోమపాదునిమాట నాలకించి, మహాతపస్వియును జండకోపుండు నగు విడంభకమహర్షి వలన భయంపడి, దుఃఖితులై మొగమువాంచి "మేము పోఁజాలము" అని యారోమపాదుని ననునయింతురు. ౧౪

ఆపురోహితమంత్రులు ఋశ్యశృంగునిఁ దోడితెచ్చుటకుం దగిన యుపాయంబు నాలోచించి, "మేము ఋశ్యశృంగుని దోడితెచ్చెదము దోషమేమియుం గలుగదు" అని యారోమపాదునకుం జెప్పఁగలరు. ౧౫

ఈప్రకారము రోమపాదుండు వేశ్యలచే నాఋశ్యశృంగునిఁ దన పట్టణమునకు దోడితెప్పించఁగనే పర్జన్యుండు వర్షము గురియును; అంత రోమపాదుఁడు తనకూఁతురైన శాంత నాఋశ్యశృంగున కిచ్చును. ౧౬

అల్లుఁడగు ఋశ్యశృంగుఁడుమాత్రము నీకు పుత్రుల నొసఁగఁగలఁడు తొల్లి సనత్కుమారుఁడు నాకెఱింగించినవృత్తము నిప్పుడు చెప్పితిని. ౧౭

సుమంత్రుఁడు చెప్పినకథయంతయు వినినపిమ్మట దశరథుఁడు సంతుష్టుఁడై "వారలు ఋశ్యశృంగునిం దోడి తెచ్చినవిధమంతయు వివరముగాఁ జెప్పుము" అని సుమంత్రున కానతిచ్చెను. ౧౮

ఇది తొమ్మిదవసర్గము.

దశమస్సర్గః

సుమంత్రశ్చోదితో రాజ్ఞా ప్రోవాచేదం వచస్తదా. ౧
యథర్శ్యశృంగస్త్వానీతశ్శృణు మే మంత్రిభిస్సహ. ౨

రోమపాదమువాచేదం సహామాత్యః పురోహితః,
ఉపాయో నిరపాయోఽయమస్మాభిరభిచింతితః. ౩

ఋశ్యశృంగో వనచరస్తపస్స్వాధ్యాయనే రతః,
అనభిజ్ఞస్స నారీణాం విషయాణాం సుఖస్య చ. ౪

ఇంద్రియార్థైరభిమతైర్నరచిత్తప్రమాథిభిః,
పురమానాయయిష్యామః క్షిప్రం చాధ్యవసీయతామ్. ౫

గణికాస్తత్ర గచ్ఛంతు రూపవత్యస్స్వలంకృతాః,
ప్రలోభ్య వివిధోపాయైరానేష్యంతీహ సత్కృతాః. ౬

శ్రుత్వా తథేతి రాజా చ ప్రత్యువాచ పురోహితమ్,
పురోహితో మంత్రిణశ్చ తథా చక్రుశ్చ తే తదా. ౭

వారముఖ్యాశ్చ తచ్ఛ్రుత్వా వనం ప్రవివిశుర్మహత్. ౭౧
ఆశ్రమస్యావిదూరేఽస్మిన్ యత్నం కుర్వంతి దర్శనే,
ఋషిపుత్రస్య ధీరస్య నిత్యమాశ్రమవాసినః. ౮౧

పదియవ సర్గము

అప్పుడు దశరథమహారాజుచేత ప్రేరేపింపఁబడిన సుమంత్రుఁడు వక్ష్యమాణరీతిగా పలికెను. ½

మంత్రులు ఋశ్యశృంగుని వెంటఁబెట్టుకొని వచ్చినవిధమును నావలన వినుము. ౧

పురోహితుఁడు మంత్రులతోఁ గూడినవాఁడై ఈవక్ష్యమాణమగు దానిని రోమపాదునిగూర్చి పల్కెను. అపాయములేని ఈయుపాయము మాచేత నాలోచింపఁబడినది. ౨

ఆఋశ్యశృంగుఁడు అడవియందే తిరుగుచు నెల్లప్పుడును దపస్సు వేదాధ్యయనము వీనియందే వర్తింపుచుండుటంబట్టి స్త్రీలంగాని విషయసుఖముగాని యెంతమాత్రము నెఱుంగఁడు. ౩

పురుషహృదయములకు క్షోభమును గలిగించు సర్వసమ్మతములైన రూపరసగంధాదులగు నింద్రియవిషయములచే నాఋశ్యశృంగుని హృదయమును వశీకరించి యతని నీపట్టణమునకుం దోడితెప్పించెదము. శీఘ్రముగా నాప్రకారము నిశ్చయింపుఁడు. ౪

ఆఋశ్యశృంగునియొడకు మంచిరూపముగలిగి, చక్కనైన యలంకారములు ధరించియుండు వేశ్యలం బంపవలయు. వారలా ఋశ్యశృంగుని బలువెఱంగుల వంచించి యిటకుఁ దోడితేఁగలరు. ౫

రోమపాదుం డామాటను విని, యాలాగుననే సేయవలయు నని పురోహితునితోఁ జెప్పెను. అప్పు డాపురోహితుండును మంత్రులును ఆప్రకారమె వేశ్యలను వనమునకేఁగ నాజ్ఞాపించిరి. ౬

మేటిబోగమువార లామంత్రిమాటల విని గొప్పయడవిని జొచ్చిరి. ౬½

ఆవేశ్యలు, విభండకాశ్రమమునకు సమీపప్రదేశమునందుండి ఋశ్యశృంగుఁడు ఋషిపుత్త్రుఁడై యడవిలోనే యున్నందున నాగరులప్రక్రియ నెఱుంగనివాఁడై జితేంద్రియుండై యెప్పుడు నాశ్రమములోనే యుండుటంబట్టి యాయనకుఁ గోపము వొడమకుండునట్లు గనుఁగొనుటెట్లగునో యా ప్రయత్నము చేయుచుండిరి. ౭½

పితుస్స నిత్యసంతుష్టో నాతిచక్రామ చాశ్రమాత్. ౮

న తేన జన్మప్రభృతి దృష్టపూర్వాం తపస్వినా,
స్త్రీవా పుమాన్వా యచ్చాన్యత్సర్వం నగరరాష్ట్రజమ్. ౯

తతః కదాచిత్తం దేశమాజగామ యదృచ్ఛయా,
విభండకసుతస్తత్ర తాశ్చాపశ్యద్వరాంగనాః. ౧౦
తాశ్చిత్రవేషాః ప్రమదా గాయంత్యో మధురస్వరాః,
ఋషిపుత్రముపాగమ్య సర్వా వచనమబ్రువన్. ౧౧

కస్త్వం కిం వర్తసే బ్రహ్మన్ జ్ఞాతుమిచ్ఛామహే వయమ్,
ఏకస్త్వం విజనే ఘోరే వనే చరసి శంస నః. ౧౨

అదృష్టరూపాస్తాస్తేన కామ్యరూపా వనే స్త్రియః,
హార్దాత్తస్య మతిర్జాతా హ్యాఖ్యాతుం పితరం స్వకమ్. ౧౩

పితా విభండకోఽస్మాకం తస్యాహం సుత ఔరసః,
ఋశ్యశృంగ ఇతి ఖ్యాతం నామ కర్మ చ మే భువి. ౧౪
ఇహాశ్రమపదోఽస్మాకం సమీపే శుభదర్శనాః,
కరిష్యే వోఽత్ర పూజాం వై సర్వేషాం విధిపూర్వకమ్. ౧౫
ఋషిపుత్రవచశ్శ్రుత్వా సర్వాసాం మతిరాసవై,
తదాశ్రమపదం ద్రష్టుం జగ్ముస్సర్వాశ్చ తేన తాః. ౧౬
ఆగతానాం తతః పూజామృషిపుత్రశ్చకారహ,
ఇదమర్ఘ్యమిదం పాద్యమిదం మూలం ఫలం చ నః. ౧౭

ఆ ఋశ్యశృంగుఁడు పితృశుశ్రూషయందే యాసక్తుండగుటంబట్టి యాశ్రమమునుసైతము దాఁటి యావలికిఁ బోవుటలేదు. ౮

ఆఋశ్యశృంగుండు పుట్టినదిమొదలు అంతకుమున్న స్త్రీనిగాని పురుషునిగాని యింక నితరములైనవానిగాని పట్టణములందు గ్రామములందుఁ బుట్టిన యేపదార్థమునుం జూచి యెఱుంగఁడు. ౯

పిమ్మట నొకానొకప్పు డాఋశ్యశృంగుండు దైవవశంబునం జేసి యా వేశ్య లుండుచోటికి కేతెంచి, యాయుత్తమస్త్రీలం జూచెను. ౧౦

ఆవేశ్యలందఱును నానావిధంబు లగు నలంకారంబులు దాల్చి, మనోహారం బైన కంఠధ్వనితో గానముచేయుచు నాఋశ్యశృంగునిం జేరి యిట్లని పలికిరి. ౧౧

బ్రాహ్మణుండా! "నీ వెవ్వఁడవు? ఎందు కీయడవిలో నుండెదవు? మేము దాని నెఱుంగఁగోరితిమి; జనసంచారమే లేక భయంకరంబై యుండు నీ యడవిలో నొంటిఁ జరించెద వేల. ఆకారణమును మాకుం జెప్పుము" అని పలికిరి. ౧౨

ఆవేశ్యలవంటిరూపముగల వారినడవియందు ఋశ్యశృంగుం డెప్పుడుం జూచియుండనందున వారియం దతనికి మిగుల స్నేహము గలిగి, వారికిఁ దన తండ్రిగారినిం దెలుపవలెనని బుద్ధిపుట్టెను. ౧౩

నాతండ్రి విభండకుఁడు. అతనికి నే నౌరసపుత్రుఁడ, నా పేరు ఋశ్యశృంగుఁ డని ప్రసిద్ధము, తపోరూపకర్మము భువిని ప్రసిద్ధమే. ౧౪

దర్శనీయులారా! ఇచ్చట సమీపమున మాయాశ్రమ మున్నది. అచ్చట మీకందఱకు యథావిధిగా పూజ సల్పఁగలను. ౧౫

ఈలాటిఋశ్యశృంగునిమాటల విని వారలకు ఋష్యాశ్రమము జూడ నాశగల్గెను. ఋశ్యశృంగునితోఁ గూడ నచ్చటికి వెళ్ళిరి. ౧౬

ఋశ్యశృంగుఁడు తనయాశ్రమమునకు వచ్చినవారలకు ఇదియయర్ఘ్యము, ఇదియ పాద్యము, ఇదియ మూలము, ఇదియ ఫలము అని పూజచేసెను.

ప్రతిగృహ్య చ తాం పూజాం సర్వా ఏవ సముత్సుకాః,
ఋషేర్భీతాశ్చ శీఘ్రం తా గమనాయ మతిం దధుః. ౧౮

అస్మాకమపి ముఖ్యాని ఫలానీమాని వై ద్విజ,
గృహాణ ప్రతి భద్రం తే భక్షయస్వ చ మాచిరమ్. ౧౯
తతస్తాస్తం సమాలింగ్య సర్వా హర్షసమన్వితాః,
మోదకాన్ ప్రదదుస్తస్మై భక్ష్యాంశ్చ వివిధాన్ బహూన్. ౨౦

తాని చాస్వాద్య తేజస్వీ ఫలానీతి స్మ మన్యతే,
అనాస్వాదితపూర్వాణి వనే నిత్యనివాసినామ్. ౨౧

ఆపృచ్ఛ్య చ తదా విప్రం వ్రతచర్యాం నివేద్య చ,
గచ్ఛన్తి స్మాపదేశాత్తా భీతాస్తస్య పితుస్స్త్రియః. ౨౨

గతాసు తాసు సర్వాసు కాశ్యపస్యాత్మజో ద్విజః,
అస్వస్థహృదయశ్చాసీద్దుఃఖాత్స్మ పరివర్తతే. ౨౩
తతోఽపరేద్యుస్తం దేశమాజగామ స వీర్యవాన్,
మనోజ్ఞా యత్ర తా దృష్ట్వా రూపవత్యస్స్వలంకృతాః. ౨౪

దృష్ట్వైవ తాస్తదా విప్రమాయాన్తం హృష్టమానసాః,
ఉపసృత్య తతస్సర్వాస్తాస్తమూచురిదం వచః. ౨౫
ఏహ్యాశ్రమపదం సౌమ్య హ్యస్మాకమితి చాబ్రువన్,
తత్రాప్యేష విధిశ్శ్రీమాన్ విశేషేణ భవిష్యతి. ౨౬

ఆవేశ్య లందఱును మిగుల నుత్సాహముతో నాఋశ్యశృంగుండు సేయు పూజం బ్రతిగ్రహించి, విభండకమహర్షి దీని నెఱింగినఁ గోపించి శపించునని భయమొంది, "యిచ్చటఁ దడవు సేయరాదు. శీఘ్రముగా వెళ్ల వలయు" నని నిశ్చయించిరి. ౧౮

అన్నిట శ్రేష్ఠము లైన యీమాఫలములనుం బుచ్చుకొనుము, దీన నీకు మంగళ మొదవు నాలస్యము సేయక వీనిని భక్షింపుము. ౧౯

అంతట నావేశ్యలందఱును సంతోషముతో నాఋశ్యశృంగునిఁ గవుంగిలించికొని, యతనికిఁ గుడుములను మఱియును ననేకములైన నానావిధ భక్ష్యములను నొసంగిరి. ౨౦

తపస్సునం దేదృష్టిగల యాఋశ్యశృంగుఁడు వా రిచ్చిన భక్ష్యంబుల మెసవియు నవి భక్ష్యములని తెలిసికొనంజాలక "ఇవి యెల్లప్పుడు నడవియందు వాసము సేయు మాబోఁటివార లిదివఱకుం జవిచూడని ఫలములు" అని తలంచెను. ౨౧

అప్పు డావేశ్యలు "విభండకునకుం దెలిసిన నపాయముగలుగు" నని భయమునొంది, ఋశ్యశృంగుని వీడుకొలిపి, "యింక వ్రతానుష్ఠానమునకుఁ బోవలయు" నని యొక సాకు సెప్పి వెళ్ళిరి ౨౨

ఆవేశ్యలందఱును వెళ్ళినవెనుక, విభండకసుతుం డగు నాఋశ్యశృంగుఁడు మనస్సున స్వాస్థ్యములేక దుఃఖంబున నిట్టట్టు తిరుగుచుండెను. ౨౩

అంత నామఱుచటినాఁడు నియతబ్రహ్మచర్యుఁడైన ఋశ్యశృంగుఁడు తాను మున్ను మనోహరం బగు రూపముగలిగి మంచియలంకారంబులతో వెలుంగుచున్న యావేశ్యలం జూచిన ప్రదేశమునకు వచ్చెను. ౨౪

ఆఋశ్యశృంగుండు తమయొద్దికే తెంచుటను జూచినంతనే సంతసించి యతనికి దగ్గఱి యిట్లని పలికిరి. ౨౫

"సౌమ్యుఁడా! మాయాశ్రమమునకు నీవు రావలయును; నచ్చట స్వదేశ మగుటవలన నీకుఁ జక్కఁగా సత్కారము సేయఁగలము" అని వచించిరి. ౨౬

శ్రుత్వాతు వచనం తాసాం సర్వాసాం హృదయంగమమ్,
గమనాయ మతిం చక్రే తంచ నిస్యుస్తదా స్త్రియః. ౨౭
తత్ర చానీయమానేతు విప్రే తస్మిన్ మహాత్మని,
వవర్ష సహసా దేవో జగత్ప్రహ్లాదయం స్తదా. ౨౮
వర్షేణై వాగతం విప్రం విషయం స్వం నరాధిపః,
ప్రత్యుద్గమ్య మునిం ప్రహ్వశ్శిరసా చ మహీం గతః. ౨౯

అర్ఘ్యం చ ప్రదదౌ తస్మై న్యాయతస్సుసమాహితః,
వవ్రే ప్రసాదం విప్రేంద్రాన్మా విప్రం మన్యురావిశత్. ౩౦

అంతఃపురం ప్రవిశ్యాస్మై కన్యాం దత్వా యథావిధి,
శాంతాం శాంతేన మనసా రాజా హర్షమవాప సః. ౩౧

ఏవం స న్యవసత్తత్ర సర్వకామైస్సుపూజితః. ౩౧౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, దశమస్సర్గః.

ఏకాదశస్సర్గః

భూయ ఏవ హి రాజేంద్ర శృణు మే వచనం హితమ్,
యథా స దేవప్రవరః కథాయామేవమబ్రవీత్. ౧
ఇక్ష్వాకూణాం కులే జాతో భవిష్యతి సుధార్మికః,
నామ్నా దశరథో నామ శ్రీమాన్సత్యప్రతిశ్రవః. ౨

ఆవేశ్యలందఱును జెప్పిన మనోహరమైన మాటలను విని, యాఋశ్యశృంగుఁడు, వారలవెంబడించుట కిచ్చగించెను. అంత వార లతనిం దోడుకొనివెళ్ళిరి.

అంగదేశమందును మహాత్ముం డగు నాఋశ్యశృంగుఁడు ప్రవేశించినంతనే శీఘ్రముగా ప్రపంచమునకంతయు సంతోషముగలుగునట్లు వర్షము గురిసెను. ౨౮

రోమపాదుండు వర్షముతోఁగూడఁ దనదేశమున కేతెంచిన మహాబ్రాహ్మణుం డగు నాఋశ్యశృంగమహర్షిని వినయనమ్రుండై యెదుర్కొని, సాష్టాంగముగ నభినందించెను. ౨౯

ఆరోమపాదుఁడు నిర్మలమయిన హృదయముగలవాఁడై యాఋశ్యశృంగున కర్ఘ్యపాద్యంబుల శాస్త్రక్రమంబున నొసంగి యనుగ్రహింపవలయు నని వేఁడెను. ఆఋశ్యశృంగుఁడును అతని ప్రార్థన నంగీకరించి యతండు మోసంబునం దన్నుఁ గొనితెచ్చుటకుఁ గోపగింపలేదు. ౩౦

రోమపాదమహారాజు ఋశ్యశృంగుని నంతిపురికిం గొనిపోయి, శాంతమనస్కుం డై యతనికిం దనకూఁతు రైన శాంతను యథాశాస్త్రంబుగ నొసంగి సంతోషంబు నొందెను. ౩౧

ఆఋశ్యశృంగుఁ డాప్రకారము శాంతను వివాహంబై రోమపాదుండు తన కోర్కులన్నియుం దీర్చుచుఁ గొలుచుచుండ నాయంతఃపురంబు నందుండెను. ౩౪

ఇది పదియవ సర్గము.

పదునొకండవ సర్గము

దశరథుఁడా! ఇంక నాసనత్కుమారుండు చెప్పినట్లు సెప్పెద. నామాట వినుము. ౧

శ్రీమంతుండును సత్యప్రతిజ్ఞుండు నగు దశరథుం డనియెడు నొక ధార్మికుం డిక్ష్వాకువంశమునం బుట్టఁగలఁడు. ౨

అంగరాజేన సఖ్యంచ తస్య రాజ్ఞో భవిష్యతి. ౨
కన్యా చాస్య మహాభాగా శాంతా నామ భవిష్యతి. ౩
పుత్రస్తు సోఽంగ రాజస్య రోమపాద ఇతి శ్రుతః,
తం స రాజా దశరథో గమిష్యతి మహాయశాః. ౪

అనపత్యోఽస్మి ధర్మాత్మన్ శాంతాభర్తా మమ క్రతుమ్,
ఆహరేత త్వయాజ్ఞప్తస్సంతానార్థం కులస్య చ. ౫

శ్రుత్వా రాజ్ఞోఽథ తద్వాక్యం మనసా స విచింత్య చ,
ప్రదాస్యతే పుత్రవంతం శాంతాభర్తారమాత్మవాన్. ౬
ప్రతిగృహ్యాచ తం విప్రం స రాజా విగతజ్వరః,
ఆహరిష్యతి తం యజ్ఞం ప్రహృష్టేనాంతరాత్మనా. ౭
తంచ రాజా దశరథో యష్టుకామః కృతాంజలిః,
ఋశ్యశృంగం ద్విజశ్రేష్ఠం వరయిష్యతి ధర్మవిత్. ౮
యజ్ఞార్థం ప్రసవార్థంచ స్వర్గార్థంచ నరేశ్వరః,
లభతేచ స తం కామం ద్విజముఖ్యాద్విశాంపతిః. ౯

పుత్రాశ్చాస్య భవిష్యంతి చత్వారోఽమితవిక్రమాః,
వంశప్రతిష్ఠానకరాస్సర్వలోకేషు విశ్రుతాః. ౧౦

ఏవం స దేవప్రవరః పూర్వం కథితవాన్ కథామ్,
సనత్కుమారో భగవాన్ పురా దేవయుగే ప్రభుః. ౧౧
స త్వం పురుషశార్దూల తమానయ సుసత్కృతమ్,
స్వయమేవ మహారాజ గత్వా సబలవాహనః. ౧౨

ఆదశరథునకు నంగదేశప్రభువునకుం జెలిమి గలుగును. ౫

ఆయంగరాజునకు రోమపాదుం డనెడు ప్రసిద్ధుఁ డైన కుమారుఁడు పుట్టఁగలఁడు; ఆరోమపాదునకు శాంతయనెడు మహాభాగ్యవతియగు నొక కూఁతురు జనింపఁగలదు; ఆరోమపాదునియొద్దకు దశరథుండు పోఁగలఁడు.

"ధర్మాత్ముఁడ వైన, రోమపాదుఁడా! నాకు సంతానము లేకయున్నది; నీ వాజ్ఞాపించినట్టైన శాంతాపతియైన ఋశ్యశృంగుండు వంశమునకు సంతానము గలుగునట్లుగ నాయజ్ఞములు జక్కఁగా నెఱవేర్చును" అని దశరథుఁడు రోమపాదు నడుగంగలఁడు. ౬

దశరథమహారాజడుగఁగానే బుద్ధిశాలియగు రోమపాదుండు మనస్సున నాలోచించి, పుత్రప్రదానసమర్థుఁ డైన ఋశ్యశృంగు నతని కియ్యఁగలఁడు.

ఆదశరథమహారాజును ఋశ్యశృంగుం బుచ్చుకొని, మనస్తాపము విడిచి సంతుష్టమానసుండై యాగమును చేయఁగలఁడు. ౭

ఆదశరథమహారాజును యజ్ఞము సేయఁదలంచి కైమోడ్చి, బ్రాహ్మణశ్రేష్ఠుండగు నాఋశ్యశృంగునిఁ దన యాగమును జేయించుటకును దాన సంతానము కలిగించుటకును దాన స్వర్గముప్రాప్తించునట్లు సేయుటకును బ్రార్థింపఁగలఁడు. ఆఋశ్యశృంగుఁడును దశరథునిప్రార్థన నంగీకరించి, యాఁకామ్యయాగమును జేయించును. ౮, ౯

దశరథమహారాజునకుఁ గొలఁదిలేనిపరాక్రమము గలిగి, యాచంద్రార్కముగ వంశమును వృద్ధిఁబొందించుచు సమస్తలోకంబులందునుం బ్రసిద్ధులై వెలుంగు కొడుకులు నలువురు జనింపఁగలరు. ౧౦

దేవశ్రేష్ఠుండును మాహాత్మ్యముగలవాఁడును సమర్థుండు నగు నాసనత్కుమారుండు మునుపు కృతయుగమునం దీప్రకారము కథ చెప్పెను. ౧౧

పురుషశ్రేష్ఠుఁడ వైన దశరథుఁడా! నీవు పుత్రార్థివి కావున నీవే సైన్యవాహనములతో నచ్చోటికి వెళ్లి, గొప్పసత్కారము సేసి, యాఋశ్యశృంగునిం దోడ్కొనిరమ్ము అని సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పెను. ౧౨

అనుమాన్య వసిష్ఠం చ సూతవాక్యం నిశమ్య చ,
సాంతఃపురస్సహామాత్యః ప్రయయౌ యత్ర స ద్విజః. ౧౩

వనాని సరితశ్చైవ వ్యతిక్రమ్య శనైశ్శనైః,
అభిచక్రామ తం దేశం యత్ర వై మునిపుంగవః. ౧౪
ఆసాద్య తం ద్విజశ్రేష్ఠం రోమపాదసమీపగమ్,
ఋషిపుత్రం దదర్శాదౌ దీప్యమానమివానలమ్. ౧౫

తతో రాజా యథాన్యాయం పూజాం చక్రే విశేషతః,
సఖిత్వాత్తస్య వై రాజ్ఞ ప్రహృష్టేనాంతరాత్మనా. ౧౬
రోమపాదేన చాఖ్యాతమృషిపుత్రాయ ధీమతే,
సఖ్యం సంబంధకం చైవ తదా తం ప్రత్యపూజయత్. ౧౭

ఏవం సుసత్కృతస్తేన సహోషిత్వా నరర్షభః,
సప్తాష్టదివసాన్ రాజా రాజానమిదమబ్రవీత్. ౧౮

శాంతా తవ సుతా రాజన్ సహ భర్త్రా విశాంపతే,
మదీయనగరం యాతు కార్యం హి మహదుద్యతమ్. ౧౯

తథేతి రాజా సంశ్రుత్య గమనం తస్య ధీమతః,
ఉవాచ వచనం విప్రం గచ్ఛ త్వం సహ భార్యయా. ౨౦

ఋషిపుత్రః ప్రతిశ్రుత్య తథేత్యాహ నృపం తదా,
స నృపేణాభ్యనుజ్ఞాతః ప్రయయౌ సహ భార్యయా. ౨౧

ఆదశరథుఁడు సుమంత్రునిమాట విని వసిష్ఠునకుం దెలిపి, వారియనుజ్ఞ నొంది యంతఃపురస్త్రీలకుం దోడ్కొని, మంత్రిసహితుఁ డై యాఋశ్య శృంగుం డున్న రోమపాదునిపట్టణమునకుం బోయెను. ౧౩

ఆదశరథమహారాజు అడవులను నదులను జూచుచు మెల్ల మెల్లగా దాఁటి, ఆఋశ్యశృంగుఁ డున్న దేశమును బ్రవేశించెను. ౧౪

ఆదశరథుం డంగదేశము ప్రవేశించి, మండెడు నగ్నిహోత్రముంబోలెఁ బ్రకాశించుచు రోమపాదుని సమీపంబునఁగూర్చుండియున్న బ్రాహ్మణ శ్రేష్ఠుఁడగు నాఋశ్యశృంగుని మొదటఁ జూచెను. ౧౫

ఆపిమ్మట రోమపాదుఁడు తనమిత్రుఁడు వచ్చినందున మిక్కిలి సంతస మంది యాదశరథమహారాజునకు న్యాయప్రకార మధికముగాఁ బూజచేసెను.

రోమపాదుఁడు బుద్ధిశాలి యగు నాఋశ్యశృంగునకు, "ఈదశరథ మహారాజు, నాకుంజాల స్నేహితుండు; ఇతఁడు నీభార్యయగు శాంతకు, జనక పిత; నీకును మామ యగు" నని చెప్పెను; అంత నాఋశ్యశృంగుఁడు దన మామ యగు దశరథునిం బూజించెను. ౧౭

పురుషశ్రేష్ఠుఁ డగు నాదశరథమహారాజు ఈప్రకారము చక్కఁగాఁ బూజనొంది, యారోమపాదునితో గూడ నచ్చట నేడెనిమిది దినములుండి, యంతవానితో నిట్లని చెప్పెను. ౧౮

మనుష్యులకందఱకును బ్రభుఁడవైన రోమపాదుఁడా! నీకొమార్తెయగు శాంత, పెనిమిటితోఁగూడ నాపట్టణమునకు రావలయును; గొప్పకార్య మొకటి సంభవించియున్నది అని దశరథుఁడు రోమపాదునితోఁజెప్పెను. ౧౯

రోమపాదుండు బుద్ధిమంతుం డగు ఋశ్యశృంగుఁ డయోధ్యకుం బోవుట నంగీకరించి, "నీవు భార్యతోఁగూడ దశరథునివెంటఁ బొమ్ము" అని ఋశ్యశృంగునకుఁ జెప్పెను. ౨౦

అప్పుడా ఋశ్యశృంగుఁ డంగీకరించి, "యట్లే" యని రోమపాదుని తోఁజెప్పెను; ఇట్లు ఋశ్యశృంగుఁడు రోమపాదునిచే నభ్యనుజ్ఞనుబొంది, భార్యతోఁగూడఁ బయనం బయ్యెను. ౨౧

తావన్యోన్యాంజలిం కృత్వా స్నేహాత్సంశ్లిష్య చోరసా,
ననందతు ర్దశరథో రోమపాదశ్చ వీర్యవాన్. ౨౨

తతస్సుహృద మాపృచ్ఛ్య ప్రస్థితో రఘునందనః,
పౌరేభ్యః ప్రేషయామాస దూతాన్వై శీఘ్రగామినః. ౨3

క్రియతాం నగరం సర్వం క్షిప్ర మేవ స్వలంకృతమ్,
ధూపితం సిక్తసమ్మృష్టం పతాకాభి రలంకృతమ్. ౨౪

తతః ప్రహృష్టాః పౌరా స్తే శ్రుత్వా రాజాన మాగతమ్,
తథా ప్రచక్రు స్తత్సర్వం రాజ్ఞా యత్ప్రేషితం యథా. ౨౫

తత స్స్వలంకృతం రాజా నగరం ప్రవివేశ హ,
శంఖదుందుభినిర్ఘోషైః పురస్కృత్య ద్విజర్షభమ్. ౨౬

తతః ప్రముదితా స్సర్వే దృష్ట్వా తం నాగరా ద్విజమ్,
ప్రవేశ్యమానం సత్కృత్య నరేంద్రేణేంద్రకర్మణా. ౨౭

అంతఃపురం ప్రవేశ్యైనం పూజాం కృత్వా చ శాస్త్రతః,
కృతకృత్యం తదాత్మానం మేనే తస్యోపవాహనాత్. ౨౮

అంతఃపుర స్త్రియ స్సర్వా శ్శాంతాం దృష్ట్వా తథాగతామ్,
సహభర్త్రావిశాలాక్షీం ప్రీత్యానందముపాగమన్. ౨౯

పూజ్యమానా చ తాభిస్సా రాజ్ఞా చైవ విశేషతః,
ఉవాస తత్ర సుఖితా కంచిత్కాలం సహర్త్విజా. 30

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకాదశస్సర్గః.

దశరథుఁడును రోమపాదుఁడును బరస్పర మంజలిఘటించి, స్నేహంబున ఒమ్మంటఁ గవుఁగిలించుకొని సంతసించిరి. ౨౨

అంత నాదశరథుఁడు తనమిత్రుఁడగు రోమపాదుని వీడుకొని, పయనంబై యయోధ్యావాసులగు జనులకుఁ దమరాక తెలియుటకై, శీఘ్రముగా నడువఁగల దూతలఁబంపెను. ౨౩

"అయోధ్యాపట్టణ మంతయును, జక్కఁగా సింగారించి, ధూపము వేసి, వీధులనన్నిఁటినిఁదడిపి గరగరగానుండునట్లు చేసి, ధ్వజములతో నలంకరించి యుంచవలెను" అని పౌరులకుఁ జెప్పుఁడని దశరథుఁడు దూతల కాజ్ఞాపించెను.

అంత నాపౌరులు దశరథమహారా జయోధ్యకు వచ్చుట విని, సంతసించినవారలై, యాదశరథమహారాజు ఎట్లు దేనిఁజేయ నాజ్ఞాపించి పంపెనో, దానినట్లు చక్కఁగాఁజేసిరి. ౨౫

అంత దశరథమహారాజు ఋశ్యశృంగుని మున్నిడుకొని శంఖభేర్యాది వాద్యధ్వనులతోఁగూడి, చక్కఁగా నలంకరింపఁబడియున్న యయోధ్యాపట్టణమును బ్రవేశించెను. ౨౬

అంతఁ బౌరులందఱు, దేవేంద్రునితో సరిసేయఁదగిన దశరథమహారాజు, నానావిధసత్కారంబులు సేసి దారి చూపుచుఁ, బట్టణంబునకుం దోడ్కొనివచ్చు చున్న ఋశ్యశృంగునిఁ జూచి సంతసించిరి. ౨౭

ఆదశరథమహారాజు ఋశ్యశృంగు నంతిపురికిఁ దోడ్కొని పోయి, యథాశాస్త్రముగఁ బూజించి, యతనిఁ దోడితెచ్చినందునఁ దన్నుఁ గృతార్థునిఁగాఁ దలఁచుకొనెను. ౨౮

అంతిపురంబునందుండు దశరథభార్య లందఱు, నంతటి వైభవంబునఁ బెనిమిటితో నేతెంచిన వెడందకన్నులుగల శాంతను జూచి, ప్రేమభరంబున నానందంబునొందిరి. ౨౯

ఆశాంతయును ఋశ్యశృంగసహిత యై యంతఃపురస్త్రీలును విశేషించి దశరథమహారాజును దన్ను వివిధసత్కారంబులఁ బూజింపుచుండఁ గొంత కాలం బాయయోధ్యానగరంబునందు సుఖంబుండెను. ౩౦

ఇది పదునొకొండవ సర్గము.

ద్వాదశస్సర్గః

తతః కాలే బహుతిథే కస్మింశ్చిత్సుమనోహరే,
వసంతే సమనుప్రాప్తే రాజ్ఞో యష్టుం మనోఽభవత్. ౧
తతః ప్రసాద్య శిరసా తం విప్రం దేవవర్ణినమ్,
యజ్ఞాయ వరయామాస సంతానార్థం కులస్య వై. ౨

తథేతిచ స రాజాన మువాచ చ సుసత్కృతః,
సంభారా స్సంభ్రియంతాం తే తురగశ్చ విముచ్యతామ్. ౩

తతో రాజాబ్రవీ ద్వాక్యం సుమంత్రం మంత్రిసత్తమమ్,
సుమంత్రావాహయ క్షిప్రం ఋత్విజో బ్రహ్మవాదినః. ౪
సుయజ్ఞం వామదేవం చ జాబాలి మథ కాశ్యపమ్,
పురోహితం వసిష్ఠం చ యేచాన్యే ద్విజసత్తమాః. ౫
తత స్సుమంత్ర స్త్వరితం గత్వా త్వరితవిక్రమః,
సమానయ త్సతాన్ సర్వాన్ సమస్తాన్ వేదపారగాన్. ౬
తాన్ పూజయిత్వా ధర్మాత్మా రాజా దశరథ స్తదా,
ధర్మార్థసహితం యుక్తం శ్లక్ష్ణం వచన మబ్రవీత్. ౭
మమ లాలప్యమానస్య పుత్రార్థం నాస్తి వై సుఖమ్,
తదర్థం హయమేధేన యక్ష్యామీతి మతిర్మమ. ౮
తదహం యష్టు మిచ్ఛామి శాస్త్రదృష్టేన కర్మణా,
ఋషిపుత్రప్రభావేన కామాన్ ప్రాప్స్యామిచాప్యహమ్. ౯

పండ్రెండవ సర్గము

అంతటఁ బెద్దకాలము కడచిన పిమ్మట, మిక్కిలి మనోహరమైన వసంతర్తువు తటస్థింపఁగానే దశరథమహారాజు యాగము సేయఁదలఁచెను. ౧

ఆపిమ్మట నాదశరథుఁడు దేవతయుం బోలె వెలుంగుచున్న యా ఋశ్యశృంగుని సాష్టాంగనమస్కారంబుల బ్రసన్నునిఁజేసి, తనచే యాగము సేయించి తనవంశము పుత్రపౌత్రాదిపారంపర్యము గలిగియుండునట్లు ఘటింపఁ బ్రార్థించెను. ౨

ఆ ఋశ్యశృంగుఁడును జక్కఁగా సన్మానమునొంది, యాదశరథ మహారాజునుగూర్చి "అలాగే చేసెదను; యాగోపకరణములన్నియుం గూర్చుఁడు; అశ్వంబును విడువుఁడు" అని చెప్పెను. ౩

అంత దశరథమహారాజు మంత్రిశ్రేష్ఠుఁడగు సుమంత్రునిఁ బిలిచి, "నీవు, ఋత్విజులును వేదాధ్యయనపరులునగు సుయజ్ఞుని, వామదేవుని, జాబాలినిఁ, గాశ్యపునిఁ, బురోహితుఁడగు వసిష్ఠుని, నింక నితరులైన బ్రాహ్మణశ్రేష్ఠు లెవ్వరుగలరో వారినందఱ శీఘ్రముగాఁ దోడితెమ్ము" అని యాజ్ఞాపించెను. ౪-౫

అంత శీఘ్రముగా నడుచునట్టి యాసుమంత్రుఁడు త్వరితముగాఁ బోయి, సమస్తవేదంబుల నెఱింగిన వారినందఱ గుంపుగాఁ దోడ్కొనివచ్చెను.

అప్పుడు ధర్మస్వభావుఁడగు దశరథమహారాజు, ఆసుయజ్ఞాదులఁ బూజించి, ధర్మార్థసహితంబును సంగతంబునగు మృదువైనమాటఁ జెప్పెను. ౭

కొడుకులకొఱకు మిక్కిలి పరితపించుచున్న నాకు సౌఖ్యములేదు. దానికొఱకు అశ్వమేధయాగముచే దేవతల బూజించెద నని నామతి. ౮

కావున, నే నిప్పుడు యథాశాస్త్రముగ యాగము సేయఁగోరెదను; ఋశ్యశృంగుని ప్రభావంబునఁజేసి కోర్కులఁ బడయఁగలను. ౯

తత స్సాధ్వితి తద్వాక్యం బ్రాహ్మణాః ప్రత్యపూజయన్,
వసిష్ఠ ప్రముఖా స్సర్వే పార్థివస్య ముఖాచ్చ్యుతమ్. ౧౦
ఋశ్యశృంగపురోగాశ్చ ప్రత్యూచు ర్నృపతిం తదా,
సంభారా స్సంభ్రియంతాం తే తురగశ్చ విముచ్యతామ్. ౧౧
సర్వథా ప్రాప్స్యసే పుత్రాం శ్చత్వారోఽమితవిక్రమాన్,
యస్యతేధార్మికీ బుద్ధి రియం పుత్రార్థ మాగతా. ౧౨
తతః ప్రీతోఽభవ ద్రాజా శ్రుత్వా తద్ద్విజభాషితమ్,
అమాత్యాంశ్చాబ్రవీ ద్రాజా హర్షేణేదం శుభాక్షరమ్. ౧౩
గురూణాం వచనాచ్ఛీఘ్రం సంభారా స్సంభ్రియంతు మే,
సమర్థాధిష్ఠిత శ్చాశ్వ స్సోపాధ్యాయో విముచ్యతామ్. ౧౪

సరయ్వా శ్చోత్తరే తీరే యజ్ఞభూమిర్విధీయతామ్,
శాంతయశ్చాభివర్ధంతాం యథాకల్పం యథావిధి. ౧౫
శక్యః ప్రాప్తు మయం యజ్ఞ స్సర్వేణాపి మహీక్షితా,
నాపరాధో భవే త్కష్టో యద్యస్మిన్ క్రతుసత్తమే. ౧౬

ఛిద్రం హి మృగయంతేఽత్ర విద్వాంసో బ్రహ్మరాక్షసాః,
నిహతస్య చ యజ్ఞస్య సద్యః కర్తా వినశ్యతి. ౧౭

తద్యథా విధిపూర్వం మే క్రతు రేష సమాప్యతే,
తథా విధానం క్రియతాం సమర్థాః కరణేష్విహ. ౧౮

వసిష్ఠుఁడు మొదలుగా నాబ్రాహ్మణులందఱును దశరథమహారాజు ముఖంబునుండి వెల్వడిన యామాటను జాలఁ గొనియాడిరి. ౧౦

వసిష్ఠుఁడు మొదలు బ్రాహ్మణులందఱును, ఋశ్యశృంగుని మున్నిడుకొని, "ఉపకరణములన్నియుం గూర్పుము; తురగమును విడువుము; నీకుఁ బుత్రార్థమై యిట్టి ధార్మికబుద్ధి గలిగినందున నన్నివిధంబులం గొలందిలేనిపరాక్రమము గల నలువురఁగొడుకులం బడసెదవు" అని దశరథమహారాజునకుఁ జెప్పిరి.

దశరథమహారాజా బ్రాహ్మణుల మాట విని సంతసమంది, మంత్రులకు మంగళకరములైన మాటలతో నిట్లని యాజ్ఞాపించెను. ౧౩

గురువులవారి యానతిచొప్పున యజ్ఞోపకరణములెల్లఁ గూర్పఁబడు గాత; నేర్పరులచే రక్షింపఁబడినదియు నుపాధ్యాయులతోఁ గూడిన గుఱ్ఱము విడువఁబడుఁగాత. ౧౪

సరయూనదికి నుత్తరపుదిశ గట్టునందు యాగభూమి చేయఁబడుఁగాత; తచ్ఛాంతులును యథాశాస్త్రముగ యథాక్రమముగ వృద్ధినొందెడుఁగాత. ౧౫

ఈ యశ్వమేధయాగమునం దపాయకరమైన యపచారముగలుగఁటకవకాశము లేకున్నట్టైన, దీని సమస్తరాజులును జేయ సమర్థులు కాఁగలరు. ౧౬

బ్రాహ్మణులుగానుండి యాగములు సేయుటయందుఁ బ్రమాదంబులు గలుగుటం జేసి, రాక్షసత్వంబు నొందిన బ్రహ్మరాక్షసులు, యాగములందుఁ గలుగు నపరాధంబులఁ జక్కఁగా నెఱింగియున్నవారు కావున, నీయశ్వమేధ యాగము సేయునప్పుడును, అపరాధంబులనే వెదకుచు యాగమును జెఱుపఁ జూతురు. యాగముచెడినచో దానియజమానుఁడును అప్పుడే నశించును. ౧౭

కావున ఎట్లు నా ఈ యశ్వమేధయాగము శాస్త్రప్రకారము తుదముట్టునో, అట్లు తగుప్రయత్నము చేయఁబడుఁగాక. మీరలు కార్యభారములయందు నేర్పరులరు. ౧౮

తథేతి చ తతస్సర్వే మంత్రిణః ప్రత్యపూజయన్,
పార్థివేంద్రస్య తద్వాక్యం యథాజ్ఞప్త మకుర్వత. ౧౯
తతో ద్విజా స్తే ధర్మజ్ఞ మస్తువన్ పార్థివర్షభమ్,
అనుజ్ఞాతా స్తత స్సర్వే పునర్జగ్ము ర్యథాగతమ్. ౨౦

గతేష్వథ ద్విజాగ్ర్యేషు మంత్రిణస్తా న్నరాధిపః,
విసర్జయిత్వా స్వం వేశ్మ ప్రవివేశ మహాద్యుతిః. ౨౧

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్వాదశస్సర్గః.

త్రయోదశస్సర్గః

పునః ప్రాప్తే వసంతే తు పూర్ణస్సంవత్సరోఽభవత్,
ప్రసవార్థం గతో యష్టుం హయమేధేన వీర్యవాన్. ౧

అభివాద్య వసిష్ఠం చ న్యాయతః ప్రతిపూజ్య చ,
అబ్రవీ త్ప్రశ్రితం వాక్యం ప్రసవార్థం ద్విజోత్తమమ్. ౨

యజ్ఞో మే క్రియతాం బ్రహ్మన్ యథోక్తం మునిపుంగవ,
యథా న విఘ్నః క్రియతే యజ్ఞాంగేషు విధీయతామ్. ౩

భవాన్ స్నిగ్ధ స్సుహృ న్మహ్యం గురుశ్చ పరమో మహాన్,
ఓఢవ్యో భవతా చైవ భారో యజ్ఞస్య చోద్యతః. ౪

మంత్రులందఱును అలాగే చేసెద మని రాజశ్రేష్ఠుఁ డగుదశరథునివాక్యముసు గొనియాడి, యాజ్ఞాప్రకార మంతయుం జేసిరి. ౧౯

అంత నాబ్రాహ్మణు లందఱును సమస్తధర్మంబుల నెఱిఁగి, సమస్త రాజులకును మేటియై వెలుఁగుచున్న యాదశరథమహారాజును బ్రస్తుతించి, యతనివలన ననుజ్ఞఁబొంది వచ్చునప్పుడు తమకు గౌరవార్థమై రాజుచే సమర్పింపఁబడిన యుత్తమయానంబుల నారోహించి, యంతటి గౌరవంబు ననే తమ తమ యిరవులకుం బోయిరి. ౨౦

వసిష్ఠుఁడు మొదలగు బ్రాహ్మణశ్రేష్ఠులందఱును వెళ్లఁగా, సంతోషముచే నధికమైన కాంతిగల యాదశరథుఁడు, మంత్రులను సెలవిచ్చి తాను నంతఃపురంబునకుఁ బోయెను. ౨౧

ఇది పండ్రెండవ సర్గము.

పదుమూఁడవ సర్గము

రెండవవసంతర్తువురాఁగానే యేఁడాది సంపూర్ణమయినది; అంతట బరాక్రమశాలి యగు దశరథుఁడు, సంతానముకొఱకు నశ్వమేధయాగము సేయుటకు యాగశాలను బ్రవేశించెను. ౧

ఆదశరథుఁడు బ్రాహ్మణశ్రేష్ఠుఁ డగు వసిష్ఠమహామునిని నమస్కరించి యథాశాస్త్రముగఁబూజించి, తనకు నిర్విఘ్నముగ సంతానముగల్గుటకై వినయముతో ని ట్లని చెప్పెను. ౨

"మునిశ్రేష్ఠుఁడ వగు వసిష్ఠుఁడా! నాయాగమును యథాశాస్త్రంబుగ నెఱవేర్ప వలయును; ఉపకరణము, క్రియ, దేవత మొదలగుయాగాంగముల యందు రాక్షసు లంతరాయము సేయుట కవకాశము లేకుండునట్లు సేయ వలయును. ౩

నీవు నాకుఁ బరమస్నేహితుఁడవు; పరమపూజ్యాచార్యుఁడవు; ఈ యాగమునకు ఋత్విజుఁడవై, యిందలి భారమునంతయుం వహింపవలయును అని చెప్పెను. ౪

తథేతి చ స రాజాన మబ్రవీ ద్ద్విజసత్తమః,
కరిష్యేసర్వమేవై తద్భవతా యత్సమర్థితమ్. ౫
తతోఽబ్రవీ ద్ద్విజాన్వృద్ధా న్యజ్ఞ కర్మసు నిష్ఠితాన్,
స్థాపత్యే నిష్ఠితాం శ్చైవ వృద్ధాన్పరమధార్మికాన్. ౬
కర్మాంతికాన్ శిల్పకరా న్వర్ధకీన్ ఖనకానపి,
గణకాన్ శిల్పిన శ్చైవ తథైవ నటనర్తకాన్. ౭
తథా శుచీన్ శాస్త్రవిదః పురుషాన్ సుబహుశ్రుతాన్,
యజ్ఞకర్మ సమీహంతాం భవంతో రాజశాసనాత్. ౮
ఇష్టకా బహుసాహస్రా శ్శీఘ్ర మానీయతామితి,
ఔపకార్యాః క్రియంతాం చ రాజ్ఞాం బహుగుణాన్వితాః. ౯

బ్రాహ్మణావసథా శ్చైవ కర్తవ్యాశ్శతశశ్శుభాః,
భక్ష్యాన్నపానై ర్బహుభి స్సముపేతా స్సునిష్ఠితాః. ౧౦

తథా పౌరజనస్యాపి కర్తవ్యా బహువిస్తరాః,
ఆవాసా బహుభక్ష్యా వై సర్వకామై రుపస్థితాః. ౧౧

తథా జానపదస్యాపి కర్తవ్యా బహుశోభనమ్,
దాతవ్య మన్నం విధివత్సత్కృత్య నతు లీలయా. ౧౨

సర్వే వర్ణా యథా పూజాం ప్రాప్నువంతి సుసత్కృతాః,
న చావజ్ఞా ప్రయోక్తవ్యా కామక్రోధవశాదపి. ౧౩

యజ్ఞకర్మసు యే వ్యగ్రాః పురుషా శ్శిల్పిన స్తథా,
తేషామపి విశేషేణ పూజా కార్యా యథాక్రమమ్. ౧౪

బ్రాహ్మణశ్రేష్ఠుఁ డగు నావసిష్ఠుఁడును, "నీవు ప్రార్థించినవాని నంతయు నాలాగే చేసెదను" అని దశరథమహారాజుతోఁ జెప్పెను. ౫

అంత నావసిష్ఠుఁడు యాగకార్యనియుక్తు లైన వృద్ధబ్రాహ్మణులను, వృద్ధులును, ధార్మికులునగు నాయా ద్రవ్యములఁ దెప్పించుటయం దధికృతులైన వారలను, బనివాండ్రను, ఇటికజాళ్లు మొదలగువానిం జేయువారలను, వడ్లవాండ్రను, దటాకము మొదలైనవానిం ద్రవ్వువారలను, లెక్కలు వ్రాయువారలను, జిత్తరువులు కల్పించువారలను, తరసభావంబుల నభినయించువారలను, మఱియుఁ, బరిశుద్ధులును శాస్త్రతత్త్వంబుల నెఱింగినవారలు నగు రాజపురుషులనుం జూచి, "రాజాజ్ఞంబట్టి మీరందఱు యాగకార్యములం బ్రవర్తింపుఁడు, ఇటిక జాళ్లు పెక్కుసహస్రంబులు కొనిరండు" అని యాజ్ఞాపించెను. ౬-౮

పెక్కుపదార్థంబుల సంపూర్ణంబు లయిన రాజగృహంబుల రచియింపవలయును. ౯

నానావిధంబు లగు భక్ష్యాన్నపానీయంబులతోఁగూడి, మంగళకరంబులై గాలివానలం గూలకుండునట్లు సుస్థిరంబులై యుండు బ్రాహ్మణగృహంబులనుం గావింపవలయును. ౧౦

ఆప్రకారము పట్టణమునందుండు జనులకును, మిక్కిలి వెడల్పును నిడుపునుం గలిగి, నానావిధభక్ష్యంబులతోను శ్రేష్ఠములైన సమస్తపదార్థములతోనుం గూడిన నివాసస్థానములు కల్పింపవలయును. ౧౧

ఆప్రకారము గ్రామ్యజనులకును మిక్కిలి శ్రేష్ఠమైన యన్నమును, శాస్త్రప్రకారము శ్రద్ధతో నివ్వవలయును; అనాదరముగా మాత్ర మివ్వగూడదు. ౧౨

అన్నిజాతులు నెట్లు చక్కగాఁ బూజనొందునో ఆప్రకారము చేయవలయును; కామక్రోధములవలనఁగాని, యనాదరమువలనఁగాని యెంతమాత్ర మవమానము చేయఁగూడదు. ౧౩

మఱియు, యాగకార్యములయం దాసక్తులయిన రాజపురుషులకును శిల్పులకును విశేషముగా వారివారియోగ్యతననుసరించి పూజసేయవలయును.

తే చ స్యుస్సంభృతా స్సర్వే వసుభి ర్భోజనేన చ. ౧౪½
యథా సర్వం సువిహితం న కించిత్పరిహీయతే,
తథా భవంతః కుర్వంతు ప్రీతిస్నిగ్ధేన చేతసా. ౧౫½

తతస్సర్వే సమాగమ్య వసిష్ఠ మిద మబ్రువన్. ౧౬
యథోక్తం తత్సువిహితం న కించిత్పరిహీయతే,
యథోక్తం తత్కరిష్యామో న కించిత్పరిహాస్యతే. ౧౭
తతస్సుమంత్రమానీయ వసిష్ఠో వాక్య మబ్రవీత్. ౧౭½
నిమంత్రయస్వ నృపతీన్ పృథివ్యాం యేచ ధార్మికాః. ౧౮
బ్రాహ్మణాన్ క్షత్రియాన్ వైశ్యాఞ్ఛూద్రాం శ్చైవ సహస్రశః,
సమానయస్వ సత్కృత్య సర్వదేశేషు మానవాన్. ౧౯
మిథిలాధిపతిం శూరం జనకం సత్యవిక్రమమ్,
నిష్ఠితం సర్వశాస్త్రేషు తథా వేదేషు నిష్ఠితమ్. ౨౦
తమానయ మహాభాగం స్వయమేవ సుసత్కృతమ్,
పూర్వసంబంధినం జ్ఞాత్వా తతః పూర్వం బ్రవీమి తే. ౨౧
తథా కాశీపతిం స్నిగ్ధం సతతం ప్రియవాదినమ్,
వయస్యం రాజసింహస్య స్వయమేవానయస్వహ. ౨౨

తథా కేకయరాజానం వృద్ధం పరమధార్మికమ్,
శ్వశురం రాజసింహస్య సపుత్రం త్వమిహానయ. ౨౩

అంగేశ్వరం మహాభాగం రోమపాదం సుసంస్కృతమ్,
వయస్యం రాజసింహస్య సమానయ యశస్వినమ్. ౨౪

యాగకార్యములయం దాసక్తులగువా రందఱును ధనములచేతను భోజనములచేతను దృప్తులగుదురు. ౧౪

సమస్తమును జక్కగాఁ జేయఁబడి, కొంచెమైనను విడువంబడకుండునట్లు మిక్కిలి ప్రేమగలహృదయముతో మీరలు చేయుఁదురుగాక అని వసిష్ఠుఁడు ఆబ్రాహ్మణులఁ జూచి చెప్పెను. ౧౫

అంతట వారలందఱును వచ్చి, "రాజగృహములు నిర్మించుట మొదలగువానిం దాము సెలవిచ్చినపద్ధతినే చక్కగాఁ జేసితిమి; కొంచెమైనను విడువలేదు; అన్నదానము మొదలగువానినిం దాము సెలవిచ్చినట్లే చేసెదము; కొంచెమైనను విడువము" అని వసిష్ఠునితోఁ జెప్పిరి. ౧౬, ౧౭

అంత వసిష్ఠుఁడు సుమంత్రు రావించి యి ట్లని చెప్పెను. ౧౮

భూమండలమందు ధార్మికులుగా నున్న రాజులనందఱిఁ బిలువుము.

సమస్తదేశముల యందుండు బ్రాహ్మణులను, క్షత్రియులను, వైశ్యులను, శూద్రులనుం బూజించి వేనవేల కొలంది నిటకుఁ దోడితెమ్ము. ౧౯

దృఢపరాక్రమము గలిగి శూరుఁడై, సమస్తశాస్త్రములును వేదములును జక్కఁగా నెఱింగి, మహాభాగ్యశాలియై యున్న మిథిలాధిపతియగు జనకమహారాజును, నీవే నానావిధసత్కారములం జేసి తోడితెమ్ము; అతఁడు మునుపటిసంబంధి యని యెఱింగి యున్నందున, మొదట నతనిఁ దోడితెమ్మని నీకుఁ జెప్పితిని. ౨౦, ౨౧

దయాశాలియు, నెల్లప్పుడును బ్రియముగా మాటలాడువాఁడునై, రాజశ్రేష్ఠుం డగు దశరథునకుఁ బ్రియమిత్త్రుండై యుండు కాశీరాజును నీవే తోడితెమ్ము. ౨౨

వృద్ధుఁడై ధర్మము నాచరించువారలలో శ్రేష్ఠుఁడై, రాజశ్రేష్ఠుఁడగు దశరథునకు మామయైన కేకయరాజు, నతనికుమారునితోఁగూడ నిచ్చటికి నీవు తోడితెమ్ము. ౨౩

సద్గుణంబులచే నలంకరింపఁబడి, శ్రేష్ఠంబైన కీర్తిగలిగి, మహాభాగ్యశాలియై రాజశ్రేష్ఠుఁ డగు దశరథునకుఁ బ్రియమిత్త్రుఁడై యున్న యంగదేశాధిపతియగు రోమపాదునిం దోడితెమ్ము. ౨౪

ప్రాచీనాన్సింధుసౌవీరాన్ సౌరాష్ట్రేయాంశ్చ పార్థివాన్,
దాక్షిణాత్యా న్నరేంద్రాంశ్చ సమస్తా నానయస్వహ. ౨౫

సంతి స్నిగ్ధాశ్చ యే చాన్యే రాజానః పృథివీతలే,
తానానయ యథాక్షిప్రం సానుగాన్ సహబాంధవాన్. ౨౬

వసిష్ఠవాక్యం తచ్ఛ్రుత్వా సుమంత్ర స్త్వరిత స్తదా,
వ్యాదిశ త్పురుషాం స్తత్ర రాజ్ఞా మానయనే శుభాన్. ౨౭
స్వయమేవ హి ధర్మాత్మా ప్రయయౌ మునిశాసనాత్,
సుమంత్ర స్త్వరితో భూత్వా సమానేతుం మహీక్షితః. ౨౮

తేచ కర్మాంతికాస్సర్వే వసిష్ఠాయ చ ధీమతే,
సర్వం నివేదయంతి స్మ యజ్ఞే యదుపకల్పితమ్. ౨౯
తతః ప్రీతో ద్విజశ్రేష్ఠ స్తాన్ సర్వా నిద మబ్రవీత్,
అవజ్ఞయా న దాతవ్యం కస్యచిల్లీలయాపివా. ३०

అవజ్ఞయా కృతం హన్యా ద్దాతారం నాత్ర సంశయః. ३०½
తతః కైశ్చిదహోరాత్రై రుపయాతా మహీక్షితః,
బహూని రత్నాన్యాదాయ రాజ్ఞోదశరథస్య వై. ३१½
తతో వసిష్ఠ స్సుప్రీతో రాజాన మిద మబ్రవీత్. ३२

ఉపయాతా నరవ్యాఘ్ర రాజాన స్తవ శాసనాత్,
మయాపి సత్కృతా స్సర్వే యథార్హం రాజసత్తమాః. ३३
యజ్ఞీయం చ కృతం రాజన్ పురుషై స్సుసమాహితైః,

తూర్పుదిక్కునందలి రాజులను, సింధుసౌవీరదేశంబులనుండు రాజులను, సౌరాష్ట్రదేశమునందుండు రాజులను, దక్షిణపు దిక్కునందలి రాజులను నందఱిం దోడితెమ్ము. ౨౫

మఱియు భూమండలమందు నిరతులైన దయాది సద్గుణములుగల రాజు లెవ్వరుగలరో, వారినందఱును బరివారబంధుజనంబులతోడఁ గూడ శీఘ్రింబుగఁ దోడితెమ్ము అని వసిష్ఠుఁడు సుమంత్రునకుఁ జెప్పెను. ౨౬

సుమంత్రుఁడావసిష్ఠవచనము విని శీఘ్రముగా గొందఱురాజులఁ దోడితెచ్చుటకు, సద్గుణసంపన్నులయిన పురుషులఁ బంచెను. ౨౭

వసిష్ఠమహాముని పనుపునంజేసి, ధర్మస్వభావుఁ డగు సుమంత్రుఁడు, జనకమహారాజు మొదలగుమహారాజులఁ జక్కఁగాఁ బిలిచికొనివచ్చుటకు శీఘ్రముగాఁ దానేపోయెను. ౨౮

ఆపనివాండ్రందఱును దాము యాగనిమిత్తము నిర్మించినదంతయు బుద్ధిమంతుండగు వసిష్ఠున కప్పగించిరి. ౨౯

అంత బ్రాహ్మణశ్రేష్ఠుఁ డగు వసిష్ఠుఁడు సంతసించి, యాపనివాండ్ర నందఱిం జూచి, “అనాదరముగాఁగాని, శ్రద్ధలేకగాని, యొకానొకనికైనను దానముజేయఁగూడదు; అనాదరముగా దానముచేసినట్టయిన, దానముచేయు వానికిం గీడువాటిల్లును; ఇందెంతమాత్రము సందియంబులేదు” అని చెప్పెను.

అంతఁ గొన్ని యహోరాత్రంబులకు, రాజులందఱు దశరథమహారాజున కుపాయనంబిడుటకై పెక్కుమణులం దీసికొని వచ్చిరి. ౩౦౧

అంత వసిష్ఠుఁడు మిక్కిలి సంతసించి, దశరథమహారాజుతో నిట్లని చెప్పెను. ౩౨

పురుషశ్రేష్ఠుఁడ వైన దశరథుఁడా! నీయాజ్ఞవలన రాజులందఱు వచ్చిరి; నేను నారాజశ్రేష్ఠుల వారివారి గౌరవమునకుఁ దగురీతిఁ బూజించితిని. రాజపురుషులు మిక్కిలి యెచ్చరికగలిగి, యాగమునకుఁ గావలయువానిం

నిర్యాతు చ భవాన్ద్రష్టుం యజ్ఞాయతనమంతికాత్. ౩౪
సర్వకామై రుపహృతై రుపేతం వై సమంతతః,
ద్రష్టు మర్హసి రాజేంద్ర మనసేవ వినిర్మితమ్. ౩౫

తథా వసిష్ఠవచనాదృశ్యశృంగస్య చోభయోః,
శుభే దివసనక్షత్రే నిర్యాతో జగతీపతిః. ౩౬

తతో వసిష్ఠ ప్రముఖా స్సర్వ ఏవ ద్విజోత్తమాః,
ఋశ్యశృంగం పురస్కృత్య యజ్ఞకర్మారభం స్తదా. ౩౭
యజ్ఞవాట గతా స్సర్వే యథాశాస్త్రం యథావిధి. ౩౭౮

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రయోదశస్సర్గః.

చతుర్దశస్సర్గః

అథ సంవత్సరే పూర్ణే తస్మిన్ ప్రాప్తే తురంగమే,
సరయ్వా శ్చోత్తరే తీరే రాజ్ఞో యజ్ఞోఽభ్యవర్తత. ౧

ఋశ్యశృంగం పురస్కృత్య కర్మ చక్రుర్ద్విజర్షభాః,
అశ్వమేధే మహాయజ్ఞే రాజ్ఞోఽస్య సుమహాత్మనః. ౨

కర్మ కుర్వంతి విధివద్యాజకా వేదపారగాః,
యథావిధి యథాన్యాయం పరిక్రామంతి శాస్త్రతః. ౩

జేసిరి; నీవును యాగము సేయుటకై సమీపమందు సమస్తకామంబుల నంతటను నిండియున్న యజ్ఞశాలఁ బ్రవేశింపుము. ౩౪,౩౪½

రాజశ్రేష్ఠుఁడవైన దశరథుఁడా! నీవు మనస్సుచేఁ జేయఁబడిన ట్లతిశీఘ్రముగా నిర్మింపఁబడినయాగశాలను జూడవలయును. ౩౫

ఆప్రకారము, వసిష్ఠుఁడును ఋశ్యశృంగుఁడును జెప్పఁగా, దశరథమహారాజు, మంగళకరమైనవారము నక్షత్రము గలతిథియందు గృహమునుండి యాగశాలకుఁ బోయెను. ౩౬

అంత, వసిష్ఠుఁడు మొదలగు బ్రాహ్మణశ్రేష్ఠు లందఱు, ఋశ్యశృంగుని మున్నిడుకొని, యాగకార్యము నారంభించిరి. ౩౭

అందఱును యాగశాలం జేరి, కల్పములోఁ జెప్పఁబడినట్లును, వేదములచే విధింపఁబడినట్లును యాగకార్యంబులఁ జేయసాగిరి. ౩౭½

ఇది పదుమూఁడవసర్గము.

పదునాలవసర్గము.

గుఱ్ఱమును విడిచి యేఁడాదియు నిండఁగానే యాగుఱ్ఱము మఱల వచ్చినది; అంత, సరయూనదియుత్తరతీరమందు, దశరథునియశ్వమేధము ప్రవర్తించెను. ౧

మిక్కిలి పూజ్యంబగు స్వభావముగల యీదశరథుని యశ్వమేధమహాయాగమునందు, బ్రాహ్మణశ్రేష్ఠులందఱు ఋశ్యశృంగుని మున్నిడికొని, కార్యములఁ జేయుచుండిరి. ౨

సమస్తవేదములసారంబు నెఱిఁగినట్టి ఋత్విజులు, యథాశాస్త్రముగఁ గర్మములఁ జేయుచు, వేదంబులయందు విధింపఁ బడినట్లును, మీమాంసాన్యాయంబుల నిశ్చితంబగునట్లును, కల్పసూత్రంబునఁ జెప్పఁబడినట్లును సంచరింపుచుండిరి. ౩

ప్రవర్గ్యం శాస్త్రతః కృత్వా తథైవోపసదం ద్విజాః,
చక్రుశ్చ విధివత్సర్వ మధికం కర్మ శాస్త్రతః. ౪

అభిపూజ్య తతో హృష్టా స్సర్వే చక్రుర్యథావిధి,
ప్రాత స్సవనపూర్వాణి కర్మాణి మునిపుంగవాః. ౫
ఇంద్రశ్చ విధివద్దత్తో రాజా చాభిష్టుతోఽనఘః,
మాధ్యందినంచసవనం ప్రావ ర్తత యథాక్రమమ్. ౬

తృతీయసవనం చైవ రాజ్ఞోఽస్య సుమహాత్మనః,
చక్రు స్తే శాస్త్రతో దృష్ట్వా తథా బ్రాహ్మణ పుంగవాః. ౭
నచాహుంత మభూ త్తత్ర స్ఖలితం వాపి కించన,
దృశ్యతే బ్రహ్మవత్సర్వం క్షేమయు క్తం హి చక్రిరే. ౮

నతేష్వహస్సు శ్రాంతోవా క్షుధితోవాపి దృశ్యతే,
నావిద్వా న్బ్రాహ్మణ స్తత్ర నాశతానుచర స్తథా. ౯

బ్రాహ్మణా భుంజతే నిత్యం నాథవంతశ్చ భుంజతే,
తాపసా భుంజతే చాపి శ్రమణా భుంజతే తథా. ౧౦
వృద్ధాశ్చ వ్యాధితాశ్చైవస్త్రియో బాలా స్తథైవ చ,
అనిశం భుంజమానానాం నతృప్తి రుపలభ్యతే. ౧౧

బ్రాహ్మణులు ప్రవర్గ్యమును, ఉపసత్తును యథాశాస్త్రముగఁ జేసి, సమస్తమయినకర్మమును వేదవిధిప్రకారమును, కల్పసూత్రమందుఁ జెప్పఁబడి నట్లును, గొఱంతవడకుండఁ జేసిరి. ४

మునిశ్రేష్ఠు లందఱును సంతోషముతో నాయా కర్మదేవతలఁ బూజించి ప్రాతస్సవనము మొదలగుకర్మంబుల యథాశాస్త్రముగాఁ జేసిరి. ౫

ఇంద్రున కివ్వవలసిన హవిర్భాగంబింద్రున కివ్వఁబడినది; దోషరహితం బగు సోమలతయును స్తుతింపఁబడినది; యథాక్రమముగా మాధ్యందిన సవనమును జరిగినది. ౬

ఆబ్రాహ్మణశ్రేష్ఠులు, మహాత్ముఁడగు దశరథమహారాజుకొఱకు, శాస్త్రప్రకారము నెఱింగి తృతీయసవనమును జేసిరి. ౭

ఆయాగమునందు మంత్రప్రకారము వేల్వఁబడనిదిగాని వేఱువిధముగా వేల్వఁబడినదిగాని కొంచెమైన నుండలేదు; విఘ్నములేమియు లేక క్షేమముతో నేచేసిరి కావున మంత్రయుక్తముగా నేయంతయును గనుపడుచుండినది. ౮

ఆయశ్వమేధయాగదినములందు దప్పిగొన్నవాఁడు గాని యాఁకలి గొన్నవాఁడుకాని కనుపడలేదు; పండితుఁడు గాని బ్రాహ్మణుఁడు నుండలేదు; నూఱుగురు పరివారజనులు లేనివాఁడు దొరకలేదు. ౯

ఆయాగమునం దెల్లప్పుడును బ్రాహ్మణులును, శూద్రులును, దపస్వులును, సన్న్యాసులును భుజింపుచుండిరి. ౧౦

ముసలివాండ్రును, వ్యాధిగ్రస్తులును, స్త్రీలును, బాలురును ఎల్లప్పుడును భుజింపుచున్న వారైనను, పదార్థముల యందలి రుచ్యతిశయమువలనఁ దనివినొందలేరైరి. ౧౧

దీయతాం దీయతా మన్నం వాసాంసి వివిధానిచ,
ఇతి సంచోదితా స్తత్ర తథా చక్రు రనేకశః. ౧౨

అన్నకూటాశ్చ బహవో దృశ్యంతే పర్వతోపమాః,
దివసే దివసే తత్ర సిద్ధస్య విధివ త్తదా. ౧౩
నానాదేశా దనుప్రాప్తాః పురుషా స్త్రీగణా స్తథా,
అన్నపానై స్సువిహితా స్తస్మి న్యజ్ఞే మహాత్మనః. ౧౪

అన్నం హి విధివత్స్వాదు ప్రశంసంతి ద్విజర్షభాః,
అహో తృప్తాస్స్మ భద్రం తే ఇతి శుశ్రావ రాఘవః. ౧౫

స్వలంకృతాశ్చ పురుషా బ్రాహ్మణా౯ పర్యవేషయ౯,
ఉపాసతే చ తానన్యే సుమృష్టమణికుండలాః. ౧౬

కర్మాంతరే తదా విప్రా హేతువాదా౯ బహూ నపి,
ప్రాహుశ్చ వాగ్మినో ధీరాః పరస్పరజిగీషయాః. ౧౭
దివసే దివసే తత్రసం స్తరే కుశలా ద్విజాః,
సర్వకర్మాణి చక్రు స్తే యథాశాస్త్రం ప్రచోదితాః. ౧౮
నాషడంగవిదత్రాసీ న్నావ్రతో నా బహుశ్రుతః,
సదస్యా స్తస్య వై రాజ్ఞో నావాదకుశలా ద్విజాః. ౧౯

"అన్నం బిడ్వఁబడుఁగాక! యివ్వఁబడుఁగాక! నానావిధంబులగు వస్త్రంబులు నివ్వఁబడుఁగాక!" అని దశరథునిచే నాదరాతిశయంబునఁ బలుమఱుఁ బ్రేరేపింపఁబడినవారలై రాజపురుషు లాప్రకార మనేకవిధములుగా నిచ్చిరి. ౧౨

ఆయాగశాలలో నప్పుడు ప్రతిదినమందును పాకశాస్త్రపద్ధతిగ సిద్ధముచేయఁబడిన కొండలంతేసి యన్నరాసు లనేకములు కనుపడినవి. ౧౩

మహాత్ముఁ డగు దశరథుని యశ్వమేధయాగమునందు నానాదేశముల నుండివచ్చినపురుషులును స్త్రీలును అన్నపానంబులచేఁ జక్కగాఁ దనివినొందునట్లు చేయఁబడిరి. ౧౪

"అన్నము బహురుచిగా నున్నది! మిక్కిలి యుపచారముతో నివ్వఁబడుచున్నది! మేమందఱమును దనివినొందితిమి! ఆశ్చర్యము! నీకు మంగళమగుఁగాక!" అని బ్రాహ్మణశ్రేష్ఠులు నానావిధంబులఁ గొనియాడిరి; దానిని దశరథుఁడు వినియెను. ౧౫

మంచియలంకారములతోఁ గూడినపురుషులును బ్రాహ్మణులకు వడ్డింపుచుండిరి; ఆపురుషులను మణికుండలములం దాల్చియున్న మఱికొందఱు సహాయార్థంబు సేవించిరి. ౧౬

అప్పుడు ఆయాకర్మముల మధ్యకాలమందుఁ బండితులును వావదూకులునగు బ్రాహ్మణులొండొరులజయింపఁ దలంపుకొని యుక్తివాదంబులఁ జేసిరి.

ఆ యశ్వమేధమందు బ్రతిదినంబును యథాశాస్త్రముగా వృద్ధులచేఁ బ్రేరేపింపఁబడినవారలై ఋత్విజులు సమస్తకర్మంబులం జేసిరి. ౧౮

ఆ యశ్వమేధయాగమందు బ్రాహ్మణులందఱును 'శిక్షావ్యాకరణచ్ఛందోనిరుక్తజ్యోతిష కల్పంబు' లనియెడు నాఱు వేదాంగంబుల నెఱింగినవారుగాను, బ్రహ్మచర్యాదివ్రతాచరణశీలురుగాను, అధికంబగు శాస్త్రాభ్యాసము గలవారుగాను నుండిరి; ఆదశరథమహారాజుసదస్యు లందఱును వాదమునందు సమర్థులుగా నుండిరి. ౧౯

ప్రాప్తేయూపోచ్ఛ్రయే తస్మిన్ షడ్బైల్వాః ఖాదిరా స్తథా,
తావంతో బిల్వసహితాః పర్ణినశ్చ తథాపరే. ౨౦

శ్లేష్మాతకమయ స్త్వేకో దేవదారుమయ స్తథా,
ద్వావేవ విహితౌ తత్ర బాహువ్య స్తపరిగ్రహౌ. ౨౧

కారితా స్సర్వ ఏవైతే శాస్త్రజ్ఞై ర్యజ్ఞకోవిదైః,
శోభార్థం తస్య యజ్ఞస్య కాంచనాలంకృతా భవన్. ౨౨

ఏకవింశతి యూపా స్తే ఏకవింశత్యరత్నయః,
వాసోభి రేకవింశద్భి రేకైకం సమలంకృతాః. ౨౩

విన్యస్తా విధివత్సర్వే శిల్పిభి స్సుకృతా దృఢాః,
అష్టాశ్రయ స్సర్వఏవ శ్లక్ష్ణరూపసమన్వితాః. ౨౪

ఆచ్ఛాదితా స్తే వాసోభిః పుష్పై ర్గంధైశ్చ భూషితాః,
సప్తర్షయో దీప్తిమంతో విరాజంతే యథా దివి. ౨౫

ఇష్టకాశ్చ యథాన్యాయం కారితాశ్చ ప్రమాణతః,
చితోఽగ్ని ర్బ్రాహ్మణై స్తత్ర కుశలై శ్శుల్బకర్మణి. ౨౬

స చిత్యో రాజసింహస్య సంచితః కుశలై ర్ద్విజైః,
గరుడో రుక్మపక్షో వై త్రిగుణోఽష్టాదశాత్మకః. ౨౭

నియుక్తా స్తత్ర పశవ స్తత్త దుద్దిశ్య దైవతమ్,
ఉరగాః పక్షిణశ్చైవ యథాశాస్త్రం ప్రచోదితాః. ౨౮

ఆయశ్వమేధమందు యూపస్తంభంబుల నిలుపునప్పుడు ఆఱుబిల్వ యూపంబులను వానిదగ్గఱ నాఱుఖాదిరయూపంబులను ఆఱుపలాశయూపంబులను ఒకశ్లేష్మాతకయూపంబును రెండు దేవదారుయూపంబులను నిలిపిరి; ఆయూపంబులలో రెండేసియూపంబులుగాఁ జాఁచినబాహువంత వ్యవధానముగల్గునట్లు నిలిపిరి. ౨౦;౨౧

ఈయూపములన్నియు, శాస్త్రవేత్తలును యాగంబులం దెలిసినవారునగు బ్రాహ్మణులచేఁ జేయింపంబడినవై, యా యాగశాల కలంకారంబు గల్గుటకై బంగారముచే నలంకరింపఁబడినవి. ౨౨

ఆ యిరువదియొక్క యూపస్తంభంబులు చాఁచఁబడిన చిటికెన వ్రేలుగల పిడికిళ్లతో నుండు నిర్వదియొక్క మూరలపొడవుగలవై, ప్రతియూపమును ఒక్కొకవస్త్రముచే నలంకరింపఁబడినవై యుండినవి. ౨౩

యూపస్తంభంబు లన్నియు, యథాశాస్త్రంబుగ స్థాపితంబులై, శిల్పులచేఁ జక్కఁగాఁ జేయఁబడినవై దృఢంబులై యెనిమిదంచులుగల్గి నున్నగానుండినవి. ౨౪

ఆయూపస్తంభంబులు వస్త్రంబులచేఁ గప్పఁబడి పుష్పగంధంబుల నలంకృతంబులై యాకాశమందుఁ దేజరిల్లెడు సప్తర్షులంబోలెఁ బ్రకాశింపుచుండినవి. ౨౫

శాస్త్రమునందుఁ జెప్పఁబడిన కొలఁదినిబట్టి యిటికరాళ్లు చేయింపఁబడినవి; శుల్బకార్యమందు నేర్పరులగు బ్రాహ్మణులు ఆయిటికరాళ్లతో నగ్నివేదిం గట్టిరి. ౨౬

సమర్థులగు దశరథునిఋత్విజులు ఆకట్టవలసినప్రదేశమును బంగారముతోఁగూడిన ఱెక్కలుగలిగి ప్రతిప్రస్తారమందును మూఁడేసి యిటికరాళ్లుండుటంజేసి యాఱుప్రస్తారములకును బదునెనిమిది యిటికరాళ్లు గలదియైయుండు గరుడపక్షిరూపమునఁ జక్కఁగాఁగట్టిరి. ౨౭

శాస్త్రంబులవిధింపఁబడిన పశువులను, సర్పంబులను, బక్షులను, ఆయాదేవతల నుద్దేశించి యథావిధిగ నాయూపస్తంభంబులం గట్టిరి. ౨౮

శామిత్రే తు హయ స్తత్ర తథా జలచరాశ్చయే,
ఋత్విగ్భి స్సర్వ మేవై తన్నియుక్తం శాస్త్రత స్తదా. ౨౯

పశూనాం త్రిశతం తత్ర యూపేషు నియతం తదా,
అశ్వరత్నోత్తమం తస్య రాజ్ఞో దశరథస్యచ. ౩౦
కౌసల్యా తం హయం తత్ర పరిచర్య సమంతతః,
కృపాణై ర్విశశాసైనం త్రిభిః పరమయా ముదా. ౩౧
పతత్రిణా తదా సార్ధం సుస్థితేన చ చేతసా,
అవస ద్రజనీ మేకాం కౌసల్యా ధర్మకామ్యయా. ౩౨
హోతా ధ్వర్యు స్తథోద్గాతా హస్తేన సమయోజయన్,
మహిష్యా పరివృత్త్యా చ వావాతాంచ తథాపరామ్. ౩౩

పతత్రిణ స్తస్య వపా ముద్ధృత్య నియతేంద్రియః,
ఋత్విక్పరమసంపన్న శ్శ్రపయామాస శాస్త్రతః. ౩౪

ధూమగంధం వపాయాస్తు జిఘ్రతిస్మ నరాధిపః,
యథాకాలం యథాన్యాయం నిర్ణుదన్ పాపమాత్మనః. ౩౫

హయస్య యాని చాంగాని తాని సర్వాణి బ్రాహ్మణాః,
అగ్నౌ ప్రాస్యంతి విధవ త్సమంత్రా షోడశ ర్త్విజః. ౩౬
ప్లక్షశాఖాసు యజ్ఞానా మన్యేషాం క్రియతే హవిః,
అశ్వమేధస్య యజ్ఞస్య వైతసోభాగ ఇష్యతే. ౩౭

త్ర్యహోఽశ్వమేధ స్సంఖ్యాతః కల్పసూత్రేణ బ్రాహ్మణైః,

పశుబంధము చేయుటయందుమాత్ర మాకాలమందు ఋత్విజులు శాస్త్రోక్తంబులగు గుఱ్ఱము జలచరములు మొదలగు గ్రామజమృగంబులను మాత్రము ఆయూపంబులఁ గట్టిరి. ౨౯

ఆ యశ్వమేధమందుఁ బశుబంధకాలంబున మున్నూఱుపశువులును దశరథమహారాజు నుత్తమాశ్వంబును యూపస్తంభంబులందుఁ గట్టఁబడినవి.

దశరథునిభార్యలు ఆగుఱ్ఱమునకుఁ బ్రదక్షిణముచేసి మిక్కిలి సంతోషంబున బంగారపుసూదులచేఁ గత్తివాట్లువేసిరి. ३౧

అప్పుడు కౌసల్యాదేవి ధర్మమునందలి యిచ్ఛచే సుస్థిరంబగు మనంబు గలిగి యాగుఱ్ఱముతోఁగూడ నొకరాత్రియంతయు నివసించెను. ३౨

దశరథుఁ డివ్వఁగా హోతయును అధ్వర్యువును ఉద్గాతయును బ్రహ్మయును యీనలువురు ఋత్విజులును మహిషిని బరివృత్తిని వావాతను బాలాకలిని గ్రమముగఁ బరిగ్రహించిరి. ३३

ఇంద్రియనిగ్రహము గలవాఁడును సమస్తశాస్త్రంబుల నెఱింగినవాఁడు నగు నధ్వర్యువు ఆయశ్వమునందలి మెదడు నెత్తి యథాశాస్త్రంబుగ బక్వము చేసెను. ३౪

దశరథమహారాజును దనపాపమునుఁబోఁగొట్టుకొనుటకై యావప యగ్నిహోత్రమందు వేల్వఁబడుచుండఁగా దానిపొగవాసనను శాస్త్రోక్తకాలంబునఁ శాస్త్రోక్తరీతి నాఘ్రాణించెను. ३౫

మంత్రవేత్తలగు ఋత్విజులు పదియాఱుగురు ఆగుఱ్ఱము నంగంబులన్నియు యథాశాస్త్రంబుగ నగ్నిహోత్రంబునందు హోమము చేసిరి. ३౬

ఇతరయాగంబులకు హవిస్సు జువ్విఁకొమ్మలయందు సంస్కరింపఁబడుచున్నది; అశ్వమేధంబునకు హవిర్భాగము ప్రబ్బలితీఁగెలయందు సంస్కరింపఁబడుచున్నది. ३౭

కల్పసూత్రముచేతను వేదవాక్యంబులచేతను అశ్వమేధము మూఁడు దినములయాగ మని యేర్పడుచున్నది. ३౭౹

చతుష్టోమ మహ స్తస్య ప్రథమం పరికల్పితమ్,
ఉక్థ్యం ద్వితీయం సంఖ్యాత మతిరాత్రం తథో త్తరమ్, ౩౮½
కారితా స్తత్ర బహవో విహితా శ్శాస్త్రదర్శనాత్. ౩౯

జ్యోతిష్టోమాయుషీచైవ మతిరాత్రౌ వినిర్మితౌ,
అభిజిద్విశ్వజిచ్చైవ మప్తోర్యామో మహా క్రతుః. ౪౦

ప్రాచీం హోత్రే దదౌ రాజా దిశం స్వకులవర్ధనః,
అధ్వర్యవే ప్రతీచీం తు బ్రహ్మణే దక్షిణాం దిశమ్. ౪౧
ఉద్గాత్రేచ తథోదీచీం దక్షిణైషా వినిర్మితా,
అశ్వమేధే మహాయజ్ఞే స్వయంభువిహితే పురా. ౪౨

క్రతుం సమాప్యతు తదా న్యాయతః పురుషర్షభ,
ఋత్విగ్భ్యోహి దదౌ రాజా తాం ధరాం క్రతువర్ధనః. ౪౩
ఋత్విజ స్త్వబ్రువ న్సర్వే రాజానం గతకల్మషమ్,

భవానేవ మహీం కృత్స్నా మేకో రక్షితు మర్హతి. ౪౪

న భూమ్యా కార్య మస్మాకం నహి శక్తా స్స్మపాలనే,
రతా స్స్వాధ్యాయకరణే వయం నిత్యం హి భూమిప. ౪౫
నిష్క్రియం కించిదేవేహ ప్రయచ్ఛతు భవానితి. ౪౫½

మణిరత్నం సువర్ణం వా గావో యద్వా సముద్యతమ్,
తత్ప్రయచ్ఛ నరశ్రేష్ఠ ధరణ్యా న ప్రయోజనమ్. ౪౬½

ఆయశ్వమేధము మొదటిదినము చతుష్టోమ మనియుఁ, రెండవదినం బుక్థ్య మనియుఁ, మూఁడవదినం బతిరాత్ర మనియుఁ జెప్పఁబడుచున్నది. ౩౯.

అందుఁ బ్రమాణాంతరమునుబట్టి, శాస్త్రవిహితంబులగు బహుయాగంబులు చేయింపఁబడినవి. ౩౯

జ్యోతిష్టోమం బొకటియును, ఆయుర్యాగం బొకటియును, రెం డతిరాత్రంబులును, అభిజిద్యాగం బొకటియును, విశ్వజిద్యాగం బొకటియును, అప్తోర్యామం బొకటియును జేసిరి. ౪౦

దానమహిమచేఁ దనకులంబును వృద్ధిఁబొందించునట్టి దశరథమహారాజు, హోతకుఁ దూర్పుదిక్కునందలి దేశమునిచ్చెను; అధ్వర్యువునకుఁ బడమటిదిక్కునందలి దేశంబునొసంగెను; బ్రహ్మకు దక్షిణపుదిక్కునందలి దేశంబు సమర్పించెను; ఉద్గాతకు త్తరదిక్కునందలి దేశంబునిచ్చెను; మును పు బ్రహ్మచే సృజింపఁబడిన యశ్వమేధమహాయాగమం దీదక్షిణ యేర్పఱుపం బడినది. ౪౧, ౪౨

అశ్వమేధంబు ముగియఁగానే, పురుషశ్రేష్ఠుఁ డగు దశరథమహారాజు, క్రతుఫలం బభివృద్ధినొందుటకై, భూమండలంబంతయు ఋత్విక్కులకిచ్చెను.

ఋత్విజులందఱును, నిష్కల్మషుఁడగు దశరథమహారాజుతోఁ నిట్లని చెప్పిరి. ౪౩

నీ వొక్కఁడవే సమస్తంబగుభూమినిఁ బరిపాలింప నర్హుఁడవగుదువు; మఱియెవ్వరునుఁ గాఁజాలరు. ౪౪

దశరథమహారాజా! మాకు భూమిచే నేమియుం బ్రయోజనంబు లేదు; మేము దానిం బాలించుటకు సమర్థులము కామనియు, నెల్లప్పుడు వేదాధ్యయనమునే చేసికొనుచుండువారమనియు, నీకును దెలిసియున్నందున, మాకు దానఁగలఁగుసంకటంబుల నెచ్చుగాఁ జెప్పనక్కఱలేదు; కావునఁ గొంచెముగనే దానికి బదులుగా మూల్యం బిత్తువుగాక. ౪౫,౪౬

పురుషశ్రేష్ఠుఁడ వగు దశరథుఁడా! మంచిరత్నముగాని, బంగారము గాని, ఏది సిద్ధముగా నున్నదో దాని మాకిమ్ము; ఈభూమిచే మా కెంతయుఁ బ్రయోజనంబు లేదు అని దశరథునితోఁ జెప్పిరి. ౪౭

ఏవ ముక్తో నరపతి ర్బ్రాహ్మణై ర్వేదపారగైః. ౪౭
గవాం శతసహస్రాణి దశ తేభ్యో దదౌ నృపః,
శతకోటీ స్సువర్ణస్య రజతస్య చతుర్గుణమ్. ౪౮
ఋత్విజశ్చ తత స్సర్వే ప్రదదు స్సహితా వసు,
ఋశ్యశృంగాయ మునయే వసిష్ఠాయ చ ధీమతే. ౪౯

తత స్తే న్యాయతః కృత్వా ప్రవిభాగం ద్విజోత్తమాః,
సుప్రీతమనస స్సర్వే ప్రత్యూచు ర్ముదితా భృశమ్. ౫౦
తతః ప్రసర్ప కేభ్యస్తు హిరణ్యం సుసమాహితాః,
జాంబూనదం కోటిసంఖ్యం బ్రాహ్మణేభ్యో దదౌ తదా. ౫౧
దరిద్రాయ ద్విజాయాథ హస్తాభరణ ముత్తమమ్,
కస్మైచిద్యాచమానాయ దదౌ రాఘవనందనః. ౫౨
తతః ప్రీతేషు నృపతిః ద్విజేషు ద్విజవత్సలః,
ప్రణామ మకరో త్తేషాం హర్ష పర్యాకులేక్షణః. ౫౩

తస్యాశిషోఽథ విధివద్బ్రాహ్మణై స్సముదీరితాః,
ఉదారస్య నృవీరస్య ధరణ్యాం ప్రణతస్య చ. ౫౪

తతః ప్రీతమనా రాజా ప్రాప్య యజ్ఞ మనుత్తమమ్,
పాపాపహం స్వర్నయనం దుష్కరం పార్థివర్షభైః. ౫౫

తతోఽ బ్రవీ దృశ్యశృంగం రాజా దశరథ స్తదా,
కులస్య వర్ధనం త్వం తు కర్తు మర్హసి సువ్రత. ౫౬

సమస్తవేదంబులను సాంతంబుగ నెఱింగిన ఋత్విజు లీరీతిం జెప్పఁగా, నాదశరథమహారాజు పదిలక్షలగోవులను, నూఱుకోట్ల బంగారమును నన్నూఱు కోట్ల వెండిని వారల కిచ్చెను. ౪౭, ౪౮

అంత, నాఋత్విజు లందఱుఁ జేరి, దశరథుఁడు తమకందఱకును, మొత్తముగా దక్షిణయిచ్చినధనమును దమకుఁ బంచిపెట్టుటకై ఋశ్యశృంగ మహామునికిని, బుద్ధిమంతుఁడగు వసిష్ఠమహర్షికిని సమర్పించిరి. ౪౯

అంత నాబ్రాహ్మణశ్రేష్ఠులందఱును, న్యాయముగా ధనమునంతయును బంచికొని సంతసమునొంది పరస్పరము స్తోత్రవాక్యములఁ జెప్పుకొనిరి. ౫౦

అంత నప్పు డాదశరథమహారాజు శ్రద్ధగలవాఁడై యభ్యాగతులగు బ్రాహ్మణులకు జంబూనదీసంభవమైన బంగారమును గోటికొలంది నిచ్చెను. ౫౧

అంత రాఘవుఁడగు నజమహారాజుకొడుకైన దశరథుఁడు ఒకానొక దరిద్రబ్రాహ్మణుఁడు యాచింపఁగా నతనికి శ్రేష్ఠంబగు తన చేతికడియము నిచ్చెను. ౫౨

అంత బ్రాహ్మణులయందుఁ జాలఁ బ్రేమగల దశరథమహారాజు, బ్రాహ్మణులు తృప్తినొందఁగానే, సంతోషవిశేషంబునఁ గలతపడిన కండ్లు కలిగిన వాఁడై వారలకు నమస్కారముచేసెను. ౫౩

అంత నాబ్రాహ్మణులును, మహాదాతయును మనుష్యులు అందఱిలోను బరాక్రమశాలి యనం దగియుండువాఁడును, దమముంగల నేలంబడియున్న వాఁడు నగు నాదశరథమహారాజునకు వేదోక్తాశీర్వాదంబులు చేసిరి. ౫౪

అంత దశరథమహారాజు సర్వోత్తమంబును, సకలపాపంబులఁ బోఁగొట్టునదియును, స్వర్గప్రదంబునై రాజశ్రేష్ఠులచేతను జేయ నశక్యంబై యుండు నశ్వమేధం బొంది సంతుష్టుం డయ్యెను. ౫౫

అంత దశరథమహారాజు, ఋశ్యశృంగునిం జూచి, దృఢవ్రతుఁడవైన ఋశ్యశృంగుఁడా! నీవుమాత్రము నాకు వంశవృద్ధికరంబగు కర్మమును జేయఁ దలఁతు నని చెప్పెను. ౫౬

తథేతి చ స రాజాన మువాచ ద్విజసత్తమః,
భవిష్యంతి సుతా రాజం శ్చత్వార స్తే కులోద్వహాః. ౫౭

ఇతి శ్రీమద్బాలకాండే, చతుర్దశస్సర్గః.

పంచదశస్సర్గః

మేధావీతు తతో ధ్యాత్వా స కించిదిద ముత్తరమ్,
లబ్ధసంజ్ఞ స్తత స్తంతు వేదజ్ఞో నృప మబ్రవీత్. ౧

ఇష్టిం తేఽహం కరిష్యామి పుత్రీయాం పుత్రకారణాత్,
అథర్వశిరసి ప్రోక్తైర్మంత్రైస్సిద్ధాం విధానతః. ౨

తతః ప్రాక్రమ్యతా మిష్టిం పుత్రీయాం పుత్రకారణాత్,
జుహావ చాగ్నౌ తేజస్వీ మంత్రదృష్టేన కర్మణా. ౩
తతో దేవా స్స గంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః,
భాగప్రతిగ్రహార్థం వై సమవేతా యథావిధి. ౪
తా స్సమేత్య యథాన్యాయం తస్మి న్సదసి దేవతాః,
అబ్రువన్ లోకకర్తారం బ్రహ్మాణం వచనం మహత్. ౫
భగవన్ త్వత్ప్రసాదేన రావణో నామ రాక్షసః,
సర్వా న్నో బాధతే వీర్యా చ్ఛాసితుం త న్న శక్నుమః. ౬
త్వయా తస్మై వరో దత్తః ప్రీతేన భగవన్ పురా,
మానయంత శ్చ తన్నిత్యం సర్వం తస్య క్షమామహే. ౭

బ్రాహ్మణశ్రేష్ఠుఁడగు నా ఋశ్యశృంగుడు, "దశరథమహారాజా! అలాగే చేసెదను; నీకు వంశోద్ధారకులగు నలువురుకొడుకులు గల్గుదురు" అని దశరథమహారాజుతోఁ జెప్పెను. ౫౭

ఇది పదునాల్గవసర్గము.

పదునైదవసర్గము

అంత వేదంబులనెఱింగిన యాఋశ్యశృంగుఁడు, "ఈదశరథునకుఁ బుత్రోత్పత్తి యే కర్మంబునం గల్గు"నని కొంచె మాలోచించి, ధారణ సామర్థ్యంబు గలవాఁడు కావున నంతలో స్మృతినొంది, యాదశరథున కిట్లు ప్రత్యుత్తరంబు చెప్పెను. ౧

నేను నీకుఁ గొడుకులు గలుగుటకై, శాస్త్రసిద్ధంబై పుత్రోత్పత్తి నిమిత్తంబైయున్న యొక యాగమును, అథర్వశిరస్సునందు జెప్పఁబడిన మంత్రంబులచేఁ జేసెదను అని చెప్పెను. ౨

అంతఁ బుత్రనిమిత్తము పుత్రులఁగల్గించునట్టి యా యాగము నారంభించి, వేదమునందుఁ జెప్పఁబడినట్లు హోమమును జేసెను. ౩

అంత దేవతలును, గంధర్వులును, సిద్ధులును, బ్రహ్మదేవుఁడును. బరమర్షులును, ఆ యాగంబునందు హవిర్భాగమును బుచ్చుకొనుటకై, యొకటిగాఁ జేరిరి. ౪

ఆదేవతలందఱు యథాశాస్త్రంబుగ నాయాగసదస్సునందుఁ జేరి, లోకంబులఁజేయునట్టి బ్రహ్మదేవునితో నిట్లని యొక గొప్పమాటను జెప్పిరి. ౫

భగవంతుఁడా! రావణుఁ డను నొకరక్కసుఁడు, నీయనుగ్రహము నొంది, పరాక్రమంబుచే మమ్ములం గాఱియపెట్టుచున్నాఁడు; అతని శాసింప మాకు శక్తి లేదు. ౬

భగవంతుఁడా! నీవు పూర్వము, సంతోషవిశేషంబున నతనికి వరం బొసంగితివి; మేము నావరముఁ బూజింపుచు, వాఁడు చేసిన యపకారంబుల నంతయు నోర్చుచున్నాము. ౭

ఉద్వేజయతి లోకాం స్త్రీ సుచ్ఛ్రితాం ద్వేష్టి దుర్మతిః,
శక్రం త్రిదశరాజానం ప్రధర్షయితు మిచ్ఛతి. ౮

ఋషీ న్యక్షా న్సగంధర్వానసురా న్బ్రాహ్మణాం స్తథా,
అతిక్రామతి దుర్ధర్షో వరదానేన మోహితః. ౯

నైనం సూర్యః ప్రతపతి పార్శ్వే వాతి న మారుతః,
చలోర్మిమాలీ తం దృష్ట్వా సముద్రోఽపి న కంపతే. ౧౦

తన్మహన్నో భయం తస్మా ద్రాక్షసాద్ఘోరదర్శనాత్,
వధార్థం తస్య భగవన్నుపాయం కర్తు మర్హసి. ౧౧
ఏవముక్తస్సురైస్సర్వై శ్చింతయిత్వా తతోఽబ్రవీత్. ౧౧౻

హంతాయం విదిత స్తస్య వధోపాయో దురాత్మనః. ౧౨

తేనగంధర్వయక్షాణాం దేవదానవరక్షసామ్,
అవధ్యోఽస్మీతి వాగుక్తా తథేత్యుక్తం చ తన్మయా. ౧౩

నాకీర్తయ దవజ్ఞానా త్తద్రక్షో మానుషాం స్తదా,
తస్మాత్స మానుషాద్వధ్యో మృత్యుర్నాన్యోఽస్యవిద్యతే. ౧౪

ఏత చ్ఛ్రుత్వా ప్రియం వాక్యం బ్రహ్మణా సముదాహృతమ్,
దేవా మహర్షయ స్సర్వే ప్రహృష్టా స్తేఽభవం స్తదా. ౧౫

ఆరావణుఁడు దుర్బుద్ధియై లోకంబుల భయపడఁ జేయుచున్నాఁడు; ఉన్నతపదస్థులగు లోకపాలుర ద్వేషించుచున్నాఁడు; దేవతలందఱకును ప్రభుం డగు నింద్రు నవమానింపఁ గోరుచున్నాఁడు. ౭

ఆరావణుఁడు నీవరముచే నొండ లెఱుంగక యెదిరింపనలవిగాక ఋషులను, యక్షులను, గంధర్వులను, అసురులను, బ్రాహ్మణులను అవమానించుచున్నాఁడు. ౮

ఈరావణునిమీఁద సూర్యుం డెండగాయఁడు; వానిప్రక్కనైన వాయువు వీవనోపఁడు; ఎల్లప్పుడును జంచలంబులగు తరంగంబులుగల సముద్రుండును వానిం జూచి కదలకుండు. ౧౦

కాఁబట్టి, భయంకరాకారుం డగు నారాక్షసునివలన మాకు గొప్ప భయంబు గలిగియున్నది. అతని వధంబగునట్లు వెర వేదైనం జేయవలయును.

దేవత లీప్రకారము చెప్పఁగా బ్రహ్మదేవుం డాలోచించి, యాపిమ్మట దేవతల కిట్లని చెప్పెను. ౧౧

సంతోషము! దుష్టస్వభావుఁ డగు నారావణుని వధంబున కీయుపాయంబు దోఁచినది. ౧౨

ఆరావణుఁడు తాను గంధర్వులకును, యక్షులకును, రాక్షసులకును, దేవతలకును, దానవులకును, అవధ్యుఁడు గావలయు నని వరంబు కోరెను; నేనాలాగే యగుఁగాక యని చెప్పితిని. ౧౩

ఆరావణుఁడు వర మడుగుకాలమందు అవమానమగునని యెంచి, మనుష్యులవలనఁ దనకుఁ జావు లేకుండున ట్లడుగలేదు; కాఁబట్టి, వాఁడు మనుష్యునిచేఁ జంపఁబడు; మఱియెవ్వఁడును వానిఁ జంపలేఁడు అని బ్రహ్మదేవుఁడు చెప్పెను. ౧౪

ఇట్లు బ్రహ్మదేవుఁడు జెప్పఁగా, సంతోషజనకం బగు బ్రహ్మదేవుని మాటను విని, దేవతలును, మహర్షులు నందఱును మిక్కిలి సంతోషము గలవారైరి. ౧౫

ఏతస్మిన్నన్తరే విష్ణురుపయాతో మహాద్యుతిః,
శంఖచక్రగదాపాణిః పీతవాసా జగత్పతిః. ౧౬

బ్రహ్మణాచ సమాగమ్య తత్ర తస్థౌ సమాహితః,
తమబ్రువన్ సురా స్సర్వే సమభిష్టూయ సన్నతాః. ౧౭
త్వాన్నియోక్ష్యామహేవిష్ణో లోకానాం హితకామ్యయా,

రాజ్ఞో దశరథస్య త్వ మయోధ్యాధిపతేః ప్రభోః,
ధర్మజ్ఞస్య వదాన్యస్య మహర్షిసమతేజసః. ౧౮½
తస్య భార్యాసు తిసృషు హ్రీశ్రీకీర్త్యుపమాసుచ,
విష్ణో పుత్రత్వ మాగచ్ఛ కృత్వాఽఽత్మానం చతుర్విధమ్,

తత్ర త్వం మానుషో భూత్వా ప్రవృద్ధం లోకకంటకమ్,
అవధ్యం దైవతై ర్విష్ణో సమరే జహి రావణమ్. ౨౦½

సహిదేవాంశ్చ గన్ధర్వాన్ సిద్ధాంశ్చ మునిసత్తమాన్,
రాక్షసో రావణో మూర్ఖో వీర్యోత్సేకేన బాధతే. ౨౧½

ఋషయశ్చ తత స్తేన గన్ధర్వాప్సరస స్తథా,
క్రీడంతో నందనవనే క్రూరేణ కిల హింసితాః. ౨౨½

వధార్థం వయ మాయాతా స్తస్య వై మునిభి స్సహ,
సిద్ధగన్ధర్వయక్షాశ్చ తత స్త్వాం శరణం గతాః. ౨౩½
త్వం గతిః పరమా దేవ సర్వేషాన్నః పరంతప,

ఇంతలో నాపన్నరక్షణంబు దొరకొనుటం గల్గిన సంతోషవిశేషంబున నినుమడించిన కాంతి గలిగి, నిజభక్తులం బోరిగొన నెడఁబాయక కరంబుల శంఖచక్రగదల ధరింపుచు, పీతాంబరుండును జగన్నాథుండు నగు విష్ణుదేవుఁ డరుగుదెంచెను. ౧౬

విష్ణుదేవుఁడు వచ్చి బ్రహ్మతోఁగూడ నచ్చట సమాహితుఁడై యుండెను; దేవతలందఱును ఆవిష్ణుదేవునిఁ బ్రస్తుతించి నమ్రులై యిట్లని పలికిరి.

విష్ణుదేవుఁడా! సమస్తలోకంబులకును మేలు గలుగుటకై ని న్నొక కార్యమునందుఁ బ్రేరేపించెదము. ౧౭

విష్ణుదేవుఁడా! సమస్తధర్మంబుల నెఱింగి, మహోదాత్తరై మహర్షితుల్యుఁడై రాజ్యమును యథాన్యాయంబుగఁ బాలింపసమర్థుఁడై యయోధ్యానగరంబునకుఁ బ్రభువై యున్న దశరథమహారాజునకు హ్రీశ్రీకీర్తులతో సరి వచ్చు నతని ముఁవ్వురి భార్యలందును స్వరూపమును నాలుగుభాగంబులు గావించుకొని నలువురు కొడుకులుగా జనింపుము. ౧౮-౧౯

విష్ణుదేవుఁడా! నీ వా దశరథభార్యలందు మనుష్యుఁడై పుట్టి, వరబలంబున నభివృద్ధి నొందినవాఁడును లోకకంటకుఁడును దేవతల కవధ్యుఁడు నగు రావణుని యుద్ధంబునఁ జంపుము. ౨౦

రాక్షసుఁడు మూర్ఖుఁడు నగు నారావణుఁడు పరాక్రమాతిశయంబున దేవతలను గంధర్వులను సిద్ధులను మునిశ్రేష్ఠులను గాఱియపెట్టుచున్నాఁడు. ౨౧

ఆరావణుఁడు క్రూరస్వభావుఁడగుటం జేసి ఋషులను నందనవనమందు గంధర్వులఁగూడి విహరింపుచున్న యప్సరసలను గాఱియపెట్టెను; కావున, నీవవశ్యంబు వానిం జంపవలయును. ౨౨

ఆరావణుని వధముకొఱకు యక్షగంధర్వసిద్ధులును మునులును మేమును మీకడకు వచ్చితిమి; అందుకైయే రక్షకుఁ డగు నిన్నుఁ బొందితిమి. ౨౩

శత్రుంజయుఁడ వగు విష్ణుదేవుఁడా! నీవు మాకందఱకును బరమగతి

వధాయ దేవశత్రూణాం నృణాం లోకే మనః కురు. ౨౪½

ఏవముక్తస్తు దేవేశో విష్ణుస్త్రిదశపుంగవః. ౨౫
పితామహపురోగాం స్తాన్ సర్వలోకనమస్కృతః,
అబ్రవీత్త్రిదశాన్ సర్వాన్ సమేతాన్ ధర్మసంహితాన్. ౨౬

భయం త్యజత భద్రం వో హితార్థం యుధి రావణమ్,
సపుత్రపౌత్రం సామాత్యం సమిత్రజ్ఞాతిబాంధవమ్. ౨౭
హత్వా క్రూరం దురాత్మానం దేవర్షీణాం భయావహమ్,
దశవర్ష సహస్రాణి దశవర్షశతానిచ. ౨౮
వత్స్యామి మానుషే లోకే పాలయన్ పృథివీ మిమామ్,
ఏవం దత్వా వరం దేవో దేవానాం విష్ణురాత్మవాన్,
మానుషే చింతయామాస జన్మభూమిమథాత్మనః. ౨౯½

తతః పద్మపలాశాక్షః కృత్వాఽఽత్మానం చతుర్విధమ్,
పితరం రోచయామాస తదా దశరథ న్నృపమ్. ౩౦½

తతో దేవా స్సగంధర్వా స్సరుద్రా స్సాప్సరోగణాః,
స్తుతిభి ర్దివ్యరూపాభి స్తుష్టువు ర్మధుసూదనమ్. ౩౧½
తముద్ధతం రావణ ముగ్ర తేజసం
ప్రవృద్ధదర్పం త్రిదశేశ్వరద్విషమ్,
విరావణం సాధు తపస్వికంటకం
తపస్వినా ముద్ధర తం భయావహమ్. ౩౨½

రాక్షసుల వధంబుకొఱకు మనుష్యలోకంబున నవతరింప నిచ్చగొనుము. అని దేవతలు చెప్పిరి. ౨౪½

దేవత లీప్రకారము దన్నుఁ బ్రార్థింపఁగా దేవతావిభుఁడును దేవ శ్రేష్ఠుఁడును సమస్తలోకంబుచే నమస్కరింపఁబడినవాఁడు నగు విష్ణుదేవుఁడు ఆ సదస్సునందుఁ జేరియున్న ధర్మిష్ఠులగు బ్రహ్మ మొదలైన దేవతల నందఱం జూచి యి ట్లని చెప్పెను. ౨౫, ౨౬

దేవతలారా! మీరలు భయంబు విడువుఁడు; మీకు మంగళం బగుఁ గాక; మీ మేలుకొఱకు క్రూరుఁడై దుష్టస్వభావుఁడై దేవతల ఋషుల వెఱపించుచున్న రావణుని వానికొడుకులను మనుమలను మంత్రులను మిత్రులను జ్ఞాతులను బంధువులను జంపి మనుష్యలోకంబున నీభూమిఁ బాలింపుచుఁ బదునొకండువేల వత్సరంబు లుండెదను అని చెప్పెను. ౨౬, ౨౭½

సృష్టిస్థితిలయంబులఁ గ్రీడించుచు, సమస్తజీవాత్మలకు నాధారభూతుఁడై యున్న విష్ణుదేవుఁ డీప్రకారము దేవతలకు వరంబొసంగి యంత మనుష్యలోకంబునందుఁ దాను బుట్టుటకుం దగు నిరవు నాలోచించెను. ౨౮½

అంత నపుడు తమ్మిఱేకులంబోలు నయనంబులు గల విష్ణుదేవుఁడు తన్ను నాలుగుభాగములుగాఁ జేసికొని దశరథమహారాజును దనకుఁ దండ్రిగా నిచ్ఛించెను. ౩౦½

అంత గంధర్వులును, ఏకాదశరుద్రులును, దేవతలును, అప్సరసలును దివ్యాత్మవిషయకంబులగు స్తోత్రంబుల విష్ణుదేవునిం బ్రస్తుతించిరి. ౩౧½

విష్ణుదేవుఁడా! సమస్తలోకంబులం బ్రసిద్ధుఁడై వరబలంబున నినుమడించిన గర్వంబు గలిగి భయంకరం బగు పరాక్రమంబున లోకంబుల నన్నిటిని మొఱలిడఁజేయుచు తపస్సుసేయువారలకు శత్రువై భయంబుఁ బుట్టింపుచు దేవేంద్రుని ద్వేషించియుండు నారావణునిం బుత్రపౌత్రాదిసహితంబుగాఁ జంపుము. ౩౨½

తమేవ హత్వా సబలం సబాంధవం
విరావణం రావణ మగ్ర్యపౌరుషమ్,
స్వర్లోక మాగచ్ఛ గతజ్వర శ్చిరం
సురేంద్రగుప్తం గతదోషకల్మషమ్. ౩౩౻

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చదశస్సర్గః.

షోడశస్సర్గః

తతో నారాయణో దేవో నియుక్తస్సురసత్తమైః,
జానన్నపి సురానేవం శ్లక్ష్ణం వచన మబ్రవీత్. ౧

ఉపాయః కో వధే తస్య రావణస్య దురాత్మనః,
యమహం తం సమాస్థాయ నిహన్యామృషికంటకమ్. ౨

ఏవ ముక్తాస్సురా స్సర్వే ప్రత్యూచు ర్విష్ణు మవ్యయమ్. ౨౻

మానుషీం తను మాస్థాయ రావణం జహి సంయుగే. ౩
స హి తేపే తపస్తీవ్రం దీర్ఘకాల మరిందమ,
యేన తుష్టోఽభవద్బ్రహ్మా లోకకృల్లోకపూర్వజః. ౪

సంతుష్టః ప్రదదౌ తస్మై రాక్షసాయ వరం ప్రభుః,
నానావిధేభ్యో భూతేభ్యో భయం నాన్యత్ర మానుషాత్. ౫

అవజ్ఞాతాః పురా తేన వరదానే హి మానవాః. ౫౻

ఏవం పితామహా త్తస్మా ద్వరం ప్రాప్య స దర్పితః,

దేవశ్రేష్ఠుఁడ వగు విష్ణుదేవుఁడా! శ్రేష్ఠం బగు మగఁటిమిగలిగి లోకంబు లన్నియుం మొఱలిడఁజేయుచున్న యారావణునిమాత్రము వాని సైన్యముల తోను బాంధవులతోను జంపి గతవ్యథుఁడవై పురాతనంబును, రహస్యంబును నిర్దోషంబు నగు వైకుంఠమునకు రమ్ము అని ఆదేవతలు విష్ణుదేవుని స్తుతియించిరి. 33½

ఇది పదునైదవసర్గము.

పదునాఱవసర్గము

అంత సృష్టిస్థితిలయంబులం గ్రీడించువాఁడును, సృష్టికిఁ బూర్వము జలంబుల శయనించియుండువాఁడు నగు విష్ణుదేవుఁడు దేవతలచేఁ బ్రార్థితుఁడై తనకు రావణవధోపాయంబు దెలిసియున్నను, దేవతలఁగూర్చి యి ట్లని మధురంబగు మాటను జెప్పెను. ౧

ఏయుపాయంబు నాశ్రయించి ఋషులకు శత్రుఁడగు నారావణునిఁ జంపఁగలనో, దుష్టస్వభావుఁ డగు రావణుని వధంబునకై, యట్టి యుపాయంబు నాకుఁ జెప్పవలయును అని పలికెను. ౨

ఈప్రకారము విష్ణుదేవుఁ డడుగఁగా, దేవతలందఱు నాశరహితుఁ డగు నావిష్ణుదేవున కి ట్లని బదులు పల్కిరి. ౨½

మనుష్యదేహంబునొంది యుద్ధమునందు రావణునిం జంపుము. 3

ఆరావణుఁడు బహుకాలము తీక్ష్ణం బగు తపస్సు చేసెను; దానంజేసి లోకంబునకన్న ముందుపుట్టి సమస్తలోకంబులఁ బుట్టించునట్టి బ్రహ్మదేవుఁడు సంతసించినవాఁ డయ్యెను. ౪

వరదానంబుల సమర్థుఁ డగు బ్రహ్మదేవుఁడు సంతసించి, ఆరావణాసురునకు మనుష్యుఁడుతక్కఁ దక్కిన సమస్తభూతంబులవలనను భయంబు లే దని వరం బొసఁగెను. ౫

మునుపు బ్రహ్మ వరమిచ్చునట్టి కాలమునందు, నతండు మనుష్యుల "వీర లెంతమాత్రము" అని యవమానబుద్ధితోఁ జూచెను. ౫½

ఇట్లారావణుండు బ్రహ్మదేవునివలన వరంబునొంది గర్వించి ముల్లో

ఉత్సాదయతి లోకాంస్త్రీన్ స్త్రియశ్చాప్యపకర్షతి. ౬½
తస్మాత్తస్య వధో దృష్టో మానుషేభ్యః పరంతప. ౭

ఇత్యేతద్వచనం శ్రుత్వా సురాణాం విష్ణురాత్మవాన్,
పితరం రోచయామాస తదా దశరథం నృపమ్. ౮

స చాప్యపుత్రో నృపతి స్తస్మిన్ కాలే మహాద్యుతిః,
అయజత్పుత్రియా మిష్టిం పుత్రేప్సురరిసూదనః. ౯

స కృత్వా నిశ్చయం విష్ణు రామన్త్ర్యచ పితామహమ్,
అన్త ర్ధానం గతో దేవైః పూజ్యమానో మహర్షిభిః. ౧౦

తతో వై యజమానస్య పావకా దతులప్రభమ్,
ప్రాదుర్భూతం మహద్భూతం మహావీర్యం మహాబలమ్. ౧౧
కృష్ణరక్తాంబరధరం రక్తాస్యం దుందుభిస్వనమ్,
స్నిగ్ధహర్యక్షతనుజశ్మశ్రుప్రవరమూర్ధజమ్. ౧౨
శుభలక్షణసంపన్నం దివ్యాభరణభూషితమ్,
శైలశృంగసముత్సేధం దృప్తశార్దూలవిక్రమమ్. ౧౩
దివాకరసమాకారం దీప్తానలశిఖోపమమ్,
తప్తజాంబూనదమయీం రాజతాంతపరిచ్ఛదామ్. ౧౪
దివ్యపాయససంపూర్ణాం పాత్రీం పత్నీమివ ప్రియామ్,
ప్రగృహ్య విపులాందోర్భ్యాంస్వయంమాయామయీమివ. ౧౫
సమవేక్ష్యాబ్రవీ ద్వాక్య మిదం దశరథం నృపమ్,
ప్రాజాపత్యం నరం విద్ధి మామిహాభ్యాగతం నృప. ౧౬
తతః పరం తదా రాజా ప్రత్యువాచ కృతాంజలిః,

కంబుల నశింపఁజేయుచున్నాఁడు; స్త్రీలనందఱను జెఱఁగొనుచున్నాఁడు. ౫-౬

అందువలన నారావణునకు మనుష్యులవలనఁ జావు సిద్ధము అని దేవతలు చెప్పిరి. ౭

ఈప్రకారము సమస్తజీవులకు నాధారభూతుఁ డగు విష్ణుదేవుఁడు, దేవతలమాటలంతయు విని యప్పుడు మనుష్యరూపంబున నవతరించుటకు దశరథమహారాజును దనకుఁ దండ్రిగాఁ గోరెను. ౮

ఆకాలమునందే గొప్ప కాంతిగలిగి సమస్తశత్రువులఁ జంపునట్టి యా దశరథమహారాజును, దనకుఁ గొడుకులు లేకుండుటఁజేసి కొడుకులఁ బడయఁ గోరి పుత్రప్రదంబగు యాగముఁ జేసెను. ౯

ఆవిష్ణుదేవుఁడు "మనుష్యులయందే యవతరించెదను" అని నిశ్చయించి, బ్రహ్మదేవుని వీడుకొని, దేవతలచేతను మహర్షులచేతను బూజింపఁబడుచు నంతర్ధానంబు నొందెను. ౧౦

అంత సరిలేనికాంతియుఁ బరాక్రమంబును బలంబును గలిగి, ఎఱుపు నలుపును గలిగిన వస్త్రంబుగట్టి యెఱ్ఱనిముఖంబును భేరీధ్వనిసమానంబగు కంఠధ్వనియును గల్గి, సింహకేశంబులం బోలినరోమంబులును మీసంబులును దలవెండ్రుకలును మనోహరంబులై ప్రకాశింప శుభలక్షణసహితంబై స్వర్గంబునందుఁబుట్టిన యాభరణంబులధరించి, పర్వతశృంగంబునుబోలె సమున్నతంబై, మదించిన పెద్దపులికి సాటియగుచు, సూర్యునితోను మండుచున్న నిప్పుమంటతోను సరివచ్చునాకారమునఁ దేజరిల్లు నొక గొప్పభూతము. పురుషరూపంబుతో యాగముచేసెడు నాదశరథుని యగ్నిహోత్రంబుననుండి, తప్తంబగు బంగారముతో జేయఁబడిన వెండిమూఁతగలిగి, దివ్యపాయసపూర్ణంబై, మాయామయంబో యన్న ట్లెన్నఁదగి యున్న యొక్కపాత్రమును బ్రియభార్యఁ బోలె బాహువులఁ గదియఁబట్టి బయలువెడలెను. ౧౧-౧౪

ఆభూతము దశరథమహారాజును జూచి, "రాజా! ఇచ్చటికి వచ్చిన నన్నుఁ బ్రజాపతియొద్దనుండివచ్చిన పురుషునిఁగా నెఱుంగుము" అని చెప్పెను.

అంత నప్పుడు దశరథమహారాజు చేమోడ్పుగీలించి, "భగవంతుఁడా,

భగవన్ స్వాగతం తేఽస్తు కిమహం కరవాణి తే. ౧౭

అథో పున రిదం వాక్యం ప్రాజాపత్యో నరోఽబ్రవీత్. ౧౭½

రాజ న్నర్చయతా దేవా నద్య ప్రాప్త మిదం త్వయా. ౧౮

ఇదం తు నృపశార్దూల పాయసం దేవనిర్మితమ్,
ప్రజాకరం గృహాణ త్వం ధన్య మారోగ్యవర్ధనమ్. ౧౯

భార్యాణా మనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛవై,
తాసు త్వం ప్రాప్స్యసే పుత్రాన్ యదర్థం యజసే నృప. ౨౦

తథేతి నృపతిః ప్రీత శ్శిరసా ప్రతిగృహ్య తామ్,
పాత్రీందేవాన్నసంపూర్ణాం దేవదత్తాం హిరణ్మయీమ్. ౨౧

అభివాద్య చ తదద్భుత మద్భుతం ప్రియదర్శనమ్,
ముదా పరమయా యుక్తశ్చకారాభిప్రదక్షిణమ్. ౨౨

తతో దశరథః ప్రాప్య పాయసందేవనిర్మితమ్,
బభూవ పరమప్రీతఃప్రాప్య విత్తమివాధనః. ౨౩
తత స్త దద్భుతప్రఖ్యం భూతం పరమభాస్వరమ్,
సంవర్తయిత్వా తత్కర్మ తత్రైవాంతరధీయత. ౨౪

హర్షరశ్మిభి రుద్ద్యోతం తస్యాంతఃపుర మాబభౌ,
శారదస్యాభిరామస్య చంద్రస్యేవ నభోఽంశుభిః. ౨౫

నీకు స్వాగతంబగుఁగాక! నీకు నే నేమి సేయుఁదు నానతిమ్ము" అని బదులు చెప్పెను. ౧౬

ఆపిమ్మటఁ బ్రజాపతియొద్దనుండి వచ్చినపురుషుఁడు మఱల నిట్లని దశరథునకుఁ జెప్పెను. ౧౭

దశరథమహారాజా! నీవు యాగంబులచే దేవతలఁ దృప్తినొందించితివి; కావున నీపాయసం బిప్పుఁడు నీకుఁ బ్రాప్తించినది. ౧౮

రాజశ్రేష్ఠుఁడా! దేవతలచే నిర్మింపఁబడి సంతానప్రదంబై ధన్యంబై యారోగ్యమును వృద్ధిఁబొందించునదియై యుండు నీపాయసంబును మాత్రము నీవు తప్పక స్వీకరింపుము. ౧౯

రాజా! ఈపాయసంబును సజాతీయ లగు క్షత్రియజాతీయ భార్యలకు "భుజింపుఁడు" అని చెప్పి యిమ్ము; దీనిం గుడుచుటవలన ఆభార్యలందు నీ విప్పు డెవరికొఱకు యాగము సేసెదవో అట్టి పుత్త్రులను బడసెదవు అని చెప్పెను. ౨౦

దశరథమహారాజు అలాగే యని చెప్పి, దేవాన్నముతో నిండియున్నదియు, దేవతలచే నివ్వఁబడినదియు, బంగారుతోఁ జేయఁబడినదియు నగు నాకలశమును శిరస్సుచే నమ్రుఁడై పుచ్చుకొని సంతసించెను. ౨౧

ఆదశరథుఁడు పరమసంతోషమునొంది, ఆశ్చర్యకరుఁడును బ్రియదర్శనుండు నగు నాప్రాజాపత్యపురుషు నమస్కరించి చుట్టును బ్రదక్షిణము చేసెను. ౨౨

అంత దశరథుఁడు దేవనిర్మితం బగు పాయసంబునొంది, ధనమునొందిన దరిద్రుఁడువోలె మిక్కిలి అధికముగ సంతసించెను. ౨౩

అంత నద్భుతంబగు నాకారంబును బరమం బగు కాంతియును గల ఆప్రాజాపత్యపురుషుఁడు పాయసము నిచ్చుట ముగియఁగానే అచ్చటనే యంతర్థానంబు నొందెను. ౨౪

సంతోషంబునఁ గల్గు కాంతులచే వెలుఁగుచున్న యాదశరథు నంతిపురము శరత్కాలమందలి చంద్రుని కాంతులచే వెలుఁగు నాకాశమునుబోలెఁ బ్రకాశించెను. ౨౫

సో౽ంతఃపురం ప్రవిశ్యైవ కౌసల్యా మిద మబ్రవీత్,
పాయసం ప్రతిగృహ్ణీష్వ పుత్రీయం త్విదమాత్మనః. ౨౬
కౌసల్యాయై నరపతిః పాయసార్ధం దదౌ తదా,
అర్ధాదర్ధం దదౌచాపి సుమిత్రాయై నరాధిపః. ౨౭
కైకేయ్యై చావశిష్టార్ధం దదౌ పుత్రార్థకారణాత్,
ప్రదదౌ చావశిష్టార్ధం పాయసస్యామృతోపమమ్. ౨౮
అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః,
ఏవం తాసాం దదౌ రాజా భార్యాణాం పాయసంపృథక్. ౨౯

తాస్త్వేతత్పాయసం ప్రాప్య నరేంద్రస్యోత్తమాస్త్రియః,
సమ్మానం మేనిరే సర్వాః ప్రహర్షోదితచేతసః. ౩౦

తతస్తుతాః ప్రాశ్య తదుత్తమ స్త్రియో
మహీపతే రుత్తమపాయసం పృథక్,
హుతాశనాదిత్యసమానతేజస
శ్చిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా. ౩౧
తతస్తు రాజా ప్రసమీక్ష్య తాః స్త్రియః
ప్రరూఢగర్భాః ప్రతిలబ్ధమానసః,
బభూవ హృష్ట స్త్రిదివే యథాహరిః
సురేంద్రసిద్ధర్షి గణాభిపూజితః. ౩౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షోడశస్సర్గః.

ఆదశరథుఁ డంతిపురము ప్రవేశించి, "నాకుఁ బుత్రప్రదం బగు నీ పాయసమును దప్పక పుచ్చుకొనుము" అని కౌసల్యకుఁ జెప్పెను. ౨౭

అప్పుడు దశరథమహారాజు సంతానము గలుగుటకై యాపాయసంబులో సగము కౌసల్య కిచ్చెను; యామిగిలినసగములో సగము సుమిత్ర కొసంగెను; సుమిత్ర కివ్వఁగా మిగిలినదానిలో సగము కైకేయి కిడెను; ఆవెనుక సుమిత్ర కైకేయికన్న నెచ్చుగా భుజింప నర్హురాలని యాలోచించి మఱల నాకైకేయి కివ్వఁగా మిగిలిన పాయసమును సుమిత్ర కొసఁగెను. ఈప్రకారము దశరథమహారాజు భార్యలకుఁ బాయసమును బంచిపెట్టెను. అనఁగా పాయసములో సగము కౌసల్యకును, నాలవపాలు సుమిత్రకును, ఎనిమిదవపాలు కైకేయికిని మఱల నామిగత యెనిమిదవపాలును సుమిత్ర కిచ్చెను. ౨౮-౨౯

దశరథుని భార్యలందఱును శ్రేష్ఠములైన గుణములుగలవారు గావున, నాపాయసంబునొంది సంతసించినవారలై దశరథుఁడుచేసిన పాయసప్రదానక్రమమును జాల బహుమానముగా నెంచిరి. ౩౦

అంత నాదశరథుని యుత్తమభార్యలు, ఆ యుత్తమపాయసంబు భుజించి, అగ్నిహోత్రునితోను, సూర్యునితోను సరివచ్చు కాంతిగలవారలై కొంతకాలమునకు వెనుక గర్భంబులఁ బొందిరి. ౩౧

అంత దశరథుఁడును గర్భిణులైన తనభార్యలఁ జూచి, స్వస్థచిత్తుఁడై, స్వర్గమునందు దేవశ్రేష్ఠులచేతను సిద్ధులచేతను ఋషులచేతను బూజింపఁబడుచుండు దేవేంద్రుఁడువోలె సంతసించియుండెను. ౩౨

ఇది పదునాఱవసర్గము.

సప్తదశస్సర్గః

పుత్రత్వం తు గతే విష్ణౌ రాజ్ఞ స్తస్య మహాత్మనః,
ఉవాచ దేవతా స్సర్వా స్స్వయంభూ ర్భగవానిదమ్. ౧

సత్యసంధస్య వీరస్య సర్వేషా న్నో హితైషిణః,
విష్ణో స్సహాయా న్బలిన స్సృజధ్వం కామరూపిణః. ౨

మాయావిదశ్చ శూరాంశ్చ వాయువేగసమాఞ్జవే,
నయజ్ఞాన్ బుద్ధిసంపన్నాన్ విష్ణుతుల్యపరాక్రమాన్. ౩
అసంహార్యా నుపాయజ్ఞాన్ దివ్యసంహననాన్వితాన్,
సర్వాస్త్రగుణసంపన్నా నమృత ప్రాశనా నివ. ౪
అప్సరస్సు చ ముఖ్యాసు గంధర్వీణాం తనూషు చ,
సృజధ్వం హరిరూపేణ పుత్రాం స్తుల్యపరాక్రమాన్. ౫

పూర్వమేవ మయా సృష్టో జాంబవా నృక్షపుంగవః,
జృంభమాణస్య సహసా మమ వక్త్రా దజాయత. ౬

తే తథోక్తా భగవతా తత్ప్రతిశ్రుత్య శాసనమ్,
జనయామాసు రేవం తే పుత్రా న్వానరరూపిణః. ౭
ఋషయశ్చ మహాత్మాన స్సిద్ధవిద్యాధరోరగాః,
చారణాశ్చ సుతా న్వీరాన్ ససృజు ర్వనచారిణః. ౮
వానరేంద్రం మహేంద్రాభ మింద్రో వాలిన మూర్జితమ్,
సుగ్రీవం జనయామాస తపన స్తపతాం వరః. ౯

158 (a)

158(b)

అహల్యాశాపవిమోచనము—పుట. 159. బాల.

A

పదునేడవసర్గము

విష్ణుదేవుఁడు మహాత్ముఁ డగు నాదశరథమహారాజునకుఁ గొడుకుగాఁ బుట్టుట కుద్యుక్తుఁడుకాగానే, భగవంతుఁ డగు బ్రహ్మదేవుఁడు, దేవతలనందఱ ననుగూర్చి యి ట్లని చెప్పెను. ౧

సత్యంబగు ప్రతిజ్ఞగలిగి పరాక్రమశాలియై, మనకందఱకును మేలు కోరునట్టి విష్ణుదేవునకు బలముగలవారును గామరూపులు నగు సహాయుల సృజింపుఁడు. ౨

దేవతలారా! సమస్తమాయల నెఱిఁగి శూరులై, వాయువేగము బోలిన వేగంబుగలిగి నయజ్ఞులై, బుద్ధిశాలురై, విష్ణుదేవుఁడువోలెఁ బరాక్రమశాలురై, పరుల కెదిరింప నలవిగానివారలై సమస్తోపాయఁబులు నేర్చి, శ్రేష్ఠంబగు సింహశరీరంబునుబోలు శరీరంబును సర్వాస్త్రంబులకుంగల శక్తియునుం గలిగి యమృతముఁ గుడిచినవారువోలె క్షుత్పిపాసాదిరహితులై మీయొక్క పరాక్రమమువంటి పరాక్రమముతోఁగూడిన వానరరూపధరులగు కొడుకులను, శ్రేష్ఠులగు నప్సరస్త్రీలందును గంధర్వయువతులందును బుట్టింపుఁడు.

మును పే నేను ఎలుఁగుగొడ్డులలో శ్రేష్ఠుండగు జాంబవంతుఁ డనువానిం బుట్టించితి; అతఁడు నే నావులింత విడుచుచుండఁగా నాముఖంబున నుండి తటాలున బుట్టెను. అని బ్రహ్మదేవుఁడు దేవతలతోఁ జెప్పెను. ౬

బ్రహ్మదేవుఁ డట్లు చెప్పఁగానే యాయాజ్ఞ నంగీకరించి యాదేవతలు ఈప్రకారము వానరరూపులగు పుత్రులను బుట్టించిరి. ౭

మహావీర్యులగు ఋషులును సిద్ధులును విద్యాధరులును ఉరగులును చారణులును పరాక్రమశాలురగు కోఁతిరూపుగల కొడుకుల సృజియించిరి. ౮

దేవేంద్రుఁడు మహేంద్రపర్వతముతో సరివచ్చు దృఢంబైన శరీరము గల వానరరాజగు వాలి యనువానిఁ బుట్టించెను; ప్రతాపముగలవారిలో శ్రేష్ఠుఁ డగు సూర్యుఁడు సుగ్రీవుని బుట్టించెను. ౯

బృహస్పతి స్త్వజనయ త్తారం నామ మహాహరిమ్,
సర్వవానరముఖ్యానాం బుద్ధిమంత మనుత్తమమ్. ౧౦
ధనదస్య సుత శ్శ్రీమాన్ వానరో గంధమాదనః,
విశ్వకర్మా త్వ జనయ న్నళం నామ మహాహరిమ్. ౧౧
పావకస్య సుత శ్శ్రీమాన్ నీలోఽగ్నిసదృశప్రభః,
తేజసా యశసా వీర్యా దత్యరిచ్యత వానరాన్. ౧౨

రూపద్రవిణసంపన్నా వశ్వినౌ రూపసమ్మతౌ,
మైందంచ ద్వివిదంచైవ జనయామాసతు స్స్వయమ్. ౧౩
వరుణో జనయామాస సుషేణం వానరర్షభమ్,
శరభం జనయామాస పర్జన్య స్తు మహాబలమ్. ౧౪
మారుతస్యాత్మజ శ్శ్రీమాన్ హనుమాన్నామ వీర్యవాన్,
వజ్రసంహననో పేతో వైనతేయసమో జవే. ౧౫

తేస్సృష్టా బహుసాహస్రా దశగ్రీవవధే రతాః,
అప్రమేయబలా వీరా విక్రాంతాః కామరూపిణః. ౧౬

మేరుమందరసంకాశా వపుష్మంతో మహాబలాః,
ఋక్షవానరగోపుచ్ఛాః క్షిప్రమేవాభిజజ్ఞిరే. ౧౭

యస్య దేవస్య యద్రూపం వేషో యశ్చపరాక్రమః,
అజాయత సమ స్తేన తస్య తస్య సుతః పృథక్. ౧౮
గోలాంగూలీషు చోత్పన్నాః కేచి త్సమ్మత విక్రమాః,
ఋక్షీషుచ తథా జాతా వానరాః కిన్నరీషుచ. ౧౯

బృహస్పతియు, వానరశ్రేష్ఠులనందఱిలో శ్రేష్ఠుండును బుద్ధిమంతుఁడు నగు తారుఁ డను గొప్పవానరునిం బుట్టించెను. ౧౦

కుబేరునకు మంచికాంతిగల గంధమాదనుఁ డను వానరుఁడు కొడుకయ్యెను; విశ్వకర్మ నలుఁ డను గొప్పకోఁతిని బుట్టించెను. ౧౧

అగ్నిహోత్రునిపుత్త్రుం డగు నీలుండు శ్రీమంతుండై యగ్నిదేవుని కాంతితో సరియగు కాంతి గలిగి, కాంతిచేతను గీర్తిచేతను బరాక్రమముచేతను కోఁతులనందఱ నతిశయించెను. ౧౨

రూపధనంబుతోఁగూడిన యశ్వినీదేవతలు రూపమున గారవింపఁబడిన మైందద్వివిదులం బుట్టించిరి. ౧౩

వరుణునకు సుషేణుం డను వానరశ్రేష్ఠుఁడు పుట్టెను; పర్జన్యునకు మహాబలుం డగు శరభుండు పుట్టెను. ౧౪

వాయుదేవునకు శ్రీమంతుండై పరాక్రమశాలియై వజ్రముంబోలె నభేద్యమగు దేహముగలిగి వేగమునందు గరుత్మంతునకు సాటియై యున్న హనుమంతుఁడు పుట్టెను. ౧౫

మఱియుఁ బెక్కు సహస్రములసంఖ్యగలవారు రావణవధమం దాసక్తులై కొలందిలేనిబలంబు గలిగి వీరులై పరాక్రమించినవారలై కామరూపులై యుండు వానరులు సృజింపఁబడిరి. ౧౬

మేరుపర్వతముతోను మందరనగంబుతోను సరివచ్చుచు దృఢం బగు శరీరంబు గలిగి యధికబలములై యుండు నెలుఁగుగొడ్డులును గోఁతులును గొండముచ్చులును శీఘ్రంబుగఁ బుట్టినవి. ౧౭

ఏదేవున కేరూపము ఏవేషము ఏపరాక్రమము గలిగియుండునో ఆదేవునికొడుకు ఆరూపము ఆవేషము ఆపరాక్రమమునే గలిగియుండెను. ౧౮

అధికపరాక్రమశాలు రగు కొందఱు వానరులు కొండముచ్చులందును గొందఱు ఎలుఁగుగొడ్డులందును గొందఱు కిన్నరస్త్రీలయందును జిత్రవిచిత్రముగాఁ బుట్టిరి. ౧౯

దేవా మహర్షిగంధర్వా స్తార్క్ష్యా యక్షా యశస్వినః,
నాగాః కింపురుషాశ్చైవ సిద్ధవిద్యాధరోరగాః. ౨౦
బహవో జనయామాసు ర్హృష్టా స్తత్ర సహస్రశః,
వానరా న్సుమహాకాయా న్సర్వా న్వై వనచారిణః. ౨౧
అప్సరస్సుచ ముఖ్యాసు తథా విద్యాధరీషు చ,
నాగకన్యాసు చ తథా గంధర్వీణాం తనూషుచ. ౨౨
కామరూపబలోపేతా యథాకామం విచారిణః,
సింహశార్దూలసదృశా దర్పేణచ బలేనచ. ౨౩

శిలాప్రహరణాస్సర్వే సర్వే పాదపయోధినః,
నఖదంష్ట్రాయుధాస్సర్వే సర్వే సర్వాస్త్రకోవిదాః. ౨౪

విచాలయేయుశ్శైలేంద్రాన్భేదయేయుస్స్థిరా న్ద్రుమా న్,
క్షోభయేయుశ్చ వేగేన సముద్రం సరితాం పతిమ్. ౨౫

దారయేయుః క్షితిం పద్భ్యామాప్లవేయుర్మహార్ణవమ్,
నభస్థ్సలం విశేయుశ్చ గృహ్ణీయురపి తోయదా న్. ౨౬

గృహ్ణీయురపి మాతంగా న్మత్తా న్ప్రవ్రజతో వనే,
నర్దమానాశ్చ నాదేన పాతయేయుర్విహంగమా న్. ౨౭
ఈదృశానాం ప్రసూతాని హరీణాం కామరూపిణామ్,
శతం శతసహస్రాణి యూథపానాం మహాత్మనామ్. ౨౮
తే ప్రధానేషు యూథేషు హరీణాం హరియూథపాః,
బభూవు ర్యూథపశ్రేష్ఠా న్వీరాంశ్చాజనయ న్హరీ న్. ౨౯

కీర్తిమంతులగు దేవతలును, మహర్షులును, గంధర్వులును, గరుడులును, యక్షులును, దిగ్గజంబులును, కింపురుషులును, సిద్ధులును, విద్యాధరులును, ఉరగులును సంతోషముతో నప్సరసలందును, విద్యాధరస్త్రీలయందును, నాగకన్యలయందును, గంధర్వస్త్రీలయందును వనంబులందుఁ దిరుగువారును, మహాకాయులు నగు వానరులనందఱ వేనవేలుఁగఁ బుట్టించిరి. ౨౦-౨౨

ఆవానరులు ఇచ్ఛకువచ్చినట్లు రూపంబును బలంబును గలిగి యిచ్ఛకు వచ్చినట్లు సంచరించుచు దర్పబలంబులచే సింహవ్యాఘ్రంబులతో సరివచ్చుచు నుండిరి. ౨౩

ఆవానరులందఱు ఱాళ్లే యాయుధముగాఁ గలిగి, పెద్దపెద్ద వృక్షంబులతో యుద్ధముసేయుచు గోళ్లను గోఱలతోనుం బ్రహరింపుచు సమస్తాస్త్రంబుల నెఱింగియుండిరి. ౨౪

ఆవానరులు గొప్ప పర్వతంబులఁ గదిలింపఁగలరు; గొప్ప వృక్షంబులఁ బెఱికివైవఁగలరు; నదులకుఁ బెనిమిటియైన సముద్రునిఁగూడఁ గలఁత పడఁజేయంగలరు. ౨౫

ఆవానరులు పాదములతో భూమిని బగులఁగొట్టఁగలరు; ఎగిరి సముద్రమును దాఁటఁగలరు; ఆకాశమునుం బ్రవేశింపఁగలరు; మేఘములనుం జేతులతోఁ బట్టుకొనఁగలరు. ౨౬

ఆవానరులు అరణ్యంబున మదించి పరుగులెత్తుచున్న యేనుఁగులం బట్టుకొనంగలరు; వా రఱచినట్టియున ఆధ్వనికిఁ బక్షులు సైతము క్రిందంబడును.

ఇట్టిశక్తిగలవారును ఇచ్ఛకువచ్చిన రూపును గైకొనసమర్థులును గొప్ప ధైర్యము గలవారు నగు సేనానాయకులైన వానరులు నూఱులక్షలు పుట్టిరి.

ఆవాలి మొదలగు వానరసేనానాయకులు ప్రధానంబు లగు వానరసమూహంబులందు సేనానాయకులలో ముఖ్యులుగా నుండిరి; వారు పరాక్రమశాలులగు వానరులం బుట్టించిరి. ౨౭

అన్యే ఋక్షవతః ప్రస్థానవతస్థు స్సహస్రశః,
అన్యే నానావిధా ఞ్ఛైలా న్భేజిరే కాననానిచ. ౩౦
సూర్యపుత్రం చ సుగ్రీవం శక్రపుత్రం చ వాలినమ్,
భ్రాతరావుపతస్థుస్తే సర్వఏవ హరీశ్వరాః. ౩౧
నళం నీలం హనూమంతమన్యాంశ్చ హరియూథపా న్. ౩౧½
తే తార్క్ష్యబలసంపన్నా స్సర్వే యుద్ధవిశారదాః,
విచరంతో౽ర్దయ న్దర్పాత్సింహవ్యాఘ్రమహోరగా న్. ౩౨½

తాంశ్చ సర్వా న్మహాబాహు ర్వాలీవిపులవిక్రమః,
జుగోప భుజవీర్యేణ ఋక్షగోపుచ్ఛవానరా న్. ౩౩½

తైరియం పృథివీ శూరై స్సపర్వతవనార్ణవా,
కీర్ణా వివిధసంస్థానై ర్నానావ్యంజనలక్షణైః. ౩౪½

తై ర్మేఘబృందాచలకూటకల్పైః
మహాబలై ర్వానరయూథపాలైః,
బభూవ భూ ర్భీమశరీరరూపై
స్సమావృతా రామసహాయహేతోః. ౩౫½

శ్రీమద్బాలకాణ్డే, సప్తదశస్సర్గః.

అష్టాదశస్సర్గః

నిర్వృత్తే తు క్రతౌ తస్మి న్హయమేధే మహాత్మనః,
ప్రతిగృహ్య సురా భాగా న్ప్రతిజగ్ము ర్యథాగతమ్. ౧

మఱికొందఱు వానరులు ఋక్షవత్పర్వతము నెత్తములందు నివసించిరి; మఱికొందఱు నానావిధంబులగు పర్వతంబుల నరణ్యంబుల నాశ్రయించిరి. ౩౦

ఆవానరశ్రేష్ఠులందఱును సుగ్రీవుని వాలిని నలుని నీలుని హనుమంతుని మఱియు నితరులగు వానరసేనానాయకులనుం గొలుచుచుండిరి. ౩౧, ౩౧½

ఆవానరులందఱు గరుడున కున్న బలము గలిగి యుద్ధమునందు నేర్పరులై దర్పంబున సింహంబులను బెద్దపులులను గొప్ప సర్పంబులను నొప్పించుచుఁ దిరుగుచుండిరి. ౩౨½

గొప్పచేతులును గొప్పపరాక్రమమునుం గల వాలి, యా యెలుంగు గొడ్డుల గొండముచ్చులఁ గోఁతుల నందఱ బాహుపరాక్రమముచేఁ బాలింపుచుండెను. ౩౩½

వారలందఱు నానావిధంబులైన యాకారంబులును నానావిధములుగా నుండు నాయాదేహమునకును ఆయాజాతికినిం గల గుఱుతులునుం గలిగి శూరులై భూమండలంబులోని పర్వతంబులయందును వనంబులందును ద్వీపంబులందంతటను వ్యాపించియుండిరి. ౩౪½

మేఘసమూహంబులను గొండకొమ్ములనుం బోలినవారును అధికం బగు బలముగలవారును వెఱపు పుట్టించు శరీరాకృతులు గలవారు నగు నావానరసేనానాయకులు రామునకు సహాయము సేయుం నిమిత్తము భూమండలంబంతయు వ్యాపించియుండిరి. ౩౫½

ఇది పదునేడవ సర్గము.

పదునెనిమిదవ సర్గము

మహాత్ముం డగు నాదశరథుని యశ్వమేధంబును బుత్రకామేష్టియునుం గాఁగానే దేవతలు హవిర్భాగంబులం బుచ్చుకొని వచ్చినరీతి మఱల వెళ్లిరి. ౧

సమాప్తదీక్షానియమః పత్నీగణసమన్వితః,
ప్రవివేశ పురీం రాజా సభృత్యబలవాహనః. ౨

యథార్హం పూజితాస్తేన రాజ్ఞావై పృథివీశ్వరాః,
ముదితాః ప్రయయుర్దేశాన్ ప్రణమ్య మునిపుంగవమ్. ౩

శ్రీమతాం గచ్ఛతాం తేషాం స్వపురాణి పురాత్తతః,
బలాని రాజ్ఞాం శుభ్రాణి ప్రహృష్టాని చకాశిరే. ౪

గతేషు పృథివీశేషు రాజా దశరథస్తదా,
ప్రవివేశ పురీం శ్రీమాన్ పురస్కృత్య ద్విజోత్తమాన్. ౫
శాంతయా ప్రయయా సార్థం ఋశ్యశృంగస్సుపూజితః,
అన్వీయమానో రాజ్ఞాథ సానుయాత్రేణ ధీమతా. ౬

ఏవం విసృజ్య తాన్ సర్వాన్రాజా సంపూర్ణమానసః,
ఉవాచ సుఖిత స్తత్ర పుత్రోత్పత్తిం విచింతయన్. ౭

తతో యజ్ఞే సమాప్తే తు ఋతూనాం షట్సమత్యయుః. ౭½
తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ. ౮
నక్షత్రేఽదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు,
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతావిందునా సహ. ౯
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతమ్,
కౌసల్యాఽజనయద్రామం సర్వలక్షణసంయుతమ్. ౧౦
విష్ణోరర్థం మహాభాగం పుత్రమైక్ష్వాకవర్ధనమ్. ౧౦½

దశరథమహారాజు యాగదీక్షానియమము ముగిసినపిమ్మట భార్యలతోను భృత్యులతోను సైన్యములతోను వాహనములతోనుం గూడి పట్టణమును బ్రవేశింప నుద్యుక్తుఁడయ్యెను. ౨

యాగమునకువచ్చిన రాజులందఱును దశరథునిచేఁ దమతమ యోగ్యతకుఁదగినట్లు పూజింపఁబడి సంతసమునొంది, మునిశ్రేష్ఠుఁ డగు వసిష్ఠుని నమస్కరించి తమతమ దేశంబులకుఁ బోయిరి. ౩

ఆయయోధ్యాపురంబునుండి తమతమ పట్టణంబులకుఁ బోవుచున్న శ్రీమంతులగు నారాజులసైన్యంబులు దశరథునిచే నీఁబడిన వస్త్రాదులచేఁ దెల్లసివిగా సంతసంబుగలవై ప్రకాశించినవి. ౪

రాజులందఱు బోయినపిమ్మట శ్రీమంతుఁ డగు దశరథమహారాజు బ్రాహ్మణశ్రేష్ఠుల మున్నిడుకొని యయోధ్యాపట్టణమును బ్రవేశించెను. ౫

అంత ఋశ్యశృంగుఁడు శాంతాదేవితోఁగూడఁ జక్కఁగాఁ బూజింపఁబడి బుద్ధిమంతుం డగు రోమపాదమహారాజు భృత్యులతోఁగూడఁ దన్నువెంబడింపఁగాఁ బోయెను. ౬

ఈప్రకారము బ్రాహ్మణశ్రేష్ఠులందఱు వారివారి వాసస్థానముల కంపి, దశరథమహారాజు సంపూర్ణమనోరథుఁడై కొడుకు లెప్పుడు పుట్టుదురో యని యాలోచించుచు సుఖముగా నుండెను. ౭

అశ్వమేధయాగము ముగిసినపిమ్మట నొకసంవత్సరము కడచినది. ౭౫

అంతఁ గౌసల్యాదేవి పండ్రెండవది యగు చైత్రమాసమునందు నవమీతిథియందుఁ బునర్వసూనక్షత్రమందు సూర్యాంగారక శనిబృహస్పతిశుక్రులైదుగురును దమతమ యుచ్చస్థానంబులగు మేషమకరతులాకర్కాటకమీనంబులందుండఁగా నందు బృహస్పతి చంద్రునితోఁ జేరియుండఁగాఁ గర్కాటలగ్నమందు సమస్తలోకనాయకుండును సమస్తలోకంబులచే నమస్కరింపఁబడువాఁడును సమస్తశుభలక్షణంబులతోనుం గూడియుండువాఁడును ఇక్ష్వాకువంశంబునందుఁ బుట్టినవారి నభివృద్ధిఁబొందించువాఁడును మహాభాగ్యశాలియు విష్ణుదేవునిలోని సగంబు నైన రాముం డను కొడుకును బ్రసవించెను. ౮-౧౦౫

కౌసల్యా శుశుభే తేన పుత్రేణామితతేజసా,
యథా వరేణ దేవానా మదితి ర్వజ్రపాణినా. ౧౧½
భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః,
సాక్షాద్విష్ణోశ్చతుర్భాగస్సర్వై స్సముదితో గుణైః. ౧౨½

అథ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రాఽజనయత్సుతౌ,
వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణోరర్ధసమన్వితౌ. ౧౩½

పుష్యే జాతస్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః,
సార్పే జాతౌతు సౌమిత్రీ కుళీరేఽభ్యుదితే రవౌ. ౧౪½

రాజ్ఞః పుత్రా మహాత్మానశ్చత్వారో జజ్ఞిరే పృథక్,
గుణవంతో ఽనురూపాశ్చ రుచ్యా ప్రోష్ఠపదోపమాః. ౧౫½

జగుః కళంచ గంధర్వా ననృతు శ్చాప్సరోగణాః. ౧౬
దేవదుందుభయో నేదుః పుష్పవృష్టిశ్చ ఖాచ్చ్యుతా,
ఉత్సవశ్చ మహా నాసీ దయోధ్యాయాం జనాకులః. ౧౭
రథ్యాశ్చ జనసంబాధా నటనర్తకసంకులాః,
గాయనైశ్చ విరావిణ్యో వాదనైశ్చ తథాపరైః. ౧౮

ప్రదేయాంశ్చ దదౌ రాజా సూతమాగధవందినామ్,
బ్రాహ్మణేభ్యో దదౌ విత్తం గోధనాని సహస్రశః. ౧౯

అతీత్యైకాదశాహం తు నామకర్మ తథాఽకరోత్. ౧౯½

కౌసల్యాదేవి కొలందిలేని కాంతితోఁగూడిన యాకొడుకుం బొంది దేవశ్రేష్ఠుం డగు నింద్రునింబొందిన యదితియట్లు ప్రకాశించెను. ౧౧½

సాక్షాద్విష్ణుదేవునిలో సనిమిదవయంశంబైనవాఁడును సమస్తగుణంబులతోనుంగూడినవాఁడును సత్యపరాక్రముండు నగు భరతుం డనువాఁడు కైకేయియందుఁ బుట్టెను. ౧౨½

అంతఁ బరాక్రమశాలురును సమస్తాస్త్రంబుల నెఱింగినవారు విష్ణుదేవుని యంశంబులం బుట్టినవారును నగు లక్ష్మణశత్రుఘ్నులను కొడుకు లిద్దఱు సుమిత్రకు జన్మించిరి. ౧౩½

నిర్మలం బగు బుద్ధిగల భరతుఁడు పుష్యమీనక్షత్రమందు మీనలగ్నమందుఁ బుట్టెను; లక్ష్మణశత్రుఘ్నులు ఆశ్రేషానక్షత్రమందుఁ గర్కాటలగ్నమధ్యాహ్నంబునఁ బుట్టిరి. ౧౪½

దశరథమహారాజునకుఁ దనతో సమానులైనవారును మహాత్ములును గుణవంతులును గాంతిచేఁ బూర్వాభాద్రోత్తరాభాద్రారూపంబులైన నాలుగు నక్షత్రంబులతో సరివచ్చువారునగు నలువురు కొడుకులు పుట్టిరి. ౧౫½

గంధర్వులు మధురముగాఁ బాడిరి; అప్సరస లాడిరి; దేవతలు భేరులు వాయించిరి; ఆకాశంబునుండి పుష్పవృష్టి గురిసినది; అయోధ్యయందు జనసమూహముచే నిబిడమై గొప్పవేడుక జరిగినది. ౧౬, ౧౭

రాజమార్గంబు లన్నియు జనసమూహముచే నిబిడములై రసభావంబుల నభినయించు నటనర్తకులచే నిండి పాటలచేతను వాద్యములచేతను మఱియు నితరములగు వందిమాగధులు చేయు స్తుతివాక్యములచేతను శబ్దాయమానములుగా నయినవి. ౧౮

దశరథమహారాజు పౌరాణికులకును వంశావళిం గీర్తించువారలకును స్తుతిపాఠకులకును బారితోషికంబుల నిచ్చెను; బ్రాహ్మణులకు ధనంబును గోవులను వేనవేలుగా నిచ్చెను. ౧౯

రాముఁడు పుట్టినది మొదలు పండ్రెండవదినము గడవఁగానే దశరథమహారాజు కొడుకులకు నామకరణము చేసెను. ౧౯½

జ్యేష్ఠం రామం మహాత్మానం భరతం కైకయీసుతమ్. ౨౦
సౌమిత్రిం లక్ష్మణ మితి శత్రుఘ్న మపరం తథా,
వసిష్ఠః పరమప్రీతో నామాని కురుతే తదా. ౨౧
బ్రాహ్మణాన్ భోజయామాస పౌరాన్ జానపదానపి,
అదదాద్బ్రాహ్మణానాంచ రత్నౌఘమమితం బహు. ౨౨

తేషాం జన్మక్రియాదీని సర్వకర్మాణ్యకారయత్. ౨౨½

తేషాం కేతు రివ జ్యేష్ఠో రామో రతికరః పితుః,
బభూవ భూయో భూతానాం స్వయంభూరివ సమ్మతః. ౨౩½

సర్వే వేదవిద శ్శూరా స్సర్వే లోకహితే రతాః,
సర్వే జ్ఞానోపసంపన్నా స్సర్వే సముదితా గుణైః. ౨౪½

తేషామపి మహాతేజా రామ స్సత్యపరాక్రమః,
ఇష్ట స్సర్వస్య లోకస్య శశాంక ఇవ నిర్మలః. ౨౫½

గజస్కంధేఽశ్వపృష్ఠేచ రథచర్యాసు సమ్మతః,
ధనుర్వేదేచ నిరతః పితృశుశ్రూషణే రతః. ౨౬½

బాల్యాత్ప్రభృతి సుస్నిగ్ధో లక్ష్మణో లక్ష్మివర్ధనః,
రామస్య లోకరామస్య భ్రాతుర్జ్యేష్ఠస్య నిత్యశః. ౨౭½

వసిష్ఠుం డప్పుడు సంతోషంబున జ్యేష్ఠునకు రాముండనియుఁ గైకయి కొడుకునకు భరతుం డనియు సుమిత్రకొడుకులలో నొకనికి లక్ష్మణుం డనియు మఱియొకనికి శత్రుఘ్నుఁ డనియుఁ బేర్లు పెట్టెను. ౨౦,౨౧

అంత నాదశరథుండు పట్టణంబుల గ్రామంబుల నుండునట్టి బ్రాహ్మణులకు భోజనం బిడెను; బ్రాహ్మణులకుఁ గొలందిలేని రత్నసమూహంబు నధికముగా నిచ్చెను. ౨౨

దశరథుఁడు కొడుకులకు జాతకర్మ మొదలగు సమస్తకర్మంబులను (అన్నప్రాశనచౌలోపనయనంబులను) జేయించెను. ౨౨

ఆకొడుకులలోఁ బెద్దవాఁడును గుణంబులచే నధికుఁడు కావున ధ్వజమువలెఁ బ్రకాశించు చున్నవాఁడు నగు రాముఁడు తండ్రికి ఇతరులకన్న నధికముగా సంతోషము సేయుచు బ్రహ్మదేవుఁడుంబోలె సమస్తప్రాణులకు మిక్కిలి యిష్టుఁడుగ నుండెను. ౨౩

దశరథుని కొడుకులందఱు వేదంబుల నెఱింగినవారుగను యుద్ధములందు భయములేనివారుగను లోకమునకు మేలుగోరువారలుగను వేదార్థంబు దెలిసినవారుగను దయమొదలగుసద్గుణంబులతోఁ గూడినవారుగనుండిరి. ౨౪

వారిలోను రాముఁడు అధికమయినప్రతాపమును ఎచ్చటనైనను వ్యర్థముకాని పరాక్రమమునుంగలిగి కళంకములేని చంద్రుఁడుంబోలె సమస్తలోకంబులకుం బ్రియుఁడై యుండెను. ౨౫

రాముఁడు ఏనుఁగుమూఁపునందును గుఱ్ఱమువీఁపునందును రథంబులందును ఎక్కి యుద్ధంబు సేయసమర్థుం డని యందఱు నొప్పుకొనిరి; మఱియు రాముఁడు విలువిద్యమొదలగు విద్యలందు మిక్కిలి సమర్థుండై పితృసేవయందాసక్తుఁడుగా నుండెను. ౨౬

అనంతావతారము కావున భక్తులకు సంపద్వృద్ధిఁ జేయునట్టి లక్ష్మణుండు తనకు జ్యేష్ఠభ్రాతయు లోకంబులనంతయు రమింపఁజేయువాఁడు నగు రామునియందు బాల్యము మొదలుగా నెల్లప్పుడును మిక్కిలి స్నేహము గలవాఁ డయ్యెను. ౨౭

సర్వప్రియకరస్తస్య రామస్యాపి శరీరతః,
లక్ష్మణో లక్ష్మిసంపన్నో బహిఃప్రాణ ఇవాపరః. ౨౮॥

నచ తేన వినా నిద్రాం లభతే పురుషోత్తమః,
మృష్టమన్నముపానీత మశ్నాతి నచ తం వినా. ౨౯॥

యదా హి హయమారూఢో మృగయాం యాతి రాఘవః,
తదైనం పృష్ఠతోఽన్వేతి సధనుః పరిపాలయన్. ౩౦॥
భరతస్యాపి శత్రుఘ్నో లక్ష్మణావరజోహి సః,
ప్రాణైః ప్రియతరో నిత్యం తస్య చాసీత్తథాప్రియః. ౩౧॥

స చతుర్భిర్మహాభాగైః పుత్రైర్దశరథః ప్రియైః,
బభూవ పరమప్రీతో దేవైరివ పితామహః. ౩౨॥

తే యదా జ్ఞానసంపన్నాస్సర్వే సముదితా గుణైః,
హ్రీమంతః కీర్తిమంతశ్చ సర్వజ్ఞా దీర్ఘదర్శినః. ౩౩॥
తేషామేవం ప్రభావానాం సర్వేషాం దీప్తతేజసామ్,
పితా దశరథో హృష్టో బ్రహ్మాలోకాధిపో యథా. ౩౪॥

తేచాపి మనుజవ్యాఘ్రా వైదికాధ్యయనే రతాః,
పితృశుశ్రూషణరతా ధనుర్వేదే చ నిష్ఠితాః. ౩౫॥

సంపదతోఁ గూడియుండు లక్ష్మణుం డారామునకు ఆతనిదేహమునకన్నను సంతోషముగల్గించుచు దేహమునకు వెలుపలనుండు మఱియొక ప్రాణం బనఁదగి యుండెను. ౨౮

పురుషశ్రేష్ఠుం డగు నారామునకు ఆలక్ష్మణుఁడు లేనట్టైన నిద్రయైనను రాదు; మఱియు నాలక్ష్మణుని విడిచి శ్రేష్ఠమైన యాహారంబును భుజింప నిచ్చపుట్టదు. ౨౯

రాముం డెప్పుడు గుఱ్ఱమునెక్కి వేఁటకుఁబోవునో అప్పుడే యాలక్ష్మణుఁడు విల్లు చేతంబూని యాతని రక్షింపుచు వెంటనే వెంబడించును. ౩౦

శత్రుఘ్నుఁడు లక్ష్మణుని తమ్ముఁడగుటంజేసి యతనికిం గల గుణసంపత్తి గలవాఁడు కావున భరతునకుఁ బ్రాణంబులకన్న నధికప్రియుం డయ్యెను. ఆప్రకారముగానే భరతుండును శత్రుఘ్నునకు అధికప్రియుఁడుగా నుండెను. ౩౧

ఆదశరథుఁడు మహాభాగ్యశాలురును బ్రియులు నగు నలువురు కొడుకులచేత నలువురు దిక్పాలకులచేత బ్రహ్మదేవుఁడుం బోలె మిక్కిలి సంతసించియుండెను. ౩౨

ఆరామలక్ష్మణ భరతశత్రుఘ్నులు ఎప్పుడు శాస్త్రంబులనెఱింగి సమస్తసద్గుణంబులుం గలిగి, తప్పుకార్యంబులవలన లజ్జించుచు, "మంచిగుణంబులు గలవారు; చక్కఁగా శాస్త్రంబుల నెఱింగినవారు" అనెడు కీర్తినొంది, సర్వజ్ఞులుగాను, దీర్ఘాలోచన గలవారుగాను ఐరో, అప్పుడు ఇంతటి ప్రభావంబుతోఁగూడి తేజరిల్లుచున్న యారామలక్ష్మణభరతశత్రుఘ్నులతండ్రి దశరథుఁడు, బ్రహ్మలోకాధిపతియుంబోలె సంతసించియుండెను. ౩౩, ౩౪

ఆరామలక్ష్మణభరతశత్రుఘ్నులు పురుషశ్రేష్ఠులు కావునఁ దండ్రి మెచ్చుటచే విఱ్ఱవీఁగి సోమరులుగాక మఱియుఁ, నినుమడిగా స్మృతులు మొదలగువానిం జదువుటయందును, దండ్రికి శుశ్రూష సేయుటయందును, విలువిద్యయందును ఆసక్తులైయుండిరి. ౩౫

అథ రాజా దశరథ స్తేషాం దారక్రియాం ప్రతి,
చింతయామాస ధర్మాత్మా సోపాధ్యాయస్సబాంధవః. ౩౬॥
తస్య చింతయమానస్య మంత్రిమధ్యే మహాత్మనః,
అభ్యగచ్ఛన్మహాతేజా విశ్వామిత్రో మహామునిః. ౩౭॥

స రాజ్ఞో దర్శనాకాంక్షీ ద్వారాధ్యక్షానువాచ హ,
శీఘ్రమాఖ్యాత మాం ప్రాప్తం కౌశికం గాధినస్సుతమ్. ౩౮॥

తచ్ఛ్రుత్వా వచనం త్రాసాద్రాజ్ఞో వేశ్మ ప్రదుద్రువుః,
సంభ్రాంతమనసస్సర్వే తేన వాక్యేన చోదితాః. ౩౯॥
తే గత్వా రాజభవనం విశ్వామిత్రమృషిం తదా,
ప్రాప్తమావేదయామాసు ర్నృపాయైక్ష్వాకవే తదా. ౪౦॥
తేషాం తద్వచనం శ్రుత్వా సపురోధాస్సమాహితః,
ప్రత్యుజ్జగామ తం హృష్టో బ్రహ్మాణ మివ వాసవః. ౪౧॥

తం దృష్ట్వా జ్వలితం దీప్తతపసం సంశితవ్రతమ్,
ప్రహృష్టవదనో రాజా తతోఽర్ఘ్యముపహారయత్. ౪౨॥

స రాజ్ఞః ప్రతిగృహ్యార్ఘ్యం శాస్త్రదృష్టేన కర్మణా,
కుశలం చావ్యయం చైవ పర్యపృచ్ఛన్నరాధిపమ్. ౪౩॥

పురే కోశే జనపదే బాంధవేషు సుహృత్సు చ,
కుశలం కౌశికో రాజ్ఞః పర్యపృచ్ఛ త్సుధార్మికః. ౪౪॥

అంత ధర్మబుద్ధి యగు నాదశరథమహారాజు కొడుకుల వివాహమును గుఱించి పురోహితుని బంధువులనుంగూడి యాలోచించెను. ౩౬॥

ధర్మంబునం దాసక్తిగల యాదశరథమహారాజు మంత్రులతోఁ గొడుకుల వివాహమునుగుఱించి యాలోచింపుచుండఁగా తపోవిశేషంబునం గల్గిన ప్రభావం బధికముగాఁగల విశ్వామిత్రమహాముని వచ్చెను. ౩౭॥

ఆవిశ్వామిత్రుఁడు రాజును జూడఁగోరి, "మీరలు కుశికవంశంబున బుట్టినవాఁడును గాధిపుత్రుండు నగు నేను వచ్చియున్నా నని, రాజుతోఁ జెప్పుఁడు" అని ద్వారపాలకులతోఁ జెప్పెను. ౩౮॥

ద్వారపాలకులందఱు విశ్వామిత్రునిమాట విని భయంబునఁ గలఁత వడిన మనస్సుతో రాజగృహము గూర్చి పరుగులిడిరి. ౩౯॥

ఆద్వారపాలకులు రాజగృహంబునకుఁ బోయి, "విశ్వామిత్రుఁ డను ఋషి యిప్పుడు వచ్చియున్నాఁడు" అని యిక్ష్వాకువంశంబునం బుట్టిన దశరథమహారాజునకుఁ దెల్పిరి. ౪౦॥

ఆద్వారపాలకుల మాటను విని దశరథుఁడు పురోహితునింగూడి ఎచ్చరికగలిగినవాఁడై సంతసించి బ్రహ్మదేవుని దేవేంద్రుండుబోలె నావిశ్వామిత్రు నెదుర్కొనెను. ౪౧॥

అంత శరీరకాంతిచే జ్వలింపుచు నధికం బగు తపస్సును దీక్ష్ణం బగు వ్రతమునుం గలిగియున్న యావిశ్వామిత్రునిం జూచి సంతుష్టుండై యాయనకుఁ బురోహితునిచే నర్ఘ్య మిప్పించెను. ౪౨॥

ఆవిశ్వామిత్రుఁడు యథాశాస్త్రంబుగ దశరథమహారాజిచ్చిన యర్ఘ్యమును స్వీకరించి యాదశరథమహారాజును "నీకు క్షేమమా! అపాయములేక యున్నదా" అని యడిగెను. ౪౩॥

మిక్కిలి ధార్మికుం డగు నావిశ్వామిత్రుండు "నీపట్టణమును బొక్కసమును దేశమును ఉపద్రవములు లేకయున్నవా? నీబంధువులు స్నేహితులును క్షేమముగ నున్నారా?" అని చక్కఁగా దశరథమహారాజు నడిగెను. ౪౪॥

అపి తే సన్నతాస్సర్వే సామంతా రిపవో జితాః?,
దైవంచ మానుషంచాపి కర్మ తే సాధ్వనుష్ఠితమ్?. ౪౫॥

వసిష్ఠంచ సమాగమ్య కుశలం మునిపుంగవః,
ఋషీంశ్చ తాన్ యథాన్యాయంమహాభాగా నువాచహ. ౪౬॥
తే సర్వే హృష్టమనస స్తస్య రాజ్ఞో నివేశనమ్,
వివిశుః పూజితా స్తత్ర నిషేదుశ్చ యథార్హతః. ౪౭॥
అథ హృష్టమనా రాజా విశ్వామిత్రం మహామునిమ్,
ఉవాచ పరమోదారో హృష్ట స్తమభిపూజయన్. ౪౮॥
యథాఽమృతస్య సంప్రాప్తి ర్యథా వర్ష మనూదకే,
యథా సదృశదారేషు పుత్రజన్మాఽప్రజస్య చ. ౪౯॥
ప్రణష్టస్య యథా లాభో యథా హర్షో మహోదయే,
తథైవాగమనం మన్యే స్వాగతం తే మహామునే. ౫౦॥

కం చ తే పరమం కామం కరోమి కిము హర్షితః,
పాత్రభూతోఽసి మే బ్రహ్మన్ దిష్ట్యాప్రాప్తోఽసి కౌశిక. ౫౧॥

అద్య మే సఫలం జన్మ జీవితంచ సుజీవితమ్. ౫౨
పూర్వంరాజర్షిశబ్దేన తపసా ద్యోతితప్రభః,
బ్రహ్మర్షిత్వమనుప్రాప్తః పూజ్యోఽసి బహుధా మయా. ౫౩

తదద్భుత మిదం బ్రహ్మన్ పవిత్రం పరమం మమ,
శుభక్షేత్రగతశ్చాహం తవ సందర్శనాత్ప్రభో. ౫౪

నీకుఁ బొరుగురాజులందఱు లొంగియున్నారా; శత్రువులు జయింపఁ
బడిరా? దేవతాసంబంధియైన యజ్ఞము మొదలయినకర్మమును మనుష్యసంబంధి
యగు సామదానభేదదండాదులును నీకు సరిగాఁ జేయఁబడుచున్నవా? అని
విశ్వామిత్రుఁడు దశరథుని అడిగెను. ౪౫

మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు వసిష్ఠుని మఱియు మహాత్ములగు నితర
మునులను జేరి యథాన్యాయంబుగ వారివారి క్షేమంబు నడిగెను. ౪౬

ఆఋషులందఱు సంకసించి యాదశరథమహారాజు సభను బ్రవేశించిరి;
అచ్చట వారివారి యోగ్యతకుఁదగినట్లు కూర్చుండిరి. ౪౭

అంతఁ బరమదాతయగు దశరథుఁడు సంతోషవిశేషంబున గగుర్పాటు
నొందినవాఁడై యావిశ్వామిత్రమహామునిని బ్రస్తుతింపుచు నిట్లని పలికెను. ౪౮

విశ్వామిత్రుఁడా! అమృతములబ్ధమగుట యెట్టిదో నిర్జలప్రదేశమందు
వానగురియుట యేలాటిదో సంతానము లేనివానికి సజాతీయయైన భార్య
యందుఁ గొడుకుపుట్టుట యెటువంటిదో అగుపడకపోయిన నిక్షేపము మఱల
దొరకుట యేరీతిదో ఉత్సవారంభమందు సంతోషముగల్గుట యెట్లో నేను
గొడుకుల వివాహమునుగుఱించి యాలోచించుచుండఁగా నీవు వచ్చుట
యాలాటిదే యని తలఁచెద; నీకు స్వాగతంబగుఁగాక. ౪౯, ౫౦

బ్రాహ్మణుఁడవైన విశ్వామిత్రుఁడా! నీ ముఖ్యమైన కోరిక యెద్ది?
దాని నే నేవిధంబునఁ జేయవలయును ఆనతిమ్ము; నీవు నాకు దానయోగ్యుఁడవు;
నాభాగ్యంబున నీ విచ్చోటికి విచ్చేసితివి. ౫౧

ఇప్పుడు నాపుట్టుక సఫలంబైనది నాబ్రతుకు మంచిబ్రతుకైనది. ౫౨

నీవు మొదట రాజర్షివై యటువెనుక సూర్యాదికాంతులకుఁ బ్రకా
శముగల్గించు తపస్సునొందుటంజేసి బ్రహ్మర్షివైతివి, కావున బహువిధంబుల
నీవు నాకుఁ బూజ్యుఁడవు. ౫౩

విశ్వామిత్రుఁడా! అట్టి నీవు వచ్చుట మిక్కిలి యాశ్చర్యము! నాకుఁ
జాలఁ బరిశుద్ధిని గల్గించునది; నిన్నుఁ జూచుటవలన నేను బుణ్యస్థలంబునం
దుండువాఁడనైతిని. ౫౪

బ్రూహి యత్ప్రార్థితం తుభ్యం కార్యమాగమనం ప్రతి,
ఇచ్ఛామ్యనుగృహీతోఽహం త్వదర్థపరివృద్ధయే. ౫౫

కార్యస్య న విమర్శంచ గన్తుమర్హసి కౌశిక,
కర్తా చాహమశేషేణ దైవతం హి భవాన్మమ. ౫౬

మమ చాయ మనుప్రాప్తో మహానభ్యుదయో ద్విజ,
తవాగమనజః కృత్స్నో ధర్మశ్చానుత్తమో మమ. ౫౭

ఇతి హృదయసుఖం నిశమ్య వాక్యం
శ్రుతిసుఖ మాత్మవతా వినీత ముక్తమ్,
ప్రథితగుణయశా గుణైర్విశిష్టః
పరమఋషిః పరమం జగామ హర్షమ్. ౫౮

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టాదశస్సర్గః.

ఏ కో న విం శ స్స ర్గః

తచ్ఛ్రుత్వా రాజసింహస్య వాక్యమద్భుతవిస్తరమ్,
హృష్టరోమా మహాతేజా విశ్వామిత్రోఽభ్యభాషత. ౧

సదృశం రాజశార్దూల తవైతద్భువి నాన్యథా,
మహావంశప్రసూతస్య వసిష్ఠవ్యపదేశినః. ౨

యత్తు మే హృద్గతం వాక్యం తస్య కార్యస్య నిశ్చయమ్,
కురుష్వ రాజశార్దూల భవ సత్యప్రతిశ్రవాః. ౩

నీ విచ్చటి కేమిప్రయోజనముఁ గోరివచ్చితివో దానిఁజెప్పుము; నీచే ని ట్లనుగ్రహమునొంది నీప్రయోజనంబభివృద్ధినొందునట్లు చేయఁగోరుచున్నాను.

విశ్వామిత్రుఁడా! "ఈకార్యము గొప్పదే యితఁడు చేయఁగలఁడో చేయలేఁడో చేయునో చేయఁడో" అనెడు విచారము నొందవలదు; నీవు నాకు దైవతమవు. కావున నాకార్యంబంతయు నెంతమాత్రము కొఱఁతపడ కుండ నేఁ జేసెదను. ౫౬

నాకు నీరాకయనెడు నొక గొప్పమంగళము లబ్ధమైనది; నీరాకవలన నుత్తమంబగు ధర్మంబంతయు దొరకొనినది. ౫౭

ఈప్రకారము మనస్సునకు జెవులకును సుఖకరంబగునట్లు బుద్ధిశాలి యగు దశరథునిచే సవినయంబుగఁ జెప్పఁబడిన మాటను విని మహాగుణ వంతుఁడును కీర్తిగలవాఁడు నగు విశ్వామిత్రమహాముని పరమ సంతోషంబు నొందెను. ౫౮

ఇది పదునెనిమిదవ సర్గము.

పందొమ్మిదవసర్గము

రాజశ్రేష్ఠుఁ డగు దశరథుని యత్యాశ్చర్యకరమైన మాటను విని మహా ప్రభావుఁ డగు విశ్వామిత్రుఁడు, సంతోషంబునఁ బులకితంబులగు వెండ్రుకలు గల్గి యి ట్లని బదులుచెప్పెను. ౧

రాజశ్రేష్ఠుఁడవైన దశరథుఁడా! భూమియందు ఈప్రకారము మాట లాడుట రఘువంశమంతటి మహావంశమునందుఁ బుట్టి వసిష్ఠునివలన నుపదేశము నొందిన నీకుఁ దగినదేను; వేఱుకాదు. ౨

రాజశ్రేష్ఠుఁడవైన దశరథుఁడా! నామనస్సులోనుండునట్టి యేకార్య మిప్పుడు నాచేఁ జెప్పఁబడుచున్నదో దానికిఁ దప్పక తగినయేర్పాటుచేసి "ఏకార్యంబైనఁ జేసెదను" అని నీవుచేసిన ప్రతిజ్ఞను సత్యముకావించుకొనుము.

అహం నియమ మాతిష్ఠే సిద్ధ్యర్థం పురుషర్షభ,
తస్య విఘ్నకరౌ ద్వౌతు రాక్షసౌ కామరూపిణౌ. ౪
వ్రతే మే బహుశశ్చీర్ణే సమాప్త్యాం రాక్షసావిమౌ,
మారీచశ్చ సుబాహుశ్చ వీర్యవంతౌ సుశిక్షితౌ. ౫
సమాంసరుధిరౌఘేణ వేదిం తామభ్యవర్షతామ్. ౫౺
అవధూతే తథా భూతే తస్మిన్ నియమనిశ్చయే,
కృతశ్రమో నిరుత్సాహ స్తస్మా ద్దేశాదపాక్రమే. ౬౺

నచ మే క్రోధ ముత్స్రష్టుం బుద్ధి ర్భవతి పార్థివ,
తథాభూతా హి సా చర్యా న శాప స్తత్ర ముచ్యతే. ౭౺

స్వపుత్రం రాజశార్దూలం రామం సత్యపరాక్రమమ్,
కాకపక్షధరం శూరం జ్యేష్ఠం మే దాతు మర్హసి. ౮౺

శక్తో హ్యేష మయా గుప్తో దివ్యేన స్వేన తేజసా,
రాక్షసా యే వికర్తార స్తేషా మపి వినాశనే. ౯౺
శ్రేయ శ్చాస్మై ప్రదాస్యామి బహురూపం న సంశయః,
త్రయాణామపి లోకానాం యేన ఖ్యాతిం గమిష్యతి. ౧౦౺
నచ తౌ రామ మాసాద్య శక్తౌ స్థాతుం కథంచన,
నచ తౌ రాఘవా దన్యో హంతు ముత్సహతే పుమాన్. ౧౧౺
వీర్యోత్సిక్తౌ హి తౌ పాపౌ కాలపాశవశంగతౌ,
రామస్య రాజశార్దూల న పర్యాప్తౌ మహాత్మనః. ౧౨౺

నచ పుత్రకృతస్నేహం కర్తు మర్హసి పార్థివ,

పురుషశ్రేష్ఠుఁడ వైన దశరథుఁడా! నే నొకసిద్ధి నపేక్షించి దీక్షవహిం చితిని; దానికి విఘ్నముగావించు నిద్దఱు కామరూపు లగు రాక్షసులున్నారు.

నావ్రతము చాలమట్టు కాచరింపఁబడి ముగింపునకు వచ్చునట్టికాల మందుఁ బరాక్రమముగలవారును నేర్పరులు నగు మారీచుఁడును సుబాహుఁడు నను నీయిద్దఱు రాక్షసులు మాంసములతోఁ గూడిన నెత్తురు ప్రవాహములచే నాయాగవేదినంతయుఁ దడిపిరి. ౫, ౬౫

ఆప్రకారము చాలమట్టు కాచరింపఁబడిన వ్రతము కొట్టుపడఁగానే నేను ప్రయాసమునొందియును ఉత్సాహములేనివాఁడనై యాప్రదేశము నుండి బాఱివచ్చితిని. ౬౫

ఆరాక్షసులపైఁ గోపమును బ్రయోగించుటకును దలఁపు గలుగదు; ఆయాగములోఁ గోపము నొందఁగూడదు; కావున నారాక్షసుల శపింప నలవికాదయ్యె. ౭౫

ఎచ్చటనైనను వ్యర్థముకాని పరాక్రమముగలిగి యుద్ధంబుల భయము లేనివాఁడై రాజశ్రేష్ఠుఁడై పిల్లజుట్టు ధరించియుండు నీ జ్యేష్ఠకుమారుఁ డగు రాముని నా కివ్వవలయును. ౮౫

ఈరాముఁడు నేను గాపుండఁగా దివ్యం బగు తన తేజస్సుచేత విఘ్నము చేయు రాక్షసుల నందఱను జంప సమర్థుఁడు. ౯౫

ఈరామునకు మూఁడులోకంబులందును బ్రఖ్యాతిగల్గునట్లు నానావిధ ములుగా మంచి నిచ్చెదను. ౧౦౫

ఆమారీచసుబాహువులు రాముసెదుట నెంతమాత్రము నిలువలేరు; రాముఁడుగాక మఱియొకఁడు వారలను జంపలేఁడు. ౧౧౫

రాజశ్రేష్ఠుఁడ వైన దశరథుఁడా! పాపస్వభావు లగు నా మారీచ సుబాహువులు, పరాక్రమముచే గర్వించియున్నవారైనను మృత్యుపాశ మునకు లోఁబడినవా రగుటచే నధిక పరాక్రమశాలి యగు రామునకు యుద్ధమునందుఁ జాలరు. ౧౨౫

దశరథమహారాజా! కొడుకని గారాబముంచవలదు; నామాట నమ్ముము;

అహం తే ప్రతిజానామి హతౌ తౌ విద్ధి రాక్షసౌ. ౧౩॥

అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమమ్,
వసిష్ఠోఽపి మహాతేజా యేచేమే తపసి స్థితాః. ౧౪॥

యది తే ధర్మలాభంచ యశశ్చ పరమం భువి,
స్థిత మిచ్ఛసి రాజేంద్ర రామం మే దాతు మర్హసి. ౧౫॥

యది హ్యనుజ్ఞాం కాకుత్స్థ దదతే తవ మంత్రిణః,
వసిష్ఠప్రముఖా స్సర్వే తతో రామం విసర్జయ. ౧౬॥
అభిప్రేత మసంసక్త మాత్మజం దాతు మర్హసి,
దశరాత్రం హి యజ్ఞస్య రామం రాజీవలోచనమ్. ౧౭॥

నాత్యేతి కాలో యజ్ఞస్య యథాయం మమ రాఘవ,
తథా కురుష్వ భద్రం తే మాచ శోకే మనః కృథాః. ౧౮॥
ఇత్యేవ ముక్త్వా ధర్మాత్మా ధర్మార్థసహితం వచః,
విరరామ మహాతేజా విశ్వామిత్రో మహామునిః. ౧౯॥
స తన్నిశమ్య రాజేంద్రో విశ్వామిత్రవచ శ్శుభమ్,
శోక మభ్యగమ త్తీవ్రం వ్యషీదత భయాన్వితః. ౨౦॥
ఇతి హృదయమనోవిదారణం
మునివచనం తదతీవ శుశ్రువాన్,
నరపతి రభవ న్మహాం స్తదా
వ్యథితమనాః ప్రచచాల చాసనాత్. ౨౧॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకోనవింశస్సర్గః.

నేను నీకుఁ బ్రతిజ్ఞ చేసియిచ్చెదను; ఆరాక్షసులిద్దఱును జంపఁబడిరనియే యెఱుఁగుము. ౧౩॥

ఈరాముఁడు అధికం బగు ధైర్యము గలవాఁడనియు నెచ్చటనైనను బ్రతిహతము కాఁగూడని పరాక్రమము గలవాఁడనియు నే నెఱుఁగుదును; మహాప్రభావుఁ డగు వసిష్ఠుఁడు నెఱుఁగును; మఱియు తపస్సుచేయు నీఋషులందఱు నెఱుఁగుదురు. ౧౪॥

రాజశ్రేష్ఠుఁడ వైన దశరథుఁడా! భూమియందు పరమం బగు నీ ధర్మంబును గీర్తియును స్థిరముగా నుండవలయునని కోరువాఁడవై నట్లయిన రాముని నాకీయవలయు. ౧౫॥

వసిష్ఠుఁడు మొదలుగా నీమంత్రులందఱు నొప్పుకొనినట్లైన రాముని నాతోఁ బంపుము. ౧౬॥

నీకుఁ బ్రియకుమారుఁ డైనను తమ్మిఱేకులవంటి కండ్లుగల యీరాముని యాగసంరక్షణమునకై జాగు సేయక పదిరాత్రములు నావశంబున నుంచవలయు. ౧౭॥

దశరథుఁడా! నాయాగకాల మతిక్రమింపకమున్నె నాతో రాముని బంపుము నీకు మంగళంబగుఁగాక దుఃఖము నొందకుము అని విశ్వామిత్రుఁడు దశరథునితోఁ జెప్పెను. ౧౮॥

ధర్మస్వభావంబును అధికమగు ప్రభావముగల విశ్వామిత్రమహాముని యీప్రకారము ధర్మార్థసహితం బగు మాటచెప్పి యంత విరమించెను. ౧౯॥

రాజులలో మేటియగు నాదశరథుఁడు శుభం బగు నావిశ్వామిత్రుని మాటను విని భయమునొంది మిక్కిలియు దుఃఖింపసాగెను. ౨౦॥

ఇట్లు మనస్సుయొక్క యధిష్ఠానంబును మనస్సును బగులఁదీయు విశ్వామిత్రువచనంబు విని యప్పుడు పూజ్యుఁ డగు దశరథమహారాజు నొచ్చిన మనస్సుగలవాఁడై సింహాసనంబుననుండి గడగడవడఁకెను. ౨౧॥

ఇది పందొమ్మిదవసర్గము.

వింశస్సర్గః

తచ్ఛ్రుత్వా రాజశార్దూలో విశ్వామిత్రస్య భాషితమ్,
ముహూర్తమివ నిస్సంజ్ఞ స్సంజ్ఞావానిద మబ్రవీత్. ౧

ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః,
న యుద్ధ యోగ్యతా మస్య పశ్యామి సహ రాక్షసైః. ౨

ఇయ మక్షౌహిణీ పూర్ణా యస్యాహం పతి రీశ్వరః,
అనయా సంవృతో గత్వా యోద్ధాఽహం తై ర్నిశాచరైః. ౩
ఇమే శూరా శ్చ విక్రాంతా భృత్యా మేఽస్త్రవిశారదాః,
యోగ్యారక్షోగణైర్యోద్ధుం నరామం నేతు మర్హసి. ౪

అహమేవ ధనుష్పాణి ర్గోప్తా సమరమూర్ధని,
యావత్ప్రాణా న్ధరిష్యామి తావద్యోత్స్యే నిశాచరైః. ౫
నిర్విఘ్నా వ్రతచర్యా సా భవిష్యతి సురక్షితా,
అహం తత్రాగమిష్యామి న రామం నేతు మర్హసి. ౬
బాలో హ్యకృతవిద్యశ్చ నచ వేత్తి బలాబలమ్,
న చాస్త్రబలసంయుక్తో నచ యుద్ధ విశారదః. ౭

నచా సౌ రక్షసాం యోగ్యః కూటయుద్ధాహి తే ధ్రువమ్,

విప్రయుక్తో హి రామేణ ముహూర్త మపి నోత్సహే.
జీవితుంమునిశార్దూల న రామం నేతు మర్హసి. ౮

ఇరువదవసర్గము

రాజశ్రేష్ఠుఁ డగు దశరథుఁడు ఆవిశ్వామిత్రునిమాట విని ముహూర్త కాలము తెలివిలేనివాఁడువోలెఁ బడియుండి యంతఁ దెలివి నొంది యిట్లని చెప్పెను. ౧

కమలములఁబోలు కన్నులు గల మారామునకుఁ బదియాఱేండ్లయినను గాలేదు; వీఁడు రాక్షసులతో యుద్ధముసేయుటకు యోగ్యుఁ డని నాకుఁ దోఁచలేదు. ౨

ఇదిగో సంపూర్ణ మగు నక్షౌహిణియంతసేన నా కున్నది; ఈ సేనతో వెళ్లి యారాక్షసులతో యుద్ధముచేసెదను. ౩

సమస్తాస్త్రంబుల సమర్థులై యుద్ధంబుల నెంతమాత్రము భయములేక పరాక్రమించియుండు నాభృత్యులు వీరలే; రాక్షసులతో యుద్ధముసేయఁ దగుదురు; రాముఁడు తగఁడు; కావున రాముని దోడ్కొనిపోవలదు. ౪

నేనే ధనుస్సుచేతఁబట్టి యాగమురక్షించెదను; నాకుఁ బ్రాణంబులున్నంత వఱకు యుద్ధభూమి మునుమున నిలిచి రాక్షసులతో యుద్ధముచేసెదను. ౫

నేను యాగంబునకు వచ్చెదను, దానంజేసి నీవ్రతకార్యము నిర్విఘ్నముగాఁ జక్కఁగా రక్షింపఁబడును, రామునిఁ దోడ్కొనిపోవలదు. ౬

రాముఁ డిప్పటికిఁ బండ్రెండేండ్లవాఁడు; ఇంకను విలువిద్యనుగూడఁ జక్కఁగా నేర్చుకొని యుండలేదు; బల మెట్టిదో యెఱుఁగఁడు; అస్త్రబలంబు గలవాఁడునుకాఁడు; యుద్ధమునం దారితేరియుండువాఁడును కాఁడు. రాక్షసులు కపటముగా యుద్ధము సేయువారలుగావున నీరాముఁడు వారలతో యుద్ధముసేయఁదగినవాఁడు కాఁడు. ౭౮

విశ్వామిత్రుఁడా! నేను రాముని విడిచి ముహూర్తమైనను జీవించి యుండలేను కావున రామునిఁ దోడ్కొనిపోవలదు. ౯

యది వా రాఘవం బ్రహ్మ న్నేతు మిచ్ఛసి సువ్రత,
చతురంగ సమాయుక్తం మయాచ సహితం నయ. ౯॥

షష్టి ర్వర్ష సహస్రాణి మమ జాతస్య కౌశిక,
దుఃఖేనోత్పాదిత శ్చాయం న రామం నేతు మర్హసి. ౧౦॥
చతుర్ణా మాత్మజానాం హి ప్రీతిః పరమికా మమ,
జ్యేష్ఠం ధర్మప్రధానం చ న రామం నేతు మర్హసి. ౧౧॥
కింవీర్యా రాక్షసా స్తేచ కస్య పుత్రాశ్చ కేచ తే,
కథంప్రమాణాః కేచైతా న్రక్షంతి మునిపుంగవ. ౧౨॥
కథంచ ప్రతికర్తవ్యం తేషాం రామేణ రక్షసామ్,
మామకై ర్వా బలై ర్బ్రహ్మ న్మయావాకూటయోధినామ్.

సర్వం మే శంస భగవ న్కథంతేషాం మయారణే,
స్థాతవ్యం దుష్టభావానాం వీర్యోత్సిక్తా హి రాక్షసాః. ౧౪॥

తస్య తద్వచనం శ్రుత్వా విశ్వామిత్రోఽ భ్యభాషత. ౧౫
పౌలస్త్యవంశప్రభవో రావణో నామ రాక్షసః. ౧౫॥

స బ్రహ్మణా దత్తవర స్త్రైలోక్యం బాధతే భృశమ్,
మహాబలో మహావీర్యో రాక్షసై ర్బహుభి ర్వృతః. ౧౬॥

శ్రూయతేహి మహావీర్యో రావణో రాక్షసాధిపః,
సాక్షా ద్వైశ్రవణభ్రాతాపుత్రో విశ్రవసో మునేః. ౧౭॥

యదా స్వయం న యజ్ఞస్య విఘ్నకర్తా మహాబలః. ౧౮

గొప్పవ్రతములుగల బ్రాహ్మణుఁడవైన విశ్వామిత్రుఁడా! నీవు రామునే దోడ్కొనిపోవలయు నని కోరినట్టయిన రథంబులును ఏనుఁగులును గుఱ్ఱంబులును నన్నునుగూడ రామునితోఁ గొనిపొమ్ము. ౯

నాకఱువదివేలేండ్ల వయసయినపిమ్మట వ్రతము ఉపవాసము మొదలగు నతిప్రయాసములచే నితఁడు పుట్టెను, కావున నీరామునిఁ గొనిపోవలదు.

కొడుకులు నల్వురిలోను నాకు రామునియందు మిక్కిలి ప్రీతి కావున జ్యేష్ఠపుత్రుఁడును ధార్మికుఁడు నగు రామునిఁ గొనిపోవలదు. ౧౧

ఆరాక్షసుల పరాక్రమమెట్టిది? వారెవ్వనికొడుకులు? వారల పేరేమి? వారలయాకార మెంతటిది? వారికిఁ బ్రభువులెవ్వరు? వీనిని నాకుఁ జెప్పుము.

విశ్వామిత్రుఁడా! రాముఁడుగాని నాసైన్యములుగాని నేనుగాని కపటముగా యుద్ధముసేయు నారాక్షసులకుఁ బ్రతీకార మెట్లు సేయవలయును? దీనిం జెప్పుము. ౧౩

ఆరాక్షసుల యుద్ధమునందు నేనే వ్యూహముఁబన్ని యేరీతిగ నుండవలయును. రాక్షసులు మిక్కిలియుఁ బరాక్రమించి యుండువారలు గావున నాకంతయుఁ జెప్పుము అని దశరథుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౧౪

విశ్వామిత్రుఁ డాదశరథునిమాట విని యిట్లని బదులుచెప్పెను. ౧౫

పులస్త్యమహామునివంశంబునందుఁ బుట్టిన రావణుఁ డనెడు రాక్షసుఁ డొకఁడు గలఁడు. ౧౭

మహాబలుఁడును మహాపరాక్రమశాలియు నగు నారావణుఁడు బ్రహ్మదేవునివలన వరంబు నొంది మూఁడులోకంబుల మిక్కిలియుఁ బీడించుచున్నాఁడు. ౧౮

సాక్షాత్కుబేరునకుఁ దమ్ముఁడును విశ్రవసునకుఁ గొడుకును రాక్షసుల కందఱకుఁ బ్రభువు నైన మహాపరాక్రమశాలి యగు రావణుఁడు ప్రసిద్ధుఁడేను! నీవును వినియున్నావుగదా! ౧౯

ఆరావణుఁడెప్పుడు దానేవచ్చి యాగవిఘ్నముసేయుటకు వీలుగాదో;

తేన సంచోదితౌ ద్వౌతు రాక్షసౌ సుమహాబలౌ,
మారీచశ్చ సుబాహుశ్చ యజ్ఞవిఘ్నం కరిష్యతః. ౧౯

ఇత్యుక్తో మునినా తేన రాజోవాచ మునిం తదా. ౧౯½

నహి శక్తోఽస్మిసంగ్రామే స్థాతుం తస్య దురాత్మనః. ౨౦

స త్వం ప్రసాదం ధర్మజ్ఞ కురుష్వ మమ పుత్రకే,
మమ చైవాల్పభాగ్యస్య దైవతం హి భవాన్గురుః. ౨౧

దేవదానవగంధర్వా యక్షాః పతగపన్నగాః,
న శక్తా రావణం సోఢుం కింపున ర్మానవా యుధి. ౨౨
సహి వీర్యవతాం వీర్య మాదత్తే యుధి రాక్షసః,
తేన చాహం న శక్తోఽస్మిసంయోద్ధుం తస్య వా బలైః. ౨౩
సబలో వా మునిశ్రేష్ఠ సహితోవా మమాత్మజైః. ౨౩½
కథమప్యమర ప్రఖ్యం సంగ్రామాణా మకోవిదమ్,
బాలం మే తనయం బ్రహ్మన్ నైవ దాస్యామిపుత్రకమ్. ౨౪½

అథ కాలోపమౌ యుద్ధే సుతౌ సుందోపసుందయోః,
యజ్ఞ విఘ్నకరౌ తౌ తే నైవ దాస్యామి పుత్రకమ్. ౨౫½

మారీచశ్చ సుబాహుశ్చ వీర్యవంతౌ సుశిక్షితౌ,
తయోరన్యతరేణాహం యోద్ధా స్యాం ససుహృద్గణః. ౨౬½

ఇతి నరపతిజల్పనాద్ద్విజేంద్రం

అప్పుడు మహాబలు లగు మారీచసుబాహువు లనెడు నిద్దఱు రాక్షసు లతనిచే నియోగింపఁబడి యాగవిఘ్నము సేయుచుందురు. అని విశ్వామిత్రుఁడు దశరథు నితోఁ జెప్పెను. ౧౭, ౧౮

ఈప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగా నామాట విని దశరథమహారాజతనితో నిట్లని బదులుచెప్పెను. ౧౯½

దుష్టస్వభావుఁ డగు నారావణునితో యుద్ధము సేయుటకు నేను శక్తుఁడనుగాను. ౨౦

ధర్మజ్ఞుఁడ వగు విశ్వామిత్రుఁడా! నీవు నాకాచార్యుఁడవు, దేవతవు కావున, నాచిన్నికొమరునియందును, అల్పభాగ్యుఁడ నగు నాయందును అనుగ్రహింపుము; కోపము సేయవలదు. ౨౧

దేవతలును దానవులును గంధర్వులును యక్షులును బక్షులును బన్నగంబులును యుద్ధమునందు రావణు నోర్వలేరు; మనుష్యులెట్లోర్వఁగలరు.

ఆరావణాసురుఁడు యుద్ధమున నెట్టిపరాక్రమము గలవారిసైనను మొక్కపుచ్చును; నేను సైన్యము నాకొడుకులనుగూడియు వానితోఁగాని వానిసైన్యములతోఁగాని పోరొనర్పలేము. ౨౩½

దేవతతో సమానుఁడుగా నుండువాఁడును యుద్ధ మను సమాచారమే యెంతమాత్రము తెలియని పండ్రెండేండ్లపిల్లవాఁడును నన్నుఁ బున్నామకంబగు నరకంబునుండి రక్షించువాఁడునగు నాకొడుకు నెంతమాత్రము నిచ్చుట లేదు. ౨౪½

మఱియు యుద్ధమునందు యమునకు సరివచ్చునట్టి సుందోపసుందపుత్రులగు నా మారీచసుబాహువులు నీకు యాగవిఘ్నము సేయువారలుగా నున్నారుకావున నే నెంతమాత్రము నాచిన్ని కొడుకును నివ్వను. ౨౫½

మారీచుఁడును సుబాహువును బరాక్రమము గలిగి మిక్కిలియు నేర్పరులుగా నున్నారు. వారిలోనొకనితోనైనను నేను నాస్నేహితులనందఱఁగూడియును యుద్ధము సేయలేను అని దశరథుఁడు విశ్వామిత్రునితోఁజెప్పెను. ౨౬½

ఇట్లు దశరథమహారాజసంగతముగ మాటలాడఁగా బ్రాహ్మణశ్రేష్ఠుఁ

కుశికసుతం సుమహాన్ వివేశ మన్యుః,
సుహుత ఇవ మఖేఽగ్ని రాజ్యసిక్త
స్సముభవ దుజ్జ్వలితో మహర్షివహ్నిః. ౨౭

ఇతి శ్రీమద్బాలకాణ్డే, వింశస్సర్గః.

ఏకవింశస్సర్గః

తచ్ఛ్రుత్వా వచనం తస్య స్నేహపర్యాకులాక్షరమ్,
సమన్యుః కౌశికో వాక్యం ప్రత్యువాచ మహీపతిమ్. ౧
పూర్వ మర్థం ప్రతిశ్రుత్య ప్రతిజ్ఞాం హాతు మిచ్ఛసి,
రాఘవాణా మయుక్తోఽయం కులస్యాస్య విపర్యయః. ౨

యదీదం తే క్షమం రాజన్ గమిష్యామి యథాగతమ్,
మిథ్యాప్రతిజ్ఞః కాకుత్స్థ సుఖీ భవ సబాంధవః. ౩

తస్య రోషపరీతస్య విశ్వామిత్రస్య ధీమతః,
చచాల వసుధా కృత్స్నా వివేశచ భయం సురాన్, ౪
త్రస్తరూపంతు విజ్ఞాయ జగత్సర్వం మహా నృషిః,
నృపతిం సువ్రతో ధీరో వసిష్ఠో వాక్య మబ్రవీత్. ౫

ఇక్ష్వాకూణాం కులే జాత స్సాక్షాద్ధర్మ ఇవాపరః,
ధృతిమాన్ సువ్రతః శ్రీమా న్నధర్మం హాతు మర్హసి. ౬

త్రిషు లోకేషు విఖ్యాతో ధర్మాత్మాఇతి రాఘవ,
స్వధర్మం ప్రతిపద్యస్వ నాధర్మం వోఢు మర్హసి. ౭

డగు విశ్వామిత్రుఁడు మిక్కిలియుఁ గోపమునొంది యాగమునందు మొదట సమిధలచే వేల్వఁబడి యంతట నాజ్యమునం దడపఁబడిన యగ్నిహోత్రమును బోలెఁ బ్రజ్వలించెను. ౨౮

ఇది ఇరువదియవసర్గము.

ఇరువదొకటవసర్గము.

పుత్రస్నేహంబునఁ దడఁబడుచు దశరథమహారాజుచేఁ జెప్పఁబడిన మాటను విని విశ్వామిత్రుఁడు కోపించి దశరథమహారాజుతో నిట్లని చెప్పెను.

"నీవు కోరినదాని నిచ్చెదను" అని మొదట నొప్పుకొని యాప్రతిజ్ఞను విడువఁగోరెదవు. ఇట్లు ప్రతిజ్ఞను విడుచుట రఘువంశమునందుఁ బుట్టిన వారికులమునకుఁ దగినది కాదు. ౨

ఇట్లు మొదట నొప్పుకొని వెనుకఁ బ్రతిజ్ఞతప్పుట నీకుఁ దగినదైనట్టైన నేను వచ్చినట్లు పోయెదను. నీవు ప్రతిజ్ఞతప్పి బంధువులఁగూడి సుఖంబుండుము అని విశ్వామిత్రుఁడు దశరథునితోఁ జెప్పెను. 3

బుద్ధిమంతుఁ డగు నావిశ్వామిత్రుఁడు రోషము నొందఁగానే భూమి యంతయుం వడంకినది దేవతలు భయంబునొందిరి. ౪

పూజ్యుఁడును మంచివ్రతంబులు చేసినవాఁడును ధైర్యశాలియు నగు వసిష్ఠుఁడు ప్రపంచము నంతయు సంత్రస్తంబుగా నెఱిఁగి, దశరథమహారాజుతో నిట్లని చెప్పెను. ౫

నీవు పరమధార్మికమగు నిక్ష్వాకువంశమునం బుట్టినవాఁడవు; రెండవది యగు సాక్షాద్ధర్మమనందగి యుండువాఁడవు; ధైర్యవంతుండవు; గొప్పవ్రతములు చేసినవాఁడవు; శ్రీమంతుఁడవు; అట్టి నీకు ధర్మమువిడుచుట దగదు. ౬

రఘువంశమునందుఁ బుట్టినదశరథుఁడా! నీవు మూఁడులోకంబులను ధర్మాత్ముఁ డని ఖ్యాతివహించినవాఁడవు. నీకులధర్మం బగు ప్రతిజ్ఞాపాలనము సేయుము. అధర్మంబు ననుసరింపవలదు. ౭

సంశ్రుత్యైవం కరిష్యామీత్యకుర్వాణస్య రాఘవ,
ఇష్టాపూర్తవధో భూయా త్తస్మా ద్రామం విసర్జయ. ౮

కృతాస్త్ర మకృతాస్త్రంవా నైనం శక్ష్యంతి రాక్షసాః,
గుప్తం కుశికపుత్రేణ జ్వలనేనామృతం యథా. ౯

ఏష విగ్రహవా౯ ధర్మ ఏష వీర్యవతాం వరః,
ఏష బుద్ధ్యాఽధికో లోకే తపసశ్చ పరాయణమ్. ౧౦
ఏషోఽస్త్రా౯ వివిధాన్వేత్తి త్రైలోక్యే సచరాచరే,
నైన మన్యః పుమాన్వేత్తి నచ వేత్స్యంతి కేచన. ౧౧
నదేవా నర్షయః కేచి న్నాసురా న చ రాక్షసాః,
గంధర్వయక్షప్రవరా స్సకిన్నరమహోరగాః. ౧౨
సర్వాస్త్రాణి భృశాశ్వస్య పుత్రాః పరమధార్మికాః,
కౌశికాయ పురా దత్తా యదా రాజ్యం ప్రశాసతి. ౧౩
తేఽపి పుత్రా భృశాశ్వస్య ప్రజాపతిసుతాసుతాః,
నైకరూపా మహావీర్యా దీప్తిమంతో జయావహాః. ౧౪

జయాచ సుప్రభాచైవ దక్షకన్యే సుమధ్యమే,
తే సువాతేఽస్త్రశస్త్రాణి శతం పరమభాస్వరమ్. ౧౫
పంచాశతం సుతా౯ లేభే జయానామ పరా౯ పురా,
వధాయాసురసైన్యానా మమేయా౯ కామరూపిణః. ౧౬

సుప్రభాఽజనయచ్చాపి పుత్రాన్పంచాశతం పునః,
సంహారాన్నామ దుర్ధర్షా౯ దురాక్రామా౯ బలీయసః. ౧౭

ఈ ప్రకారము చేసెదనని మొదట నొప్పుకొని యటువెనుక నొప్పుకొని నట్లు చేయనివాని యాగములును వాపీకూపతటాకాది నిర్మాణాదికర్మంబులును నిష్ఫలంబు లగును కావున రాముని విశ్వామిత్రున కిమ్ము. ౮

ఈరాముఁడు అస్త్రంబులయందు సమర్థుఁడుకాని యసమర్థుఁడుకాని విశ్వామిత్రునిచే రక్షింపఁబడియుండఁగా నితని నగ్నిహోత్రునిచే రక్షింపఁబడిన యమృతమునుంబోలె రాక్షసు లెంతమాత్రము సాధింపలేరు. ౯

ఈవిశ్వామిత్రుఁడు ఆకారమునొందిన ధర్మము. ఇతండు పరాక్రమము గలవారిలో మేటి, లోకంబున నందఱికన్నను బుద్ధిశాలి, మహాతపస్వి, జంగమ స్థావర సహితం బగు త్రైలోక్యంబునం గల అస్త్రంబుల నన్నింటి నెఱుంగును, ఇతఁ డెఱిఁగినన్ని యస్త్రంబుల మఱియెవ్వ రిప్పటి కెఱుంగరు, ఇఁకమీఁద నెఱుంగఁబోరు, దేవతలకును ఋషులకును అసురులకును రాక్షసులకును గంధర్వులకును యక్షులకును కిన్నరులకును మహోరగులకును ఎవ్వరికిని ఇన్ని యస్త్రంబులు దెలియవు. ౧౦-౧౨

పూర్వము రాజ్యముఁ బాలింపుచుండునపుడు ఈవిశ్వామిత్రునకు భృశాశ్వునకుఁ బుట్టిన పరమధార్మికంబు లగు నస్త్రంబులన్నియు నీశ్వరుఁ డిచ్చెను.

ఆ భృశాశ్వసికొడుకులు దక్షప్రజాపతికొమార్తెలకుఁ బుట్టినవారు; నానావిధంబు లగు రూపంబులుగల్గి మిక్కిలియుఁ బరాక్రమవంతులై ప్రకాశింపుచు జయము గల్గించుచుందురు. ౧౪

సౌందర్యవంతు లగు జయ సుప్రభ యనెడి దక్షకన్య లిర్వురును మిక్కిలియుం బ్రకాశించుచు శత్రువర్గంబుల భేదించునట్టియస్త్రంబుల నూటినిగనిరి.

పూర్వము జయ యనునది రాక్షససైన్యంబులం జంపుటకయి యధికులై కొలతలేని ప్రభావమును ఇచ్ఛాధీన మగు రూపంబునుంగల్గి వెలుంగుచుండు నేబదికొడుకులం బొందెను. ౧౫

సుప్రభ యను నదియును జంభువా రనెడు పేరువహించి దుర్ధర్షులై యమోఘులై మిక్కిలియు బలముగల్గియుండు నేఁబదికొడుకులం బుట్టించెను.

తాని చాస్త్రాణి వేత్త్యేష యథావత్కుశికాత్మజః,
అపూర్వాణాం చ జననే శక్తో భూయస్స ధర్మవిత్. ౧౮

ఏవంవీర్యో మహాతేజా విశ్వామిత్రో మహాయశాః,
న రామగమనే రాజన్ సంశయం కర్తుమర్హసి. ౧౯

తేషాం నిగ్రహణే శక్త స్స్వయంచ కుశికాత్మజః,
తవ పుత్రహితార్థాయ త్వాముపేత్యాభియాచతే. ౨౦

ఇతి మునివచనాత్ప్రసన్నచిత్తో
రఘువృషభ స్తు ముమోద భాస్వరాంగః,
గమన మభిరురోచ రాఘవస్య
ప్రథితయశాః కుశికాత్మజాయ బుద్ధ్యా. ౨౧

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకవింశస్సర్గః.

ద్వా విం శ స్స ర్గః

తథా వసిష్ఠే బ్రువతి రాజా దశరథ స్స్వయమ్,
ప్రహృష్టవదనో రామ మాజుహావ సలక్ష్మణమ్. ౧
కృతస్వస్త్యయనం మాత్రా పిత్రా దశరథేనచ,
పురోధసా వసిష్ఠేన మంగళై రభిమంత్రితమ్. ౨
సపుత్రం మూర్ధ్న్యుపాఘ్రాయ రాజా దశరథః ప్రియమ్,
దదౌ కుశికపుత్రాయ సుప్రీతేనాంతరాత్మనా. 3
తతో వాయు స్సుఖస్పర్శో నీరజస్కో వవౌ తదా,
విశ్వామిత్రగతం దృష్ట్వా రామం రాజీవలోచనమ్. ౪

ఈవిశ్వామిత్రుం డాయస్త్రంబుల నన్నిటిని జక్కఁగా నెఱుంగును; మఱియు సకలధర్మంబుల నెఱింగిన యీవిశ్వామిత్రుఁడు క్రొత్తక్రొత్త యస్త్రంబులను బుట్టింపఁగలఁడు. ౧౮

విశ్వామిత్రుఁడు ఇట్టి పరాక్రమము గలవాఁడు; మిక్కిలియుఁ బ్రభావము గలవాఁడు; చాలఁ గీర్తిగలవాఁడు; కావున దశరథమహారాజా! "రాముఁడు విశ్వామిత్రునితోఁ బోయినట్టయిన నేమి సంభవించునో" అని యెంతమాత్రము సందేహింపవలదు. ౧౯

విశ్వామిత్రుఁడు తాను నారాక్షసులం జంప సమర్థుండే అయినను నీకొడుకులకు మేలు గలుగుటకై నిన్ను యాచించుచున్నాఁడు. అని వసిష్ఠుఁడు దశరథునకుఁ జెప్పెను. ౨౦

రఘువంశమునఁ బుట్టినవారిలో శ్రేష్ఠుం డగు దశరథుఁడు వసిష్ఠుని మాట విని ప్రసన్నహృదయుం డై యవయవంబు లుప్పొంగ సంతసించెను. అంత మహాకీర్తి యగు నాదశరథుఁడు విశ్వామిత్రార్థమై రామగమనము నంగీకరించెను. ౨౧

ఇది ఇరువదియొకటవసర్గము.

ఇరువదిరెండవసర్గము

వసిష్ఠుం డాప్రకారము చెప్పఁగానే దశరథమహారాజు సంతసించి తానే రాముని లక్ష్మణునితోఁ గూడ రమ్మని పిలిచెను. ౧

ఆదశరథమహారాజు తానుం గౌసల్యయు రామునకు మంగళంబు గావించి పురోహితుం డైన వసిష్ఠునిచే మంగళప్రదంబులగు మంత్రంబులచే నభిమంత్రింపఁబడిన ప్రియకుమారుం డగు నారాముని శిరంబున మూర్కొని పరమ సంతుష్టం బగు హృదయంబున విశ్వామిత్రున కిచ్చెను. ౨, 3

అంత విశ్వామిత్రునింబొందిన కమలలోచనుం డగు రామునిం జూచి గాలి, దుమ్ములేక సుఖముగా వీచెను. ౪

పుష్పవృష్టి ర్మహత్యాసీ ద్దేవదుందుభినిస్వనైః,
శంఖదుందుభినిర్ఘోషః ప్రయాతేతు మహాత్మని. ౫

విశ్వామిత్రోయయావగ్రే తతోరామో ధనుర్ధరః,
కాకపక్షధరో ధన్వీ తంచ సౌమిత్రిరన్వగాత్. ౬

కలాపినౌ ధనుష్పాణీ శోభయానౌ దిశో దశ,
విశ్వామిత్రం మహాత్మానం త్రిశీర్షావివ పన్నగౌ. ౭
అనుజగ్మతు రక్షుద్రౌ పితామహ మివాశ్వినౌ. ౭½

తదా కుశికపుత్రం తు ధనుష్పాణీ స్వలంకృతౌ. ౮
బద్ధగోధాంగులిత్రాణౌ ఖడ్గవంతౌ మహాద్యుతీ,
కుమారౌ చారువపుషౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౯
అనుయాతౌ శ్రియా దీప్తౌ శోభయేతా మనిందితౌ,
స్థాణుం దేవ మివాచింత్యం కుమారావివ పావకీ. ౧౦
అధ్యర్ధ యోజనఁ గత్వా సరయ్వా దక్షిణే తటే,
రామేతి మధురాం వాణీం విశ్వామిత్రోఽభ్యభాషత. ౧౧
గృహాణ వత్స సలిలం మాభూత్కాలస్య పర్యయః,
మంత్రగ్రామం గృహాణ త్వం బలామతిబలాం తథా. ౧౨
న శ్రమో న జ్వరో వా తే న రూపస్య విపర్యయః,
నచ సుప్తం ప్రమత్తం వా ధర్షయిష్యంతి నైరృతాః. ౧౩

న బాహ్వో స్సదృశో వీర్యే పృథివ్యా మస్తి కశ్చన,
త్రిషు లోకేషు వై రామ నభవే త్సదృశ స్తవ. ౧౪

మహాత్ముం డగు రాముఁడు విశ్వామిత్రునితోఁ గూడం బోయినంతనే గొప్ప పుష్పవృష్టి గల్గినది; దేవతలు దుందుభుల మ్రోయించిరి; దశరథుం డును శంఖంబుల భేరులను ధ్వనింపఁజేసెను. ౫

ముందట విశ్వామిత్రుఁడు నడిచెను; అతని ధనుర్ధరుం డైన రాముండు వెంబడించెను; కాకపక్షధరుం డగు లక్ష్మణుండు విల్లు చేతంబూని రాముని వెంబడించెను. ౬

ఆరామలక్ష్మణులు ప్రత్యేకముగా రెండేసి యమ్ముల పొదుల ధరించి యుండుటంబట్టి మూఁడుతలల సర్పంబులుంబోలె వెలుంగుచు ధనుష్పాణులై దశదిక్కులం బ్రకాశింపఁజేయుచు కుటిలులుగాక మహాత్ముం డగు విశ్వామిత్రుని నశ్వినీదేవతలు బ్రహ్మదేవునట్లు వెంబడించిరి. ౭, ౭౻

అప్పుడు మనోహరం బగు దేహము గలిగి కాంతిచేఁ బ్రకాశింపుచు, ధనుష్పాణులై యుడుముతోలుతోఁ జేసిన హస్తకవచంబు నంగుళికవచం బునుందొడిగి ఖడ్గధరులై చక్కఁగా నలంకరింపఁబడి విశ్వామిత్రుని వెంబ డింపుచున్న సహోదరులును బాలురును నిందింపఁదగనివారు నగు రామలక్ష్మ ణులు అచింత్యుఁ డగు నీశ్వరుని వెంబడించు నగ్నిహోత్రోద్భవులగు స్కంద విశాఖులుంబోలెఁ బ్రకాశించిరి. ౮-౧౦

ఒకటిన్నఱ యామడ దూరముపోయి సరయూనది దక్షిణతీరమందు విశ్వామిత్రుఁడు "రాముఁడా!" అని మధురముగాఁ బిలిచెను. ౧౧

బిడ్డా! జలము తీసికొనుము; కాలాతిక్రమము కారాదు; సమస్త మంత్రసమూహస్వరూపములైన బల అతిబల యనెడు విద్యలం దెలిసికొనుము.

ఈవిద్యల నెఱింగినట్టయిన నీకు అలసటగాని దప్పిగాని మాఱురూపు గాని కలుగదు; నీవు నిద్రపోవుచుండినను మఱపుగలిగి యుండినను నిన్ను రాక్షసు లెదిరింపలేరు. ౧౩

ఈవిద్యల నీవు జపించుచున్నయెడల భూమండలమందు బాహుబలం బున నీకెవ్వఁడును సాటికాఁజాలఁడు; ముల్లోకంబులందును నీకు సమానుఁ డెవ్వఁడును నుండఁడు. ౧౪

న సౌభాగ్యే న దాక్షిణ్యే న జ్ఞానే బుద్ధినిశ్చయే,
నోత్తరే ప్రతివక్తవ్యే సమో లోకే తవానఘ. ౧౫

ఏతద్విద్యాద్వయే లబ్ధే భవితా నాస్తి తే సమః,
బలా త్వతిబలాచైవ సర్వజ్ఞానస్య మాతరౌ. ౧౬

క్షుత్పిపాసే న తే రామ భవిష్యేతే నరోత్తమ,
బలామతిబలాంచైవ పఠతః పథి రాఘవ. ౧౭
విద్యాద్వయ మధీయానే యశశ్చాప్యతులం త్వయి. ౧౭½
పితామహసుతే హ్యేతే విద్యే తేజస్సమన్వితే,
ప్రదాతుం తవకాకుత్స్థ సదృశ స్త్వంహి ధార్మిక. ౧౮½

కామం బహుగుణాస్సర్వే త్వయ్యేతే నాత్ర సంశయః,
తపసా సంభృతే చైతే బహురూపే భవిష్యతః. ౧౯½

తతో రామో జలం స్పృష్ట్వా ప్రహృష్టవదనశ్శుచిః,
ప్రతిజగ్రాహ తే విద్యే మహర్షేర్భావితాత్మనః. ౨౦½

విద్యాసముదితో రామ శ్శుశుభే భూరివిక్రమః. ౨౧
సహస్రరశ్మి ర్భగవాన్ శరదీవ దివాకరః,
గురుకార్యాణి సర్వాణి నియుజ్య కుశికాత్మజే. ౨౨
ఊషుస్తాం రజనీం తత్ర సరయ్వాం సుసుఖం త్రయః. ౨౨½

పాపరహితుండ వైన రామఁడా! నీ వీవిద్యల జపించుచున్నట్టయిన ప్రపంచమునందంతటను సౌందర్యమందును సామర్థ్యమందును తెలివియందును బుద్ధిచేఁ గార్యాకార్యంబుల నిశ్చయించుటయందును ఉత్తరప్రత్యుత్తరముల యందును నీకు సరియైనవాఁ డుండఁడు. ౧౫

ఈరెండువిద్యలం బొందినపిమ్మట నీకు సరియైనవాఁ డిప్పటి కుఁడఁడు; మఱియెప్పటికి నుండఁబోఁడు; బల అతిబల అను విద్యలు సమస్తజ్ఞానంబుల నిచ్చునవి. ౧౬

నరశ్రేష్ఠుండ వైన రామఁడా! నీవు మార్గమునందు బలాతిబలలను జపింపుచు నడిచిన ట్లయిన నీకు ఆఁకలియును దప్పియునుం గలుగదు. ౧౭

ఈరెండువిద్యల జపించుచున్నట్టయిన నీకు సరిలేనికీర్తియునుం గలుగును.

మహాప్రభావంబు లగు నీవిద్యలు బ్రహ్మదేవునిచే సృజింప బడినవి; ధార్మికుండవు; కకుత్స్థవంశంబునం బుట్టినవాఁడవు; నీవె యిట్టివిద్యలకుఁ బాత్రభూతుండవు; నీవుదక్క నీవంటివాఁడు మఱియెవ్వఁడును లేఁడు. ౧౮

ఇప్పుఁడు చెప్పఁబడిన సౌభాగ్యాది గుణములన్నియు నీయందు మెండుగానున్నవి; ఇం దెంతమాత్రము సందేహము లేదు; ఈవిద్యలును గొప్ప తపస్సుచేసి సంపాదింపఁబడినవి గావున బహుఫలంబుల నీయఁగలవు. అని విశ్వామిత్రుఁడు రామునకుఁ జెప్పెను. ౧౯

అంత రాముం డాచమనంబుచేసి సంతుష్టుఁడై శుచియై యెల్లప్పుడుం బరమాత్మధ్యానము సేయుచుండు నావిశ్వామిత్రమహామునివలన నావిద్యల రెంటినిం బ్రతిగ్రహించెను. ౨౦

విశ్వామిత్రునకు వందనాదిగురుకార్యంబులు చేసి రాముఁడు విద్యలచే వృద్ధిఁబొందినవాఁడై శరత్కాలమందు భగవంతుండును వేయికిరణంబులు గలవాఁడు నగు సూర్యుఁడుం బోలె మహాపరాక్రమశాలియై ప్రకాశించెను. ౨౧

ఆసరయూనది దక్షిణతీరమందు రామలక్ష్మణవిశ్వామిత్రులు మువ్వురును ఆరాత్రియంతయు సుఖముగా నివసించిరి. ౨౨

దశరథనృపసూనుసత్తమాభ్యాం
తృణశయనేఽనుచితే సహోషితాభ్యామ్,
కుశికసుతవచోఽనులాలితాభ్యాం
సుఖమివ సా విబభౌ విభావరీ చ. ౨౩౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్వావింశస్సర్గః.

త్రయోవింశస్సర్గః

ప్రభాతాయాం తు శర్వర్యాం విశ్వామిత్రో మహామునిః,
అభ్యభాషత కాకుత్స్థౌ శయానౌ పర్ణసంస్తరే. ౧
కౌసల్యాసుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే,
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవ మాహ్నికమ్. ౨
తస్యర్షేః పరమోదారం వచశ్శ్రుత్వా నృపాత్మజౌ,
స్నాత్వా కృతోదకౌ వీరౌ జేపతుః పరమం జపమ్. ౩

కృతాహ్నికౌ మహావీర్యౌ విశ్వామిత్రం తపోధనమ్,
అభివాద్యాభిసంహృష్టౌ గమనాయాభితస్థతుః. ౪

తౌ ప్రయాతౌ మహావీర్యౌ దివ్యాం త్రిపథగాం నదీమ్,
దదృశాతే తతస్తత్ర సరయ్వాస్సంగమే శుభే. ౫
తత్రాశ్రమపదం పుణ్యం ఋషీణా ముగ్రతేజసామ్,
బహువర్షసహస్రాణి తప్యతాం పరమం తపః. ౬
తం దృష్ట్వా పరమప్రీతౌ రాఘవౌ పుణ్యమాశ్రమమ్,
ఊచతుస్తం మహాత్మానం విశ్వామిత్ర మిదం వచః. ౭

దగ్గఱగాఁ గసవుతోఁ బాన్పులు పఱచికొని కూడఁ బరుండి విశ్వామిత్రునిమాటలచే బుజ్జగింపఁబడుచున్న దశరథమహారాజు కొడుకులలో శ్రేష్ఠులగు రామలక్ష్మణులకు ఆరాత్రియంతయును సుఖముగానే యుండెను. ౨౩౫

ఇది యిరువదిరెండవ సర్గము.

ఇరువదిమూఁడవ సర్గము

వేకువ కాఁగానే మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రుఁడు పర్ణశయనంబునందుఁ బవ్వళించియున్న రామలక్ష్మణులం జూచి యిట్లని పలికెను. ౧

కౌసల్యాదేవి సత్పుత్రుఁడవైన రాముఁడా! వేకువ కావచ్చినది. పురుష శ్రేష్ఠుఁడా! లెమ్ము. ఈశ్వరచోదితమైన నిత్యకర్మము సేయవలయును. ౨

ఆవిశ్వామిత్రమహర్షి సెప్పిన పరమగంభీరమగు మాటను విని పరాక్రమశాలురగు రామలక్ష్మణులు స్నానముచేసి యర్ఘ్యంబు విడిచి పరమంబగు గాయత్రీమంత్రంబును జపించిరి. ౩

మహాపరాక్రమశాలురగు రామలక్ష్మణులు సంధ్యోపాసన బ్రహ్మయజ్ఞ సమిధాదానాది ప్రాతఃకాలకరణీయంబుల నిర్వర్తించినవారలై తపోధనుండగు విశ్వామిత్రు నమస్కరించి సంతోషంబునఁ బయనంబయిరి. ౪

మహాపరాక్రమశాలురగు నారామలక్ష్మణ విశ్వామిత్రులు అచ్చటనుండి తర్లి మంగళకరంబగు సరయూనదీసంగమమందు గంగానదిం జూచిరి. ౫

ఆసరయూనదీసంగమమందు రామలక్ష్మణవిశ్వామిత్రులు మహాప్రభావులై పెక్కువేలేండ్లు పరమతపంబు చేయు ఋషులయాశ్రమస్థానంబు చూచిరి.

రామలక్ష్మణులు పవిత్రంబగు నాయాశ్రమమును జూచి చాలసంతసించి మహాత్ముండగు విశ్వామిత్రునితో నిట్లని చెప్పిరి. ౭

కస్యాయ మాశ్రమః పుణ్యః కో న్వస్మి న్వసతే పుమాన్,
భగవన్ శ్రోతు మిచ్ఛావః పరం కౌతూహలం హి నౌ. ౮

తయో స్తద్వచనం శ్రుత్వా ప్రహస్య మునిపుంగవః,
అబ్రవీ చ్ఛ్రూయతాం రామ యస్యాయం పూర్వ ఆశ్రమః ౯
కందర్పో మూర్తిమా నాసీ త్కామ ఇత్యుచ్యతే బుధైః. ౯½

తపస్యంత మిహ స్థాణుం నియమేన సమాహితమ్. ౧౦
కృతోద్వాహం తు దేవేశం గచ్ఛంతం సమరుద్గణమ్,
ధర్షయామాస దుర్మేధా హుంకృతశ్చ మహాత్మనా. ౧౧

అవదగ్ధస్య రౌద్రేణ చక్షుషా రఘునందన,
వ్యశీర్యంత శరీరాత్స్వా త్సర్వగాత్రాణి దుర్మతేః. ౧౨
తస్య గాత్రం హతం తత్ర నిర్దగ్ధస్య మహాత్మనా,
అశరీరః కృతః కామః క్రోధా ద్దేవేశ్వరేణ హి. ౧౩

అనంగ ఇతి విఖ్యాత స్తదాప్రభృతి రాఘవ,
స చాంగవిషయశ్శ్రీమా న్యత్రాంగం ప్రముమోచ హ. ౧౪
తస్యాయ మాశ్రమః పుణ్య స్తస్యేమే మునయః పురా,
శిష్యా ధర్మపరా నిత్యం తేషాం పాపం న విద్యతే. ౧౫
ఇహాద్య రజనీం రామ వసేమ శుభదర్శన,
పుణ్యయో స్సరితో ర్మధ్యే శ్వ స్తరిష్యామహే వయమ్. ౧౬
అభిగచ్ఛామహే సర్వే శుచయః పుణ్య మాశ్రమమ్,

పవిత్రం బగు నీయాశ్రమ మెవ్వనిది? ఇం దెవ్వఁడు వాసముచేయుచున్నాఁడు? భగవంతుఁడా! మేము దాని వినఁగోరెదము; మా కధికముగాఁ గౌతుకమగుచున్నది అని చెప్పిరి. ౭

రామలక్ష్మణులమాటవిని మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు నవ్వియి ట్లని చెప్పెను: రాముఁడ! ఈయాశ్రమము ఎవ్వనిదో అతనిం దెల్పెద వినుము. ౮

మునుపు మన్మథుఁడు ఆకారము గలిగియుండెను; అతనినే పండితులు కాముఁ డని చెప్పెదరు. లేక పూర్వము కుత్సితంబగు గర్వము రూపము గలిగి యుండెను; దానినే పండితులు కాముఁ డని చెప్పెదరు. ౯

దుష్టుం డగు నామన్మథుఁడు ఈయాశ్రమమందుఁ దపస్సు సేయుచు దృఢంబగునియమంబున సమాధిగలిగి యున్న దేవేశ్వరుఁడగు శివుడు పార్వతిని వివాహమై దేవతలఁగూడి యిచ్చటనుండి పోవుటకు మునుపు ధర్షించెను; అంత మహాత్ముం డగు శివుండు హుంకారంబున నామన్మథు వ్రేటుపడఁ జేసెను. ౧౦, ౧౧

రాముఁడా! అగ్నినేత్రంబున దహింపఁబడిన దుష్టుఁ డగు మన్మథుని దేహంబంతయు నీఱైనది. ౧౨

అప్పుడు మహాప్రభావుం డగు నీశ్వరునిచే నగ్నినేత్రంబున దహింపఁ బడినదై యామన్మథునిశరీరము భస్మమైనది; దేవేశ్వరుం డగు నీశ్వరుఁడు కోపంబున మన్మథుని శరీరములేనివానిఁగాఁ జేసెను. ౧౩

రాముఁడా! అదిమొదలు మన్మథుఁడు అనంగుఁ డని ప్రసిద్ధినొందెను; మన్మథుఁడెచ్చట శరీరమును విడిచెనో ఆదేశము అంగదేశమని ప్రసిద్ధినొందెను.

ఆస్థాణునియాశ్రమం బిది; యీమును లతని శిష్యులు; వీరలు ఎల్లప్పుడును ధర్మపరులు; వీరలకుఁ బాపంబేమియు లేదు. ౧౪

శుభదర్శనుండవైన రాముఁడా! ఇచ్చట నీరాత్రియంతయు నుందుము; రేపు పవిత్రంబులగు నీరెండునదులనడుముచు గంగానదినిదాఁటుదము. ౧౫

రాముఁడా! మనమందఱము స్నానము చేసి జపముసల్పి హోమంబు

స్నాతాశ్చ కృతజప్యాశ్చ హుతహవ్యా నరోత్తమ. ౧౭

తేషాం సంవదతాం తత్ర తపోదీర్ఘేణ చక్షుషా,
విజ్ఞాయ పరమప్రీతా మునయో హర్షమాగమన్. ౧౮

అర్ఘ్యం పాద్యం తథాతిథ్యం నివేద్య కుశికాత్మజే,
రామలక్ష్మణయోః పశ్చా దకుర్వ న్నతిథిక్రియామ్. ౧౯
సత్కారం సమనుప్రాప్య కథాభి రభిరంజయన్,
యథార్హమ(జపన్) సంధ్యా మృషయస్తే సమాహితాః. ౨౦
తత్రవాసిభి రానీతా మునిభి స్సువ్రతైస్సహ,
న్యవసన్ సుసుఖం తత్ర కామాశ్రమపదే తదా. ౨౧

కథాభిరభిరామాభి రభిరామౌ నృపాత్మజౌ,
రమయామాస ధర్మాత్మా కౌశికో మునిపుంగవః. ౨౨
ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రయోవింశస్సర్గః.

చతుర్వింశస్సర్గః

తతః ప్రభాతే విమలే కృతాహ్నిక మరిందమౌ,
విశ్వామిత్రం పురస్కృత్య నద్యాస్తీర ముపాగతౌ. ౧

తే చ సర్వే మహాత్మానో మునయ స్సంశితవ్రతాః,
ఉపస్థాప్య శుభాన్నావం విశ్వామిత్ర మథాబ్రువన్. ౨
ఆరోహతు భవాన్నావం రాజపుత్రపురస్కృతః,
అరిష్టం గచ్ఛ పంథానం మాభూత్కాలవిపర్యయః. 3

గావించి పరిశుద్ధులమై పవిత్రం లగు నాశ్రమపదంబు ప్రవేశింతము అని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౧౮

ఆరామలక్ష్మణవిశ్వామిత్రు లిచ్చట సల్లాపము సేయుచుండఁగా నాయాశ్రమమందలిమునులు తపోవిశేషంబున సంపాదింపఁబడిన దివ్యజ్ఞానంబు చే నెఱింగి మిక్కిలి సంతసించి గగుర్పాటునొందినవారలై వారియొద్దకు వచ్చిరి.

ఆమునులు మొదట విశ్వామిత్రునకు అర్ఘ్యపాద్యాతిథ్యములసమర్పించి పిమ్మట రామునకు లక్ష్మణునకును ఆతిథ్యము నిచ్చిరి. ౧౯

ఆఋషులు రామలక్ష్మణవిశ్వామిత్రులవలన సత్కారమును బొంది అతిథులైన రామలక్ష్మణవిశ్వామిత్రులను గథలచే సంతోషపఱచిరి. అంత మనస్సమాధానముఁ బొంది యథాయోగ్యముగ సంధ్య నుపాసించిరి. ౨౦

ఆ రామలక్ష్మణ విశ్వామిత్రులు ఆయాశ్రమవాసులగు మునులచేత నాశ్రమమునకుఁ దోడ్కొనిపోఁబడి యచ్చట సువ్రతులగు మునులతోఁ గూడ సుఖంబుండిరి. ౨౧

ధర్మస్వభావుండును మునిశ్రేష్ఠుఁడు నగు విశ్వామిత్రుఁడు మనోహరులగు రామలక్ష్మణులను విన విన నింపుగా నుండు కథలచే రమింపఁజేసెను. ౨౨

ఇది ఇరువదిమూఁడవ సర్గము.

ఇరువదినాల్గవ సర్గము

అంత సూర్యోదయముకాఁగానే మహాపరాక్రమశాలురగు రామలక్ష్మణులు ప్రాతఃకాలకృత్యంబు దీర్చికొని సిద్ధుఁడుగానున్న విశ్వామిత్రుని మున్నిడికొని గంగానదీతీరమునకుఁ బోయిరి. ౧

మహాత్ములును దీక్షవ్రతులు నగు నామునులందఱును మంచియోడ దెచ్చి విశ్వామిత్రునితో నిట్లని చెప్పిరి. ౨

నీవు రామలక్ష్మణుల వెంటఁబెట్టుకొని యోడ నెక్కుము; మార్గంబున శుభంబుల నెఱపుచుఁ బొమ్ము, కాలవిళంబము లేకపోవుఁగాక. అని మునులు చెప్పిరి. 3

విశ్వామిత్ర స్తథే త్యుక్త్వా తానృషీనభిపూజ్యచ,
తతార సహిత స్తాభ్యాం సరితం సాగరంగమామ్. ౪

తత శ్శుశ్రావ వై శబ్ద మతిసంరంభవర్ధితమ్,
మధ్యమాగమ్య తోయస్య సహ రామః కనీయసా. ౫

అథ రామ స్సరిన్మధ్యే పప్రచ్ఛ మునిపుంగవమ్,
వారిణో భిద్యమానస్య కిమయం తుములో ధ్వనిః. ౬

రాఘవస్య వచశ్శ్రుత్వా కౌతూహలసమన్వితః,
కథయామాస ధర్మాత్మా తస్య శబ్దస్య నిశ్చయమ్. ౭

కైలాసపర్వతే రామ మనసా నిర్మితం సరః,
బ్రహ్మణా నరశార్దూల తేనేదం మానసం సరః. ౮

తస్మా త్సుస్రావ సరస స్సాఽయోధ్యా ముపగూహతే,
సరఃప్రవృత్తా సరయూః పుణ్యా బ్రహ్మసరశ్చ్యుతా. ౯

తస్యా యమతుల శ్శబ్దో జాహ్నవీ మభివర్తతే,
వారిసంక్షోభజో రామ ప్రణామం నియతః కురు. ౧౦

తాభ్యాం తు తౌ పుభౌ కృత్వా ప్రణామ మతిధార్మికౌ,
తీరం దక్షిణ మాసాద్య జగ్మతు ర్లఘువిక్రమౌ. ౧౧

స వనం ఘోరసంకాశం దృష్ట్వా నృపవరాత్మజః,
అవిప్రహత మైక్ష్వాకః పప్రచ్ఛ మునిపుంగవమ్. ౧౨

అహో వన మిదం దుర్గం ఝిల్లికాగణనాదితమ్,
భైరవైశ్శ్వాపదైః పూర్ణం శకుంతైర్దారుణారుతైః. ౧౩

విశ్వామిత్రుఁ డాలాగే యని చెప్పి యాఋషులం బూజించి రామ లక్ష్మణులఁగూడి సముద్రగామిని యగు గంగానదిని దాఁటనారంభించెను. ౪

అంత రాముండును లక్ష్మణుండును జలమధ్యంబున వేగిరపాటుచే వృద్ధిఁ బొందిన యొకధ్వనిని వినిరి. ౫

అంత రాముఁడు నదీమధ్యమందు పరస్పరము తాఁకుడుగల్గియున్న నీళ్లయందలి దట్టమైనధ్వని యెందువలనఁ గల్గినదని విశ్వామిత్రు నడిగెను. ౬

రామునిమాట విని ధర్మాత్ముం డగు విశ్వామిత్రుఁడు కౌతుకముతోఁ గూడినవాఁడై ఆధ్వనికిం గలకారణమును జెప్పెను. ౭

రాముఁడా! కైలాసపర్వతంబున బ్రహ్మదేవుఁడు తనమనస్సుచే నొక సరస్సు సృజించెను;మనస్సుచే సృజించుటంబట్టి యది మానససరస్సు అని పేరు పొందినది. ౮

ఆసరస్సునుండి యొకనది పుట్టినది;అది యయోధ్యాపట్టణము నావరించి పాఱుచున్నది; అది సరస్సువలనఁ బుట్టినది గాన సరయూ అను పేరొందినది; మఱియు బ్రహ్మదేవుని సరస్సులోనుండి పుట్టినందునఁ బవిత్రమైనది. ౯

ఆసరయూనది గంగతోఁ జేరుచున్నది; ఈగొప్పశబ్దము ఆసరయూనదిజలము గంగాజలముతోఁ గలియుటవలనఁ గల్గినది; నీవు నియమంబున నీ రెండునదులకుం బ్రణామంబు సేయుము. అని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౧౦

అతిధార్మికు లగు నారామలక్ష్మణులిద్దఱు గంగాసరయూనదులకు నమస్కరించి దక్షిణతీరంబుఁ జేరి శీఘ్రంబుగా నడుచుచుఁ బోయిరి. ౧౧

ఇక్ష్వాకువంశమునం బుట్టిన దశరథపుత్రుం డగు నారాముఁడు భయంకరంబును బాదసంచారము లేమిచేఁ ద్రొక్కఁబడనిదియు నగు నడవింజూచి మునిశ్రేష్ఠుఁ డగు విశ్వామిత్రు నిట్లని యడిగెను. ౧౨

ఈయడవి ప్రవేశింప నశక్యమై ఈలపురుగులగుంపుచే శబ్దాయమానమై భయంకరంబు లగుక్రూరమృగంబులును దారుణంబుగా నఱచు భాసపక్షులును గలిగి మఱియు భయంకరంబుగా ధ్వనించునట్టి నానావిధంబులగు పక్షులచేత

నానాప్రకారై శ్శకునై ర్వాశ్యద్భి ర్భైరవస్వనైః,
సింహవ్యాఘ్రవరాహైశ్చ వారణైశ్చోపశోభితమ్. ౧౪
ధవాశ్వకర్ణకకుభై ర్బిల్వతిందుకపాటలైః,
సంకీర్ణం బదరీభిశ్చ కిన్న్వేతద్దారుణం వనమ్. ౧౫
తమువాచ మహాతేజా విశ్వామిత్రో మహామునిః,
శ్రూయతాం వత్స కాకుత్స్థ యస్యైతద్దారుణం వనమ్. ౧౬

ఏతౌ జనపదౌ స్ఫీతౌ పూర్వ మాస్తాం నరోత్తమ,
మలదాశ్చ కరూశాశ్చ దేవనిర్మాణనిర్మితౌ. ౧౭
పురా వృత్రవధే రామ మలేన సమభిప్లుతమ్,
క్షుధాచైవ సహస్రాక్షం బ్రహ్మహత్యా సమావిశత్. ౧౮
త మింద్రం స్నాపయన్ దేవా ఋషయశ్చ తపోధనాః,
కలశై స్స్నాపయామాసు ర్మలం చాస్య ప్రమోచయన్. ౧౯

ఇహ భూమ్యాం మలం దత్వా దత్వా కారూశ మేవచ,
శరీరజం మహేంద్రస్య తతో హర్షం ప్రపేదిరే. ౨౦
నిర్మలో నిష్కరూశశ్చ శుచి రింద్రో యదాఽభవత్,
దదౌ దేశస్య సుప్రీతో వరం ప్రభు రనుత్తమమ్. ౨౧

ఇమౌ జనపదౌ స్ఫీతౌ ఖ్యాతిం లోకే గమిష్యతః,
మలదాశ్చ కరూశాశ్చ మమాఙ్గమలధారిణౌ. ౨౨

సాధు సాధ్వితి తం దేవాః పాకశాసన మబ్రువన్,
దేశస్య పూజాం తాం దృష్ట్వా కృతాం శక్రేణ ధీమతా. ౨౩

సింహవ్యాఘ్రవరాహంబులచేత నేనుఁగులచేతఁ బూర్ణంబై చండ్రయినుమద్ది యేఱుమద్ది మాఁవేడు తుమికి కలిగొట్టు రేఁగు మొదలగువృక్షంబుల నిండి యున్నది; ఆశ్చర్యము! భయంకరం బగు నీయడవి పే రేమి? అని రాముఁ డడిగెను. ౧౩-౧౪

మహాప్రభావుం డగు విశ్వామిత్రమహాముని రామునిం జూచి యిట్లని చెప్పెను; రాముఁడా! భయంకరం బగు నీవనం బేప్రాణిదో ఆప్రాణిం జెప్పెద వినుము. ౧౫

రాముఁడా! దేవతలు చేయు పనివంటిపనిచేత నిర్మింపఁబడిన యీమలద, కరూశదేశంబులు రెండును మునుపు ధనధాన్యంబుల వృద్ధినొందియుండినవి.

రాముఁడా! పూర్వము ఇంద్రుఁడు వృత్రునిం జంపినపిమ్మట నాయింద్రుఁడు అశుచిత్వము నాఁకలియుఁ గంగల్గి బ్రహ్మహత్యాపాపము నొందెను.

దేవతలును దపోధను లగు ఋషులును ఆయింద్రుని గంగాదిపుణ్యతీర్థంబుల నభిషేకించి పిమ్మట మంత్రపూతంబు లగు కలశజలంబుల స్నానము చేయించి యతని యశుచిత్వము నాఁకలిని విడిపించిరి. ౧౯

ఆదేవతలును ఋషులును ఇంద్రుని శరీరమునందుఁబుట్టిన యశుచిత్వము నాఁకలి నీదేశంబున విడిచి యంతట సంతసమునొందిరి. ౨౦

ప్రభువైన యింద్రుఁడు ఎప్పుడు తాను మలము నాఁకలి విడిచి పరిశుద్ధుం డయ్యెనో అప్పుడు చాలసంతసించి యీదేశమునకు శ్రేష్ఠమయిన వరం బొసంగెను. ౨౧

నాదేహంబునగల్గిన మలంబు నాఁకలిని ధరించిన యీదేశంబులు ధనధాన్యాదికంబులు వృద్ధినొంది నాదేహమును ఖండించుటం బట్టి మలదంబు లనియుఁ నాకరూశమును గ్రహించుటం బట్టి కరూశంబు లనియు లోకంబునఁ బ్రసిద్ధివహింపఁగలవు అని యింద్రుఁడు వరం బిచ్చెను. ౨౨

ధీమంతుఁ డగు నింద్రుఁడు దేశమును బూజించినది చూచి దేవతలా యింద్రుని బాగుబాగని కొనియాడిరి. ౨౩

ఏతౌ జనపదౌ స్ఫీతౌ దీర్ఘకాలమరిందమ,
మలదాశ్చ కరూశాశ్చ ముదితౌ ధనధాన్యతః. ౨౪

కస్యచి త్త్వథ కాలస్య యక్షీ వై కామరూపిణీ,
బలం నాగసహస్రస్య ధారయంతీ తదా హ్యభూత్. ౨౫
తాటకానామ భద్రంతే భార్యా సుందస్య ధీమతః,
మారీచో రాక్షసః పుత్రో యస్యాశ్శక్రపరాక్రమః. ౨౬
వృత్తబాహుర్మహావీర్యో విపులాస్యతనుర్మహాన్,
రాక్షసో భైరవాకారో నిత్యం త్రాసయతే ప్రజాః. ౨౭

ఇమౌ జనపదౌ నిత్యం వినాశయతి రాఘవ,
మలదాంశ్చ కరూశాంశ్చ తాటకా దుష్టచారిణీ. ౨౮
సేయం పంథాన మావృత్య వసత్యధ్యర్ధయోజనే,
అతఏవ న గంతవ్యం తాటకాయా వనం యతః. ౨౯

స్వబాహుబలమాశ్రిత్య జహీమాం దుష్టచారిణీమ్,
మన్నియోగాదిమం దేశం కురు నిష్కంటకం పునః. ౩౦
నవా కశ్చిదిమం దేశం శక్నోత్యాగంతు మీదృశమ్,
యక్షిణ్యా ఘోరయా రామ ఉత్సాదితమసహ్యయా. ౩౧
ఏతత్తే సర్వమాఖ్యాతం యథైత ద్దారుణం వనమ్,
యక్ష్యా చోత్సాదితం సర్వమద్యాపి న నివర్తతే. ౩౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుర్వింశస్సర్గః.

శత్రువులం జంపునట్టి రామూఁడా! ఈ మలదంబులు కరూశంబులు ననెడు దేశంబులు పెద్దకాలమువఱకు వృద్ధి నొంది ధనధాన్యంబులు సంతుష్టి నొందియుండినవి. ౨౪

అంతఁ గొంతకాలము గడచినపిదపఁ గామరూపిణియును బుట్టినప్పుడె వెయ్యేనుఁగుల బలము గల్గియుండినదియును ధీమంతుం డగు సుందుని భార్యయు నగు తాటక యను నొక్క యక్షస్త్రీ పుట్టినది; ఆబిడకు రాక్షసుండును ఇంద్రునితో సరివచ్చు పరాక్రమముగలవాఁడు నగు మారీచుండు కొడుకయ్యెను; నీకా తాటకామారీచులవలని భయంబు గలుగకుండును గాక. ౨౫,౨౬

మహాపరాక్రమశాలి యగు నామారీచుఁడు గుండ్రంబులగు బాహువులును విశాలం బయిన ముఖంబును గల్గి భయంకరాకారుం డై యెల్లప్పుడుం బ్రజలను వెఱపించుచున్నాఁడు. ౨౭

రామూఁడా! దుష్టచారిణి యగు తాటక ఈమలద కరూశదేశంబుల నెల్లప్పుడును నాశనము సేయుచున్నది. ౨౮

ఆతాటక యిక్కటికి ఒకటిన్నఱయామడ దూరంబున మార్గము నడ్డగించి వసించుచున్నది. అదే తాటకావనము. కావున నీమార్గంబున మనము పోరాదు. ౨౯

నీవు స్వబాహుబలంబు నాశ్రయించి దుష్టచారిణి యగు నీతాటకం జంపుము; నాపంపున నీదేశమును మునుపటివలె నిరుపద్రవముగాఁ జేయుము.

రామూఁడా! ఎవ్వరికిని సహింపఁగూడని భయంకరి యగు నీతాటకచే నిర్జనముగాఁ జేయఁబడిన యిట్టి పుణ్యదేశమును బ్రవేశించుట కెవ్వండును సమర్థుఁడు గాఁడు. ౩౧

ఈవనము ఎట్లు భయంకరమైనదో ఎట్లు తాటకచేత విజనముగాఁ చేయఁబడినదో ఎట్లు ఇప్పటికిని ఆలాగేయున్నదో ఆవృత్తాంతమంతయు నీకుఁ జెప్పితి నని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౩౨

ఇది ఇరువదినాల్గవ సర్గము.

పంచవింశస్సర్గః

అథ తస్యాప్రమేయస్య మునే ర్వచన ముత్తమమ్,
శ్రుత్వా పురుషశార్దూలః ప్రత్యువాచ శుభాం గిరమ్. ౧
అల్పవీర్యా యదా యక్షా శ్శ్రూయంతే మునిపుంగవ,
కథ న్నాగసహస్రస్య ధారయత్యబలా బలమ్. ౨

విశ్వామిత్రోఽబ్రవీద్వాక్యం శృణు యేన బలోత్తరా,
వరదానకృతం వీర్యం ధారయత్యబలా బలమ్. ౩

పూర్వమాసీన్మహాయక్షస్సుకేతుర్నామ వీర్యవాన్,
అనపత్య శ్శుభాచార స్సచ తేపే మహత్తపః. ౪

పితామహస్తు సుప్రీత స్తస్య యక్షపతే స్తదా,
కన్యారత్నం దదౌ రామ తాటకా నామ నామతః. ౫
దదౌ నాగసహస్రస్య బలం చాస్యాః పితామహః,
నత్వేవ పుత్రం యక్షాయ దదౌ బ్రహ్మా మహాయశాః. ౬
తాంతు జాతాం వివర్ధంతీం రూపయౌవనశాలినీమ్,
ఝర్ఝపుత్రాయ సుందాయ దదౌ భార్యాం యశస్వినీమ్. ౭

కస్యచి త్త్వథ కాలస్య యక్షీ పుత్ర మజాయత,
మారీచం నామ దుర్ధర్షం యశ్శాపాద్రాక్షసోఽభవత్. ౮

సుందే తు నిహతే రామ సాఽగస్త్య మృషిసత్తమమ్,
తాటకా సహపుత్రేణ ప్రధర్షయితు మిచ్ఛతి. ౯
భక్షార్థం జాతసంరంభా గర్జంతీ సాభ్యధావత. ౯½

ఇరువదిగ్యైదవ సర్గము

అంత నప్రమేయం బగు ప్రభావముగల విశ్వామిత్రుని యుత్తమంబగు మాటవిని పురుషశ్రేష్ఠుం డయిన రాముండు ఇట్లని మనోహరంబుగాఁ బలికెను.

మునిశ్రేష్ఠుఁడ వైన విశ్వామిత్రుఁడా ! యక్షు లల్పవీర్యు లని ప్రసిద్ధము; అందు బలములేమిచే అబల యని చెప్పఁబడు స్త్రీకి, వెయ్యేనుంగుల బలం బెట్లున్నది? అని రాముఁ డడిగెను. ౨

విశ్వామిత్రుండు చెప్పెను. తాటకకు బలము గలిగినందుకుం గలకారణంబు వినుము; ఆబిడకు వరదానంబునఁ బలంబు గల్గినది; కాఁబట్టి స్త్రీయైనను బలాఢ్యురాలుగా నున్నది. ౩

పూర్వము పరాక్రమశాలి యగు సుకేతుం డను మహాయక్షుం డొకఁడు మంచి యాచారము గల్గి యనపత్యుండై యుండెను; వాఁడు సుతానార్థముగా గొప్పతపస్సు చేసెను. ౪

రాముఁడా ! అప్పుడు బ్రహ్మదేవుడును జాల సంతసించి యాయక్షపతి యగు సుకేతునకు తాటక యనెడు కొమార్తె నిచ్చెను. ౫

బ్రహ్మదేవుం డీతాటకకు వెయ్యేనుఁగుల బలము సైతము నిచ్చెను; సుకేతునకుఁ గొడుకును మాత్రము బ్రహ్మదేవుం డీయనే లేదు. ౬

సుకేతుం డిట్లు పుట్టి పెరుఁగుచు సౌందర్యయౌవనంబుల నొప్పుచు మంచికీర్తి గలిగియున్న యాతాటకను ఝర్ఝపుత్రుం డగు సుందున కిచ్చి పెండ్లిగావించెను. ౭

అంతఁ గొంతకాలము గడచినపిదప తాటక శాపంబువలన రాక్షసత్వంబుఁ బొందిన మారీచుం డనియెడు నొక పరాక్రమశాలి యగు కుమారునిం గనెను. ౮

అగస్త్యునిచే సుందుఁడు చంపఁబడఁగానే తాటక మారీచునిం గూడి కోపించి ఋషిసత్తముం డగు నగస్త్యుని భక్షింపఁగోరెను. ౯

ఆతాటక వేగముగలదై యఱచుచు నాయగస్త్యునిపైకిఁ బరుగెత్తెను.

ఆపతంతీం తు తాం దృష్ట్వా అగస్త్యో భగవానృషిః,
రాక్షసత్వం భజస్వేతి మారీచం వ్యాజహార సః. ౧౦౪
అగస్త్యః పరమక్రుద్ధస్తాటకామపి శప్తవాన్. ౧౧
పురుషాదీ మహాయక్షీ విరూపా వికృతాననా,
ఇదం రూపం విహాయాథ దారుణం రూప మస్తు తే. ౧౨

సైషా శాపకృతామర్షా తాటకా క్రోధమూర్ఛితా,
దేశముత్సాదయత్యేన మగస్త్యచరితం శుభమ్. ౧౩

ఏనాం రాఘవ దుర్వృత్తాం యక్షీం పరమదారుణామ్,
గోబ్రాహ్మణ హితార్థాయ జహి దుష్టపరాక్రమామ్. ౧౪
న హ్యేనాం శాపసంస్పృష్టాం కశ్చిదుత్సహతే పుమాన్,
నిహంతుం త్రిషు లోకేషు త్వామృతే రఘునందన. ౧౫
న హి తే స్త్రీవధకృతే ఘృణా కార్యా నరోత్తమ,
చాతుర్వర్ణ్యహితార్థాయ కర్తవ్యం రాజసూనునా. ౧౬

నృశంస మనృశంసం వా ప్రజారక్షణకారణాత్,
పాతకం వా సదోషం వా కర్తవ్యం రక్షతా సతా. ౧౭

రాజ్యభారనియుక్తానా మేష ధర్మ స్సనాతనః,
అధర్మ్యాం జహి కాకుత్స్థ ధర్మో హ్యస్యా న విద్యతే. ౧౮

శ్రూయతే హి పురా శక్రో విరోచనసుతాం నృప,
పృథివీం హంతు మిచ్ఛంతీం మంథరామభ్యసూదయత్. ౧౯
విష్ణునాపి పురా రామ భృగుపత్నీ దృఢవ్రతా,

ఆతాటక పైకి వచ్చుటం జూచినంతనే భగవంతుం డగు నాయగస్త్య మహర్షి రాక్షసుండవు గమ్మని మారీచుని శపించెను. ౧౦౪

అగస్త్యుండు చాలఁ గోపించి "నీ వీరూపమును విడిచి మనుష్య మాంసమును భక్షించుచు మహాయక్షివై వికృతం బగు శరీరంబును ముఖం బునుం గలిగియుండుము; ఇంకమీఁద నీకు భయంకరం బగు రూపము గలుగుఁ గాక" అని తాటకనుం గూడ శపించెను. ౧౧, ౧౨

ఆతాటక శాపంబు సహింపక కోపంబు వహించి పూర్వం బగస్త్యుని యునికిపట్టయి యుండిన మంగళకరం బగు నీదేశంబునంతయు నిర్జనముగాఁ జేయుచున్నది. ౧౩

రాముఁడా! గోబ్రాహ్మణుల మేలుకోఱకు దురాచారయై పరమభయం కరయై దుస్సహ మగు పరాక్రమము గలిగియున్న యీతాటకం జంపుము.

రాముఁడా! నీవు దక్క శాపంబుచేఁ గోపించియుండు నీతాటకం జంపుటకు మూఁడులోకంబులం దెవ్వండును శక్తుండు కాఁడు. ౧౫

రాముఁడా! నీ వాఁడుదానిం జంపవలయు నని జుగుప్స సేయవలదు. రాజపుత్రుం డగువాఁడు నాలుగువర్ణములకును హితమయిన కార్యము నవ శ్యము సేయవలయు. ౧౬

ధార్మికుండై ప్రజల రక్షించునట్టి రాజు ప్రజల రక్షింపవలసియుండుటం బట్టి క్రూరమైనదిగాని క్రూరముకానిదిగాని మహాపాపముగాని అపవాదము వచ్చునదిగాని యేది ప్రజలకు హితమో దాని నవశ్యము సేయవలయును.

ప్రజారక్షణనిమిత్తమై యేకార్యమైనను సేయుట రాజ్యభారమును వహించియుండువారికి ఎడతెగని ధర్మము; అధర్మములో నుండు నీతాటకం జంపుము; ఈతాటక కెంతమాత్రమును ధర్మము లేదు. ౧౮

రాముఁడా! పూర్వము విరోచనుని కూఁతురగు మంథర భూమిం జంపఁగోరినందున ఇంద్రుండు దానిం జంపెను అని వినుచున్నారముగదా!

రాముఁడా! పూర్వము ప్రపంచములో ఇంద్రుఁడే లేకపోవుఁగాక

అనిన్ద్రం లోక మిచ్ఛంతీ కావ్యమాతా నిషూదితా. ౨౦

ఏతై శ్చాన్యైశ్చ బహుభీ రాజపుత్ర మహాత్మభిః,
అధర్మసహితా నార్యో హతాః పురుషసత్తమైః. ౨౧

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చవింశస్సర్గః.

షడ్వింశస్సర్గః

మునే ర్వచన మక్లీబం శ్రుత్వా నరవరాత్మజః,
రాఘవః ప్రాంజలిర్భూత్వా ప్రత్యువాచ దృఢవ్రతః. ౧
పితుర్వచననిర్దేశా త్పితుర్వచనగౌరవాత్,
వచనం కౌశికస్యేతి కర్తవ్య మవిశంకయా. ౨

అనుశిష్టోఽస్మ్యయోధ్యాయాం గురుమధ్యే మహాత్మనా,
పిత్రా దశరథేనాహం నావజ్ఞేయం హి తద్వచః. ౩

సోఽహం పితుర్వచ శ్శ్రుత్వా శాసనాద్బ్రహ్మవాదినః,
కరిష్యామి న సందేహ స్తాటకావధ ముత్తమమ్. ౪

గోబ్రాహ్మణహితార్థాయ దేశస్యాస్య సుఖాయ చ,
తవ చైవాప్రమేయస్య వచనం కర్తు ముద్యతః. ౫
ఏవ ముక్త్వా ధనుర్మధ్యే బధ్వా ముష్టిమరిందమః,
జ్యాశబ్ద మకరో త్తీవ్రం దిశశ్శబ్దేన నాదయన్. ౬
తేన శబ్దేన విత్రస్తా స్తాటకావనవాసినః,
తాటకాచ సుసంక్రుద్ధా తేన శబ్దేన మోహితా. ౭

యని యింద్రుని జంపఁగడంగుటంబట్టి శుక్రునితల్లి యగు భృగుమహర్షిభార్య విష్ణుదేవునిచేఁ జంపఁబడినది. ౨౦

ఇప్పుడు జెప్పఁబడినవారలు ఇంక నితరు లనేకులు మహాత్ములగు పురుష శ్రేష్ఠులు అధర్మములు చేయుస్త్రీలం జంపియున్నారు. ౨౧

ఇది ఇరువదియైదవ సర్గము.

ఇరువదియాఱవ సర్గము

విశ్వామిత్రుఁడు చెప్పిన యర్థవంతమగు మాటవిని దృఢమైన వ్రతము గల రాజపుత్రుండగు రాముండు చేమోడ్పు గీలించి యిట్లని బదులుచెప్పెను.

తండ్రిగారి యాజ్ఞవలనను, తండ్రిగారి యాజ్ఞయందలి గౌరవంబునను విశ్వామిత్రుం డాజ్ఞాపించినట్లు ఎంతమాత్రము సంశయ ముంచక చేయవలసినది. ౨

అయోధ్యానగరమునందు మహాత్ముండును దండ్రియునగు దశరథుండు వసిష్ఠాదిగురుమధ్యంబున "విశ్వామిత్రుండు సెప్పినట్లు చేయుము" అని నాకాజ్ఞాపించెను; ఆయనమాట నుల్లంఘింప నలవిగాదు గదా! 3

ఇట్లు తండ్రియాజ్ఞను వినియున్నవాఁడు గావునఁ, దండ్రియాజ్ఞం బాలించుట నాకు ముఖ్యవ్రతం బగుటం జేసి బ్రహ్మవాదియగు విశ్వామిత్రుని యాజ్ఞంబట్టి తాటకం జంపెదను; సందియంబు లేదు. ౪

గోబ్రాహ్మణులకు మేలు గల్గుటకును ఈదేశమునకు సుఖంబు సిద్ధించుటకొఱకును మహానుభావుండ వగు నీపనుపుచేయుటకు సిద్ధుండనైతి. ౫

ఇట్లు చెప్పి శత్రువుల నణఁగ ద్రొక్కునట్టి రాముఁడు ధనుర్మధ్యంబు పిడికిటం బట్టి దిక్కుల నన్నింటిని ధ్వనింపఁజేయుచు టంకారంబు గావించెను.

ఆధ్వని విని తాటకావనమునం దుండువారలందఱు భయపడిరి; పరమ కోపన యగు తాటకయును ఆశబ్దము విని సంభ్రాంతయైనది. ౬

తం శబ్దమభినిధ్యాయ రాక్షసీ క్రోధమూర్ఛితా,
శ్రుత్వాచాభ్యద్రవద్వేగా ద్యత శ్శబ్దో వినిస్సృతః. ౮
తాం దృష్ట్వా రాఘవః క్రుద్ధాం వికృతాం వికృతాననామ్,
ప్రమాణేనాతివృద్ధాం చ లక్ష్మణం సోఽభ్యభాషత. ౯

పశ్య లక్ష్మణ యక్షిణ్యా భైరవం దారుణం వపుః,
భిద్యేరన్ దర్శనాదస్యా భీరూణాం హృదయానిచ. ౧౦

ఏనాం పశ్య దురాధర్షాం మాయాబలసమన్వితామ్,
వినివృత్తాం కరోమ్యద్య హృతకర్ణాగ్రనాసికామ్. ౧౧
నహ్యేనా ముత్సహే హంతుం స్త్రీస్వభావేన రక్షితామ్,
వీర్యం చాస్యాగతిం చాపి హనిష్యామీతి మే మతిః. ౧౨

ఏవం బ్రువాణే రామే తు తాటకా క్రోధమూర్ఛితా,
ఉద్యమ్య బాహూ గర్జంతీ రామమేవాభ్యధావత. ౧౩
విశ్వామిత్రస్తు బ్రహ్మర్షి ర్హుంకారేణాభిభర్త్స్య తామ్,
స్వస్తి రాఘవయో రస్తు జయంచై వాభ్యభాషత. ౧౪

ఉద్ధూన్వానా రజో ఘోరం తాటకా రాఘవావుభౌ,
రజోమేఘేన మహతా ముహూర్తం సావ్యమోహయత్.
తతో మాయాం సమాస్థాయ శిలావర్షేణ రాఘవౌ,
అవాకిరత్సుమహతా తత శ్చుక్రోధ రాఘవః. ౧౫
శిలావర్షం మహ త్తస్యా శ్శరవర్షేణ రాఘవః,
ప్రతిహత్యోపధావంత్యాః కరౌ చిచ్ఛేద పత్త్రిభిః. ౧౬
తత శ్ఛిన్నభుజాం శ్రాంతా మభ్యాశే పరిగర్జతీమ్,

ఆధ్వనిని విని కొంతదడ వాలోచించి రక్కసియగు తాటక పరమకోపంబుపూని యాశబ్ద మెందుండివెడలెనో అచ్చటికి వేగంబునఁ బరుగెత్తెను.

చూపఱులకు రోఁతపుట్టించు శరీరంబును వికృతంబయిన ముఖంబునుం గల్గి యత్యున్నతయై కోపంబునవచ్చు నాతాటకం జూచి రాముండు లక్ష్మణునితో ని ట్లని చెప్పెను. ౯

లక్ష్మణుఁడా ! ఈతాటకయొక్క భయంకరంబును వికృతంబునగు శరీరంబుం జూడుము; ఈతాటకం జూచినట్టయిన భీరువులహృదయంబులు పగిలిపోవును. ౧౦

ఎదిరింపఁగూడనిదియును మాయాబలంబుగలదియు నగు నీతాటక నిప్పుడు చెవులును ముక్కును గోసి పరాజయము నొందించెదను చూడుము.

ఈతాటక యాఁడుది గనుక నేను దీనిం జంపుటలేదు; దీనిచేతులును గాళ్లును గోసి పరాక్రమంబును గమనంబును లేకుండఁజేసెదను అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౨

రాముం డీప్రకారము చెప్పుచుండఁగానే తాటక కోపంబు వహించి చేతులుపైకెత్తి గర్జించుచు లక్ష్మణుని తట్టుపోక రామునిపైకిఁ బరుగెత్తెను.

బ్రహ్మర్షియగు విశ్వామిత్రుండును తాటకను హుంకారంబున నదల్చి "రామలక్ష్మణులకు మంగళంబును జయంబునుం గల్గుఁగాక" అని యాశీర్వదించెను. ౧౪

ఆతాటక భయంకరముగాఁ బరాగంబుల వెదచల్లుచు నారామలక్ష్మణుల నిర్వుర నాదుమ్ముచేఁగల్గిన యంధకారముచేఁ గొంతకాలము మోహపఱచెను.

అంతట నాతాటక మాయవహించి రామలక్ష్మణులమీఁద గొప్పఱాళ్ల వాన గురిపించెను; రాముఁ డంతఁ గోపంబు నొందెను. ౧౫

రాముం డాతాటక గురిపించిన ఱాళ్లవానను బాణవర్షముచే వారించి తన పైకిఁ బరుగెత్తివచ్చుచున్న యాతాటకచేతులు రెండును బాణంబులనఱికెను.

అంత చేతులుతెగి యలసటనొంది సమీపంబున నఱచుచున్నయాతాటక

సౌమిత్రి రకరోత్క్రోధా ద్ధృతకర్ణాగ్ర నాసికామ్. ౧౮
కామరూపధరా సద్యః కృత్వా రూపాణ్యనేకశః,
అన్తర్ధానం గతా యక్షీ మోహయంతీవ మాయయా. ౧౯
అశ్మవర్షం విముచంతీ భైరవం విచచార హ. ౧౯½
తత స్తావశ్మవర్షేణ కీర్యమాణౌ సమంతతః,
దృష్ట్వా గాధిసుతశ్శ్రీమా నిదం వచనమబ్రవీత్. ౨౦½
అలం తే ఘృణయా రామ పాపైషా దుష్టచారిణీ,
యజ్ఞవిఘ్నకరీ యక్షీ పురా వర్ధతి మాయయా. ౨౧½

వధ్యతాం తావదేవైషా పురా సంధ్యా ప్రవర్తతే,
రక్షాంసి సంధ్యాకాలేషు దుర్ధర్షాణి భవంతి వై. ౨౨½

ఇత్యుక్తస్తు తదా యక్షీ మశ్మవృష్ట్యాభివర్షతీమ్,
దర్శయఞ్ఛబ్దవేధిత్వం తాం రురోధ స సాయకైః. ౨౩½

సా రుద్ధా శరజాలేన మాయాబలసమన్వితా,
అభిదుద్రావ కాకుత్స్థం లక్ష్మణం చ వినేదుషీ. ౨౪½
తా మాపతంతీం వేగేన విక్రాంతా మశనీ మివ,
శరేణోరసి వివ్యాధ సా పపాత మమార చ. ౨౫½

తాం హతాం భీమసంకాశాం దృష్ట్వా సురపతి స్తదా,
సాధు సాధ్వితి కాకుత్స్థం సురాశ్చ సమపూజయన్. ౨౬½
ఉవాచ పరమప్రీత స్సహస్రాక్షః పురందరః,
సురాశ్చ సర్వే సంహృష్టా విశ్వామిత్ర మథాబ్రువన్. ౨౭½

కర్ణనాసికలను గోపంబున లక్ష్మణుండు కోసివేసెను. ౧౮

ఆతాటక కామరూపిణి గావున నప్పుడు అనేకరూపము లొందియు మాయాబలంబున నంతర్ధానంబునొందియు ఱాళ్లవానగురియించుచు మోహము గల్గునట్లు భయంకరముగా సంచరించెను. ౧౯, ౧౯½

అంత నాల్గుప్రక్కల ఱాళ్లవానం గప్పఁబడుచున్న రామలక్ష్మణులం జూచి శ్రీమంతుం డగు విశ్వామిత్రుఁ డిట్లని చెప్పెను. ౨౦½

రాముఁడా! నీ వీతాటకయందు దయయుంచినది చాలును; ఈతాటక పాపిష్ఠురాలు; దుర్మార్గురాలు; యాగంబులకు విఘ్నము సేయునది; మఱియు నీతాటక సాయంకాలమైనంతట ఇంకం జాల మాయగలదియౌను. ౨౧½

ముందుసాయంకాలము రాఁబోవుచున్నది; అంతలోనే యీతాటకం జంపుము; సాయంకాలంబునందు రాక్షసుల నెదిరించుట కష్టము అని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౨౨½

విశ్వామిత్రుం డిట్లు చెప్పినంతటనే రాముం డప్పుడు ఎదిరి కనుపడక పోయినను అతని శబ్దము నే గుఱిగాఁబట్టి యతనిపైఁబడునట్లు బాణము వేయుట యందుఁ, దనకుంగల సామర్థ్యము చూపుట ఱాళ్లవానఁ గురిపించుచున్నయా తాటకను బాణంబుల నిరోధించెను. ౨౩½

మాయాబలంబు గల యాతాటక బాణంబుల నిరోధింపంబడి రామ లక్ష్మణుల పైకిఁ బరుగెత్తెను. ౨౪½

పరాక్రమించి పిడుగుంబోలె వేగంబునం బైకిఁ బఱతెంచుచున్న యాతాటకఱొమ్మున రాముండు బాణంబునం గొట్టెను. అంత నది నేలం బడి ప్రాణంబులు విడిచెను. ౨౫½

అప్పుడు భయంకరాకార యగు నాతాటక చంపఁబడుటం జూచి దేవేంద్రుండును దేవతలును బాగు బాగని రామునిం గొనియాడిరి. ౨౬½

అంత సహస్రాక్షుం డగు దేవేంద్రుండును దేవతలు నందఱును చాల సంతసించి విశ్వామిత్రునితో నిట్లని పల్కిరి. ౨౭½

మునే కౌశిక భద్రం తే సేన్ద్రాస్సర్వే మరుద్గణాః,
తోషితాః కర్మణాఽనేన స్నేహం దర్శయ రాఘవే. ౨౮॥

ప్రజాపతేః కృశాశ్వస్య పుత్రాన్ సత్యపరాక్రమాన్,
తపోబలభృతాన్ బ్రహ్మన్ రాఘవాయ నివేదయ. ౨౯॥
పాత్రభూతశ్చతే బ్రహ్మం స్తవానుగమనే ధృతః,
కర్తవ్యంచ మహత్కర్మ సురాణాం రాజసూనునా. ౩౦॥

ఏవ ముక్త్వా సురాస్సర్వే హృష్టా జగ్ముర్యథాగతమ్,
విశ్వామిత్రం పురస్కృత్య తత స్సంధ్యా ప్రవర్తతే. ౩౧॥
తతో మునివరః ప్రీత స్తాటకావధతోషితః,
మూర్ధ్ని రామ ముపాఘ్రాయ ఇదం వచన మబ్రవీత్. ౩౨॥
ఇహాద్య రజనీం రామ వసేమ శుభదర్శన,
శ్వః ప్రభాతే గమిష్యామ స్తదాశ్రమపదం మమ. ౩౩॥
విశ్వామిత్రవచః శ్రుత్వా హృష్టో దశరథాత్మజః,
ఉవాస రజనీం తత్ర తాటకాయా వనే సుఖమ్. ౩౪॥
ముక్తశాపం వనం తచ్చ తస్మిన్నేవ తదాహని,
రమణీయం విబభ్రాజ యథా చైత్రరథం వనమ్. ౩౫॥
నిహత్య తాం యక్షసుతాం స రామః
ప్రశస్యమాన స్సురసిద్ధసంఘైః,
ఉవాస తస్మి న్మునినా సహైవ
ప్రభాతవేళాం ప్రతిబోధ్యమానః. ౩౬॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షడ్వింశస్సర్గః.

విశ్వామిత్రుఁడా! నీకు మంగళమగుఁగాక! ఈతాటకం జంపుటచే దేవేంద్రుండు దేవతలు నందఱును సంతసించిరి; నీవు రామునియం దనుగ్రహంబు సెలుపుము. ౨౮

విశ్వామిత్రుఁడా! నీవు తపోబలంబున సంపాదించిన సత్యపరాక్రమంబు లగు భృశాశ్వప్రజాపతికొడుకులైన యస్త్రంబుల రామునకుఁ జెప్పుము. ౨౯

విశ్వామిత్రుఁడా! ఈరాముఁడు నియతంబుగా నీయాజ్ఞాప్రకారము నడచువాఁడు కావున నీకుఁ బాత్రభూతుఁడు నగుచున్నాఁడు మఱియు నీ రాజపుత్రుఁడగు రాముఁడు దేవతలకుఁగాను గొప్పకార్యము చేయవలసినదిగా నున్నది అని చెప్పిరి. ౩౦

ఇట్లు చెప్పి దేవతలందఱును సంతసించి విశ్వామిత్రుం బూజించి వచ్చి నట్లు పోయిరి; అంత సంధ్యాకాలంబు వచ్చినది. ౩౧

అంత మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రుండు తాటకం జంపుటవలనసంతసం బొంది రాముని శిరంబున మూర్కొని యిట్లని చెప్పెను. ౩౨

శుభదర్శనుండ వగు రాముఁడా! ఈరాత్రియంతయు నీతాటకావన మందే యుందము. రేపు వేకువను నాయాశ్రమంబునకుఁ బోవుదము. ౩౩

విశ్వామిత్రునిమాట విని రాముండు సంతసించి రాత్రియంతయు నాతాటకావనంబున సుఖంబుగా నుండెను. ౩౪

ఆదినమునం దప్పుడె యావనంబు నుపద్రవంబులు వీడి చైత్రరథం బనెడు కుబేరుని యుద్యానవనంబునుంబోలె మనోహరమై యొప్పెను. ౩౫

రాముండా తాటకంజంపి దేవతలచేతను సిద్ధులచేతను గొనియాడం బడుచు విశ్వామిత్రునితోఁగూడ నావనంబున నుండెను. వేకువ కాఁగానే విశ్వామిత్రునిచే మేలుకొలుపఁబడెను. ౩౬

ఇది ఇరువదియాఱవ సర్గము.

సప్తవింశస్సర్గః.

అథ తాం రజనీ ముష్య విశ్వామిత్రో మహాయశాః,
ప్రహస్య రాఘవం వాక్య మువాచ మధురాక్షరమ్. ౧
పరితుష్టోఽస్మి భద్రం తే రాజపుత్ర మహాయశః,
ప్రీత్యాపరమయా యుక్తో దదామ్యస్త్రాణి సర్వశః. ౨

దేవాసురగణాన్వాపి సగన్ధర్వోరగానపి,
యై రమిత్రాన్ ప్రసహ్యాజౌ వశీకృత్య జయిష్యసి. ౩
తాని దివ్యాని భద్రం తే దదామ్యస్త్రాణి సర్వశః. ౩½
దండచక్రం మహద్దివ్యం తవ దాస్యామి రాఘవ. ౪

ధర్మచక్రం తతో వీర కాలచక్రం తథైవ చ,
విష్ణుచక్రం తథాత్యుగ్ర మైన్ద్రమస్త్రం తథైవచ. ౫
వజ్రమస్త్రం నరశ్రేష్ఠ శైవం శూలవరం తథా,
అస్త్రం బ్రహ్మశిరశ్చైవ ఐషీక మపి రాఘవ. ౬
దదామి తే మహాబాహో బ్రాహ్మ మస్త్ర మనుత్తమమ్. ౬½
గదే ద్వే చైవ కాకుత్స్థ మోదకీ శిఖరీ ఉభే,
ప్రదీప్తే నరశార్దూల ప్రయచ్ఛామి నృపాత్మజ. ౭½
ధర్మపాశ మహం రామ కాలపాశం తథైవచ,
పాశం వారుణమస్త్రం చ దదామ్యహమనుత్తమమ్. ౮½
అశనీ ద్వేప్రయచ్ఛామి శుష్కార్ద్రే రఘునందన,
దదామి చాస్త్రం పైనాక మస్త్రం నారాయణం తథా. ౯½
ఆగ్నేయ మస్త్రం దయితం శిఖరం నామ నామతః,

ఇరువది ఏడవ సర్గము

అంత నా రాత్రి యంతయు నచ్చటనుండి మహాయశుం డగు విశ్వామిత్రుండు చిఱునవ్వుం జేసి రామునితో ని ట్లని మధురంబుగాఁ బలికెను. ౧

మహాయశుండ వగు రాముఁడా! నేను సంతసించితి; నీకు మంగళ మొదవుంగాక; నేను బరమసంతోషంబు నొందితిం గావున నస్త్రంబుల నన్నింటిని నీ కిచ్చెదను. ౨

దేవతలు రాక్షసులు గంధర్వులు నురగులుం జేరి యొక్క పెట్టనెత్తివచ్చి నను శత్రువుల నే యస్త్రంబుల యుద్ధంబునం జక్కడిచి జయింపఁగలవో అట్టి దివ్యంబు లగు నస్త్రంబుల నన్నింటిని నీకొసంగెదను; నీకు మంగళ మొదవుంగాక.

రాముఁడా! నీకు గొప్పదియును శ్రేష్ఠంబు నగు దండచక్రంబు నిచ్చెదను. ౪

వీరుండవు, పురుషశ్రేష్ఠుండవు, మహాబాహుండ వగు రాముఁడా! నీకు ధర్మచక్రంబును గాలచక్రంబును అతిభయంకరం బగు విష్ణుచక్రంబును ఐంద్రాస్త్రంబును వజ్రాస్త్రంబును శైవం బగు శూలంబును బ్రహ్మశిరం బనెడి యస్త్రంబును ఐషీకంబును బ్రహ్మాస్త్రంబు నిచ్చెదను. ౫-౯

పురుషశ్రేష్ఠుండ వగు రాముఁడా! మోదకి శిఖరి యనెడు రెండు మంచిగద లున్నవి; ఆగదల రెంటిని నీ కిచ్చెదను. ౧౦

రాముఁడా! నీకు ధర్మపాశంబును కాలపాశంబును వరుణపాశంబును వారుణాస్త్రంబు నిచ్చెదను. ౧౧

రాముఁడా! నీకు శుష్కాశనిని ఆర్ద్రాశనిని పైనాకాస్త్రమును నారాయణాస్త్రమును ఇచ్చెదను. ౧౨

అనఘుండ వగు రాముఁడా! అగ్నిదేవునకుఁ బ్రియం బయిన శిఖరం బని

వాయవ్యం ప్రథనం నామ దదామి చ తవానఘ. ౧౦½
అస్త్రం హయశిరోనామ క్రౌంచ మస్త్రం తథైవచ,
శక్తిద్వయంచ కాకుత్స్థ దదామి తవ రాఘవ. ౧౧½
కంకాళం ముసలం ఘోరం కాపాల మథ కంకణమ్,
ధారయంత్యసురా యాని దదామ్యేతాని సర్వశః. ౧౨½
వైద్యాధరం మహాస్త్రం చ నందనం నామ నామతః,
అసిరత్నం మహాబాహో దదామి చ నృపాత్మజ. ౧౩½
గాంధర్వ మస్త్రం దయితం మానవం నామ నామతః,
ప్రస్వాపన ప్రశమనే దద్మి సౌరంచ రాఘవ. ౧౪½
దర్పణం శోషణం చైవ సంతాపనవిలాపనే. ౧౫
మదనం చైవ దుర్ధర్షం కందర్పదయితం తథా,
పైశాచ మస్త్రం దయితం మోహనం నామ నామతః. ౧౬
ప్రతీచ్ఛ నరశార్దూల రాజపుత్ర మహాయశః. ౧౬½
తామసం నరశార్దూల సౌమనం చ మహాబల. ౧౭
సంవర్ధంచైవ దుర్ధర్షం మౌసలంచ నృపాత్మజ,
సత్య మస్త్రం మహాబాహో తథా మాయాధరం పరమ్. ౧౮
ఘోరం తేజః ప్రభం నామ పరతేజోపకర్షణమ్,
సౌమ్యాస్త్రం శిశిరం నామ త్వష్టు రస్త్రం సుదామనమ్. ౧౯
దారుణంచ భగస్యాపి శీతేషు మథ మానవమ్. ౧౯½
ఏతాన్ రామ మహాబాహో కామరూపాన్ మహాబలాన్,
గృహాణ పరమోదారాన్ క్షిప్ర మేవ నృపాత్మజ. ౨౦½

యెడు నాగ్నేయాస్త్రంబును బ్రగనం బనెడు వాయవ్యాస్త్రంబు నీకిచ్చెదను.

రాముఁడా! హయశిరస్సనెడి యస్త్రంబును క్రౌంచాస్త్రంబును విష్ణుశక్తియు రుద్రశక్తియు ననెడు శక్తులరెంటిని నీ కిచ్చెదను. ౧౧

రాక్షసులు ధరించునట్టి భయంకరమైన కంకాళము కాపాలము కంకణము అను ముసలముల నన్నింటి నిచ్చెదను. ౧౨

మహాబాహుండ వగు రాముఁడా! వైద్యాధరాస్త్రంబును నందనం బనియెడు శ్రేష్ఠంబగు కత్తిని నీ కిచ్చెదను. ౧౩

రాముఁడా! గంధర్వులకుఁ బ్రియమైన మానవము ప్రస్వాపనము ప్రశమనము ననియెడు గాంధర్వాస్త్రంబులను సౌరాస్త్రంబును నీ కిచ్చెదను.

పురుషశ్రేష్ఠుండవు మహాయశుండ వగు రాముఁడా! దర్పణము శోషణము సంతాపనము విలాపనము దుర్ధర్షంబును మన్మథునకుఁ బ్రియంబు నగు మదనము పిశాచదేవతాకం బగు మోహనము అను నీయస్త్రంబుల బ్రతిగ్రహింపుము. ౧౪, ౧౫

పురుషశ్రేష్ఠుండవు మహాబలుండవు మహాబాహుండవు నగు రాముఁడా! తామసము, సౌమనము, సంవర్తము, దుర్ధర్షం బగు మౌసలము, సత్యము, మాయాధరము, శత్రువుల తేజస్సును బోఁగొట్టునట్టి తేజఃప్రభంబు, చంద్రదేవతాక మగు శిశిరము, త్వష్టృదేవతాక మగు సుదామనము, దారుణం బగు భగాస్త్రంబును మానవంబు నను నీయస్త్రంబులఁ బ్రతిగ్రహింపుము. ౧౬-౧౯

రాజపుత్రుండవు మహాబాహుండవు నగు రాముఁడా! తమకు వలయు నట్టిరూపము ధరింపఁగలిగి మహాబలంబులై యన్నిటిని అతిశయించియుండు నీయస్త్రంబుల శీఘ్రముగా దెలిసికొనుము. అని విశ్వామిత్రుఁడు రామునకు జెప్పెను. ౨౦

స్థితస్తు ప్రాఙ్ముఖో భూత్వా శుచి ర్మునివర స్తదా,
దదౌ రామాయ సుప్రీతో మన్త్రగ్రామ మనుత్తమమ్. ౨౧

సర్వసంగ్రహణం యేషాం దైవతైరపి దుర్లభమ్,
తాన్యస్త్రాణి తదా విప్రో రాఘవాయ న్యవేదయత్. ౨౨
జపతస్తు మునే స్తస్య విశ్వామిత్రస్య ధీమతః,
ఉపతస్థు ర్మహార్హాణి సర్వాణ్యస్త్రాణి రాఘవమ్. ౨౩

ఊచుశ్చ ముదితా స్సర్వే రామం ప్రాంజలయ స్తదా,
ఇమే స్మ పరమోదారాః కింకరా స్తవ రాఘవ. ౨౪
ప్రతిగృహ్యాచ కాకుత్స్థ స్సమాలభ్య చ పాణినా,
మానసా మే భవిష్యధ్వ మితి తానభ్యచోదయత్. ౨౫

తతః ప్రీతమనా రామో విశ్వామిత్రం మహామునిమ్,
అభివాద్య మహాతేజా గమనాయోపచక్రమే. ౨౬

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తవింశస్సర్గః.

అష్టావింశస్సర్గః

ప్రతిగృహ్య తతోఽస్త్రాణి ప్రహృష్టవదన శ్శుచిః,
గచ్ఛన్నేవచ కాకుత్స్థో విశ్వామిత్ర మథాబ్రవీత్. ౧
గృహీతాస్త్రోఽస్మి భగవన్ దురాధర్ష స్సురైరపి,
అస్త్రాణాం త్వహమిచ్ఛామి సంహారం మునిపుంగవ. ౨

ఏవం బ్రువతి కాకుత్స్థే విశ్వామిత్రో మహామునిః,

అప్పుడు మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుఁడు సంతసించి పరిశుద్ధుం డై తూర్పుమొగముగా నిలిచి శ్రేష్ఠంబు లగు నాయస్త్రమంత్రంబుల నన్నిటిని రామున కుపదేశించెను. ౨౧౪

ఏయస్త్రంబుల నన్నింటినిం దెలిసికొనుట దేవతలకు నశక్యమో ఆ యస్త్రంబుల నన్నింటిని అప్పుడు విశ్వామిత్రుఁడు రామునకుఁజెప్పెను. ౨౨౪

బుద్ధిమంతుఁ డగు నావిశ్వామిత్రమహాముని యయ్యస్త్రముల రామునకు వశ్యములుగాఁ జేయుటకు కొంత జపము సేయఁగానే శ్రేష్ఠము లైన యస్త్రములన్నియు రాముని సేవించినవి. ౨౩౪

ఆయస్త్రదేవతలందఱును సంతసించి చేతులు మొగిడ్చి "రాముఁడా! సర్వాతిశాయుల మగు మేము నీకుఁ బరిచారకులమైతి"మని రామునితోఁ జెప్పిరి.

రాముఁడు ఆయస్త్రదేవతలు సేయు సేవం బ్రతిగ్రహించి వారల హస్తంబున సంస్పృశించి "నామనస్సు ననుసరించుచు నుండుఁడు" అని వారల కాజ్ఞాపించెను. ౨౭౪

అంత మహాతేజుం డగు రాముఁడు సంతసించి విశ్వామిత్రమహామునికి నమస్కరించి పయనమగుటకు యత్నించెను. ౨౮౪

ఇది ఇరువది ఏడవ సర్గము.

ఇరువదియెనిమిదవ సర్గము

అంత రాముఁడు అస్త్రంబులఁ బ్రతిగ్రహించి సంతోషంబునొంది పరిశుద్ధుఁడై పయనముకాఁబోవుచు విశ్వామిత్రునితో నిట్లని చెప్పెను. ౧

భగవంతుఁడవు మునిశ్రేష్ఠుఁడ వగు విశ్వామిత్రుఁడా! నేను అస్త్రంబుల దెలిసికొనినందున దేవతలకు నెదిరింపఁగూడనివాఁడ నైతిని; తాము అస్త్రముల ప్రయోగమునుమాత్రము నా కుపదేశించితిరి; ఇప్పుడు ఉపసంహారము నుపదేశింపఁగోరెదను అని రాముఁడు చెప్పెను. ౨

రాముఁ డిట్లడుగఁగానే సంతోషంబునొంది గొప్పవ్రతముల

సంహారం వ్యాజహారాథ ధృతిమాన్ సువ్రత శ్శుచిః. ౩

సత్యవంతం సత్యకీర్తిం ధృష్టం రభసమేవచ,
ప్రతిహారతరం నామ పరాఙ్ముఖ మవాఙ్ముఖమ్. ౪
లక్షాక్షవిషమౌ చైవ దృఢనాభసునాభకౌ,
దశాక్ష శతవక్త్రౌచ దశశీర్ష శతోదరౌ. ౫
పద్మనాభ మహానాభౌ దుందునాభ సునాభకౌ,
జ్యోతిషం కృశనం చైవ నైరాశ్య విమలౌ వుభౌ. ౬
యోగంధర హరిద్రౌచ దైత్యప్రశమనౌ తథా,
సార్చిర్మాలీ ధృతి ర్మాలీ వృత్తిమాన్ రుచిర స్తథా. ౭
పితృసౌమనసం చైవ విధూత మకరావుభౌ,
కరవీరకరం చైవ ధనధాన్యౌచ రాఘవ. ౮
కామరూపం కామరుచిం మోహమావరణం తథా,
జృంభకం సర్వనాభం చ సంతాన వరణౌ తథా. ౯
భృశాశ్వతనయాన్ రామ భాస్కరాన్కామరూపిణః,
ప్రతీచ్ఛ మమ భద్రంతే పాత్రభూతోఽసి రాఘవ. ౧౦
బాఢమిత్యేవ కాకుత్స్థః ప్రహృష్టేనాంతరాత్మనా. ౧౦½

దివ్యభాస్వరదేహాశ్చ మూర్తిమంతస్సుఖప్రదాః. ౧౧
కేచిదంగారసదృశాః కేచి ద్ధూమోపమా స్తథా,
చంద్రార్కసదృశాః కేచిత్ప్రహ్వాంజలిపుటా స్తథా. ౧౨
రామం ప్రాంజలయో భూత్వాఽబ్రువన్ మధురభాషిణః,
ఇమే స్మ నరశార్దూల శాధి కిం కరవామ తే. ౧౩

నాచరించి పరిశుద్ధుండవై యున్న విశ్వామిత్రమహాముని యుపసంహార మంత్రంబుల రామునకుఁ జెప్పెను. 3

రాముఁడా! సత్యవంతమును సత్యకీర్తిని ధృష్టమును రభసమును ప్రతిహారతరంబును బరాఙ్ముఖంబును అవాఙ్ముఖంబును లక్షాక్షమును విషయమును దృఢనాభమును సునాభమును దశాక్షమును శతవక్త్రమును దశశీర్షమును శతోదరమును పద్మనాభమును మహానాభమును దుందునాభమును సునాభకమును జ్యోతిషమును కృశనమును నైరాశ్యమును విమలమును యోగంధరమును హరిద్రమును దైత్యమును ప్రశమనమును సార్చిర్మాలిని ధృతిని మాలిని వృత్తిమంతమును రుచిరమును బిత్ర్యసౌమనసమును విధూతమును మకరమును కరవీరకరమును ధనమును ధాన్యమును కామరూపమును కామరుచిని మోహమును ఆవరణమును జృంభకమును సర్వనాభమును సంతానమును వరణమును కామరూపులై ప్రకాశించునట్టి భృశాశ్వనికొడుకులైన యీయుపసంహారముల నిచ్చెదను ప్రతిగ్రహింపుము; నీకు మంగళమొదవుఁగాక! నీవు నాకుఁ బాత్రభూతుఁడవైతివి అని విశ్వామిత్రుఁడు రామునకుఁ జెప్పెను. ४-౧౦

రాముఁడు సంతసించి "మంచిదే" అని చెప్పి యామంత్రంబులు ప్రతిగ్రహించెను. ౧౦½

దివ్యంబులును దేదీప్యమానంబులును నగు దేహములు గల్గి, మూర్తిమంతులై సుఖప్రదాతలై యుండు నామంత్రాధిష్ఠానదేవతలందఱును గొందఱు నిప్పువంటివారును గొందఱు పొగవలె నుండువారును గొందఱు చంద్రసూర్యులకు సరివచ్చువారును గొందఱు నమ్రములైన చేమోడ్పులుగలవారునుంగా వచ్చి చేతులు మొగిడ్చి "పురుషశ్రేష్ఠుఁడవైన రాముఁడా! ఇదిగో యున్నాము; ఆజ్ఞాపింపుము; నీకేమి సేయవలయును" అని రామునితో మధురంబుగాఁ జెప్పిరి. ౧౧-౧౩

మానసాః కార్యకాలేషు సాహాయ్యం మే కరిష్యథ,
గమ్యతా మితి తా నాహ యథేష్టం రఘునందనః. ౧౪

అథ తే రామమామన్త్ర్య కృత్వా చాపి ప్రదక్షిణమ్,
ఏవ మస్త్వితి కాకుత్స్థ ముక్త్వా జగ్ము ర్యథాగతమ్. ౧౫
సచ తా న్రాఘవో జ్ఞాత్వా విశ్వామిత్రం మహామునిమ్,
గచ్ఛన్నేవాథ మధురం శ్లక్ష్ణం వచన మబ్రవీత్. ౧౬
కిన్న్వేత న్మేఘసంకాశం పర్వతస్యావిదూరతః,
వృక్షషండమితో భాతి పరం కౌతూహలం హి మే. ౧౭
దర్శనీయం మృగాకీర్ణం మనోరమమతీవచ,
నానాప్రకారై శ్శకునై ర్వల్గునాదై రలంకృతమ్. ౧౮
నిస్సృతాస్స్మ మునిశ్రేష్ఠ కాన్తారా ద్రోమహర్షణాత్. ౧౮½

అనయా త్వవగచ్ఛామి దేశస్య సుఖవ త్తయా,
సర్వం మే శంస భగవన్ కస్యాశ్రమపదం త్విదమ్. ౧౯½

సంప్రాప్తా యత్ర తే పాపా బ్రహ్మఘ్నా దుష్టచారిణః. ౨౦
తవ యజ్ఞస్య విఘ్నాయ దురాత్మానో మహామునే,
భగవన్ తస్య కో దేశ స్సా యత్ర తవ యాజ్ఞికీ. ౨౧
రక్షితవ్యా క్రియా బ్రహ్మ న్మయా వధ్యాశ్చ రాక్షసాః. ౨౧½
ఏతత్సర్వం మునిశ్రేష్ఠ శ్రోతు మిచ్ఛామ్యహం ప్రభో. ౨౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టావింశస్సర్గః.

"మీరలు కార్యముగల్గునపుడు నేను దలఁచినప్పుడు వచ్చి నాకు సాహాయ్యము సేయుఁడు; ఇప్పుడు యథేష్టముగాఁ బొండు" అని రాముఁడు ఆమంత్రాధిష్ఠానదేవతలతోఁ జెప్పెను. ౧౪

అంత నామంత్రాధిష్ఠానదేవతలు రాముని వీడుకొని ప్రదక్షిణించి "ఈప్రకారమే యగుఁగాక" యని చెప్పి వచ్చినట్లు వెళ్లిరి. ౧౫

ఆరాముండును ఉపసంహారమంత్రంబుల నెఱింగి దారినడుచుచు మనోహరంబును స్పష్టంబు నగు నొకమాట చెప్పెను. ౧౬

ఇచ్చట పర్వతమునకుఁ గొంచెము దూరములో మేఘమువలె దట్టమై దర్శనీయంబై మృగములు గల్గి మనోహరంబై మనోహరముగా ధ్వనించు నానా విధంబులగు పక్షులచే నలంకృతంబై యొప్పు నొక్క వనము ప్రకాశించుచున్నది; ఈవన మేది? నాకుఁ జాలఁ గోర్కెయున్నది గావునఁ జెప్ప వలయును. ౧౭

మునిశ్రేష్ఠుండ వగు విశ్వామిత్రుఁడా! భయంకరమగుటచే గగుర్పాటు గల్గించునట్టి యాతాటకావనమును దాఁటితిమిగదా! ౧౮

ఈప్రదేశమందు భయములేక సుఖముగా నుండుటచే నిది ఋష్యాశ్రమమనిమాత్రము తెలిసికొంటిని; ఈయాశ్రమ మెవ్వరిది? దీని నామూలాగ్రముగా నాకుఁ జెప్పుము. ౧౯

మునిశ్రేష్ఠుండవు భగవంతుండవు నగు విశ్వామిత్రుఁడా! ఏయాశ్రమమందు నీవు సేయు యాగమునకు విఘ్నముగావించుటకై దురాత్ములును బాపస్వభావులును బ్రహ్మఘాతుకులును దుష్టాచారముగలవారు నగు రాక్షసులు వత్తురో ఎచ్చట నే నారాక్షసులం జంపి నీయాగకార్యమును రక్షింపవలయునో ఆయాశ్రమ మెచ్చట నున్నది? ౨౦-౨౧

మునిశ్రేష్ఠుండవుఁ బ్రభువు నగు విశ్వామిత్రుఁడా! దీనినంతయుఁ వినఁ గోరెదను అని రాముఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౨౨

ఇది ఇరువదియెనిమిదవ సర్గము.

ఏకోనత్రింశస్సర్గః

అథ తస్యాప్రమేయస్య తద్వనం పరిపృచ్ఛతః,
విశ్వామిత్రో మహాతేజా వ్యాఖ్యాతు ముపచక్రమే. ౧

ఇహ రామ మహాబాహో విష్ణు ర్దేవవరః ప్రభుః,
వర్షాణి సుబహూనీహ తథా యుగశతాని చ. ౨
తపశ్చరణయోగార్థ మువాస సుమహాతపాః. ౨½
ఏష పూర్వాశ్రమో రామ వామనస్య మహాత్మనః,
సిద్ధాశ్రమ ఇతి ఖ్యాత స్సిద్ధో హ్యత్ర మహాతపాః. ౩½

ఏతస్మిన్నేవ కాలే తు రాజా వైరోచని ర్బలిః. ౪
నిర్జిత్య దైవతగణాన్ సేంద్రాంశ్చ సమరుద్గణాన్,
కారయామాస తద్రాజ్యం త్రిషు లోకేషు విశ్రుతః. ౫

బలేస్తు యజమానస్య దేవా స్సాగ్నిపురోగమాః,
సమాగమ్య స్వయంచైవ విష్ణు మూచు రిహాశ్రమే. ౬

బలి ర్వైరోచని ర్విష్ణో యజతే యజ్ఞ ముత్తమమ్,
అసమాప్తే క్రతౌ తస్మిన్ స్వకార్య మభిపద్యతామ్. ౭

యే చైన మభివర్తంతే యాచితార ఇతస్తతః,
యచ్చ యత్ర యథావచ్చ సర్వం తేభ్యః ప్రయచ్ఛతి. ౮

ఇరువదితొమ్మిదవ సర్గము

అంత రాముఁడు నారాయణావతారరూపుఁ డైనను మనుష్యత్వంబు నంజేసి తన మునుపటివృత్తాంతమును దెలియనట్లు అడుగఁగానే మహాతేజుం డగు విశ్వామిత్రుఁడు ఆశ్రమమును వివరించిచెప్ప నారంభించెను. ౧

మహాబాహుండ వగు రాముఁడా! ఈవనమం దిచ్చట దేవశ్రేష్ఠుండును సమస్తలోకనాయకుండును మిక్కిలియుఁ దపస్వియు నగు విష్ణుదేవుఁడు పెక్కునూఱులయుగంబులు 'తపస్సు-యోగము' ఇవి సిద్ధించుటకై వాసముచేసెను. ౨౹

రాముఁడా! నారాయణావతారరూపుఁ డగు వామనుఁడు పూర్వము అవతరించుటకు మునుపు నారాయణుఁడుగా నున్నపుడును అవతరించిన పిమ్మటను గూడ వాసముచేసిన యాశ్రమ మిది. ఇచ్చట కాశ్యపుఁడు సిద్ధిని బొందినాఁడు. కావున నిది సిద్ధాశ్రమ మని పేర్కొనంబడినది. ౩౹

ఇట్లు విష్ణుదేవుఁ డిచ్చట తపస్సు సేయుచుండునపుడే ప్రహ్లాదపుత్రుం డగు విరోచనుని కొడుకైన బలిచక్రవర్తి వాయుగణంబులతోఁగూడిన దేవతలనందఱ నింద్రసహితంబుగా జయించి ముల్లోకంబులందును ప్రసిద్ధి నొంది యాదేవతారాజ్య మగు స్వర్గమును బాలింపుచుండెను. ౪,౫

బలిచక్రవర్తి యాగము సేయుచుండఁగా దేవతలందఱును అగ్నిదేవుని మున్నిడికొని తామే వచ్చి యీ యాశ్రమమందుఁ దపస్సు సేయుచున్న విష్ణుదేవునితో నిట్లని చెప్పిరి. ౬

విష్ణుదేవుఁడా! విరోచనపుత్రుం డగు బలిచక్రవర్తి యుత్తమం బైన యాగము సేయుచున్నాఁడు; ఆయాగము సమాప్తిఁ బొందుటకు మునుపే మనకార్యమును సంపాదింపవలయును. ౭

ఇటు నటు పోవువారలెవ్వరు ఎప్పుడు దేనిని ఎంతమట్టుకు ఈబలిచక్రవర్తిని యాచించుచున్నారో వారలకు అప్పుడే దానినంతను ఇచ్చుచున్నాఁడు. ౮

స త్వం సురహితార్థాయ మాయాయోగ ముపాగతః,
వామనత్వం గతో విష్ణో కురు కల్యాణ ముత్తమమ్. ౯

ఏతస్మి న్నంతరే రామ కాశ్యపోఽగ్నిసమప్రభః,
అదిత్యా సహితో రామ దీప్యమాన ఇవౌజసా. ౧౦
దేవీసహాయో భగవాన్ దివ్యం వర్షసహస్రకమ్,
వ్రతం సమాప్య వరదం తుష్టావ మధుసూదనమ్. ౧౧
తపోమయం తపోరాశిం తపోమూర్తిం తపాత్మకమ్,
తపసా త్వాం సుత ప్తేన పశ్యామి పురుషోత్తమమ్. ౧౨

శరీరే తవ పశ్యామి జగత్సర్వ మిదం ప్రభో,
త్వ మనాది రనిర్దేశ్య స్త్వా మహం శరణం గతః. ౧౩

త మువాచ హరిః ప్రీతః కాశ్యపం ధూతకల్మషమ్,
వరం వరయ భద్రం తే వరార్హోఽసి మతో మమ. ౧౪

తచ్ఛ్రుత్వా వచనం తస్య మారీచః కాశ్యపోఽబ్రవీత్. ౧౫

అదిత్యా దేవతానాంచ మమచై వానుయాచతః,
వరం వరద సుప్రీతో దాతు మర్హసి సువ్రత. ౧౬

పుత్రత్వం గచ్ఛ భగవన్నదిత్యా మమ చానఘ. ౧౭
భ్రాతా భవ యవీయాం స్త్వం శక్రస్యాసురసూదన,
శోకార్తానాం తు దేవానాం సాహాయ్యం కర్తు మర్హసి. ౧౮
అయం సిద్ధాశ్రమోనామ ప్రసాదా త్తే భవిష్యతి,

విష్ణుదేవుఁడా! మున్నెంతకష్టంబునను మమ్ముఁ దేఱ్చినట్టి మహాప్రభావుండ వగు నీవు దేవతలకు మేలుగల్గుటకై మాయవహించి వామనుండ వయి ఉత్తమం బగు మంగళం బొనగూర్పుము అని దేవతలు చెప్పిరి. ౯

రాముఁడా! యీమధ్యమందు నిప్పువంటికాంతిగల భగవంతుం డగు కాశ్యపుండు అదితిం గూడి కాంతిచేఁ బ్రకాశింపుచు సహస్రదివ్యవర్షంబులు వ్రతంబుసల్పి తమకు వరంబొసంగుటకై పొడసూపిన విష్ణుదేవుని భార్యయునుం దాను నిట్లని స్తుతించెను. ౧౦,౧౧

నీవు తపోమయుండవు తపోరాశివి జ్ఞానస్వరూపుండవు నీకుఁ దపస్సే స్వభావంబు, నీవు పురుషోత్తముండవు, అట్టి నిన్ను చక్కఁగా ననుష్ఠింపఁబడిన తపస్సుచేఁ జూచుచున్నాను. ౧౨

సమస్తలోకనాయకుండ వయిన విష్ణుదేవుఁడా! నీశరీరమం దీజగత్తంతయుఁ గన్పడుచున్నది. నీవు పుట్టుకలేనివాఁడవు నిన్ను నిర్దేశింప నేరికినలవిగాదు; అట్టి నిన్ను నేను శరణుచొచ్చితిని అని కాశ్యపుఁడు స్తుతించెను. ౧౩

విష్ణుదేవుఁడును సంప్రీతుండై "వరము గోరుము, నీకు మంగళమగుఁ గాక నేను వరమిచ్చుటకు నీవు దగినవాఁడవు" అని నిష్కల్మషుం డగు కాశ్యపునితోఁ జెప్పెను. ౧౪

విష్ణుదేవునిమాట విని మరీచిమహామునికొడుకైన కాశ్యపుం డావిష్ణువుతో నిట్లని చెప్పెను. ౧౪౫

సువ్రతుండవు వరప్రదుండవు నగు విష్ణుదేవుఁడా! నీవు సుప్రీతుండవయి నిన్ను యాచించుచున్న నాకును నాభార్యయయిన యదితికిని దేవతలకునుం గూడ వరము నివ్వవలయును. ౧౫

భగవంతుఁడా! నీవు అదితికిని నాకునుం గొడుకుగాఁ బుట్టుము; రాక్షసులం జంపునట్టి విష్ణుదేవుఁడా! నీవింద్రునకుఁ దమ్ముండవగుము; నీవు దుఃఖపీడితులగు దేవతలకు మాత్రము తప్పక సాహాయ్యము సేయవలయును. ౧౬,౧౭

దేవవిభుండ వగు విష్ణుదేవుఁడా! నీయనుగ్రహంబున నావ్రతకార్యము

సిద్ధే కర్మణి దేవేశ ఉత్తిష్ఠ భగవన్నితః. ౧౭

అథ విష్ణుర్మహాతేజా అదిత్యాం సమజాయత,
వామనం రూపమాస్థాయ వైరోచని ముపాగమత్. ౧౯
త్రీన్ క్రమా నథ భిక్షిత్వా ప్రతిగృహ్యాచ మానదః,
ఆక్రమ్య లోకాన్ లోకాత్మా సర్వభూతహితే రతః. ౨౦
మహేంద్రాయ పునః ప్రాదాన్నియమ్య బలి మోజసా,
త్రైలోక్యం స మహాతేజా శ్చక్రే శక్రవశం పునః. ౨౧

తేనైష పూర్వ మాక్రాంత ఆశ్రమ శ్శ్రమనాశనః,
మయాపి భక్త్యా తస్యైష వామనస్యోపభుజ్యతే. ౨౨

ఏతమాశ్రమ మాయాంతి రాక్షసా విఘ్నకారిణః,
అత్రైవ పురుషవ్యాఘ్ర హంతవ్యా దుష్టచారిణః. ౨౩
అద్య గచ్ఛామహే రామ సిద్ధాశ్రమ మనుత్తమమ్,
తదాశ్రమపదం తాత తవాప్యేతద్యథా మమ. ౨౪

ప్రవిశన్నాశ్రమపదం వ్యరోచత మహామునిః,
శశీవ గతనీహారః పునర్వసుసమన్వితః. ౨౫

సఫలమై యీయాశ్రమము సిద్ధాశ్రమం బన పొగడొందఁగలదు;నీవు అవతరించుటకై యిచ్చటనుండి లెమ్ము అని కాశ్యపుఁడు విష్ణుదేవునితోఁ జెప్పెను. ౧౮

అంత మహాప్రభావుం డగు విష్ణుదేవుం డదితియందుఁ బుట్టి వామనరూపంబునొంది బలిచక్రవర్తియొద్దకుఁ బోయెను. ౧౯

అంత విష్ణుదేవుఁడు తానందఱకును మానము నిచ్చువాఁడైనను, నిరభిమానుండై బలిచక్రవర్తినిమూఁడడుగుల నేలను యాచించి పుచ్చుకొని సమస్తలోకంబులకు నాత్మభూతుండు గావున సర్వభూతంబులకును హితంబు గల్గుటకై సమస్తలోకంబుల నాక్రమించి రెండడుగులకే మల్లోకంబులును సరిపోయినందున మూఁడవయడుగుకు బలిచక్రవర్తిని బంధించి త్రైలోక్యంబును తయము మఱల దేవేంద్రున కొసంగెను; ఇట్లు మహాతేజుండగు నావిష్ణుదేవుండు మఱల త్రైలోక్యంబు నింద్రాధీనముగాఁ జేసెను. ౨౦,౨౧

ఆవామనుఁడు పూర్వము సంసారాశ్రమమునుబోఁగొట్టునట్టి యీయాశ్రమమునందుండెను; నేను భక్తితో వామనునిదగు నీయాశ్రమమందు నివసించుచున్నాను. ౨౨

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! విఘ్నము సేయు రాక్షసు లీయాశ్రమమునకే వచ్చెదరు; ఈయాశ్రమమందే నీవా దుష్టులను జంపవలయును. ౨౩

రాముఁడా ! ఇప్పుడు శ్రేష్ఠమైనసిద్ధాశ్రమమును బ్రవేశించెదము. తండ్రీ! అట్టి యీయాశ్రమము నాకెట్లు సొంతమో అలాగే నీకును సొంతమే. "నే నిప్పు డీయాశ్రమమందు తపము సేయుచుండుటం బట్టి యిది నాకు సొంతమైనది; నీవును రాముఁడుగా నవతరించుటకు మునుపు వామనావతారమందును అంతకు మునుపును, ఈయాశ్రమమందుఁ దపము సేయుచుండినందున నీకును సొంతమే (అని రహస్యము.) అని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౨౪

రామలక్ష్మణులం గూడి సంతోషంబున నాశ్రమంబుఁ బ్రవేశించుచున్న విశ్వామిత్రమహాముని మంచువిడిచి పునర్వసు నక్షత్రములంగూడి యున్న చంద్రుఁడుంబోలెఁ బ్రకాశించెను. ౨౫

తం దృష్ట్వా మునయ స్సర్వే సిద్ధాశ్రమనివాసినః,
ఉత్పత్యోత్పత్య సహసా విశ్వామిత్ర మపూజయన్. ౨౬
యథార్హం చక్రిరే పూజాం విశ్వామిత్రాయ ధీమతే,
తథైవ రాజపుత్రాభ్యా మకుర్వ న్నతిథిక్రియామ్. ౨౭
ముహూర్త మథ విశ్రాంతౌ రాజపుత్రౌ వరిందమౌ,
ప్రాంజలీ మునిశార్దూల మూచతూ రఘునందనౌ. ౨౮

అద్యైవ దీక్షాం ప్రవిశ భద్రం తే మునిపుంగవ,
సిద్ధాశ్రమోఽయం సిద్ధస్స్యా త్సత్య మస్తు వచ స్తవ. ౨౯

ఏవ ముక్తో మహాతేజా విశ్వామిత్రో మహాన్ ఋషిః,
ప్రవివేశ తదా దీక్షాం నియతో నియతేంద్రియః. ౩౦

*కుమారా వపి తాం రాత్రి ముషిత్వా సుసమాహితౌ,
ప్రభాతకాలే చోత్థాయ పూర్వాం సంధ్యాముపాస్య చ. ౩౧
స్పృష్టోదకౌ శుచీ జప్యం సమాప్య నియమేనచ,
హుతాగ్నిహోత్ర మాసీనం విశ్వామిత్ర మవందతామ్. ౩౨

ఇతి శ్రీమద్బాలకాండే, ఏకోనత్రింశస్సర్గః.

త్రింశస్సర్గః

అథ తౌ దేశకాలజ్ఞౌ రాజపుత్రౌ వరిందమౌ,
దేశే కాలే చ వాక్యజ్ఞా వబ్రూతాం కౌశికం వచః. ౧

---

* 'కుమారా వివ' అని మహేశ్వరతీర్థపాఠము.

సిద్ధాశ్రమమందుండు మునులందఱును ఆవిశ్వామిత్రునిం జూచి భక్త్యతిశయమునం జేసి వేగమునం బరుగెత్తివచ్చి యతనిం బూజించిరి. ౨౬

ఆమునులు ధీమంతుండగు విశ్వామిత్రునకు యథాయోగ్యముగాం బూజ గావించి యాలాగే రాజపుత్రులగు రామలక్ష్మణులకు నాతిథ్యముచేసిరి. ౨౭

అంత శత్రువుల నడంగం ద్రొక్కునట్టి రాచకొమరులగు రామలక్ష్మణులు కొంచెమలసటం దీర్చుకొని చేతులు మొగిడ్చి మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రునితో నిట్లని చెప్పిరి. ౨౮

మునిశ్రేష్ఠుండవగు విశ్వామిత్రుండా! ఇప్పుడే దీక్షవహింపుము; నీకు మంగళమగుంగాక; నీయాగము సిద్ధించుటంజేసి ఈసిద్ధాశ్రమము సార్థకమగు పేరుగలదియై సిద్ధినొందుంగాక; నీమాట సత్యమగుంగాక అని రామలక్ష్మణులు చెప్పిరి. ౨౯

ఇట్లు రామలక్ష్మణులు చెప్పంగానే అప్పుడు మహాప్రభావుండును ఇంద్రియనిగ్రహముగలవాండు నగు విశ్వామిత్రమహర్షి నియతుండై దీక్ష వహించెను. ౩౦

రామలక్ష్మణులును ఆరాత్రి యంతయుం బరుండి సమాహితులై ప్రాతఃకాలంబున మేల్కొని స్నానముచేసి ప్రాతస్సంధ్యావందనము గావించి నియమంబున గాయత్రిని జపియించి కృతాగ్నికార్యుండై కూర్చుండియున్న విశ్వామిత్రుని నమస్కరించిరి. ౩౧, ౩౨

ఇది ఇరువదితొమ్మిదవ సర్గము.

ముప్పదియవ సర్గము

అంత దేశకాలంబు లెఱింగి మాటలాడంజెలిసినవారును శత్రువుల నడంగం ద్రొక్కంజాలినవారు నగు నారామలక్ష్మణులు ఉచితమగు దేశంబున సరియైన సమయము చూచి విశ్వామిత్రునితో నిట్లని చెప్పిరి. ౧

భగవన్ శ్రోతు మిచ్ఛావో యస్మిన్ కాలే నిశాచరౌ,
సంరక్షణీయౌ తౌ బ్రహ్మన్నాతివర్తేత తత్క్షణమ్. ౨

ఏవం బ్రువాణౌ కాకుత్స్థౌ త్వరమాణౌ యుయుత్సయా,
సర్వే తే మునయః ప్రీతాః ప్రశశంసుర్నృపాత్మజౌ. ౩
అద్య ప్రభృతి షడ్రాత్రం రక్షతం రాఘవౌ యువామ్,
దీక్షాం గతో హ్యేష మునిః మౌనిత్వం చ గమిష్యతి. ౪

తౌ తు తద్వచనం శ్రుత్వా రాజపుత్రౌ యశస్వినౌ,
అనిద్రౌ షడహోరాత్రం తపోవన మరక్షతామ్. ౫
ఉపాసాంచక్రతు ర్వీరౌ యత్తౌ పరమధన్వినౌ,
రరక్షతు ర్మునివరం విశ్వామిత్ర మరిందమౌ. ౬

అథ కాలే గతే తస్మిన్ షష్ఠేఽహని సమాగతే,
సౌమిత్రి మబ్రవీద్రామో యత్తో భవ సమాహితః. ౭
రామస్యైవం బ్రువాణస్య త్వరితస్య యుయుత్సయా,
ప్రజజ్వాల తతో వేది స్సోపాధ్యాయపురోహితా. ౮

సదర్భచమసస్రుక్కా ససమిత్కుసుమోచ్చయా,
విశ్వామిత్రేణ సహితా వేది ర్జజ్వాల సర్త్విజా. ౯

మన్త్రవచ్చ యథాన్యాయం యజ్ఞోఽసౌ సంప్రవర్తతే,
ఆకాశే చ మహాన్ శబ్దః ప్రాదురాసీ ద్భయానకః. ౧౦
ఆవార్య గగనం మేఘో యథా ప్రావృషి నిర్గతః,

భగవంతుఁడ వైన విశ్వామిత్రుఁడా! ఎప్పు డారాక్షసులం జంప వచ్చునో ఆసమయంబు వినఁగోరెదము; అది మాకుఁ దెలియక దాఁటిపోవుటకు మునుపే చెప్పుము అని రామలక్ష్మణులు చెప్పిరి. ౨

ఈప్రకారము చెప్పి యుద్ధముసేయు నిచ్ఛచేత వేగిరపడుచున్నట్టి రామలక్ష్మణులం జూచి యామును లందఱును సంతసించి యిట్లని చెప్పిరి. ౩

రామలక్ష్మణులారా! మీర లిప్పుడు మొదలుకొని ఆఱురాత్రులు రక్షింపవలయును; ఈ విశ్వామిత్రమహాముని దీక్షవహించి మౌనము నొంది యున్నాఁడు కావున నితండు మాటలాడఁడు అని మునులు చెప్పిరి. ౪

ఆమునులు చెప్పిన మాటను విని కీర్తిసంపన్ను లగు రామలక్ష్మణులు ఆ అహోరాత్రములు నిద్రలేక తపోవనమును రక్షింపుచుండిరి. ౫

పరాక్రమశాలు రగు రామలక్ష్మణులు దృఢం బగు విల్లు ధరియించి సన్నద్ధులై యుండిరి. ఇట్లు శత్రువుల నడంగఁద్రొక్కఁజాలిన రామలక్ష్మణులు మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుని రక్షించిరి. ౬

అంత నైదుదినములును గడచి యాఆఱవదినము రాఁగానే రాముఁడు లక్ష్మణుం జూచి "నీవెచ్చరికగల్గి సన్నద్ధు డవై యుండుము" అని చెప్పెను. ౭

యుద్ధముసేయుటయందలి యాశచేత రాముం డిట్లు చెప్పుచుండఁగానే ఋత్విజులతోను బురోహితులతోనుం గూడియున్న యాయాగవేదిక జ్వలించినది. ౮

దర్భలును బానపాత్రములును హోమపాత్రములును సమిధలును అలంకారార్థంబుగా నునిచిన పుష్పంబులునుం గల్గి ఋత్విజులతోను విశ్వామిత్రునితోనుం గూడియున్న యాగవేది జ్వలించినది. ౯

యాగంబంతయు మంత్రవత్తుగ యథాశాస్త్రముగా జరుగుచుండఁగా మింట భయంకరం బైనట్టి మహాధ్వని యొక్కటి గల్గినది. ౧౦

ఎట్లు వర్షాకాలమందు మేఘం బాకాశంబు నావరించి వచ్చునో, అట్లు

తథా మాయాం వికుర్వాణౌ రాక్షసావభ్యధావతామ్. ౧౧

మారీచశ్చ సుబాహుశ్చ తయో రనుచరాశ్చ యే,
ఆగమ్య భీమసంకాశౌ రుధిరౌఘ మవాసృజన్. ౧౨

సా తేన రుధిరౌఘేణ వేది ర్జజ్వాల మండితా,
సహసాఽభిద్రుతో రామస్తానపశ్య త్తతో దివి. ౧౩

తావాపతంతౌ సహసా దృష్ట్వా రాజీవలోచనః,
లక్ష్మణం త్వభిసంప్రేక్ష్య రామో వచన మబ్రవీత్. ౧౪

పశ్య లక్ష్మణ దుర్వృత్తాన్ రాక్షసాన్ పిశితాశనాన్,
మానవాస్త్రసమాధూతా ననిలేన యథా ఘనాన్. ౧౫

మానవం పరమోదార మస్త్రం పరమభాస్వరమ్,
చిక్షేప పరమక్రుద్ధో మారీచోరసి రాఘవః. ౧౬

సతేన పరమాస్త్రేణ మానవేన సమాహితః,
సంపూర్ణం యోజనశతం క్షిప్తస్సాగరసంప్లవే. ౧౭

విచేతనం విఘూర్ణంతం శీతేషుబలతాడితమ్,
నిరస్తం దృశ్య మారీచం రామో లక్ష్మణమబ్రవీత్. ౧౮

పశ్య లక్ష్మణ శీతేషుం మానవం ధర్మసంహితమ్,
మోహయిత్వా నయత్యేనం నచ ప్రాణైర్వ్యయుజ్యత. ౧౯

ఇమా నపి వధిష్యామి నిర్ఘృణాన్ దుష్టచారిణః,
రాక్షసాన్ పాపకర్మస్థాన్ యజ్ఞఘ్నాన్ రుధిరాశనాన్. ౨౦

సంగృహ్యాస్త్రం తతో రామో దివ్యమాగ్నేయ మద్భుతమ్,

మారీచసుబాహువులు ఆకాశమంతయుఁ గ్రమ్మిమాయ సేయుచుఁ బరుగెత్తివచ్చిరి.

మారీచుండును సుబాహుండును వారి యనుచరు లగు రాక్షసులును భయంకరులై వచ్చి నెత్తురు వెల్లువగా వర్షించిరి. ౧౩

ఆయాగవేది నెత్తుటివెల్లువం దోఁగి మండుచుండినది; అంత రాముండు వేగంబున నభిముఖంబుగాఁ బరువెత్తి యాకాశమందు రాక్షసులం జూచెను.

వేగంబున వచ్చుచున్న యామారీచసుబాహువులం గని కమలముల వంటి కండ్లుగల రాముండు లక్ష్మణునిమాత్రము చూచి యిట్లని చెప్పెను. ౧౪

లక్ష్మణుఁడా! దురాచారులును మాంసాహారులు నగు నీరాక్షసులను వాయువుచే మేఘంబులువోలె మానవాస్త్రంబుచే పాఱఁద్రోలఁబడిన వారినిగాఁ జేసెదను జూడుము. ౧౫

రాముండు మిక్కిలియుం గోపించి శ్రేష్ఠంబును బరమభాస్వరంబు నగు మానవాస్త్రంబును మారీచుని ఱొమ్మునఁట నేసెను. ౧౬

ఆమారీచుం డెచ్చరిక గల్గియున్నను శ్రేష్ఠం బగు నమ్మానవాస్త్రము సముద్రతీరమున నవ్వల నీటిలో నూఱుయోజనంబుల దూరంబున నతనిం బడఁద్రోసెను. ౧౭

మానవాస్త్రబలంబునం గొట్టఁబడి సముద్రజలంబుల బడి తెలివితప్పి తిరుగుడుపడుచున్న మారీచునిం జూచి రాముఁడు లక్ష్మణునితో నిట్లని చెప్పెను.

లక్ష్మణుఁడా! ధర్మసహిత మగు నీమానవాస్త్రంబు చూడుము; ఈ మారీచుని తెలివితప్పించికొని పోవుచున్నది; మారీచునకుఁ బ్రాణహానిమాత్రము కల్గలేదు. ౧౯

ఎంతమాత్రము దయలేక దురాచారులై పాపకర్మంబులు సేయుచు యాగంబులఁ జెఱుపుచు రక్తంబె యాహారముగాఁ గల్గియున్న యీరాక్షసులనుం జంపెదను అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౦

అంత రాముండు దివ్యం బగు నాగ్నేయాస్త్రం బెత్తి సుబాహుని

సుబాహూరసి చిక్షేప సవిద్ధః ప్రాపత ద్భువి. ౨౧

శేషా న్వాయవ్యమాదాయ నిజఘాన మహాయశాః,
రాఘవః పరమోదారో మునీనాం ముద మావహన్. ౨౨
స హత్వా రాక్షసా న్సర్వా న్యజ్ఞఘ్నా న్రఘునందనః,
ఋషిభిః పూజిత స్తత్ర యథేంద్రో విజయే పురా. ౨౩

అథ యజ్ఞే సమాప్తే తు విశ్వామిత్రో మహామునిః,
నిరీతికా దిశో దృష్ట్వా కాకుత్ స్థ మిద మబ్రవీత్. ౨౪
కృతార్థోఽస్మి మహాబాహో కృతం గురువచ స్త్వయా,
సిద్ధాశ్రమ మిదం సత్యం కృతం రామ మహాయశః. ౨౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రింశస్సర్గః.

ఏ క త్రిం శ స్స ర్గః

అథతాం రజనీం తత్ర కృతార్థౌ రామలక్ష్మణౌ,
ఊషతు ర్ముదితౌ వీరౌ ప్రహృష్టేనాంతరాత్మనా. ౧
ప్రభాతాయాం తు శర్వర్యాం కృతపౌర్వాహ్ణికక్రియౌ,
విశ్వామిత్ర మృషీం శ్చాన్యా న్సహితా వభిజగ్మతుః. ౨
అభివాద్య మునిశ్రేష్ఠం జ్వలంత మివ పావకమ్,
ఊచతు ర్మధురోదారం వాక్యం మధురభాషిణౌ. 3

ఇమౌ స్మ మునిశార్దూల కింకరౌ సముపస్థితౌ,
ఆజ్ఞాపయ యథేష్టం వై శాసనం కరవావ కిమ్. ౪

ఱొమ్ముపైఁ జూపఱ కాశ్చర్యము గల్గునట్లు వేసెను; ఆదెబ్బకు సుబాహుండు
నేలంబడి చచ్చెను. ౨౧

మహాయశుండు బరమోదారుండు నగు రాముండు మునుల కందఱకు
సంతోషంబు సేయుచు శేషించిన రాక్షసుల వాయవ్యాస్త్రంబునం గొట్టెను. ౨౨

ఇట్లు యాగంబులకు విఘ్నము గావించునట్టి రాక్షసులనందఱిం జంపిన
రాముని ఋషులు పూర్వ మసురులు జయించినపుడు దేవేంద్రునిబోలెఁ
బూజించిరి. ౨౩

అంత యాగము సమాప్తిఁబొందఁగానే విశ్వామిత్రమహాముని యెంత
మాత్రము నుపద్రవము లేక శాంతఁబు లై యుండు దిక్కులంజూచి రాము
నితో నిట్లని చెప్పెను. ౨౪

మహాబాహుండవు గొప్పకీర్తిగలవాఁడవు నగు రాముఁడా! నీచేత నేను
కృతార్థుఁడ నైతిని; నీవు తండ్రిపనుపు గావించితివి; ఈసిద్ధాశ్రమము నీచేత
సార్థక మగు పేరుగలదిగాఁ జేయఁబడినది అని విశ్వామిత్రుఁడు చెప్పెను.

ఇది ముప్పదియవ సర్గము.

ముప్పదియొకటవ సర్గము

అంతఁ బరాక్రమశాలు రగు రామలక్ష్మణులు కృతార్థు లై సంతో
షంబున నారాత్రియంతయు నాయాశ్రమఁబున నుండిరి. ౧

తెల్లవాఱఁగానే రామలక్ష్మణు లిద్దఱునుం జేరి ప్రాతఃకాలకృత్యంబులం
దీర్చికొని విశ్వామిత్రుఁడు మొదలగు ఋషులయొద్దకు వెళ్లిరి. ౨

మనోహరముగా మాటలాడంగలయట్టి రామలక్ష్మణులు అగ్నిహోత్రుని
వలె వెలుంగుచున్న విశ్వామిత్రుని నమస్కరించి మధురంబును గంభీరంబు
నగు నొకమాట చెప్పిరి. ౩

మునిశ్రేష్ఠుఁడ వైన విశ్వామిత్రుఁడా! ఇదిగో కింకరులము వచ్చి
యున్నాము. మే మేమి సేయవలయు॥ యథేష్టఁబుగా నాజ్ఞాపింపుము అని
రామలక్ష్మణులు చెప్పిరి. ౪

ఏవముక్త్వా స్తతస్తాభ్యాం సర్వ ఏవ మహర్షయః,
విశ్వామిత్రం పురస్కృత్య రామం వచన మబ్రువన్. ౫
మైథిలస్య నరశ్రేష్ఠ జనకస్య భవిష్యతి,
యజ్ఞః పరమధర్మిష్ఠ స్తస్య యాస్యామహే వయమ్. ౬

త్వం చైవ నరశార్దూల సహాస్మాభి ర్గమిష్యసి,
అద్భుతం ధనురత్నం చ తత్ర తద్ద్రష్టు మర్హసి. ౭
తద్ధి పూర్వం నరశ్రేష్ఠ దత్తం సదసి దైవతైః,
అప్రమేయబలం ఘోరం మఖే పరమభాస్వరమ్. ౮
నాస్య దేవా న గంధర్వా నాసురా న చ రాక్షసాః,
కర్తు మారోపణం శక్తా న కథంచన మానుషాః. ౯

ధనుష స్తస్య వీర్యంతు జిజ్ఞాసంతో మహీక్షితః,
న శేకు రారోపయితుం రాజపుత్రా మహాబలాః. ౧౦
తద్ధను ర్నరశార్దూల మైథిలస్య మహాత్మనః,
తత్ర ద్రక్ష్యసి కాకుత్స్థ యజ్ఞం చాద్భుతదర్శనమ్. ౧౧

తద్ధి యజ్ఞఫలం తేన మైథిలే నోత్తమం ధనుః,
యాచితం నరశార్దూల సునాభం సర్వదైవతైః. ౧౨

*ఆయాగభూతం నృపతే స్తస్య వేశ్మని రాఘవ,
అర్చితం వివిధై ర్గంధై ర్ధూపై శ్చాగరుగంధిభిః. ౧౩

---

* "అయాగభూతం" అని మహేశ్వరతీర్థపాఠము.

ఆరామలక్ష్మణు లిట్లు చెప్పఁగానే మహర్షులందఱును విశ్వామిత్రుని మున్నిడుకొని రామునితో ని ట్లని చెప్పిరి. ౫

పురుషశ్రేష్ఠుఁడవైన రాముఁడా! మిథిలాధిపతి యగు జనకమహారాజు పరమధర్మిష్ఠం బగు నొకయాగము సేయఁబోవుచున్నాఁడు; మే మాయాగమునకుఁ బోయెదము. ౬

రాముఁడా! నీవును మాతోఁ గూడవచ్చి యచ్చటి ప్రసిద్ధమైయాశ్చర్యకరమగు శివుని విల్లును సీతనుం జూడవలయును. ౭

రాముఁడా! కొలతపెట్టరాని సారముగల్గి భయంకరంబై ప్రకాశించుచున్న యావిల్లు మున్ను యాగకాలమందు సదస్సున దేవతలచే నివ్వఁబడినది.

ఈవింటినారి నారోపించుటకు దేవతలుగాని గంధర్వులుగాని అసురులుగాని రాక్షసులుగాని శక్తులుగారు. ఇంక నెంత శ్రమపడినను మనుష్యులెట్లు శక్తు లగుదురు? ౯

రాజవంశమునందుఁ బుట్టినవారును మహాబలులు నగురాజులు ఆవింటి సారము నెఱుంగఁగోరి దానికి ఆరోపించుటకే సమర్థులు కారైరి. ౧౦

పురుషశ్రేష్ఠుండ వైన రాముఁడా! మహాత్ముఁ డగు జనకమహారాజుదియైన యాధనుస్సును అతఁడు సేయు నద్భుతదర్శనం బగు యాగంబునుం జూడఁగలవు. ౧౧

మిథిలాధిపతి యగు దేవరాతుఁడు తాను యాగముఁజేసినపుడు సమస్త దేవతల "యాగఫలముగా నా మంచిమధ్యప్రదేశముగల శ్రేష్ఠమైన ధనుస్సునిం"డని యాచింపఁగా నది యతనికి వచ్చినది. ౧౨

రాముఁడా! ఆధనుస్సు జనకమహారాజుగృహమందు నానావిధములగు గంధములచేతను అగరుధూపములచేతనుం బూజింపఁబడుచు ధనుస్సులకుత్సవము సేయునపుడు ప్రధానముగాఁ బూజింపఁబడు ధనువుగా నున్నది అని మునులు చెప్పిరి. ౧౩

ఏవ ముక్త్వా మునివరః ప్రస్థాన మకరో త్తదా,
సర్షిసంఘుస్సకాకుత్‌స్థ ఆమంత్ర్య వనదేవతాః. ౧౪
స్వస్తి వోఽస్తు గమిష్యామి సిద్ధస్సిద్ధాశ్రమాదహమ్,
ఉత్తరే జాహ్నవీతీరే హిమవంతం శిలోచ్చయమ్. ౧౫
ప్రదక్షిణం తతః కృత్వా సిద్ధాశ్రమ మనుత్తమమ్,
ఉత్తరాం దిశ ముద్దిశ్య ప్రస్థాతు ముపచక్రమే. ౧౬
తం ప్రయాంతం మునివర మన్వయాదనుసారిణామ్,
శకటీశతమాత్రం తు ప్రాయేణ బ్రహ్మవాదినామ్. ౧౭
మృగపక్షిగణాశ్చైవ సిద్ధాశ్రమనివాసినః,
అనుజగ్ముర్మహాత్మానం విశ్వామిత్రం మహామునిమ్. ౧౮
నివర్తయామాస తతః పక్షిసంఘా న్మృగానపి. ౧౮½

తే గత్వా దూర మధ్వానం లంబమానే దివాకరే,
వాసం చక్రుర్మునిగణాః శోణాకూలే సమాహితాః. ౧౯½
తేఽస్తంగతే దినకరే స్నాత్వా హుతహుతాశనాః,
విశ్వామిత్రం పురస్కృత్య నిషేదు రమితౌజసః. ౨౦½

రామోఽపి సహసౌమిత్రి ర్మునీం స్తా నభిపూజ్య చ,
అగ్రతో నిషసాదాథ విశ్వామిత్రస్య ధీమతః. ౨౧½
అథ రామో మహాతేజా విశ్వామిత్రం మహామునిమ్,
పప్రచ్ఛ నరశార్దూలః కౌతూహలసమన్వితః. ౨౨½
భగవన్ కోఽన్వయం దేశ స్సమృద్ధవనశోభితః,
శ్రోతుమిచ్ఛామి భద్రం తే వక్తుమర్హసి తత్త్వతః. ౨౩½

ఇట్లు చెప్పి మునిశ్రేష్ఠుఁ డగు విశ్వామిత్రుఁడు ఋషులను రామలక్ష్మణులను గూడి "మీకు మంగళ మగుఁగాక; నేను సిద్ధిఁబొందితిఁ గావున గంగానది యుత్తరతీరమందు హిమవత్పర్వతమునకుం బోయెదను" అని వనదేవతల వీడ్కొని పయనం బయ్యెను. ౧౪, ౧౫

అంత నా విశ్వామిత్రుఁడు శ్రేష్ఠమైన సిద్ధాశ్రమమునకుఁ బ్రదక్షిణముచేసి ఉత్తరపుదిక్కుఁగూర్చి వెళ్లుట కారంభించెను. ౧౬

ఉత్తరపుదిక్కుఁగూర్చి పోవుచున్న మునిశ్రేష్ఠుఁ డగు విశ్వామిత్రుని బ్రహ్మవాదు లగు మునులు నూఱుబండ్లవఱకు వెంటఁబెట్టుకొని వెంబడించిరి.

సిద్ధాశ్రమమందుండు జింకలును బక్షులునుంగూడఁ బయనమైపోవుచుండు మహాత్ముం డగు విశ్వామిత్రమహామునిని వెంబడించి పోయినవి. ౧౮

అంత నావిశ్వామిత్రుఁడు పక్షులను మృగంబులను వీడ్కొని మఱల సిద్ధాశ్రమంబునకుఁ బోవునట్లు మఱలించెను. ౧౮½

ఆమునులు చాలదూరముపోయి సూర్యుం డస్తమించునపుడు శోణనదముగట్టునందు ఎచ్చరికతో వాసము గావించిరి. ౧౯½

కొలఁదిలేని తేజముగల యామునులు స్నానముచేసి సూర్యుం డస్తమించిన పిమ్మట నగ్నిహోత్రమునందు హోమముచేసి విశ్వామిత్రునిఁ బురస్కరించుకొని కూర్చుండిరి. ౨౦½

రాముండును లక్ష్మణుండును ఆమునులం బూజించి నమస్కరించి ధీమంతుం డగు విశ్వామిత్రుని యెదుటం గూర్చుండిరి. ౨౧½

అంత మహాతేజుండును బురుషశ్రేష్ఠుండు నగు రాముండు కౌతూహలంబున విశ్వామిత్రమహామునిం జూచి యిట్లని యడిగెను. ౨౨½

భగవంతుఁడ వైన విశ్వామిత్రుఁడా! సమృద్ధంబగు వనముచే నొప్పుచున్న యీదేశం బెయ్యది? నేను వినఁగోరెదను; ఉన్న దున్నట్లు చెప్పవలయును అని యడిగెను. ౨౩½

చోదితో రామవాక్యేన కథయామాస సువ్రతః,
తస్య దేశస్య నిఖిలమృషిమధ్యే మహాతపాః. ౨౪౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకత్రింశస్సర్గః.

ద్వా త్రిం శ స్స ర్గః

బ్రహ్మయోనిర్మహానాసీత్కుశో నామ మహాతపాః,
అక్లిష్టవ్రతధర్మజ్ఞస్సజ్జనప్రతిపూజకః. ౧

స మహాత్మా కులీనాయాం యుక్తాయాం సుగుణోల్బణాన్,
వైదర్భ్యాం జనయామాస చతురస్సదృశాన్ సుతాన్.
కుశాంబం కుశనాభం చ ఆధూర్తరజసం వసుమ్. ౨౫

దీప్తియుక్తాన్మహోత్సాహాన్ క్షత్రధర్మచికీర్షయా,
తా నువాచ కుశః పుత్రాన్ ధర్మిష్ఠాన్ సత్యవాదినః. ౩౫
క్రియతాం పాలనం పుత్రా ధర్మం ప్రాప్స్యథ పుష్కలమ్. ౪

ఋషేస్తు వచనం శ్రుత్వా చత్వారో లోకసమ్మతాః,
నివేశం చక్రిరే సర్వే పురాణాం నృవరా స్తదా. ౫

కుశాంబస్తు మహాతేజాః కౌశాంబీ మకరోత్పురీమ్,
కుశనాభ స్తు ధర్మాత్మా పురం చక్రే మహోదయమ్. ౬

అ(ఆ)ధూర్తరజసో రామ ధర్మారణ్యాం మహీపతిః,
చక్రే పురవరం రాజా వసుశ్చక్రే మహోదయమ్. ౭

మంచివ్రతములు గలవాఁడును మహాతపస్వియు నగువిశ్వామిత్రుఁడు రామవాక్యంబునఁ బ్రేరేపింపఁబడి ఋషిమధ్యంబున నాదేశవృత్తాంత మంతయుఁ జెప్పెను. ౨౪౩

ఇది ముప్పదియొకటవ సర్గము.

ముప్పదిరెండవ సర్గము

మిక్కిలియుఁ దపముగల్గి దృఢవ్రతుం డై ధర్మజ్ఞుం డై మంచివారిఁ బూజించుచు శౌర్యాదుల నధికుం డై యుండు కుశుం డను బ్రహ్మపుత్రుం డొకఁ డుండెను. ౧

మహాత్ముం డగు నాకుశునకు మంచికులమందుఁబుట్టినదియు భర్త కనురూపయు నగు విదర్భరాజపుత్రియందు గుణాధికులుఁ దండ్రికి సరివచ్చువారునగు కుశాంబుఁడుఁ గుశనాభుఁడు నధూర్తరజసుఁడు వసువు నను నల్వురు కొడుకులు పుట్టిరి. ౨౩

కుశుండు ప్రజాపాలనము సేయుటకుఁగాను మహోత్సాహులై కాంతి గలిగిమిక్కిలిధార్మికులై సత్యవాదులై యున్నకొడుకులంజూచియిట్లనిచెప్పెను.

కొడుకులారా! ప్రజలం బాలింపుఁడు; దానంజేసి పుష్కలం బైన ధర్మంబు నొందెదరు అని కుశుండు కొడుకులతోఁ జెప్పెను. ౪

ఋషి యగు కుశునిమాట వినినంతనే లోకసమ్మతులగు కొడుకులు నల్వురును ప్రజాపాలనమం దాసక్తులై తమకు రాజధానులుగాఁ బట్టణముల నేర్పఱచుకొనిరి. ౫

మహాతేజుం డగు కుశాంబుండు కౌశాంబి యనెడు పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను; ధర్మాత్ముం డగు కుశనాభుండు మహోదయం బను పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను. ౬

రాముఁడా! భూపతి యగు నధూర్తరజసుఁడు ధర్మారణ్య మను పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను; వసుమహారాజు మహోదయం బగు గిరివ్రజ మను పట్టమును రాజధానిగాఁ జేసికొనెను. ౭

ఏషా వసుమతీ రామ వసో స్తస్య మహాత్మనః,
ఏతే శైలవరాః పంచ ప్రకాశంతే సమంతతః. ౮

సుమాగధీ నదీ రమ్యా మగధాన్ విశ్రుతా యయౌ,
పంచానాం శైలముఖ్యానాం మధ్యే మాలేవ శోభతే. ౯

సైషా హి మాగధీ రామ వసో స్తస్య మహాత్మనః,
పూర్వాభిచరితా రామ సుక్షేత్రా సస్యమాలినీ. ౧౦

కుశనాభస్తు రాజర్షిః కన్యాశత మనుత్తమమ్,
జనయామాస ధర్మాత్మా ఘృతాచ్యాం రఘునందన. ౧౧
తాస్తు యౌవనశాలిన్యో రూపవత్యస్స్వలంకృతాః,
ఉద్యానభూమి మాగమ్య ప్రావృషీవ శతహ్రదాః. ౧౨
గాయంత్యో నృత్యమానాశ్చ వాదయంత్యశ్చ సర్వశః,
ఆమోదం పరమం జగ్ము ర్వరాభరణభూషితాః. ౧౩

అథ తాశ్చారుసర్వాంగ్యో రూపేణాప్రతిమా భువి,
ఉద్యానభూమి మాగమ్య తారా ఇవ ఘనాంతరే. ౧౪

తాస్సర్వగుణసంపన్నా రూపయౌవనసంయుతాః,
దృష్ట్వా సర్వాత్మకో వాయురిదం వచన మబ్రవీత్. ౧౫

అహం వః కామయే సర్వా భార్యా మమ భవిష్యథ,
మానుష స్త్యజ్యతాం భావో దీర్ఘ మాయురవాప్స్యథ. ౧౬

రాముఁడా! ఇప్పుడు మన ముందునది మహాత్ముం డగు నావసుమహారాజుభూమి. ఈపర్వతంబు లైదు నీభూమిని జుట్టి ప్రకాశించుచున్నవి.(గనుకనే దీనికి "గిరివ్రజంబు" (పర్వతముల గుంపు) అనుపేరు గల్గినది) ౮

ప్రసిద్ధంబును రమణీయంబునై మగధదేశంబునఁ బుట్టిన యాశోణనది మగధదేశమందుఁ బ్రవహించుచున్నది; ఈనది పర్వతముల అయిదింటి నడుమ పుష్పమాలికవలెఁ బ్రకాశించుచున్నది. ౯

రాముఁడా ! అట్టి యాశోణనది మహాత్ముం డగు నావసుమహారాజు దేశములోనిది; ఇది తూర్పుదేశమునుండి పడమరతట్టుగాఁ బ్రవహించుచున్నది. దీనిగట్టున నుండు భూములు చక్కఁగా ఫలించునవి; దీనిగట్టునంతటను ఎల్లప్పుడు పైరులు మెండుగా నుండును. ౧౦

రాముఁడా! ధర్మాత్ముండును రాజర్షియు నగు కుశనాభుండు ఘృతాచియందుఁ బరమసౌందర్యవతులైన నూర్వురఁ గొమార్తెలం గనెను. ౧౧

మంచియౌవనంబును రూపంబునుం గల్గి పుష్పగంధంబులను శ్రేష్ఠంబులగు భూషణంబులనుం జక్కఁగా నలంకరింపఁబడి యొప్పుచున్న కుశనాభుని కొమార్తెలు నూర్వురును ఉద్యానవనమునకుఁబోయి, వర్షాకాలమందలి మెఱుపులుం బోలె మెఱయుచు నానావిధంబులుగాఁ బాడుచు నాడుచు వీణల వాయించుచు మిక్కిలియు సంతోషంబు నొందిరి. ౧౨, ౧౩

సమస్తావయవంబులను సుందరంబులుగాఁ గల్గి రూపంబున భూలోకంబున నెందును సరిలేక యొప్పుచున్న కుశనాభుని కూఁతురులు ఉద్యానవనమునకు వచ్చి తన్మధ్యమందుండి మేఘమధ్యమందలి నక్షత్రములుంబోలెఁ బ్రకాశించుచుండిరి. ౧౪

సమస్తప్రదేశములయందును సంచరించుచుండు వాయుదేవుండు సమస్తగుణసంపన్నలై రూపయౌవనంబులు గల్గి యొప్పుచున్న కుశనాభుని కూఁతురులం జూచి యిట్లని చెప్పెను. ౧౫

నేను మిమ్ములనందఱిం జూచి కామించుచున్నాను; నాకు భార్యలుగా నుండుఁడు; మనుష్యునియం దనురాగ ముంచవలదు; దేవతనైన నాయం దను

చలం హి యౌవనం నిత్యం మానుషేషు విశేషతః,
అక్షయ్యం యౌవనం ప్రాప్తా అమర్యాశ్చ భవిష్యథ. ౧౭

తస్య తద్వచనం శ్రుత్వా వాయో రక్లిష్టకర్మణః,
అపహాస్య తతో వాక్యం కన్యాశతమథాబ్రవీత్. ౧౮
అంతశ్చరసి భూతానాం సర్వేషాం త్వం సురోత్తమ,
ప్రభావజ్ఞాః స్మ తే సర్వాః కిమస్మా నవమన్యసే. ౧౯

కుశనాభసుతాస్సర్వాస్సమర్థాస్త్వాం సురోత్తమ,
స్థానా చ్చ్యావయితుం దేవం రక్షామస్తు తపో వయమ్. ౨౦

మా భూత్స కాలో దుర్మేధః పితరం సత్యవాదినమ్,
నావమన్యస్వ ధర్మేణ స్వయం వర ముపాస్మహే. ౨౧

పితా హి ప్రభురస్మాకం పరమం దైవతం హి సః,
యస్య నో దాస్యతి పితా స నో భర్తా భవిష్యతి. ౨౨
తాసాం తద్వచనం శ్రుత్వా వాయుః పరమకోపనః,
ప్రవిశ్య సర్వగాత్రాణి బభంజ భగవాన్ ప్రభుః. ౨౩
తాః కన్యా వాయునా భగ్నా వివిశుర్నృపతేర్గృహమ్,
ప్రాపతన్ భువి సంభ్రాంతాస్సలజ్జాస్సాస్రలోచనాః. ౨౪
స చ తా దయితా దీనాః కన్యాః పరమశోభనాః,
దృష్ట్వా భగ్నాస్తదా రాజా సంభ్రాంత ఇదమబ్రవీత్. ౨౫
కి మిదం కథ్యతాం పుత్ర్యః కో ధర్మ మవమన్యతే,

రాగంబుఁ జేర్పుఁడు; (లేక, దేవతనైన నన్నుఁ బెండ్లియై మనుష్యత్వమును విడువుఁడు) మీకు దీర్ఘాయుస్సు కల్గెడిని. ౧౬

ఎల్లప్పుడును మనుష్యుల యౌవనము విశేషముగాఁ జంచలము; మీరలు నన్నుఁ బెండ్లియైనట్టయిన నాశములేని యౌవనము నొంది దేవతాస్త్రీలును గాఁగలరు. ౧౭

అప్రతిహతంబు లగు కార్యంబులు గల యావాయుదేవుఁడు చెప్పిన మాటను విని దానిం బరహాసించి యంత నూర్గుఱుకన్యలు నిట్లని చెప్పిరి. ౧౮

దేవతాశ్రేష్ఠుఁడ వైన వాయుదేవుఁడా! నీవు సమస్తప్రాణులలోనుం దిరుగుచుండెదవు; మేమందఱము నీప్రభావము నెఱుంగుదుము; ఎందుకు మమ్ముల నవమానించెదవు. ౧౯

దేవశ్రేష్ఠుఁడవగు వాయువా! మేమందఱము కుశనాభుని కూఁతుండ్రము, నిన్ను నీప్రభువైనయింద్రుని మీమీయధికారస్థానమునుండి తొలఁగింపఁగలము; అయితే శపించినట్టయినఁ దపస్సు తఱుగు నని యెంచి యూరకున్నాము. ౨౦

దుష్టబుద్ధిగల వాయువా! మాతండ్రి యగు కుశనాభుఁడు నీకు మృత్యువు కాకుండుఁగాక; నీ వతని నవమానింపకుము; ధర్మంబునఁ దండ్రి యనుమతింబట్టి మేమే భర్తను వరించెదము. ౨౧

మాకుఁ బ్రభువు తండ్రి! తండ్రియే పరమదైవతము; మాతండ్రి మమ్ముల నెవ్వని కిచ్చునో అతండు మాకుఁ బతి గాఁగలఁడు అని కన్యలు చెప్పిరి. ౨౨

ఆకన్యలు చెప్పిన యామాటను విని పరమకోపి యైన భగవంతుం డగు వాయుదేవుండు వారి సమస్తావయవంబులును బ్రవేశించి విఱిచెను. ౨౩

ఆకన్యలు వాయువుచేత విఱువఁబడి యంతఁ గుశనాభుని గృహంబు లోనికిం జని సంభ్రమంబును సిగ్గునుం జెంది కండ్ల నీరు కాఱఁగా నేలంబడిరి.

అప్పుడు ఆకుశనాభమహారాజు పరమశోభనలు తన ప్రియపుత్రికలు భగ్నలై దైన్యము నొంది యుండుటం జూచి కలతనొంది యిట్లని చెప్పెను. ౨౪

కొమార్తెలారా! ఇదేమి? చెప్పుఁడు; ఎవఁడు ధర్మము నతిక్రమించి

కుబ్జాః కేన కృతాస్సర్వా వేష్టన్త్యో నాభిభాషథ. ౨౬

ఏవం రాజా వినిశ్వస్య సమాధిం సందధే తతః. ౨౬½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్వాత్రింశస్సర్గః.

త్రయస్త్రింశస్సర్గః

తస్య తద్వచనం శ్రుత్వా కుశనాభస్య ధీమతః,
శిరోభిశ్చరణౌ స్పృష్ట్వా కన్యాశత మభాషత. ౧

వాయుస్సర్వాత్మకో రాజ౯ ప్రధర్షయితుమిచ్ఛతి,
అశుభం మార్గ మాస్థాయ న ధర్మం ప్రత్యవేక్షతే. ౨

పితృమత్య స్మ భద్రం తే స్వచ్ఛందే న వయం స్థితాః,
పితరం నో వృణీష్వ త్వం యది నో దాస్యతే తవ. 3

తేన పాపానుబంధేన వచనం న ప్రతీచ్ఛతా,
ఏవం బ్రువంత్యస్సర్వాస్స్మ వాయునా నిహతా భృశమ్. ౪

తాసాం తద్వచనం శ్రుత్వా రాజా పరమధార్మికః,
ప్రత్యువాచ మహాతేజాః కన్యాశత మనుత్తమమ్. ౫

క్షాంతం క్షమావతాం పుత్ర్యః కర్తవ్యం సుమహత్కృతమ్,
ఐకమత్య ముపాగమ్య కులం చావేక్షితం మమ. ౬

అలంకారో హి నారీణాం క్షమా తు పురుషస్య వా. ౬½

నాఁడు. ఎవ్వఁడు మిమ్ముల నిట్లు కుబ్జలుగాఁజేసెను? ఎందుకు బదులుచెప్పరు? అని కుశనాభుఁడు చెప్పెను. ౨౬

కుశనాభమహారాజిట్లు దుఃఖించి యంత మనస్సమాధానము నొందెను.

ఇది ముప్పదిరెండవ సర్గము.

ముప్పదిమూఁడవ సర్గము

ధీమంతుఁ డగు నాకుశనాభుఁడు చెప్పిన యామాటలను విని యాకన్యలు నూర్వురును తమ తల లతని యడుగులు సోఁకునట్లు ప్రణమిల్లి యి ట్లని చెప్పిరి. ౧

నరేంద్రా! అన్నిటం దిరుగులాడెడు వాయుదేవుండు మమ్ము ధర్షింపఁ గోరెను; అమంగళకరం బని తలంపక మమ్ము బలాత్కరించుటకుం బూని ధర్మంబు నెంతమాత్రమునుం జూడఁడయ్యె. ౨

మాకుఁ దండ్రియున్నాఁడు కావున స్వాతంత్ర్యము లేదు; నీవు మాతండ్రి నడుగుము; అతండు మమ్ము నీ కిచ్చినట్టయిన మేము నీకు భార్యల మయ్యెదము అని మే మతనికిం జెప్పితిమి. ౩

ఈప్రకారము చెప్పుచున్న మమ్మందఱ నావాయువు పాపం బనుసరించువాఁడై మామాట నంగీకరింపక యిట్లు కొట్టెను అని కన్యలు కుశనాభునితోఁ జెప్పిరి. ౪

ఆకన్యలుచెప్పిన యామాట విని మహాపరాక్రమశాలి యగు నాకుశనాభుండు పరమధార్మికుండగుటం జేసి వాయువుపైఁ గోపంబు వహింపక, క్షమయే ముఖ్యం బని తలంచి ఉత్తమలైన నూర్వురికన్యలకు ని ట్లని బదులుసెప్పెను.

కూఁతులారా! ఓర్పుగలవారలు, తమ కెవ్వఁడైన నపరాధము చేసినపుడు చేయవలసిన కార్యమంతయు క్షమించుటయే; ఇప్పుడు మీరు చేసిన కార్యము చాలగొప్పది; మీర లొకరితో నొకరు కలసికొని యొద్దికనొంది నాకులంబునుంగూడ రక్షించితిరి. ౬

“ఓర్పు” అనునది స్త్రీలకుఁగాని పురుషులకుఁగాని భూషణము. ౬½

దుష్కరం తచ్చ యత్ క్షాంతం త్రిదశేషు విశేషతః,
యాదృశీ వః క్షమా పుత్ర్యస్సర్వాసా మవిశేషతః. ౭౪

క్షమా దానం క్షమా యజ్ఞః క్షమా సత్యం హి పుత్రికాః,
క్షమా యశః క్షమా ధర్మః క్షమయా విష్ఠితం జగత్. ౮౪

విసృజ్య కన్యాః కాకుత్థ్స రాజా త్రిదశవిక్రమః. ౯
మంత్రజ్ఞో మంత్రయామాస ప్రదానం సహ మంత్రిభిః,
దేశకాలౌ ప్రదానస్య సదృశే ప్రతిపాదనమ్. ౧౦
ఏతస్మిన్నేవ కాలేతు చూలీనామ మహాతపాః,
ఊర్ధ్వరేతా శ్శుభాచారో బ్రాహ్మం తప ఉపాగమత్. ౧౧
తప్యంతం త మృషిం తత్ర గంధర్వీ పర్యుపాసతే,
సోమదా నామ భద్రంతే ఊర్మిళాతనయా తదా. ౧౨

సాచ తం ప్రణతా భూత్వా శుశ్రూషణపరాయణా,
ఉవాస కాలే ధర్మిష్ఠా తస్యా స్తుష్టోఽభవద్గురుః. ౧౩

స చ తాం కాలయోగేన ప్రోవాచ రఘునందన,
పరితుష్టోఽస్మి భద్రంతే కిం కరోమి తవ ప్రియమ్. ౧౪

పరితుష్టం మునిం జ్ఞాత్వా గంధర్వీ మధురస్వరా,

సాధారణముగా క్షమించుట యనునదియె కష్టసాధ్యము. అందు రూపైశ్వర్యాదులు గల దేవత లపరాధము సేసినపుడు వారిని క్షమించుట చాలఁగష్టము. అందును మీనూర్వురికిని ఏకరీతిగా నోర్పుగలుగుట మరియు దుర్లభము. అట్టి క్షమ మీకుఁ గల్గినది. ౬౯

కూఁతురులారా! దానంబును గల్గు ఫలము క్షమవలనఁ గల్గును. యాగంబులం గల్గునది క్షమవలనం గల్గును. సత్యంబునం గల్గునది క్షమవలనం గల్గును. కీర్తివలనం గల్గునది క్షమవలనఁ గలుగును. ధర్మంబునం గల్గునది క్షమవలనం గల్గును. జగత్తంతయు క్షమచేతనే యున్నది అని కుశనాభుఁడు కొమార్తెలకుఁ జెప్పెను. ౮౯

రాముఁడా! కొమార్తెలను బంపి దేవతాసమానం బగు పరాక్రమంబు గలవాఁడును, మంత్రజ్ఞుండు నగు నాకుశనాభుఁడు కన్యాప్రదానమును గూర్చి ఈకన్యల నెచ్చట నెప్పు డెవ్వని కిచ్చునది అని మంత్రులతో నాలోచించెను.

ఈకాలమందే మహాతపుండై యస్ఖలితవీర్యుండై మంచియాచారము గల్గియుండు చూళి యనునొకమహాముని వేదచోదితం బగు తపము సేయుచుండెను.

అప్పు డాచూళి తపము సేయుచుండఁగా ఊర్మిళకూఁతురైన సోమద యను గంధర్వస్త్రీ యతనియొద్దకుఁ బోయి యతని సేవింపుచుండెను. రాముఁడా! నీకు మంగళమగుఁగాక. ౧౨

మిక్కిలి ధార్మికురా లగు నాసోమదయును ఆచూళిని నమస్కరించి యతని కెల్లప్పుడు శుశ్రూష సేయుచుండెను. అంతఁ గొంతకాలమునకు చూళి సంతోషంబునొందెను. ౧౩

రాముఁడా! ఆచూళియును గాలయోగంబున నేను సంతుష్టుఁడ నైతిని. నీకు మంగళమగుఁగాక! నీకు నేనేమి ప్రియము సేయవలయును అని యాసోమదతోఁ జెప్పెను. ౧౪

చూళిని సంతసించినవాఁడిగా నెఱింగి మనోహరం బైన కంఠస్వరము గల్గి చక్కఁగా మాటలాడుటకుఁ జాలిన యాసోమద మిక్కిలియు సంతసించి

ఉవాచ పరమప్రీతా వాక్యజ్ఞా వాక్యకోవిదమ్. ౧౪

*లక్ష్మ్యా సముదితో బ్రాహ్మ్యా బ్రహ్మభూతో మహాతపాః,
బ్రాహ్మేణ తపసా యుక్తం పుత్ర మిచ్ఛామి ధార్మిక. ౧౫

అపతిశ్చాస్మి భద్రం తే భార్యా చాస్మి న కస్యచిత్,
బ్రాహ్మేణోపగతాయాశ్చ దాతుమర్హసి మే సుతమ్. ౧౬

తస్యాః ప్రసన్నో బ్రహ్మర్షి ర్దదౌ పుత్రమనుత్తమమ్,
బ్రహ్మదత్త ఇతి ఖ్యాతం మానసం చూళినస్సుతమ్. ౧౭
స రాజా సౌమదేయస్తు పురీ మధ్యవసత్తదా,
కాంపిల్యాం పరయా లక్ష్మ్యా దేవరాజో యథా దివమ్. ౧౮

స బుద్ధిం కృతవాన్ రాజా కుశనాభ స్సుధార్మికః,
బ్రహ్మదత్తాయ కాకుత్స్థ దాతుం కన్యాశతం తదా. ౨౦
తమాహూయ మహాతేజా బ్రహ్మదత్తం మహీపతిః,
దదౌ కన్యాశతం రాజా సుప్రీతేనాంతరాత్మనా. ౨౧
యథాక్రమం తతః పాణిం జగ్రాహ రఘునందన,
బ్రహ్మదత్తో మహీపాల స్తాసాం దేవపతి ర్యథా. ౨౨
స్పృష్టమాత్రే తతః పాణౌ వికుబ్జా విగతజ్వరాః,
యుక్తాః పరమయా లక్ష్మ్యా బభుః కన్యాశతం తదా. ౨౩
స దృష్ట్వా వాయునా ముక్తాః కుశనాభో మహీపతిః,
బభూవ పరమప్రీతో హర్షం లేభే పునః పునః. ౨౪

* "దీప్యసే పరయా లక్ష్మ్యా" అని పాఠాంతరము.

మాటలాడుటయందు సమర్థుఁడైన చూళితో నిట్లని చెప్పెను. ౧౫

ధార్మికుఁడవైన చూళి మహామునీ! నీవు బ్రహ్మవర్చసముచేత నందఱను మించినవాఁడవు; (నీవు ఉత్కృష్టంబగు బ్రహ్మవర్చసముచేఁ బ్రకాశించుచున్నావు.) బ్రహ్మదేవునకు సరివచ్చువాఁడవు; మిక్కిలియుఁ దపస్సు కలవాఁడవు; నాకు బ్రాహ్మణశక్తితోఁ గూడిన కొడుకు కావలయును. ౧౬

నేను బెనిమిటి లేనిదానను; నీకు మంగళమగుఁగాక; నే నెవ్వనినిం బెండ్లాడినదానను గాను; నిన్ను శరణఁచొచ్చితిని; నాకుఁ దపోమహిమచేఁ గొడుకు నివ్వవలయును అని సోమద చెప్పెను. ౧౭

బ్రహ్మర్షి యగు చూళి ప్రసన్నుఁడై తనమానసంబునఁ బుట్టిన బ్రహ్మదత్తుఁడను నుత్తమపుత్రుని ఆసోమద కిచ్చెను. ౧౮

ఆకుశనాభుఁడు కన్యాదానమునుగుఱించి యాలోచించునపుడు సోమద కొడుకైన యాబ్రహ్మదత్తుఁడు సమస్తసంపదలంగూడి కాంపిల్యానగరమునందు స్వర్గమునందు దేవేంద్రుండుంబోలె వాసము సేయుచుండెను. ౧౯

రాముఁడా! అప్పుడు మిక్కిలియు ధార్మికుండగు నాకుశనాభ మహారాజు కొమార్తెల నూర్వురిని బ్రహ్మదత్తుని కిచ్చునట్లు నిశ్చయము చేసెను. ౨౦

మహాతేజుండగు కుశనాభమహారాజు ఆబ్రహ్మదత్తునిం బిలిచి పరమప్రీతం బగు నంతఃకరణంబున నతనికిఁ గొమార్తెల నూర్వుర నిచ్చెను. ౨౧

రాముఁడా! అంత నైశ్వర్యంబున దేవేంద్రునింబోలిన బ్రహ్మదత్తమహారాజు వరుసగా నాకన్యలనందఱఁ బాణిగ్రహణముచేసి పెండ్లాడెను.

అంత నాబ్రహ్మదత్తుఁడు హస్తముల నంటినమాత్రముననె యాపడుచులు నూర్వురును కుబ్జత్వము విడిచి యెంతమాత్రమును బాధలేనివారలై పరమకాంతిగల్గి ప్రకాశించిరి. ౨౩

వాయుబాధచే విడువఁబడిన తన కొమార్తెలం జూచి యాకుశనాభ మహారాజు మిక్కిలి సంతసించెను. మఱియు మాటిమాటికిని సంతోషము నొందుచుండెను. ౨౪

కృతోద్వాహంతు రాజానం బ్రహ్మదత్తం మహీపతిః,
సదారం ప్రేషయామాస సోపాధ్యాయగణం తదా. ౨౫
సోమదాఽపి సుసంహృష్టా పుత్రస్య సదృశీం క్రియామ్,
యథాన్యాయంచ గంధర్వీ స్నుషా స్తాః ప్రత్యనందత. ౨౬
స్పృష్ట్వా స్పృష్ట్వా చ తాః కన్యాః కుశనాభం ప్రశస్యచ. ౨౬½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రయస్త్రింశస్సర్గః.

చతుస్త్రింశస్సర్గః

కృతోద్వాహే గతే తస్మిన్ బ్రహ్మదత్తే చ రాఘవ,
అపుత్రః పుత్రలాభాయ పౌత్రీ మిష్టి మకల్పయత్. ౧

ఇష్ట్యాంతు వర్తమానాయాం కుశనాభమహీపతిమ్,
ఉవాచ పరమోదారః కుశో బ్రహ్మసుత స్తదా. ౨

పుత్ర స్తే సదృశః పుత్ర భవిష్యతి సుధార్మికః,
గాధిం ప్రాప్స్యసి తేన త్వం కీర్తిం లోకే చ శాశ్వతీమ్. 3

ఏవ ముక్త్వా కుశో రామ కుశనాభం మహీపతిమ్,
జగామాకాశ మావిశ్య బ్రహ్మలోకం సనాతనమ్. ౪
కస్యచి త్త్వథ కాలస్య కుశనాభస్య ధీమతః,
జజ్ఞే పరమధర్మిష్ఠో గాధి రిత్యేవ నామతః. ౫

స పితా మమ కాకుత్స్థ గాధిః పరమధార్మికః,
కుశవంశప్రసూతోఽస్మి కౌశికో రఘునందన. ౬

అప్పుడు కుశనాభమహారాజు వివాహము కాఁగానే బ్రహ్మదత్తమహారాజును అతని భార్యలను ఋత్విజులనుంగూడఁ గాంపిల్యానగరమున కంపెను.

గంధర్వస్త్రీ యైన సోమదయును సంతోషంబున నాపడుచులను దాఁకి దాఁకి కుశనాభునిఁ బ్రశంసింపుచు తనకొడుకున కనురూపమైన వివాహమును దనకోడండ్రను జాల నభినందించెను. ౨౬౭

ఇది ముప్పదిమూఁడవ సర్గము.

ముప్పదినాల్గవ సర్గము

రాముఁడా! వివాహము చేసికొని బ్రహ్మదత్తుఁడుపోఁగానే కుశనాభుఁడు తనకు కొడుకు లేకుండుటం జేసి కొడుకు గల్గుటకై పుత్రప్రదంబగు పుత్రకామేష్టిని జేసెను. ౧

పుత్రకామేష్టి జరుగుచుండఁగా నప్పుడు అందఱను మించి యుండు బ్రహ్మపుత్రుండైన కుశుఁడు తనకొడుకైన కుశనాభమహారాజుంజూచి యిట్లని చెప్పెను. ౨

పుత్రుఁడా మిక్కిలియు ధార్మికుండును గుణములచే నీకు సరివచ్చువాఁడునగు పుత్రుఁడు నీకుఁ గల్గును; అతనిపేరు "గాధి" యనంబడును; అతనిచే నీవు శాశ్వతంబగు యశంబునుం బొందఁగల వని కుశుఁడు చెప్పెను. ౩

ఈప్రకారము కుశనాభమహారాజుతోఁ జెప్పి కుశుఁ డాకాశమార్గంబున శాశ్వతమగు బ్రహ్మలోకమునకుఁ బోయెను. ౪

అంతఁ గొంతకాలము కడచిన పిదప బుద్ధిమంతుఁడగు కుశనాభునకు, కుశుఁడు చెప్పినట్లు గాధి యనియే పేరుగల్గిన పరమధార్మికుం డగు నొక కొడుకు పుట్టెను. ౫

రాముఁడా! పరమధార్మికుం డగు నాగాధికి నేను బుట్టితిని; ఇట్లు కుశవంశమునఁ బుట్టితిఁ గాఁబట్టి కౌశికుఁడ నైతిని. ౬

పూర్వజా భగినీ చాపి మమ రాఘవ సువ్రతా,
నామ్నా సత్యవతీ నామ ఋచీకే ప్రతిపాదితా. ౭
సశరీరా గతా స్వర్గం భర్తార మనువర్తినీ,
కౌశికీ పరమోదారా ప్రవృత్తా చ మహానదీ. ౮
దివ్యా పుణ్యోదకా రమ్యా హిమవంతముపాశ్రితా,
లోకస్య హితకామార్థం ప్రవృత్తా భగినీ మమ. ౯
తతోఽహం హిమవత్పార్శ్వే వసామి నిరతస్సుఖమ్,
భగిన్యాం స్నేహసంయుక్తః కౌశిక్యాం రఘునందన. ౧౦
సా తు సత్యవతీ పుణ్యా సత్యే ధర్మే ప్రతిష్ఠితా,
పతివ్రతా మహాభాగా కౌశికీ సరితాం వరా. ౧౧
అహంహి నియమాద్రామ హిత్వా తాం సముపాగతః,
సిద్ధాశ్రమ మనుప్రాప్య సిద్ధోఽస్మి తవ తేజసా. ౧౨
ఏష రామ మమోత్పత్తిస్స్వస్య వంశస్య కీర్తితా,
దేశస్యచ మహాబాహో యన్మాం త్వం పరిపృచ్ఛసి. ౧౩
గతోఽర్ధరాత్రః కాకుత్స్థ కథాః కథయతో మమ,
నిద్రామభ్యేహి భద్రం తే మా భూద్విఘ్నోఽధ్వనీహ నః.
నిష్పందా స్తరవస్సర్వే నిలీనా మృగపక్షిణః,
నైశేన తమసా వ్యాప్తా దిశశ్చ రఘునందన. ౧౪
శనైర్వియుజ్యతే సంధ్యా నభో నేత్రైరివావృతమ్,
సనక్షత్రతారాగహనం *జ్యోతిర్భి రవభాసతే. ౧౫

* "జ్యోతిర్భిరవభాస్యతే" మహేశ్వరతీర్థపాఠము.

రాముఁడా ! మంచివ్రతము లాచరించిన నాయక్క సత్యవతి యను నది ఋచికుం డను ఋషిని బెండ్లియైనది. ౮

ఆసత్యవతి భర్తను సేవింపుచుండి శరీరంబుతో స్వర్గంబు నొందినది; మఱియు నాబిడపరమోత్కృష్టంబైనకౌశికియనుమహానదిగాఁ బ్రవహించినది.

నాభగిని లోకమున కైహికాముష్మికంబులు సిద్ధించుటకై దివ్యయుఁ బరిశుద్ధంబగు జలము గల్గినదియు రమణీయయు నగునదియై హిమవత్పర్వతము నాశ్రయించినది. ౯

రాముఁడా! కాఁబట్టి నేను భగినియగు కౌశికీనదియందలి స్నేహంబున మిక్కిలియాసక్తితో సుఖముగా హిమవత్పర్వతము దగ్గఱ కౌశికీతీరంబున వాసము సేయుచున్నాను. ౧౦

ఆసత్యవతి పరిశుద్ధయైనది; సత్యము ధర్మమును గలది; పతివ్రత; పూజ్యయైనది; నదులలో మేటియై కౌశికి యను పేరొందినది. ౧౧

రాముఁడా ! నేను యాగము సేయుటకై యాకౌశికీనదిని విడిచివచ్చి సిద్ధాశ్రమముచేరి యచ్చట నీపరాక్రమంబుచే సిద్ధుండనైతిని. ౧౨

మహాబాహుండవగు రాముఁడా! నీవు నన్ను దేనిం జెప్పుమని యడిగితివో ఆ నాయుత్పత్తిని నావంశోత్పత్తిని ఈదేశమునుత్పత్తిని దానినంతయు నీకుఁ జెప్పితిని. ౧౩

రాముఁడా ! నే నిట్లు కథలు చెప్పుచుండఁగా రాత్రిలోఁ గొంత సేపైనది; ఇంక నిదురింపుము; నీకు మంగళమగుఁగాక; మన కిచ్చో మార్గమునం దంతరాయము గల్గకుండుఁగాక. ౧౪

రాముఁడా! వృక్షములన్నియుఁ బక్షిసంచారము లేకుండుటం జేసి కదలకున్నవి; మృగములును బక్షులును సంచారము మాని నిదురించినవి; దిక్కులన్నియుఁ జీఁకట్లు గ్రమ్మినవి. ౧౫

రాత్రి మెల్లఁగాఁ గడచినది; ఆకాశము నక్షత్రములచే నిండినదై జ్యోతిష్మంతమగు నేత్రములచే నిండియున్నట్లు ప్రకాశించుచున్నది. ౧౬

ఉత్తిష్ఠతి చ శీతాంశు శ్శశీ లోకతమోనుదః,
హ్లాదయన్ ప్రాణినాం లోకే మనాంసి ప్రభయా విభో. ౧౭

నైశాని సర్వభూతాని ప్రచరంతి తతస్తతః,
యక్షరాక్షససంఘాశ్చ రౌద్రాశ్చ పిశితాశనాః. ౧౮

ఏవ ముక్త్వా మహాతేజా విరరామ మహామునిః,
సాధు సాధ్వితి తం సర్వే మునయో హ్యభ్యపూజయన్. ౧౯

కుశికానా మయం వంశో మహాన్ ధర్మపర స్తదా,
బ్రహ్మోపమా మహాత్మానః కుశవంశ్యా నరోత్తమాః, ౨౦

విశేషేణ భవానేవ విశ్వామిత్రో మహాయశాః,
కౌశికీ సరితాం శ్రేష్ఠా కులోద్యోతకరీ తవ. ౨౧

ఇతి తైర్మునిశార్దూలైః ప్రశస్తః కుశికాత్మజః,
నిద్రాముపాగమచ్ఛ్రీమాన్ శ్రీమాన స్తమివాంశుమాన్. ౨౨
రామోఽపి సహసౌమిత్రిః కించిదాగతవిస్మయః,
ప్రశస్య మునిశార్దూలం నిద్రాం సముపసేవతే. ౨౩

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుస్త్రింశస్సర్గః.

పంచత్రింశస్సర్గః

ఉపాస్య రాత్రిశేషం తు శోణాకూలే మహర్షిభిః,
నిశాయాం సుప్రభాతాయాం విశ్వామిత్రోఽభ్యభాషత. ౧

రాముఁడా! చల్లనికిరణములు కల్గి లోకంబునందలిచీఁకటిం బోఁగొట్టు చంద్రుఁడును లోకమునందు సమస్తప్రాణుల మనంబులకును సంతసము సేయుచు నుదయించుచున్నాఁడు. ౧౭

రాత్రియందు సంచరించునట్టి గుడ్లగూబలు మొదలగు జంతువులును; భయంకరులై మాంసమెయాహారముగాఁగల్గియుండు యక్షులును రాక్షసులును అచ్చటచ్చట సంచరించుచున్నారని విశ్వామిత్రుఁడు రామునకుఁ జెప్పెను.

ఈప్రకారము చెప్పి మహాప్రభావుం డగు విశ్వామిత్రమహాముని యూరకుండెను; అంత మునులందఱు విశ్వామిత్రుని "బాగు బాగు" అని కొనియాడిరి. ౧౯

కుశికులవంశము ఎల్లప్పుడునుం బూజ్యమును ధర్మిష్ఠమును నైనది, కుశునివంశంబులం బుట్టిన పురుషశ్రేష్ఠులందఱు మహాత్ములు; బ్రహ్మదేవునకు సరివచ్చువారలు. ౨౦

అందు విశ్వామిత్రుం డను పేరంబరఁగు నీవే యందఱికన్నను అధికమైన కీర్తికలవాఁడవు; నదీశ్రేష్ఠమగు కౌశికి నీకులమును మఱియుం బ్రకాశింపఁ జేయుచున్నది అని మునులు విశ్వామిత్రునిం గొనియాడిరి. ౨౧

శ్రీమంతుం డగు విశ్వామిత్రుం డిట్లు మునిశ్రేష్ఠులచేఁ గొనియాడంబడి శ్రీమంతుం డగు సూర్యుం డస్తమించునట్లు నిదురవోయెను. ౨౨

రాముండును లక్ష్మణుండును నిద్రాపరవశులగుటం జేసి కొంచెముగా నాశ్చర్యమునొంది మార్గాయాసంబున బడలియున్నవారు కావున జక్కఁగా నిదురించిరి. ౨౩

ఇది ముప్పదినాల్గవ సర్గము.

ముప్పదియైదవ సర్గము

విశ్వామిత్రుఁడు మిగిలినరాత్రికాలమంతయు శోణనదముగట్టునందు మహర్షులతోఁగూడఁ బరుండియుండి తెల్లవాఱఁగానే యిట్లని చెప్పెను. ౧

సుప్రభాతా నిశా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే,
ఉత్తిష్ఠోత్తిష్ఠ భద్రం తే గమనాయాభిరోచయ. ౨

తచ్ఛ్రుత్వా వచనం తస్య కృత్వా పౌర్వాహ్ణికీం క్రియామ్,
గమనం రోచయామాస వాక్యం చేద మువాచహ. ౩
అయం శోణశ్శుభజలోఽగాధః పులినమండితః,
కతరేణ పథా బ్రహ్మన్ సంతరిష్యామహే వయమ్. ౪

ఏవముక్తస్తు రామేణ విశ్వామిత్రోఽబ్రవీదిదమ్,
ఏష పంథా మయోద్దిష్టో యేన యాంతి మహర్షయః. ౫

ఏవముక్తా మహర్షయో విశ్వామిత్రేణ ధీమతా,
పశ్యంతస్తే ప్రయాతా వై వనాని వివిధాని చ. ౬
తే గత్వా దూర మధ్వానం గతేఽర్ధదివసే తదా,
జాహ్నవీం సరితాం శ్రేష్ఠాం దదృశుర్మునిసేవితామ్. ౭
తాం దృష్ట్వా పుణ్యసలిలాం హంససారససేవితామ్,
బభూవుర్ముదితాస్సర్వే మునయస్సహరాఘవాః. ౮
తస్యాస్తీరే తతశ్చక్రుస్త ఆవాసపరిగ్రహమ్. ౮½
తతస్స్నాత్వా యథాన్యాయం సంతర్ప్య పితృదేవతాః. ౯
హుత్వా చైవాగ్నిహోత్రాణి ప్రాశ్య చామృతవద్ధవిః,
వివిశుర్జాహ్నవీతీరే శుచౌ ముదితమానసాః,
విశ్వామిత్రం మహాత్మానం పరివార్య సమంతతః. ౧౦½
అథ తత్ర తదా రామో విశ్వామిత్ర మథాబ్రవీత్. ౧౧

రాముఁడా! చక్కఁగా తెల్లవాఱినది; ప్రాతస్సంధ్యాకాలము ప్రవర్తించుచున్నది; లెమ్ము లెమ్ము; నీకు మంగళమగుఁగాక; పయనంబగుట కాసన్నుఁడ వగు మని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౨

రాముఁ డావిశ్వామిత్రునిమాట విని పూర్వాహ్ణమందుఁ జేయవలసిన కర్మంబులం జేసి పయనముకాఁదలంచినవాఁడై యి ట్లని చెప్పెను. ౩

ఈశోణనదము మంచిజలము గలది; లోఁతులేనిది; ఇసుకదిన్నెలచే నలంకరింపఁబడియున్నది; విశ్వామిత్రుఁడా! మనము దీని నేమార్గమున దాఁటుద మని రాముఁడు చెప్పెను. ౪

ఈప్రకారము రాముఁడు చెప్పఁగానే విశ్వామిత్రుఁడు "ఏమార్గంబున మునులు పోవుచున్నారో యా మార్గంబున దాఁటవలె నని నాయభిప్రాయము" అని రామునితోఁ జెప్పెను. ౫

ఈప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగానే యామహర్షులు నానావిధంబులగు నరణ్యంబులం జూచుచుఁ బోయిరి. ౬

ఆమునులు చాలదూరము పోయి సగముదినము గడచినపిదప మునులచే సేవింపఁబడినదై నదులలో శ్రేష్ఠమైయుండు గంగానదిం జూచిరి. ౭

పవిత్రంబైన జలముగల్గి హంసలను బెగ్గురుపక్షులనుం గూడియున్న యా గంగానదిం జూచి మునులు రామలక్ష్మణులు నందఱును సంతసించిరి. ౮

అంతట నామును లాగంగానదిగట్టునందు నివాసము గావించిరి. ౯

అంత నామునులు స్నానముచేసి యథాశాస్త్రముగాఁ బితృతర్పణము చేసి వైశ్వదేవము మొదలగు నగ్నిహోత్రకార్యములు నిర్వర్తించి హోమము సేయఁగా మిగిలిన యమృతమువంటి హవిస్సును భుజించి సంతుష్టులై పరిశుద్ధంబగు గంగానదిగట్టునందు మహాత్ముండగు విశ్వామిత్రునిఁ జుట్టునుం బరివేష్టించి కూర్చుండిరి. ౯-౧౦

అంత నచ్చట నప్పు డారాముఁడు విశ్వామిత్రునిం జూచి యి ట్లని యడిగెను. ౧౧

భగవన్ శ్రోతుమిచ్ఛామి గఙ్గాం త్రిపథగాం నదీమ్,
త్రైలోక్యం కథ మాక్రమ్య గతా నదనదీపతిమ్. ౧౨

చోదితో రామవాక్యేన విశ్వామిత్రో మహామునిః,
వృద్ధిం జన్మ చ గఙ్గాయా వక్తు మే వోపచక్రమే. ౧౩

శైలేన్ద్రో హిమవాన్ నామ ధాతూనామాకరో మహాన్,
తస్య కన్యాద్వయం రామ రూపేణాప్రతిమం భువి. ౧౪

యా మేరుదుహితా రామ తయోర్మాతా సుమధ్యమా,
నామ్నా మనోరమా నామ పత్నీ హిమవతః ప్రియా. ౧౫
తస్యాం గంగేయమభవజ్జ్యేష్ఠా హిమవతస్సుతా,
ఉమా నామ ద్వితీయాఽభూన్నామ్నా తస్యైవ రాఘవ. ౧౬
అథ జ్యేష్ఠాం సురాస్సర్వే దేవతార్థచికీర్షయా,
శైలేన్ద్రం వరయామాసుర్గఙ్గాం త్రిపథగాం నదీమ్. ౧౭
దదౌ ధర్మేణ హిమవాన్ తనయాం లోకపావనీమ్,
స్వచ్ఛన్దపథగాం గఙ్గాం త్రైలోక్యహితకామ్యయా. ౧౮

ప్రతిగృహ్య తతో దేవా స్త్రిలోకహితకారిణః,
గఙ్గామాదాయ తేఽగచ్ఛన్ కృతార్థేనాన్తరాత్మనా. ౧౯
యా చాన్యా శైలదుహితా కన్యాఽఽసీద్రఘునన్దన,
ఉగ్రం సా వ్రత మాస్థాయ తప స్తేపే తపోధనా. ౨౦

భగవంతుఁడ వైన విశ్వామిత్రుఁడా! మూఁడుమార్గములం బోవునట్టి గంగానదివృత్తాంతమును వినఁగోరెదను; గంగానది యెట్లు ముల్లోకంబుల నాక్రమించి సముద్రునిం బొందినదో దానిం జెప్పుము అని రాముఁ డడిగెను. ౧౨

మహాముని యగు విశ్వామిత్రుం డిట్లు రామునిమాటచేఁ బ్రేరేపింపఁబడి గంగానది యెట్లు పుట్టినదో యెట్లభివృద్ధిఁ బొందినదో యావృత్తాంతమంతయుఁ జెప్పం దొడంగెను. ౧౩

గైరికాదిధాతువులచే నిండిన హిమవంతుఁ డనెడు పర్వతరాజు కలఁడు; ఆ హిమవంతునకు రూపంబున భూమియం దెచ్చటను బ్రతిలేని కొమార్తె లిద్దఱు కలరు. ౧౪

మేరుపర్వతపుత్రియై మంచినడుము గల్గి హిమవంతునకుఁ బ్రియపత్నియై యుండు మనోరమ యనునది యాయిద్దఱకును దల్లియైనది. ౧౫

ఆమనోరమయందు హిమవంతున కీగంగానది జ్యేష్ఠపుత్రిగాఁ బుట్టినది; అతనికే రెండవకొమార్తె ఉమ యనునది పుట్టినది. ౧౬

అంత దేవతలందఱు తమకార్యము సిద్ధించుటకై హిమవంతునియొద్దకుఁ బోయి త్రిపథగ యగు గంగానది నిమ్మని యడిగిరి. ౧౭

హిమవంతుఁడు ముల్లోకంబుల హితంబుగోరి యాచకుల యాశ వ్యర్థముసేయఁ దగ దను ధర్మం బవలంబించి లోకంబులఁ బరిశుద్ధములుగాఁ జేయునదియు యథేచ్ఛముగా సంచరించుటకుం జాలినదియు నగు తన కొమార్తయైన గంగానదిని దేవతల కిచ్చెను. ౧౮

ముల్లోకంబులకును హితము సేయునట్టి దేవతలు హిమవంతుం డివ్వఁగాఁ బుచ్చుకొని గంగం దీసికొని కృతార్థులై పోయిరి. ౧౯

రాముఁడా! పెండ్లిగాకయుండిన హిమవంతుని రెండవకూఁతు రైన యుమయును తపస్సే ధనముగా నెంచి భయంకర మగు నియమం బవలంబించి తపము జేసెను. ౨౦

ఉగ్రేణ తపసా యుక్తాం దదౌ శైలవరస్సుతామ్,
రుద్రాయాప్రతిరూపాయ ఉమాం లోకనమస్కృతామ్. ౨౧

ఏతే తే శైలరాజస్య సుతే లోకనమస్కృతే,
గంగా చ సరితాం శ్రేష్ఠా ఉమాదేవీ చ రాఘవ. ౨౨

ఏతత్తే సర్వమాఖ్యాతం యథా త్రిపథగా నదీ,
ఖం గతా ప్రథమం తాత గతిం గతిమతాం వర. ౨౩
సైషా సురనదీ రమ్యా శైలేంద్రస్య సుతా తదా,
సురలోకం సమారూఢా విపాపా జలవాహినీ. ౨౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పంచత్రింశస్సర్గః.

షట్త్రింశస్సర్గః

ఉక్తవాక్యే మునౌ తస్మిన్నుభౌ రాఘవలక్ష్మణౌ,
ప్రతినంద్య కథాం వీరావూచతు ర్మునిపుంగవమ్. ౧

ధర్మయుక్తమిదం బ్రహ్మ కథితం పరమం త్వయా,
దుహితుశ్శైలరాజస్య జ్యేష్ఠాయా వక్తుమర్హసి,
విస్తరం విస్తరజ్ఞోఽసి దివ్యమానుషసంభవమ్. ౨
త్రీన్ పథో హేతునా కేన ప్లావయేల్లోకపావనీ. ౩

కథం గంగా త్రిపథగా విశ్రుతా సరిదుత్తమా,
త్రిషు లోకేషు ధర్మజ్ఞ కర్మభిః కైస్సమన్వితా. ౪

తథా బ్రువతి కాకుత్స్థే విశ్వామిత్రస్తపోధనః,
నిఖిలేన కథాం సర్వామృషిమధ్యే న్యవేదయత్. ౫

హిమవంతుఁడు లోకంబులచే నమస్కరింపఁబడినదై భయంకర మగు తపము సేయుచున్న తనకూఁతు రగు నుమాదేవిని సౌందర్యముఁగల శివున కొసంగెను. ౨౧

రాముఁడా! నదులలో శ్రేష్ఠయైన గంగయును, శివునిభార్యయైన యుమయును లోకములచే నమస్కరింపఁబడుచున్నట్టి వీర లిర్వురును హిమవంతుని కూఁతురులు. ౨౨

సుందరమైన నడకగలవారిలో శ్రేష్ఠుఁడ వైన రాముఁడా! గంగానది యెట్లు మొదట నాకాశమునొందినదో ఆవృత్తాంతమంతయును నీకుఁ జెప్పితిని.

అప్పుడు మనోహరయై పాపములేక యెల్లప్పుడును నీళ్లుగలిగి పాఱుచుండు హిమవంతునికూఁతు రైన గంగ దేవతానదియై దేవలోకము నొందినది.

ఇది ముప్పదియైదవ సర్గము.

ముప్పదియాఱవ సర్గము.

ఆవిశ్వామిత్రుం డిట్లు చెప్పఁగా నే పరాక్రమశాలు రగు రామలక్ష్మణు లిర్వురు నాకథను శ్లాఘించి మునిశ్రేష్ఠుం డగు నావిశ్వామిత్రుం జూచి యి ట్లని చెప్పిరి. ౧

విశ్వామిత్రుఁడా! ధర్మిష్ఠంబును శ్రేష్ఠంబు నగు హిమవంతుని పెద్ద కూఁతు రైన గంగానదివృత్తాంత మింతమాత్రము చెప్పితివి; ఇఁక నాగంగను స్వర్గములోను భూమిలోనుం గల్గిన వృత్తాంతమంతయుఁ సవిస్తరముగాఁ జెప్పవలయుఁ; నీ విట్టికథలు సవిస్తరముగా నెఱుంగుదువు. ౨

ఏ కారణముచేత లోకపావని యగు గంగానది మూఁడుమార్గంబులు గల్గి ప్రవహించినది? ౩

ధర్మంబుల నెఱింగిన విశ్వామిత్రుఁడా! త్రిపథగ యైన గంగానది యెట్లు ఏకార్యములు చేసి ముల్లోకంబులందును నదీశ్రేష్ఠయై ప్రసిద్ధినొందినది? ఈవృత్తాంతమంతయును నాకుఁ జెప్పు మని రాముఁడు చెప్పెను. ౪

రాముం డట్లు చెప్పఁగా నే తపోధనుం డగు విశ్వామిత్రుఁడు గంగానది కథ యంతయును సాకల్యంబుగా ఋషులనడుమఁ జెప్పెను. ౫

పురా రామ కృతోద్వాహో నీలకంఠో మహాతపాః,
దృష్ట్వా చ స్పృహయా దేవీం మైథునాయోపచక్రమే. ౬

శితికంఠస్య దేవస్య దివ్యం వర్షశతం గతమ్,
న చాపి తనయో రామ తస్యామాసీత్పరంతప. ౭

తతో దేవా *స్సముద్విగ్నాః పితామహపురోగమాః,
యదిహోత్పద్యతే భూతం కస్తత్ప్రతి సహిష్యతే. ౮
అభిగమ్య సురాస్సర్వే ప్రణిపత్యేదమబ్రువన్. ౮½
దేవదేవ మహాదేవ లోకస్యాస్య హితే రత,
సురాణాం ప్రణిపాతేన ప్రసాదం కర్తుమర్హసి. ౯½

న లోకా ధారయిష్యంతి తవ తేజస్సురోత్తమ,
బ్రాహ్మేణ తపసా యుక్తో దేవ్యా సహ తపశ్చర. ౧౦½

త్రైలోక్యహితకామార్థం తేజస్తేజసి ధారయ. ౧౧

దేవతానాం వచశ్శ్రుత్వా సర్వలోకమహేశ్వరః,
బాఢమిత్యబ్రవీత్సర్వాన్పునశ్చేదమువాచ హ. ౧౨
ధారయిష్యామ్యహం తేజస్తేజస్యేవ సహోమయా,
త్రిదశాః పృథివీ చైవ నిర్వాణమధిగచ్ఛతు. ౧౩

యదిదం క్షుభితం స్థానాన్మమ తేజో హ్యనుత్తమమ్,
ధారయిష్యతి కస్తన్మే బ్రువంతు సురసత్తమాః. ౧౪

---

* "భయోద్విగ్నాః" అని మహేశ్వరతీర్థ పాఠము.

రాముఁడా! మునుపు అధికం బగు తపముగల నీలకంఠుఁ డైన శివుండు వివాహముచేసికొని భార్యయైన పార్వతిం జూచి యాసగొని సంభోగము సేయ నారంభించెను. ౬

క్రతువులం దపింపఁజేయు రాముఁడా! శివుం డిట్లు క్రీడింపుచుండఁ గానే దివ్యసంవత్సరంబులు నూఱు గడిచినవి; అప్పుడును బార్వతియందుఁ గొడుకు పుట్టలేదు. ౭

అంత బ్రహ్మదేవుఁడు మున్నుగాఁగల దేవతలు "ఈపార్వతియందుఁ బుట్టు భూతము నెవ్వఁడు సహింపఁగలఁ" డని భయంబు నొందిరి. ౮

దేవతలందఱు శివునియొద్దకుఁ బోయి నమస్కరించి యిట్లని చెప్పిరి. ౮½

లోకహితంబునం దాసక్తుఁడవు దేవతలకును దేవుఁడవు నగు శివుఁడా! దేవతలమైన మే మందఱము నీకు నమస్కారము చేసెదము; నీవు మాయం దనుగ్రహము సేయవలయును. ౯½

దేవతాశ్రేష్ఠుఁడ వగు శివుఁడా! నీ తేజస్సునం బుట్టిన పుత్రుని లోకంబులు ధరింపలేవు! కావున నీవు వేదోక్తం బగు యోగం బవలంబించి పార్వతీదేవిం గూడి తపం బాచరింపుము. ౧౦½

మూఁడులోకంబులకును మేలు గల్గుటకై రేతస్సును దేహమునందె ధరింపుము! విడువవల దని దేవతలు చెప్పిరి. ౧౧

దేవతలమాట విని సమస్తలోకంబులకును మహేశ్వరుం డగు శివుండు "మంచిది" అని చెప్పి మఱల నాదేవతల నందఱం జూచి యిట్లని పలికెను. ౧౨

నేను శరీరమందే రేతస్సును ధరించెదను; అలాగే పార్వతియును శరీరమందే శోణితమును ధరింపఁగలదు; దేవతలును సమస్తలోకంబులును సౌఖ్యంబు నొందెదుఁగాక. ౧౩

అయితే ఇప్పుడు రేతస్సుండు స్థానంబునుండి జాఱిన శ్రేష్ఠమయిన నారేతస్సు నెవ్వఁడు ధరింపనోపును? దేవతలు నాకు దీనిం జెప్పవలయు నని శివుండు చెప్పెను. ౧౪

ఏవముక్తాస్సురాస్సర్వే ప్రత్యూచుర్వృషభధ్వజమ్,
యత్తేజః క్షుభితం హ్యేత త్తద్ధరా ధారయిష్యతి. ౧౪
ఏవము క్తస్సురపతిః ప్రముమోచ మహీతలే,
తేజసా పృథివీ యేన వ్యాప్తా సగిరికాననా. ౧౫

తతో దేవాః పునరిదమూచుశ్చాథ హుతాశనమ్,
ప్రవిశ త్వం మహాతేజో రౌద్రం వాయుసమన్వితః. ౧౬

తదగ్నినా పునర్వ్యాప్తం సంజాతశ్శ్వేతపర్వతః,
దివ్యం శరవణం చైవ పావకాదిత్యసన్నిభమ్. ౧౭
యత్ర జాతో మహాతేజాః కార్తికేయోఽగ్నిసంభవః. ౧౭½

అథోమాం చ శివం చైవ దేవాస్సర్షిగణా స్తదా,
పూజయామాసురత్యర్థం సుప్రీతమనస స్తతః. ౧౮½
అథ శైలసుతా రామ త్రిదశానిదమబ్రవీత్,
సమన్యురశపత్సర్వాన్ క్రోధసంరక్తలోచనా. ౨౦½
యస్మాన్నివారితా చైవ సంగతిః పుత్రకామ్యయా,
అపత్యం స్వేషు దారేషు తస్మాన్నోత్పాదయిష్యథ. ౨౧½
అద్య ప్రభృతి యుష్మాకమప్రజాస్సంతు పత్నయః. ౨౨
ఏవముక్త్వా సురాన్ సర్వాన్ శశాప పృథివీమపి. ౨౨½

అవనే నైకరూపా త్వం బహుభార్యా భవిష్యసి. ౨౩
న చ పుత్రకృతాం ప్రీతిం మత్క్రోధకలుషీకృతా,

ఇట్లు శివుఁడు చెప్పఁగా దేవతలందఱును "జలించిన రేతస్సును భూమి ధరింపఁగలదు" అని శివునితోఁ జెప్పిరి. ౧౫

దేవతలకుఁ బ్రభువైన శివుండు దేవతలమాట విని రేతస్సును భూమిమీఁద విడిచెను. ఆరేతస్సు పర్వతములతో నరణ్యములతోనుం గూడియున్న భూమియంతయు వ్యాపించెను. ౧౬

అంత నారేతస్సు భూమియంతయు వ్యాపించినందున భయపడి దేవత లగ్నిదేవునిం జూచి "నీవు వాయువుఁగూడి యీశివరేతస్సును బ్రవేశించుము" అని మాటిమాటికిఁ జెప్పిరి. ౧౭

ఆరేతస్సు అగ్నిదేవునిచే వ్యాపింపఁబడినదై శ్వేతపర్వతముగా నైనది. అంత నిప్పుతోను సూర్యునితోను సమానమైన దివ్య మగు ఱెల్లువనమైనది. ఆ ఱెల్లువనమునందే మహాతేజుం డగు కుమారస్వామి పుట్టెను. అతనికిఁ గృత్తికలు పాలిచ్చి పెంచినందున గార్తికేయుం డని పేరుగల్గెను. అగ్నిదేవునిచే ధరింపఁబడినందున నతం డగ్నిపుత్రుం డనంబడెను. ౧౮½

అంత నప్పుడు దేవతలును ఋషులును మిక్కిలియు సంతసించి పార్వతీపరమేశ్వరుల నధికముగాఁ బూజించిరి. ౧౯½

రాముఁడా! అంతఁ బార్వతీదేవి కోపించి యెఱ్ఱనికండ్లతో దేవతల నందఱను శపించెను. ౨౦½

మీరు పుత్రేచ్ఛచేఁ జేయఁబడుచున్న సంభోగమును నిలిపించితిరి. కావున మీకు స్వభార్యలయందు సంతానము కలుగదు. ౨౧½

ఇదిమొదలు మీభార్యలకు సంతానము లేక పోవుఁగాక యని పార్వతి దేవతల శపించెను. ౨౨

ఆపార్వతి యీప్రకారము దేవతల శపియించి భూమినింగూడ శపించెను. ౨౨½

ఓభూమీ! నీవు నానావిధరూపములు గల్గి బహురాజులకు భార్యవు కాఁగలవు. దుష్టబుద్ధిగల భూమీ! నీవు నాకుఁ గొడుకుగల్గుట కిచ్చగింపకుండు

ప్రాప్స్యసి త్వం సుదుర్మేధే మమ పుత్రమనిచ్ఛతీ. ౨౪

తాన్ సర్వాన్ వ్రీళితాన్ దృష్ట్వా సురాన్ సురపతిస్తదా,
గమనాయోపచక్రామ దిశం వరుణపాలితామ్. ౨౫

స గత్వా తప ఆతిష్ఠత్పార్శ్వే తస్యోత్తరే*గిరౌ,
హిమవత్ప్రభవే శృంగే దేవ్యా సహ మహేశ్వరః. ౨౬

ఏష తే విస్తరో రామ శైలపుత్ర్యా నివేదితః,
గంగాయాః ప్రభవం చైవ శృణు మే సహలక్ష్మణః. ౨౭

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షట్త్రింశస్సర్గః.

సప్తత్రింశస్సర్గః

తప్యమానే తపో దేవే దేవాస్సర్షిగణాః పురా,
సేనాపతిమభీప్సంతః పితామహముపాగమన్. ౧

తతోఽబ్రువన్ సురాస్సర్వే భగవంతం పితామహమ్,
ప్రణిపత్య సురాస్సర్వే సేంద్రాస్సాగ్నిపురోగమాః. ౨

యో నస్సేనాపతిర్దేవ దత్తో భగవతా పురా,
తపః పరమమాస్థాయ తప్యతే స్మ సహోమయా. 3

యదత్రానంతరం కార్యం లోకానాం హితకామ్యయా,
సంవిధత్స్వ విధానజ్ఞ త్వం హి నః పరమా గతిః. ౪

దేవతానాం వచశ్శ్రుత్వా సర్వలోకపితామహః,

---

* "గిరేః" అని గోవిందరాజపాఠము.

టుంజేసి నాకోపంబున నీ వెప్పుడును గొడుకువలనం గల్గుసంతోషంబు నొంద లేవని భూమిని శపించెను. ౨౩,౨౪

ఆదేవత లందఱు సిగ్గుఁబొందియుండుటం జూచి దేవతలకుఁ బ్రభువైన శివుం డప్పుడు వరుణపాలితం బగు పశ్చిమదిక్కునకుఁ బోయెను. ౨౫

ఆమహేశ్వరుండుపోయి యుత్తరపుదిక్కున నుండు హిమవత్పర్వతము నందు, ఆపర్వతముపార్శ్వమునందుండు నొకశిఖరంబునఁ బార్వతీదేవితోఁ దపముసేయ నారంభించెను. ౨౬

రాముఁడా! నీ కీప్రకారము పార్వతీదేవికథను వివరముగాఁ జెప్పితిని. ఇంక గంగానదివలన గుమారస్వామి పుట్టినవృత్తాంతము సెప్పెద లక్ష్మణునితోఁ గూడ వినుము. (అని మహేశ్వరతీర్థాభిప్రాయము.) ఇంక గంగానదీప్రభావము సెప్పెద లక్ష్మణునితోఁగూడ వినుము. (అని గోవిందరాజాభిప్రాయము.)

ఇది ముప్పదియాఱవ సర్గము.

ముప్పదియేడవ సర్గము

ఇట్లు శివుఁడు తపస్సు సేయుచుండఁగా దేవతలును ఋషులును సేనాపతిని గోరి బ్రహ్మదేవునియొద్దకుఁ బోయిరి. ౧

అంత అగ్ని మున్నుగాఁగల దేవతలందఱును దేవేంద్రునిం గూడి బ్రహ్మదేవునకు నమస్కరించి యిట్లని చెప్పిరి. ౨

బ్రహ్మదేవుఁడా! భగవంతుండ వగు నీవు మునుపు మాకెవ్వని సేనానాయకునిగా నిచ్చితివో; ఆరుద్రుండిపుడు పార్వతీదేవింగూడి పరమం బయిన తపము సేయుచున్నాఁడు. ౩

ఉపాయజ్ఞుండ వగు బ్రహ్మదేవుఁడా! యీవిషయంబునం దిఁక నేమి సేయవలయునో లోకంబులకు మేలు గల్గుటకై దాని దాని నాలోచింపుము. మాకుఁ బరమగతివి నీవెకదా! అని దేవతలు బ్రహ్మదేవునితోఁ జెప్పిరి. ౪

దేవతలమాట విని సమస్తలోకంబులకును బితామహుం డగు బ్రహ్మదేవుఁడు మధురంబులగు మాటలచేనోదార్చుచు దేవతలంజూచియిట్లనిచెప్పెను.

సాంత్వయన్మధురైర్వాక్యైస్త్రిదశానిదమబ్రవీత్. ౫
శైలపుత్ర్యా యదుక్తం తన్న ప్రజాస్సన్తు పత్నిషు,
తస్యా వచనమక్లిష్టం సత్యమేతన్న సంశయః. ౬

ఇయమాకాశగా గంగా యస్యాం పుత్రం హుతాశనః,
జనయిష్యతి దేవానాం సేనాపతిమరిందమమ్. ౭
జ్యేష్ఠా శైలేంద్రదుహితా మానయిష్యతి తత్సుతమ్,
ఉమాయా స్తద్బహుమతం భవిష్యతి న సంశయః. ౮

తచ్ఛ్రుత్వా వచనం తస్య కృతార్థా రఘునందన,
ప్రణిపత్య సురాస్సర్వే పితామహమపూజయన్. ౯
తే గత్వా పర్వతం రామ కైలాసం ధాతుమండితమ్,
అగ్నిం నియోజయామాసుః పుత్రార్థం సర్వదేవతాః. ౧౦
దేవకార్య మిదం దేవ సంవిధత్స్వ హుతాశన,
శైలపుత్ర్యాం మహాతేజో గంగాయాం తేజ ఉత్సృజ. ౧౧

దేవతానాం ప్రతిజ్ఞాయ గంగామభ్యేత్య పావకః,
గర్భం ధారయ వై దేవి దేవతానామిదం ప్రియమ్. ౧౨
తస్య తద్వచనం శ్రుత్వా దివ్యం రూపమధారయత్,
దృష్ట్వా తన్మహిమానం స సమంతాదవకీర్యత. ౧౩

సమంతత స్తదా దేవీమభ్యషించత పావకః,
సర్వస్రోతాంసి పూర్ణాని గంగాయా రఘునందన. ౧౪

తమువాచ తతో గంగా సర్వదేవపురోహితమ్,

పార్వతీదేవి మిమ్ము శపించినందువలన మీరలు భార్యలయందు సంతా
నము గలిగింపలేరు; పార్వతీదేవిమాట వ్యర్థము కానేరదు; నేను జెప్పినది
సత్యము. ఇందు సందియము లేదు. ౭

ఇదిగో! ఆకాశమందుఁ దిరుగుగంగానది దీనియం దగ్నిదేవుఁడుశత్రుల
నడఁగఁద్రొక్కఁజాలిన దేవసేనాపతి యగు కొడుకును బుట్టింపఁగలఁడు. ౮

హిమవంతుని జ్యేష్ఠపుత్రి యగు గంగానది యాయగ్నిదేవునిచే నుంచఁ
బడిన గర్భమును బహుమానపూర్వకముగా ధరింపఁగలదు. ఆట్లక్కడ ధరించుట
పార్వతికిని మిక్కిలి యిష్టముగా నుండునని బ్రహ్మదేవుఁడు దేవతలకుఁజెప్పెను.

రాముఁడా! దేవతలందఱు నాబ్రహ్మదేవునిమాట విని కృతార్థులై
యాబ్రహ్మదేవునికి నమస్కరించిరి. ౯

రాముఁడా! ఆదేవతలందఱు ధాతువులచే నిండియుండు కైలాసపర్వత
మునకుఁ బోయి కొడుకుఁ బుట్టింపుమని యగ్నిదేవు నాజ్ఞాపించిరి. ౧౦

అగ్నిహోత్రుఁడా! నీ వీదేవకార్యమును జేయుము; హిమవంతుని
కొమార్తె యగు గంగయందు నీవు ధరించియుండు శివునిరేతస్సును విడువు
మని దేవత లాజ్ఞాపించిరి. ౧౧

అగ్నిదేవుఁడు దేవతలమాట నంగీకరించి గంగయొద్దకుఁబోయి "నీవు
గర్భమును ధరింపుము. ఇది దేవతలకుఁ బ్రియము" అని చెప్పెను. ౧౨

ఆయగ్నిదేవుండు చెప్పినమాట విని గంగానది నదీరూపమును విడిచి
దివ్యమైన స్త్రీరూపమును ధరించెను. అగ్నియు నాగంగ సౌందర్యాతిశయముం
జూచి కామంబున సర్వావయవంబులవలనను రేతస్సును విడిచెను. ౧౩

రాముఁడా! అప్పు డగ్నిహోత్రుఁడు గంగను అవయవములందంతటను
రేతస్సు వ్యాపించునట్టు దడిపెను. అంత గంగానది యింద్రియము లన్నియు
రేతస్సుచే నిండినవి. ౧౪

అంత గఁగాదేవి ఆరేతస్సు వేఁడిమిచే దహింపఁబడి మిక్కిలి దుఃఖము

అశక్తా ధారణే దేవ తవ తేజస్సముద్ధతమ్. ౧౫
దహ్యమానాగ్నినా తేన సంప్రవ్యథితచేతనా. ౧౫½

అథాబ్రవీదిదం గంగాం సర్వదేవహుతాశనః,
ఇహ హైమవతే పాదే గర్భోఽయం సన్నివేశ్యతామ్. ౧౬½

శ్రుత్వా త్వగ్నివచో గంగా తం గర్భమతిభాస్వరమ్,
ఉత్ససర్జ మహాతేజస్స్రోతోభ్యో హి తదాఽనఘ. ౧౭½

యదస్యా నిర్గతం తస్మాత్తప్తజాంబూనదప్రభమ్,
కాంచనం ధరణీం ప్రాప్తం హిరణ్యమమలం శుభమ్. ౧౮½

తామ్రం కార్ష్ణాయసం చైవ తైక్ష్ణ్యాదేవాభ్యజాయత,
మలం తస్యాభవత్తత్ర త్రపుసీసకమేవ చ. ౧౯½
తదేతద్ధరణీం ప్రాప్య నానాధాతురవర్ధత. ౨౦

నిక్షిప్తమాత్రే గర్భే తు తేజోభిరభిరంజితమ్,
సర్వం పర్వతసన్నద్ధం సౌవర్ణమభవద్వనమ్. ౨౧
జాతరూపమితి ఖ్యాతం తదాప్రభృతి రాఘవ,
సువర్ణం పురుషవ్యాఘ్ర హుతాశనసమప్రభమ్. ౨౨

తృణవృక్షలతాగుల్మం సర్వం భవతి కాంచనమ్. ౨౨½

తం కుమారం తతో జాతం సేంద్రాస్సహ మరుద్గణాః,

నొంది "అగ్నిదేవుఁడా! నీరేతస్సు అప్పటప్పటికి వృద్ధిఁబొందుచున్నది. నేను దాని ధరింపనోపను" అని సమస్తదేవతలకును బురోహితుం డగు నగ్ని దేవునితోఁ జెప్పెను. ౧౫, ౧౫౹

అంత సమస్తదేవతలం గూర్చి హుతం బగుదాని భుజించునట్టి యగ్ని దేవుఁడు "ఈహిమవత్పర్వత పాదమం దీగర్భము నుంచుము" అని గంగతోఁ జెప్పెను. ౧౬౹

మహాతేజుఁడవు నిష్పాపుఁడవు నగు రాముఁడా! గంగానది యగ్ని మాట విని యిప్పుడు పరమభాస్వరం బగు నాగర్భంబు నింద్రియంబులవలన విసర్జించెను. ౧౭౹

ఈగంగనుండి బయలువెడలిన రేతస్సు భూమిమీఁదఁ బడుటవలనఁ గరఁగింపఁబడి పరిశుద్ధమై యుండు బంగారముఁబోని బంగారమును నిర్మలము మంగళకరము నగు వెండియునుం బుట్టినవి. ౧౮౹

అక్కడ ఆరేతస్సు కారమువలన రాగియు నల్లని యినుమును బుట్టి నవి; ఆరేతస్సు మలము తగరముగాను సీసముగాను అయినది. ౧౯౹

ఇట్లు గంగచే విడువఁబడిన యారేతస్సు భూమిమీఁద నానావిధము లగు ధాతువులై వృద్ధిఁబొందినది. ౨౦

గంగ గర్భమునుంచిన మాత్రముననే శ్వేతపర్వతమందు మొలిచిన జెల్లువనమంతయు దానికాంతులచే వ్యాపింపఁబడి సువర్ణమయమైనది. ౨౧

పురుషశ్రేష్ఠుఁడ వగు రాముఁడా! అప్పుడు బంగారము పుట్టినది కాఁబట్టి అదిమొదలు నిప్పుతో సరివచ్చు కాంతిగలశ్రేష్ఠమైన బంగారము "జాతరూపము (పుట్టినరూపము గలది)" అని పేర్కొనఁబడినది. ౨౨

ఆవనమందలి తృణములును వృక్షములును దీఁగెలును బొదలును అన్ని యును బంగారమైనవి. ౨౨౹

గంగగర్భమును విడువఁగాఁ బుట్టినకుమారుని ఇంద్రుఁడుమున్నగు దేవ

క్షీరసంభావనార్థాయ కృత్తికాస్సమయోజయన్. ౨౩

తాః క్షీరం జాతమాత్రస్య కృత్వా సమయముత్తమమ్,
దదుః పుత్రోఽయమస్మాకం సర్వాసామితి నిశ్చితాః. ౨౪

తతస్తు దేవతాస్సర్వాః కార్తికేయ ఇతి బ్రువన్,
పుత్రస్త్రైలోక్యవిఖ్యాతో భవిష్యతి న సంశయః. ౨౫
తేషాం తద్వచనం శ్రుత్వా స్కన్నం గర్భపరిస్రవే,
స్నాపయన్ పరయా లక్ష్మ్యా దీప్యమానం యథానలమ్. ౨౬

స్కన్ద ఇత్యబ్రువన్ దేవాస్స్కన్నం గర్భపరిస్రవాత్,
కార్తికేయం మహాభాగం కాకుత్స్థ జ్వలనోపమమ్. ౨౭

ప్రాదుర్భూతం తతః క్షీరం కృత్తికానామనుత్తమమ్,
షణ్ణాం షడాననో భూత్వా జగ్రాహ స్తనజం పయః. ౨౮
గృహీత్వా క్షీరమేకాహ్నా సుకుమారవపుస్తదా,
అజయత్స్వేన వీర్యేణ దైత్యసేనాగణాన్ విభుః. ౨౯

సురసేనాగణపతిం తతస్తమతులద్యుతిమ్,
అభ్యషించన్ సురగణాస్సమేత్యాగ్నిపురోగమాః. ౩౦
ఏష తే రామ గఙ్గాయా విస్తరోఽభిహితో మయా,
కుమారసంభవశ్చైవ ధన్యః పుణ్యస్తథైవ చ. ౩౧

భక్తశ్చ యః కార్తికేయే కాకుత్స్థ భువి మానవః,

తలు కృత్తికలందఱుఁ గూడి యొక్కటిగాఁ బాలిచ్చి పెంచుద మని కృత్తికలతోఁ జెప్పిరి. ౨౩

ఆకృత్తికలు "ఈశిశువు మాకందఱకును బుత్రుం డయ్యెడి" నని దేవతల ముందఱ శ్రేష్ఠమైన సంకేతముచేసికొని పుట్టినట్టుగానే యున్నట్టి యాశిశువునకుఁ బాలిచ్చిరి. ౨౪

అంత దేవతలందఱు "ఈకుమారుఁడు కార్తికేయుఁ డని ముల్లోకంబులందును బ్రసిద్ధుఁడు కాఁగలఁడు; సందియములేదు." అని చెప్పిరి. ౨౫

ఆదేవతలమాట విని యాకృత్తికలు గర్భస్రావమగుచుండఁగా నేలంబడి అగ్నిహోత్రుఁడుం బోలె నధికంబగు కాంతి చేఁ బ్రకాశించుచున్న యాశిశువును స్నానము చేయించిరి. ౨౬

రాముఁడా! దేవతలు మహాభాగుండును నిప్పుతో సరివచ్చువాఁడు నగు కృత్తికలకొడుకు గర్భస్రావంబునం బడినవాఁడు కావున నతనికి స్కందుం డని పేరిడిరి. ౨౭

స్నానముచేయించినంతటఁ గృత్తికల స్తనంబులందుఁ బాలుపుట్టినవి; ఆశిశువును ఆఱుముఖములవాఁడయి యాఱ్వురికృత్తికలయుం స్తన్యమును ద్రావెను.

అంత నాకుమారుండు ఒక్కదినంబు స్తన్యం బుతయుఁ ద్రావి కోమలంబగు దేహముగలవాఁడైనను బరమేశ్వరపుత్రుం డగుటం జేసి తాను లోకవిభుండుకావున తనపరాక్రమంబుననె రాక్షససేనాసమూహంబులజయించెను.

అంత నగ్నిమున్నగు దేవతలందఱు వచ్చి సరిలేనికాంతిం గ్రాలుచున్న యా కుమారుని దేవసేనల కన్నింటి కధిపతిగా నభిషేకించిరి. ౩౦

రాముఁడా! నీకు నేను ధన్యంబును బుణ్యమునగు గంగానదికి స్వర్గమందు జరిగినవృత్తాంతమును ఆలాగే ధన్యముఁ బుణ్యము నగు కుమారస్వామి యుత్పత్తియుం జెప్పితిని. ౩౧

రాముఁడా! భూమియం దే మనుష్యుఁడు కుమారస్వామియందు భక్తి గలిగియుండునో; అతం డిచ్చట దీర్ఘాయుస్సు గలిగి పుత్రపౌత్రులం గూడి

ఆయుష్మాన్ పుత్రపౌత్రైశ్చ స్కందసాలోక్యతాం వ్రజేత్.

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తత్రింశస్సర్గః.

అష్టత్రింశస్సర్గః

తాం కథాం కౌశికో రామే నివేద్య కుశికాత్మజః,
పునరేవాపరం వాక్యం కాకుత్స్థమిదమబ్రవీత్. ౧
అయోధ్యాధిపతిశ్శూరః పూర్వమాసీన్నరాధిపః,
సగరో నామ ధర్మాత్మా ప్రజాకామస్స చాప్రజః. ౨

వైదర్భదుహితా రామ కేశినీ నామ నామతః,
జ్యేష్ఠా సగరపత్నీ సా ధర్మిష్ఠా సత్యవాదినీ. ౩
అరిష్టనేమేర్దుహితా రూపేణాప్రతిమా భువి,
ద్వితీయా సగరస్యాసీత్పత్నీ సుమతిసంజ్ఞికా. ౪
తాభ్యాం సహ తద రాజా పత్నీభ్యాం తప్తవాంస్తపః,
హిమవంతం సమాసాద్య భృగుప్రస్రవణే గిరౌ. ౫
అథ వర్షశతే పూర్ణే తపసాఽఽరాధితో మునిః,
సగరాయ వరం ప్రాదాద్భృగుస్సత్యవతాం వరః. ౬

అపత్యలాభస్సుమహాన్ భవిష్యతి తవానఘ,
కీర్తిం చాప్రతిమాం లోకే ప్రాప్స్యసే పురుషర్షభ. ౭

ఏకా జనయితా తాత పుత్రం వంశకరం తవ,
షష్టిః పుత్రసహస్రాణి అపరా జనయిష్యతి. ౮

యుండి యంతంబునఁ గుమారస్వామి లోకంబు నొందు నని విశ్వామిత్రుఁడు
రామునకుఁ జెప్పెను.

ఇది ముప్పదియేడవ సర్గము.

ముప్పదియెనిమిదవ సర్గము

గాధి కుమారుం డగు విశ్వామిత్రుఁడు ఆకథను రామునకుఁ జెప్పి
మఱల రాముని జూచి యీమాటను జెప్పెను. ౧

పూర్వము యుద్ధమునం దెంతమాత్రము వెఱపులేక ధర్మాత్ముఁ డై
యయోధ్యకు రాజై యుండు సగరుం డనియెడు రా జొకఁ డుండెను; అతఁడు
సంతానములేనివాఁ డగుటం జేసి సంతానముఁ గోరుచుండెను. ౨

కేశిని యనెడు విదర్భరాజుకొమార్తె యొకతె యుండినది; మిక్కిలి
ధార్మికురాలును సత్యవాదినియు నగు నాకేశిని సగరునకు జ్యేష్ఠభార్యయైనది. 3

భూమియం దెక్కుడను సౌందర్యంబున సరిలేని సుమతి యను కశ్య
పుని కొమార్తె సగరునకు రెండవభార్య యైనది. ౪

అప్పు డా సగరచక్రవర్తి ఆభార్యలం గూడి హిమవత్పర్వతముఁ జేరి
యందు భృగుప్రస్రవణం బను నొక్క కొండయందుఁ దపంబు చేసెను. ౫

అంత సగరుఁ డిట్లు నూఱుసంవత్సరములు దపము సేసినపిమ్మట సత్య
వంతులలో శ్రేష్ఠుం డగు భృగుమహాముని యాతపంబునకు సంతోషించి సగరు
నకు వరం బొసంగెను. ౬

పాపరహితుండ వగు సగరుఁడా! నీ కిఁక మిక్కిలి యధికముగా
సంతానముగల్గును; పరమశ్రేష్ఠుఁడ వైన సగరుఁడా! నీ వీలోకంబునందు సరి
లేని యశంబునుం బొందఁగలవు. ౭

నాయనా! నీభార్యలలో నొకతె వంశకరుం డగు నొక కొడుకును
గనఁగలదు; రెండవభార్య వంశకరులు గానట్టి యఱువదివేల పుత్రులను గనఁ
గలదు అని వరము నిచ్చెను. ౮

భాషమాణం మహాత్మానం రాజపుత్ర్యౌ ప్రసాద్య తమ్,
ఊచతుః పరమప్రీతే కృతాంజలిపుటే తదా. ౯
ఏకః కస్యాస్సుతో బ్రహ్మన్ కా బహూన్ జనయిష్యతి,
శ్రోతుమిచ్ఛావహే బ్రహ్మన్ సత్యమస్తు వచస్తవ. ౧౦

తయోస్తద్వచనం శ్రుత్వా భృగుః పరమధార్మికః,
ఉవాచ పరమాం వాణీం స్వచ్ఛందోఽత్ర విధీయతామ్. ౧౧
ఏకో వంశకరో వాస్తు బహవో వా మహాబలాః,
కీర్తిమంతో మహోత్సాహాః కావా కం వరమిచ్ఛతి. ౧౨

మునేస్తు వచనం శ్రుత్వా కేశినీ రఘునందన,
పుత్రం వంశకరం రామ జగ్రాహ నృపసన్నిధౌ. ౧౩
షష్టిః పుత్ర సహస్రాణి సుపర్ణభగినీ తదా,
మహోత్సాహాన్ కీర్తిమతో జగ్రాహ సుమతిస్సుతాన్. ౧౪
ప్రదక్షిణమృషిం కృత్వా శిరసాఽభిప్రణమ్య చ,
జగామ స్వపురం రాజా సభార్యో రఘునందన. ౧౫
అథ కాలే గతే తస్మిన్ జ్యేష్ఠా పుత్రం వ్యజాయత,
అసమంజ ఇతి ఖ్యాతం కేశినీ సగరాత్మజమ్. ౧౬
సుమతిస్తు నరవ్యాఘ్రి గర్భతుంబం వ్యజాయత,
షష్టిః పుత్ర సహస్రాణి తుంబభేదాద్వినిస్సృతాః. ౧౭
ఘృతపూర్ణేషు కుంభేషు ధాత్ర్యస్తాన్ సమవర్ధయన్,

ఇట్లు చెప్పుచున్న మహాత్ముం డగు నాభృగుమహర్షిని సంతోషపఱిచి కేశినియు సుమతియును మిక్కిలి సంతసించి చేమోడ్పుగీలించి యిట్లని చెప్పిరి.

బ్రాహ్మణుండ వైన భృగుమహామునీ! ఎవ్వతె కొక కొడుకు పుట్టును? ఎవ్వతె కఱువదివేవురు కొడుకులు గల్గుదురు? దీనిని మేము వినఁగోరెదము. నీవెట్లు చెప్పెదవో అట్లె అగుఁగాక; మాకది యిష్ట మని చెప్పిరి. ౧౦

ఆకేశినీసుమతుల మాటను విని పరమధార్మికుం డగు భృగుమహర్షి వారలం జూచి "మీరు స్వేచ్ఛగా నేర్పాటుచేసికొనుఁడు; ఎవతె వంశకరుం డగు నొకకొడుకె కావలయునని కోరునో దాని కట్లె కలుగును; ఎవతె మహాబలులును గీర్తిగలవారును అధికమైన యుత్సాహముగలవారు నగు వంశకరులు మాత్రము కానట్టి యఱువదివేవురుఁ గొడుకులఁ గోరునో దానికట్లె యఱువదివేవురును గల్గుదురు; మీలో నెవ్వతె కేవరము కావలయును? దానిం జెప్పుఁ"డని యుత్కృష్టం బగు మాట చెప్పెను. ౧౧, ౧౨

రఘునందనుండ వగు రాముఁడా! భృగుమహామునిమాట వినినంతనె పెద్ద భార్య యైన కేశిని సగరుని సన్నిధానంబున వంశకరుం డగు పుత్రునింగోరెను.

అప్పుడు గరుత్మంతుని తోఁడంబుట్టు వగు సుమతి మహోత్సాహులును గీర్తిగలవారు నగు నఱువదివేవురఁ గొడుకులం గోరెను. ౧౪

రాముఁడా! సగరచక్రవర్తి భార్యలంగూడి యాభృగుమహర్షికిఁ బ్రదక్షిణ నమస్కారంబులు చేసి తన పట్టణంబునకుఁ బోయెను. ౧౫

అంత గర్భధారణకాల మగు తొమ్మిదిమాసములును గడవఁగానే సగరుని పెద్దభార్యయగు కేశిని యసమంజుఁ డను పేరం బ్రసిద్ధుఁడైన పుత్రునింగనెను.

పురుషశ్రేష్ఠుఁడ వగు రాముఁడా! రెండవభార్య యైన సుమతికిని సొరకాయవలెనుండు గర్భపిండ మొకటి పుట్టినది; ఆపిండమును భేదింపఁగానే యందుండి అఱువదివేవురుకొడుకు లుద్భవించిరి. ౧౬

దాదు లాశిశువుల నేతిచేనిండిన కుండలందుంచి పెంచిరి; అంత దీర్ఘ

కాలేన మహతా సర్వే యౌవనం ప్రతిపేదిరే. ౧౮
అథ దీర్ఘేణ కాలేన రూపయౌవనశాలినః,
షష్టిః పుత్రసహస్రాణి సగరస్యాభవం స్తదా. ౧౯
స చ జ్యేష్ఠో నరశ్రేష్ఠ సగరస్యాత్మసంభవః,
బాలా& గృహీత్వా తు జలే సరయ్వా రఘునందన. ౨౦
ప్రక్షిప్య ప్రహసన్నిత్యం మజ్జతస్తా& సమీక్ష్య వై. ౨౦౪
ఏవం పాపసమాచార స్సజ్జనప్రతిబాధకః,
పౌరాణామహితే యుక్తః పుత్రో నిర్వాసితః పురాత్. ౨౧౪

తస్య పుత్రోఽంశుమాన్నామ అసమంజస్య వీర్యవా&,
సమ్మతస్సర్వలోకస్య సర్వస్యాపి ప్రియంవదః. ౨౨౪

తతః కాలేన మహతా మతిస్సమభిజాయత,
సగరస్య నరశ్రేష్ఠ యజేయమితి నిశ్చితా. ౨౩౪
స కృత్వా నిశ్చయం రామ సోపాధ్యాయగణ స్తదా,
యజ్ఞకర్మణి వేదజ్ఞో యష్టుం సముపచక్రమే. ౨౪౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టత్రింశస్సర్గః.

ఏకోనచత్వారింశస్సర్గః

విశ్వామిత్రవచశ్శ్రుత్వా కథాంతే రఘునందనః,
ఉవాచ పరమప్రీతో మునిం దీప్తమివానలమ్. ౧

శ్రోతు మిచ్ఛామి భద్రం తే విస్తరేణ కథా మిమామ్,

కాలంబున వారందఱు యౌవనంబు నొందిరి. ౧౭

అంత దీర్ఘకాలంబునకు సగరునికొడుకు లఱువదివేవురును సౌందర్యము యౌవనంబునుం గల్గి ప్రకాశించిరి. ౧౮

పురుషశ్రేష్ఠుండవగు రామ్ముఁడా! సగరుని జ్యేష్ఠపుత్త్రుఁడు ఎల్లప్పుడును బిల్లవాండ్రం బట్టి సరయూనదిజలంబులం బడఁద్రోసి వార లాజలంబుల మునుంగుటం జూచి నవ్వుచుండెను. ౨౦, ౨౦½

ఇట్లు పాపిష్ఠం బగు నడతగల్గి మంచివారి బాధించుచుఁ బట్టణవాసులగు వారి కనిష్టము సేయుచున్న యసమంజుని సగరుఁడు పట్టణంబునుండి వెడలఁగొట్టెను. ౨౧½

ఆయసమంజునకు బరాక్రమశాలియు సమస్తజనులకు సమ్మతుండును ఎల్లరకుఁ బ్రియంబుగా మాటలాడువాఁడు నగు నంశుమంతుం డను పుత్త్రుం డొకఁడుండెను. ౨౨½

పురుషశ్రేష్ఠుండవగు రామ్ముఁడా! అంత దీర్ఘకాలము గడచినపిదప సగరునకు "యాగము సేయవలయు"నని నిశ్చితం బగు తలంపు గల్గినది. ౨౩½

రామ్ముఁడా! అప్పుడు వేదవేదార్థంబుల నెఱింగిన యాసగరుఁడు ఋత్విజులంగూడి యాగకార్యంబుగుఱించి యేర్పాటుచేసి యాగంబు సేయ నారంభించె నని విశ్వామిత్త్రుఁడు రామునకుఁ జెప్పెను. ౨౪½

ఇది ముప్పదియెనిమిదవ సర్గము.

ముప్పదితొమ్మిదవ సర్గము

రాముండు విశ్వామిత్త్రుని మాట విని తుదను "సగరుఁడు యాగము నారంభించె" ననుమాటను వినినంతనె మిక్కిలి సంతోషమునొంది చక్కఁగా మండి నిలిచియున్న యగ్నిహోత్త్రునిం బోలె వెలుంగు విశ్వామిత్త్రునిం జూచి యిట్లని చెప్పెను. ౧

బ్రాహ్మణుడ వైన విశ్వామిత్త్రుఁడా! నీకు మంగళ మగుఁగాక; నా

పూర్వకో మే కథం బ్రహ్మన్ యజ్ఞం వై సముపాహరత్. ౨

విశ్వామిత్రస్తు కాకుత్స్థమువాచ ప్రహసన్నివ. ౨½

శ్రూయతాం విస్తరో రామ సగరస్య మహాత్మనః. ౩
శంకరశ్వశురో నామ హిమవానచలోత్తమః,
విన్ధ్యపర్వతమాసాద్య నిరీక్షేతే పరస్పరమ్. ౪

తయోర్మధ్యే ప్రవృత్తోఽభూద్యజ్ఞస్స పురుషోత్తమ,
స హి దేశో నరవ్యాఘ్ర ప్రశస్తే యజ్ఞకర్మణి. ౫

తస్యాశ్వచర్యాం కాకుత్స్థ దృఢధన్వా మహారథః,
అంశుమానకరోత్తాత సగరస్య మతే స్థితః. ౬

తస్య పర్వణి తం యజ్ఞం యజమానస్య వాసవః,
రాక్షసీం తనుమాస్థాయ యజ్ఞీయాశ్వమపాహరత్. ౭

హ్రియమాణే తు కాకుత్స్థ తస్మిన్నశ్వే మహాత్మనః,
ఉపాధ్యాయగణాస్సర్వే యజమానమథాబ్రువన్. ౮
అయం పర్వణి వేగేన యజ్ఞీయాశ్వోఽపనీయతే,
హర్తారం జహి కాకుత్స్థ హయశ్చైవోపనీయతామ్. ౯

యజ్ఞచ్ఛిద్రం భవత్యేతత్సర్వేషామశివాయ నః,
తత్తథా క్రియతాం రాజన్ యథాఽచ్ఛిద్రః క్రతుర్భవేత్.

కూటస్థుఁ డగు సగరచక్రవర్తి యాగంబు నెట్లు చేసెను? నే నీకథను వివర
ముగా వినఁగోరెదను. ౨

విశ్వామిత్రుండును "ఇతఁడు నేను జెప్పఁదలంచినదానినే యడిగెను;
ఇతఁడు సర్వజ్ఞుఁ డైనను దానెఱుంగనివాఁడు వోలె నభినయించుచున్నాఁడు"
అని నవ్వుచు రామునిం జూచి యిట్లని చెప్పెను. ౨½

రాముఁడా! మహాత్ముం డగు సగరుని కథయంతయుఁ జెప్పెద వినుము. ౩

శివుని మామయైన హిమవంతుం డను పర్వతశ్రేష్ఠము వింధ్యపర్వతము
దగ్గఱనున్నది; ఆపర్వతములు రెండును మిక్కిలి యున్నతములై యున్నం
దునఁ బరస్పరము చూచుచున్న ట్లున్నవి. ౪

పురుషశ్రేష్ఠుఁడ వగు రాముఁడా! ఆవింధ్యహిమవత్పర్వతముల నడుమ
నుండు దేశము యాగములు సేయుటకుఁ బ్రశస్తమైనది. కావున నాసగరుని
యాగము ఆ రెండు పర్వతములనడుమ జరిగినది. ౫

రాముఁడా! దృఢం బగు ధనుస్సు ధరించి తన్నును సారథిని గుఱ్ఱంబు
లను గాపాడుకొనుచుఁ బదునొకండువేలమంది విలుకాండ్రతోఁ బోరం
జాలిన యంశుమంతుండు సగరు నాజ్ఞ ననుసరింపుచు నాయశ్వమును రక్ష
ణార్థమై వెంబడించెను. ౬

ఇంద్రుఁడు రాక్షసదేహము దాల్చి యుక్థ్యము (ఇది యాగములో
నొకభాగము) సేయుకాలమందు అశ్వమేధయాగము సేయు సగరుని యాగీ
యాశ్వము నపహరించెను. ౭

రాముఁడా! మహాత్ముం డగు సగరుని యాగీయాశ్వం బపహరింపఁబడు
చుండఁగానే ఋత్విజులందఱు దానిం జూచి సగరునితో ని ట్లని చెప్పిరి. ౮

మనము ఉక్థ్యము సేయుచుండునపు డీయాగీయాశ్వము వేగంబున
నపహరింపఁబడినది; కావున నపహరించినవానిం జంపి మఱల నాగుఱ్ఱమును
దీసికొనిరమ్ము. ౯

ఇప్పుడు యాగమునందుఁ గలిగిన యీతప్పువలన మనకందఱకును
జేటుగల్గును; కావున రాజా! ఈయాగం బెట్లపరాధములేక చక్కఁబడునో
ఆప్రకారము సేయు మని ఋత్విజులు సగరునకుం జెప్పిరి. ౧౦

ఉపాధ్యాయవచశ్శ్రుత్వా తస్మిన్ సదసి పార్థివః,
షష్టిం పుత్రసహస్రాణి వాక్యమేతదువాచ హ. ౧౧
గతిం పుత్రా న పశ్యామి రక్షసాం పురుషర్షభాః,
మన్త్రపూతైర్మహాభాగైరాస్థితో హి మహాక్రతుః. ౧౨

తద్గచ్ఛత విచిన్వధ్వం పుత్రకా భద్ర మస్తువః,
సముద్రమాలినీం సర్వాం పృథివీమనుగచ్ఛత. ౧౩

ఏకైకయోజనం పుత్రా విస్తారమధిగచ్ఛత. ౧౩½

యావత్తురగసందర్శస్తావత్ఖనత మేదినీమ్,
తం చైవ హయహర్తారం మార్గమాణా మమాజ్ఞయా. ౧౪½
దీక్షితః పౌత్రసహితస్సోపాధ్యాయగణో హ్యహమ్,
ఇహ స్థాస్యామి భద్రం వో యావత్తురగదర్శనమ్. ౧౫½

ఇత్యుక్త్వా హృష్టమనసో రాజపుత్రా మహాబలాః,
జగ్ముర్మహీతలం రామ పితుర్వచనయన్త్రితాః. ౧౬½
యోజనాయామవిస్తారమేకైకో ధరణీతలమ్,
బిభిదుః పురుషవ్యాఘ్రా వజ్రస్పర్శసమైర్నఖైః. ౧౭½

శూలైరశనికల్పైశ్చ హలైశ్చాపి సుదారుణైః,
భిద్యమానా వసుమతీ ననాద రఘునందన. ౧౮½

నాగానాం వధ్యమానానామసురాణాం చ రాఘవ,
రాక్షసానాం చ దుర్ధర్షస్సత్వానాం నినదోఽభవత్. ౧౯½

ఋత్విజులమాటవిని సగరచక్రవర్తి ఆయాగసదస్సునందుఁ దన కొడుకుల నఱువదివేవురం జూచి యీమాట చెప్పెను. ౧౧

పురుషశ్రేష్ఠుల రగు కొడుకులారా! ఈయశ్వమేధయాగము మంత్రజ్ఞులగు పూజ్యులైనఋత్విజుల చేత ననుష్ఠింపఁబడుచున్నది. కావున రాక్షసుల కవకాశం బెంతమాత్రము నా కగుపడలేదు. ౧౨

కొడుకులారా! గుఱ్ఱము నపహరించినవారు వీరని మన మెఱుంగము. కావున మీరుపోయి వెదకుఁడు; మీకు మంగళమగుఁగాక; సముద్రమధ్యమం దున్నట్టి భూమియంతయుఁ దిరిగి వెదకుఁడు. ౧౩

కొడుకులారా! మీర లొక్కొక్క రామడగా భూమియంతయుఁ దిరుగుఁడు. ౧౩½

మీరలు నాయాజ్ఞ చొప్పున గుఱ్ఱము నపహరించినవాని వెదకుచు గుఱ్ఱ మగుపడువఱకు నేలం ద్రవ్వుఁడు. ౧౪½

నేను యాగదీక్షవహించి యున్నాను గావున మనుమండగు నంశుమంతునింగూడి ఋత్విజులతోఁగూడ నీయజ్ఞవాటమందే గుఱ్ఱముఁజూచుపర్యంతము ముండెదను; మీకు మంగళమగుఁగాకని సగరుఁడు కొడుకులంజూచి చెప్పెను.

రాముఁడా! మహాబలురగు రాచకొమరులు సగరునిమాట విని సంతసించి తండ్రిమాటకు బద్ధులై భూమియందు వెదకఁబోయిరి. ౧౫½

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! ఆయఱువదివేవురు రాజపుత్రులును ఒక్కొకఁడు ఒక యోజనము నిడుపును, ఒక యోజనము వెడల్పును గల భూమి నంతున వజ్రములుంబోలెఁ గఠినంబులగునఖముల చే భూమియంతయు ద్రవ్విరి.

రాముఁడా! వారలు భూమియంతయు వజ్రాయుధముం బోని శూలములచేతను అతిభయంకరంబులగు నాగేళ్ల చేతనుం బగుల్పఁగా నే గొప్పధ్వని గల్గినది. ౧౭½

రాముఁడా! సర్పములు నసురులు రాక్షసులు మఱియు నితరజంతువులును వారలచే నలగఁగొట్టఁబడి యార్చుచుండఁగా నాధ్వని విన నశక్యమైనది.

యోజనానాం సహస్రాణి షష్టిం తు రఘునందన,
భిభిదుర్ధరణీం వీరా రసాతలమనుత్తమమ్. ౨౦౪
ఏవం పర్వతసంబాధం జంబూద్వీపం నృపాత్మజాః,
ఖనంతో నరశార్దూల సర్వతః పరిచక్రముః. ౨౧౪
తతో దేవాస్సగంధర్వాస్సాసురాస్సహపన్నగాః,
సంభ్రాంతమనసస్సర్వే పితామహముపాగమన్. ౨౨౪
తే ప్రసాద్య మహాత్మానం విషణ్ణవదనా స్తదా,
ఊచుః పరమసంత్రస్తాః పితామహమిదం వచః. ౨౩౪
భగవన్ పృథివీ సర్వా ఖన్యతే సగరాత్మజైః,
బహవశ్చ మహాత్మానో హన్యంతే తలవాసినః. ౨౪౪
అయం *యజ్ఞహనోఽస్మాక మనేనాశ్వోఽపనీయతే,
ఇతి తే సర్వభూతాని నిఘ్నంతి సగరాత్మజాః. ౨౫౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకోనచత్వారింశస్సర్గః.

చత్వారింశ స్సర్గః

దేవతానాం వచశ్శ్రుత్వా భగవాన్వై పితామహః,
ప్రత్యువాచ సుసంత్రస్తాన్ కృతాంతబలమోహితాన్. ౧

యస్యేయం వసుధా కృత్స్నా వాసుదేవస్య ధీమతః,
కాపిలం రూపమాస్థాయ ధారయత్యనిశం ధరామ్. ౨
తస్య కోపాగ్నినా దగ్ధా భవిష్యంతి నృపాత్మజాః. ౨౪
పృథివ్యాశ్చాపి నిర్భేదో దృష్ట ఏవ సనాతనః,
సగరస్య చ పుత్రాణాం వినాశోఽదీర్ఘజీవినామ్. ౩౪

* "యజ్ఞహరోఽస్మాకం" అని పాఠాంతరము.

రాముఁడా! పరాక్రమశాలు రగు నాసగరునికొడుకులు అఱువది వేల యోజనముల భూమిని పాతాళమగునట్లు త్రవ్విరి. ౨౦౪

రాముఁడా! ఆసగరునికొడుకులు ఇట్లు పర్వతములచే నిండియుండు జంబూద్వీపంబును ద్రవ్వుచు నంతటను దిరిగిరి. ౨౧౪

అంత దేవతలును గంధర్వులు నసురులును బన్నగంబులు నందఱును సంభ్రాంతులై బ్రహ్మదేవుని యొద్దకుఁ బోయిరి. ౨౨౪

ఆదేవతలు మహాత్ముఁ డగు బ్రహ్మదేవుని సంతోషపఱిచి పరమదుఃఖితులై మిక్కిలియు భయపడినవారలై యిట్లని చెప్పిరి. ౨౩౪

భగవంతుఁడవైన బ్రహ్మదేవుఁడా! సగరునికొడుకులు భూమియంతయుఁ ద్రవ్వుచున్నారు; పాతాళమందున్న మహాత్ముల ననేకులఁ జంపుచున్నారు.

"ఇతఁడే యాగమును జెఱచిన పాపాత్ముఁడు; ఇతఁడె మా యాగాశ్వంబు నపహరించినవాఁడు" అని చెప్పుచు సమస్తప్రాణులనుం జంపుచున్నా రని దేవతలు బ్రహ్మదేవునితోఁ జెప్పిరి. ౨౭.౪

ఇది ముప్పదితొమ్మిదవ సర్గము.

నలువదవ సర్గము

భగవంతుఁ డగు బ్రహ్మదేవుండు దేవతలమాట విని మిక్కిలి భయముఁ జెంది సగరపుత్రులు సేయు జననాశంబున (దైవబలంబున) మోహితులై యున్న దేవతలం జూచి యిట్లని చెప్పెను. ౧

ఈభూమియంతయు నేవిష్ణుదేవునిదో ఏదేవుఁడు కపిలరూపము ధరించి యీభూమి నెల్లప్పుడు ధరించుచున్నాఁడో అట్టి కపిలరూపధారి యగు విష్ణుదేవునికోపంబున సగరపుత్రులందఱు దహింపఁ బడఁగలరు. ౨, ౨౪

భూమిం ద్రవ్వుటయు అల్పాయుష్కులైన సగరపుత్రుల చావును, ఇవి యవశ్యకము కాఁదగిన వని నిశ్చయింపఁబడియే యున్న వని బ్రహ్మదేవుఁడు దేవతలకుఁ జెప్పెను. ౩౪

పితామహవచశ్శ్రుత్వా త్రయస్త్రింశదరిందమ,
దేవాః పరమసంహృష్టాః పునర్జగ్ముర్యథాగతమ్. ౪౫

సగరస్య చ పుత్త్రాణాం ప్రాదురాసీన్మహాత్మనామ్,
పృథివ్యాం భిద్యమానాయాం నిర్ఘాతసమనిస్వనః. ౫౫
తతో భిత్వా మహీం సర్వే కృత్వాచాభిప్రదక్షిణమ్,
సహితాస్సగరాస్సర్వే పితరం వాక్యమబ్రువన్. ౬౫
పరిక్రాంతా మహీ సర్వా సత్త్వవంతశ్చ సూదితాః. ౭
దేవదానవరక్షాంసి పిశాచోరగకిన్నరాః,
న చ పశ్యామహేఽశ్వం తమశ్వహర్తారమేవ చ. ౮
కిం కరిష్యామ భద్రం తే బుద్ధిరత్ర విచార్యతామ్. ౮౫
తేషాం తద్వచనం శ్రుత్వా పుత్త్రాణాం రాజసత్తమః,
సమన్యురబ్రవీద్వాక్యం సగరో రఘునందన. ౯౫
భూయః ఖనత భద్రం వో నిర్భిద్య వసుధాతలమ్,
అశ్వహర్తారమాసాద్య కృతార్థాశ్చ నివర్తథ. ౧౦౫

పితుర్వచనమాసాద్య సగరస్య మహాత్మనః,
షష్టిః పుత్త్రసహస్రాణి రసాతలమభిద్రవన్. ౧౧౫
ఖన్యమానే తతస్తస్మిన్ దదృశుః పర్వతోపమమ్,
దిశాగజం విరూపాక్షం ధారయంతం మహీతలమ్. ౧౨౫
సపర్వతవనాం కృత్స్నాం పృథివీం రఘునందన,
శిరసా ధారయామాస విరూపాక్షో మహాగజః. ౧౩౫
యదా పర్వణి కాకుత్స్థ విశ్రమార్థం మహాగజః,
ఖేదాచ్చాలయతే శీర్షం భూమికంపస్తదా భవేత్. ౧౪౫

శత్రువుల నడంగఁ ద్రొక్కఁజాలిన రామఁడా! అష్టవసువులు నేకాదశరుద్రులు ద్వాదశాదిత్యులు నశ్వను లిద్దఱు నీరు మొదలగు దేవతలందఱు బ్రహ్మదేవునిమాట విని మిక్కిలి సంతసించి మఱల వచ్చినట్టుగా వెళ్లిరి. ౪

మహాత్ము లైన సగరపుత్రులు భూమిం ద్రవ్వుచుండఁగా వారిచేతు సూచింపుచుఁ బిడుగుంబోని యొకశబ్దంబు పుట్టినది. ౫

అంత నాసగరపుత్రులు భూమిం ద్రవ్వి చుట్టుంజిరిగి గుఱ్ఱము గానక యందఱుం గూడికొని తండ్రియొద్దకుఁబోయి యిట్లని చెప్పిరి. ౬

మేము భూమియంతయుఁ జుట్టితిమి; బలశాలురగు దేవతల దానవుల రాక్షసులఁ బిశాచంబుల సర్పంబులఁ గిన్నరులఁ బెక్కండ్రం జంపితిమి! ఆ గుఱ్ఱముగాని యాగుఱ్ఱపుదొంగకాని మాకగపడలేదు; ఏమి సేయుదుము? ఈ విషయమం దుపాయ మాలోచింపుము. ౭,౮

రామఁడా! కొడుకులు చెప్పినమాట విని రాజశ్రేష్ఠుఁ డగు సగరుఁడు కోపించి కొడుకులం జూచి యిట్లని చెప్పెను. ౯

మీకు మంగళమగుఁగాక ; మీరలు మఱల భూతలము భేదించి త్రవ్వుఁడు; గుఱ్ఱమును, గుఱ్ఱము నపహరించినవానినిం బట్టికొని కృతార్థులరై మఱల రండని సగరుఁడు కొడుకులకుఁ జెప్పెను. ౧౦

తండ్రి యైన మహాత్ముం డగు సగరునియాజ్ఞను విని అఱువదివేవురు కొడుకులును భూమితలమును గూర్చి పరువిడిరి. ౧౧

అంత నాసగరపుత్రులు నాభూమింద్రవ్వుచుఁ బర్వతంబునకుసాటియై భూమండలమును మోయుచున్న విరూపాక్షంబను దిగ్గజముం జూచిరి. ౧౨

రామఁడా! విరూపాక్షంబను మహాగజము పర్వతములు వనములునుం గూడియున్న భూమినంతను శిరంబునం బెట్టికొని మోయుచున్నది. ౧౩

రామఁడా! విరూపాక్ష మెప్పుడు శ్రమచేత నలసటదీర్చుకొనుటకై తల గదలించునో అప్పుడు భూకంపము కలుగును. ౧౪

తం తే ప్రదక్షిణం కృత్వా దిశాపాలం మహాగజమ్,
మానయంతో హి తే రామ జగ్ముర్భిత్వా రసాతలమ్. ౧౫½
తతః పూర్వాం దిశం భిత్వా దక్షిణాం బిభిదుః పునః. ౧౬

దక్షిణస్యామపి దిశి దదృశు స్తే మహాగజమ్,
మహాపద్మం మహాత్మానం సుమహత్పర్వతోపమమ్. ౧౭
శిరసా ధారయంతం తే విస్మయం జగ్ముస్ త్తమమ్. ౧౭½
తతః ప్రదక్షిణం కృత్వా సగరస్య మహాత్మనః,
షష్టిః పుత్రసహస్రాణి పశ్చిమాం బిభిదుర్దిశమ్. ౧౮½
పశ్చిమాయామపి దిశి మహాంతమచలోపమమ్,
దిశాగజం సౌమనసం దదృశు స్తే మహాబలాః. ౧౯½
తం తే ప్రదక్షిణం కృత్వా పృష్ట్వా చాపి నిరామయమ్,
ఖనంతస్సముపక్రాంతా దిశం హైమవతీం తతః. ౨౦½

ఉత్తరస్యాం రఘుశ్రేష్ఠ దదృశుర్హిమపాండరమ్,
భద్రం భద్రేణ వపుషా ధారయంతం మహీమిమామ్. ౨౧½

సమాలభ్య తతస్సర్వే కృత్వా చైనం ప్రదక్షిణమ్,
షష్టిః పుత్రసహస్రాణి బిభిదుర్వసుధాతలమ్. ౨౨½
తతః ప్రాగుత్తరాం గత్వా సాగరాః ప్రథితాం దిశమ్,
రోషాదభ్యఖనన్ సర్వే పృథివీం సగరాత్మజాః. ౨౩½
తే తు సర్వే మహాత్మానో భీమవేగా మహాబలాః. ౨౪
దదృశుః కపిలం తత్ర వాసుదేవం సనాతనమ్,
హయం చ తస్య దేవస్య చరంతమవిదూరతః. ౨౫

రాముఁడా! ఆసగరుని కొడుకులు దిక్పాలకం బైన యావిరూపాక్షం బును ప్రదక్షిణపూర్వకంబుగాఁ బూజించుచు భూమి భేదించికొనిపోయిరి.

ఆసగరుని కొడుకులు తూర్పుదిక్కునందలి భూమిని భేదించి యంత దక్షిణపుదిక్కునందలి భూమిం ద్రవ్విరి. ౧౬

ఆసగరపుత్రులు దక్షిణపుదిక్కునందున పూజ్యం బగు స్వభావముగల్గి పర్వతంబునకు సాటిసేయందగి శిరంబున భూమిని మోయుచున్న మహాపద్మం బను దిగ్గజముం జూచి, మిక్కిలియు నాశ్చర్యంబు నొందిరి. ౧౭, ౧౭½

అంత మహాత్ముం డగు సగరునికొడుకు లఱువదివేవురు నామహాపద్మం బునకుఁ బ్రదక్షిణంబుచేసి పడమటిదిక్కునందలి భూమిం ద్రవ్విరి. ౧౮½

మహాబలు రగు నాసగరపుత్రులు పడమటిదిక్కునందును బూజ్యమై కొండంతటి యాకారము గల్గియుండు సౌమనసం బను దిగ్గమును జూచిరి.

ఆసగరపుత్రులు ఆసౌమనసం బను దిగ్గజంబునకుఁ బ్రదక్షిణంబుచేసి యారోగ్యంబడిగి యాపిమ్మటఁ ద్రవ్వుచుఁ బోయి, హిమవత్పర్వతం బున్న యుత్తరపు దిక్కును ద్రవ్వ నారంభించిరి. ౨౦½

రాముఁడా! ఆసగరపుత్రులు ఉత్తరపుదిక్కునందును మంగళకరం బగు దేహంబున భూమిని వహించుచు మంచువలెఁ దెల్లగా నుండు భద్రం బను దిగ్గజంబును జూచిరి. ౨౧½

ఆసగరునికొడుకు లఱువదివేవురందఱును భద్రం బను దిగ్గజమును గౌరవార్థము దాఁకి ప్రదక్షిణించి యటుపిమ్మట మఱల భూమిని ద్రవ్విరి. ౨౨½

అంత సగరపుత్రులు ప్రసిద్ధ మైన యీశానదిశకుఁ బోయి కోపమునే భూమియంతయుఁ ద్రవ్విరి. ౨౩½

రాముఁడా! గొప్పశరీరంబులును భయంకరం బగు వేగంబునుం గల్గి మహాబలులై యుండు నాసగరపుత్రు లందఱును ఈశానదిశయందు కపిలరూపము వహించియున్న సనాతనుం డగు విష్ణుదేవుని నతని సమీపంబునం దిరుగు

ప్రహర్షమతులం ప్రాప్తాస్సర్వే తే రఘునందన. ౨౫
తే తం హయహరం జ్ఞాత్వా క్రోధపర్యాకులేక్షణాః. ౨౬
ఖనిత్రలాంగలధరా నానావృక్షశిలాధరాః,
అభ్యధావంత సంక్రుద్ధాస్తిష్ఠ తిష్ఠేతి చాబ్రువన్. ౨౭

అస్మాకం త్వం హి తురగం యజ్ఞీయం హృతవానసి,
దుర్మేధ స్త్వం హి సంప్రాప్తాన్ విద్ధి నస్సగరాత్మజాన్. ౨౮
శ్రుత్వా తు వచనం తేషాం కపిలో రఘునందన,
రోషేణ మహతాఽఽవిష్టో హుంకారమకరో త్తదా. ౨౯
తత స్తేనాప్రమేయేన కపిలేన మహాత్మనా,
భస్మరాశీకృతాస్సర్వే కాకుత్స్థ సగరాత్మజాః. 30

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చత్వారింశస్సర్గః.

ఏకచత్వారింశస్సర్గః

పుత్రాంశ్చిరగతాన్ జ్ఞాత్వా సగరో రఘునందన,
నప్తారమబ్రవీద్రాజా దీప్యమానం స్వతేజసా. ౧

శూరశ్చ కృతవిద్యశ్చ పూర్వైస్తుల్యోఽసి తేజసా,
పితౄణాం గతిమన్విచ్ఛ యేన చాశ్వోఽపహారితః. ౨

అంతర్భౌమాని సత్వాని వీర్యవంతి మహాంతి చ,
తేషాం త్వం ప్రతిఘాతార్థం సాస్త్రం గృహ్ణీష్వ కార్ముకమ్. 3
అభివాద్యాభివాద్యాం స్త్వం హత్వా విఘ్నకరానపి,
సిద్ధార్థస్సన్నివర్తస్వ మమ యజ్ఞస్య పారగః. ౪

చున్న గుఱ్ఱంబునుం జూచి సరిలేని సంతోషంబు నొందిరి. ౨౪, ౨౫

ఆసగరపుత్రులు ఆకపిలుని గుఱ్ఱపుదొంగగాఁ దలంచి మిక్కిలియుఁ గుపితులై కోపంబునం గలఁతపడిన కండ్లుగల్గి గడ్డపాఱలను నాఁగలులను నానావిధంబులగు వృక్షంబులను ఱాళ్లనుం జేకొని నిలు నిలు అని యదల్చుచు నాకపిలునిపైకిఁ బరుగెత్తిపోయిరి. ౨౬, ౨౭

నీవు మాయాగీయ మగు గుఱ్ఱము నపహరించితివి;దుర్బుద్ధీ! మేము సగరపుత్రులము వచ్చియున్నా మని యెఱుంగు మని కపిలునిం జూచి చెప్పిరి. ౨౮

రాముఁడా! ఆసగరపుత్రులమాటను వినినంతనె కపిలుఁడు మిక్కిలియుఁ గోపంబు నొంది హుంకారము చేసెను. ౨౯

రాముఁడా! అంతఁ గొలతలేనిప్రభావము గల మహాత్ముఁడగు నాకపిలునిచే సగరుని కొడుకులందఱు బూడిదరాసులుగాఁ జేయఁబడిరి. ౩౦

ఇది నలుఁవదవ సర్గము.

నలువదొకటవ సర్గము

రాముఁడా! సగరచక్రవర్తి తనకొడుకులు బహుకాలమువఱకు రాక పోవుటం జూచి నిజతేజంబునఁ బ్రకాశించుచున్న తనమనుమఁడైన యంశుమంతునితో నిట్లని చెప్పెను. ౧

నీవు శూరుఁడవు, అస్త్రవిద్యలం దెలిసినవాఁడవు, పరాక్రమంబునఁ బూర్వరాజులకు సరివచ్చువాఁడవు. నీవు పోయి నీమంత్రులను గుఱ్ఱము నపహరించినవానిని వెదకుము. ౨

భూమికి లోపలనుండు జంతువులు చాలఁ బరాక్రమము గలవి,గొప్పవి; నీవు వానిం జంపుటకు ఖడ్గమును ధనుస్సును దీసికొనుము. ౩

నీవు నమస్కరింపఁదగినవారిని నమస్కరింపుచు విఘ్నము సేయువారలను గుఱ్ఱము నపహరించినవానినిం జంపి కృతార్థుఁడవై నాయాగమును సమాప్తి నొందించువాఁడవై మఱలి రమ్ము అని సగరుఁ డంశుమంతునకుఁ జెప్పెను.

ఏవముక్తోఽంశుమాన్ సమ్యక్సగరేణ మహాత్మనా,
ధనురాదాయ ఖడ్గం చ జగామ లఘువిక్రమః. ౫

స ఖాతం పితృభిర్మార్గమంతర్భౌమం మహాత్మభిః,
ప్రాపద్యత నరశ్రేష్ఠ తేన రాజ్ఞాఽభిచోదితః. ౬

దైత్యదానవరక్షోభిః పిశాచపతగోరగైః,
పూజ్యమానం మహాతేజా దిశాగజమపశ్యత. ౭

స తం ప్రదక్షిణం కృత్వా పృష్ట్వా చాపి నిరామయమ్,
పితౄన్ స పరిపప్రచ్ఛ వాజిహర్తారమేవ చ. ౮

దిశాగజస్తు తచ్ఛ్రుత్వా ప్రత్యాహాంశుమతో వచః,
ఆసమంజ కృతార్థస్త్వం సహాశ్వశ్శీఘ్రమేష్యసి. ౯

తస్య తద్వచనం శ్రుత్వా సర్వానేవ దిశాగజాన్,
యథాక్రమం యథాన్యాయం ప్రష్టుం సముపచక్రమే. ౧౦

తైశ్చ సర్వైర్దిశాపాలైర్వాక్యజ్ఞైర్వాక్యకోవిదైః,
పూజితస్సహయశ్చైవ గంతాసీత్యభిచోదితః. ౧౧

తేషాం తద్వచనం శ్రుత్వా జగామ లఘువిక్రమః,
భస్మరాశీ కృతా యత్ర పితరస్తస్య సాగరాః. ౧౨

స దుఃఖవశమాపన్నస్త్వసమంజసుతస్తదా,
చుక్రోశ పరమార్తస్తు వధాత్తేషాం సుదుఃఖితః. ౧౩

ఈప్రకారము మహాత్ముం డగు సగరచక్రవర్తి లెస్సఁగా నాజ్ఞాపించిన నంశుమంతుండు ధనువును ఖడ్గంబును ధరించి చులుకనగా నడుచుచు బోయెను.

పురుషశ్రేష్ఠుఁడ వైన రాముఁడా! ఆయంశుమంతుండు ఇట్లు సగరునిచేఁ బ్రేరేపింపఁబడి మహాత్ము లగు తనతండ్రులు భూమికిలోపలఁ ద్రవ్విన మార్గమును బట్టిపోయెను. ౬

మహాపరాక్రమశాలి యగు నంశుమంతుండు దైత్యులచేతను దానవులచేతను రాక్షసులచేతను బిశాచములచేతను బక్షులచేతను సర్పములచేతనుం బూజింపఁబడుచున్న దిగ్గజముం జూచెను. ౭

ఆయంశుమంతుఁడు ఆదిగ్గజమునకుఁ బ్రదక్షిణముజేసి "యారోగ్యమా" అని యడిగి "మాతండ్రు లెచ్చట నున్నారు? గుఱ్ఱపుదొంగ యెచ్చట నున్నాఁడు?" అని యడిగెను. ౮

దిగ్గజమును ఆయంశుమంతుఁడు చెప్పినమాట విని యంశుమంతునిం జూచి "అంశుమంతుఁడా! నీవు కృతార్థుఁడ వై గుఱ్ఱముంగూడి శీఘ్రముగాఁ బోఁగలవు" అని చెప్పెను. ౯

ఆదిగ్గజము చెప్పినమాట విని యంశుమంతుండు అట్లె దిగ్గజంబుల నన్నిటిని వరుసగాఁ జూచి యథావిధిగఁ బూజించి తన తండ్రులను గుఱ్ఱపుదొంగనుంగూర్చి యడిగెను. ౧౦

ఇతరులు చెప్పుమాటల యభిప్రాయ మెఱింగి యుక్తముగా మాటలాడం జాలిన యాదిగ్గజంబు లన్నియు నంశుమంతునిం బూజించి "నీవు గుఱ్ఱముం గూడియే పోఁగలవు" అని యాశీర్వదించి వీడ్కొనినవి. ౧౧

ఆదిగ్గజములు చెప్పినమాట విని యంశుమంతుఁడు శీఘ్రముగా నడిచి తనతండ్రు లైన సగరపుత్రులు బూడిదరాసులుగాఁ జేయఁబడి పడియున్న ప్రదేశమునకుఁ బోయెను. ౧౨

తండ్రు లైన సగరపుత్రు లదివఱ కెంతవెదకినప్పటికి నగపడకుండుటచే నింతకుమును పే యతిదుఃఖమునకు లోఁబడియున్న యసమంజసపుత్త్రుం డగు

యజ్ఞీయం చ హయం తత్ర చరంతమవిదూరతః,
దదర్శ పురుషవ్యాఘ్రో దుఃఖశోకసమన్వితః. ౧౪
స తేషాం రాజపుత్రాణాం కర్తుకామో జలక్రియామ్,
సలిలార్థీ మహాతేజా న చాపశ్యజ్జలాశయమ్. ౧౫
విసార్య నిపుణాం దృష్టిం తతోఽపశ్యత్ఖగాధిపమ్,
పితౄణాం మాతులం రామ సుపర్ణమనిలోపమమ్. ౧౬

స చైవమబ్రవీద్వాక్యం వైనతేయో మహాబలః. ౧౬½

మా శుచః పురుషవ్యాఘ్ర వధోఽయం లోకసమ్మతః. ౧౭

కపిలేనాప్రమేయేన దగ్ధా హీమే మహాబలాః,
సలిలం నార్హసి ప్రాజ్ఞ దాతుమేషాం హి లౌకికమ్. ౧౮

గంగా హిమవతో జ్యేష్ఠా దుహితా పురుషర్షభ,
తస్యాం కురు మహాబాహో పితౄణాం తు జలక్రియామ్. ౧౯

భస్మరాశీకృతానేతాన్ ప్లావయేల్లోకపావనీ,
తయా క్లిన్నమిదం భస్మ గంగయా లోకకాంతయా. ౨౦
షష్టిం పుత్రసహస్రాణి స్వర్గలోకం నయిష్యతి. ౨౦½

గచ్ఛ చాశ్వం మహాభాగ తం గృహ్య పురుషర్షభ,
యజ్ఞం పైతామహం వీర సంవర్తయితుమర్హసి. ౨౧½

నంశుమంతుఁడు తనతండ్రు లైన సగరపుత్రులు చచ్చి పడియుండుటం జూచి యినుమడిగా దుఃఖమునొంది మిక్కిలియు నార్తుఁ డై యేడ్చెను. ౧౩

పురుషశ్రేష్ఠుం డగు నంశుమంతుం డిట్లు దుఃఖమునొంది యేడ్చుచు నచ్చటనే సమీపమందుఁ దిరుగుచున్న యాగార్హం బగు గుఱ్ఱమునుం జూచెను.

ఆయంశుమంతుఁడు సగరపుత్రులకుఁ దర్పణము సేయఁగోరి జలము కావలసి యెంతవెదకినను అతనికి ఒక్కకొల నైన నగపడలేదు. ౧౪

రాముఁడా! ఆయంశుమంతుఁడు చాలదూరమువఱకు చక్కఁగాఁ జూచి కొలనుంగానక యటుపిమ్మట వేగంబున వాయుదేవునకు సరివచ్చువాఁ డై తనతండ్రులకు మేనమామ యైన పక్షిరాజగు గరుత్మంతునిం జూచెను. ౧౬

మహాబలుండును వినతాపుత్రుండు నగు నాగరుత్మంతుఁడును అంశుమంతునిం జూచి యి ట్లని చెప్పెను. ౧౬½

పురుషశ్రేష్ఠుండ వగు నంశుమంతుఁడా! వీరల చావు లోకంబున కన్నింటికి సమ్మతం బైనది కావున నీవు దుఃఖింపవలదు. ౧౭

మహాబలవంతు లగు నీసగరపుత్రులు కొలతకురాని ప్రభావంబుగల కపిలమహాముని చే దహింపఁబడినారు. నీవా సర్వధర్మంబుల నెఱిఁగినవాఁడవు. వీరికి లౌకికజలముచేఁ దర్పణము సేయందగదు. ౧౮

పురుషశ్రేష్ఠుండవు మహాబాహుండవు నగు నంశుమంతుఁడా! హిమవంతుని పెద్దకూఁతురు గంగ యని యొకనది యున్నది; నీవు తండ్రులకు జలతర్పణమును దప్పక యానదియందే చేయవలయును. ౧౯

లోకపావనం బగు గంగానది బూడిదరాసులుగాఁ జేయఁబడియున్న వీరలం దడుపునేని లోకంబులకంతయుఁ బ్రియమైన గంగానది చేతఁ దడుపఁబడిన యాబూడిద సగరునికొడుకుల నఱువదివేవురను స్వర్గలోకంబు నొందించును. ౨౦, ౨౦½

పురుషశ్రేష్ఠుఁడ వగు నంశుమంతుఁడా! నీవు మహాభాగ్యశాలివి (కనుకనే నీకు గుఱ్ఱమైనను దొరకినది); ఈగుఱ్ఱమును దీసికొని సగరునియొద్దకుఁ

సుపర్ణవచనం శ్రుత్వా సోఽంశుమానతివీర్యవాన్,
త్వరితం హయమాదాయ పునరాయాన్మహాయశాః. ౨౨॥

తతో రాజానమాసాద్య దీక్షితం రఘునందనః,
న్యవేదయద్యథావృత్తం సుపర్ణవచనం తథా. ౨౩॥

తచ్ఛ్రుత్వా ఘోరసంకాశం వాక్యమంశుమతో నృపః,
యజ్ఞం నిర్వర్తయామాస యథాకల్పం యథావిధి. ౨౪॥
స్వపురం చాగమచ్ఛ్రీమానిష్టయజ్ఞో మహీపతిః,
గంగాయాశ్చాగమే రాజా నిశ్చయం నాధ్యగచ్ఛత. ౨౫॥

అకృత్వా నిశ్చయం రాజా కాలేన మహతా మహాన్,
త్రింశద్వర్షసహస్రాణి రాజ్యం కృత్వా దివం గతః. ౨౬॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకచత్వారింశస్సర్గః.

ద్విచత్వారింశస్సర్గః

కాలధర్మం గతే రామ సగరే ప్రకృతీజనాః,
రాజానం రోచయామాసురంశుమంతం సుధార్మికమ్. ౧
స రాజా సుమహానాసీదంశుమాన్ రఘునందన,
తస్య పుత్రో మహానాసీద్దిలీప ఇతి విశ్రుతః. ౨

బొమ్ము; నీవు వీరుఁడవు (కావున నశ్వమేధయాగమును నిర్వహింపవలయును.) సగరుఁడు సేయు యాగమును బూర్తినొందింపు మని గరుత్మంతుఁ డంశుమంతునకుఁ జెప్పెను. ౨౧॥

గరుత్మంతుఁడు చెప్పినమాట విని యతిపరాక్రమశాలియును మిక్కిలి కీర్తిగలవాఁడు నగు నాయంశుమంతుఁడు శీఘ్రముగా గుఱ్ఱమును తీసికొని మఱల సగరునియొద్దకు వచ్చెను. ౨౨॥

రాముఁడా! అంత నాయంశుమంతుఁడు దీక్షవహించి యున్న సగరునియొద్దకుఁ బోయి తండ్రులవృత్తాంతమును గరుత్మంతుఁడు చెప్పిన మాటను జెప్పెను. ౨౩॥

సగరచక్రవర్తి భయంకర మైన యంశుమంతునిమాట విని యాగమును యథాక్రమముగా యథాశాస్త్రముగాఁ బూర్తిచేసెను. ౨౪॥

శ్రీమంతుం డగు సగరచక్రవర్తి యాగము ముగిసినవెనుకఁ దనపట్టణముఁ జేరెను; అతనికి గంగానదిం దెచ్చుట కుపాయం బెంత విచారించినను దెలియ నేలేదు. ౨౫॥

పూజ్యుండగు సగరచక్రవర్తి గంగానదిం దెచ్చుటయం దేయుపాయమును జేయకయె ముప్పదివేలేండ్లు రాజ్యంబుచేసి దీర్ఘకాలంబునకు దేవలోకము నొందెను. ౨౬॥

ఇది నలుఁవదొకటవ సర్గము.

నలువదిరెండవ సర్గము

రాముఁడా! సగరచక్రవర్తి మరణము నొందఁగానే మంత్రులు మిక్కిలియు ధార్మికుఁ డగు నంశుమంతుని రాజుగాఁ గోరిరి. ౧

రాముఁడా! ఆయంశుమంతుఁడు మిగులఁ బూజ్యుఁ డైన రాజుగా నుండెను; అతనికి దిలీపుఁ డను నొక కొనియాడందగిన కొడు కుండెను. ౨

తస్మిన్ రాజ్యం సమావేశ్య దిలీపే రఘునందన,
హిమవచ్ఛిఖరే పుణ్యే తపస్తేపే సుదారుణమ్. ౩

ద్వాత్రింశచ్చ సహస్రాణి వర్షాణి సుమహాయశాః,
తపోవనం గతో రామ స్వర్గం లేభే తపోధనః. ౪

దిలీపస్తు మహాతేజాశ్శ్రుత్వా పైతామహం వధమ్,
దుఃఖోపహతయా బుద్ధ్యా నిశ్చయం నాధ్యగచ్ఛత. ౫

కథం గంగావతరణం కథం తేషాం జలక్రియా,
తారయేయం కథం చైనానితి చింతాపరోఽభవత్. ౬

తస్య చింతయతో నిత్యం ధర్మేణ విదితాత్మనః,
పుత్రో భగీరథో నామ జజ్ఞే పరమధార్మికః. ౭

దిలీపస్తు మహాతేజా యజ్ఞైర్బహుభిరిష్టవాన్,
త్రింశద్వర్షసహస్రాణి రాజా రాజ్యమకారయత్. ౮
అగత్వా నిశ్చయం రాజా తేషాముద్ధరణం ప్రతి,
వ్యాధినా నరశార్దూల కాలధర్మముపేయివాన్. ౯
ఇంద్రలోకం గతో రాజా స్వార్జితేనైవ కర్మణా,
రాజ్యే భగీరథం పుత్రమభిషిచ్య నరర్షభః. ౧౦
భగీరథస్తు రాజర్షిర్ధార్మికో రఘునందన,
అనపత్యో మహాతేజాః ప్రజాకామస్స చాప్రజః. ౧౧

రాముఁడా! ఆయంశుమంతుఁడు తనకొడుకైన దిలీపునకు రాజ్యము నప్పగించి పవిత్రంబగు హిమవత్పర్వతము శిఖరముఁజేరి గంగానది దెచ్చుటకై గొప్పతపము చేసెను. ౩

మిగులఁ గీర్తిశాలి యగు నాయంశుమంతుండు రాజ్యభోగంబులందాసక్తివిడిచి తపస్సే ధనముగా నెంచి ముప్పదిరెండువేలేండ్లు తపము చేసి పిదప స్వర్గము నొందెను. ౪

అధికమైన పరాక్రమముగల దిలీపుఁడును, తాతల చావును విని "మా తండ్రి యతిదుష్కరం బగు తపస్సుచేసినప్పటికిని గంగానది లభింపఁదయ్యె; మఱియేయుపాయంబున నొందవచ్చును" అని దుఃఖాతిశయంబున బుద్ధి కొట్టువడియున్నందున గంగానదిం దెచ్చుటకుం దగు నుపాయంబు దెలియఁడయ్యె.

ఆదిలీపుఁడు "ఎట్లు గంగానదిం దెత్తును? ఎట్లు తాతలకు జలతర్పణము సేయుదును? వీరల నెట్లు తరింపఁజేయుదును" అని యెల్లప్పుడుఁ జింతించుచునే యుండెను. ౬

పరమాత్మ స్వరూపమెఱింగినవాఁడై యీప్రకార మెల్లప్పుడు ధర్మబుద్ధిచే నాలోచించుచున్న యాదిలీపునకు భగీరథుం డను పరమధార్మికుఁడైన కొడుకు పుట్టెను. ౭

మిక్కిలియుఁ బరాక్రమము గల దిలీపమహారాజును అనేకయాగములుజేసి దేవతల నారాధించెను; ముప్పదివేలేండ్లు దొరతనము చేసెను. ౮

పురుషశ్రేష్ఠుఁడ వైన రాముఁడా! దిలీపమహారాజు తన తాతల నుద్ధరింప నుపాయంబు దెలియకయే రోగముచే మరణము నొందెను. ౯

పురుషశ్రేష్ఠుఁ డగు దిలీపుఁడు రాజ్యమందుఁ దనకొడుకగు భగీరథు నియమించి తాను సంపాదించిన పుణ్యంబుచే స్వర్గము నొందెను. ౧౦

రాముఁడా! ధార్మికుఁడును మిక్కిలియుఁ బరాక్రమశాలియు రాజర్షియునగు భగీరథుండు సంతానములేనివాఁడు కావునసంతానముగోరుచుండెను. ఆభగీరథుఁడు తనకు సంతానములేనందున రాజ్యభారమును మంత్రులయం

మంత్రిష్వాధాయ తద్రాజ్యం గంగావతరణే రతః. ౧౧½
స తపో దీర్ఘ మాతిష్ఠద్గోకర్ణే రఘునందన,
ఊర్ధ్వబాహుః పంచతపా మాసాహారో జితేంద్రియః. ౧౨½

తస్య వర్షసహస్రాణి ఘోరే తపసి తిష్ఠతః. ౧౩
అతీతాని మహాబాహో తస్య రాజ్ఞో మహాత్మనః,
సుప్రీతో భగవాన్ బ్రహ్మా ప్రజానాం పతిరీశ్వరః. ౧౪
తతస్సురగణైస్సార్ధముపాగమ్య పితామహః,
భగీరథం మహాత్మానం తప్యమానమథాబ్రవీత్. ౧౫
భగీరథ మహాభాగ ప్రీతస్తేఽహం జనేశ్వర,
తపసా చ సుతప్తేన వరం వరయ సువ్రత. ౧౬
తమువాచ మహాతేజాస్సర్వలోకపితామహమ్,
భగీరథో మహాభాగః కృతాంజలిరుపస్థితః. ౧౭

యది మే భగవన్ ప్రీతో యద్యస్తి తపసః ఫలమ్,
సగరస్యాత్మజాస్సర్వే మత్తస్సలిలమాప్నుయుః. ౧౮

గంగాయాస్సలిలక్లిన్నే భస్మన్యేషాం మహాత్మనామ్,
స్వర్గం గచ్ఛేయురత్యంతం సర్వే మే ప్రపితామహాః. ౧౯
దేయా చ సంతతిర్దేవ నావసీదేత్కులం చ నః,
ఇక్ష్వాకూణాం కులే దేవ ఏష మేఽస్తు వరః పరః. ౨౦

ఉక్తవాక్యం తు రాజానం సర్వలోకపితామహః,
ప్రత్యువాచ శుభాం వాణీం మధురాం మధురాక్షరామ్. ౨౧

దుంచి గంగను భూమికిఁ దెచ్చుటయందాసక్తుఁడై యుండెను. ౧౧,౧౨

రాముఁడా! ఆభగీరథుఁడు గోకర్ణక్షేత్రముఁజేరి చేతులు పైకెత్తి పంచాగ్నులనడుమనుండి మాసమున కొక్కమాటు భుజించుచు జితేంద్రియుండై దీర్ఘకాలము తపస్సుచేసెను. ౧౨

మహాబాహుండగు రాముఁడా! ఆభగీరథుఁడు భయంకరమగు తపస్సు సేయుచుండఁగాఁ బెక్కువేలేండ్లు గడచినవి; అంత మహాత్ముండగు నాభగీరథుని విషయమై ప్రజల కధిపతియును లోకనాయకుండును భగవంతుండు నైన బ్రహ్మదేవుండు సంతోషము నొందెను. ౧౩, ౧౪

అంత బ్రహ్మదేవుండు దేవతలతోఁ గూడ వచ్చి తపస్సుచేయుచున్న మహాత్ముండగు భగీరథుం జూచి యిట్లని చెప్పెను. ౧౫

మహాభాగుండవగు భగీరథమహారాజా! నీవు చేసిన గొప్పతపంబునకు నేను సంతసించితి; నీకేమి కావలయు? కోరుమని బ్రహ్మదేవుఁడు చెప్పెను.

అధికమైన పరాక్రమముగలవాఁడును మహాభాగ్యశాలియు నగు భగీరథుఁడు చేతులుమొగిడ్చి యెదుట నిలుచుండి సమస్తలోకంబులకుఁ బితామహుండైన బ్రహ్మదేవునితో నిట్లని చెప్పెను. ౧౭

భగవంతుఁడవైన బ్రహ్మదేవుఁడా! నీవు సంతసించితివేని నేను జేసిన తపస్సు సఫలం బగునేని నేను సగరుని కొడుకుల కందఱకు జలతర్పణము సేయంజాలుదును. ౧౮

మహాత్ములగు నీసగరపుత్త్రుల దేహభస్మము గంగానదీజలమునం దడుపఁబడెనేని నాముత్తాతలైన సగరపుత్త్రులందఱు అక్షయమైనస్వర్గము నొందుదురు.

బ్రహ్మదేవుఁడా! ఇక్ష్వాకువంశంబునందె సంతానంబు కలుగవలెను. దానంజేసి మావంశము శాశ్వతముగా నుండును; ఇది నారెండవకోరిక యని భగీరథుఁడు బ్రహ్మదేవునితోఁ జెప్పెను. ౨౦

సమస్తలోకంబులకును బితామహుండగు బ్రహ్మదేవుండును ఇట్లు వరములు గోరిన భగీరథుం జూచి మంగళకరమై మనోహరంబైన యర్థంబును మనోహరములైన శబ్దములును గల్గియుండు నొకమాటను జెప్పెను. ౨౧.

మనోరథో మహానేష భగీరథ మహారథ,
ఏవం భవతు భద్రం తే ఇక్ష్వాకుకులవర్ధన. ౨౨

ఇయం హైమవతీ గంగా జ్యేష్ఠా హిమవతస్సుతా,
తాం వై ధారయితుం శక్తో హర స్తత్ర నియుజ్యతామ్. ౨౩
గంగాయాః పతనం రాజన్ పృథివీ న సహిష్యతి,
తాం వై ధారయితుం వీర నాన్యం పశ్యామి శూలినః. ౨౪

తమేవముక్త్వా రాజానం గంగాం చాభాష్య లోకకృత్,
జగామ త్రిదివం దేవస్సహ దేవై ర్మరుద్గణైః. ౨౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్విచత్వారింశస్సర్గః.

త్రిచత్వారింశస్సర్గః

దేవదేవే గతే తస్మిన్ సోఽంగుష్ఠాగ్రనిపీడితామ్,
కృత్వా వసుమతీం రామ సంవత్సరముపాసత. ౧

అథ సంవత్సరే పూర్ణే సర్వలోకనమస్కృతః,
ఉమాపతిః పశుపతీ రాజానమిదమబ్రవీత్. ౨
ప్రీత స్తేఽహం నరశ్రేష్ఠ కరిష్యామి తవ ప్రియమ్,
శిరసా ధారయిష్యామి శైలరాజసుతామహమ్. ౩
తతో హైమవతీ జ్యేష్ఠా సర్వలోకనమస్కృతా,
తదా సాతిమహద్రూపం కృత్వా వేగం చ దుస్సహామ్. ౪
ఆకాశాదపతద్రామ శివే శివశిరస్యుత. ౪౫

మహారథుండ వగు భగీరథుఁడా! నీవడిగిన మొదటివరము దుర్లభమైనది? అయినను నీకోర్కి యీడేఱును; నీ విక్ష్వాకువంశమును వృద్ధిఁబొందింపఁ గల వాఁడవు! నీకు మంగళమగుఁగాక. ౨౨

ఈగంగానది హిమవంతునకుఁ బుట్టినది; ఇది యతని పెద్దకూఁతురు; అట్టి దీనింగూడ ధరించుటకుం జాలిన శివుని నాకార్యమునకై ప్రార్థింపుము. ౨౩

భగీరథుఁడా! నీవు భూపతివి (కావున భూమిమేలును నీవు చూడవలయును) గంగానది యాకాశమునుండి పడినట్టైన నాపాటును భూమి సహింపలేదు; నీవు పరాక్రమశాలివి (అయినను) శివునికన్న నితరుఁ డెవ్వండును ఆగంగానదిని ధరింపలేఁ డని బ్రహ్మదేవుఁడు భగీరథునకుఁ జెప్పెను. ౨౪

లోకకర్తయైన బ్రహ్మదేవుఁడు భగీరథునితో నిట్లు చెప్పి గంగం జూచి "నీవు భగీరథుండు కోరినప్పుడతనివెంటం బొ"మ్మని వచించి దేవతలను వాయుసమూహంబులనుంగూడి స్వర్గమునకుఁ బోయెను. ౨౫

ఇది నలువదిరెండవ సర్గము.

నలువదిమూఁడవ సర్గము

దేవదేవుం డగు నాబ్రహ్మదేవుండు పోఁగానే ఆభగీరథుండు భూమియందు బొటనవ్రేలానించి నిలిచి సంవత్సరకాలము శివునింగూర్చి తపస్సు చేసెను. ౧

సంవత్సరము నిండఁగానే సమస్తలోకంబులచే నమస్కృతుండును పార్వతికిఁ బెనిమిటియు నగు శివుండు భగీరథునిం జూచి యిట్లని చెప్పెను. ౨

పురుషశ్రేష్ఠుఁడ వగు భగీరథుఁడా! నీకుఁ బ్రీతుండనైతి; నీయభీష్టంబు నెఱవేర్చెదను; పర్వతరాజైన హిమవంతునికొమార్తె యగు గంగను శిరస్సున ధరించెద నని శివుఁడు చెప్పెను. ౩

అంత సర్వలోకనమస్కృత యగు నాహిమవంతుని పెద్దకూఁతురైన గంగానది గొప్పయాకారమువహించి సహింపఁగూడని వేగంబుపూని ఆకాశమునుండి మంగళకరం బగు శివునిశిరస్సుపైఁ బడెను. ౪, ౫

అచింతయచ్చ సా దేవీ గంగా పరమదుర్ధరా,
విశామ్యహం హి పాతాళం స్రోతసా గృహ్య శంకరమ్. ౫½
తస్యావలేపనం జ్ఞాత్వా క్రుద్ధస్తు భగవాన్ హరః,
తిరోభావయితుం బుద్ధిం చక్రే త్రిణయనస్తదా. ౬½
సా తస్మిన్ పతితా పుణ్యా పుణ్యే రుద్రస్య మూర్ధని,
హిమవత్ప్రతిమే రామ జటామండలగహ్వరే. ౭½
సా కథంచిన్మహీం గంతుం నాశక్నోద్యత్నమాస్థితా,
నైవ నిర్గమనం లేభే జటామండలమోహితా. ౮½

తత్రైవాబంభ్రమద్దేవీ సంవత్సరగణాన్ బహూన్,
తామపశ్యన్ పునస్తత్ర తపః పరమమాస్థితః. ౯½

అనేన తోషితశ్చాభూదత్యర్థం రఘునందన,
విససర్జ తతో గంగాం హరో బిందుసరః ప్రతి. ౧౦½

తస్యాం విసృజ్యమానాయాం సప్తస్రోతాంసి జజ్ఞిరే. ౧౧
హ్లాదినీ పావనీ చైవ నళినీ చ తథాఽపరా,
తిస్రః ప్రాచీం దిశం జగ్ముర్గంగాశ్శివజలాశ్శుభాః. ౧౨
సుచక్షుశ్చైవ సీతా చ సింధుశ్చైవ మహానదీ,
తిస్రస్త్వేతా దిశం జగ్ముః ప్రతీచీంతు శుభోదకాః. ౧౩
సప్తమీ చాన్వగాత్తాసాం భగీరథమథో నృపమ్. ౧౩½
భగీరథోఽపి రాజర్షిర్దివ్యం స్యందనమాస్థితః,
ప్రాయాదగ్రే మహాతేజా గంగా తం చాప్యనువ్రజత్. ౧౪½
గగనాచ్ఛంకరశిరస్తతో ధరణిమాశ్రితా,

ఎంతమాత్రము ధరింపనలవిగాని యాగంగాదేవియును "ఈశివుని ప్రవాహంబునం దీసికొని పాతాళంబు చొచ్చెదను" అని యాలోచించెను.

త్రినేత్రుండును భగవంతుండునగు శివుండు ఆగంగానది గర్వం బెఱింగి, కోపించి యాగంగ మఱుఁగుపడునట్లు సేయందలంచెను. ౬½

రాముఁడా! పవిత్ర యగు నాగంగానది జటాసమూహమే గుహగా గల్గి హిమవద్గిరియుం బోలియున్న పవిత్రం బగు శివుని శిరస్సునం బడెను. ౭½

ఆగంగానది ఎన్ని ప్రయత్నములు చేసినను భూమి చేరలేకపోయెను. శివుని జటామండలమందుఁ జిక్కుపడియున్నందున బయలువెడలుటయును గాకపోయెను. ౮½

గంగానది యిట్లు శివుని జటామండలమందే పెక్కుసంవత్సరములు తిరుగువడుచుండెను; అంత భగీరథుండు గంగానదిం గానక మఱల నచ్చటఁ బరమం బగు తపస్సు జేసెను. ౯½

రాముఁడా! భగీరథుఁడు తపస్సుచే శివుని మిక్కిలియుం సంతోషపఱచెను; అంత శివుండు బిందుసరస్సను బ్రహ్మనిర్మితం బగు నొకసరస్సునందు గంగను విడిచెను. ౧౦

ఆగంగను విడువఁగానే ఏడు ప్రవాహములు గల్గినవి. ౧౧

హ్లాదినియుఁ బావనియు నళినియునను నీమూఁడుగంగలు మంగళకరం బగు జలము గలిగి మంగళకరములై తూర్పుదిక్కునఁ బ్రవహించినవి. ౧౨

సుచక్షువు సీత మహానదియగు సింధువు మంగళకరములయిన యుదకము గల యీమూఁడుగంగలును బశ్చిమదిక్కునఁ బ్రవహించినవి. ౧౩

అంత వానిలో నేడవగంగ భగీరథ మహారాజును వెంబడించెను. ౧౩½

మహాతేజుండును రాజర్షియునగు భగీరథుండు దివ్యం బగు రథం బెక్కి ముందు నడిచిపోయెను; గంగ యతనివెనుకం దగిలిపోయెను. ౧౪½

గంగానది యాకాశమునుండి శివునిశిరస్సుపైఁబడినది. అందుండి భూమి

MEMORIAL V.R. D.P.R.I. Acc. No.

వ్యసర్పత జలం తత్ర తీవ్రశబ్దపురస్కృతమ్. ౧౫॥

మత్స్యకచ్ఛపసంఘైశ్చ శింశుమారగణై స్తదా,
పతద్భిః పతితైశ్చాన్యై ర్వ్యరోచత వసుంధరా. ౧౬॥

తతో దేవర్షిగంధర్వా యక్షాస్సిద్ధగణా స్తదా,
వ్యలోకయంత తే తత్ర గగనాద్గాం గతాం తథా. ౧౭॥
విమానైర్నగరాకారై ర్హయై ర్గజవరై స్తదా,
పారిప్లవగతైశ్చాపి దేవతా స్తత్ర విష్ఠితాః. ౧౮॥
తదద్భుతతమం లోకే గంగాపతనముత్తమమ్,
దిదృక్షవో దేవగణాస్సమీయురమితౌజసః. ౧౯॥
సంపతద్భిస్సురగణై స్తేషాం చాభరణౌజసా,
శతాదిత్యమివాభాతి గగనం గతతోయదమ్. ౨౦॥

శింశుమారోరగగణైర్మీనైరపి చ చంచలైః,
విద్యుద్భిరివ విక్షిప్త మాకాశ మభవ త్తదా. ౨౧॥
పాండరైస్సలిలోత్పీడైః కీర్యమాణైస్సహస్రధా,
శారదాభ్రైరివాకీర్ణం గగనం హంససంప్లవైః. ౨౨॥

క్వచిద్ద్రుతతరం యాతి కుటిలం క్వచిదాయతమ్,
వినతం క్వచిదుద్ధూతం క్వచిద్యాతి శనైశ్శనైః. ౨౩॥

సలిలేనైవ సలిలం క్వచిదభ్యాహతం పునః,
ముహురూర్ధ్వముఖం గత్వా పపాత వసుధాతలమ్. ౨౪॥

పైఁబడెను; అట్లు పైనుండి క్రిందఁబడుటచే జలము నధికముగా ధ్వనిగలిగి ప్రవహించినది. ౧౫॥

అప్పుడు గుంపులుగుంపులుగాఁ బడుచున్న మత్స్యములు తాఁబేళ్లు మొసళ్లు వీనిచేతను మరియు నట్లు పడినట్టి యితర జంతువుల చేతను భూమి ప్రకాశించినది. ౧౬॥

అంత నప్పు డాకాశమందు దేవతలును ఋషులును యక్షులును సిద్ధులును అట్లాకాశమునుండి భూమింబడిన గంగానదిం జూచిరి. ౧౭॥

అప్పు డచ్చట దేవతలు సంభ్రాంతము లై యున్న పట్టణములంబోలె విశాలము లగు విమానములను గుఱ్ఱములను మంచి యేనుఁగులను నెక్కియుండిరి.

అమితం బగు తేజస్సుగల దేవతలు లోకంబునందంతయు నాశ్చర్యకరంబును శ్రేష్ఠంబు నగు నాగంగావతరణమును చూడఁగోరి యచ్చట చేరిరి. ౧౯॥

మేఘములులేక నిర్మలముగా నుండు నాకాశము గంగావతరణము చూడవచ్చిన దేవతల శరీరకాంతులచేతను వారి యాభరణకాంతులచేతను నూర్గురు సూర్యులు గలిగియున్నట్లు ప్రకాశించినది. ౨౦॥

అప్పు డాకాశము చంచలము లగు మొసళ్లును సర్పములును మత్స్యములునుం గల్గి మెఱపులు గల్గినదివలెఁ బ్రకాశించినది. ౨౧॥

ఆకాశము వేగవశమున వేయివిధములుగఁ బ్రసరింపుచుండు తెల్లని నురుఁగులును హంసపక్షుల గుంపులునుంగల్గి శరత్కాలమునందలి తెల్లని మేఘములతోఁ గూడియుండునట్లొప్పెను. ౨౨॥

గంగానది పల్లపునేలలలో మిక్కిలియు వడిగను మిట్టపల్లములలో వంకరగను చదరపునేలలో దీర్ఘముగను పల్లములో లోనికివంగినట్లును పెద్దతాయి మొదలగువాని తాఁకుడుగల్గినపు డూర్ధ్వముఖముగను ఉన్నతభూములలో మెల్లమెల్లగను బాఱినది. ౨౩॥

ఒక్కచోఁ బలుమాఱులు జలము గాలిచేఁ బైకెగురు తరంగములచేఁ గొట్టఁబడి యూర్ధ్వముఖముగా వెళ్లి మఱల నేలపైఁబడినది. ౨౪॥

తచ్ఛంకరశిరోభ్రష్టం భ్రష్టం భూమితలే పునః,
వ్యరోచత తదా తోయం నిర్మలం గతకల్మషమ్. ౨౫½

తత్ర దేవర్షిగంధర్వా వసుధాతలవాసినః,
భవాంగపతితం తోయం పవిత్రమితి పస్పృశుః. ౨౬½

శాపాత్ప్రపతితా యేచ గగనాద్వసుధాతలమ్,
కృత్వా తత్రాభిషేకం తే బభూవుర్గతకల్మషాః. ౨౭½

ధూతపాపాః పునస్తేన తోయేనాథ సుభాస్వతా,
పునరాకాశమావిశ్య స్వాన్ లోకాన్ ప్రతిపేదిరే. ౨౮½
ముముదే ముదితో లోకస్తేన తోయేన భాస్వతా,
కృతాభిషేకో గంగాయాం బభూవ విగతక్లమః. ౨౯½

భగీరథోఽపి రాజర్షిర్దివ్యం స్యందనమాస్థితః,
ప్రాయాదగ్రే మహాతేజా గంగా తం పృష్ఠతోఽన్వగాత్. ౩౦½
దేవాస్సర్షిగణాస్సర్వే దైత్యదానవరాక్షసాః. ౩౧
గంధర్వయక్షప్రవరాస్సకిన్నరమహోరగాః,
సర్వాశ్చాప్సరసో రామ భగీరథరథానుగామ్. ౩౨
గంగామన్వగమన్ ప్రీతాస్సర్వే జలచరాశ్చ యే. ౩౨½
యతో భగీరథో రాజా తతో గంగా యశస్వినీ,
జగామ సరితాం శ్రేష్ఠా సర్వపాపప్రణాశినీ. ౩౩½
తతో హి యజమానస్య జహ్నోరద్భుతకర్మణః,
గంగా సంప్లావయామాస యజ్ఞవాటం మహాత్మనః. ౩౪½

శివునిశిరస్సునంబడి యూపై భూమిపైఁబడిన యాగంగానదిజలము అప్పుడు నిర్మలమై స్నానము సేయువారి పాపములఁ బోఁగొట్టునదిగాఁ బ్రకాశించెను. ౨౫

ఆకాశమందుండు దేవతలును ఋషులును గంధర్వులును భూమియందు వాసముచేయుచుండు జనులును "ఈశ్వరదేహమునుండి పతితమైన జలము పావన" మని స్పృశించిరి (శేక స్నానముచేసిరి.) ౨౬

ఎవరు శాపంబునంజేసి స్వస్థానం బగు నాకాశంబునుండి భూమిపైఁ బడిరో వా రాగంగానదిజలమునందు స్నానముచేసి పాపముచే విడువంబడి శుద్ధు లైరి. ౨౭

వారలు ఆగంగాజలంబు మహిమంజేసి పాపవిముక్తు లై యాకాశ మార్గంబునఁ దమ తమ లోకంబుల నొందిరి. ౨౮

ప్రకాశమానం బగు నాగంగాజలము చూచి జనము మాటిమాటికి సంతసించినది; మఱియు నాగంగయందు స్నానముచేసి బడలికవీడి సుఖము నొందినది. ౨౯

మహాపరాక్రమశాలి యగు రాజర్షియైన భగీరథుఁడు దివ్యమైన రథం బెక్కి ముందటఁ బోవుచుండెను; గంగానదియు దానివెనుకనుండి వెంబడించెను.

రాముఁడా! దేవతలు ఋషులు దైత్యులు దానవులు రాక్షసులు గంధర్వులు యక్షులు కిన్నరులు నురగములు నప్సరసలు నందఱును సంతోషంబు నొంది భగీరథుని రథమును వెంబడించుచున్న గంగానదిని వెంబడించిరి. అట్లు జలచరజంతువులన్నియును వెంబడించినవి. ౩౧, ౩౨

భగీరథమహారాజు యెచ్చటికి వెళ్లెనో మంచికీర్తిగలిగి నదులలో మేటియై సమస్తపాపములం బోఁగొట్టునదియై యున్న గంగానదియు నాదారినే వెళ్లెను.

అంత గంగానది యాశ్చర్యకరము లగు కార్యములు సేయు మహాత్ముం డగు జహ్నుమహాముని యాగము సేయుచుండఁగా నతని యాగశాలయంతయు నీళ్లతో ముంచెను. ౩౪

తస్యావలేపనం జ్ఞాత్వా క్రుద్ధో యజ్వా తు రాఘవ,
అపిబచ్చ జలం సర్వం గంగాయాః పరమాద్భుతమ్. ౩౫½
తతో దేవాస్సగంధర్వా ఋషయశ్చ సువిస్మితాః. ౩౬
పూజయంతి మహాత్మానం జహ్నుం పురుషసత్తమమ్,
గంగాం చాపి నయంతి స్మ దుహితృత్వే మహాత్మనః. ౩౭
తతస్తుష్టో మహాతేజాశ్శ్రోత్రాభ్యామసృజత్ప్రునః,
తస్మాజ్జహ్నుసుతా గంగా ప్రోచ్యతే జాహ్నవీతి చ. ౩౮

జగామ చ పునర్గంగా భగీరథరథానుగా,
సాగరం చాపి సంప్రాప్తా సా సరిత్ప్రవరా తదా. ౩౯
రసాతలముపాగచ్ఛత్సిద్ధ్యర్థం తస్య కర్మణః. ౩౯½
భగీరథోఽపి రాజర్షిర్గంగామాదాయ యత్నతః,
పితామహాన్ భస్మకృతానపశ్యద్దీనచేతనః. ౪౦½
అథ తద్భస్మనాం రాశిం గంగాసలిలముత్తమమ్,
ప్లావయద్ధూతపాప్మానస్స్వర్గం ప్రాప్తా రఘూత్తమ. ౪౧½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రిచత్వారింశస్సర్గః.

చతుశ్చత్వారింశస్సర్గః

స గత్వా సాగరం రాజా గంగయాఽనుగతస్తదా,
ప్రవివేశ తలం భూమేర్యత్ర తే భస్మసాత్కృతాః. ౧

భస్మన్యథాఽప్లుతే రామ గంగాయాస్సలిలేన వై,
సర్వలోకప్రభుర్బ్రహ్మా రాజానమిదమబ్రవీత్. ౨

రాముఁడా! యాగము సేయుచున్న జహ్నువు ఆగంగానది గర్వం బెఱింగి
కోపించి అత్యాశ్చర్యకరంబుగ గంగానది జలంబంతయుఁ ద్రావెను. ౩౪½

అంత దేవతలును గంధర్వులును ఋషులును మిక్కిలి యాశ్చర్యము
నొంది మహాత్ముండును ఋషిశ్రేష్ఠుండు నగు జహ్నునిం బూజించి గంగానది
నతనికిఁ గొమార్తెనుగా నియమించిరి. ౩౬, ౩౭

మహాప్రభావుం డగు జహ్నువు తనకు గంగ కొమార్తెయగుటకు సంత
సించి గంగను మరల చెవులనుండి బైటికి విడిచెను. అందువలన గంగానది
జాహ్నవి యనియును బిలువంబడుచున్నది. ౩౮

గంగానదియును మఱల భగీరథుని రథమును వెంబడించుచు వెళ్లినది;
అప్పుడు నదులలో మేటియైన యాగంగానది సముద్రము నొంది యట్లు భగీ
రథుని కార్యము సిద్ధించుటకై పాతాళమునకుఁ బోయెను. ౩౯, ౩౯½

రాజర్షి యగు భగీరథుఁడును మహాయత్నంబున గంగం దీసికొని
దుఃఖంబున బూడిదెగాఁ జేయఁబడియున్న తాతలం జూచెను. ౪౦½

రాముఁడా! అంత శ్రేష్ఠమయిన యాగంగానదిజలము బూడిదరాశిని
నీళ్లతో ముంచెను; అంత నాసగరపుత్రులు నిష్పాపులై స్వర్గమునొందిరి. ౪౧½

ఇది నలువదిమూఁడవ సర్గము.

నలువదినాలవ సర్గము

అప్పు డాభగీరథుఁడు గంగను వెంటఁబెట్టుకొని సాగరంబునకుఁ బోయి
యట్లు భూమినుండి సగరునికొడుకులు బూడిదగాఁ జేయఁబడియున్న పాతా
ళముఁ బ్రవేశించెను. ౧

రాముఁడా! అంత గంగాజలంబు సగరునికొడుకుల దేహభస్మముపైఁ
బ్రవహింపఁగానే సమస్తలోకనాయకుం డగు బ్రహ్మదేవుఁడు భగీరథునిం జూచి
యిట్లని చెప్పెను. ౨

తారితా నరశార్దూల దివం యాతాశ్చ దేవవత్,
షష్టిః పుత్రసహస్రాణి సగరస్య మహాత్మనః. ౩
సాగరస్య జలం లోకే యావత్స్థాస్యతి పార్థివ,
సగరస్యాత్మజాస్తావత్స్వర్గే స్థాస్యంతి దేవవత్. ౪
ఇయం చ దుహితా జ్యేష్ఠా తవ గంగా భవిష్యతి,
త్వత్కృతేన చ నామ్నాఽథ లోకే స్థాస్యతి విశ్రుతా. ౫
గంగా త్రిపథగా రాజన్ దివ్యా భాగీరథీతి చ,
త్రీన్ పథో భావయంతీతి తతస్త్రిపథగా స్మృతా. ౬

పితామహానాం సర్వేషాం త్వమత్ర మనుజాధిప,
కురుష్వ సలిలం రాజన్ ప్రతిజ్ఞామపవర్జయ. ౭
పూర్వకేణ హి తే రాజంస్తేనాతియశసా తదా,
ధర్మిణాం ప్రవరేణాపి నైష ప్రాప్తో మనోరథః. ౮
తథైవాంశుమతా తాత లోకేఽప్రతిమతేజసా,
గంగాం ప్రార్థయతాఽనేతుం ప్రతిజ్ఞా నాపవర్జితా. ౯

రాజర్షిణా గుణవతా మహర్షిసమతేజసా,
మత్తుల్యతపసా చైవ క్షత్రధర్మస్థితేన చ. ౧౦
దిలీపేన మహాభాగ తవ పిత్రాఽతితేజసా,
పునర్న శంకితాఽనేతుం గంగాం ప్రార్థయతాఽనఘ. ౧౧

సా త్వయా సమతిక్రాంతా ప్రతిజ్ఞా పురుషర్షభ,
ప్రాప్తోఽసి పరమం లోకే యశః పరమసమ్మతమ్. ౧౨

పురుషశ్రేష్ఠుండ వైన భగీరథుఁడా! మహాత్ముం డగు సగరుని కొడుకు లఱువది వేవురును నీచేఁ దరింపఁబడి దేవతలుంబోలె స్వర్గంబు నొందిరి. ౩

భగీరథుఁడా! సముద్రజలం బెంతవఱకు లోకంబునం దుండునో అంత వఱకు సగరునికొడుకులందఱు దేవతలుంబోలె స్వర్గంబున నుండఁగలరు. ౪

ఈగంగయును నీకు పెద్దకూఁతురుగా నుండఁగలదు; నీవు తండ్రిగా నుండుటం గల్గిన పేర నీలోకంబునం బ్రసిద్ధినొందఁగలదు. ౫

భగీరథుఁడా! స్వర్గమునందుఁ బుట్టిన యీగంగానది త్రిపథగ యనియు భాగీరథి యనియుఁ బ్రసిద్ధినొందఁగలదు. స్వర్గము భూమి పాతాళము అను మూఁడు మార్గంబులఁ బ్రవహించినది కావున "త్రిపథగ" యని చెప్పఁబడినది.

భగీరథుఁడా! నీ వీ గంగాజలమందు నీతాత లయిన సగరపుత్రుల కందఱకును జలతర్పణము సేయుము. నీప్రతినను సమాప్తినొందించుకొనుము. ౭

భగీరథుఁడా! మిక్కిలియుఁ గీర్తిగల్గి ధార్మికులలో శ్రేష్ఠుఁ డైన నీ పూర్వికుఁ డగు సగరుఁడును ఈమనోరథంబు నొందలేఁడయ్యె. ౮

నాయనా! లోకమందంతటను సరిలేని పరాక్రమము గల్గి గంగా నదిం గొనివచ్చుటకుఁ బ్రార్థించుచున్న యంశుమంతుఁడును బ్రతిజ్ఞను జెల్లింప లేఁడయ్యె. ౯

మహాభాగ్యశాలివి పాపరహితుండవు నగు భగీరథుఁడా! రాజర్షియై గుణవంతుం డై మహర్షికి సరివచ్చు ప్రభావముగలవాఁ డై నావలెనే మహా తపస్వియు నై క్షత్రియధర్మనిష్ఠుండును మహాపరాక్రమశాలియు నై గంగా నదిం దెచ్చుటకుఁ బ్రార్థించుచుండిన నీతండ్రి యగు దిలీపుఁడు నీప్రతిజ్ఞ గుఱించి విచారమైనఁ జేయఁడయ్యె. ౧౦, ౧౧

పురుషశ్రేష్ఠుండ వగు భగీరథుఁడా! పూర్వికు లెవ్వరును జెల్లింపలేని ప్రతిజ్ఞను నీవు చెల్లించితివి! లోకంబున శ్రేష్ఠం బై మిక్కిలియుఁ గొని యాడందగు యశంబు నొందితివి. ౧౨

యచ్చ గంగావతరణం త్వయా కృతమరిందమ,
అనేన చ భవాన్ ప్రాప్తో ధర్మస్యాయతనం మహత్. ౧౩
ప్లావయస్వ త్వమాత్మానం నరోత్తమ సదోచితే,
సలిలే పురుషవ్యాఘ్ర శుచిః పుణ్యఫలో భవ. ౧౪

పితామహానాం సర్వేషాం కురుష్వ సలిలక్రియామ్,
స్వస్తితేఽస్తు గమిష్యామి స్వం లోకం గమ్యతాం నృప. ౧౫

ఇత్యేవముక్త్వా దేవేశస్సర్వలోకపితామహః,
యథాగతం తథాఽగచ్ఛద్దేవలోకం మహాయశాః. ౧౬
భగీరథోఽపి రాజర్షిః కృత్వా సలిలముత్తమమ్,
యథాక్రమం యథాన్యాయం సాగరాణాం మహాయశాః. ౧౭
కృతోదకశ్శుచీ రాజా స్వపురం ప్రవివేశ హ,
సమృద్ధార్థో రఘుశ్రేష్ఠ స్వరాజ్యం ప్రశశాస హ. ౧౮
ప్రముమోద హ లోకస్తం నృపమాసాద్య రాఘవ,
నష్టశోకస్సమృద్ధార్థో బభూవ విగతజ్వరః. ౧౯
ఏష తే రామ గంగాయా విస్తరోఽభిహితో మయా,
స్వస్తి ప్రాప్నుహి భద్రం తే సంధ్యాకాలోఽతివర్తతే. ౨౦
ధన్యం యశస్యమాయుష్యం పుత్ర్యం స్వర్గ్యమతీవ చ,
యశ్శ్రావయతి విప్రేషు క్షత్రియేష్వితరేషు చ. ౨౧
ప్రీయంతే పితరస్తస్య ప్రీయంతే దైవతాని చ. ౨౧½
ఇదమాఖ్యానమవ్యగ్రో గంగావతరణం శుభమ్. ౨౨
యశ్శృణోతి చ కాకుత్స్థ సర్వాన్ కామానవాప్నుయాత్,

శత్రువుల నడంగంద్రొక్కం జాలిన భగీరథుఁడా! నీ విప్పుడు చేసిన గంగావతరణంబునను నీకు పూజ్యం బగు ధర్మప్రతిష్ఠ గల్గినది. ౧౩

పురుషశ్రేష్ఠుండ వగు భగీరథుఁడా! సముద్రమువలెంగాక ఎల్లప్పుడును స్నానయోగ్యమైన యీగంగాజలమందు స్నానము సేయుము! దానంజేసి నీకుఁ బరిశుద్ధియును బుణ్యంబునుం గల్గును. ౧౪

భగీరథుఁడా! నీతాతల కందఱకును జలతర్పణమును చేయుము, నీకు మంగళమగుఁగాక; నేను నాలోకమునకుఁ బోయెదను. నీవును బొమ్ము అని బ్రహ్మదేవుఁడు భగీరథునితోఁ జెప్పెను. ౧౫

అని యిట్లు భగీరథునకుఁ జెప్పి గొప్పకీర్తిగల్గి దేవతలకును బ్రభువై సమస్తలోకంబులకును తాత యైన బ్రహ్మదేవుఁడు దేవలోకంబునకుఁ బోయెను.

రాముఁడా! మహాయశుండును రాజర్షియు నగు భగీరథుండు సగరుని కొడుకులకు వరుసగా యథాశాస్త్రముగా జలతర్పణము చేసి యంతఁ దనపట్టణమునకుఁ బోయి సమృద్ధంబుగా సంపదగల్గి రాజ్యము పాలించెను. ౧౬, ౧౭

రాముఁడా! జను లాభగీరథుఁడు రాజగుటం జేసి చాలసంతసించి మఱియు దుఃఖములేక సంపూర్ణమైన సంపదగల్గి పీడలేమియు లేక సుఖముగా నుండిరి.

రాముఁడా! నీకీ గంగానదికథావివరము చెప్పినాఁడను; నీకు మంగళమగుఁగాక; ఇంక సంధ్యాకాలము కావచ్చినది; ఇంక నడుగవలదు. ౨౦

బ్రాహ్మణుఁడుగాని క్షత్రియుఁడుగాని యితర జాతీయుఁడు గాని యెవ్వఁడు ధనమును యశస్సును దీర్ఘాయుస్సును కొడుకులను స్వర్గము నిచ్చునట్టి యీ గంగావతరణోపాఖ్యానమును వినిపించునో యతని పితృదేవతలును దేవతలు నందఱును సంతోషింతురు. ౨౧, ౨౧½

రాముఁడా! ఎవ్వఁడు మనసునిలిపి మంగళకరంబగు నీగంగావతరణ చరిత్రంబు వినునో యతండు అన్నికోర్కులం బడయును; అతని పాపంబులన్నియు నశించుచుండును; అతని కాయుస్సును గీర్తియు వృద్ధినొందును అని

సర్వే పాపాః ప్రణశ్యంతి ఆయుః కీర్తిశ్చ వర్ధతే. ౨౩

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుశ్చత్వారింశస్సర్గః.

పంచచత్వారింశస్సర్గః

విశ్వామిత్రవచశ్శ్రుత్వా రాఘవస్సహలక్ష్మణః,
విస్మయం పరమం గత్వా విశ్వామిత్రమథాబ్రవీత్. ౧
అత్యద్భుతమిదం బ్రహ్మన్ కథితం పరమం త్వయా,
గంగావతరణం పుణ్యం సాగరస్యాపి పూరణమ్. ౨

తస్య సా శర్వరీ సర్వా సహ సౌమిత్రిణా తదా,
జగామ చింతయానస్య విశ్వామిత్రకథాం శుభామ్. ౩
తతః ప్రభాతే విమలే విశ్వామిత్రం మహామునిమ్,
ఉవాచ రాఘవో వాక్యం కృతాహ్నికమరిందమః. ౪

గతా భగవతీ రాత్రిశ్శ్రోతవ్యం పరమం శ్రుతమ్,
క్షణభూతేవ నౌ రాత్రిస్సంవృత్తేయం మహాతపః. ౫
ఇమాం చింతయతస్సర్వాం నిఖిలేన కథాం తవ. ౫½
తరామ సరితాం శ్రేష్ఠాం పుణ్యాం త్రిపథగాం నదీమ్. ౬
నౌరేషా హి సుఖాస్తీర్ణా ఋషీణాం పుణ్యకర్మణామ్,
భగవంతమిహ ప్రాప్తం జ్ఞాత్వా త్వరితమాగతా. ౭
తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః,
సంతారం కారయామాస సర్షిసంఘస్సరాఘవః. ౮
ఉత్తరం తీరమాసాద్య సంపూజ్యర్షిగణం తదా,
గంగాకూలే నివిష్టాస్తే విశాలాం దదృశుః పురీమ్. ౯

విశ్వామిత్రుఁడు రామునకుఁ జెప్పెను. ౨౨, ౨౩.

ఇది నలుబదినాలవ సర్గము.

నలువదియైదవ సర్గము.

రాముండు లక్ష్మణునితోఁ గూడ విశ్వామిత్రుఁడు చెప్పినదాని విని మిక్కిలియు నాశ్చర్యపడి విశ్వామిత్రునితో నిట్లని చెప్పెను. ౧.

విశ్వామిత్రుఁడా! అత్యాశ్చర్యకరమును బరమంబును బావనంబు నగు నీగంగావతరణంబును సముద్రంబు వృద్ధిఁబొందించుటను మాకుఁ జెప్పితివని రాముఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౨.

అప్పుడు లక్ష్మణునితోఁగూడ రాముఁడు విశ్వామిత్రుఁడుసెప్పిన కథను గుఱించి తలపోయుచుండఁగనే యారాత్రియుఁ గడచినది. ౩.

అంత నిర్మలముగ సూర్యోదయముకాఁగానే విశ్వామిత్రుఁ డాహ్నిక కృత్యంబు నిర్వర్తించినపిదప నతనిం జూచి శత్రువుల నడంగం ద్రొక్కం జాలినరాముఁ డిట్లని చెప్పెను ౪

అధికమైన తపస్సుగల విశ్వామిత్రుఁడా! పూజ్యమైనరాత్రి గడచినది; ముఖ్యముగా వినవలసినదాని వింటిమి, నీవు చెప్పినకథ నంతయు ధ్యానింపుచున్న మాకీరాత్రి క్షణప్రాయమైనది. ౫, ౬

సుఖముగల్గునట్లు ఆస్తరణముగల్గి పవిత్రంబులగు కర్మములు సేయు ఋషులెక్కం దగినయోడ మీరు వచ్చియుండుట దెలిసి తేఁబడియున్నది. మనము దీనిచే నదుల కన్నిటికిని మేటియై పవిత్రయైన గంగానదిని దాఁటుదము.

మహాత్ముం డగు రాముండు చెప్పినమాటను విని విశ్వామిత్రుఁడు ఋషులను రామలక్ష్మణులనుంగూడి గంగానదిని దాఁటెను. ౭

ఇట్లు గంగానది యుత్తరపుగట్టుచేరి దారి నంపవచ్చిన ఋషులం బూజించి యావిశ్వామిత్ర రామలక్ష్మణులు గంగాతీరమందుండి విశాల యను పట్టణముఁ జూచిరి. ౮

తతో మునివరస్తూర్ణం జగామ సహరాఘవః,
విశాలాం నగరీం రమ్యాం దివ్యాం స్వర్గోపమాం తదా. ౧౦

అథ రామో మహాప్రాజ్ఞో విశ్వామిత్రం మహామునిమ్,
పప్రచ్ఛ ప్రాంజలిర్భూత్వా విశాలాముత్తమాం పురీమ్. ౧౧
కతమో రాజవంశోఽయం విశాలాయాం మహామునే,
శ్రోతుమిచ్ఛామి భద్రంతే పరం కౌతూహలం హి మే. ౧౨

తస్య తద్వచనం శ్రుత్వా రామస్య మునిపుంగవః,
ఆఖ్యాతుం తత్సమారేభే విశాలస్య పురాతనమ్. ౧౩

శ్రూయతాం రామ శక్రస్య కథాం కథయతశ్శుభామ్,
అస్మిన్ దేశే తు యద్వృత్తం తదపి శృణు రాఘవ. ౧౪
పూర్వం కృతయుగే రామ దితేః పుత్రా మహాబలాః,
అదితేశ్చ మహాభాగ వీర్యవంతస్సుధార్మికాః. ౧౫

తతస్తేషాం నరశ్రేష్ఠ బుద్ధిరాసీన్మహాత్మనామ్,
అమరా అజరాశ్చైవ కథం స్యామ నిరామయాః. ౧౬
తేషాం చింతయతాం రామ బుద్ధిరాసీన్మహాత్మనామ్,
క్షీరోదమథనం కృత్వా రసం ప్రాప్స్యామ తత్ర వై. ౧౭
తతో నిశ్చిత్య మథనం యోక్త్రం కృత్వాచ వాసుకిమ్,
మంథానం మందరం కృత్వా మమంథురమితౌజసః. ౧౮

అథ వర్షసహస్రేణ యోక్త్రసర్పశిరాంసి చ,
వమంత్యతివిషం తత్ర దదంశుర్దశనైశ్శిలాః. ౧౯

అంత నప్పుడు మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులం గూడి మనోహరమై శ్రేష్ఠమై స్వర్గంబునకు సరివచ్చుచున్న విశాలనగరికిఁ బోయెను. ౧౦

అంతఁ బండితులలో శ్రేష్ఠుండగు రాముండు చేమోడ్పుగీలించి విశ్వామిత్రమహామునిం జూచి శ్రేష్ఠం బగు విశాలనగరిని గుఱించి యడిగెను. ౧౧

విశ్వామిత్రుఁడా! విశాలనగరియందున్న రాజులవంశ మెట్టిది? నేను దాని వినఁగోరుచున్నాను; నాకు గోర్కి హెచ్చుగానున్నది. అని రాముఁడు విశ్వామిత్రు నడిగెను. ౧౨

ఆరాముఁడు చెప్పినమాట విని మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుఁడు విశాలానగరమును నిర్మించిన విశాలమహారాజు పురాతనచరిత్రమును జెప్ప నారంభించెను. ౧౩

రాముఁడా ! నేను ఇంద్రునికథను జెప్పెదను వినుము; ఈదేశమం దేమి నడచినదో దానిని వినుము. ౧౪

మహాభాగుండ వగు రాముఁడా! పూర్వము కృతయుగమునందు దితికొడుకులు గొప్పబలముగలిగి మాత్ర ముండిరి! అదితికొడుకులు పరాక్రమము గలిగి ధర్మాచరణము సేయువారునుగా నుండిరి. ౧౫

అంత మహాత్ములగు నా దితికొడుకులకును అదితికొడుకులకును "మే మేమి చేసిన జావు ముసలితనము రోగము లేకయుందుము." అని యాలోచనకల్గినది.

రాముఁడా! ఇట్లాలోచించుచున్న మహాత్ములగు వారలకు "పాలసముద్రమును జిలికి యమృతంబు నొందెదము" అని బుద్ధి కల్గినది. ౧౬

అంతఁ గొలందిలేని బలంబుఁగల యాదేవాసురులు చిలుకవలెనని నిశ్చయించి వాసుకిని త్రాడుగా నేర్పఱిచికొని మందరపర్వతమును గవ్వమునుగాఁ జేసికొని చిలికిరి. ౧౭

అంతఁ జిలుకఁగా వేయిసంవత్సరములకుఁ ద్రాడుగా నున్న వాసుకితలలు భయంకరం బగు విషంబు గ్రక్కుచు మందరపర్వతము ఱాళ్లను దంతములచేఁ గొఱికినవి. ౧౮

ఉత్పపాతాగ్నిసంకాశం హాలాహలమహావిషమ్,
తేన దగ్ధం జగత్సర్వం సదేవాసురమానుషమ్. ౨౦
అథ దేవా మహాదేవం శంకరం శరణార్థినః,
జగ్ముః పశుపతిం రుద్రం త్రాహి త్రాహీతి తుష్టువుః. ౨౧

ఏవముక్తస్తతో దేవైర్దేవదేవేశ్వరః ప్రభుః. ౨౧½

ప్రాదురాసీత్తతోఽత్రైవ శంఖచక్రధరో హరిః, ౨౨
ఉవాచైనం స్మితం కృత్వా రుద్రం శూలభృతం హరిః. ౨౨½

దైవతైర్మథ్యమానే తు యత్పూర్వం సముపస్థితమ్. ౨౩
త్వదీయం హి సురశ్రేష్ఠ సురాణామగ్రజోఽసి యత్,
అగ్రపూజామిమాం మత్వా గృహాణేదం విషం ప్రభో. ౨౪

ఇత్యుక్త్వా చ సురశ్రేష్ఠస్తత్రైవాంతరధీయత. ౨౪½
దేవతానాం భయం దృష్ట్వా శ్రుత్వా వాక్యం తు శార్ఙ్గిణః,
హాలాహలవిషం ఘోరం స జగ్రాహామృతోపమమ్. ౨౫½
దేవాన్ విసృజ్య దేవేశో జగామ భగవాన్ హరః. ౨౬

తతో దేవాస్సురాస్సర్వే మమంథూ రఘునందన. ౨౬½

ప్రవివేశాథ పాతాళం మంథానః పర్వతోఽనఘ. ౨౭

తతో దేవాస్సగంధర్వాస్తుష్టువుర్మధుసూదనమ్. ౨౭½

నిప్పువలె సరివచ్చు హాలాహలం బను మహావిషంబు పుట్టినది! దేవాసుర మనుష్యులతోఁ గూడిన ప్రపంచమంతయు దానిచే దహింపఁబడినది. ౨౦

అంతట దేవతలు రక్షకునిం గోరి సుఖప్రదుం డగు నీశ్వరుని యొద్దకుఁ బోయి పశుపతియైన నాయీశ్వరుని "మమ్ముల రక్షింపుము రక్షింపుము" అని ప్రస్తుతించిరి. ౨౧

అంత లోకనాయకుండును దేవేంద్రునకును బ్రభువునైన యీశ్వరునిం జూచి దేవత లి ట్లని చెప్పిరి. ౨౧½

అంత నచ్చోట శంఖచక్రధారి యగు విష్ణువును వచ్చెను. ౨౨

విష్ణుదేవుఁడును చిఱునగవు నవ్వి శూలాయుధమును ధరించునట్టి యీశ్వరునితో ని ట్లని చెప్పెను. ౨౨½

దేవతాశ్రేష్ఠుండ వగు నీశ్వరుఁడా! నీవు దేవతలకందఱకును మొదటి వాఁడవు; కాఁబట్టి సముద్రమథనమందు మొదటఁ బుట్టినది నీభాగము; నీవు దీని నగ్రపూజగా నెంచి విషంబు గ్రహింపు మని విష్ణువు మొదలగు దేవతలు శివునితోఁ జెప్పిరి. ౨౩,౨౪

శ్రీమహావిష్ణు వీప్రకారము పలికి యంతర్ధానమయ్యెను. ౨౪½

ఈశ్వరుండు దేవతలకుం గల్గినభయమును విష్ణుదేవుండు చెప్పినవిధంబును దలపోసి భయంకర మగు హాలాహలంబు నమృతంబు నట్లు ద్రావెను. ౨౫½

దేవతలకునుఁ బ్రభువై సమస్తశక్తులను గల్గిన యీశ్వరుండు దేవతల వీడ్కొని స్వస్థానంబునకుఁ బోయెను. ౨౬

రాముఁడా! అంత దేవాసురు లందఱును పాలసముద్రంబు చిలుక నారంభించిరి. ౨౬½

పాపరహితుండ వగు రాముఁడా! అంతఁ గవ్వముగానున్న మందరపర్వతము సముద్రములో మునింగి పాతాళలోకము చేరినది. ౨౭

అంత దేవతలు గంధర్వులును విష్ణుదేవు ని ట్లని ప్రస్తుతించిరి. ౨౭½

త్వం గతిస్సర్వభూతానాం విశేషేణ దివౌకసామ్,
పాలయాస్మాన్ మహాబాహో గిరిముద్ధర్తుమర్హసి. ౨౮

ఇతి శ్రుత్వా హృషీకేశః కామఠం రూపమాస్థితః,
పర్వతం పృష్ఠతః కృత్వా శిశ్యే తత్రోదధౌ హరిః. ౨౯

పర్వతాగ్రే తు లోకాత్మా హస్తేనాక్రమ్య కేశవః,
దేవానాం మధ్యతస్స్థిత్వా మమన్థ పురుషోత్తమః. ౩౦

అథ వర్షసహస్రేణ సదండస్సకమండలుః,
పూర్వం ధన్వంతరిర్నామ అప్సరాశ్చ సువర్చసః. ౩౦
అప్సు నిర్మథనాదేవ రసస్తస్మాద్వరస్త్రియః,
ఉత్పేతుర్మనుజశ్రేష్ఠ తస్మాదప్సరసోఽభవన్. ౩౨
షష్టిః కోట్యోఽభవంస్తాసామప్సరాణాం సువర్చసామ్,
అసంఖ్యేయాస్తు కాకుత్స్థ యాస్తాసాం పరిచారకాః. ౩౩
న తాస్స్మ పరిగృహ్ణాంతి సర్వే తే దేవదానవాః,
అప్రతిగ్రహణాత్తాశ్చ సర్వాస్సాధారణాస్స్మృతాః. ౩౪
వరుణస్య తతః కన్యా వారుణీ రఘునందన,
ఉత్పపాత మహాభాగా మార్గమాణా పరిగ్రహమ్. ౩౫

దితేః పుత్రా న తాం రామ జగృహుర్వరుణాత్మజామ్,
అదితేస్తు సుతా వీర జగృహుస్తామనిందితామ్. ౩౬
అసురాస్తేన దైతేయాస్సురాస్తేనాదితేస్సుతాః,
హృష్టాః ప్రముదితాశ్చాసన్ వారుణీగ్రహణాత్సురాః. ౩౭

మహాబాహుండ వగు విష్ణుదేవుఁడా! నీవే సమస్తప్రాణులకును అందు విశేషముగా దేవతలకును గతివి. మమ్ములను రక్షింపుము; సముద్రములో మునింగియున్న మందరపర్వతమును లేవనెత్తుము. అని స్తుతించిరి. ౨౮౪

ఇట్లు దేవతలు సేయు ప్రార్థనను విని యింద్రియంబులకుఁ బ్రభు వైన విష్ణుదేవుఁడు తాఁబేలురూపము వహించి మందరపర్వతమును వీఁపుపై నుంచికొని సముద్రమందు శయనించెను. ౨౯౪

సమస్తలోకంబులఁ దన శరీరమందు ధరించియున్న పురుషశ్రేష్ఠుం డగు విష్ణుదేవుండు చేతులు పైకిఁజాచి మందరపర్వతంబు శిఖరమును బట్టుకొని దేవతలనడుమఁ దానును జిలికెను. ౩౦౪

అంత వేయిసంవత్సరము లయిన వెనుక మొదట దండకమండలువులతో ధన్వంతరియును మంచి వర్చస్సుగల యప్సరసలును బుట్టిరి. ౩౧౪

రాముఁడా! పాలయందు చిలుకుటచే రస మొకటి పుట్టినది. ఆరసము నుండి స్త్రీలు పుట్టిరి; కాఁబట్టి వీర లప్సరస లనఁబడిరి. ౩౨౪

అట్టి మంచికాంతిగల యప్సరస లఱువదికోటులు గల్గిరి; వారలకు పనికత్తెలు లెక్కలేక జన్మించిరి. ౩౩౪

దేవదానవులలో నెవ్వరు నాయప్సరసలం బెండ్లాడరైరి! అ ట్లెవ్వరును బెండ్లాడకుండుటంజేసి యాయప్సరస లందఱును వేశ్య లని చెప్పఁబడిరి. ౩౪౪

రాముఁడా! అంత సముద్రాధిదేవతయగు వరుణుని కొమార్తెయు మహాభాగ్యురాలు నగు సురాధిదేవత యైన వారుణి యనునది తన్నుఁ బెండ్లాడువారి వెదకుచు సముద్రమునుండి బయలువెడలినది. ౩౫౪

పరాక్రమశాలి వయిన రాముఁడా! రాక్షసు లెవ్వరును ఆవారుణిని గ్రహింపరైరి; దేవతలుమాత్రము నిందింపఁబడని యావారుణిం బరిగ్రహించిరి.

వారుణిని గ్రహింపకుండుటంజేసి దైత్యు లసురు లయిరి! వారుణిం బరిగ్రహించుటవలన దేవతలు సుర లయిరి; మరియు దేవతలు వారుణిం గ్రహించుటవలన గగురుపాటుగలిగి మిక్కిలియు సంతసంబునం బొదలిరి. ౩౬౪

ఉచ్చైశ్శ్రవా హయశ్రేష్ఠో మణిరత్నం చ కౌస్తుభమ్,
ఉదతిష్ఠన్నరశ్రేష్ఠ తథైవామృతముత్తమమ్. ౩౮॥

అథ తస్య కృతే రామ మహానాసీత్కులక్షయః,
అదితేస్తు తతః పుత్రా దితేః పుత్రానసూదయన్. ౩౯॥
ఏకతోఽభ్యాగమన్ సర్వే హ్యసురా రాక్షసైస్సహ,
యుద్ధమాసీన్మహాఘోరం వీర త్రైలోక్యమోహనమ్. ౪౦॥

యదా క్షయం గతం సర్వం తదా విష్ణుర్మహాబలః,
అమృతం సోఽహరత్తూర్ణం మాయామాస్థాయ మోహినీమ్.

యే గతాభిముఖం విష్ణుమక్షయం పురుషోత్తమమ్,
*సంపిష్టాస్తే తదా యుద్ధే విష్ణునా ప్రభవిష్ణునా. ౪౨॥

అదితేరాత్మజా వీరా దితేః పుత్రాన్నిజఘ్నిరే,
తస్మిన్ ఘోరే మహాయుద్ధే దైతేయాదిత్యయోర్భృశమ్.
నిహత్య దితిపుత్రాంశ్చ రాజ్యం ప్రాప్య పురందరః,
శశాస ముదితో లోకాన్ సర్షిసంఘాన్ సచారణాన్. ౪౪॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పంచచత్వారింశస్సర్గః.

షట్చత్వారింశస్సర్గః

హతేషు తేషు పుత్రేషు దితిః పరమదుఃఖితా,
మారీచం కాశ్యపం రామ భర్తారమిదమబ్రవీత్. ౧

---

* సంపిష్టాస్తే అని పాఠాంతరము.

పురుషశ్రేష్ఠుండవగు రామా! గుఱ్ఱములలో శ్రేష్ఠంబగు నుచ్చై శ్శ్రవమును మణిశ్రేష్ఠంబగు కౌస్తుభంబును అట్లుత్తమంబగు నమృతమును సముద్రమునుండి పైకి వెడలినది. ౩౮

రాముఁడా! అంత నాయమృతమునకై దేవతలు దైత్యులును చాల నశించిరి; దేవతలు దైత్యుల ననేకులం జంపిరి. ౩౯

పరాక్రమశాలివైన రాముఁడా! దైత్యులును రాక్షసులును బల మెచ్చుటకై యొకటిగాఁ జేరిరి; అప్పుడు వారలకందఱకును ముల్లోకంబులకు మోహంబు గల్గించునదియు భయంకరంబు నగు యుద్ధమైనది. ౪౦

అంతయు నాశమునొందునట్లు కాఁగా నే మహాబలుండగు విష్ణుదేవుండు మోహజనకంబగు మోహినీరూపంబును మాయచేఁ గైకొని శీఘ్రముగా నమృతము నపహరించెను. ౪౧

ఎవ్వరాయుద్ధమునందు అక్షయుండును బురుషశ్రేష్ఠుండు నగు విష్ణు దేవున కెదురునడచిరో ఆరాక్షసులు లోకనాయకుండగు, నావిష్ణుదేవునిచేఁ జూర్ణముగాఁ జేయఁబడిరి. ౪౨

దైత్యులకును దేవతలకునుం గలిగిన భయంకరమైన యాగొప్పయుద్ధ మునందుఁ బరాక్రమశాలురగు దేవతలు దైత్యులం జంపిరి. ౪౩

ఇంద్రుండు దైత్యులం జంపి రాజ్యంబు నమృతంబును బొంది సంతుష్టుండై మహర్షి చారణాదులతోడంగూడిన సమస్తలోకంబులం బాలించెను.

ఇది నలువదియైదవ సర్గము.

నలువదియాఱవ సర్గము

తన కొడుకులందఱుఁ జావఁగానే దితి మిక్కిలియు దుఃఖమునొంది మరీచికొడుకును దనపెనిమిటియు నగు కాశ్యపునిఁజూచి యిట్లని చెప్పెను. ౧

హతపుత్రా ఽస్మి భగవం స్తవ పుత్త్రైర్మహాబలైః,
శక్రహంతారమిచ్ఛామి పుత్త్రం దీర్ఘతపోర్జితమ్. ౨

సాఽహం తపశ్చరిష్యామి గర్భం మే దాతుమర్హసి,
ఈశ్వరం శక్రహంతారం త్వమనుజ్ఞాతుమర్హసి. ౩

తస్యా స్తద్వచనం శ్రుత్వా మారీచః కాశ్యప స్తదా,
ప్రత్యువాచ మహాతేజా దితిం పరమదుఃఖితామ్. ౪

ఏవం భవతు భద్రం తే శుచిర్భవ తపోధనే,
జనయిష్యసి పుత్త్రం త్వం శక్రహంతారమాహవే. ౫

పూర్ణే వర్షసహస్రే తు శుచిర్యది భవిష్యసి,
పుత్త్రం త్రైలోక్యభర్తారం మత్త స్త్వం జనయిష్యసి. ౬

ఏవముక్త్వా మహాతేజాః పాణినా స మమార్జ తామ్,
సమాలభ్య తతస్స్వస్తీత్యుక్త్వా స తపసే యయౌ. ౭

గతే తస్మిన్నరశ్రేష్ఠ దితిః పరమహర్షితా,
కుశప్లవనమాసాద్య తప స్తేపే సుదారుణమ్. ౮

తప స్తస్యాం హి కుర్వంత్యాం పరిచర్యాం చకార హ,
సహస్రాక్షో నరశ్రేష్ఠ పరయా గుణసంపదా. ౯

అగ్నిం కుశాన్ కాష్ఠమపః ఫలం మూలం తథైవచ,
న్యవేదయత్సహస్రాక్షో యచ్చాన్యదపి కాంక్షితమ్. ౧౦

భగవంతుఁడా! అధికబలముగల నీకొడుకులు నాకొడుకుల నందఱం జంపిరి; దీర్ఘకాలంబు చేయఁబడిన తపంబునంజేసి దార్ఢ్యంబుగలిగి యింద్రునిం జంపెడు కొడుకును బడయఁగోరెదను. ౨

అట్లు హతపుత్ర నగు నేను తపంబుసల్పెదను; నాకు లోకనాయకుండు నింద్రునిం జంపువాఁడు నగు కొడుకు గల్గున ట్లనుగ్రహింపుము; నా కనుజ్ఞ యిమ్మని దితి కాశ్యపునితోఁ జెప్పెను. ౩

ఆ దితి చెప్పినమాటను విని యప్పుడు మహాప్రభావుండును మరీచి పుత్రుండు నగు కాశ్యపుఁడు మిక్కిలియు దుఃఖపడుచున్న దితిం జూచి యిట్లని చెప్పెను. ౪

అట్లెయగుఁగాక; తపస్సె ధనముగాఁగల దితీ! నీకు మంగళముగలుగుఁగాక! కొడుకు గలుగునంతవఱకుఁ బరిశుద్ధురాలవుగ నుండుము! నీకు యుద్ధమునం దింద్రునింజంపునట్టి కొడుకు పుట్టును. ౫

నీవు పరిశుద్ధిగలిగి యుండువేని వేయిసంవత్సరములు కాఁగానే నావలన నీకు ముల్లోకంబులఁ బాలింపఁజాలిన పుత్రుండు పుట్టునని కాశ్యపుఁడు దితికిఁ జెప్పెను. ౬

ఇట్లు చెప్పి మహాప్రభావుండగు కాశ్యపుం డాదితిని తనహస్తముచే స్పృశించి దేహమంతయుఁ దడవి యంత "నీకు మంగళమగుఁగాక" యని యాశీర్వదించి తపంబుసేయఁ బోయెను. ౭

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! ఆకాశ్యపుఁడు పోఁగానే తనకుం గోరినట్లు కొడుకుపుట్టుట కుపాయంబు దెలియుటంజేసి చాల సంతసంబంది కుశప్లవనంబు చేరి భయంకరంబగు తపముచేసెను. ౮

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! ఆదితి తపస్సుచేయ నారంభింపంగానే సహస్రాక్షుండగు దేవేంద్రుండు తన గుణాతిశయము చూపుచు నా బిడకు సేవఁజేసెను. ౯

సహస్రాక్షుండగు దేవేంద్రుండు దితికి అగ్నిని దర్భలను సమిధలను ఉదకమును ఫలములను గందమూలములను మరియు నింకను ఏమికోరునో వానినన్నింటిని సమర్పించుచుఁ బరిచర్యఁ జేయుచుండెను. ౧౦

గాత్రసంవహనైశ్చైవ శ్రమాపనయనైస్తథా,
శక్రస్సర్వేషు కాలేషు దితిం పరిచచార హ. ౧౧
అథ వర్షసహస్రే తు దశోనే రఘునందన,
దితిః పరమసంప్రీతా సహస్రాక్షమథాబ్రవీత్. ౧౨

యాచితేన సురశ్రేష్ఠ తవ పిత్రా మహాత్మనా,
వరో వర్షసహస్రాంతే దత్తో మమ సుతం ప్రతి. ౧౩

తపశ్చరంత్యా వర్షాణి దశ వీర్యవతాం వర,
అవశిష్టాని భద్రంతే భ్రాతరం ద్రక్ష్యసే తతః. ౧౪

తమహం త్వత్కృతే పుత్ర సమాధాస్యే జయోత్సుకమ్,
త్రైలోక్యవిజయం పుత్ర సహ భోక్ష్యసి విజ్వరః. ౧౫

ఏవముక్త్వా దితిశ్శక్రం ప్రాప్తే మధ్యం దివాకరే,
నిద్రయాఽపహృతా దేవీ పాదౌ కృత్వా ఽథ శీర్షతః. ౧౬
దృష్ట్వా తామశుచిం శక్రః పాదతః కృతమూర్ధజామ్,
శిరస్థానే కృతౌ పాదౌ జహాస చ ముమోద చ. ౧౭

తస్యాశ్శరీరవివరం వివేశ చ పురందరః,
గర్భం చ సప్తధా రామ బిభేద పరమాత్మవాన్. ౧౮
భిద్యమానస్తతో గర్భో వజ్రేణ శతపర్వణా,
రురోద సుస్వరం రామ తతో దితిరబుధ్యత. ౧౯
మా రుదో మా రుద శ్చేతి గర్భం శక్రోఽభ్యభాషత,
బిభేద చ మహాతేజా రుదంతమపి వాసవః. ౨౦

దేవేంద్రుఁడు దితికి ఒళ్లుపట్టుచు విసనకఱ్ఱలచే విసరి యలసటదీర్చుచు సమస్తకాలంబులందును బరిచర్య చేయుచుండెను. ౧౧

రాముఁడా! అంత వేయిసంవత్సరములకును బదేండ్లు కొఱఁతపడి యుండఁగానే దితి మిక్కుటముగ సంతోషంబంది సహస్రాక్షుండగు దేవేంద్రుంజూచి యిట్లని చెప్పెను. ౧౨

దేవతలలో శ్రేష్ఠుఁడవగు దేవేంద్రుఁడా! మహాత్ముండగు నీతండ్రి నాచే యాచింపఁబడినవాఁడై వేయిసంవత్సరము లయినపిదప నాకుఁ గొడుకు గల్గునట్లు వరంబొసంగెను. ౧౩

పరాక్రమముగలవారలలో శ్రేష్ఠుఁడవైన యింద్రుఁడా! నే నట్లు తపస్సుచేయఁగా నిప్పటికినిఁ బదిసంవత్సరములు మిగిలియున్నవి; నీకు మంగళమగుఁగాక; ఆపైని తమ్మునిం జూడఁగలవు. ౧౪

కుమారుఁడా! జయింప నుద్యమించు నాకొడుకును నీకుఁగా నేను సమాధానపఱచెదను. నీవు దుఃఖములేక యతనింగూడి ముల్లోకంబుల జయింపఁ గలవని దితి దేవేంద్రునకుఁ జెప్పెను. ౧౫

దితిదేవి యిట్లు దేవేంద్రునకుఁ జెప్పి పగలు రెండుజాము లప్పుడు పాన్పునందుఁ దలకట్టుగాఁ బాదము లుంచికొని నిద్రించినది. ౧౬

దేవేంద్రుఁడు తలవైపున పాదములును పాదములవైపున తలవెండ్రుకలను వైచికొని పరుండి నిద్రించు నపరిశుద్ధురాలైన దితిని జూచి ధర్మచ్యుతికి నవ్వి సమయము దొరకుటకు సంతోషించెను. ౧౭

రాముఁడా! పరమ ధైర్యశాలియగు దేవేంద్రుండు ఆ దితియోనిం బ్రవేశించి గర్భంబునం దున్న శిశువును ఏడుతుంటలుగా ఖండించెను. ౧౮

రాముఁడా! ఇంద్రుండు నూఱంచులుగల వజ్రముచే శిశువును ఖండింపఁగా నాశిశువు మంచికంఠధ్వనితో నేడ్చెను; అంత దితి మేలుకొనెను.

ఇంద్రుండు శిశువుంజూచి "ఏడువకుము ఏడువకుము" అని చెప్పెను; ఆశిశు వేడ్చుచున్నను మహాతేజుండగు నింద్రుండు దాని ఖండించెను. ౨౦

న హంతవ్యో న హంతవ్య ఇత్యేవం దితిరబ్రవీత్,
నిష్పపాత తతశ్శక్రో మాతుర్వచనగౌరవాత్. ౨౧
ప్రాంజలిర్వజ్రసహితో దితిం శక్రోఽభ్యభాషత. ౨౧½

అశుచిర్దేవి సుప్తాఽసి పాదయోః కృతమూర్ధజా. ౨౨
తదంతరమహం లబ్ధ్వా శక్రహంతారమాహవే,
అభిదం సప్తధా దేవి తన్మే త్వం క్షంతుమర్హసి. ౨౩

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షట్చత్వారింశస్సర్గః.

సప్తచత్వారింశస్సర్గః

సప్తధా తు కృతే గర్భే దితిః పరమదుఃఖితా,
సహస్రాక్షం దురాధర్షం వాక్యం సానునయాఽబ్రవీత్. ౧

మమాపరాధాద్గర్భోఽయం సప్తధా విఫలీకృతః,
నాపరాధోఽస్తి దేవేశ తవాత్ర వలసూదన. ౨

ప్రియం తు కర్తుమిచ్ఛామి మమ గర్భవిపర్యయే,
మరుతాం సప్త సప్తానాం స్థానపాలా భవంత్విమే. ౩

వాతస్కంధా ఇమే సప్త చరంతు దివి పుత్రక,
మారుతా ఇతి విఖ్యాతా దివ్యరూపా మమాత్మజాః. ౪

బ్రహ్మలోకం చరత్వేక ఇంద్రలోకం తథాఽపరః,

అప్పుడు జితి "చంపకు చంపకు" మని చెప్పెను; అంత నింద్రుండు తల్లిమాట గౌరవించి గర్భమునుండి వెడలివచ్చెను. ౨౧

వజ్రధరుం డగు దేవేంద్రుండు చేమోడ్పుగీలించి దితిం జూచి యి ట్లని చెప్పెను. ౨౧౪

తల్లీ! నీవు అపరిశుద్ధురాల వై కాళ్లతట్టు తలవెండ్రుకలుంచుకొని నిద్రించితివి; కావున నాకప్పు డవకాశము గలుగుటం జేసి యుద్ధమునందు నన్ను జంప నోపునట్టి యీశిశువు నేను తుండంబులుగా ఖండించితి; తల్లీ! నేను జేసినదాని క్షమింపు మని యింద్రుఁడు దితితోఁ జెప్పెను. ౨౨, ౨౩

ఇది నలువదియాఱవ సర్గము.

నలువదియేడవ సర్గము

ఇ ట్లేడుతుండంబులుగా గర్భంబు ఖండింపఁబడఁగానే దితి పరమదుఃఖంబునొంది యంతకుఁ గొంత యోఱడిల్లి సహస్రాక్షుండు కావునఁ దనపై నేరంబులేకుండఁ గార్యము చేసికొనియుండుటం జేసి యెదిరింపఁగూడని యింద్రునిం జూచి యి ట్లని చెప్పెను. ౧

వలాసురుని జంపిన దేవేంద్రుఁడా! నాతప్పువలననే యీగర్భము ఏడుతుంటలుగాఁ జేయఁబడి యిట్లు వ్యర్థమయినది; ఈవిషయమందు నీ తప్పేమియు లేదు. ౨

నాగర్భ మట్లు చెడిపోయిన విషయమై నీవు నాకొక ప్రియము సేయవలెను; ఈతుండము లేడును ఆవహ ప్రవహ సంవహోద్వహ వివహపరివహ పరావహంబు లనెడు సప్తమారుతంబుల లోకపాలకులుగా నయ్యెడుఁగాక.

కుమారుఁడా! నాకొడుకు లీయేడ్గురును మారుతము లని పిలువఁబడుచు దివ్యరూపంబుగలిగి వాయుస్కంధంబుల కధిదేవతలై స్వర్గంబునం జరింతురు గాక. ౪

ఒకఁడు బ్రహ్మలోకమందు సంచరించుఁగాక. మఱియొకం డింద్రలోక

దివి వాయురితి ఖ్యాతస్తృతీయోఽపి మహాయశాః. ౫

చత్వారస్తు సురశ్రేష్ఠ దిశో వై తవ శాసనాత్,
సంచరిష్యంతు భద్రంతే దేవభూతా మమాత్మజాః. ౬
త్వత్కృతేనైవ నామ్నా చ మారుతా ఇతి విశ్రుతాః. ౬½

తస్యాస్తద్వచనం శ్రుత్వా సహస్రాక్షః పురందరః,
ఉవాచ ప్రాంజలిర్వాక్యం దితిం బలనిషూదనః. ౭½
సర్వమేతద్యథోక్తం తే భవిష్యతి న సంశయః,
విచరిష్యంతి భద్రం తే దేవభూతాస్తవాత్మజాః. ౮½

ఏవం తౌ నిశ్చయం కృత్వా మాతాపుత్రౌ తపోవనే,
జగ్మతుస్త్రిదివం రామ కృతార్థావితి నశ్శ్రుతమ్. ౯½
ఏష దేశస్స కాకుత్స్థ మహేంద్రాధ్యుషితః పురా,
దితిం యత్ర తపస్సిద్ధామేవం పరిచచార సః. ౧౦½
ఇక్ష్వాకోస్తు నరవ్యాఘ్ర పుత్రః పరమధార్మికః,
అలంబుసాయాముత్పన్నో విశాల ఇతి విశ్రుతః. ౧౧½
తేన చాసీదిహ స్థానే విశాలేతి పురీ కృతా. ౧౨
విశాలస్య సుతో రామ హేమచంద్రో మహాబలః,
సుచంద్ర ఇతి విఖ్యాతో హేమచంద్రాదనంతరః. ౧౩
సుచంద్రతనయో రామ ధూమ్రాశ్వ ఇతి విశ్రుతః,
ధూమ్రాశ్వతనయశ్చాపి సృంజయస్సమపద్యత. ౧౪
సృంజయస్య సుతశ్శ్రీమాన్ సహదేవః ప్రతాపవాన్,
కుశాశ్వస్సహదేవస్య పుత్రః పరమధార్మికః. ౧౫

మునం దిరుగుచుండుఁగాక. మూఁడవవాఁడును మహాయశుం డై వాయు వను పేర నంతరిక్షమునం దిరుగులాడుఁగాక. ౫

దేవతాశ్రేష్ఠుండ వగు నింద్రుఁడా! నా కొడుకులం మిగిలిన నల్గురును నీయాజ్ఞం జేసి దేవత్వమునొంది నీవు 'మారుతః మారుతః' (ఏడ్వకు మేడ్వకుము) అని పలుకుటవలనం గలిగిన 'మారుతులు' అను పేరం బ్రసిద్ధు లై దిక్కులందు సంచరింతు రని దితి యింద్రునితోఁ జెప్పెను. ౬, ౬½

దితి చెప్పినమాటను విని వలాసురుం జంపిన సహస్రాక్షుం డగు నింద్రుఁడు చేమోడ్పుగీలించి దితిం జూచి యిట్లని చెప్పెను. ౭½

ఇదంతయుం నీవు చెప్పినట్లే నీకు జరుగంగలదు; సందియపడకుము. నీకు మంగళము గలుగుఁగాక; నీకొడుకు లందఱు దేవత్వముగలిగి సంచరింపఁగల రని యింద్రుఁడు దితితో ననెను. ౮½

రాముఁడా! తల్లియును గొడుకు నిట్లు తపోవనమందు నిశ్చయించుకొని కృతార్థు లై స్వర్గమునకుఁ బోయి రని మేము వినియున్నాము. ౯½

రాముఁడా! మును పింద్రుం డెచ్చటనుండి తపస్సిద్ధ యగు దితికిఁ బరిచర్యచేసెనో ఆకుశప్లవనమె యిది; ఇప్పుడు విశాలాపురి యను పేరునొందినది.

పురుషశ్రేష్ఠుండ వగు రాముఁడా! ఇక్ష్వాకువునకు విశాలుం డనెడు పరమధార్మికుం డగు పుత్రుం డలంబుసయందు జనించెను. ౧౧½

ఆవిశాలుండె యిచ్చట విశాల యను నీపట్టణమును నిర్మించెను. ౧౨

రాముఁడా! విశాలునకు మహాబలుం డగు హేమచంద్రుండు పుట్టెను; హేమచంద్రునకు సుచంద్రుండు కలిగెను. ౧౩

రాముఁడా! సుచంద్రునకు ధూమ్రాశ్వుం డని ప్రసిద్ధుం డైన కొడుకు జనించెను; ధూమ్రాశ్వునకు సృంజయుం డనువాఁడు పుట్టెను. ౧౪

సృంజయునకు సంపదయుఁ బరాక్రమమునుం గల సహదేవుం డను కొడుకు జన్మించెను; సహదేవునకుఁ బరమధార్మికుం డగు కుశాశ్వుం డనువాఁడు కలిగెను. ౧౫

కుశాశ్వస్య మహాతేజా సోమదత్తః ప్రతాపవాన్,
సోమదత్తస్య పుత్రస్తు కాకుత్స్థ ఇతి విశ్రుతః. ౧౬
తస్య పుత్రో మహాతేజా సంప్రత్యేష పురీమిమామ్,
ఆవసత్యమరప్రఖ్యస్సుమతిర్నామ దుర్జయః. ౧౭
ఇక్ష్వాకోస్తు ప్రసాదేన సర్వే వైశాలికా నృపాః,
దీర్ఘాయుషో మహాత్మానో వీర్యవంతస్సుధార్మికాః. ౧౮
ఇహాద్య రజనీం రామ సుఖం వత్స్యామహే వయమ్,
శ్వః ప్రభాతే నరశ్రేష్ఠ జనకం ద్రష్టుమర్హసి. ౧౯

సుమతిస్తు మహాతేజా విశ్వామిత్రముపాగతమ్,
శ్రుత్వా నరవరశ్రేష్ఠః ప్రత్యుద్గచ్ఛన్మహాయశాః. ౨౦
పూజాం చ పరమాం కృత్వా సోపాధ్యాయస్సబాంధవః,
ప్రాంజలిః కుశలం పృష్ట్వా విశ్వామిత్రమథాబ్రవీత్. ౨౧
ధన్యోస్మ్యనుగృహీతోస్మి యస్య మే విషయం మునిః,
సంప్రాప్తో దర్శనం చైవ నాస్తి ధన్యతరో మయా. ౨౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తచత్వారింశస్సర్గః.

అష్టచత్వారింశస్సర్గః

పృష్ట్వా తు కుశలం తత్ర పరస్పరసమాగమే,
కథాంతే సుమతిర్వాక్యం వ్యాజహార మహామునిమ్. ౧
ఇమౌ కుమారౌ భద్రం తే దేవతుల్యపరాక్రమౌ,
గజసింహగతీ వీరౌ శార్దూలవృషభోపమౌ. ౨
పద్మపత్రవిశాలాక్షౌ ఖడ్గతూణీధనుర్ధరౌ,

కుశాశ్వునకు మహాతేజుండును బరాక్రమశాలియునగు సోమదత్తుం డను పుత్త్రుండు కల్గెను; సోమదత్తునకుఁ గాకుత్థ్సుండను కుమారుఁడు జనించెను.

ఆకాకుత్థ్సునికొడుకు మహాపరాక్రమశాలి దేవసమానుఁడు జయింపఁ గూడనివాఁడు నగునీసుమతి యిప్పుడీ విశాలాపట్టణమందు వసించుచున్నాఁడు.

విశాలానగరాధిపతులగు రాజులందఱు ఇక్ష్వాకువు ప్రసాదంబునంజేసి దీర్ఘాయువును ధైర్యంబును వీర్యంబునుం గల్గి ధార్మికులై యుందురు. ౧౮

పురుషశ్రేష్ఠుండ వగు రాముఁడా! మన మిచ్చట నీరాత్రియంతయు సుఖముగా నుండుదము; రేపు ప్రాతఃకాలంబున జనకుం జూడఁ బోవచ్చు నని విశ్వామిత్త్రుఁడు రామునకుఁ జెప్పెను. ౧౯

రాజశ్రేష్ఠుండును మహాపరాక్రమశాలియును గొప్పకీర్తిగలవాఁడునగు సుమతి విశ్వామిత్రమహాముని వచ్చియున్నవాఁడని విని యెదుర్కొనెను. ౨౦

సుమతి ఋత్విజులను బంధువులనుంగూడి చక్కఁగాఁ బూజించి చేతులు మోడ్చి క్షేమం బడిగి విశ్వామిత్త్రుం జూచి యిట్లని చెప్పెను. ౨౧

విశ్వామిత్రమహాముని నాదేశంబునకువచ్చి నాకు దర్శనమిచ్చినందున నేను జాలఁ బుణ్యవంతుఁడనైతి. నాయందలి యనుగ్రహంబు స్థిరమైనది. నాతో సరియగు పుణ్యవంతుం డెవ్వండును లేఁడనిసుమతి విశ్వామిత్త్రునితోఁ జెప్పెను.

ఇది నలువదియేడవ సర్గము.

నలువదియెనిమిదవ సర్గము

అట్లు ఒండొరులు కలిసినపిదప క్షేమంబడిగి యామాట ముగిసినంతనె సుమతి విశ్వామిత్రమహామునితో ని ట్లని చెప్పెను. ౧

విశ్వామిత్రమహామునీ ! నీకు మంగళమగుఁగాక; ఈకుమారులిద్దఱు విష్ణుదేవునిఁబోని పరాక్రమంబు గలిగి గజసింహశార్దూలవృషభంబులరీతి నడుచుచు ఖడ్గమ్ము నమ్ములపొదియును ధనువును ధరియించి తామరరేకులుంబోలె

అశ్వినావివ రూపేణ సముపస్థితయౌవనౌ. ౩
యదృచ్ఛయైవ గాం ప్రాప్తౌ దేవలోకాదివామరౌ,
కథం పద్భ్యామిహ ప్రాప్తౌ కిమర్థం కస్య వా మునే. ౪

భూషయంతావిమం దేశం చంద్రసూర్యావివాంబరమ్,
పరస్పరస్య సదృశౌ ప్రమాణేంగితచేష్టితైః. ౫
కిమర్థంచ మునిశ్రేష్ఠ సంప్రాప్తౌ దుర్గమే పథి,
వరాయుధధరౌ వీరౌ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః. ౬
తస్య తద్వచనం శ్రుత్వా యథావృత్తం న్యవేదయత్,
సిద్ధాశ్రమనివాసం చ రాక్షసానాం వధం తథా. ౭

విశ్వామిత్రవచశ్శ్రుత్వా రాజా పరమహర్షితః,
అతిథీ పరమౌ ప్రాప్తౌ పుత్రౌ దశరథస్య తౌ. ౮
పూజయామాస విధివత్సత్కారార్హౌ మహాబలౌ. ౮½
తతః పరమసత్కారం సుమతేః ప్రాప్య రాఘవౌ,
ఉష్య తత్ర నిశామేకాం జగ్మతుర్మిథిలాం తతః. ౯½
తాం దృష్ట్వా మునయస్సర్వే జనకస్య పురీం శుభామ్,
సాధు సాధ్వితి శంసంతో మిథిలాం సమపూజయన్. ౧౦½

మిథిలోపవనే శూన్యమాశ్రమం దృశ్య రాఘవః,
పురాణం నిర్జనం రమ్యం పప్రచ్ఛ మునిపుంగవమ్. ౧౧½

శ్రీమదాశ్రమసంకాశం కిన్న్విదం మునివర్జితమ్,

విశాలంబులగు కండ్లుగలవారలై "సౌందర్యంబున నశ్వినులో" అనియెన్నందగి కొంచెముకొంచెముగా సమీపించుచున్నయౌవనంబు గలిగి తమయిచ్చచొప్పున దేవలోకంబునుండి భూమికేతెంచిన 'యమరులో' యన నొప్పుచున్నవారు; వీరలు కాలినడకచేనిచటికెట్లునడిచివచ్చిరి? ఎందుకో అకెవ్వనినిమిత్తమువచ్చిరి?

వీరలు దేహప్రమాణమునను ఇంగితాకారములనుఒకరినొకరు సరివచ్చు చు ఆకాశమును చంద్రసూర్యులుంబోలె నీదేశము నలంకరించుచున్నారు. ౫

మంచి యాయుధముల ధరించి పరాక్రమశాలురగు వీరలు ఎవ్వారికిని జొరరానిమార్గమున నేలవచ్చిరి; దీనినంతయు ఉన్నదున్నట్లు వినఁగోరెదను. ౬

సుమతి చెప్పినమాటవిని విశ్వామిత్రుండు తాను సిద్ధాశ్రమమందుండు టయు విఘ్నము సేయవచ్చిన రాక్షసులు రామలక్ష్మణులచేఁ జచ్చుటయు మిథిలకుఁ జనకు యాగముఁ జూడఁబోవుటయు నిదిమొదలుగా నడచినవృత్తాంతములం జెప్పెను. ౭

విశ్వామిత్రునిమాట విని సుమతి మిగుల సంతసమంది పూజార్హులును మహాబలులును శ్రేష్ఠులైనయతిథులునగు నాదశరథకుమారులయిన రామలక్ష్మణులను యథాశాస్త్రముగఁ బూజించెను. ౮, ౮½

అంత రామలక్ష్మణులు సుమతి చేసినపరమంబగు పూజను స్వీకరించి యచ్చట నొకరాత్రియుండి వేకువనులేచి మిథిలనుగూర్చి పోయిరి. ౯½

మునులందఱును ఆరామలక్ష్మణవిశ్వామిత్రులంజూచి "ఇట్టివారుపోవుట వలన మిథిలానగరి యెంతోపుణ్యముచేసి యుండవలయును" అని మంగళకరంబగు జనకునిపట్టణమైన మిథిలను కొనియాడిరి. ౧౦½

రాముండు మిథిలకుఁ జెంగటనుండు వనంబునందుఁ బురాతనంబును జనంబులుఁ బర్ణశాలలును లేనిదియును మనోహరమునగు నొకయాశ్రమంబు చూచి మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రునిట్లని యడిగెను. ౧౧½

భగవంతుఁడవైన విశ్వామిత్రుఁడా! ఇది యాశ్రమమువలె నగపడుచున్నది; ఇందు మునులెవ్వరును గానఁబడరు; ఇది యెద్ది? ఇది ప్రాచీనముగా

శ్రోతుమిచ్ఛామి భగవన్ కస్యాయం పూర్వ ఆశ్రమః. ౧౨॥
తచ్ఛ్రుత్వా రాఘవేణోక్తం వాక్యం వాక్యవిశారదః,
ప్రత్యువాచ మహాతేజా విశ్వామిత్రో మహామునిః. ౧౩॥
హంత తే కథయిష్యామి శృణు తత్త్వేన రాఘవ,
యస్యేదమాశ్రమపదం శప్తం కోపాన్మహాత్మనా. ౧౪॥

గౌతమస్య నరశ్రేష్ఠ పూర్వమాసీన్మహాత్మనః,
ఆశ్రమో దివ్యసంకాశస్సురైరపి సుపూజితః. ౧౫॥

స చేహ తప ఆతిష్ఠదహల్యాసహితః పురా,
వర్షపూగాననేకాంశ్చ రాజపుత్ర మహాయశః. ౧౬॥
తస్యాంతరం విదిత్వా తు సహస్రాక్షశ్శచీపతిః,
మునివేషధరోఽహల్యామిదం వచనమబ్రవీత్. ౧౭॥
ఋతుకాలం ప్రతీక్షంతే నార్థినస్సుసమాహితే,
సంగమం త్వహమిచ్ఛామి త్వయా సహ సుమధ్యమే. ౧౮॥

మునివేషం సహస్రాక్షం విజ్ఞాయ రఘునందన,
మతిం చకార దుర్మేధా దేవరాజకుతూహలాత్. ౧౯॥

అథాబ్రవీన్నరశ్రేష్ఠ కృతార్థేనాంతరాత్మనా. ౨౦

కృతార్థాఽస్మి సురశ్రేష్ఠ గచ్ఛ శీఘ్రమితః ప్రభో,

నున్నది; ఇది యెవ్వనియాశ్రమము! నేను వినఁగోరెదనని రాముం డడిగెను.

రాముండు చెప్పినమాటనువిని మాటలుచెప్పుటయందు సమర్థుండు మహాప్రభావుండు నగు విశ్వామిత్రమహాముని యిట్లని బదులుచెప్పెను. ౧౩

రాముఁడా! (అహల్యను దరింపఁజేయుకాలము సమీపించెను గావున) సంతోషము! ఈయాశ్రమ మెవ్వనిదో; ఎవ్వనిచే నిది కోపంబున శపింపఁబడెనో; ఆమహాపురుషుని సరిగాఁజెప్పెదను వినుము. ౧౪

పురుషశ్రేష్ఠుండవయిన రాముఁడా! మునుపిది మహాత్ముండగు గౌతముని యాశ్రమమై యాశ్రమములలో శ్రేష్ఠమై దేవతలచేతనుం బూజింపఁబడుచుండినది. ౧౫

గొప్పకీర్తిగల రాజపుత్రుండవగు రాముఁడా! మున్నా గౌతముండిచట నహల్యంగూడి పెక్కువత్సరంబులు తపంబుచేసెను. ౧౬

సహస్రాక్షుండగు దేవేంద్రుండు ఆగౌతముండు లేకుండుట నెఱింగి గౌతముని యట్లు వేషంబుధరించి యహల్యంజూచి యిట్లని చెప్పెను. ౧౭

బ్రహ్మదేవునిచేతఁ జక్కఁగా నిర్మింపఁబడిన యతిసుందరి యగుదానా! కాముకులు ఇచ్చచొప్పునం గ్రీడింతురుగాని ఋతుకాలము నెదురుచూడరు; మంచి నడుముగల యహల్యా! నేను నీతోటి సంగమముమాత్రమే కోరుచున్నాను. (నాకు నీయందుఁ బుత్రోత్పత్తి యక్కఱలేదు. కావున ఋతుకాలము నెదురుచూడవలసినది లేదు.) అని యింద్రుం డహల్యతోఁజెప్పెను. ౧౮

రాముఁడా! దుర్బుద్ధియగు నాయహల్య "ఇంద్రుండు గౌతమవేషముఁబూని వచ్చియున్నాఁడని యెఱింగియు "దేవతాప్రభుండగు నింద్రునియందలి బహుమానంబునం జేసి సమ్మతించెను. ౧౯

పురుషశ్రేష్ఠుండగు రాముఁడా! అట్లు క్రీడించినవెనుక నాయహల్య కృతకృత్యురాలై యింద్రునింజూచి యిట్లని చెప్పెను. ౨౦

లోకనాయకుండవు దేవతాశ్రేష్ఠుండవగు దేవేంద్రుఁడా! నేను కృతార్థురాలనైతిని; నీ విచ్చటనుండి శీఘ్రముగఁబొమ్ము; నీవు దేవేశ్వరుండవు

ఆత్మానం మాం చ దేవేశ సర్వథా రక్ష మానద. ౨౧

ఇన్ద్రస్తు ప్రహసన్ వాక్యమహల్యామిదమబ్రవీత్,
సుశ్రోణి పరితుష్టోఽస్మి గమిష్యామి యథాగతమ్. ౨౨

ఏవం సంగమ్య తు తయా నిశ్చక్రామోటజాత్తతః,
స సంభ్రమాత్త్వరన్ రామ శంకితో గౌతమం ప్రతి. ౨3
గౌతమం సందదర్శాథ ప్రవిశన్తం మహామునిమ్,
దేవదానవదుర్ధర్షం తపోబలసమన్వితమ్. ౨౪
తీర్థోదకపరిక్లిన్నం దీప్యమానమివానలమ్,
గృహీతసమిధం తత్ర సకుశం మునిపుంగవమ్. ౨౫
దృష్ట్వా సురపతిస్త్రస్తో వివర్ణవదనోఽభవత్. ౨౫½

అథ దృష్ట్వా సహస్రాక్షం మునివేషధరం మునిః,
దుర్వృత్తం వృత్తసంపన్నో రోషాద్వచనమబ్రవీత్. ౨౬½
మమ రూపం సమాస్థాయ కృతవానసి దుర్మతే,
అకర్తవ్యమిదం తస్మాద్విఫలస్త్వం భవిష్యసి. ౨౭½
గౌతమేనైవముక్తస్య సరోషేణ మహాత్మనా,
పేతతుర్వృషణౌ భూమౌ సహస్రాక్షస్య తత్క్షణాత్. ౨౮½
తథా శప్త్వా స వై శక్రమహల్యామపి శప్తవాన్. ౨౯

ఇహ వర్షసహస్రాణి బహూని త్వం నివత్స్యసి. ౨౯½
వాయుభక్షా నిరాహారా తప్యన్తీ భస్మశాయినీ,
అదృశ్యా సర్వభూతానామాశ్రమేఽస్మిన్నివత్స్యసి. ౩౦½

మాసమునిచ్చువాఁడవు నిన్నును నన్నును ఎల్లప్పుడు రక్షించుకొనుమని యహల్య యింద్రునితోఁ జెప్పెను. ౨౧

ఇంద్రుండును నవ్వుచు అహల్యంజూచి మంచిపిఱుదులుగల సుందరి వగు నహల్యా! నేను సంతుష్టుండ నైతిని; వచ్చినదారిని బోయెదనని యింద్రుం డహల్యతోఁ జెప్పెను. ౨౨

ఇంద్రుం డిట్లహల్యతోఁ గ్రీడించి యంత భయంబున గౌతముండు వచ్చునేమోయని శంకించుచు వేగిరముగాఁ బర్ణశాలనుండి బయలువెడలెను. ౨౩

అంత నాయాశ్రమమందు దేవతలకును దానవులకును ధర్షింపఁగూడని వాఁడును తపోబలంబుతోఁ గూడినవాఁడు నగు గౌతమమహాముని నదీతీర్థమందు స్నానముచేసి మండుచున్ననిప్పువోలె నొప్పుచు సమిధలును దర్భలును గ్రహించి యప్పుడు ప్రవేశింపఁగా నతని దేవేంద్రుండు చూచెను. ౨౪, ౨౫

గౌతముంజూడఁగానే దేవేంద్రుని మొగంబు భయంబున వెల్లఁ బాఱెను. ౨౫½

అంత సదాచారసంపన్నుండగు గౌతముండు మునివేషముధరించి దురాచారముగావించిన యింద్రునిజూచి రుష్టుండై యిట్లని చెప్పెను. ౨౬½

దుర్బుద్ధీ! నారూపమువహించి చేయరాని యీపనిని జేసితివి; కాఁబట్టి నీవృషణములు దునిసిపడుఁగాక అని గౌతముం డింద్రునితోననెను. ౨౭½

ఇట్లు మహాత్ముండగు గౌతముండు కోపంబునం జెప్పఁగానే దేవేంద్రుని వృషణంబు లాక్షణమె నేలంబడినవి. ౨౮½

ఆగౌతముం డట్లు దేవేంద్రుని శపించి యహల్యనుంగూడ నిట్లని శపించెను. ౨౯

నీవీయాశ్రమమందుఁ బెక్కువేలేండ్లు వాసము సేయుదువు. ౨౯½

నీవీయాశ్రమమందు వాయుభక్షణము సేయుచు ఆహారము విడిచి తపంబు గావింపుచు భస్మంబునంబరుండి సమస్తప్రాణులకును గానిపింపని దానవై యుండఁగలవు. ౩౦½

యదా చైతద్వనం ఘోరం రామో దశరథాత్మజః,
ఆగమిష్యతి దుర్ధర్షస్తదా పూతా భవిష్యసి. ౩౧

తస్యాతిథ్యేన దుర్వృత్తే లోభమోహవివర్జితా,
మత్సకాశే ముదా యుక్తా స్వం వపుర్ధారయిష్యసి. ౩౨

ఏవముక్త్వా మహాతేజా గౌతమో దుష్టచారిణీమ్. ౩౩
ఇమమాశ్రమముత్సృజ్య సిద్ధచారణసేవితే,
హిమవచ్ఛిఖరే పుణ్యే తపస్తేపే మహాతపాః. ౩౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టచత్వారింశస్సర్గః.

ఏకోనపంచాశస్సర్గః

అఫలస్తు తతశ్శక్రో దేవానగ్నిపురోగమాన్,
అబ్రవీత్త్రస్తవదనస్సర్షిసంఘాన్ సచారణాన్. ౧

కుర్వతా తపసో విఘ్నం గౌతమస్య మహాత్మనః,
క్రోధముత్పాద్య హి మయా సురకార్యమిదం కృతమ్. ౨
అఫలో ఽస్మి కృతస్తేన క్రోధాత్సా చ నిరాకృతా,
శాపమోక్షేణ మహతా తపో ఽస్యాపహృతం మయా. ౩
తస్మాత్సురవరాస్సర్వే సర్షిసంఘాస్సచారణాః,
సురసాహ్యకరం సర్వే సఫలం కర్తుమర్హథ. ౪
శతక్రతోర్వచశ్శ్రుత్వా దేవాస్సాగ్నిపురోగమాః,
పితృదేవానుపేత్యాహుస్సహ సర్వైర్మరుద్గణైః. ౫

ఎప్పుడు దుర్ధర్షుండును దశరథుని పుత్త్రుండునగు రాముండు మును లెవ్వరును లేనందున భయంకరంబగు నీయాశ్రమంబునకు వచ్చునో అప్పుడు నీవు పరిశుద్ధవయ్యెదవు. ౩౧

దురాచారముగల యహల్యా! ఆరామున కతిథిసత్కారముచేసి దానిచే లోభమోహంబులు వీడి నాయెదుట సంతోషంబున మరల నీదగు రూపంబు దాల్పఁగలవని గౌతముం డహల్యను శపియించెను. ౩౨

అధికమయిన తపస్సును బ్రభావంబునుంగల గౌతముండు దురాచారము గావించిన యహల్య నిట్లు శపించి యీయాశ్రమంబు విడిచి సిద్ధులు చారణులు మొదలగువారిచే సేవింపఁబడినదియై పుణ్యంబైన హిమవత్పర్వతము శిఖరమందుఁ దపంబుగావించెను. ౩౩, ౩౪

ఇది నలువదియెనిమిదవ సర్గము.

నలువదితొమ్మిదవ సర్గము

అంత దేవేంద్రుండు తనవృషణములు పోఁగొట్టుకొని భయంబున దైన్యంబునొందిన ముఖంబుతో ఋషులను జారణులను అగ్ని మున్నగు దేవతలనుం జూచి యిట్లని చెప్పెను. ౧

నేను మహాత్ముండగు గౌతమునకుఁ గోపముపుట్టించి తపోవిఘ్నము చేసి దేవతాకార్యమును జేసినవాఁడనైతిని. ౨

ఆగౌతముండు కోపంబున నన్ను వృషణములు లేనివానిఁగా జేసి యహల్యను బరిత్యజించెను; ఇట్లు గొప్పశాపం బొసంగుటంజేసి యతని తపంబు తఱుగుటవలన నే నతనితపస్సు నపహరించినవాఁడనైతిని. ౩

అందువలన దేవతలారా! మీరందఱు ఋషులను జారణులనుంగూడి మీకు సాహాయ్యముచేసిన నాకు వృషణంబులు గల్గునట్లు చేయవలయునని ఇంద్రుండు దేవతలతోఁ జెప్పెను. ౪

ఇంద్రుండు చెప్పినమాట విని యగ్ని మున్నగుదేవతలు సమస్తవాయువులంగూడి పితృదేవతలయొద్దకుఁ బోయి యిట్లని జెప్పిరి. ౫

అయం మేషస్సవృషణశ్శక్రో హ్యవృషణః కృతః,
మేషస్య వృషణౌ గృహ్య శక్రాయాఽఽశు ప్రయచ్ఛథ. ౬

అఫలస్తు కృతో మేషః పరాం తుష్టిం ప్రదాస్యతి,
భవతాం హర్షణార్థాయ యేచ దాస్యంతి మానవాః. ౭

అగ్నేస్తు వచనం శ్రుత్వా పితృదేవాస్సమాగతాః,
ఉత్పాట్య మేషవృషణౌ సహస్రాక్షే న్యవేశయన్. ౮

తదాప్రభృతి కాకుత్స్థ పితృదేవాస్సమాగతాః,
అఫలాన్ భుంజతే మేషాన్ ఫలైస్తేషామయోజయన్. ౯

ఇంద్రస్తు మేషవృషణస్తదాప్రభృతి రాఘవ,
గౌతమస్య ప్రభావేన తపసశ్చ మహాత్మనః. ౧౦
తదాగచ్ఛ మహాతేజ ఆశ్రమం పుణ్యకర్మణః,
తారయైనాం మహాభాగామహల్యాం దేవరూపిణీమ్. ౧౧

విశ్వామిత్రవచశ్శ్రుత్వా రాఘవస్సహలక్ష్మణః,
విశ్వామిత్రం పురస్కృత్య తమాశ్రమమథావిశత్. ౧౨
దదర్శ చ మహాభాగాం తపసా ద్యోతితప్రభామ్,
లోకైరపి సమాగమ్య దుర్నిరీక్ష్యాం సురాసురైః. ౧౩
ప్రయత్నాన్నిర్మితాం ధాత్రా దివ్యాం మాయామయీమివ,
సతుషారావృతాం సాభ్రాం పూర్ణచంద్రప్రభామివ. ౧౪
మధ్యేఽంభసో దురాధర్షాం దీప్తాం సూర్యప్రభామివ. ౧౫

మీకు యాగమందు భాగార్థముగాఁ గల్పితంబగు నీమేషంబు వృషణ ములు గలది; ఇంద్రుని వృషణములు పోయినవి; కాఁబట్టి ఈమేషము వృషణ ములందీసి త్వరగా నింద్రున కిచ్చివేయుఁడు. ౬

ఈమేషము వృషణములులేనిదిగాఁ జేయఁబడినను మీ కధికమైన సంతోషము సేయును; మిమ్ముల సంతోషపెట్టుటకై దీనినిచ్చువారును మీ కధికమైన సంతోషము చేసినవార లగుదురని దేవతలు చెప్పిరి. ౭

అగ్ని మున్నగు దేవతలమాటవిని హవిర్భాగమును గ్రహించుటకై యాగభూమికి వచ్చియున్న పితృదేవతలు మేష వృషణంబులం బెఱికి ఇంద్రున కిచ్చిరి. ౮

రాముఁడా! అదిమొదలు పితృదేవతలు హవిర్భాగార్థమువచ్చి వృషణ ములులేని మేషముల భుజించెదరు; అయిన నవి యొసంగువారికి వృషణములు గల మేషముల నొసంగినఫలము నిచ్చెదరు. ౯

రాముఁడా! అదిమొదలు మహాత్ముండగు గౌతముని తపోమహిమచేత దేవేంద్రుండుమాత్రము మేషవృషణుం డయ్యెను. ౧౦

మహాప్రభావుండగు రాముఁడా! నీవే యహల్యాశాపమును బోఁగొట్టఁ దగినవాఁడవు కావున పుణ్యకర్ముండగు గౌతమముని యాశ్రమమునకు రమ్ము. మహాభాగురాలును దేవతలవంటి రూపముగలదియు నగు నీయహల్యకు శాప విముక్తిం జేయుఁమని విశ్వామిత్రుఁడు రామునకుం జెప్పెను. ౧౧

విశ్వామిత్రమహాముని చెప్పినదివిని రాముండు లక్ష్మణుంగూడి విశ్వా మిత్రమున్నిడికొని యాగౌతమాశ్రమముఁ బ్రవేశించెను. ౧౨

రాముఁడు మహాభాగ్యురాలును తపంబుచే రెట్టించినకాంతిగలిగి మను ష్యులుగాని దేవతలుగాని యసురులుగాని సమీపమునకుఁబోయి చూడ నలవి గాకుండునదియును బ్రహ్మదేవుని చే మహోద్యోగంబున నిర్మింపఁబడి దివ్యరూపం బున మాయామయి యని యెన్నఁదగియుండునదియు తీఁగెలలోఁ బువ్వుం బులలో మఱుఁగుపడియుండుటం జేసి మేఘంబు లిట్టిటు దిరుగఁగా మంచునం గప్పఁబడియుండు నిండుచందురు మేనికాంతియుంబోలెఁ గన్పట్టుచు సౌమ్యా

సా హి గౌతమవాక్యేన దుర్నిరీక్ష్యా బభూవ హ,
త్రయాణామపి లోకానాం యావద్రామస్య దర్శనమ్. ౧౫½
శాపస్యాంతముపాగమ్య తేషాం దర్శనమాగతా. ౧౬

రాఘవౌ తు తత స్తస్యాః పాదౌ జగృహతు స్తదా. ౧౬½
స్మరంతీ గౌతమవచః ప్రతిజగ్రాహ సా చ తౌ. ౧౭

పాద్యమర్ఘ్యం తథాఽఽతిథ్యం చకార సుసమాహితా,
ప్రతిజగ్రాహ కాకుత్థ్సో విధిదృష్టేన కర్మణా. ౧౮
పుష్పవృష్టిర్మహత్యాసీద్దేవదుందుభినిస్స్వనైః,
గంధర్వాప్సరసాం చైవ మహానాసీత్సమాగమః. ౧౯
సాధు సాధ్వితి దేవాస్తామహల్యాం సమపూజయన్,
తపోబలవిశుద్ధాంగీం గౌతమస్య వశానుగామ్. ౨౦
గౌతమోఽపి మహాతేజా అహల్యాసహితస్సుఖీ,
రామం సంపూజ్య విధివ త్తప స్తేపే మహాతపాః. ౨౧

రామోఽపి పరమాం పూజాం గౌతమస్య మహామునేః,
సకాశాద్విధివత్ప్రాప్య జగామ మిథిలాం తతః. ౨౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకోనపంచాశస్సర్గః.

మై చూడ నలవిగాకుండుటవలన జలమధ్యంబునం బ్రతిబింబించిన సూర్య కాంతియుం బోలెం బ్రకాశించుచున్న యాయహల్యం జూచెను. ౧౩,౧౪

ఆయహల్య గౌతమవాక్యంబున రామదర్శన మగునంతవఱకును ముల్లోకంబులనుండువారికి నదృశ్య యై యుండెను. ౧౫

ఇప్పుడు శాపముతీఱినది కాంబట్టి అహల్య [యందఱకును గనఁబడు చున్నది. ౧౬

అంత నప్పుడు రామలక్ష్మణు లాయహల్యపాదములకు నమస్కరించిరి.

అహల్యయును గౌతముఁడు "రాముఁ డీయాశ్రమమునకు రాగానే నీవు శాపముక్త వగుదువు. మఱియు నతని కాతిథ్యమిచ్చుటంజేసి పరిశుద్ధ వగుదువు" అని తనతోఁ జెప్పినమాటను దలంచి రామలక్ష్మణులం బూజించు టకై ప్రతిగ్రహించెను. ౧౭

అహల్య మిక్కిలియు నెచ్చరికతోఁ బాద్యమునర్ఘ్యము నాతిథ్యమును రామున కొసంగెను; రాముఁడును వానిని యథావిధిగఁ బ్రతిగ్రహించెను.

అప్పుడు దేవతలు భేరులు వాయించిరి; పూలవాన గురిసినది; గంధ ర్వులు నప్సరసలును ఆటపాటలు గావించిరి. ౧౯

దేవతలు తపోబలంబునఁ బరిశుద్ధయై గౌతమునిశాసనంబునకు లోఁబడి యున్న యాయహల్యంజూచి "లెస్సలెస్స" అని కొనియాడిరి. ౨౦

మహాతపస్వియు మహాప్రభావుండునగు గౌతమమహామునియును రామాగమనము విని యచ్చటికివచ్చి యహల్యంగూడి సుఖియై యథావిధిని రామునిం బూజించి తపంబు గావించుచుండెను. ౨౧

రాముండును గౌతమమహాముని చేసిన గొప్పపూజను యథావిధిగఁ బ్రతిగ్రహించి యామిథిలకుఁ బోయెను. ౨౨

ఇది నలుబదితొమ్మిదవ సర్గము.

పఞ్చాశస్సర్గః.

తతః ప్రాగుత్తరాం గత్వా రామస్సౌమిత్రిణా సహ,
విశ్వామిత్రం పురస్కృత్య యజ్ఞవాటముపాగమత్. ౧
రామస్తు మునిశార్దూలమువాచ సహలక్ష్మణః. ౧½

సాధ్వీ యజ్ఞసమృద్ధిర్హి జనకస్య మహాత్మనః. ౨
బహూనీహ సహస్రాణి నానాదేశనివాసినామ్,
బ్రాహ్మణానాం మహాభాగ వేదాధ్యయనశాలినామ్. ౩
ఋషివాటాశ్చ దృశ్యంతే శకటీశతసంకులాః. ౩½

దేశో విధీయతాం బ్రహ్మన్ యత్ర వత్స్యామహే వయమ్. ౪

రామస్య వచనం శ్రుత్వా విశ్వామిత్రో మహామునిః,
నివేశమకరోద్దేశే వివిక్తే సలిలాయుతే. ౫
విశ్వామిత్రమనుప్రాప్తం శ్రుత్వా స నృపతిస్తదా,
శతానందం పురస్కృత్య పురోహితమనిందితమ్. ౬
ప్రత్యుజ్జగామ సహసా వినయేన సమన్వితః. ౬½
ఋత్విజోఽపి మహాత్మానస్త్వర్ఘ్యమాదాయ సత్వరమ్,
విశ్వామిత్రాయ ధర్మేణ దదుర్మంత్రపురస్కృతమ్. ౭½
ప్రతిగృహ్య చ తాం పూజాం జనకస్య మహాత్మనః,
పప్రచ్ఛ కుశలం రాజ్ఞో యజ్ఞస్య చ నిరామయమ్. ౮½

సతాంశ్చాపి మునీన్ పృష్ట్వా సోపాధ్యాయపురోధసః,
యథాన్యాయం తతస్సర్వైస్సమాగచ్ఛత్ప్రహృష్టవత్. ౯½

ఏబదియవ సర్గము

రాముండు లక్ష్మణుంగూడి యీశానదిశనుగూర్చి వెళ్లి విశ్వామిత్రు ముందిడుకొని జనకునియాగశాలం బ్రవేశించెను. ౧.

రాముండును లక్ష్మణుండును మునిశ్రేష్ఠుం డగువిశ్వామిత్రుం జూచి యిట్లని చెప్పిరి. ౧½

మహాత్ముండగు జనకునియాగసంభారసామగ్రి చాలఁజక్కఁగా నున్నది.

మహాభాగుండ వగువిశ్వామిత్రుఁడా! ఈయాగశాలయందు నానా దేశ వాసులును వేదముల నధ్యయనించినవారు నగుబ్రాహ్మణోత్తములు పెక్కు వేలమంది యున్నారు; లెక్కలేనిబండ్లు నిలిపియుండుటంజేసి యిఱుకగ్గి యుండు ఋషిస్థానములును గనపడుచున్నది. ౩,౩½

బ్రాహ్మణుఁడవైన విశ్వామిత్రుఁడా! మన మెచ్చట నివసింపవచ్చునో; అట్టిప్రదేశము నేర్పఱచుము అని రామలక్ష్మణులు విశ్వామిత్రునకుఁ జెప్పిరి.

రాముఁడు చెప్పినదివిని విశ్వామిత్రమహాముని జనసమ్మర్దములేనందునఁ బరిశుద్ధమును సమీపమందు జలముగల్గినదియు నగుస్థానమందు విడిఁదిచేసెను.

ఆ జనకమహారా జప్పుడు విశ్వామిత్రుండు వచ్చియున్నవాఁ డని విని ఆనిందితుండును బురోహితుండునగు శతానందు ముందిడుకొని వినయంబున శీఘ్రముగా విశ్వామిత్రు నెదుర్కొనెను. ౬,౬½

జనకునిఋత్విజులు మహాత్ములగువారు వేగముగాఁ బూజాద్రవ్యము గొనివచ్చి ధర్మపద్ధతిని సమంత్రకంబుగా విశ్వామిత్రున కొసంగిరి. ౭½

విశ్వామిత్రుండు మహాత్ముం డగుజనకుండు చేసినపూజం బ్రతిగ్రహించి జనకుంజూచి "నీకు క్షేమమా? నీయాగము నిర్విఘ్నముగ జరుగుచున్నదా!" అని యడిగెను. ౮½

విశ్వామిత్రుండు ఋత్విజులు పురోహితుఁడును మొదలగు నామునులనుం గ్రమంబునఁ గుశలంబడిగి యంత నందఱితోఁగూడ సంతోషంబున నుండెను. ౯½

అథ రాజా మునిశ్రేష్ఠం కృతాంజలిరభాషత,
ఆసనే భగవానాస్తాం సహైభిర్మునిపుంగవైః. ౧౦½

జనకస్య వచశ్శ్రుత్వా నిషసాద మహామునిః. ౧౧
పురోధా ఋత్విజశ్చైవ రాజా చ సహమంత్రిభిః. ౧౧½

ఆసనేషు యథాన్యాయముపవిష్టాన్ సమంతతః,
దృష్ట్వా స నృపతి స్తత్ర విశ్వామిత్రమథాబ్రవీత్. ౧౨½
అద్య యజ్ఞసమృద్ధిర్మే సఫలా దైవతైః కృతా,
అద్య యజ్ఞఫలం ప్రాప్తం భగవద్దర్శనాన్మయా. ౧౩½

ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మి యస్య మే మునిపుంగవ,
యజ్ఞోపసదనం బ్రహ్మన్ ప్రాప్తోఽసి మునిభిస్సహ. ౧౪½

ద్వాదశాహంతు బ్రహ్మర్షే శేషమాహుర్మనీషిణః,
తతో భాగార్థినో దేవాన్ ద్రష్టుమర్హసి కౌశిక. ౧౫½

ఇత్యుక్త్వా మునిశార్దూలం ప్రహృష్టవదన స్తదా,
పున స్తం పరిపప్రచ్ఛ ప్రాంజలిః ప్రణతో నృపః. ౧౬½

ఇమౌ కుమారౌ భద్రం తే దేవతుల్యపరాక్రమౌ. ౧౭
గజసింహగతీ వీరౌ శార్దూలవృషభోపమౌ,
పద్మపత్రవిశాలాక్షౌ ఖడ్గతూణీధనుర్ధరౌ. ౧౮
అశ్వినావివ రూపేణ సముపస్థితయౌవనౌ,
యదృచ్ఛయైవ గాం ప్రాప్తౌ దేవలోకాదివామరౌ. ౧౯

అంత జనకమహారాజు చేతులు మోగిడ్చి మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుంజూచి "భగవంతుండవగు నీవీమునివర్యులతోఁ గూడ నాసనంబునం గూర్చుండుము" అని చెప్పెను. ౧౦½

జనకుండు చెప్పినదివిని విశ్వామిత్రమహాముని కూర్చుండెను. ౧౧

అంతఁ బురోహితుం డగు శతానందుండును ఋత్విజు లగు మునులును గూర్చుండిరి; మంత్రులతో జనకుండును గూర్చుండెను. ౧౧½

అంత నాజనకుండు ఆసనంబులఁ గ్రమంబుగాఁ గూర్చుండిన మునుల నందఱంగని యందు విశ్వామిత్రుంజూచి యిట్లని చెప్పెను. ౧౨½

నేను సమగ్రముగాఁ జేసిన యాగముల ఫలం బిప్పుడు దేవతలు నాకొసంగిరి; ఇప్పుడు నేను భగవంతుఁ డగు నిన్నుఁ జూచుటవలన యాగఫలంబు నొందితి. ౧౩½

మునిశ్రేష్ఠుం డగు విశ్వామిత్రుఁడా! నీవు మునులతోఁగూడ నాయాగశాలకు వచ్చుటంజేసి నేనుబుణ్యవంతుడనైతిని; నాయందలి యనుగ్రహంబు దెల్లం బయినది. ౧౪½

బ్రహ్మర్షివగు విశ్వామిత్రుఁడా! ఇంకం బండ్రెండు దినములె యాగపూర్తికి మిగిలినవని పండితులు చెప్పుచున్నారు; నీవంతవఱకుండి యాపై నిహావిర్భాగమును గోరివచ్చిన దేవతలంజూడవలయును అని విశ్వామిత్రునకుఁ జెప్పెను.

జనకుండట్లు మునిశ్రేష్ఠుం డగువిశ్వామిత్రునితోఁ జెప్పి సంతోషంబునొంది చేతులుమోగిడ్చి నమస్కరించి మరల నావిశ్వామిత్రునిజూచి యిట్లని యడిగెను. ౧౬½

విశ్వామిత్రమహామునీ! నీకు మంగళము గలుగుఁగాక; ఈకుమారులిద్దఱు విష్ణుదేవునింబోని పరాక్రమంబుగలిగి గజసింహశార్దూల వృషభంబుల రీతి నడుచుచు ఖడ్గము నమ్ములపొదియు ధనువును ధరియించి తామరరేకులంబోలె విశాలంబు లగు కండ్లుగలవారలై సౌందర్యంబున "నశ్వినులో" యని యెన్నందగి కొంచెము కొంచెముగా సమీపించుచున్న యౌవనంబును గలిగి తమయిచ్చచొప్పున దేవలోకంబునుండి భూలోకంబున కేతెంచిన

కథం పద్భ్యామిహ ప్రాప్తౌ కిమర్థం కస్యవా మునే. ౧౯½

వరాయుధధరౌ వీరౌ కస్య పుత్రౌ మహామునే. ౨౦

భూషయంతావిమం దేశం చంద్రసూర్యావివాంబరమ్,
పరస్పరస్య సదృశౌ ప్రమాణేంగితచేష్టితైః. ౨౧
కాకపక్షధరౌ వీరౌ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః. ౨౧½

తస్య తద్వచనం శ్రుత్వా జనకస్య మహాత్మనః,
న్యవేదయన్మహాత్మానౌ పుత్రౌ దశరథస్య తౌ. ౨౨½

సిద్ధాశ్రమనివాసం చ రాక్షసానాం వధం తథా. ౨౩
తచ్చాగమనమవ్యగ్రం విశాలాయాశ్చ దర్శనమ్,
అహల్యాదర్శనం చైవ గౌతమేన సమాగమమ్. ౨౪
మహాధనుషి జిజ్ఞాసాం కర్తుమాగమనం తథా,
ఏతత్సర్వం మహాతేజా జనకాయ మహాత్మనే. ౨౫
నివేద్య విరరామాథ విశ్వామిత్రో మహామునిః. ౨౫½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చాశస్సర్గః.

ఏకపఞ్చాశస్సర్గః

తస్య తద్వచనం శ్రుత్వా విశ్వామిత్రస్య ధీమతః,
హృష్టరోమా మహాతేజాశ్శతానందో మహాతపాః. ౧
గౌతమస్య సుతో జ్యేష్ఠస్తపసా ద్యోతితప్రభః,
రామసందర్శనాదేవ పరం విస్మయమాగతః. ౨

“యమరులో” యన నొప్పుచున్నవారు; వీరలు కాలినడకచే నిచటికెట్లు నడచివచ్చిరి? ఎందుకొఱ కెవ్వనినిమిత్తము వచ్చిరి. ౧౮-౧౯॥

విశ్వామిత్రమహామునీ! వీరలు శ్రేష్ఠములగు నాయుధముల ధరించి పరాక్రమశాలురై యున్నవారు; వీర లెవ్వనికొడుకులు? ౨౦

వీరలు దేహప్రమాణమునను ఇంగితాకారములను ఒకరికొకరు సరి వచ్చుచు పిల్లజుట్టుగలిగి పరాక్రమశాలులై యాకాశంబును జంద్రసూర్యులంబోలె నీయాగశాల నలంకరించుచున్నారు; కావున వీరివృత్తాంతమును ఉన్నదున్నట్లు వినఁగోరెద నని జనకుండు విశ్వామిత్రు నడిగెను. ౨౧,౨౧॥

విశ్వామిత్రుండు మహాత్ముం డగు జనకమహారాజుమాట విని “వీరలు మహాత్ములు దశరథమహారాజు కొడుకులు” అని రామలక్ష్మణుల నతనికిఁ దెల్పెను. ౨౨॥

మహాప్రభావుం డగు విశ్వామిత్రమహాముని రామలక్ష్మణులు తనతో సిద్ధాశ్రమమునకు వచ్చుటయు నచ్చట రాక్షసులంజంపుటయు రాక్షసులు వ్యాపించియుండు నరణ్యమార్గంబున నిర్భయంబుగ వచ్చుటయు విశాలానగరిం జూచుటయు అహల్యను జూచుటయు గౌతమునిఁ గనుంగొనుటయు జనకు నింటనుండు శివధనుస్సెంతటిదో పరీక్షింప మిథిలకే తెంచుటయు నీవృత్తాంత మంతయు సవిస్తరంబుగా మహాత్ముండగు జనకునకుం దెల్పి యంతనూరకుండెను.

ఇది యేబదియవ సర్గము.

ఏబదియొకటవ సర్గము

బుద్ధిమంతుండగు విశ్వామిత్రుఁడు చెప్పినదివిని, గౌతమునిజ్యేష్ఠకుమారుండును తపంబున కెట్టించినదేహకాంతిగలవాఁడును మహాప్రభావుండును అధికమైనతపంబును గలవాఁడునగు శతానందుండు గగుర్పాటునొంది యతిమానుషుండగు రామునింజూచినమాత్రనే మిక్కిలియు నాశ్చర్యంబునొందెను.

స తౌ నిషణ్ణౌ సంప్రేక్ష్య సుఖాసీనౌ నృపాత్మజౌ,
శతానందో మునిశ్రేష్ఠం విశ్వామిత్రమథాబ్రవీత్. 3

అపితే మునిశార్దూల మమ మాతా యశస్వినీ,
దర్శితా రాజపుత్రాయ తపో దీర్ఘముపాగతా. ౪

అపి రామే మహాతేజా మమ మాతా యశస్వినీ,
వన్యైరుపాహరత్పూజాం పూజార్హే సర్వదేహినామ్. ౫

అపి రామాయ కథితం యథా వృత్తం పురాతనమ్,
మమ మాతు ర్మహాతేజో దైవేన దురనుష్ఠితమ్. ౬

అపి కౌశిక భద్రం తే గురుణా మమ సంగతా,
మమ మాతా మునిశ్రేష్ఠ రామసందర్శనాదితః. ౭

అపి మే గురుణా రామః పూజితః కుశికాత్మజ,
ఇహాగతో మహాతేజాః పూజాం ప్రాప్తో మహాత్మనః. ౮

అపి శాంతేన మనసా గురుర్మే కుశికాత్మజ,
ఇహాఽగతేన రామేణ ప్రయతేనాభివాదితః. ౯

తచ్ఛ్రుత్వా వచనం తస్య విశ్వామిత్రో మహామునిః,
ప్రత్యువాచ శతానందం వాక్యజ్ఞో వాక్యకోవిదమ్. ౧౦

నాతిక్రాంతం మునిశ్రేష్ఠ యత్కర్తవ్యం కృతం మయా,
సంగతా మునినా పత్నీ భార్గవేణేవ రేణుకా, ౧౧

తచ్ఛ్రుత్వా వచనం తస్య విశ్వామిత్రస్య భాషితమ్,
శతానందో మహాతేజా రామం వచనమబ్రవీత్. ౧౨

ఆ శతానందుండు సుఖంబుగాఁ గూర్చుండియున్న రాచకొమరులగు రామలక్ష్మణులంజూచి మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రునితో నిట్లని చెప్పెను. 3

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్రుఁడా! నీవు దీర్ఘతపస్సు చేసినదియు యశస్వినియు నాతల్లియునైన యహల్యను రామునకుఁ జూపితివా? ౪

మహాప్రభావయును యశస్వినియునగు నాతల్లియైనయహల్య సమస్త ప్రాణులకును బూజనీయుఁడైన రామునకు వనంబునం గల ద్రవ్యంబులచేఁ బూజచేసెనా? ౫

అధికమైన ప్రభావముగల విశ్వామిత్రుఁడా! మాతల్లికి విధిబలంబున సంభవించిన మునుపటికీడు జరిగినది జరిగినట్టుగా రామునకుఁ జెప్పితివా! ౬

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్రుఁడా! నీకు మంగళము కలుగుఁగాక; రామునిం జూచుట అతని కాతిథ్యంబొసంగుట వీనిచేత మాతల్లియగు నహల్య నాతండ్రియైన గౌతమునిం గూడినదా? ౭

విశ్వామిత్రుఁడా! నాతండ్రియైన గౌతముఁడు రామునిఁ బూజించెనా? మహాత్ముఁడగు నీరాముఁడు హిమవత్పర్వతమునుండి యిచ్చటికి వచ్చిన గౌతమునిం బూజించినాఁడా? ౮

విశ్వామిత్రుఁడా! మాయాశ్రమమునకు వచ్చిన పరిశుద్ధుఁడగు నీ రాముఁడు శాంతంబగుమనంబున మాతండ్రియగు గౌతమునకు నమస్కారము చేసినాఁడా? అని శతానందుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౯

శతానందుఁడు చెప్పిన యామాటవిని చక్కఁగా మాటలాడుటయందు నేర్పరియగు విశ్వామిత్రమహాముని మాటలయందుఁ బండితుఁడగు శతానందున కిట్లని బదులు చెప్పెను. ౧౦

మునిశ్రేష్ఠుఁడవగు శతానందుఁడా! నేనేమియు విడువలేదు; ఏది సేయవలయునో దానినే సేసితిని; రేణుక జమదగ్నిని గూడినట్లు అహల్య గౌతముని గూడినది. ౧౧

విశ్వామిత్రుఁడు చెప్పిన స్పష్టమైనమాటను విని మహాతేజుఁడగు శతానందుఁడు రామునిజూచి యిట్లని చెప్పెను. ౧౨

స్వాగతం తే నరశ్రేష్ఠ దిష్ట్యా ప్రాప్తోఽసి రాఘవ,
విశ్వామిత్రం పురస్కృత్య మహర్షిమపరాజితమ్. ౧౩

అచిన్త్యకర్మా తపసా బ్రహ్మర్షిరతులప్రభః,
విశ్వామిత్రో మహాతేజా వేత్స్యేనం పరమాం గతిమ్. ౧౪

నాస్తి ధన్యతరో రామ త్వత్తోఽన్యో భువి కశ్చన,
గోప్తా కుశికపుత్రస్తే యేన తప్తం మహత్తపః. ౧౫

శ్రూయతాం చాభిధాస్యామి కౌశికస్య మహాత్మనః,
యథా బలం యథా వృత్తం తన్మే నిగదతః శృణు. ౧౬
రాజాభూదేష ధర్మాత్మా దీర్ఘకాలమరిందమః,
ధర్మజ్ఞః కృతవిద్యశ్చ ప్రజానాం చ హితే రతః. ౧౭

ప్రజాపతిసుతశ్చాసీత్కుశో నామ మహీపతిః,
కుశస్య పుత్రో బలవాన్ కుశనాభస్సుధార్మికః. ౧౮
కుశనాభసుతస్త్వాసీద్గాధిరిత్యేవ విశ్రుతః,
గాధేః పుత్రో మహాతేజా విశ్వామిత్రో మహామునిః. ౧౯
విశ్వామిత్రో మహాతేజాః పాలయామాస మేదినీమ్,
బహువర్షసహస్రాణి రాజా రాజ్యమకారయత్. ౨౦
కదాచిత్తు మహాతేజా యోజయిత్వా వరూథినీమ్,
అక్షౌహిణీపరివృతః పరిచక్రామ మేదినీమ్. ౨౧
నగరాణి సరాష్ట్రాణి సరితశ్చ తథా గిరీన్,
ఆశ్రమాన్ క్రమశో రామ విచరన్నాజగామ హ. ౨౨

పురుషశ్రేష్ఠుఁడ వగురాముఁడా! నీకు స్వాగత మగుఁగాక; ఎచ్చటను ప్రతిహతముకాని మహిమగల విశ్వామిత్రుని బురస్కరించుకొని దైవయోగంబున నిచ్చటికి వచ్చితివి. ౧౩

ఈవిశ్వామిత్రుఁడు అచింత్యములగు కార్యంబులను జేసినవాఁడు; తపంబు సల్పి బ్రహ్మర్షి యయ్యె; ఇతనికాంతి కెచ్చటను సరియైనదిలేదు; మహాప్రభావుఁడు; ఇతఁడు పరమగతియని నీ వెఱుఁగుదువు. ౧౪

రామఁడా! గొప్పతపంబును గావించినవిశ్వామిత్రుఁడు నీకు రక్షకుఁడు గానున్నాఁడు కావున, లోకంబున నీకన్న మఱియెవ్వఁడును బుణ్యవంతుఁడు లేఁడు. ౧౫

వినుము; మహాత్ముఁడగువిశ్వామిత్రునిబలమును చరిత్రమును ఎట్టిదో చెప్పెదను; దానినంతయును వినుము. ౧౬

ఈవిశ్వామిత్రుఁడు ధర్మస్వభావుఁడై శత్రువుల నడంగఁద్రొక్కుచు ధర్మంబులనెఱింగి యెల్లవిద్యల నేర్చి ప్రజలమేలుఁగోరుచు రాజుగా బహుకాలము భూమిఁ బాలింపుచుండెను. ౧౭

బ్రహ్మదేవునికుమారుఁడు కుశుఁడనెడు రాజుండెను; ఆకుశునికి బలవంతుఁడును పరమధార్మికుఁడు నగు కుశనాభుఁడనుకొడుకు గల్గెను. ౧౮

కుశనాభునికొడుకు గాధియని ప్రసిద్ధినొందియుండెను; ఆ గాధికి మహాతేజుఁడగువిశ్వామిత్రమహాముని కల్గెను. ౧౯

అధికంబగు పరాక్రమంబుగల విశ్వామిత్రుఁడు భూమిని బాలింపుచుండెను; ఇతఁడు పెక్కువేలేండ్లు దొరతనముచేసెను. ౨౦

ఒకానొకప్పుడు మహాతేజుఁడగు విశ్వామిత్రుఁడు చతురంగబలంబు గూర్చి యక్షౌహిణీసైన్యముతోఁగూడి భూమియంతయు దిరిగెను. ౨౧

రాముఁడా! ఈవిశ్వామిత్రుఁడును దేశములు బట్టణములు నదులు బర్వతములు నాశ్రమములు మొదలగువానియందుఁ గ్రమముగాఁ దిరుగుచు నానావిధంబు లగు వ్రాఁకులును బలుదెఱఁగులగు మృగంబులును గలిగి సిద్ధుల చేతను

వసిష్ఠస్యాశ్రమపదం నానావృక్షసమాకులమ్,
నానామృగగణాకీర్ణం సిద్ధచారణసేవితమ్. ౨౩
దేవదానవగంధర్వైః కిన్నరైరుపశోభితమ్,
ప్రశాంతహరిణాకీర్ణం ద్విజసంఘనిషేవితమ్. ౨౪
బ్రహ్మర్షిగణసంకీర్ణం దేవర్షిగణసేవితమ్,
తపశ్చరణసంసిద్ధైరగ్నికల్పైర్మహాత్మభిః. ౨౫
అబ్భక్షైర్వాయుభక్షైశ్చ శీర్ణపర్ణాశనైస్తథా,
ఫలమూలాశనైర్దాంతైర్జితరోషైర్జితేంద్రియైః. ౨౬
ఋషిభిర్వాలఖిల్యైశ్చ జపహోమపరాయణైః,
అన్యైర్వైఖానసైశ్చైవ సమంతాదుపశోభితమ్. ౨౭
వసిష్ఠస్యాశ్రమపదం బ్రహ్మలోకమివాపరమ్,
దదర్శ జయతాంశ్రేష్ఠో విశ్వామిత్రో మహాబలః. ౨౮

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకపఞ్చాశస్సర్గః.

ద్విపఞ్చాశస్సర్గః

స దృష్ట్వా పరమప్రీతో విశ్వామిత్రో మహాబలః,
ప్రణతో వినయాద్వీరో వసిష్ఠం జపతాంవరమ్. ౧

స్వాగతం తవ చేత్యుక్తో వసిష్ఠేన మహాత్మనా, ౧½

ఆసనం చాస్య భగవాన్ వసిష్ఠో వ్యాదిదేశహ. ౨
ఉపవిష్టాయ చ తదా విశ్వామిత్రాయ ధీమతే,
యథాన్యాయం మునివరః ఫలమూలముపాహరత్. ౩

చారణులచేతను దేవదానవగంధర్వులచేతను కిన్నరులచేతను సేవింపఁబడిన మను ష్యులలో మెదిగినజింకలును బక్షిసమూహంబులును గల్గి బ్రహ్మర్షులచేతను దేవ ర్షులచేతను మఱియు తపస్సిద్ధినొందినవారును నిప్పువంటివారును మహాత్ములును జలమె యాహారముగాఁగలవారును వాయువు దినువారును నేలరాలినయాకుల భక్షించువారును ఫలంబుల మూలంబుల మెసవువారును ఇంద్రియనిగ్రహము గలవారును కోపములేనివారు నగు బుషుల చేతను ఎల్లప్పుడును జపహోమం బుల విడువక చేయుచుండు వాలఖిల్యులచేతను ఇంక నితరులగు వైఖానసులు మొదలగువారిచేతను శోభితంబై యుండు వసిష్ఠాశ్రంబునకుఁ బోయెను. ౨౨-౨౩

శూరులలో శ్రేష్ఠుఁడును మహాబలుఁడు నగువిశ్వామిత్రుఁడును రెండవ బ్రహ్మలోక మనందగియుండు వసిష్ఠాశ్రమపదంబును జూచెను. ౨౪

ఇది యేబదియొకటవ సర్గము.

ఏబదిరెండవ సర్గము

మహాబలుఁడును పరాక్రమశాలియు నగు నావిశ్వామిత్రుఁడు మునుల లోపల శ్రేష్ఠుఁ డగువసిష్ఠమహర్షి నిజూచి వినయంబుగలవాఁడు కావున నమ స్కరించెను. ౧

మహాత్ముఁడగు వసిష్ఠుఁడు విశ్వామిత్రునిజూచి "నీకును నీపరివారము నకును స్వాగతంబగుఁగాక" అని చెప్పెను. ౧౫

భగవంతుఁ డగువసిష్ఠుఁ డీవిశ్వామిత్రున కాసనంబును ఇప్పించెను. ౨

అప్పుడు మునిశ్రేష్ఠుఁ డగువసిష్ఠుఁడు ఆసనంబునఁ గూర్చుండిన బుద్ధి మంతుఁడగు విశ్వామిత్రునకు యథాశాస్త్రంబుగా ఫలమూలంబుల సమర్పించెను.

ప్రతిగృహ్య తు తాం పూజాం వసిష్ఠాద్రాజసత్తమః,
తపోగ్నిహోత్రశిష్యేషు కుశలం పర్యపృచ్ఛత. ౪
విశ్వామిత్రో మహాతేజా వనస్పతిగణే తథా. ౪½
సర్వత్ర కుశలం చాహ వసిష్ఠో రాజసత్తమమ్. ౫

సుఖోపవిష్టం రాజానం విశ్వామిత్రం మహాతపాః,
పప్రచ్ఛ జపతాంశ్రేష్ఠో వసిష్ఠో బ్రహ్మణస్సుతః. ౬

కచ్చిత్తే కుశలం రాజన్ కచ్చిద్ధర్మేణ రంజయన్,
ప్రజాః పాలయసే వీర రాజవృత్తేన ధార్మిక. ౭

కచ్చిత్తే సంభృతా భృత్యాః కచ్చిత్తిష్ఠంతి శాసనే,
కచ్చిత్తే విజితాస్సర్వే రిపవో రిపుసూదన. ౮

కచ్చిద్బలేషు కోశేషు మిత్రేషు చ పరంతప,
కుశలం తే నరవ్యాఘ్ర పుత్రపౌత్రే తవానఘ. ౯

సర్వత్ర కుశలం రాజా వసిష్ఠం ప్రత్యుదాహరత్,
విశ్వామిత్రో మహాతేజా వసిష్ఠం వినయాన్వితః. ౧౦
కృత్వోభౌ సుచిరం కాలం ధర్మిష్ఠౌ తాః కథాః శుభాః,
ముదా పరమయా యుక్తౌ ప్రీయేతాం తౌ పరస్పరమ్. ౧౧

తతో వసిష్ఠో భగవాన్ కథాంతే రఘునందన,
విశ్వామిత్రమిదం వాక్యమువాచ ప్రహసన్నివ. ౧౨

రాజశ్రేష్ఠుఁడును మహావీరుఁడు నగువిశ్వామిత్రుఁడు వసిష్ఠుఁడు చేసిన పూజను బ్రతిగ్రహించి తపస్సు నిర్విఘ్నముగా జరుగుచున్నదా? అట్లగ్ని హోత్రములును క్రమముగ జరుగుచున్నవా? శిష్యులు క్షేమముగ నున్నారా? వృక్షములు చక్కఁగాఁ బెరుఁగుచున్నవా? అని యడిగెను. ౩, ౪

వసిష్ఠుఁడు "మీరడిగినవన్నియుఁ క్షేమముననే యున్నవి" అని విశ్వామిత్రునకుఁ జెప్పెను. ౫

మహాతపశ్శాలియును మునిశ్రేష్ఠుఁడును బ్రహ్మకుమారుఁడు నగువసిష్ఠుఁడు విశ్వామిత్రమహారాజు సుఖముగాఁ గూర్చుండిన పిదప నతని నిట్లని యడిగెను. ౬

నరేంద్రా విశ్వామిత్రా పరాక్రమశాలీ! నీకు మంగళమేనా! ధర్మముచేఁ బ్రజల రంజింపుచు రాజవృత్తములగు న్యాయార్జనవృద్ధి రక్షాసత్పాత్ర దానంబులుఁగలిగి పాలించెదవా? ౭

శత్రువులను జంపునట్టి విశ్వామిత్రుఁడా! నీవు నీభృత్యులను జక్కఁగాఁ బోషించుచున్నావా? వారు నీకుఁ జెప్పినట్టు వినుచున్నారా? నీవు శత్రువుల నందఱను జయించినావా? ౮

శత్రువులను దపింపఁజేయువాఁడవు పాపరహితుఁడవు పురుషశ్రేష్ఠుఁడవు నగువిశ్వామిత్రుఁడా! నీ చతురంగబలంబులకును బొక్కసములకును స్నేహితులకును గొడుకులకును మనుమలకును క్షేమమా; అని వసిష్ఠుఁడు విశ్వామిత్రు నడిగెను. ౯

మహాతేజుఁ డగు విశ్వామిత్రమహారాజు శ్రేష్ఠుఁడగువసిష్ఠునకును "అన్నియును క్షేమముగనే యున్నవి" అని చెప్పెను. ౧౦

ధార్మికులగు నావసిష్ఠవిశ్వామిత్రు లిర్వురును మిక్కిలియుఁ సంతోషంబున బహుకాలమువఱకు పరస్పరకుశలప్రశ్నలఁ గురించినమాటలు చెప్పుకొని పరస్పరము సంతోషపఱచికొనిరి. ౧౧

రాముఁడా! కుశలంబడిగిన వెనుక భగవంతుఁడగు వసిష్ఠుఁడు ప్రసన్నముఖుఁడై విశ్వామిత్రునిజూచి యిట్లని చెప్పెను. ౧౨

ఆతిథ్యం కర్తుమిచ్ఛామి బలస్యాస్య మహాబల,
తవ చైవాప్రమేయస్య యథార్హం సంప్రతీచ్ఛ మే. ౧౩

సత్క్రియాం తు భవానేతాం ప్రతీచ్ఛతు మయోద్యతామ్,
రాజా త్వమతిథిశ్రేష్ఠః పూజనీయః ప్రయత్నతః. ౧౪

ఏవముక్తో వసిష్ఠేన విశ్వామిత్రో మహామతిః,
కృతమిత్యబ్రవీద్రాజా ప్రియవాక్యేన మే త్వయా. ౧౫

ఫలమూలేన భగవన్ విద్యతే యత్తవాశ్రమే,
పాద్యేనాచమనీయేన భగవద్దర్శనేన చ. ౧౬
సర్వథా చ మహాప్రాజ్ఞ పూజార్హేణ సుపూజితః,
గమిష్యామి నమస్తేఽస్తు మైత్రేణేక్షస్వ చక్షుషా. ౧౭
ఏవం బ్రువంతం రాజానం వసిష్ఠః పునరేవ హి,
న్యమంత్రయత ధర్మాత్మా పునః పునరుదారధీః. ౧౮

బాఢమిత్యేవ గాధేయో వసిష్ఠం ప్రత్యువాచ హ,
యథాప్రియం భగవత స్తథాస్తు మునిపుంగవ. ౧౯

ఏవముక్తో మహాతేజా వసిష్ఠో జపతాం వరః,
ఆజుహావ తతః ప్రీతః కల్మాషీం ధూతకల్మషః. ౨౦

ఏహ్యేహి శబలే క్షిప్రం శృణు చాపి వచో మమ,
సబలస్యాస్య రాజర్షేః కర్తుం వ్యవసితోఽస్మ్యహమ్. ౨౧

మహాబలుఁడవగు విశ్వామిత్రుఁడా! ఈసైన్యంబునకును అప్రమేయుఁడ వగు నీకును యథాయోగ్యముగ నతిథిపూజచేయఁ గోరెదను; నాప్రార్థన నంగీకరింపుము. ౧౩

నీవు నేఁజేయఁదలఁచిన యాతిథ్యము నంగీకరింపుము; నీవు అధిపుండవు అతిథిశ్రేష్ఠుఁడవు; కావునఁ బ్రయత్నంబున నిను బూజింపవలయు నని వసిష్ఠుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౧౪

బుద్ధిమంతుఁ డగువిశ్వామిత్రమహారాజు వసిష్ఠుఁడు చెప్పినది విని నీవు "ఆతిథ్యము చేసెద" నని చెప్పిన ప్రియవచనముచేతనే నా కాతిథ్యము చేయఁబడినది. ౧౫

భగవంతుఁడవు మహాపండితుఁడవునగు వసిష్ఠుఁడా! నీయాశ్రమమందు దొరకునట్టి ఫలమూలంబులను, పాద్యంబు నాచమనీయంబు భగవంతుఁడ వగు నీదర్శనంబు నీవన్నియు నాకొసంగి నాచేఁ బూజింపఁదగిన నీవు నాకన్నివిధంబులఁ బూజ చక్కఁగాఁ జేసితివి; నేను బోయెదను; నీకు నమస్కారము; నన్ను స్నేహముతోఁ జూడుమని విశ్వామిత్రుఁడు వసిష్ఠునకుఁ జెప్పెను.

ఇట్లు విశ్వామిత్రుఁడు బదులుచెప్పుచున్నప్పటికిని ధర్మాత్ముఁడును బుద్ధిమంతుఁడు నగు వసిష్ఠుఁ డతని మాటిమాటికి "భోజనమునకు నిలువవలె" నని చెప్పి నిర్బంధించెను. ౧౮

గాధికొడుకైన విశ్వామిత్రుఁడు "మునిశ్రేష్ఠుఁడ వగువసిష్ఠుఁడా! మంచిది; భగవంతుఁడ వగు నీ కెట్లిష్టమో అట్లు కానిమ్ము" అని వసిష్ఠునితోఁ జెప్పెను. ౧౯

మహాతేజుఁడును మునిశ్రేష్ఠుఁడును బాపములఁ బోఁగొట్టువాఁడునగు వసిష్ఠుఁడు విశ్వామిత్రునిమాట విని సంతసించి చిత్రవర్ణం బగు దేహంబుగల కామధేనువును బిలిచెను. ౨౦

చిత్రవర్ణంబగు దేహముగల కామధేనువా! శీఘ్రముగా రమ్ము; రమ్ము; నామాట వినుము; నేను రాజర్షి యగు నీవిశ్వామిత్రునకును ఇతనిసైన్యమున

భోజనేన మహార్హేణ సత్కారం సువిధత్స్వ మే. ౨౧॥

యస్య యస్య యథాకామం షడ్రసేష్వభిపూజితమ్,
తత్సర్వం కామధుక్క్షిప్రమభివర్ష కృతే మమ. ౨౨॥
రసేనాన్నేన పానేన లేహ్యచోష్యేణ సంయుతమ్,
అన్నానాం నిచయం సర్వం సృజస్వ శబలే త్వర. ౨౩॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్విపఞ్చాశస్సర్గః.

త్రి ప ఞ్చా శ స్స ర్గః

ఏవముక్తా వసిష్ఠేన శబలా శత్రుసూదన,
విదధే కామధుక్కామాన్యస్య యస్య యథేప్సితమ్. ౧
ఇక్షూన్మధూం స్తథా లాజా న్మైరేయాంశ్చ వరాసనాన్,
పానాని చ మహార్హాణి భక్ష్యాంశ్చోచ్చావచాం స్తథా. ౨

ఉష్ణాఢ్యస్యోదనస్యాత్ర రాశయః పర్వతోపమాః,
మృష్టాన్నాని చ సూపాశ్చ దధికుల్యా స్తథైవ చ. ౩
నానాస్వాదురసానాం చ షాడబానాం తథైవ చ,
భాజనాని సుపూర్ణాని గౌడాని చ సహస్రశః. ౪
సర్వమాసీత్సుసంతుష్టం హృష్టపుష్టజనాయుతమ్,
విశ్వామిత్రబలం రామ వసిష్ఠేనాభితర్పితమ్. ౫

విశ్వామిత్రోఽపి రాజర్షిర్హృష్టః పుష్ట స్తదాభవత్,

కును శ్రేష్ఠంబగు భోజనం బిడి సత్కారము సేయఁగోరినాను; నీవు నాకు గావలయు ద్రవ్యంబుల సంపాదింపుము. ౨౧,౨౧½

కోరినవానినెల్లఁ బితుకు కామధేనువా! ఆఱురసములయందును ఎవ్వని కేది యిష్టమో దానినంతయు వానికి నాకుఁగా సృజించి యొసఁగుము. ౨౨½

కామధేనువా! రసాయనములును, భక్ష్యంబులును, బానీయంబులును, లేహ్యంబులగు తేనె మొదలగునవియు బీల్చందగు పెఱుఁగు మొదలయినవి యుఁనుగూడిన యన్నంబులరాశిని సృజింపుము; శీఘ్రముగా సృజింపుము అని వసిష్ఠుఁడు కామధేనువున కాజ్ఞాపించెను. ౨౩½

ఇది యేఁబదిరెండవ సర్గము.

ఏబదిమూఁడవ సర్గము

శత్రువులను జంపునట్టి రామఁడా! వసిష్ఠుఁ డిట్లు ప్రార్థింపఁగా నేఁ కామధేనువు ఎవ్వఁ డెట్లుకోరెనో వానికట్లే యన్నింటిని సమకూర్చెను. ౧.

అప్పుడు కామధేనువు చెఱకులను, తేనెలను, పేలాలను, మంచిపాత్రం బుల నుంచఁబడిన మైరేయంబులనుమద్యంబులను శ్రేష్ఠములయిన పానకాది పేయ ద్రవ్యంబులను మఱియు నానావిధంబు లగుపిండివంటలను నిర్మించెను. ౨.

ఇట్లు వసిష్ఠాశ్రమమందుల కొండలబోలు వేడియన్నపురాసులును పాయసంబు మొదలగుమృష్టాన్నంబులును సూపంబులును పెఱుఁగుటేఱులును పలుదెఱంగులుగా రుచ్యంబు లగునట్లు షడ్రసంబులను జేయఁబడిన షాడ బంబులను భక్ష్యంబుల నించినపాత్రములను మఱియు బెల్లముతోఁ జేసిన భక్ష్యంబులును వేనవేలుగాఁ గాన్పించినవి. ౩, ౪

రామఁడా! ఇట్లు వసిష్ఠుఁడు తృప్తినొందునట్లు సేయఁగా విశ్వా మిత్రుని సేనయందలి జనులందఱును మిక్కిలియు సంతసంబును దేహపుష్టియు నొందిరి. ౫.

అప్పుడు రాజర్షి యగు విశ్వామిత్రుఁడును వసిష్ఠుఁడు సేసిన యాదరము నకు సంతసించి యాభోజనంబు చేఁ దృప్తినొందెను. ౫½

సాంతగపురవరో రాజా సబ్రాహ్మణపురోహితః,
సామాత్యో మంత్రిసహితస్సభృత్యః పూజితస్తదా. ౬౹

యుక్తః పరమహర్షేణ వసిష్ఠమిదమబ్రవీత్. ౭

పూజితోఽహం త్వయా బ్రహ్మన్ పూజార్హేణ సుసత్కృతః,
శ్రూయతామభిధాస్యామి వాక్యం వాక్యవిశారద. ౮

గవాం శతసహస్రేణ దీయతాం శబలా మమ. ౮౹
రత్నం హి భగవన్నేతద్రత్నహారీ చ పార్థివః,
తస్మాన్మే శబలాం దేహి మమైషా ధర్మతో ద్విజ. ౯౹

ఏవముక్తస్తు భగవాన్వసిష్ఠో మునిసత్తమః,
విశ్వామిత్రేణ ధర్మాత్మా ప్రత్యువాచ మహీపతిమ్. ౧౦౹
నాహం శతసహస్రేణ నాపి కోటిశతైర్గవామ్,
రాజన్ దాస్యామి శబలాం రాశిభీ రజతస్య చ. ౧౧౹
న పరిత్యాగమర్హేయం మత్సకాశాదరిందమ. ౧౨

శాశ్వతీ శబలా మహ్యం కీర్తిరాత్మవతో యథా. ౧౨౹

అస్యాం హవ్యం చ కవ్యం చ ప్రాణయాత్రా తథైవచ,
ఆయత్తమగ్నిహోత్రం చ బలిర్హోమస్తథైవ చ. ౧౩౹

స్వాహాకారవషట్కారౌ విద్యాశ్చ వివిధాస్తథా,
ఆయత్తమత్ర రాజర్షే సర్వమేతన్న సంశయః. ౧౪౹

అప్పుడు విశ్వామిత్రమహారాజును అతనియంతఃపురస్త్రీలును బ్రాహ్మణులును బురోహితులును అమాత్యులును మంత్రులును నౌకరులు నందఱును బూజింపఁబడిరి. ౬½

విశ్వామిత్రుఁడు మిక్కిలియు సంతోషంబు నొంది వసిష్ఠమహర్షిని జూచి యిట్లని చెప్పెను. ౭

బ్రాహ్మణుఁడవైన వసిష్ఠుఁడా! నీవు మాచేఁ బూజింపఁదగినవాఁడవు. అట్టినీవు నన్ను చక్కఁగా సమ్మానించి పూజించితివి. నీవు మాటలాడుటయందు సమర్థుఁడవు; నేనొకమాట చెప్పెదను; వినుము. ౮

లక్షగోవులు దీసికొని యీకామధేనువు నాకిమ్ము. ౮½

భగవంతుఁడవగు వసిష్ఠుఁడా! ఈకామధేనువు రత్నము, రత్నములన్నియు రాజుసొమ్ము; కాఁబట్టి దీని నాకిమ్ము; ధర్మంబు జూడఁగా నిది రాజయిన నాదియేకాని బ్రాహ్మణుఁడ వగు నీది కాదు. ౯½

భగవంతుఁడును మునిశ్రేష్ఠుఁడును ధార్మికుఁడు నగు వసిష్ఠుఁడు విశ్వామిత్రుఁడు చెప్పినమాట విని యతనితో నిట్లని చెప్పెను. ౧౦½

విశ్వామిత్రమహారాజా! లక్షగోవు లిచ్చినను పెక్కునూఱుకోట్లు గోవులిచ్చినను వెండిరాసు లిచ్చినను నేను కామధేనువు నివ్వను. ౧౧½

శత్రువుల నడఁగఁ ద్రొక్కఁజాలిన విశ్వామిత్రుఁడా! ఈకామధేనువు నాసమీపముననే యుండవలసినదిగాని విడువఁదగినదికాదు. ౧౨

ధైర్యము గలవానికిఁ గీర్తివోలె నాకీకామధేను వెప్పటికి స్థిరముగా నుండునది. ౧౨½

దేవతలకుఁగాని పితరులకుఁగాని సమర్పించఁదగినదియును నాయాహారమును అగ్నిహోత్రమును భూతబలియును దర్శపూర్ణ మాసాది హోమములును ఈకామధేనువువలననే యగుచున్నవి. ౧౩½

రాజర్షి వగు విశ్వామిత్రుఁడా! "స్వాహా వషట్" అను మంత్రములును నానావిధము లయినవిద్యలును ఇవన్నియు ఈకామధేనువువలనె యగుచున్నవి. ఇందుకు సందేహములేదు. ౧౪½

సర్వస్వమేతత్సత్యేన మమ తుష్టికరీ సదా. ౧౪

కారణై ర్బహుభీ రాజన్న దాస్యే శబలాం తవ. ౧౫॥

వసిష్ఠేనైవ ముక్తస్తు విశ్వామిత్రోఽబ్రవీత్తతః,
సంరబ్ధతరమత్యర్థం వాక్యం వాక్యవిశారదః. ౧౬॥

హైరణ్యకక్ష్యాగ్రైవేయాన్ సువర్ణాంకుశభూషితాన్,
దదామి కుంజరాం స్తేషాం సహస్రాణి చతుర్దశ. ౧౭॥
హైరణ్యానాం రథానాం చ శ్వేతాశ్వానాం చతుర్యుజామ్,
దదామి తే శతాన్యష్టౌ కింకిణీకవిభూషితాన్. ౧౮॥
హయానాం దేశజాతానాం కులజానాం మహౌజసామ్,
సహస్రమేకం దశ చ దదామి తవ సువ్రత. ౧౯॥
నానావర్ణ విభక్తానాం వయస్థ్సానాం తథైవ చ,
దదామ్యేకాం గవాం కోటిం శబలా దీయతాం మమ. ౨౦॥
యావదిచ్ఛసి రత్నంవా హిరణ్యంవా ద్విజోత్తమ,
తావద్దదామి తత్సర్వం శబలా దీయతాం మమ. ౨౧॥

ఏవముక్తస్తు భగవాన్ విశ్వామిత్రేణ ధీమతా,
న దాస్యామీతి శబలాం ప్రాహ రాజన్ కథంచన. ౨౨॥
ఏతదేవ హి మే రత్నమేతదేవ హి మే ధనమ్,
ఏతదేవ హి సర్వస్వమేతదేవ హి జీవితమ్. ౨౩॥
దర్శశ్చ పూర్ణమాసశ్చ యజ్ఞాశ్చైవాప్తదక్షిణాః,
ఏతదేవ హి మే రాజన్ వివిధాశ్చ క్రియాస్తథా. ౨౪॥

సత్యముగాఁ జెప్పెదను. ఇదియే సర్వస్వమును నా కెల్లప్పుడును సంతోషము సేయునది. ౧౫

విశ్వామిత్రుఁడా! పెక్కుకారణము లున్నవి గాన నేను నీకుఁ గామ ధేనువు నివ్వనని వసిష్ఠమహాముని విశ్వామిత్రునకుఁ జెప్పెను. ౧౫½

ఇట్లు వసిష్ఠుఁడు చెప్పినమాట విని మాటలయందుఁ బండితుఁడగు విశ్వామిత్రుఁడు మిక్కుటంబగు పూనికతో నర్థవంతంబయిన యొకమాట చెప్పెను. ౧౬½

బంగారుతోఁ జేయఁబడిన నడుమునఁ గట్టెడు మోకులును గంఠంబునఁ గట్టెడు మోకులును గలిగి పసిండియంకుశంబుల నలంకృతంబులై యుండు నేనుఁగులు పదునాలుగు వేల నిచ్చెదను. ౧౭½

సువర్ణమయములయి నాలుగేసి తెల్లగుఱ్ఱములుకట్టి చిఱుగంటల నలంకృతంబులయియుండు రథంబు లెనిమిదివంద లిచ్చెదను. ౧౮½

మంచివ్రతంబులుగల వసిష్ఠుఁడా! మంచిదేశముల మంచికులంబులం బుట్టి గొప్పబలంబుగల గుఱ్ఱంబులు పదునొకండువేలు నీకిచ్చెదను. ౧౯½

నానావిధంబులగు వర్ణంబులు గలిగి లేఁతవయస్సులో నుండునట్టి గోవు లొకకోటి యిచ్చెదను; నాకుఁ గామధేనువు నిమ్ము. ౨౦½

బ్రాహ్మణశ్రేష్ఠుఁడ వగువసిష్ఠుఁడా! నీవు రత్నములయినను బంగారము నైనను ఎంతగోరెదవో అవన్నియు నీ కిచ్చెదను, ఈకామధేనువును నా కిమ్మని విశ్వామిత్రుఁడు వసిష్ఠునితోఁ జెప్పెను. ౨౧½

భగవంతుఁ డగువసిష్ఠుఁడు బుద్ధిమంతుఁడయిన విశ్వామిత్రుఁడు చెప్పిన మాట విని "రాజా! ఏలాగైనను కామధేనువు నివ్వను" అని చెప్పెను. ౨౨½

నాకు రత్నమును ధనమును సర్వస్వమును ప్రాణమును ఈకామధేనువేను. ౨౩½

విశ్వామిత్రుఁడా! నాకు దర్శయును బూర్ణయును యాగదక్షిణలును మఱియు నానావిధక్రియలును ఈకామధేనువే. ౨౪½

అధోమూలాః క్రియాస్సర్వా మమ రాజన్న సంశయః. ౨౫

బహునా కిం ప్రలాపేన న దాస్యే కామదోహినీమ్. ౨౫½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రిపఞ్చాశస్సర్గః.

చతుఃపఞ్చాశస్సర్గః

కామధేనుం వసిష్ఠోఽపి యదా న త్యజతే మునిః,
తదాస్య శబలాం రామ విశ్వామిత్రోఽన్వకర్షత. ౧
నీయమానాతు శబలా రామ రాజ్ఞా మహాత్మనా,
దుఃఖితా చింతయామాస రుదంతి శోకకర్శితా. ౨
పరిత్యక్తా వసిష్ఠేన కిమహం సుమహాత్మనః,
యాహం రాజభృత్యైర్దీనా హ్రియేయం భృశదుఃఖితా. ౩

కిం మయాఽపకృతం తస్య మహర్షేర్భావితాత్మనః,
యన్మామనాగసం భక్తామిష్టాం త్యజతి ధార్మికః. ౪

ఇతి సా చింతయిత్వా తు వినిశ్శ్వస్య పునఃపునః,
నిర్ధూయ తాం స్తదా భృత్యాన్ శతశశ్శత్రుసూదన. ౫
జగామానిలవేగేన పాదమూలం మహాత్మనః. ౫½

శబలా సా రుదంతీ చ క్రోశంతీ చేదమబ్రవీత్,
వసిష్ఠస్యాగ్రతస్స్థిత్వా మేఘదుందుభిరావిణీ. ౬½
భగవన్ కిం పరిత్యక్తా త్వయాహం బ్రహ్మణస్సుత,

విశ్వామిత్రుఁడా! నేను జేయు సత్కర్మములకన్నిఁటికిని ఈ కామధేనువే మూలము; ఇందు సందియంబులేదు. ౨౪

ఉపయోగములేనిమాటల నధికముగా నాడనేల? కోరినవాని నన్నిఁటిని బితుకునట్టి యీకామధేనువు నివ్వనని వసిష్ఠుండు విశ్వామిత్రునితోఁ జెప్పెను.

ఇది యేబదిమూఁడవ సర్గము.

యేబదినాలవ సర్గము

ఇట్లు వసిష్ఠమహాముని కామధేనువును విడువకుండుటను జూచి విశ్వామిత్రుఁడు వసిష్ఠుని కామధేనువును బలాత్కారముగా నీడ్చెను. ౧

రాముఁడా! కామధేనువు మహాత్ముండగు విశ్వామిత్రుచే నీడ్వఁబడి వగపున గుందుచు రోదనంబు సేయుచు నిట్లని చింతించెను. ౨

మిక్కిలియు దుఃఖముజెంది భయపడియున్న విశ్వామిత్రునిభటులు బలాత్కారముగాఁ గొనిపోవుచున్నారు; మహాత్ముండగు వసిష్ఠుండు నన్ను విడిచెనాయేమి? ౩

ధార్మికుఁడగు వసిష్ఠుఁడు నిరపరాధినియును భక్తురాలును బ్రియయు నగు నన్ను విడుచునంతటి యపకారము ఆత్మవేత్తయగు వసిష్ఠున కేమిచేసితి నని చింతించెను. ౪

శత్రువులను జంపునట్టిరాముఁడా! ఆకామధేను విట్లు చింతించి మాటిమాటికి నిట్టూర్పు నిగుడించుచు ఒక్కొకమాటు నూఱునూఱుమందినిగా నా భటులనందఱ విదిలించి వాయువేగంబున మహాత్ముఁడగు వసిష్ఠుని పాదమూలంబును జేరెను. ౫

ఆకామధేనువు వసిష్ఠునిముందట నిలిచి యేడ్చుచు మేఘదుందుభులును బోలె నఱచుచు ఇట్లని చెప్పెను. ౬

బ్రహ్మపుత్రుండవు భగవంతుండవు నగు వసిష్ఠుఁడా! నీవు నన్ను విడిచి

యస్మాద్రాజభృతా మాం హి నయంతే త్వత్సకాశతః. ౭½

ఏవముక్తస్తు బ్రహ్మర్షిరిదం వచనమబ్రవీత్. ౮

శోకసంతప్తహృదయాం స్వసారమివ దుఃఖితామ్,
నత్వాం త్యజామి శబలే నాపి మేఽపకృతం త్వయా. ౯
ఏష త్వాం నయతే రాజా బలాన్మత్తో మహాబలః,
నహి తుల్యం బలం మహ్యం రాజాత్వద్య విశేషతః. ౧౦
బలీ రాజా క్షత్రియశ్చ పృథివ్యాః పతిరేవచ. ౧౦½

ఇయమక్షౌహిణీ పూర్ణా సవాజిరథసంకులా,
హస్తిధ్వజసమాకీర్ణా తేనాసౌ బలవత్తరః. ౧౧½

ఏవముక్తా వసిష్ఠేన ప్రత్యువాచ వినీతవత్,
వచనం వచనజ్ఞా సా బ్రహ్మర్షిమమితప్రభమ్. ౧౨½

న బలం క్షత్రియస్యాహుర్బ్రాహ్మణో బలవత్తరః,
బ్రహ్మన్ బ్రహ్మబలం దివ్యం క్షత్రాత్తు బలవత్తరమ్. ౧౩½

అప్రమేయబలం తుభ్యం న త్వయా బలవత్తరః,
విశ్వామిత్రో మహావీర్యస్తేజస్తవ దురాసదమ్. ౧౪½

నియుఙ్క్ష్వ మాం మహాభాగ త్వద్బ్రహ్మబలసంభృతామ్,

నావాయేమి! నన్నేల యీరాజభటులు నీసమీపమునుండి యీడ్చికొని పోయెదరని కామధేనువు వసిష్ఠునితోఁ జెప్పెను. ౭॥

బ్రహ్మర్షియగు వసిష్ఠుఁడు కామధేనువు చెప్పినమాట విని యిట్లని బదులుచెప్పెను. ౮

ఓకామధేనువా! దుఃఖముచేఁ దపింపఁబడుచున్న మనస్సుగల్గి తోఁబుట్టువువలె నేడ్చుచున్న నిన్ను నే విడువఁజాలను. మహాబలవంతుఁడగు నీ విశ్వామిత్రమహారాజు నాసమీపమునుండి నిన్ను బలాత్కారముగాఁ దీసికొనిపోవుచున్నాఁడు. నా కారాజుతో సరియైన సేనాబలములేదు. తపోబలముచే నిగ్రహించుటకుఁ బరిపాలించునట్టి రాజుగానున్నాఁడు. మఱియు నిప్పుడే యాతిథ్యమిచ్చితి గావున జంపఁగూడదు. ఇంతియెగాక పృథ్వీపతిని జంపిన మహాపాతకమని కామధేనువుతో వసిష్ఠమహర్షి చెప్పెను. ౯, ౧౦॥

ఓకామధేనువా! యేనుఁగులయందు గట్టఁబడిన ధ్వజములచే సంకీర్ణమై గుఱ్ఱములు గట్టఁబడిన రథములచే వ్యాప్తమైయున్న యీ విశ్వామిత్రమహారాజుయొక్క సేన సంపూర్ణముగానున్నది. కావున నా విశ్వామిత్రుఁడు మిక్కిలి బలముగలవాఁడై యున్నాఁడని వసిష్ఠమహాముని కామధేనువుతోఁ జెప్పెను. ౧౧॥

వచనస్వారస్యముదెలిసిన యాకామధేనువు వసిష్ఠమహామునిచే నిట్లు చెప్పఁబడి వినీతయై యమితతేజస్సుగల యా వసిష్ఠమహర్షినింగూర్చి యుత్తరముఁ జెప్పెను. ౧౨॥

బ్రాహ్మణుఁడవగు నోవసిష్ఠమహామునీ! క్షత్రియునియొక్క బలమల్పబలము. బ్రాహ్మణుఁడు మిగుల బలముగలవాఁడు. బ్రాహ్మణునిబలము క్షత్రియుని బలమునకన్నను శ్రేష్ఠంబు నధికబలిష్ఠంబు నని పెద్దలు చెప్పుదురు. ౧౩॥

వసిష్ఠమహామునీ! నీయొక్కబల మింతనిచెప్పుట కలవిగాదు. మిగుల పరాక్రమము గలవాఁడైనను విశ్వామిత్రమహారాజు నీకంటె నతిశయుఁడు కాఁడు. నీప్రభావమే మిక్కిలియు నధికమైనది. ౧౪॥

పూజ్యుఁడవైన వసిష్ఠమహర్షీ! నీమంత్రప్రభావమువలన వృద్ధినొందిన

తస్య దర్పబలం యత్తన్నాశయామి దురాత్మనః. ౧౫½

ఇత్యుక్తస్తు తయా రామ వసిష్ఠస్సుమహాయశాః,
సృజస్వేతి తదోవాచ బలం పరబలారుజమ్. ౧౬½

తస్య తద్వచనం శ్రుత్వా సురభిస్సాసృజత్తదా. ౧౭
తస్యా హుంభారవోత్సృష్టాః పహ్లవాశ్శతశో నృప,
నాశయంతి బలం సర్వం విశ్వామిత్రస్య పశ్యతః. ౧౮

బలం భగ్నం తతో దృష్ట్వా రథేనాక్రమ్య కౌశికః,
సరాజా పరమక్రుద్ధో రోషవిస్ఫారితేక్షణః. ౧౯
పహ్లవాన్నాశయామాస శస్త్రైరుచ్చావచైరపి. ౧౯½
విశ్వామిత్రార్దితాన్ దృష్ట్వా పహ్లవాంఛతశస్తదా,
భూయ ఏవాసృజత్కోపాచ్ఛకాన్ యవనమిశ్రితాన్. ౨౦½
తైరాసీత్సంవృతా భూమిశ్శకైర్యవనమిశ్రితైః. ౨౧

ప్రభావద్భిర్మహావీర్యైర్హేమకింజల్కసన్నిభైః,
దీర్ఘాసిపట్టసధరైర్హేమవర్ణాంబరావృతైః. ౨౨
నిర్దగ్ధం తద్బలం సర్వం ప్రదీప్తైరివ పావకైః. ౨౨½

తతోఽస్త్రాణి మహాతేజా విశ్వామిత్రో ముమోచ హ,
తైస్తైర్యవనకాంభోజాః పహ్లవాశ్చాకులీకృతాః. ౨౩½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుఃపఞ్చాశస్సర్గః.

మహిమగల నన్ను నియోగింపుము. దురాత్ముఁడగు నావిశ్వామిత్రునియొక్క గర్వబలమంతయు నాశముఁ జేసెదను. ౧౫½

రాముఁడా! మహాయశుఁడగు నావసిష్ఠమహర్షి కామధేనువుచే నిట్లు జెప్పఁబడినవాఁడై యప్పుడు శత్రుబలంబుల నడఁగఁద్రొక్కఁగల బలమును సృజియింపు మని యాకామధేనువుతోఁ జెప్పెను. ౧౬½

ఆకామధేను వా వసిష్ఠమహర్షి మాట విని యప్పుడు సృజించెను. ౧౭

రాముఁడా! ఆకామధేనువుయొక్క పశువులు సేయు హుంభాయను శబ్దముచే నిర్మింపఁబడిన పల్లవులను మ్లేచ్ఛు లావిశ్వామిత్రమహారాజు చూచుచుండఁగా నతనిసైన్యమంతయుం జంపిరి. ౧౮

పిమ్మట కుశికపుత్రుఁడగు విశ్వామిత్రమహారాజు నాశమునొందిన తన సైన్యమునుజూచి రోషము చేఁగన్నులుఱుముచు నత్యంతకోపముతో మ్లేచ్ఛులను రథముచే నాక్రమించి యద్భుతంబులగు శస్త్రములచేతఁ జంపెను. ౧౯, ౧౯½

అప్పు డాకామధేనువు వేలకొలందిగా విశ్వామిత్రునిచేతఁ జంపఁబడిన పహ్లవసంజ్ఞికులగు మ్లేచ్ఛులను జూచి కోపముతో యవనులతోఁగూడియున్న శకసంజ్ఞులగు మ్లేచ్ఛులను మరల సృజించెను. ౨౦½

ఆయవనులతోఁగూడియున్న శకసంజ్ఞగల మ్లేచ్ఛులచే భూమియంతయు నావరింపఁబడినదాయెను. ౨౧

మిగులఁ బ్రకాశించుచున్నట్టియు మిక్కుటంబగు పరాక్రమముగల్గి సంపంగిఱేకులకు సరియైన కాంతులుగల్గి పొడవైనకత్తులు పట్టసములును ధరించికొని బంగారువన్నె బట్టలుగల యామ్లేచ్ఛులచేత నావిశ్వామిత్రమహారాజు బలమంతయును మండుచున్న నిప్పులచేతఁ బలె నిశ్శేషముగఁ గాల్పఁబడెను.

అంత మిగులఁ బరాక్రమవంతుఁడగు విశ్వామిత్రమహారాజమోఘంబులగు నస్త్రములఁ బ్రయోగించె నంత నాయస్త్రములచేత యవనులు కాంభోజులు పహ్లవులు అను పేరంబరగిన మ్లేచ్ఛులందఱును వ్యాకులముఁ గలవారుగాఁ జేయఁబడిరి. ౨౩½

ఇది యేబదినాలవ సర్గము.

పఞ్చపఞ్చాశస్సర్గః

తతస్తానాకులాన్ దృష్ట్వా విశ్వామిత్రాస్త్రమోహితాన్,
వసిష్ఠశ్చోదయామాస కామధుక్సృజ యోగతః. ౧

తస్యా హుంభారవాజ్జాతాః కాంభోజా రవిసన్నిభాః,
ఊధసస్త్వథ సంజాతాః పహ్లవాశ్శస్త్రపాణయః. ౨
యోనిదేశాచ్చ యవనాశ్శకృద్దేశాచ్ఛకాస్తథా,
రోమకూపేషు చ మ్లేచ్ఛా హారీతాస్సకిరాతకాః. ౩
తైస్తైర్నిషూదితం సర్వం విశ్వామిత్రస్య తత్క్షణాత్,
సపదాతిగజం సాశ్వం సరథం రఘునందన. ౪

దృష్ట్వా నిషూదితం సైన్యం వసిష్ఠేన మహాత్మనా,
విశ్వామిత్రసుతానాం చ శతం నానావిధాయుధమ్. ౫
అభ్యధావత్సుసంక్రుద్ధం వసిష్ఠం జపతాం వరమ్. ౫½

హుంకారేణైవ తాన్ సర్వాన్ దదాహ భగవానృషిః. ౬

తే సాశ్వరథపాదాతా వసిష్ఠేన మహాత్మనా,
భస్మీకృతా ముహూర్తేన విశ్వామిత్రసుతాస్తదా. ౭

దృష్ట్వా వినాశితాన్ పుత్రాన్ బలం చ సుమహాయశాః,
సవ్రీడశ్చింతయావిష్టో విశ్వామిత్రోఽభవత్తదా. ౮
సముద్ర ఇవ నిర్వేగో భగ్నదంష్ట్ర ఇవోరగః,
ఉపరక్త ఇవాదిత్యస్సద్యో నిష్ప్రభతాం గతః. ౯

ఏబదియైదవ సర్గము

పిమ్మట వసిష్ఠమహర్షి విశ్వామిత్రమహారాజుయొక్క యమ్ములవేటుల కోర్వఁజాలక పరువిడుచున్న తనసైనికులం జూచి యోకామధేనువా! నీవు యోగమహిమవలన మరల నాయవనాదులను సృజింపుమని ప్రేరేపించెను. ౧

ఆకామధేనువుయొక్క హుంభాయనుధ్వనివలన సూర్యునితో సమానులయిన కాంభోజులును స్తనప్రదేశంబువలన నస్త్రములనుధరించిన పప్లవులనువారలును యోనిప్రదేశంబునుండి యవనులనువారలును శకృత్ప్రదేశమునుండి శకులనువారలును రోమకూపములనుండి తురకలును బోయలతోకూడిన హారీతులనువారలును బుట్టిరి. ౨, 3

రాముఁడా! కాలుఁబలముతోను గజములతోను గుఱ్ఱములతోను రథములతోను గూడిన విశ్వామిత్రమహారాజుయొక్క సర్వసైన్యమును నిమిషకాలములో నాకాంభోజపప్లవయవనాది మ్లేచ్ఛులచేతఁ జంపఁబడినది. ౪

విశ్వామిత్రునియొక్క కొడుకులు నూర్గురును మహాత్ముఁడైన వసిష్ఠమహామునిచేతఁ జంపఁబడిన తమసైన్యమునుజూచి మిగుల కోపముతోఁగూడుకొనియున్నట్టియు తపముఁజేయువారలలో శ్రేష్ఠుఁడైనట్టి వసిష్ఠమహర్షిని గూర్చి పరువెత్తిరి. ౫, ౫

మహాత్మ్యముగల వసిష్ఠమహర్షి వారలనందరను హుంకారముచేతనే దహించెను. ౬

అప్పుడు చతురంగబలముతోఁ గూడిన యావిశ్వామిత్రునికొమారులు మహాప్రభావముగల వసిష్ఠునిచేత ముహూర్తకాలములో బూడిదగాఁ జేయఁబడిరి. ౭

అప్పుడు మహాకీర్తిసంపన్నుఁడగు విశ్వామిత్రమహారాజు చనిపోయిన తనకొడుకులనుఁ జతురంగబలమును జూచి లజ్జతోను చింతతోను గూడినవాఁడాయెను. ౮

అప్పు డావిశ్వామిత్రుఁడు వేగములేని సముద్రమువలె యుద్ధప్రవృత్తిలేనివాఁడై తీయఁబడిన కోరలుగల సర్పమువలె శక్తిలేనివాఁడగుచు రాహువుచే గ్రహింపఁబడిన సూర్యునివలె తేజోహైన్యమును బొందెను. ౯

హతపుత్రబలో దీనో లూనపక్ష ఇవ ద్విజః,
హతదర్పో హతోత్సాహో నిర్వేదం సముపద్యత. ౧౦

స పుత్రమేకం రాజ్యాయ పాలయేతి నియుజ్య చ,
పృథివీం క్షత్రధర్మేణ వనమేవాన్వపద్యత. ౧౧

స గత్వా హిమవత్పార్శ్వం కిన్నరోరగసేవితమ్,
మహాదేవప్రసాదార్థం తపస్తేపే మహాతపాః. ౧౨

కేనచిత్త్వథ కాలేన దేవేశో వృషభధ్వజః,
దర్శయామాస వరదో విశ్వామిత్రం మహాబలమ్. ౧౩

కిమర్థం తప్యసే రాజన్ బ్రూహి యత్తే వివక్షితమ్,
వరదోఽస్మి వరో యస్తే కాంక్షితస్సోఽభిధీయతామ్. ౧౪

ఏవముక్తస్తు దేవేన విశ్వామిత్రో మహాతపాః,
ప్రణిపత్య మహాదేవమిదం వచనమబ్రవీత్. ౧౫
యది తుష్టో మహాదేవ ధనుర్వేదో మమానఘ,
సాఙ్గోపాఙ్గోపనిషదస్సరహస్యః ప్రదీయతామ్. ౧౬

యాని దేవేషు చాస్త్రాణి దానవేషు మహర్షిషు,
గన్ధర్వయక్షరక్షస్సు ప్రతిభాన్తు మమానఘ. ౧౭

తవ ప్రసాదాద్భవతు దేవదేవ మమేప్సితమ్. ౧౭½

చంపఁబడిన కొడుకులును సైన్యమునుగల యావిశ్వామిత్రుఁడు ఛేదింపఁబడిన యాకెలుఁగల పక్షివలె దీనుఁడై గర్వము నుత్సాహమును లేనివాఁడై చతురంగబలము మొదలగువానియందు నిష్ఫలత్వబుద్ధిని బొందెను. ౧౦

ఆవిశ్వామిత్రుఁడు తనపుత్రులలోఁ జావక మిగిలియున్న యొకకుమారుని క్షత్రధర్మముతో భూమిఁ బరిపాలింపుచుండు మని రాజ్యము సేయ నియమించి తానరణ్యమునకుఁ బోయెను. ౧౧

అతిశయంబగు తపముగల యావిశ్వామిత్రుఁ డీశ్వరానుగ్రహముగల్గుటకై కిన్నరులు సర్పములును వాసము సేయుచుండునట్టి హిమాలయప్రాంత ప్రదేశము నాశ్రయించి తపం బొనర్చెను. ౧౨

పిమ్మట మఱికొంత కాలమునకు దేవతలకుఁ బ్రభువును వరంబు నొసఁగునట్టి పరమేశ్వరుఁడు మహాబలుఁడగు విశ్వామిత్రునకుఁ దనస్వరూపంబు గనుపఱచెను. ౧౩

ఓరాజా ! ఎందునిమిత్తము తపముసేయుచున్నావు నీ వివక్షితార్థమేది చెప్పుము? నేను వరముల నిచ్చువాఁడను నీచేఁ గోరఁబడువర మేదో దానిని జెప్పుము. ౧౪

అధికమైన తపముగల విశ్వామిత్రమహారా జీశ్వరునిచే నిట్లుఁ జెప్పఁబడినవాఁ డగుచు నాపరమేశ్వరు నమస్కరించి యీమాట చెప్పెను. ౧౫

పాపరహితుఁడవగు నో మహాదేవుఁడా ! నీవు సంతుష్టుఁడవైతివేని యంగము లుపాంగము లుపనిషత్తులు మఱియుఁ నుపదేశగమ్యంబులగు రహస్యమంత్రములు వీనితోఁ గూడియుండుధనుర్వేదము నాకుఁ దయచేయుము. ౧౬

పాపరహితుఁడవైన యోస్వామీ ! దేవదానవమహర్షి గంధర్వయక్షరక్షస్సులయం దేయేయస్త్రములు గలవో యవియన్నియు నాయందుఁ బ్రకాశించుఁగాక. ౧౭

దేవతలకు దేవుఁడవైన యోస్వామీ ! మఱియొక నా మనోరథమును మీప్రసాదమువల్ల నగుఁగాక. ౧౮

ఏవమస్త్వితి దేవేశో వాక్యముక్త్వా గతస్తదా. ౧౮

ప్రాప్య చాస్త్రాణి రాజర్షిర్విశ్వామిత్రో మహాబలః,
దర్పేణ మహతా యుక్తో దర్పపూర్ణోఽభవత్తదా. ౧౯

వివర్ధమానో వీర్యేణ సముద్ర ఇవ పర్వణి,
హతమేవ తదా మేనే వసిష్ఠమృషిసత్తమమ్. ౨౦

తతో గత్వాశ్రమపదం ముమోచాస్త్రాణి పార్థివః,
యైస్తత్తపోవనం సర్వం నిర్దగ్ధం చాస్త్రతేజసా. ౨౧

ఉదీర్యమాణమస్త్రం తద్విశ్వామిత్రస్య ధీమతః,
దృష్ట్వా విప్రద్రుతాస్సర్వే మునయశ్శతశో దిశః. ౨౨

వసిష్ఠస్య చ యే శిష్యాస్తథైవ మృగపక్షిణః,
విద్రవంతి భయాద్భీతా నానాదిగ్భ్యస్సహస్రశః. ౨౩

వసిష్ఠస్యాశ్రమపదం శూన్యమాసీన్మహాత్మనః. ౨౩½

ముహూర్తమివ నిశ్శబ్దమాసీదిరిణసన్నిభమ్. ౨౪

వదతో వై వసిష్ఠస్య మాభైరితి ముహుర్ముహుః,
నాశయామ్యద్య గాధేయం నీహారమివ భాస్కరః. ౨౫

అప్పుడు దేవదేవుఁడగు నీశ్వరుఁడిట్లగుగాక యని వరమిచ్చి యంతర్హితుఁడాయెను. ౧౮

అప్పుడు మహాబలుఁడును రాజర్షియు నగు విశ్వామిత్రుఁడు క్షత్రియత్వాదిప్రయుక్త గర్వముగలవాఁడయ్యును నస్త్రబల మబ్బుటచే మిక్కిలి గర్వము గలవాఁడాయెను. ౧౯

అప్పు డావిశ్వామిత్రుఁడు పర్వమందు సముద్రమువలె పరాక్రమముచే వృద్ధిఁబొందుచు ఋషిశ్రేష్ఠుఁడగు వసిష్ఠమహర్షిని జంపఁబడినవానిగా నే తలఁచెను. ౨౦

ఆపిమ్మట విశ్వామిత్రమహారాజు వసిష్ఠాశ్రమప్రదేశమును జేరి యే యస్త్రములచేతను స్వతేజస్సుచేతను నావసిష్ఠమహర్షియొక్క తపోవనమంతయుఁ గాల్పఁబడినదో యాయస్త్రములను విడిచిపెట్టెను. ౨౧

ఆవసిష్ఠాశ్రమమందుండు మునులందఱునుఁ బ్రయోగింపఁబడుచున్న ధైర్యవంతుఁడగు విశ్వామిత్రునియొక్క యాయస్త్రములను జూచి గుంపులు గుంపులుగా నలుదెసలను బాఱిరి. ౨౨

అప్పు డచటనున్న వసిష్ఠమహామునియొక్క శిష్యులందఱెట్లు జరువెత్తిరో యట్లు మృగములును బక్షులును భయము గలుగఁ జేయుచున్న యస్త్రజాతమువలన భయపెట్టఁబడినవై వేనవేలుగాఁ దమతమ స్థానములనుండి పరువెత్తినవి. ౨౩

పూజ్యుఁడైన వసిష్ఠమహర్షియొక్క తపోవనము చెట్లు పొదలు మొదలగునవి లేనిదియై యుండెను. ౨౩½

మఱియు నాతపోవనము ముహూర్తకాలము శబ్దరహితముగాను నూషరక్షేత్రమునకు సరియైనదిగా నుండెను. ౨౪

రక్షకుఁడైన నేనుండఁగా మీకేమిభయము? సూర్యుఁడు మంచునువలె నేనిప్పు డావిశ్వామిత్రుని జంపుచున్నాను. భయము పడవలదని వసిష్ఠమహాముని మాటిమాటికిని జెప్పుచుండఁగా నాయనమాటను లక్ష్యపెట్టక భయము పడి యందున్నవారందఱును పలాయితులైరి. ౨౫

ఏవముక్త్వా మహాతేజా వసిష్ఠో జపతాం వరః,
విశ్వామిత్రం తదా వాక్యం సరోషమిదమబ్రవీత్. ౨౩

ఆశ్రమం చిరసంవృద్ధం యద్వినాశితవానసి,
దురాచారోఽసి తన్మూఢ తస్మాత్త్వం న భవిష్యసి. ౨౪

ఇత్యుక్త్వా పరమక్రుద్ధో దండముద్యమ్య సత్వరః,
విధూమమివ కాలాగ్నిం యమదండమివాపరమ్. ౨౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చపఞ్చాశస్సర్గః.

షట్పఞ్చాశస్సర్గః

ఏవముక్తో వసిష్ఠేన విశ్వామిత్రో మహాబలః,
ఆగ్నేయమస్త్రముత్క్షిప్య తిష్ఠ తిష్ఠేతి చాబ్రవీత్. ౧
బ్రహ్మదండం సముత్క్షిప్య కాలదండమివాఽపరమ్,
వసిష్ఠో భగవాన్ క్రోధాదిదం వచనమబ్రవీత్. ౨
క్షత్రబంధో స్థితోఽస్మ్యేష యద్బలం తద్విదర్శయ,
నాశయామ్యద్య తే దర్పం శస్త్రస్య తవ గాధిజ. ౩

క్వచ తే క్షత్రియబలం క్వచ బ్రహ్మబలం మహత్,
పశ్య బ్రహ్మబలం దివ్యం మమ క్షత్రియపాంసన. ౪

తస్యాస్త్రం గాధిపుత్రస్య ఘోరమాగ్నేయముద్యతమ్,
బ్రహ్మదండేన తచ్ఛాంతమగ్నేర్వేగ ఇవాంభసా. ౫

అధిక తేజోవంతుఁడును తపము చేయువారలలో శ్రేష్ఠుఁడునైన యా వసిష్ఠమహాముని యిట్లు స్వజనముతోఁ జెప్పి యంత నావిశ్వామిత్రునిగూర్చి రోషముతోఁగూడిన యీమాటఁ జెప్పెను. ౨౬

మూఢుఁడవయిన విశ్వామిత్రుఁడా! చిరకాలమునుండి వృద్ధిఁబొందింపఁ బడిన నాయాశ్రమము నెందువల్ల నాశముఁజేసినవాఁడ వయితివో అందు వలన నింద్యమైన యాచారము గలవాఁడవయితివి. నీ వందువలన నె మిగులవు.

మిక్కిలి కోపముతోఁ గూడియున్న వసిష్ఠమహాముని యిట్లుచెప్పి త్వరతోఁ గూడినవాఁడై పొగలేని కాలాగ్నివలెను రెండవదగు కాలదండమును వలెనున్న బ్రహ్మదండమును బట్టియుండెను. ౨౭

ఇది యేబదియైదవ సర్గము.

ఏబదియాఱవ సర్గము.

అధికబలముగల విశ్వామిత్రుఁడు వసిష్ఠునిచే నిట్లు బలుకఁబడినవాఁ డగుచు నాగ్నేయాస్త్రముఁ జేతఁబట్టి నిలునిలు మని పలికెను. ౧

మాహాత్మ్యముగల వసిష్ఠమహర్షి రెండవకాలదండమునువలె బ్రహ్మ దండమెత్తి క్రోధమువలన నీమాటఁ జెప్పెను. ౨

క్షత్రియాధముఁడ వగు విశ్వామిత్రుఁడా! ఇదిగోయున్నాఁడను. నీబలమెట్టిదో దానిని జక్కఁగాఁ జూపుము. నీయొక్కయు నీశస్త్రము యొక్కయు గర్వమును నాశముఁజేయుచున్నాఁడను. ౩

క్షత్రియాధముఁడా! నీయొక్క క్షత్రియబల మెక్కడ? గొప్పదగు బ్రహ్మబలమెక్కడ? శ్రేష్ఠంబగునాబ్రహ్మబలముఁ జూడుమని వసిష్ఠుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౪

గాధికొమారుఁడగు నావిశ్వామిత్రునిచేఁ బ్రయోగింపఁబడి ఘోరం బుగమండుచున్న నాయాగ్నేయాస్త్రము నీటిచే నార్పఁబడిన నిప్పులవేడిమి వలె నాబ్రహ్మదండముచేతఁ జల్లారెను. ౫

వారుణం చైవ రౌద్రం చ ఐంద్రం పాశుపతం తథా,
ఐషీకం చాపి చిక్షేప కుపితో గాధినందనః. ౬

మానవం మోహనం చైవ గాంధర్వం స్వాపనం తథా,
జృంభణం మాదనం చైవ సంతాపనవిలాపనే. ౭
శోషణం దారణం చైవ వజ్రమస్త్రం సుదుర్జయమ్,
బ్రహ్మపాశం కాలపాశం వారుణం పాశమేవచ. ౮
పైనాకాస్త్రం చ దయితం శుష్కార్ద్రే అశనీ ఉభే,
దండాస్త్ర మథ పైశాచం క్రౌంచమస్త్రం తథైవచ. ౯
ధర్మచక్రం కాలచక్రం విష్ణుచక్రం తథైవచ,
వాయవ్యం మథనం చైవ అస్త్రం హయశిర స్తథా. ౧౦
శక్తిద్వయం చ చిక్షేప కంకాళం ముసలం తథా,
వైద్యాధరం మహాస్త్రం చ కాలాస్త్రమథ దారుణమ్, ౧౧
త్రిశూలమస్త్రం ఘోరం చ కాపాలమథ కంకణమ్,
ఏతాన్యస్త్రాణి చిక్షేప సర్వాణి రఘునందన. ౧౨
వసిష్ఠే జపతాం శ్రేష్ఠే తదద్భుతమివాభవత్. ౧౨½

తాని సర్వాణి దండేన గ్రసతే బ్రహ్మణస్సుతః. ౧౩

తేషు శాంతేషు బ్రహ్మాస్త్రం క్షిప్తవాన్ గాధినందనః. ౧౩½

తదస్త్రముద్యతం దృష్ట్వా దేవాస్సాగ్నిపురోగమాః,
దేవర్షయశ్చ సంభ్రాంతా గంధర్వాస్సమహోరగాః. ౧౪½

అంత గాధిపుత్రుం డగువిశ్వామిత్రుండు మిగులఁ గోపముగలవాఁడగుచు వారుణాస్త్రము రౌద్రాస్త్రము నైంద్రాస్త్రము పాశుపతాస్త్రము నైషీకాస్త్రము అగు నస్త్రంబుల నొక్కపెట్టునఁ బడవైచెను. ౬

అంతట విశ్వామిత్రుఁడు మిక్కుటమగుకోపముతో మానవము మోహనము గాంధర్వముస్వాపనము జృంభణము మాదనము సంతాపనము విలాపనము శోషణము దారణము వజ్రము బ్రహ్మపాశము కాలపాశము వరుణపాశము పైనాకము దయితము శుష్కము ఆర్ద్రము పైశాచము దండము కాంచము ధర్మచక్రము కాలచక్రము విష్ణుచక్రము వాయవ్యము మథనము హయశిరము వైద్యాధరము మున్నగునస్త్రముల శూలముల చక్రంబుల పాశంబుల పిడుగుల ముసలముల నన్నింటిని ప్రయోగించెను. ౭-౧౨

తపోవంతులలో మేటియగు నావసిష్ఠమహామునివిషయమై యాయస్త్రప్రయోగము గార్యలేశమైనను జేయఁజాలక పోవుటవల్ల మిగుల నాశ్చర్యముగ నుండెను. ౧౨½

బ్రహ్మపుత్రుఁడైన వసిష్ఠమహాముని యాయస్త్రములనన్నిటిని యద్భుతమగునట్లు తన బ్రహ్మదండముచే గ్రసించెను. ౧౩

విశ్వామిత్రుఁడు తనయస్త్రములన్నియు వ్యర్థములు కాఁగా నప్పుడు బ్రహ్మాస్త్రమునుఁ బ్రయోగించెను. ౧౩½

అప్పుడు అగ్నిదేవుఁడు ముందుగాగల దేవతలును దేవర్షులును గంధర్వులును మహోరగులును విశ్వామిత్రుని చేఁ బ్రయోగింపఁబడిన బ్రహ్మాస్త్రమును జూచి భ్రాంతచిత్తులైరి. ౧౪½

త్రైలోక్యమాసీత్సంత్రస్తం బ్రహ్మాస్త్రే సముదీరితే. ౧౫

తదప్యస్త్రం మహాఘోరం బ్రాహ్మం బ్రాహ్మేణ తేజసా,
వసిష్ఠో గ్రసతే సర్వం బ్రహ్మదండేన రాఘవ. ౧౬

బ్రహ్మాస్త్రం గ్రసమానస్య వసిష్ఠస్య మహాత్మనః,
త్రైలోక్యమోహనం రౌద్రం రూపమాసీత్సుదారుణమ్. ౧౭

రోమకూపేషు సర్వేషు వసిష్ఠస్య మహాత్మనః,
మరీచ్య ఇవ నిష్పేతురగ్నేర్ధూమాకులార్చిషః. ౧౮

ప్రాజ్వలద్బ్రహ్మదండశ్చ వసిష్ఠస్య కరోద్యతః,
విధూమ ఇవ కాలాగ్నిర్యమదండ ఇవాపరః. ౧౯

తతోఽస్తువన్ మునిగణా వసిష్ఠం జపతాం వరమ్,
అమోఘం తే బలం బ్రహ్మన్ తేజో ధారయ తేజసా. ౨౦

నిగృహీతస్త్వయా బ్రహ్మన్ విశ్వామిత్రో మహాతపాః,
ప్రసీద జపతాం శ్రేష్ఠ లోకాస్సంతు గతవ్యథాః. ౨౧

ఏవముక్తో మహాతేజాశ్శమం చక్రే మహాతపాః. ౨౧½

విశ్వామిత్రోఽపి నికృతో వినిశ్వస్యేదమబ్రవీత్. ౨౨

ధిగ్బలం క్షత్రియబలం బ్రహ్మతేజోబలం బలమ్,
ఏకేన బ్రహ్మదండేన సర్వాస్త్రాణి హతాని మే. ౨౩

తదేతత్సమవేక్ష్యాహం ప్రసన్నేంద్రియమానసః,

బ్రహ్మాస్త్రమును బ్రయోగింపఁగానే ముల్లోకములుఁ దల్లడిల్లెను. ౧౫

రాముఁడా! వసిష్ఠమహర్షి బ్రహ్మదేవతాకమై మహాఘోరంబుగనున్న నాయస్త్రమంతయును దనబ్రహ్మదండముచేత మ్రింగెను. ౧౬

అప్పుడు బ్రహ్మాస్త్రమును మ్రింగఁగనే వసిష్ఠమహామునికిఁ ద్రైలోక్య మోహనంబును భయంకరంబును సుదారుణంబును నగురూపముఁ గలిగెను. ౧౭

మహాత్ముఁడగు వసిష్ఠమహర్షియొక్క సమస్తములయిన రోమకూప ములనుండి పొగతోఁగూడిన మంటలుగల నిప్పునుండి వచ్చుస్ఫులింగముల చాడ్పున జ్వాలలు బయలుపడినవి. ౧౮

వసిష్ఠమహామునియొక్క హస్తమందు ధరింపఁబడియున్న బ్రహ్మదండ మును రెండవదియగు యమదండముమాడ్కియు ధూమము లేక జ్వలించు చున్న కాలాగ్నియును బోలె మిగుల మండుచుండెను. ౧౯

అనంతరము మునులు వసిష్ఠుఁజేరి ఓబ్రాహ్మణుఁడవగు వసిష్ఠుఁడా! నీబల మెక్కువైనది. నీమహిమచే నాబ్రహ్మాస్త్రతేజ ముపశమింపుము. అధికమైన తపముగల విశ్వామిత్రుఁడు నీచే నోటువడెను. జపముచేయువారలలో నుత్త ముఁడవైన వసిష్ఠుఁడా జనులందఱు దుఃఖములేనివార లగుదురుగాక యని పూజ్యుఁడైన వసిష్ఠమహర్షిని స్తోత్రము జేసిరి. ౨౦, ౨౧

అధికతపమును తేజస్సునుగల వసిష్ఠుఁడు, మునులచే నిట్లుఁ బ్రార్థింపఁ బడి కోపశమనముఁ జేసెను. ౨౧౺

పరాభవమొందిన విశ్వామిత్రుఁడును నిట్టూర్పు నిగుడించి యీమాటఁ జెప్పెను. ౨౨

క్షత్రియబలము నిందింపఁదగిన బలము. బ్రాహ్మణ్యరూపమగు తేజో బలమె మిక్కిలియు శ్రేష్ఠమయినబలము. ఇప్పు డొకబ్రహ్మదండముచే నాయొక్క బ్రహ్మాస్త్రములును గొట్టువడిన వని విశ్వామిత్రుఁడు సెప్పెను. ౨౩

ఈరెండుబలములకును గల యెచ్చుతగ్గులను జూచి విధువఁబడిన క్షత్ర రోషముగల నేను ముందు బ్రాహ్మణ్యాపాదకమైన తపమెద్దియో యట్టి గొప్ప

తపో మహత్సమాస్థాస్యే యద్వై బ్రహ్మత్వకారణమ్. ౨౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షట్పఞ్చాశస్సర్గః.

సప్తపఞ్చాశస్సర్గః

తతస్సంతప్తహృదయస్స్మరన్నిగ్రహమాత్మనః,
వినిశ్శ్వస్య వినిశ్శ్వస్య కృతవైరో మహాత్మనా. ౧
స దక్షిణాం దిశం గత్వా మహిష్యా సహ రాఘవ,
తతాప పరమం ఘోరం విశ్వామిత్రో మహత్తపః. ౨

ఫలమూలాశనో దాంతశ్చకార సుమహత్తపః,

అథాస్య జజ్ఞిరే పుత్రాస్సత్యధర్మపరాయణాః,
హవిష్యందో మధుష్యందో దృఢనేత్రో మహారథః. ౩

పూర్ణే వర్షసహస్రే తు బ్రహ్మా లోకపితామహః,
అబ్రవీన్మధురం వాక్యం విశ్వామిత్రం తపోధనమ్. ౪

జితా రాజర్షిలోకాస్తే తపసా కుశికాత్మజ,
అనేన తపసా త్వాం తు రాజర్షిరితి విద్మహే. ౫

ఏవముక్త్వా మహాతేజా జగామ సహ దైవతైః,
త్రివిష్టపం బ్రహ్మలోకం లోకానాం పరమేశ్వరః. ౬

తపంబు నవలంబించెద నని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౨౮

ఇది యేబదియాఱవ సర్గము.

ఏబదియేడవ సర్గము

రాముఁడా! అటువెనుక సంతాపమొందిన మనంబుతో మనోనిగ్రహము సేయవలయు నను తలంపుగలిగి మహానుభావుఁ డగువసిష్ఠునితో ద్వేషించియున్న యావిశ్వామిత్రుఁడు మాటిమాటికి నిట్టూర్పులు విడుచుచు భార్యతోఁగూడ శరావతీనదిదక్షిణపుదిక్కు నాశ్రయించి కఠినంబగు గొప్ప తపస్సును సర్వోత్కృష్టనుగున బ్లొనర్చెను. ౧, ౨

మఱియు నావిశ్వామిత్రుఁడు ఫలమూలంబు లాహారముగాఁ గైకొని నియమముతో నుత్తమం బగుతపంబు సల్పెను.

పిమ్మట నీవిశ్వామిత్రునకు సత్యవంతులును ధార్మికులు నగు హవిష్యందుఁడు మధుష్యందుఁడు దృఢనేత్రుఁడు మహారథుఁడు అను పేర్లుగల కొడుకులు జనించిరి. ౩

అట్లుఁ దపంబు సేయుచుండ వెయ్యిసంవత్సరములు నిండగానే సకలలోక పితామహుఁ డగు బ్రహ్మదేవుండు వచ్చి తపమే ధనముగాఁగల యావిశ్వామిత్రునిగూర్చి మధురంబగుమాటఁ జెప్పెను. ౪

విశ్వామిత్రుఁడా! నీతపస్సుచే రాజర్షి లోకంబులు జయింపఁబడినవి. నీవొనరించిన యీతపముచేత నిన్నిపుడు రాజర్షివని తలంచెదమని బ్రహ్మదేవుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౫

సకలలోకములకుఁ బ్రభువును మహాతేజుఁడు నగు బ్రహ్మదేవుఁ డిట్లు పలికి దేవతలతోడఁగూడి స్వర్గమునకువెళ్లి యాపిమ్మటఁ దనదగు బ్రహ్మలోకముఁగూర్చి వెళ్లెను. ౬

విశ్వామిత్రోఽపి తచ్ఛ్రుత్వా హ్రియా కించిదవాఙ్ముఖః,
దుఃఖేన మహతాఽఽవిష్టస్సమన్యురిదమబ్రవీత్. ౭
తపశ్చ సుమహత్తప్తం రాజర్షిరితి మాం విదుః,
దేవాస్సర్షిగణాస్సర్వే నాస్తి మన్యే తపఃఫలమ్. ౮

ఇతి నిశ్చిత్య మనసా భూయ ఏవ మహాతపాః,
తపశ్చచార కాకుత్స్థ పరమం పరమాత్మవాన్. ౯

ఏతస్మిన్నేవ కాలే తు సత్యవాదీ జితేంద్రియః,
త్రిశంకురితి విఖ్యాత ఇక్ష్వాకుకులవర్ధనః. ౧౦
తస్య బుద్ధిస్సముత్పన్నా యజేయమితి రాఘవ,
గచ్ఛేయం సశరీరేణ దేవానాం పరమాం గతిమ్. ౧౧

స వసిష్ఠం సమాహూయ కథయామాస చింతితమ్,
అశక్యమితి చాప్యుక్తో వసిష్ఠేన మహాత్మనా. ౧౨

ప్రత్యాఖ్యాతో వసిష్ఠేన స యయౌ దక్షిణాం దిశమ్,
తతస్తత్కర్మసిద్ధ్యర్థం పుత్రాంస్తస్య గతో నృపః. ౧౩
వాసిష్ఠా దీర్ఘతపసస్తపో యత్ర హి తేపిరే,
త్రిశంకుస్సుమహాతేజాశ్శతం పరమభాస్వరమ్. ౧౪
వసిష్ఠపుత్రాన్ దదృశే తప్యమానాన్ యశస్వినః. ౧౫
సోఽభిగమ్య మహాత్మానస్సర్వానేవ గురోస్సుతాన్. ౧౬
అభివాద్యానుపూర్వ్యేణ హ్రియా కించిదవాఙ్ముఖః,
అబ్రవీత్సుమహాభాగాన్ సర్వానేవ కృతాంజలిః. ౧౭

విశ్వామిత్రుఁడు నామాటవిని లజ్జచేఁ గొంచము తలవంచికొని మహా దుఃఖముతోఁగూడి దైన్యమునొందినవాఁడగుచు నీమాటఁ జెప్పెను. ౭

గొప్పతపస్సు జేసితిని. ఋషిగణములతోఁగూడిన దేవతలందఱు నన్ను రాజర్షి యనిరి. నాతపస్సున కిది సరియైనఫలము కాదని తలంచెద నని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౮

రాముఁడా? మహాతపోవంతుఁడును మహాయత్నముగలవాఁడు నగు విశ్వామిత్రుఁడిట్లు మనంబున నిశ్చయించి మున్ను తాఁజేసియున్న తపమున కంటె నెక్కుడగు తప మొనర్చెను. ౯

ఈసమయమందే సత్యవంతుఁడును జితేంద్రియుఁడును నిక్ష్వాకువంశ వర్ధనుఁడు నగు త్రిశంకు వను ప్రసిద్ధుఁ డెవఁడుండెనో. ౧౦

ఓరాముఁడా! దేవతాయోగ్యమయిన స్వర్గము నీనాశరీరముతోఁ బొందవలెను. అందు కనువైనయాగము చేయవలెను అని యాత్రిశంకువునకుఁ దలఁపు గలిగెను. ౧౧

ఆత్రిశంకుమహారాజు వసిష్ఠమహర్షిని రావించి శరీరముతో స్వర్గముఁ జేరుట కనువైన యజ్ఞము చేయుటనుఁ జెప్పి మహానుభావుఁ డగునావసిష్ఠునిచే నట్టి యజ్ఞము జేయుట నీకశక్యమనియును జెప్పఁబడినవాఁడాయెను. ౧౨

వసిష్ఠమహర్షి చేత నిరాకరింపఁబడిన నాత్రిశంకువు దక్షిణదిక్కునకు వెళ్లి పిమ్మట నాయజ్ఞకర్మసిద్ధికొఱకు వసిష్ఠమహాముని కొడుకులంబొందెను. ౧౩

అధికమైన పరాక్రమముగల త్రిశంకుమహారాజు దీర్ఘతపస్సుగలవసిష్ఠ పుత్రు లెచ్చోటఁ దపము జేయుచుండిరో యచ్చోటికి వెళ్లి మిక్కిలిఁ బ్రకాశించుచు గీర్తిమంతులై తపంబొనర్చుచున్న వసిష్ఠపుత్రుల నూర్వురం జూచెను.

ఆత్రిశంకుమహారాజు పూజ్యులగు గురుపుత్రుల నందఱం గనుఁగొని వసిష్ఠమహామునియొక్క నిరాకరణమువల్లఁ గలిగినసిగ్గుచేఁ గొంచెముగఁ దల వంచికొని జ్యేష్ఠానుక్రమము దప్పక నమస్కరించి చేమోడ్పుగలవాఁ డగుచు మహానుభావులగు వసిష్ఠపుత్రులనందఱను గూర్చి పలికెను. ౧౪, ౧౫

శరణం వః ప్రపద్యే ఽహం శరణ్యా౯ శరణాగతః,
ప్రత్యాఖ్యాతో ఽస్మి భద్రం వో వసిష్ఠేన మహాత్మనా. ౧౭

యష్టుకామో మహాయజ్ఞం తదనుజ్ఞాతుమర్హథ,
గురుపుత్రానహం సర్వాన్నమస్కృత్య ప్రసాదయే. ౧౮

శిరసా ప్రణతో యాచే బ్రాహ్మణా౯ తపసి స్థితా౯,
తే మాం భవంతస్సిద్ధ్యర్థం యాజయంతు సమాహితాః.
సశరీరో యథాఽహం హి దేవలోకమవాప్నుయామ్. ౧౯

ప్రత్యాఖ్యాతో వసిష్ఠేన గతిమన్యాం తపోధనాః,
గురుపుత్రాన్నృతే సర్వాన్నాహం పశ్యామి కాంచన. ౨౦

ఇక్ష్వాకూణాం హి సర్వేషాం పురోధాః పరమా గతిః,
పురోధసస్తు విద్వాంసస్తారయంతి సదా నృపాన్. ౨౧

తస్మాదనంతరం సర్వే భవంతో దైవతం మమ. ౨౨

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తపఞ్చాశస్సర్గః.

అష్టపఞ్చాశస్సర్గః.

తతస్త్రిశంకోర్వచనం శ్రుత్వా క్రోధసమన్వితమ్,
ఋషిపుత్రశతం రామ రాజానమిదమబ్రవీత్. ౧
ప్రత్యాఖ్యాతో హి దుర్బుద్ధే గురుణా సత్యవాదినా,
తం కథం సమతిక్రమ్య శాఖాంతరముపేయివాన్. ౨

రక్షకుల నపేక్షించివచ్చిన నేను రక్షణసమర్థు లగుమిమ్ము రక్షకులుగా బొందుచున్నాఁడను. మీకు మంగళమగుఁగాక. మహానుభావుఁడగు వసిష్ఠ మహర్షిచే నిరాకరింపఁబడితినని త్రిశంకువు జెప్పెను. ౧౭

గొప్పయజ్ఞముచేయఁ గోర్కిగలవాఁడ నట్టియజ్ఞానుష్ఠాన మనుగ్రహించుటకు మీరు దగియున్నారు. నేగురుపుత్రుల నందఱ నమస్కరించి ప్రసన్నులు కావలయు నని ప్రార్థించుచున్నాఁడను. ౧౮

తపోనిష్ఠులును బ్రహ్మవేత్తలు నగు మిమ్ము శిరంబుచే నమస్కరించి యాచించెదను. నేనెట్లు శరీరముతోఁ గూడ స్వర్గలోకమును బొందఁగలనో యట్లఁ బ్రసిద్ధులగు మీరలు సావధానచిత్తులరై నాయిష్టము సిద్ధించునట్లు నన్ను యజింపఁజేయఁ డని యాత్రిశంకుమహారాజు చెప్పెను. ౧౯౼

తపోవంతులగు గురుపుత్రులారా! వసిష్ఠమహర్షిచే నిరాకృతుఁడనైన నేను గురుపుత్రులయిన మిమ్ము దక్క యజ్ఞసాధనోపాయమగు మఱియొక గతి యున్నట్లు చూడలే నని త్రిశంకువు సెప్పెను. ౨౦౼

వేత్తలగు పురోహితులు సర్వకాలములయందు రాజులనుఁ దరింపఁ జేయుచున్నారు. ఇక్ష్వాకువంశపురాజుల కందఱకును బురోహితుఁ డగు వసిష్ఠ మహర్షియె ముఖ్యతారకముగదా! యని త్రిశంకువుఁ జెప్పెను. ౨౧౼

సర్వరక్షకుఁడగు వసిష్ఠునికి వెనుక నాకు గురుపుత్రు లగుమీరందఱు దరింపఁజేయవలసిన దైవములుగదా యని త్రిశంకువు చెప్పెను. ౨౨

ఇది యేబదియేడవ సర్గము.

ఏబదియెనిమిదవ సర్గము

రాముఁడా! త్రిశంకుఁడు సెప్పినమాట విని పిమ్మట కోపమునొందిన యావసిష్ఠమహామునియొక్క కొడుకులందఱు నారాజునుఁగూర్చి యీమాటఁ జెప్పిరి. ౧

దుర్మార్గుఁడవగు త్రిశంకుఁడా! కల్పాంతరవృత్తాంతపరిజ్ఞాత గావున యథార్థముఁ జెప్పినగురువువలన నిరాకరింపఁబడితివి సరిగదా? పిమ్మట నాయనను విడిచి యాశ్రమాంతరము నెందు కవలంబించితివి? ౨

ఇక్ష్వాకూణాం హి సర్వేషాం పురోధాః పరమో గురుః,
న చాతిక్రమితుం శక్యం వచనం సత్యవాదినః. 3

అశక్యమితిచోవాచ వసిష్ఠో భగవానృషిః,
తం వయం వై సమాహర్తుం క్రతుం శక్తాః కథం తవ. ౪
బాలిశస్త్వం నరశ్రేష్ఠ గమ్యతాం స్వపురం పునః,
యాజనే భగవాంఛక్తస్త్రైలోక్యస్యాపి పార్థివ. ౫
అవమానం చ తత్కర్తుం తస్య శక్ష్యామహే కథమ్. ౫½

తేషాం తద్వచనం శ్రుత్వా క్రోధపర్యాకులాక్షరమ్,
స రాజా పునరేవైతానిదం వచనమబ్రవీత్. ౬½
ప్రత్యాఖ్యాతోఽస్మి గురుణా గురుపుత్రైస్తథైవ చ,
అన్యాం గతిం గమిష్యామి స్వస్తి వోఽస్తు తపోధనాః. ౭½

ఋషిపుత్రాస్తు తచ్ఛ్రుత్వా వాక్యం ఘోరాభిసంహితమ్,
శేపుః పరమసంక్రుద్ధాశ్చండాలత్వం గమిష్యసి. ౮½

ఏవముక్త్వా మహాత్మానో వివిశుస్తే స్వమాశ్రమమ్. ౯

అథ రాత్ర్యాం వ్యతీతాయాం రాజా చండాలతాం గతః,
నీలవస్త్రధరో నీలః పురుషో ధ్వస్తమూర్ధజః. ౧౦
చిత్రమాల్యానులేపశ్చ ఆయసాభరణోఽభవత్. ౧౦½

ఇక్ష్వాకువంశమురాజుల కందఱకును బురోహితుఁ డగు వసిష్ఠుఁడు పరమాచార్యుఁడు సత్యవంతుఁ డగు నాయనచెప్పినమాట యతిక్రమింప నలవి గానిది యని చెప్పిరి. 3

మాహాత్మ్యముగల ఋషియగువసిష్ఠుఁ డేయజ్ఞమును జేయుట కశక్యం బనిచెప్పెనో నీయొక్క యాక్రతువును జేయించుటకు మే మెట్లు సమర్థుల మగుదు మని చెప్పిరి. ౪

రాజా! మూర్ఖుఁడవుగ నున్నావు. మఱల నీవు నీపట్టణమునకు వెళ్లుము. మాహాత్మ్యముగల వసిష్ఠమహాముని మూఁడులోకములయందును యాగములు జేయించుటకు సామర్థ్యముగలవాఁడని చెప్పిరి. ౫

సాధింపశక్యముగాని యజ్ఞమును నావసిష్ఠమహాముని కవమానమునుం జేయుటకు మే మెట్లు సమర్థుల మగుదుము. ౫½

త్రిశంకుమహారాజు కోపముతో మేళనమైయుండునక్షరములుగలయా వసిష్ఠపుత్రులయొక్క యామాటవిని వీరలను గూర్చి మఱల నీమాటఁజెప్పెను.

తపోధనులగు వసిష్ఠపుత్రులారా! నాగురువుచేత నట్లె గురుపుత్రులరగు మీచేతం బ్రత్యాఖ్యాతుఁడ నైతిని. మీకు మంగళమగుఁగాక. నేను మఱియొకయాజకుని బొందెదను అని త్రిశంకువు చెప్పెను. ౬½

అప్పు డావసిష్ఠమహాముని కొడుకులు సాక్షాత్కులగురుండును బ్రహ్మపుత్రుండు నగు వసిష్ఠు నతిక్రమించి పురోహితాంతరాశ్రయణము చేసెదనను నట్టి ఘోరాభిప్రాయయుక్తంబగు నాత్రిశంకునిమాట విని పరమకోపనులగుచుఁ జండాలుండవు గమ్మని నాత్రిశంకువునకు శాపంబిచ్చిరి. ౭½

మహామహిమంబుగల నావసిష్ఠపుత్రు లిట్లు శపించి తమ యాశ్రమమును జేరిరి. ౮

పిమ్మటఁ దెల్లవారగానే యాత్రిశంకుమహారాజు చండాలదేహము నొంది నల్లని బట్టలు గట్టుకొని నల్లనివాఁడై బిరుసైనశరీరముగల్గి కుఱుచలగు తలవెండ్రుకలతో శ్మశానమందుండు పూలదండలు గల్గి యందలి బూడిదెను దేహమంతయును బూసికొని యినుముతోఁ జేయఁబడిన సొమ్ములుగలవాఁడుగా నుండెను. ౧౦, ౧౦½

తం దృష్ట్వా మంత్రిణస్సర్వే త్యజ్య చండాలరూపిణమ్,
ప్రాద్రవన్ సహితా రామ పౌరా యేఽస్యానుగామినః. ౧౧॥

ఏకో హి రాజా కాకుత్స్థ జగామ పరమాత్మవాన్,
దహ్యమానో దివారాత్రం విశ్వామిత్రం తపోధనమ్. ౧౨॥

విశ్వామిత్రస్తు తం దృష్ట్వా రాజానం విఫలీకృతమ్,
చండాళరూపిణం రామ మునిః కారుణ్యమాగతః. ౧౩॥

కారుణ్యాత్స మహాతేజా వాక్యం పరమధార్మికః,
ఇదం జగాద భద్రం తే రాజానం ఘోరరూపిణమ్. ౧౪॥

కిమాగమనకార్యం తే రాజపుత్ర మహాబల,
అయోధ్యాధిపతే వీర శాపాచ్చండాలతాం గతః. ౧౫॥

అథ తద్వాక్యమాకర్ణ్య రాజా చండాలతాం గతః,
అబ్రవీత్ప్రాంజలిర్వాక్యం వాక్యజ్ఞో వాక్యకోవిదమ్. ౧౬॥

ప్రత్యాఖ్యాతోఽస్మిగురుణాగురుపుత్రైస్తథైవచ,
అనవాప్యైవ తం కామం మయా ప్రాప్తో విపర్యయః. ౧౭॥

సశరీరో దివం యాయామితి మే సౌమ్య దర్శన,
మయా చేష్టం క్రతుశతం తచ్చ నాఽవాప్యతే ఫలమ్. ౧౮॥

అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన,

రాముఁడా! ఈరాజును వెంబడించివచ్చిన పురజనులును మంత్రులును అందఱు చండాలరూపమునొందిన యాత్రిశంకువును జూచి త్యజించి గుంపుగూడి పఱుగెత్తిరి. ౧౧౪

రాముఁడా! త్రిశంకుమహారాజు మిక్కిలి ధైర్యము గలవాఁడై వ్యసనము చేత రేయింబవలు దహింపఁబడుచున్నవాఁడగుచు ఒక్కఁడుగానే వసిష్ఠ విరోధియైన తపోవంతుఁడగు విశ్వామిత్రునిఁగూర్చి వెళ్లెను. ౧౨౪

రాముఁడా! మననశీలుఁడగువిశ్వామిత్ర మహాముని వసిష్ఠుని చేత నతని పుత్రులచేతను వ్యర్థమనోరథుఁడుగాఁ జేయఁబడి చండాలరూపమునొందిన నాత్రిశంకుమహారాజును జూచి దయగలవాఁడాయెను. ౧౩౪

త్రిశంకుఁడా! నీకు మంగళమగుగాక యనిచెప్పి పరమధార్మికుఁడును మహాతేజోవంతుఁడును నగు నావిశ్వామిత్రుఁడు ఘోరరూపమునొందియున్న త్రిశంకుమహారాజునుగూర్చి దయతో నీమాటఁ జెప్పెను. ౧౪౪

మహాబలుఁడవు రాజపుత్రుఁడవు శూరుఁడవు నయోధ్యాపతివియు నగు త్రిశంకుమహారాజా! నీవు వచ్చినపనియేమి? ఏ కారణము చేత శాపము వలనఁ జండాలభావము నొందితి వని విశ్వామిత్రుఁ డడిగెను. ౧౫౪

ఇమ్మాటఁ జండాలత్వము నొందినత్రిశంకుమహారాజు విశ్వామిత్రునిచేఁ జెప్పఁబడినమాట విని మాటలాడుటయందు చతురుఁడగు నాత్రిశంకుఁడు మంచిచేమోడ్పు గలవాఁ డగుచు మాటలయందు సమర్థుఁడగు విశ్వామిత్రుని గూర్చి వాక్యముచెప్పెను. ౧౬౪

విశ్వామిత్రుఁడా! నేను నాయొక్క గురువుచేతను గురుపుత్రులచేతను నిరాకరింపఁబడినవాఁడనైతిని. ఏకోరిక నుద్దేశించి గురువు గురుపుత్రులను ప్రార్థింపఁబడిరో యానామనోరథమును బొందకయే విపరీత ప్రయోజనమగు జాతిభ్రంశము నాచే నొందఁబడినది యని త్రిశంకువుఁ జెప్పెను. ౧౭౪

సౌమ్యుఁడవగు విశ్వామిత్రుఁడా! యీశరీరముతోడనే స్వర్గమునకుఁ బోవలయుననని నాసంకల్పము. నేను నూరుయజ్ఞములు చేసితిని. దానిఫలమేవియు నాచేఁ బొందఁబడలేదు అని త్రిశంకుఁడు చెప్పెను. ౧౮౪

సుముఖుఁడవైన విశ్వామిత్రుఁడా! నాచే నసత్యమింతకుమున్ను జెప్పఁ

కృచ్ఛ్రేష్వపి గతస్సౌమ్య క్షత్రధర్మేణ తే శపే. ౧౯

యజ్ఞైర్బహువిధైరిష్టం ప్రజా ధర్మేణ పాలితాః,
గురవశ్చ మహాత్మానశ్శీలవృత్తేన తోషితాః. ౨౦

ధర్మే ప్రయతమానస్య యజ్ఞం చాహర్తుమిచ్ఛతః,
పరితోషం న గచ్ఛంతి గురవో మునిపుంగవ. ౨౧

దైవమేవ పరం మన్యే పౌరుషం తు నిరర్థకమ్,
దైవేనాక్రమ్యతే సర్వం దైవం హి పరమా గతిః. ౨౨

తస్య మే పరమార్తస్య ప్రసాదమభికాంక్షతః,
కర్తుమర్హసి భద్రం తే దైవోపహతకర్మణః. ౨౩

నాన్యాం గతిం గమిష్యామి నాన్యశ్శరణ మస్తిమే,
దైవం పురుషకారేణ నివర్తయితుమర్హసి. ౨౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టపఞ్చాశస్సర్గః.

ఏకోనషష్టితమస్సర్గః

ఉక్తవాక్యంతు రాజానం కృపయా కుశికాత్మజః,
అబ్రవీన్మధురం వాక్యం సాక్షాచ్చండాలరూపిణమ్. ౧
ఐక్ష్వాక స్వాగతం వత్స జానామి త్వాం సుధార్మికమ్,
శరణం తే భవిష్యామి మాభైషీర్నృపపుంగవ. ౨

బడలే దిక ముందు నెటువంటి యాపత్తులువచ్చినప్పటికి నసృత మాడఁజాలని యిప్పుడు నీయెదుట నాక్షత్రధర్మముసాక్షిగాఁ బ్రమాణముఁజేసెదను. ౧౯

నేను నానావిధంబులగుయాగంబులఁ జేసితిని. ధర్మంబునం బ్రజలఁ బాలించితిని. మహాత్ములగు గురుజనంబుల వినయాదిగుణంబులచేతను బూజాదులచేతను సంతోషపఱిచితిని. ౨౦

మునిశ్రేష్ఠుఁడ వగు విశ్వామిత్రుఁడా! నే నిట్లు ధర్మము సంపాదించుటకై ప్రయత్నించుచు యాగము సేయ నిచ్ఛగింపఁగా నాగురువులు సంతోషము నొందరు. ౨౧

కావున ప్రారబ్ధమగు నదృష్టమే యధికం బని తలంతు. పురుషకారంబున బ్రయోజనం బేమియులేదు! అదృష్టం బంతయు రూపుమాపి తానే స్థిరంబుగా నిలుచు; కావున నదియే పరమగతి. ౨౨

ఇట్లు పరమదుఃఖితుఁడ నాపురుషకారంబు దైవంబునం గొట్టఁబడియె; నీయనుగ్రహంబుఁ గోరెదను. అట్టి నాయం దనుగ్రహంబు సేయవలయు. నీకు మంగళమగుఁగాక. ౨౩

నేను మఱియొక్కనియొద్దకుఁ బోను; నీవు దక్క నాకు రక్షకుఁడు మఱియెవ్వఁడును లేఁడు. నీవు పౌరుషంబున దైవంబు ద్రిప్పి నాకనుకూలంబుగాఁ జేయవలయు నని త్రిశంకువు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౨౪

ఇది యేబదియెనిమిదవ సర్గము.

ఏబదితొమ్మిదవ సర్గము

విశ్వామిత్రుఁడును ఇట్లు మాటలాడి చండాలరూపంబుతో నెదుటనున్న త్రిశంకునిజూచి దయగల్గి ఇట్లని మధురంబగు నొకమాట చెప్పెను. ౧

ఇక్ష్వాకువంశంబునఁబుట్టిన త్రిశంకుమహారాజా! నీకు స్వాగతంబగుఁగాక; నీవు మిక్కిలియు ధార్మికుఁడ వని యెఱుఁగుదు; నిన్ను రక్షించెదను; నీవు రాజుల కందఱకును మేటివి భయపడవలదు. ౨

అహమామన్త్రయే సర్వాన్మహర్షీన్పుణ్యకర్మణః,
యజ్ఞసాహ్యకరాన్ రాజన్ తతో యక్ష్యసి నిర్వృతః. ౩
గురుశాపకృతం రూపం యదిదం త్వయి వర్తతే,
అనేన సహ రూపేణ సశరీరో గమిష్యసి. ౪
హస్తప్రాప్తమహం మన్యే స్వర్గం తవ నరాధిప,
యస్త్వం కౌశికమాగమ్య శరణ్యం శరణాగతః. ౫

ఏవముక్త్వా మహాతేజాః పుత్రాన్ పరమధార్మికాన్,
వ్యాదిదేశ మహాప్రాజ్ఞాన్ యజ్ఞసంభారకారణాత్. ౬

సర్వాన్ శిష్యాన్ సమాహూయ వాక్యమేతదువాచహ. ౬½
సర్వానృషిగణాన్వత్సా ఆనయధ్వం మమాజ్ఞయా,
సశిష్యసుహృదశ్చైవ సర్త్విజస్సుబహుశ్రుతాన్. ౭½
యదన్యో వచనం బ్రూయాన్మద్వాక్యబలచోదితః,
తత్సర్వమఖిలేనోక్తం మమాఖ్యేయమనాదృతమ్. ౮½

తస్య తద్వచనం శ్రుత్వా దిశో జగ్ముస్తదాజ్ఞయా. ౯

ఆజగ్మురథ దేశేభ్యస్సర్వేభ్యో బ్రహ్మవాదినః. ౯½
తేచ శిష్యాస్సమాగమ్య మునిం జ్వలితతేజసమ్,
ఊచుశ్చ వచనం సర్వే సర్వేషాం బ్రహ్మవాదినామ్. ౧౦½
శ్రుత్వా తే వచనం సర్వే సమాయాంతి ద్విజాతయః. ౧౧
సర్వదేశేషు చాగచ్ఛన్ వర్జయిత్వా మహోదయమ్. ౧౧½

నేను బుణ్యకర్ములును యాగమునకుఁ దోడ్పాటు సేయఁగలవారునగు మహర్షులనందఱనుబిలిచెదను; అంత నీవు సుఖంబున యాగంబు సేయఁగలవు.

నీయం దిప్పుడు గురుశాపంబున గల్గిన యేచండాలరూపం బున్నదో దానితోఁగూడ నే సశరీరుఁడవై స్వర్గము నొందెదవు. ౪

త్రిశంకుమహారాజా! నీవుశరణుచొరఁదగినవాఁడయిన విశ్వామిత్రుని శరణుచొచ్చినావు కావున నీకు స్వర్గము అఱచేతనున్నవిధంబున ననాయాసంబుగా ఘటిల్లంగలదని తలంచెదనని విశ్వామిత్రుఁడు త్రిశంకువుతోఁ జెప్పెను.

ఇట్లుచెప్పి మహాతేజుఁడగు విశ్వామిత్రుఁడు మిక్కిలియు ధార్మికులును గొప్ప పండితులు నగు తన కొడుకులను జూచి "మీరలు యాగంబునకుఁ గావలసినవాని సంపాదింపుఁడు" అని యాజ్ఞాపించెను. ౬

విశ్వామిత్రుఁడు దనశిష్యుల నందఱనుబిలిచి వారలతో నిట్లని చెప్పెను.

బాలులారా! నాయాజ్ఞచేఁ బోయి శిష్యులతోను స్నేహితులతోను ఋత్విజులతోను బండితులతోను గూడిన ఋషుల నందఱను దోడ్కొనిరండు.

మీరుగాక మఱియెవ్వఁడైనను నామాటవినినంతనే యేదైనను జెప్పెనేని యట్లనాదరణచేఁ జెప్పినమాటల నన్నియు నాకుఁ జెప్పవలయును అని విశ్వామిత్రుఁడు శిష్యులకుఁజెప్పెను. ౭½

విశ్వామిత్రుఁడుచెప్పిన మాటను విని యతనియాజ్ఞను శిష్యులందఱు దిక్కులగూర్చి పోయిరి. ౮

అంత సమస్తదేశంబులనుండియు బ్రహ్మవాదులగుమునులు వచ్చిరి. ౮½

ఆశిష్యులు నందఱుఁ గాంతిచేఁ బ్రకాశించుచున్న విశ్వామిత్రునిజేరి బ్రహ్మవాదులగు మునులందఱును దమతోఁజెప్పినమాట నిట్లని చెప్పిరి. ౧౦½

నీమాటను విని బ్రాహ్మణులందఱును వచ్చుచున్నారు. ౧౧

మహోదయుఁడు దక్క సమస్తదేశంబులనుండు మునులును వచ్చినారు. ౧౧½

వాసిష్ఠం తచ్ఛ్రుతం సర్వం క్రోధపర్యాకులాక్షరమ్,
యదాహ వచనం సర్వం శృణు త్వం మునిపుంగవ. ౧౨॥

క్షత్రియో యాజకో యస్య చండాళస్య విశేషతః,
కథం సదసి భోక్తారో హవిస్తస్య సురర్షయః. ౧౩॥

బ్రాహ్మణా వా మహాత్మానో భుక్త్వా చండాళభోజనమ్,
కథం స్వర్గం గమిష్యంతి విశ్వామిత్రేణ పాలితాః. ౧౪॥
ఏతద్వచననైష్ఠుర్యమూచుస్సంరక్తలోచనాః,
వాసిష్ఠా మునిశార్దూల సర్వే తే సమహోదయాః. ౧౫॥
తేషాం తద్వచనం శ్రుత్వా సర్వేషాం మునిపుంగవః,
క్రోధసంరక్తనయనస్సరోషమిదమబ్రవీత్. ౧౬॥
యే దూషయంత్యదుష్టం మాం తప ఉగ్రం సమాస్థితమ్,
భస్మీభూతా దురాత్మానో భవిష్యంతి న సంశయః. ౧౭॥

అద్య తే కాలపాశేన నీతా వైవస్వతక్షయమ్,
సప్తజాతి శతాన్యేవ మృతపాస్సంతు సర్వశః. ౧౮॥

శ్వమాంసనియతాహారా ముష్టికా నామ నిర్ఘృణాః,
వికృతాశ్చ విరూపాశ్చ లోకాననుచరంత్విమాన్. ౧౯॥

మహోదయస్తు దుర్బుద్ధిర్మామదూష్యం హ్యదూషయత్,
దూషితస్సర్వలోకేషు నిషాదత్వం గమిష్యతి. ౨౦॥

మునిశ్రేష్ఠుఁడ వగువిశ్వామిత్రుఁడా! వసిష్ఠునికొడుకులు నూర్వురు కోపంబునఁ దడఁబడుచున్న మాటలుగలవారలై చెప్పినమాటల నంతయుఁ జెప్పెదము; వినుము. ౧౨॥

యాగము చేయించువాఁడు క్షత్రియుఁడైనవిశ్వామిత్రుఁడు; మఱిచేయువాఁడు చండాలుఁడు. అట్టి చండాలునియాగమునందు దేవత లెట్లు హవిస్సును భుజింపుదురు? ఋషులుగాని యార్త్విజ్య మవలంబించి హోమము సేయఁగా మిగిలినహవిస్సు నెట్లు భుజింపఁగలరు? ౧౩॥

విశ్వామిత్రునిమాట విని చండాలాన్నము భక్షించు మహాత్ములగుబ్రాహ్మణులు ఎట్లు స్వర్గంబు నొందఁగలరు? ౧౪॥

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్రుఁడా! మహోదయుఁడును వసిష్ఠపుత్రులు నందఱును గోపంబున నెఱ్ఱనైనకండ్లుగల్గి యతిపరుషంబుగా నిప్పుడు చెప్పినట్లు చెప్పిరి. అని శిష్యులు విశ్వామిత్రునితోఁ జెప్పిరి. ౧౫॥

ఆశిష్యులందఱును జెప్పినమాటలు విని మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు కోపంబున నెఱ్ఱనైనకండ్లుగలవాఁడై రోషముతోఁ నిట్లని చెప్పెను. ౧౬॥

భయంకరంబగు తపస్సు సేయుచుండుటను బట్టి యదుష్టుఁడనగు నన్నెవ్వరు దూషించెదరో దురాత్ములగు నా వసిష్ఠపుత్రులును మహోదయుండును భస్మీభూతులు గాఁగలరు; ఇందు సందియంబు లేదు. ౧౭॥

ఆవసిష్ఠునికొడుకులు ఇప్పుడు కాలపాశంబున యమునియొద్దకు నయింపఁబడి పిమ్మట నేడునూఱుజన్మములవఱకును పీనుఁగుమాంసంబులను దినుచుందురుగాక. ౧౮॥

ఆవసిష్ఠపుత్రులు ముష్టికు లనుహీనజాతియందు బుట్టి కుక్కమాంసమునే నియతముగాఁ దినుచు నిర్దయులై వికృతమయిన యాచారంబును ఆకారంబును గల్గి యీలోకంబులను జరింతురుగాక. ౧౯॥

దుర్బుద్ధియగు మహోదయుఁడు దూషింపఁగూడని నన్ను దూషించెను గదా! అతఁడు సమస్తలోకంబులందును దూషితుఁడై నిషాదజాతియందుఁ బుట్టును. ౨౦॥

ప్రాణాతిపాతనిరతో నిరనుక్రోశతాం గతః,
దీర్ఘకాలం మమ క్రోధాద్దుర్గతిం వర్తయిష్యతి. ౨౧½

ఏతావదుక్త్వా వచనం విశ్వామిత్రో మహాతపాః,
విరరామ మహాతేజా ఋషిమధ్యే మహామునిః. ౨౨½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకోనషష్టితమస్సర్గః.

షష్టితమస్సర్గః

తపోబలహతాన్ కృత్వా వాసిష్ఠాన్ సమహోదయాన్,
ఋషిమధ్యే మహాతేజా విశ్వామిత్రోఽభ్యభాషత. ౧

అయ మిక్ష్వాకుదాయాద స్త్రిశంకురితి విశ్రుతః,
ధర్మిష్ఠశ్చ వదాన్యశ్చ మాం చైవ శరణం గతః. ౨
తేనానేన శరీరేణ దేవలోకజిగీషయా. ౨½

యథాయం స్వశరీరేణ స్వర్గలోకం గమిష్యతి,
తథా ప్రవర్త్యతాం యజ్ఞో భవద్భిశ్చ మయా సహ. ౩½
విశ్వామిత్రవచశ్శ్రుత్వా సర్వఏవ మహర్షయః,
ఊచుస్సమేత్య సహితా ధర్మజ్ఞా ధర్మసంహితమ్. ౪½
అయం కుశికదాయాదో మునిః పరమకోపనః,
యదాహ వచనం సమ్యగేతత్కార్యం న సంశయః. ౫½
అగ్నికల్పో హి భగవాన్ శాపం దాస్యతి రోషితః. ౬

తస్మాత్ప్రవర్త్యతాం యజ్ఞస్సశరీరో యథా దివమ్,
గచ్ఛేదిక్ష్వాకుదాయాదో విశ్వామిత్రస్య తేజసా. ౭

ఆమహోదయుఁడు ప్రాణనాశమందె యాసక్తుఁడై నిర్దయుఁడై నాదు కోపంబునంజేసి చిరకాలంబు నిందనీయంబగు జీవిక నవలంబించి యుండఁగలఁ డని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౨౧½

అధికమైనతపంబును బ్రభావంబుగల విశ్వామిత్రమహాముని ఋషుల నడుమ, నింతమట్టుకుఁ జెప్పి యంత నూరకుండెను. ౨౨½

ఇది యేబదితొమ్మిదవ సర్గము.

అఱువదవ సర్గము

మహాప్రభావుఁ డగువిశ్వామిత్రుఁడు తనతపోబలంబున మహోదయు నితోఁగూడ వసిష్ఠపుత్రుల నందఱ హతుల గావించి మరల ఋషులనడుమ నిట్లని చెప్పెను. ౧

వీఁడు ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవాఁడు; త్రిశంకువని పేరు; ఇతఁడు మిగుల ధార్మికుఁడు దాతయు. ఇతఁడు పూర్వము క్షత్రియరూపముగానుండి యిప్పుడు శాపంబునఁ జండాలత్వమునొందినశరీరముతోనే స్వర్గమునొందఁగోరి నన్ను శరణుచొచ్చినాఁడు. ౨½

ఈత్రిశంకు వెట్లు తనదేహంబుతో స్వర్గమునొందునో అట్లు మీరు నన్నుఁగూడి యాగముజరిగింపుఁడని విశ్వామిత్రుఁడు చెప్పెను. ౩½

విశ్వామిత్రునిమాట విని ధర్మజ్ఞులగు నామహర్షులందఱు ఒకటిగాఁ జేరి పరస్పర మిట్లని ధర్మయుక్తంబుగా మాటలాడుకొనిరి. ౪½

కుశికవంశంబునంబుట్టిన యీవిశ్వామిత్రుఁడు మిగులఁగోపంబుగల వాఁడు; ఇతఁడు చెప్పినది చక్కఁగాఁ జేయఁదగినదే; సంశయములేదు. ౫½

భగవంతుఁ డగు విశ్వామిత్రుఁడు నిప్పువంటివాఁడు; ఇతనికిఁ గోపంబు గలుగఁజేసితిమేని మనల శపించును. ౬

కావున యాగము జరిగింపుఁడు, ఈత్రిశంకువు విశ్వామిత్రుని తేజంబున నెట్లు సశరీరంబుగా స్వర్గమునొందునో అట్లు యాగముఁ జేయింపుఁడు; అందఱు

తథా ప్రవర్త్యతాం యజ్ఞస్సర్వే సమధితిష్ఠత. ౭½
ఏవముక్త్వా మహర్షయశ్చక్రుస్తాస్తాః క్రియాస్తదా,
యాజకశ్చ మహాతేజా విశ్వామిత్రోఽభవత్క్రతౌ. ౮½

ఋత్విజశ్చానుపూర్వ్యేణ మంత్రవన్మంత్రకోవిదాః,
చక్రుః కర్మాణి సర్వాణి యథాకల్పం యథావిధి. ౯½
తతః కాలేన మహతా విశ్వామిత్రో మహాతపాః,
చకారావాహనం తత్ర భాగార్థం సర్వదేవతాః. ౧౦½
నాభ్యాగమంస్తదాహూతా భాగార్థం సర్వదేవతాః. ౧౧

తతః క్రోధసమావిష్టో విశ్వామిత్రో మహామునిః,
స్రువముద్యమ్య సక్రోధ స్త్రిశంకుమిదమబ్రవీత్. ౧౨
పశ్య మే తపసో వీర్యం స్వార్జితస్య నరేశ్వర,
ఏష త్వాం సశరీరేణ నయామి స్వర్గమోజసా. ౧౩

దుష్ప్రాపం సశరీరేణ దివం గచ్ఛ నరాధిప. ౧౩½

స్వార్జితం కించిదప్యస్తి మయా హి తపసః ఫలమ్,
రాజన్ స్వతేజసా తస్య సశరీరో దివం వ్రజ. ౧౪½

ఉక్తవాక్యే మునౌ తస్మిన్ సశరీరో నరేశ్వరః,
దివం జగామ కాకుత్స్థ మునీనాం పశ్యతాం తదా. ౧౫½

దేవలోకగతం దృష్ట్వా త్రిశంకుం పాకశాసనః,
సహ సర్వైస్సురగణైరిదం వచనమబ్రవీత్. ౧౬½

నారంభింపుఁడని ఋషులు పరస్పరము మాటలాడుకొనిరి. ౭½

మహర్షు లిట్లు పరస్పరము మాటలాడి నిర్ణయించుకొని అప్పుడు, యాగమునం దయ్యైకార్యంబులం జేసిరి; మహాతేజుఁ డగువిశ్వామిత్రుఁడును అధ్వర్యుఁడయ్యె. ౯½

మంత్రజ్ఞులగు ఋత్విజులును వరుసగా సమస్తకర్మంబుల మంత్రయుక్తంబుగఁ గల్పసూత్రంబునఁ జెప్పఁబడినట్లు యథాశాస్త్రంబుగఁ జేసిరి.

అంత నాయాగంబునందు మహాతపస్వియగు విశ్వామిత్రుఁడు హవిర్భాగములనిచ్చుటకై సమస్తదేవతలఁ జిరకాలము మంత్రంబులచేఁ బిలచెను.

ఆవిశ్వామిత్రుఁడు హవిర్భాగమొసఁగుట కెంతపిలిచినను దేవతలెవ్వరును రారైరి. ౧౧

అంత విశ్వామిత్రమహాముని కోపంబునొంది స్రువంబెత్తి రోషంబున త్రిశంకునిజూచి యిట్లని చెప్పెను. ౧౨

త్రిశంకుమహారాజా! నాదుస్వార్జితంబగుతపంబు ప్రభావముఁజూడుము, ఇదిగో! తపఃప్రభావంబున నిన్నిప్పుడు సశరీరంబుగా స్వర్గమునకుఁ బోవునట్లు చేసెదను. ౧౩

త్రిశంకుమహారాజా! ఇతరు లెవరికిని బొందఁగూడని స్వర్గమును నీవు సశరీరంబుగాఁ బొందుము. ౧౩½

త్రిశంకుమహారాజా! నేను సంపాదించిన తపఃఫలంబు కొంచెంబైన నున్నదిగదా! దాని ప్రభావంబునఁ జేసి నీవు దేహంబుతోఁగూడ స్వర్గంబున కరుగుము. అని విశ్వామిత్రుఁడు సెప్పెను. ౧౪½

రాముఁడా! ఇట్లు విశ్వామిత్రమహాముని చెప్పగానే యప్పుడు మునులందఱుఁ జూచుచుండఁ ద్రిశంకువు దేహంబుతోఁగూడి స్వర్గంబు నొందెను. ౧౫½

దేవేంద్రుఁడు ఇట్లు సశరీరంబుగా స్వర్గంబునొందిన త్రిశంకువును జూచి దేవతలనందఱుగూడి యిట్లని చెప్పెను. ౧౬½

త్రిశంకో గచ్ఛ భూయస్త్వం నాసి స్వర్గకృతాలయః,
గురుశాపహతో మూఢ పత భూమిమవాక్ఛిరాః. ౧౭½

ఏవముక్తో మహేంద్రేణ త్రిశంకురపతత్పునః,
విక్రోశమాన స్త్రాహీతి విశ్వామిత్రం తపోధనమ్. ౧౮½
తచ్ఛ్రుత్వా వచనం తస్య క్రోశమానస్య కౌశికః,
రోషమాహారయ త్తీవ్రం తిష్ఠతిష్ఠేతి చాబ్రవీత్. ౧౯½
ఋషిమధ్యే స తేజస్వీ ప్రజాపతిరివాపరః,
సృజన్ దక్షిణమార్గస్థాన్ సప్తర్షీనపరాన్ పునః. ౨౦½
నక్షత్రమాలామపరామసృజత్క్రోధమూర్ఛితః,
దక్షిణాం దిశమాస్థాయ మునిమధ్యే మహాయశాః. ౨౧½
సృష్ట్వా నక్షత్రవంశం చ క్రోధేన కలుషీకృతః,
అన్య మింద్రం కరిష్యామి లోకో వా స్యాదనింద్రకః, ౨౨½
దైవతాన్యపి సక్రోధాత్స్రష్టుం సముపచక్రమే. ౨౩
తతః పరమసంభ్రాంతాస్సర్షిసంఘాస్సురాసురాః,
విశ్వామిత్రం మహాత్మానమూచుస్సానునయం వచః. ౨౪
అయం రాజా మహాభాగ గురుశాపపరిక్షతః,
సశరీరో దివం యాతుం నార్హత్యేవ తపోధన. ౨౫

తేషాం తద్వచనం శ్రుత్వా దేవానాం మునిపుంగవః,
అబ్రవీత్సుమహద్వాక్యం కౌశికస్సర్వదేవతాః. ౨౬
సశరీరస్య భద్రం వస్త్రిశంకోరస్య భూపతేః,
ఆరోహణం ప్రతిజ్ఞాయ నానృతం కర్తుముత్సహే. ౨౭

త్రిశంకూ! నీవు మఱలఁ బొమ్ము; నీవు స్వర్గంబునం దుండఁదగవు; తెలివిలేనివాఁడా! నీవు గురుశాపంబునఁ గొట్టువడితివి; తలక్రిందుగా నేలఁ బడుము అని యింద్రుఁడు త్రిశంకుతోఁ జెప్పెను. ౧౭

ఇట్లు దేవేంద్రుఁడు చెప్పఁగానే త్రిశంకువు తపోధనుఁడగు విశ్వామిత్రునిగూర్చి "రక్షింపుము" అని యఱచుచు మఱలఁ బడెను. ౧౮

ఇట్లఱచుచున్న యాత్రిశంకుమాటవిని విశ్వామిత్రుండు తీవ్రంబగు కోపంబునొంది పడుచున్న త్రిశంకును జూచి 'నిలునిలు'మని చెప్పెను. ౧౯

మహాప్రభావుఁడగునావిశ్వామిత్రుఁడు ఋషులనడుమనుండి దక్షిణపు దిక్కునందు వేఱుగా సప్తర్షులసృజించి రెండవబ్రహ్మదేవుఁడనఁదగి యుండెను.

అధికంబగుకీర్తిగల విశ్వామిత్రుఁడు చాలగోపించి మునులనడుమనుండి దక్షిణపుదిక్కునందు క్రొత్తగా నక్షత్రంబుల సృజించెను. ౨౧

ఇట్లు నక్షత్రములసృజించి విశ్వామిత్రుఁడు కోపంబున "మఱియొక యింద్రునైన జేసెదను లేనియెడ ప్రపంచమునందింద్రుఁడె లేకపోవుఁగాక." ౨౨

ఆవిశ్వామిత్రుఁడు గోపంబున దేవతలనుగూడ సృజింప యత్నించెను.

అంత ఋషులును దేవతలును నసురులును మిక్కిలియుం వెఱఁగుపడి మహాత్ముఁడగు విశ్వామిత్రునియొద్దకువచ్చి యతనినూఱడించుచు నిట్లని చెప్పిరి.

మహాభాగుఁడవు తపోధనుఁడవగు విశ్వామిత్రుఁడా! ఈత్రిశంకుమహారాజు గురుశాపంబున గొట్టువడినవాఁడు కావున దేహంబుతోఁగూడ స్వర్గంబు నొందుటకుఁ దగఁడనుట సత్యము. అని దేవతలు విశ్వామిత్రునితోఁ జెప్పిరి.

ఆదేవతలు చెప్పినమాటను విని మునిశ్రేష్ఠుఁడగువిశ్వామిత్రుఁడు దేవతల నెల్లరనుజూచి మిక్కిలియుఁ బూజ్యంబగుమాట చెప్పెను. ౨౬

మీకు మంగళమగుఁగాక 'ఈత్రిశంకుమహారాజు దేహముతోఁగూడ స్వర్గమునకుఁ బోవుఁగాక;' యని ప్రతిజ్ఞఁజేసి దానిదబ్బఱఁజేయనొల్లను. ౨౭

స్వర్గోఽస్తు సశరీరస్య త్రిశంకోరస్య శాశ్వతః, ౨౭౫
నక్షత్రాణి చ సర్వాణి మామకాని ధ్రువాణ్యథ. ౨౮
యావల్లోకా ధరిష్యంతి తిష్ఠంత్వేతాని సర్వశః,
మత్కృతాని సురాస్సర్వే తదనుజ్ఞాతు మర్హథ. ౨౯
ఏవముక్తాస్సురాస్సర్వే ప్రత్యూచుర్మునిపుంగవమ్. ౨౯౫

ఏవం భవతు భద్రం తే తిష్ఠంత్వేతాని సర్వశః. ౩౦
గగనే తాన్యనేకాని వైశ్వానరపథాద్బహిః,
నక్షత్రాణి మునిశ్రేష్ఠ తేషు జ్యోతిష్షు జాజ్వలన్. ౩౧
అవాక్ఛిరాస్త్రిశంకుశ్చ తిష్ఠత్వమరసన్నిభః. ౩౧౫

అనుయాస్యంతి చైతాని జ్యోతింషి నృపసత్తమమ్,
కృతార్థం కీర్తిమంతం చ స్వర్గలోకగతం యథా. ౩౨౫

విశ్వామిత్రస్తు ధర్మాత్మా సర్వదేవైరభిష్టుతః,
ఋషిభిశ్చ మహాతేజా బాఢమిత్యాహ దేవతాః. ౩౩౫
తతో దేవా మహాత్మానో మునయశ్చ తపోధనాః,
జగ్ముర్యథాగతం సర్వే యజ్ఞస్యాంతే నరోత్తమ. ౩౪౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షష్టితమస్సర్గః.

ఏకషష్టితమస్సర్గః

విశ్వామిత్రో మహాత్మాథ ప్రస్థితాన్ ప్రేక్ష్య తానృషీన్,
అబ్రవీన్నరశార్దూలస్సర్వాంస్తాన్వనవాసినః. ౧

ఈత్రిశంకువు సశరీరముగానే శాశ్వతంబగు స్వర్గంబునొందుఁగాక.

నేను సృజించిన యీనక్షత్రంబు లన్నియు లోకంబులుండుదనుక స్థిరంబు లయియుండుఁగాక; దేవతలారా! మీరలందఱును దాని నొప్పుకొన వలయును. అని విశ్వామిత్త్రుఁడు దేవతలతోఁ జెప్పెను. ౨౮,౨౯

విశ్వామిత్త్రుఁడు చెప్పినమాటను విని, దేవతలందఱును ఆతని కిట్లని బదులుచెప్పిరి. ౨౯½

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్త్రుఁడా! నీకు మంగళంబగుగాక; నీవు చెప్పినట్లు అగుఁగాక;నీవు సృజించిన నక్షత్రంబులన్నియు నాకాశమం దనాది జ్యోతిశ్చక్రమార్గంబునకు వెలుపల నన్నివిధంబుల శాశ్వతంబులుగానే యుండుఁగాక; ఈత్రిశంకువును వానినడుమను దలక్రిందుగాఁ బ్రకాశించుచు దేవతాసమానుఁడై యుండుఁగాక. 30,3౧½

ఈనక్షత్రంబులును కృతార్థుఁడును గీర్తిశాలియునగు త్రిశంకుమహా రాజునకు స్వర్గమునొందినవాని నెట్లో అట్లనుసరింపుచుండును. అని దేవతలు విశ్వామిత్త్రునకుఁ జెప్పిరి. 3౨½

మహాప్రభావుఁడును ధర్మాత్ముఁడు నగు విశ్వామిత్త్రుఁ డట్లు దేవతల చేతను ఋషులచేతను బొగడఁబడి దేవతలఁజూచి, "మంచిది" అని చెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! అంత యాగంబు ముగిసినపిదప మహాత్ములగు దేవతలును తపోధనులగు మునులు నందఱును వచ్చినట్లుపోయిరి.

ఇది యఱువదవ సర్గము.

అఱువదియొకటవ సర్గము

అంత మహాత్ముఁడును బురుషశ్రేష్ఠుఁడు నగు విశ్వామిత్త్రుఁడు యాగమునకై వచ్చినఋషులందఱును బోవుటను జూచి తన తపోవనంబుననుండు మునులం జూచి యిట్లని చెప్పెను. ౧

మహావిఘ్నః ప్రవృత్తోఽయం దక్షిణామాస్థితో దిశమ్,
దిశమన్యాం ప్రపత్స్యామస్తత్ర తప్స్యామహే తపః. ౨
పశ్చిమాయాం విశాలాయాం పుష్కరేషు మహాత్మనః,
సుఖం తపశ్చరిష్యామః పరం తద్ధి తపోవనమ్. ౩

ఏవముక్త్వా మహాతేజాః పుష్కరేషు మహామునిః,
తప ఉగ్రం దురాధర్షం తేపే మూలఫలాశనః. ౪

ఏతస్మిన్నేవ కాలే తు అయోధ్యాధిపతిర్నృపః,
అంబరీష ఇతి ఖ్యాతో యష్టుం సముపచక్రమే. ౫
తస్య వై యజమానస్య పశుమింద్రో జహార హ,
ప్రణష్టే తు పశౌ విప్రో రాజానమిదమబ్రవీత్. ౬

పశురద్య హృతో రాజన్ ప్రణష్టస్తవ దుర్నయాత్,
అరక్షితారం రాజానం ఘ్నంతి దోషా నరేశ్వర. ౭

ప్రాయశ్చిత్తం మహద్ధ్యేతన్నరం వా పురుషర్షభ,
ఆనయస్వ పశుం శీఘ్రం యావత్కర్మ ప్రవర్తతే. ౮

ఉపాధ్యాయవచశ్శ్రుత్వా సరాజా పురుషర్షభ,
అన్వియేష మహాబుద్ధిః పశుం గోభిస్సహస్రశః. ౯
దేశాన్ జనపదాంస్తాంస్తాన్నగరాణి వనాని చ,
ఆశ్రమాణి చ పుణ్యాని మార్గమాణో మహీపతిః. ౧౦
సపుత్రసహితం తాత సభార్యం రఘునందన,

ఈదక్షిణపుదిక్కునందు గొప్పవిఘ్నము సంభవించినది; కావున మఱి
యొకదిక్కునకుఁ బోవుదము; అచ్చటనే తపంబు సేయుదము. ౨
విశాలమయిన పశ్చిమపుదిక్కునఁ బుష్కరతీర్థంబుల తీరంబులందు
సుఖముగాఁ దపంబు గావింతము; అది మంచితపోవనంబుగదా! అని విశ్వా
మిత్రుఁడు ఋషులతోఁ జెప్పెను. ౩
ఇట్లాఋషులకుఁ జెప్పి మహాప్రభావుఁడగు విశ్వామిత్రమహాముని
పశ్చిమదిక్కునకుఁ బోయి యందలిపుష్కరతీర్థంబుల తీరంబులందు ఫల
మూలంబులే యాహారంబుగాఁ గొని భయంకరంబును దురాధర్షంబునగు తపంబు
గావించెను. ౪
ఈకాలమునందే అయోధ్యకుఁ బ్రభువయిన యంబరీషుఁడను రాజొ
కఁడు యాగము సేయ నారంభించెను. ౫
యాగము సేయుచున్న యాయంబరీషునిపశువును దేవేంద్రుఁ డపహ
రించెను. ఇట్లు పశువు కనుపడకుండుటను జూచి పురోహితుఁడు రాజుతో
ని ట్లని చెప్పెను. ౬
అంబరీషుఁడా! నీ వేమఱియుండుటంజేసి యాగపశువు నెవ్వరో
యపహరించిరి; అది యిప్పుడు కానఁబడదయ్యె; ఇట్లు ఏమఱియున్నరాజును
దోషంబులు చంపును ౭
మనుష్యశ్రేష్ఠుఁడ వగు నంబరీషుఁడా! ఇప్పుడు గల్గిన యపచారము
నకుఁ జేయవలసిన ప్రాయశ్చిత్తంబు చాలగొప్పది; కనుపడకపోయినపశువును
వెదకికొనితెచ్చుట యుత్తమము. లేనియెడల మనుష్యపశువునైనను యాగ
కార్యారంభము సేయుటకు మున్నె శీఘ్రంబుగాఁ దేవలయునని పురోహితుఁడు
చెప్పెను. ౮
పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! పురోహితునిమాట విని మహాబుద్ధి
శాలియగు నాయంబరీషుఁడు, వేనవేలుగా గోవులనుగొని నరపశువును వెదకెను.

రాముఁడా! ఆయంబరీషుఁడు, అయ్యైదేశంబుల గ్రామంబులఁ బట్టణంబుల
నడవులఁ బవిత్రంబులగు నాశ్రమంబుల వెదకుచు నెందును నరపశువును బడయఁ
జాలక భృగుతుందంబను పర్వతంబునకరిగి యచ్చోఁ గొడుకులతోను భార్యతోను.

భృగుతుంగే సహాసీనమృచీకం సందదర్శహ. ౧౧
తమువాచ మహాతేజాః ప్రణమ్యాభిప్రసాద్యచ,
బ్రహ్మర్షిం తపసా దీప్తం రాజర్షిరమితప్రభః. ౧౨
పృష్ట్వా సర్వత్ర కుశలమృచీకం తమిదం వచః. ౧౨½

గవాం శతసహస్రేణ విక్రీణీషే సుతం యది,
పశోరర్థే మహాభాగ కృతకృత్యోఽస్మి భార్గవ. ౧౩½

సర్వే పరిసృతా దేశా యాజ్ఞియం న లభే పశుమ్,
దాతుమర్హసి మూల్యేన సుతమేకమితో మమ. ౧౪½

ఏవముక్తో మహాతేజా ఋచీకస్త్వబ్రవీద్వచః,
నాహం జ్యేష్ఠం నరశ్రేష్ఠ విక్రీణీయాం కథంచన. ౧౫½

ఋచీకస్య వచశ్శ్రుత్వా తేషాం మాతా మహాత్మనామ్,
ఉవాచ నరశార్దూలమంబరీషం తపస్వినీ. ౧౬½
అవిక్రేయం సుతం జ్యేష్ఠం భగవానాహ భార్గవః. ౧౭
మమాపి దయితం విద్ధి కనిష్ఠం శునకం నృప,
తస్మాత్కనీయసం పుత్రం న దాస్యే తవ పార్థివ. ౧౮
ప్రాయేణ హి నరశ్రేష్ఠ జ్యేష్ఠాః పితృషు వల్లభాః,
మాతౄణాం తు కనీయాంసస్తస్మాద్రక్షే కనీయసమ్. ౧౯

ఉక్తవాక్యే మునౌ తస్మిన్ మునిపత్న్యాం తథైవచ,
శునశ్శేఫస్స్వయం రామ మధ్యమో వాక్యమబ్రవీత్. ౨౦

గూడఁ గూర్చుండియున్న ఋచీకమహర్షిని జూచెను. ౧౦,౧౧

అతిపరాక్రమశాలియు రాజర్షియుఁ గొలఁదిలేని కాంతిగలవాఁడునగు నంబరీషుఁడు బ్రహ్మర్షియుఁ దపస్సుచేఁ బ్రకాశించువాఁడు నగు ఋచీకుని నమస్కరించి సంతోషపఱచి యన్నిటను గుశలంబడిగి యతనితో నిట్లని చెప్పెను. ౧౨, ౧౨½

మహాభాగుఁడ వగు ఋచీకుఁడా! నూఱువేలయావులఁ బుచ్చుకొని యొక్కకొడుకును నాకు యాగపశు వగుటకై విక్రయింతువేని నేను కృతార్థుఁడ నగుదును. ౧౩½

నే నన్నిదేశంబులను దిరిగితిని; ఎందును నాయాగమునకుఁ గావలసిన పశువుఁ బడయలేనైతి; నీ వీకొడుకులలో నొక్కని వెలదీసికొని నాకీవలయును నని యంబరీషుఁడు ఋచీకునితోఁ జెప్పెను. ౧౪½

మహాతేజుఁడగు ఋచీకుఁడును అంబరీషునిమాట విని యిట్లని చెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడ వగు నంబరీషుఁడా! నే నేమైనను బెద్దకొడుకు నమ్ముట లేదని ఋచీకుఁ డంబరీషునితోఁ జెప్పెను. ౧౫½

ఋచీకునిమాట విని మహాత్మ లగు నాకొడుకులతల్లి చాలఁ దపస్సు గలది పురుషశ్రేష్ఠుఁ డగు నంబరీషునిజూచి యిట్లని చెప్పెను. ౧౬½

అంబరీషుఁడా! భగవంతుఁడును భార్గవుఁడునగు ఋచీకుఁడు పెద్ద కుమారుని విక్రయింపనని చెప్పెను; నాకుఁ గనిష్ఠుఁడగు శునకుఁ డనువాఁడు చాలఁబ్రియుఁ డని యెఱుఁగుము. కావున నీకుఁ గనిష్ఠు నివ్వనొల్లను. ౧౭,౧౮

అంబరీషుఁడా! ప్రాయముగా లోకంబున తండ్రులకుఁ పెద్దకొడుకులును దల్లులకుఁ గడపటికొడుకులునుఁ బ్రియులుగదా! కావున నేనుఁ గడపటివాని రక్షించెదనని తల్లి యంబరీషునితోఁ జెప్పెను. ౧౯

రాముఁడా! ఋచీకుఁడును అతనిభార్యయుఁ జెప్పినమాట విని నడిమికొడుకైన శునశ్శేఫుఁ డనువాఁడు తానే యంబరీషుని జూచి యిట్లని చెప్పెను. ౨౦

పితా జ్యేష్ఠమవిక్రేయం మాతా చాహ కనీయసమ్,
విక్రీతం మధ్యమం మన్యే రాజన్ పుత్రం నయస్వ మామ్. ౨౧

గవాం శతసహస్రేణ శునశ్శేఫం నరేశ్వరః,
గృహీత్వా పరమప్రీతో జగామ రఘునందన. ౨౨
అంబరీషస్తు రాజర్షీ రథ మారోప్య సత్వరః,
శునశ్శేఫం మహాతేజా జగామాశు మహాయశాః. ౨౩

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకషష్టితమస్సర్గః.

ద్విషష్టితమస్సర్గః

శునశ్శేఫం నరశ్రేష్ఠ గృహీత్వా తు మహాయశాః,
వ్యశ్రామ్యత్పుష్కరే రాజా మధ్యాహ్నే రఘునందన. ౧

తస్య విశ్రమమాణస్య శునశ్శేఫో మహాయశాః,
పుష్కరక్షేత్రమాగమ్య విశ్వామిత్రం దదర్శ హ. ౨
తప్యంతమృషిభిస్సార్ధం మాతులం పరమాతురః. ౨½
వివర్ణవదనో దీనస్తృష్ణయా చ శ్రమేణ చ.
పపాతాంకే మునేరాశు వాక్యం చేదమువాచ హ. ౩½
న మేఽస్తి మాతా న పితా జ్ఞాతయో బాంధవాః కుతః,
త్రాతుమర్హసి మాం సౌమ్య ధర్మేణ మునిపుంగవ. ౪½
త్రాతా త్వం హి మునిశ్రేష్ఠ సర్వేషాం త్వం హి భావనః. ౫

అంబరీషుఁడా! తండ్రి జ్యేష్ఠుని విక్రయింప నని చెప్పుచున్నాఁడు; తల్లియుఁ గనిష్ఠుని విక్రయింప నని చెప్పుచున్నది. కావున నడిమివాని విక్రయించినట్లు తలఁచెదను; నడిమివాఁడ నగు నన్నుఁ గొనిపొమ్మని శునశ్శేఫుఁడు చెప్పెను. ౨౧

అంబరీషమహారాజు లక్షగోవు లొసఁగి శునశ్శేఫునిఁ బుచ్చుకొని పరమసంతోషంబునఁ బోయెను. ౨౨

మహాపరాక్రమశాలియును మహాకీర్తిగలవాఁడును రాజర్షియు నగు నంబరీషుఁడు వేగముగా శునశ్శేఫుని రథం బెక్కించికొని శీఘ్రంబుగాఁ బోయెను. ౨౩

ఇది యఱువదియొకటవ సర్గము.

అఱువది రెండవ సర్గము

పురుషశ్రేష్ఠుండ వగు రాముఁడా! మహాయశుం డగునంబరీషుండు ఇట్లు శునశ్శేఫునిం దోడ్కొని పోవుచు మధ్యాహ్నము కాఁగానే పుష్కర తీర్థమందు కొంత విశ్రమించెను. ౧

అంబరీషుండు విశ్రమించుచుండఁగా మహాయశుండును బరమదుఃఖితుండు నగు శునశ్శేఫుండు పుష్కరక్షేత్రంబునొంది ఋషులతోఁగూడఁ దపస్సు సేయుచున్న తన మేనమామయగు విశ్వామిత్రునిం జూచెను. ౨

ఆశునశ్శేఫుండు దప్పిచేతను అలసటచేతను రంగుదప్పిన ముఖముగల్గి శీఘ్రంబుగా విశ్వామిత్రుని యుత్సంగముపైఁబడి యిట్లని చెప్పెను. ౩½

నాకుఁ దల్లిగాని తండ్రిగాని బంధువులుగాని జ్ఞాతులుగాని యెవ్వరును లేరు; నీవు సౌమ్యుండవు మునిశ్రేష్ఠుఁడవు. ధర్మంబున నన్ను రక్షింపుము. ౪½

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్రుఁడా! నీవె యందఱకును రక్షకుండవు; మేలుకలుగఁ జేయువాఁడవు. ౫

రాజా చ కృతకార్యస్స్యాదహం దీర్ఘాయురవ్యయః,
స్వర్గలోకముపాశ్నీయాం తపస్తప్త్వా హ్యనుత్తమమ్. ౬

త్వం మే నాథో హ్యనాథస్య భవ భవ్యేన చేతసా,
పితేవ పుత్రం ధర్మాత్మం స్త్రాతుమర్హసి కిల్బిషాత్. ౭

తస్య తద్వచనం శ్రుత్వా విశ్వామిత్రో మహాతపాః,
సాంత్వయిత్వా బహువిధం పుత్రానిదమువాచ హ. ౮
యత్కృతే పితరః పుత్రాఞ్ జనయంతి శుభార్థినః,
పరలోకహితార్థాయ తస్య కాలోఽయమాగతః. ౯

అయం బాలో మునిసుతో మత్తశ్శరణమిచ్ఛతి,
అస్య జీవితమాత్రేణ ప్రియం కురుత పుత్రకాః. ౧౦
సర్వే సుకృతకర్మాణస్సర్వే ధర్మపరాయణాః,
పశుభూతా నరేంద్రస్య తృప్తిమగ్నేః ప్రయచ్ఛత. ౧౧
నాథవాంశ్చ శునశ్శేఫో యజ్ఞశ్చావిఘ్నితో భవేత్,
దేవతాస్తర్పితాశ్చ స్యుర్మమ చాపి కృతం వచః. ౧౨
మునేస్తు వచనం శ్రుత్వా మధుష్యందాదయస్సుతాః,
సాభిమానం నరశ్రేష్ఠ సలీలమిదమబ్రువన్. ౧౩

కథమాత్మసుతాఞ్ హిత్వా త్రాయసేఽన్యసుతం విభో,
అకార్యమివ పశ్యామశ్శ్వమాంస ఇవ భోజనే. ౧౪

అంబరీషునికార్యమును నెఱవేఱవలయును; నేను దీర్ఘాయుష్కుఁడనై యేమాత్రమును నాశమునొందక శ్రేష్ఠంబగు తపంబుసల్పి స్వర్గముఁ బొందవలయును. ౬

ధర్మబుద్ధిగల విశ్వామిత్రుఁడా! నీవు మంగళకరంబగు హృదయంబుతో ననాథుఁడనగు నాకు నాథుఁడవు కమ్ము; తండ్రి కొడుకునట్లు ఈయాపదను దొలఁగించి నన్ను రక్షింపుమని శునశ్శేపుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౭

ఆశునశ్శేపుఁడు చెప్పినమాటను విని మహాతపశ్శాలియగు విశ్వామిత్రుఁడు పలుతెఱంగుల ననునయించి తనకొడుకులనుజూచి యిట్లని చెప్పెను.

మంగళముగోరునట్టి తండ్రులు ఏప్రయోజన మపేక్షించి కొడుకులను బుట్టింతురో మీకును మాకును బరలోకంబునందు మేలుగల్గుటకై యాప్రయోజనంబున కిప్పుడు సమయంబు గల్గినది. ౯

కొడుకులారా! మునిపుత్రుఁడగు నీ చిన్నవాఁడు నన్ను శరణుచొచ్చి యున్నాఁడు. వీనిఁ బ్రాణంబుమాత్రం బొసఁగి సంతోషముగావింపుఁడు. ౧౦

మీరలందఱుఁ బుణ్యకర్ములరు. అందఱు ధర్మమునందు ఆసక్తులరు అంబరీషునియాగమునకుఁ బశువై యగ్నికిని దృప్తి సేయుఁడు. ౧౧

ఇట్లు చేసినచో శునశ్శేపుఁడును రక్షింపఁబడినవాఁడగును. అంబరీషుని యాగమును బూర్ణమగును. దేవతలును దృప్తినొందినవా రగుదురు. పితృవాక్యము చేసినట్లగుచున్నది అని విశ్వామిత్రుఁడు దనకొడుకులతోఁ జెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! విశ్వామిత్రుఁడు చెప్పినమాటలంవిని మధుష్యందుఁడు మొదలగు నతనికొడుకులు అహంకారంబునంజేసి పరిహాసంబుగా నిట్లని చెప్పిరి. ౧౩

నీవు మాకొడయుఁడవు అయినను నీకొడుకులను రక్షించుటను విడిచిపెట్టుకొని మఱియొక్కనికొడుకు నెట్టురక్షించెదవు! మంచియన్నమును విడిచి కుక్కమాంసమును దినుటవలె నకార్యమని యెంచెదమని కొడుకులు విశ్వామిత్రునితోఁ జెప్పిరి. ౧౪

తేషాం తద్వచనం శ్రుత్వా పుత్త్రాణాం మునిపుంగవః,
క్రోధసంరక్తనయనో వ్యాహర్తుముపచక్రమే. ౧౫
నిస్సాధ్వసమిదం ప్రోక్తం ధర్మాదపి విగర్హితమ్,
అతిక్రమ్య తు మద్వాక్యం దారుణం రోమహర్షణమ్. ౧౬
శ్వమాంసభోజినస్సర్వే వాసిష్ఠా ఇవ జాతిషు,
పూర్ణం వర్షసహస్రంతు పృథివ్యామనువత్స్యథ. ౧౭

కృత్వా శాపసమాయుక్తాన్ పుత్త్రాన్ మునివరస్తథా,
శునశ్శేఫమువాచార్తం కృత్వా రక్షాం నిరామయమ్. ౧౮

పవిత్రపాశైరాసక్తో రక్తమాల్యానులేపనః,
వైష్ణవం యూపమాసాద్య వాగ్భిరగ్నిముదాహర. ౧౯

ఇమే తు గాథే ద్వే దివ్యే గాయేథా మునిపుత్త్రక,
అంబరీషస్య యజ్ఞేఽస్మింస్తతస్సిద్ధిమవాప్స్యసి. ౨౦

శునశ్శేఫో గృహీత్వా తే ద్వే గాథే సుసమాహితః,
త్వరయా రాజసింహం తమంబరీషమువాచ హ. ౨౧
రాజసింహ మహాసత్త్వ శీఘ్రం గచ్ఛావహే సదః,
నివర్తయస్వ రాజేంద్ర దీక్షాం చ సముపావిశ. ౨౨

తద్వాక్యమృషిపుత్త్రస్య శ్రుత్వా హర్షసముత్సుకః,
జగామ నృపతిశ్శీఘ్రం యజ్ఞవాటమతంద్రితః. ౨౩
సదస్యానుమతే రాజా పవిత్రకృతలక్షణమ్,

ఆకొడుకులు చెప్పినమాట విని మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు మిక్కిలియుఁ గోపించి యిట్లని చెప్పెను. ౧౫

నామాట నతిక్రమించియు నెంతమాత్రమును భయంబులేక మీరు ధర్మంబువలనను నిందితంబయిన గగుర్పాటుగల్గించుచు భయంకరముగానుండు నీమాటం జెప్పితిరి. ౧౬

మీరలు అందఱు వసిష్ఠునికొడుకులట్లు ముష్టికులయి కుక్కమాంసమును దినుచు, వేయేండ్లు భూమియందు వసియింపఁగలరని విశ్వామిత్రుఁడు కొడుకులతోఁ జెప్పెను. ౧౭

మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు అట్లు తనకొడుకుల శపియించి ఆర్తుఁడగు శునశ్శేఫునిఁ జూచి ఏమియు బాధలేనట్లు మంత్రిత విభూతి మొదలగు రక్ష చేసి యిట్లనిచెప్పెను. ౧౮

నీవు దర్భలత్రాళ్లచేఁ గట్టఁబడి రక్తవర్ణంబులగు పుష్పమాలికలును మైపూఁతయును ధరించి, విష్ణుదేవతాకంబగు యూపస్తంభమును బొందునప్పుడు నేను జెప్పఁబోవు వచనములచే నగ్నిదేవునిగూర్చి స్తుతింపుము. ౧౯

మునికుమారుఁడవగు శునశ్శేఫుఁడా! అంబరీషుఁడు సేయు నీయాగమునందు దివ్యంబులగు నీగాథల రెంటినిమాత్రము గానము సేయుము; దాన నీ వాయుస్సును బొందుదువు. అని విశ్వామిత్రుఁడు శునశ్శేఫునితోఁ జెప్పెను.

శునశ్శేఫుఁడా రెండుగాథల గ్రహించి నెమ్మదినొందినవాఁడై, వేగమునఁబోయి రాజశ్రేష్ఠుఁడగు నంబరీషునిఁజూచి యిట్లని చెప్పెను. ౨౧

మహాబలుఁడవు రాజశ్రేష్ఠుఁడవు నగు నంబరీషుఁడా! శీఘ్రముగా యాగశాలకుఁ బోవుదము; యాగదీక్ష నారంభించి సెలవిప్పుమని శునశ్శేఫుఁ డంబరీషునితోఁ జెప్పెను. ౨౨

ఆశునశ్శేఫుఁడు చెప్పినమాటవిని యంబరీషుఁడు సంతోషంబున నధికంబగు నుత్సాహంబునొంది జాగుసేయక శీఘ్రముగా యాగశాలకుఁ బోయెను.

అంబరీషుఁడు సదస్యులచే ననుమతుఁడై యాశునశ్శేఫుని దర్భలచే

పశుం రక్తాంబరం కృత్వా యూపే తం సమబంధయత్. ౨౧

సబద్ధో వాగ్భిరగ్ర్యాభిరభితుష్టావ వై సురౌ,
ఇంద్రమింద్రానుజం చైవ యథావన్మునిపుత్రకః. ౨౨
తతః ప్రీతస్సహస్రాక్షో రహస్యస్తుతితర్పితః,
దీర్ఘమాయుస్తదా ప్రాదాచ్ఛునశ్శేఫాయ రాఘవః. ౨౩
స చ రాజా నరశ్రేష్ఠ యజ్ఞస్య చ సమాప్తవాన్,
ఫలం బహుగుణం రామ సహస్రాక్షప్రసాదజమ్. ౨౪
విశ్వామిత్రోఽపి ధర్మాత్మా భూయస్తేపే మహాతపాః,
పుష్కరేషు నరశ్రేష్ఠ దశవర్షశతాని చ. ౨౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్విషష్టితమస్సర్గః.

త్రిషష్టితమస్సర్గః

పూర్ణే వర్షసహస్రే తు వ్రతస్నాతం మహామునిమ్,
అభ్యాగచ్ఛన్ సురాస్సర్వే తపఃఫలచికీర్షవః. ౧
అబ్రవీత్సుమహాతేజా బ్రహ్మా సురుచిరం వచః,
ఋషిస్త్వమసి భద్రంతే స్వార్జితైః కర్మభిశ్శుభైః. ౨

తమేవముక్త్వా దేవేశస్త్రిదివం పునరభ్యగాత్. ౨½

విశ్వామిత్రో మహాతేజా భూయస్తేపే మహత్తపః. ౩
తతః కాలేన మహతా మేనకా పరమాప్సరాః,
పుష్కరేషు నరశ్రేష్ఠ స్నాతుం సముపచక్రమే. ౪
తాం దదర్శ మహాతేజా మేనకాం కుశికాత్మజః,

గట్టఁబడిన యెఱ్ఱనివస్త్రముఁ జుట్టిన పశువునుగాఁ జేసి యూపస్తంభమునందు బంధించెను. ౨౪

ఆశునశ్శేపుఁడు యూపంబునందుఁ గట్టఁబడి శ్రేష్ఠంబులగు నాగాథలచే నింద్రోపేంద్రుల యథావిధిగా బ్రస్తుతించెను. ౨౫

రాముఁడా! అంత దేవేంద్రుఁడు, శునశ్శేపుఁడు రహస్యముగాఁ జేసిన స్తుతిచేఁ దృప్తినొంది సంతసించినవాఁడై శునశ్శేపునకు దీర్ఘాయువు నిచ్చెను.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! ఆయంబరీషుఁడును దేవేంద్రుని యనుగ్రహంబున యాగఫలంబు బహుగుణంబుగా నొందెను. ౨౬

ధర్మాత్ముఁడును మహాతపస్వియు నగు విశ్వామిత్రుఁడును మఱల వేయిసంవత్సరములు పుష్కరక్షేత్రంబులందుఁ దపంబు గావించెను. ౨౭

ఇది యఱువదిరెండవ సర్గము.

అఱువదిమూఁడవ సర్గము

వేయేండ్లును నిండఁగనే దేవతలందఱును ఆతపంబునకు ఫలం బొసంగఁ గోరి వ్రతాంతమందు స్నాతుఁడగు విశ్వామిత్రమహామునియొద్దకు వచ్చిరి. ౧

మహాతేజుఁడగు బ్రహ్మదేవుఁడు విశ్వామిత్రుని జూచి నీకు మంగళ మగుఁగాక. నీవు చేసిన మంగళకరంబులగు తపస్సులచే నీవు ఋషియని చెప్పఁ బడెదవు. అని మనోహరంబుగాఁ జెప్పెను. ౨

దేవతలకును బ్రభువయిన బ్రహ్మదేవుఁడు ఆవిశ్వామిత్రున కిట్లు చెప్పి మఱల స్వర్గంబు నొందెను. ౩

మహాప్రభావుఁడగు విశ్వామిత్రుఁడు మఱల గొప్పతపంబుగావించెను.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! అంత దీర్ఘకాలమునకు వెనుక మేనక యనెడు నప్సరస పుష్కరతీర్థములందు స్నానము సేయుచుండెను. ౪

మహాతేజుఁడగు విశ్వామిత్రుఁడు సౌందర్యంబున సరిలేక యాపుష్క

రూపేణాప్రతిమాం తత్ర విద్యుతం జలదే యథా. ౫

దృష్ట్వా కందర్పవశగో మునిస్తామిద మబ్రవీత్. ౫౹

అప్సరస్స్వాగతం తేఽస్తు వస చేహ మమాశ్రమే,

అనుగృహ్ణీష్వ భద్రం తే మదనేన సుమోహితమ్. ౬౹

ఇత్యుక్తా సా వరారోహా తత్ర వాసమథాకరోత్. ౭

తస్యాం వసంత్యాం వర్షాణి పంచ పంచ చ రాఘవ,

విశ్వామిత్రాశ్రమే రామ సుఖేన వ్యతిచక్రముః. ౮

అథ కాలే గతే తస్మిన్విశ్వామిత్రో మహామునిః,

సవ్రీళ ఇవ సంవృత్తశ్చింతాశోకపరాయణః. ౯

బుద్ధిర్మునేస్సముత్పన్నా సామర్షా రఘునందన. ౯౹

సర్వం సురాణాం కర్మైత త్తపోపహారణం మహత్. ౧౦

అహోరాత్రోపదేశేన గతా స్సంవత్సరా దశ,

కామమోహాభిభూతస్య విఘ్నోఽయం ప్రత్యుపస్థితః. ౧౧

వినిశ్శ్వస న్మునివరః పశ్చాత్తాపేన దుఃఖితః,

భీతామప్సరసం దృష్ట్వా వేపంతీం ప్రాంజలిం స్థితామ్. ౧౨

మేనకాం మధురై ర్వాక్యైర్విసృజ్య కుశికాత్మజః,

ఉత్తరం పర్వతం రామ విశ్వామిత్రో జగామహ. ౧౩

స కృత్వా నైష్ఠికీం బుద్ధిం జేతుకామో మహాయశాః,

రంబునందు మేఘమునందు మెఱపుంబోలెఁ బ్రకాశించుచున్న యామేనకం జూచెను. ౫

విశ్వామిత్రుఁడు మేనకనుజూచి పరవశుఁడై దానితో నిట్లనిచెప్పెను.

అప్సరసవయిన మేనకా! నీకు స్వాగతమగుఁగాక నీ విచ్చట నా యాశ్రమమందుండి నాతోఁ గ్రీడింపుచుండుము. నీకు మంగళమగుఁగాక. మన్మథునిచే మోహము నొందింపఁబడి పరవశుఁడనై యున్న నన్ననుగ్రహింపుమని విశ్వామిత్రుఁడు మేనకతోఁ జెప్పెను. ౬౪

ఉత్తమస్త్రీయయిన యామేనక విశ్వామిత్రునిమాట లాలకించి వాసముచేసెను. ౭

రాముఁడా! ఇటుల మేనక విశ్వామిత్రునియాశ్రమమందు వాసము సేయుచుండఁగానే సుఖంబుగాఁ బదిసంవత్సరంబులు కడచినవి. ౮

ఆపదిసంవత్సరములు కడవఁగానే విశ్వామిత్రమహాముని సిగ్గుపడి చింత యను దుఃఖమును బొందెను. ౯

రాముఁడా! ఆ విశ్వామిత్రుఁడు కోపంబునొంది యిట్లని యాలోచించెను. ౯౪

నాతపంబు తఱుఁగునట్లు సేయుటకై ఈ కార్యంబంతయు దేవతలు చేసిరి. ౧౦

ఒక్క యహోరాత్రంబట్లు పదిసంవత్సరంబులును గడచినవి; మన్మథ మోహంబునకు లోఁబడుటవలన నా కీవిఘ్నంబు సంభవించినదని విశ్వామిత్రుఁడు చింతించెను. ౧౧

రాముఁడా! మునిశ్రేష్ఠుఁడును గుశవంశమునందుఁ బుట్టినవాఁడు నగు విశ్వామిత్రుఁడు నిట్టూర్పులువిడుచుచుఁ బశ్చాత్తాపంబు నొంది దుఃఖించుచు తనయెదుట భయంబున వడంకుచుఁ జేతులుమొగిడ్చి నిలుచున్న మేనకను జూచి తిన్ననిమాటల నాబిడనంపి హిమవత్పర్వతంబునకుఁ బోయెను.

అధికమయిన కీర్తిగల యావిశ్వామిత్రుఁడు కౌశికీనది గట్టుచేరి దృఢ

కౌశికీతీరమాసాద్య తప స్తేపే సుదారుణమ్. ౧౪

తస్య వర్షసహస్రం తు ఘోరం తప ఉపాసతః,
ఉ త్తరే పర్వతే రామ దేవతానామభూద్భయమ్. ౧౫
ఆమన్త్రయన్ సమాగమ్య సర్వే సర్షిగణాస్సురాః,
మహర్షిశబ్దం లభతాం సాధ్వయం కుశికాత్మజః. ౧౬

దేవతానాం వచశ్శ్రుత్వా సర్వలోకపితామహః,
అబ్రవీన్మధురం వాక్యం విశ్వామిత్రం తపోధనమ్. ౧౭
మహర్షే స్వాగతం వత్స తపసోగ్రేణ తోషితః,
మహ త్త్వమృషిముఖ్యత్వం దదామి తవ కౌశిక. ౧౮

బ్రహ్మణస్స వచశ్శ్రుత్వా సర్వలోకేశ్వరస్య హ,
న విషణ్ణో న సంతుష్టో విశ్వామిత్ర స్తపోధనః. ౧౯
ప్రాంజలిః ప్రణతో భూత్వా సర్వలోకపితామహమ్,
ప్రత్యువాచ తతో వాచం విశ్వామిత్రో మహామునిః. ౨౦
మహర్షిశబ్దమతులం స్వార్జితైః కర్మభిశ్శుభైః,
యది మే భగవానాహ తతో౽హం విజితేంద్రియః. ౨౧
తమువాచ తతో బ్రహ్మా న తావ త్త్వం జితేంద్రియః,
యతస్వ మునిశార్దూల ఇత్యుక్త్వా త్రిదివం గతః. ౨౨

విప్రస్థితేషు దేవేషు విశ్వామిత్రో మహామునిః,
ఊర్ధ్వబాహుర్నిరాలంబో వాయుభక్ష స్తపశ్చరన్. ౨౩

మయిన సంకల్పముచేసి యింద్రియంబుల జయింప నిచ్చగొని యతిభయం
కరంబగు తపంబు గావించెను. ౧౪

రాముఁడా! ఇట్లు హిమవత్పర్వతమునందు వేయేండ్లు భయంకరంబుగా
నావిశ్వామిత్రుఁడు తపంబు సేయఁగా దేవతలు భయంబునొందిరి. ౧౫

దేవతలు ఋషులు నందఱుఁను బ్రహ్మదేవునికడ కేతెంచి "ఈవిశ్వా
మిత్రుఁడు "మహర్షి" యని పిలువఁబడుగాక" అని చెప్పి బ్రహ్మదేవుని విశ్వా
మిత్రునియొద్దకు వచ్చుటకుఁ బిలిచిరి. ౧౬

సమస్తలోకంబులకును బితామహుఁ డగు బ్రహ్మదేవుఁడు దేవతలమాటను
విని తపోధనుఁ డగువిశ్వామిత్రుని జూచి మనోహరంబుగా నిట్లని చెప్పెను.

మహర్షివగుఁ బిడ్డఁడా! నీకు స్వాగతం బగుఁగాక; నీవు చేసినభయం
కరం బగుతపంబునకు సంతసించితిని; నీకు మహర్షిత్వం బిచ్చెద నని బ్రహ్మ
విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౧౭

సమస్తలోకనాయకుఁ డగు బ్రహ్మదేవునిమాట విని తపోధనుఁ డయిన
యావిశ్వామిత్రుఁడు దుఃఖింపను లేదు; సంతోషింపను లేదు. ౧౮

విశ్వామిత్రమహాముని చేతులు మొగిడ్చి నమస్కరించి యంత నెల్ల
లోకంబులకును బితామహుండయిన బ్రహ్మదేవునితో నిట్లని చెప్పెను. ౨౦

భగవంతుఁడ వగు నీవు నేను జేసినమంగళకరంబు లగు తపంబులకై
నాకు "మహర్షి" యను పేరొసంగుదువేని యప్పటికి నేను జితేంద్రియుండ
నయిన ట్లగుచున్నదని విశ్వామిత్రుఁడు బ్రహ్మతోఁ జెప్పెను. ౨౧

అంత బ్రహ్మదేవుఁడు విశ్వామిత్రుని చూచి "మునిశ్రేష్ఠుఁడ వగు
విశ్వామిత్రుఁడా! నీవు జితేంద్రియుఁడవు మాత్రము కావు; ఇఁకను బ్రయ
త్నింపుము" అని చెప్పి స్వర్గంబునకుఁ బోయెను. ౨౨

దేవతలు పయనంబయి పోఁగానే మహామునియగు విశ్వామిత్రుఁడు
చేతులుపైకెత్తి యెంతమాత్రంబు నూఁతలేక నిరాలంబుఁడై వాయువును
దినుచుఁ దపంబు గావించెను. ౨౩

ఘర్మే పంచతపా భూత్వా వర్షాస్వాకాశసంశ్రయః,
శిశిరే సలిలస్థాయీ రాత్ర్యహాని తపోధనః. ౨౪
ఏవం వర్షసహస్రం హి తపో ఘోరముపాగమత్. ౨౪½

తస్మిన్ సంతప్యమానే తు విశ్వామిత్రే మహామునౌ,
సంభ్రమస్సుమహానాసీత్సురాణాం వాసవస్య చ. ౨౫½
రంభామప్సరసం శక్రస్సహ సర్వైర్మరుద్గణైః,
ఉవాచాత్మహితం వాక్యమహితం కౌశికస్య చ. ౨౬½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రిషష్టితమస్సర్గః.

చతుష్షష్టితమస్సర్గః

సురకార్యమిదం రంభే కర్తవ్యం సుమహత్త్వయా,
లోభనం కౌశికస్యేహ కామమోహసమన్వితమ్. ౧

తథోక్తా సాఽప్సరా రామ సహస్రాక్షేణ ధీమతా,
వ్రీళితా ప్రాంజలిర్వాక్యం ప్రత్యువాచ సురేశ్వరమ్. ౨
అయం సురపతే ఘోరో విశ్వామిత్రో మహామునిః,
ఘోరముత్సృజతే క్రోధం మయి దేవ న సంశయః. ౩
తతో హి మే భయం దేవ ప్రసాదం కర్తుమర్హసి, ౩½

ఏవముక్తస్తయా రామ రంభయా భీతయా తదా,
తామువాచ సహస్రాక్షో వేపమానాం కృతాంజలిమ్. ౪½

మా భైషి రంభే భద్రం తే కురుష్వ మమ శాసనమ్. ౫

తపోధనుఁడగు విశ్వామిత్రుఁడు వేసవికాలంబునఁ బంచాగ్నిమధ్యం
బుననుండుచు వానకాలంబున బయలనిలుచుచు శిశిరఋతువునందు రేయుం
బవలును నీటమునింగినటించుచు నిట్లు వేయిసంవత్సరంబులు భయంకరంబుగఁ
దపంబు గావించెను. ౨౮½

ఆవిశ్వామిత్రమహాముని యిట్లుగ్రమంబుగాఁ దపము సేయుచుండఁగా
దేవతలు నింద్రుఁడును మిగుల భయంబు నొందిరి. ౨౯½

ఇంద్రుఁడు దేవతల నెల్లరనుగూడి రంభనుజూచి తనకు మేలును విశ్వా
మిత్రునకుఁ గీడును గలుగుటకై యిట్లని చెప్పెను. ౩౦½

ఇది యఱువదిమూఁడవ సర్గము.

అఱువదినాలవ సర్గము

రంభా! నీవు విశ్వామిత్రునకు మన్మథమోహంబు కల్పించి యతని
నీయం దాసగొనునట్లు సేయవలయును; ఇది గొప్పది దేవతాకార్యము కావున
దీని నీవు తప్పక సేయవలయునని యింద్రుఁడు రంభతో ననెను. ౧.

రాముఁడా! ఆరంభ బుద్ధిమంతుఁడగు నింద్రుఁడు చెప్పినమాట విని
సిగ్గుపడి చేతులుమొగిడ్చి దేవేంద్రునిజూచి యిట్లని చెప్పెను. ౨.

దేవేంద్రుఁడా! ఈవిశ్వామిత్రమహాముని చాలఁ గోపిష్ఠుఁడు; నేను
వోదునేని నన్ను భయంకరంబుగాఁ గోపంబుబూనిశపించును. సందియములేదు.

దేవేంద్రుఁడా! అందువలననేకదా ! నాకు వెఱపు గలుగుచున్నది.
కావున నన్ననుగ్రహింపవలయునని రంభ దేవేంద్రునితోఁ జెప్పెను. ౩½

రాముఁడా! అప్పు డిట్లు వెఱపుఁజెందినరంభ సెప్పినమాటలు విని సహ
స్రాక్షుఁడగు దేవేంద్రుఁడు భయంబున వడఁకుచు చేతులు మొగిడ్చికొని నిలు
చున్న రంభను జూచి యిట్లని చెప్పెను. ౪½

రంభా! నీవు వెఱవకుము; నీకు మంగళ మగుఁగాక; నే నాజ్ఞాపించి
నట్లు సేయుము. ౫

కోకిలో హృదయగ్రాహీ మాధవే రుచిరద్రుమే,
అహం కందర్పసహితస్థాస్యామి తవ పార్శ్వతః. ౬
త్వం హి రూపం బహుగుణం కృత్వా పరమభాస్వరమ్,
తమృషిం కౌశికం రంభే భేదయస్వ తపస్వినమ్. ౭

సా శ్రుత్వా వచనం తస్య కృత్వా రూపమనుత్తమమ్,
లోభయామాస లలితా విశ్వామిత్రం శుచిస్మితా. ౮
కోకిలస్యచ శుశ్రావ వల్గు వ్యాహరతస్స్వనమ్,
సంప్రహృష్టేన మనసా తత ఏనాముదైక్షత. ౯
అథ తస్య చ శబ్దేన గీతేనాప్రతిమేన చ,
దర్శనేన చ రంభాయా మునిస్సందేహమాగతః. ౧౦
సహస్రాక్షస్య తత్కర్మ విజ్ఞాయ మునిపుంగవః,
రంభాం క్రోధసమావిష్టశ్శశాప కుశికాత్మజః. ౧౧
యన్మాం లోభయసే రంభే కామక్రోధజయైషిణమ్,
దశవర్షసహస్రాణి శైలీ స్థాస్యసి దుర్భగే. ౧౨

బ్రాహ్మణస్సుమహాతేజా స్తపోబలసమన్వితః,
ఉద్ధరిష్యతి రంభే త్వాం మత్క్రోధకలుషీకృతామ్. ౧౩

ఏవముక్త్వా మహాతేజా విశ్వామిత్రో మహామునిః,
అశక్నువన్ధారయితుం క్రోధం సంతాపమాగతః. ౧౪

తస్య శాపేన మహతా రంభా శైలీ తదాఽభవత్. ౧౪½
వచశ్శ్రుత్వా తు కందర్పో మహర్షేస్స చ నిర్గతః. ౧౫

నేను మన్మథునిగూడి వసంతఋతువునందు మనోహరంబగు వృక్షము నందు మనోహరంబయిన కోయిలరూపంబునొంది నీప్రక్కనుండెదను. ౮

రంభా! నీవును శృంగారాదిగుణంబులుగల్గి పరమభాస్వరంబుగానుండు రూపంబు ధరించి యుగ్రంబుగాఁ దపంబుగావింపుచుండు విశ్వామిత్రుని మనస్సును తపంబునుండి మఱలునట్లు సేయుమని యింద్రుఁడు రంభతోఁజెప్పెను.

తెల్లని చిఱునవ్వుగల్గి సుందరియయియుండు రంభ యింద్రునిమాటవిని ఉత్తమంబగు రూపంబుధరించి విశ్వామిత్రుని బ్రలోభించెను. ౯

ఆవిశ్వామిత్రుఁడు మనోహరంబుగాఁ గూయుచున్న కోయిలకూఁతను విని యంతట సంతుష్టంబగు మనంబుతో నెదుట నిలుచున్నరంభను జూచెను.

అంత విశ్వామిత్రమహాముని యాకోయిలధ్వని వినియు రంభనుజూచియు రంభపాడినగానము నాలకించియు సందేహంబు నొందెను. ౧౦

మునిశ్రేష్ఠుఁ డగు విశ్వామిత్రుఁడు దాని దేవేంద్రుండు చేసిన పనిగా నెఱిఁగి కోపమునొంది రంభ నిట్లని శపించెను. ౧౧

దుష్టప్రయత్నముచేయు రంభా! నీవు కామక్రోధంబుల జయింపఁ బూనిన నన్నుఁ బ్రలోభించుచున్నావు కావున, నీవు పదివేలేండ్లు ఱాయిగా నుండఁగలవు. ౧౨

రంభా! మహాప్రభావుఁడును దపోబలంబుగలవాఁడు నగు బ్రాహ్మణుఁడయిన వసిష్ఠుఁడు నాకోపంబునఁ గలంకఁబాఱియున్న నిన్ను శాపంబునుండి తొలఁగించునని విశ్వామిత్రుఁడు రంభను శపియించెను. ౧౩

మహాప్రభావుఁడగు విశ్వామిత్రమహాముని కోపఁబుపట్టలేక యిట్లు రంభను శపియించి యటుపిమ్మట కోపము నిగ్రహింపఁజాల నయితినని పశ్చాత్తాపంబు నొందెను. ౧౪

అప్పు డావిశ్వామిత్రుని మహాశాపంబున రంభ శిలారూపంబునొందెను.

మన్మథుఁడును దేవేంద్రుఁడును విశ్వామిత్రమహర్షి రంభను శపియించుట వినినంతనె యచ్చోటునుండక పాఱిరి. ౧౫

కోపేన స మహాతేజా స్తపోపహరణే కృతే,
ఇంద్రియైరజితై రామ న లేభే శాంతిమాత్మనః, ౧౬
బభూవాస్య మనశ్చింతా తపోపహరణే కృతే. ౧౬½
నైవ క్రోధం గమిష్యామి న చ వక్ష్యే కథంచన,
అథవా నోచ్ఛ్వసిష్యామి సంవత్సరశతాన్యపి. ౧౭½
అహం విశోషయిష్యామి హ్యాత్మానం విజితేంద్రియః. ౧౮
తావద్యావద్ధి మే ప్రాప్తం బ్రాహ్మణ్యం తపసార్జితమ్,
అనుచ్ఛ్వసన్నభుంజాన స్తిష్ఠేయం శాశ్వతీస్సమాః. ౧౯
న హి మే తప్యమానస్య క్షయం యాస్యంతి మూర్తయః. ౧౯½
ఏవం వర్షసహస్రస్య దీక్షాం స మునిపుంగవః,
చకారాప్రతిమాం లోకే ప్రతిజ్ఞాం రఘునందన. ౨౦½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుష్షష్టితమస్సర్గః.

పఞ్చషష్టితమస్సర్గః

అథ హైమవతీం రామ దిశం త్యక్త్వా మహామునిః,
పూర్వాం దిశమనుప్రాప్య తప స్తేపే సుదారుణమ్. ౧
మౌనం వర్షసహస్రస్య కృత్వా వ్రతమనుత్తమమ్,
చకారాప్రతిమం రామ తపః పరమదుష్కరమ్. ౨
పూర్ణే వర్షసహస్రే తు కాష్ఠభూతం మహామునిమ్,
విఘ్నైర్బహుభిరాధూతం క్రోధో నాంతర ఆవిశత్. ౩

రాముఁడా! ఇట్లు కోపమూలంబుగాఁ దపస్సు తఱుఁగుటను జూచి మహాప్రభావుఁడగు విశ్వామిత్రుఁడు జితేంద్రియుఁడు కానందున మనశ్శాంతి బొందఁడయ్యె. ౧౬

ఇట్లు తపస్సు తఱుఁగఁగానే విశ్వామిత్రుఁ డిట్లని సంకల్పించెను.

నే నింకఁ గోపంబునొందుట లేదు; మాటలాడుటయును లేదు; లేక పెక్కునూఱేండ్లయినను నిట్టూర్పువిడువకయే యుండెదను. ౧౭½

నేనింద్రియంబులను జయించి దేవతలను శోషింపఁజేసెదను. ౧౮

నాకెంతలోపల తపంబున సంపాదింపఁబడు బ్రాహ్మణత్వంబు కలుగునో అంతవఱకును బెక్కుసంవత్సరంబులయినను నిట్టూర్పువిడువక భుజింపక యుండెదను. ౧౯

నేను దపంబు సేయుచుండెదను గావునఁ దపఃప్రభావంబునంజేసి నా యవయవంబులు క్షయింపకుండెడు. అని విశ్వామిత్రుఁడు సంకల్పించెను. ౧౯½

రాముఁడా! మునిశ్రేష్ఠుఁడగు నావిశ్వామిత్రుఁడు వేయిసంవత్సరంబులను దీక్షను 'నిట్టూర్పువిడువక భుజింపక తపంబు గావించెదను" అని ప్రతిజ్ఞను జేసెను. ౨౦½

ఇది యఱువదినాలవ సర్గము.

అఱువదియైదవ సర్గము

రాముఁడా! అంత విశ్వామిత్రమహాముని యుత్తరపుదిక్కును విడిచి తూర్పుదిక్కునకుఁబోయి యతిభయంకరంబుగాఁ దపంబు గావించెను. ౧

రాముఁడా! ఆవిశ్వామిత్రుఁడు వేయిసంవత్సరములు మాటలాడకుండునట్లు సంకల్పించి లోకంబున నెచ్చటను సరిలేనిదియు నితరుల కెంతమాత్రంబును జేయ నశక్యమైనదియు నగు తపంబు గావించెను. ౨

వేయిసంవత్సరంబులును ముగియఁగానే, ఎన్నివిఘ్నంబులు వచ్చినను కొయ్యవలె నిశ్చలుఁడైన విశ్వామిత్రుఁడు కోపంబు నొందఁడయ్యె. ౩

స కృత్వా నిశ్చయం రామ తప ఆతిష్ఠదవ్యయమ్. ౩౻

తస్య వర్షసహస్రస్య వ్రతే పూర్ణే మహావ్రతః. ౪
భోక్తుమారబ్ధవానన్నం తస్మిన్ కాలే రఘూత్తమ,
ఇన్ద్రో ద్విజాతిర్భూత్వా తం సిద్ధమన్నమయాచత. ౫

తస్మై దత్వా తదా సిద్ధం సర్వం విప్రాయ నిశ్చితః,
నిశ్శేషితే ఽన్నే భగవానభుక్త్వైవ మహాతపాః. ౬
న కించిదవదద్విప్రం మౌనవ్రతముపస్థితః. ౬౻

అథ వర్షసహస్రం వై నోచ్ఛ్వసన్మునిపుంగవః. ౭

తస్యానుచ్ఛ్వసమానస్య మూర్ధ్ని ధూమో వ్యజాయత,
త్రైలోక్యం యేన సంభ్రాంతమాదీపితమివాభవత్. ౮
తతో దేవాస్సగన్ధర్వాః పన్నగాసురరాక్షసాః,
మోహితాస్తేజసా తస్య తపసా మందరశ్మయః. ౯
కశ్మలోపహతాస్సర్వే పితామహమథాబ్రువన్. ౯౻
బహుభిః కారణైర్దేవ విశ్వామిత్రో మహామునిః,
లోభితః క్రోధితశ్చైవ తపసా చాభివర్ధతే. ౧౦౻

న హ్యస్య వృజినం కించిద్దృశ్యతే సూక్ష్మమప్యథ. ౧౧
న దీయతే యదిత్వస్య మనసా యదభీప్సితమ్,
వినాశయతి త్రైలోక్యం తపసా సచరాచరమ్. ౧౨
వ్యాకులాశ్చ దిశస్సర్వా న చ కించిత్ప్రకాశతే,
సాగరాః క్షుభితాస్సర్వే విశీర్యంతే చ పర్వతాః. ౧౩

రాముఁడా! ఇట్లావిశ్వామిత్రుఁడు ఏర్పాటుచేసికొని విఘ్నము రాకుండునట్లు నియమముగాఁ దపంబు గావించెను. ౩½

ఆ వేయిసంవత్సరంబుల నియమంబు ముగియఁగానే మహావ్రతంబు బూనియుండు విశ్వామిత్రుఁడు అన్నముదిన యత్నించెను; అప్పు డింద్రుఁడు బ్రాహ్మణవేషంబు ధరించి యావిశ్వామిత్రునికడ కేతెంచి సిద్ధంబగు నన్నంబుఁ బెట్టు మని యాచించెను. ౪, ౫

ఇట్లు మౌనవ్రతం బవలంబించి మహాతపంబు సేయు విశ్వామిత్రుఁడు సందేహింపక అప్పుడు సిద్ధంబగునన్నంబు నంతయు నా బ్రాహ్మణున కొసంగి యాబ్రాహ్మణుఁ డన్నమంతయుఁ దిని వేయఁగా నతనితో నేమియుఁ బలుకక యూరకుండెను. ౬, ౬½

అంత మునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రుఁడు వేయిసంవత్సరములు నిట్టూర్పు విడువక తపంబుగావించెను. ౭

ఆవిశ్వామిత్రుం డట్లు నిట్టూర్పు విడువకుండఁగా నతనిశిరస్సునఁ బొగ లేచినది; ఆపొగచేత ముల్లోకంబులును గలతనొంది కాల్పఁబడిన ట్లయినవి.౮

అంత దేవతలును గంధర్వులును బన్నగులును అసురులును రాక్షసులును అందఱును ఆవిశ్వామిత్రునితపస్సనెడు నగ్నిచే మూర్ఛితులయి కాంతి వీడి దుఃఖమునొంది బ్రహ్మదేవునితో నిట్లని చెప్పిరి. ౯½

బ్రహ్మదేవుఁడా! విశ్వామిత్రమహాముని పెక్కుకారణంబుల మనచే లోభంబు నొందునట్లును, గోపంబు నొందునట్లును జేయఁబడినను దపంబునఁ జాల వృద్ధిఁ బొందుచున్నాఁడు. ౧౦½

ఇప్పు డీవిశ్వామిత్రునియందు ఏద్దైనఁ గొంచెమయినను బాపంబులేదు.

ఈవిశ్వామిత్రుఁడు కోరినదాని నితని కివ్వకుందుదుమేని యితఁడు తపంబున జంగమస్థావరంబులతోఁ గూడిన ముల్లోకంబుల నశింపఁజేయును.౧౨

దిక్కులన్నియుఁ గలఁతనొందియున్నవి; ఏదియుఁ బ్రకాశింపదయ్యె. సముద్రంబులన్నియుఁ గలఁతపడియున్నవి; పర్వతంబులును సడలిపడుచున్నవి.

ప్రకంపతే చ పృథివీ వాయుర్వాతి భృశాకులః,
బ్రహ్మన్న ప్రతిజానీమో నాస్తికో జాయతే జనః. ౧౪

సమ్మూఢమివ త్రైలోక్యం సంప్రక్షుభితమానసమ్,
భాస్కరో నిష్ప్రభశ్చైవ మహర్షేస్తస్య తేజసా. ౧౫

బుద్ధిం న కురుతే యావన్నాశే దేవ మహామునిః,
తావత్ప్రసాద్యో భగవా నగ్నిరూపో మహాద్యుతిః. ౧౬

కాలాగ్నినా యథా పూర్వం త్రైలోక్యం దహ్యతేఽఖిలమ్,
దేవరాజ్యం చికీర్షేత దీయతా మస్య యన్మతమ్. ౧౭

తతస్సురగణాస్సర్వే పితామహపురోగమాః,
విశ్వామిత్రం మహాత్మానం మధురం వాక్యమబ్రువన్. ౧౮
బ్రహ్మర్షే స్వాగతం తేఽస్తు తపసా స్మ సుతోషితాః. ౧౮½

బ్రాహ్మణ్యం తపసోగ్రేణ ప్రాప్తవానసి కౌశిక. ౧౯

దీర్ఘమాయుశ్చ తే బ్రహ్మ న్దదామి సమరుద్గణః,
స్వస్తి ప్రాప్నుహి భద్రం తే గచ్ఛ సౌమ్య యథాసుఖమ్. ౨౦

పితామహవచశ్శ్రుత్వా సర్వేషాం చ దివౌకసామ్,
కృత్వా ప్రణామం ముదితో వ్యాజహార మహామునిః. ౨౧

బ్రహ్మదేవుఁడా! భూమి వణఁకుచున్నది; గాలి మిక్కిలియుఁ గలఁత పడి వీఁచుచున్నది; జనులు నాస్తికు లట్లు కర్మముల విడిచియున్నారు; దీనికిఁ బ్రతీకార మేమి సేయవలయునో మే మెఱుఁగము. ౧౪

మహర్షి యగు నావిశ్వామిత్రుని శాంతిఁ జేసి ముల్లోకంబుల నుండు వారును కలఁతనొంది మోహము నొందినట్లున్నవారు, సూర్యుఁడు కాంతి వీడి మందుండుగాఁ గానఁబడియెను. ౧౫

బ్రహ్మదేవుఁడా! భగవంతుఁడును నిప్పువంటివాఁడును నగు విశ్వామిత్రమహాముని లోకములనన్నింటిని నశింపఁ జేయఁ దలంపుఁగొనుటకు మున్నె యతని సంతోషపఱచుట మేలు. ౧౬

పూర్వము ప్రళయాగ్ని దహించినట్లు ఈవిశ్వామిత్రుఁడు ముల్లోకంబుల నన్నింటిని దహింపఁగలఁడు; ఇతఁడు ఇంక దేవరాజ్యంబును జేయఁ గోరినను గోరును; కావున ఇతఁడు కోరుదాని నిమ్ము. అని దేవతలు బ్రహ్మదేవునితోఁ జెప్పిరి. ౧౭

అంత దేవతలందఱును బ్రహ్మదేవుని మున్నిడికొని మహాత్ముఁడగు విశ్వామిత్రునియొద్దకుఁ బోయి యతనితో మధురంబుగా నిట్లని చెప్పిరి. ౧౮

బ్రహ్మర్షివగు విశ్వామిత్రుఁడా! నీకు స్వాగతంబగుఁగాక; నీవు చేసిన తపంబునకుఁ జాల సంతోషించితి మని దేవతలు చెప్పిరి. ౧౮½

విశ్వామిత్రుఁడా! నీవు భయంకరంబగు తపంబు చేసినందున బ్రాహ్మణత్వంబు నొందితివి. ౧౯

బ్రాహ్మణుఁడవు శాంతుఁడవు నగువిశ్వామిత్రుఁడా! నీకు నేమును దేవతలును జేరి దీర్ఘంబగు నాయుస్సు నిచ్చెదము; నీవు మంగళమును బొందుము; నీకు మంగళమగుఁగాక; సుఖముగాఁ బొమ్ము. అని బ్రహ్మదేవుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౨౦

విశ్వామిత్రమహాముని బ్రహ్మదేవుఁడును దేవతలును జెప్పినమాట విని సంతసించి వారికి నమస్కారముచేసి యిట్లని చెప్పెను. ౨౧

బ్రాహ్మణ్యం యది మే ప్రాప్తం దీర్ఘమాయుస్తథైవచ,
ఓంకారశ్చ వషట్కారో వేదాశ్చ వరయన్తు మామ్. ౨౨

క్షత్రవేదవిదాం శ్రేష్ఠో బ్రహ్మవేదవిదామపి,
బ్రహ్మపుత్త్రో వసిష్ఠో మామేవం వదతు దేవతాః. ౨౩

యద్యయం పరమః కామః కృతో యాన్తు సురర్షభాః. ౨౩½

తతః ప్రసాదితో దేవైర్వసిష్ఠో జపతాం వరః,
సఖ్యం చకార బ్రహ్మర్షిరేవమస్త్వితి చాబ్రవీత్. ౨౪½

బ్రహ్మర్షిస్త్వం న సందేహస్సర్వం సంపత్స్యతే తవ,
ఇత్యుక్త్వా దేవతాశ్చాపి సర్వా జగ్ముర్యథాగతమ్. ౨౫½
విశ్వామిత్రోఽపి ధర్మాత్మా లబ్ధ్వా బ్రాహ్మణ్యముత్తమమ్,
పూజయామాస బ్రహ్మర్షిం వసిష్ఠం జపతాం వరమ్. ౨౬½
కృతకామో మహీం సర్వాం చచార తపసి స్థితః. ౨౭
ఏవం త్వనేన బ్రాహ్మణ్యం ప్రాప్తం రామ మహాత్మనా. ౨౭½
ఏష రామ మునిశ్రేష్ఠ ఏష విగ్రహవాంస్తపః,
ఏష ధర్మపరో నిత్యం వీర్యస్యైష పరాయణమ్. ౨౮½

ఏవముక్త్వా మహాతేజా విరరామ ద్విజోత్తమః. ౨౯

నాకు బ్రాహ్మణత్వము దీర్ఘాయువును గల్గునేని ఓంకారమును, వషట్కారమును, వేదంబులును నేను మఱియొకరికిఁ జెప్పుటకును యాగమునందు యాజనంబున వినియోగించుటకును దగువాఁడ నగుదుఁగాక. ౨౨

దేవతలారా! క్షత్త్రియులకు యోగ్యంబులగు వేదంబుల నెఱింగినవారిలోను బ్రాహ్మణులకు యోగ్యంబు లగువేదంబుల నెఱింగినవారిలోను శ్రేష్ఠుఁడును బ్రహ్మదేవుని కుమారుఁడు నైయుండువసిష్ఠుఁడు మీరుచెప్పినట్లు నన్నుఁ గూర్చి "బ్రాహ్మణుఁడు" అని చెప్పవలయును. ౨౩

నాకు ముఖ్యముగానుండు యీకోర్కె నెఱవేర్చితిరేని దేవతలందఱు వెళ్లవచ్చును. ౨౩½

అంత జపము సేయువారిలో శ్రేష్ఠుఁడును బ్రహ్మర్షియు నగువసిష్ఠుఁడు దేవతలచే సంతోషపఱుపఁబడి విశ్వామిత్రునితో సఖ్యంబుగావించి "దేవతలు చెప్పినట్లే యగుఁగాక" యని చెప్పెను. ౨౪½

నీవు బ్రహ్మర్షివి; ఇందుకు సందియంబులేదు. బ్రహ్మర్షికిఁగల యధికారము లన్నియు నీకును గలుగు! అని చెప్పి దేవతలందఱును వచ్చినట్లు పోయిరి.

ధర్మాత్ముఁడగు విశ్వామిత్త్రుఁడును ఉత్తమం బగుబ్రాహ్మణ్యంబు నొంది, మునిశ్రేష్ఠుఁడును బ్రహ్మర్షియు నగు వసిష్ఠుని బూజించెను. ౨౫½

ఈ విశ్వామిత్త్రుఁ డిట్లు తనకోర్కెనిబొంది తపస్సు సేయుచు భూమి యంతయుఁ దిరిగెను. ౨౬

రాముఁడా! మహాత్ముఁడగు నీవిశ్వామిత్త్రుఁడు ఈ ప్రకారముగనే బ్రాహ్మణ్యంబు నొందెను. ౨౬½

రాముఁడా! ఈవిశ్వామిత్త్రుఁడు మునులలో శ్రేష్ఠుఁడు; ఇతఁడు ఆకారంబు నొందిన తపస్సనఁదగు; ఇతఁడు ఎప్పుడును ధర్మము నే సేయు వాఁడు; ఇతఁడు మహాపరాక్రమశాలి. అని శతానందుఁడు రామునకుఁ జెప్పెను. ౨౭½

మహాతేజుఁడును బ్రాహ్మణశ్రేష్ఠుఁడు నగుశతానందుఁడు రామున కట్లుచెప్పి యంత నూరకుండెను. ౨౮

శతానందవచశ్శ్రుత్వా రామలక్ష్మణసన్నిధౌ,
జనకః ప్రాంజలిర్వాక్యమువాచ కుశికాత్మజమ్. ౩౦
ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మి యస్య మే మునిపుంగవః,
యజ్ఞం కాకుత్స్థసహితః ప్రాప్తవానసి ధార్మిక. ౩౧

పావితోఽహం త్వయా బ్రహ్మన్ దర్శనేన మహామునే. ౩౧½

విశ్వామిత్ర మహాభాగ బ్రహ్మర్షీణాం వరోత్తమ,
గుణా బహువిధాః ప్రాప్తాస్తవ సందర్శనాన్మయా. ౩౨½
విస్తరేణ చ తే బ్రహ్మన్ కీర్త్యమానం మహత్తపః,
శ్రుతం మయా మహాతేజో రామేణ చ మహాత్మనా. ౩౩½
సదస్యైః ప్రాప్య చ సదః శ్రుతాస్తే బహవో గుణాః. ౩౪
అప్రమేయం తపస్తుభ్యమప్రమేయం చ తే బలమ్,
అప్రమేయా గుణాశ్చైవ నిత్యం తే కుశికాత్మజ. ౩౫

పితామహస్య చ యథా యథా చైవహవ్యమాపతేః,
తృప్తిరాశ్చర్యభూతానాం కథానాం నాస్తి మే విభో. ౩౬
కర్మకాలో మునిశ్రేష్ఠ లంబతే రవిమండలమ్. ౩౬½

శ్వః ప్రభాతే మహాతేజో ద్రష్టుమర్హసి మాం పునః. ౩౭

స్వాగతం తపతాం శ్రేష్ఠ మామనుజ్ఞాతుమర్హసి. ౩౭½

రామలక్ష్మణులసమీపంబున శతానందుఁడు చెప్పినమాటవిని జనకుఁడు చేతులు మొగిడ్చి విశ్వామిత్రునిఁజూచి యిట్లని చెప్పెను. ౩౦

ధార్మికుఁడవు మునిశ్రేష్ఠుఁడవు నగువిశ్వామిత్రుఁడా! నీవు కాకుత్థ్స వంశంబునబుట్టిన రామలక్ష్మణులనుగూడి నాయాగంబునకు వచ్చినావు కావున నేను ధన్యుఁడను; అనుగ్రహింపఁబడినవాఁడను అగుచున్నాను. ౩౧

బ్రాహ్మణుఁడ వగువిశ్వామిత్రమహామునీ! నీవు దర్శనం బొసంగి నన్నుఁ బరిశుద్ధుని గావించితివి. ౩౧½

బ్రహ్మర్షులలో నుత్తమోత్తముఁడవు మహాభాగుఁడ వగు విశ్వామిత్రుఁడా! నిన్నుఁ జూచుటవలన నాకు బహుగుణంబులు ప్రాప్తించినవి. ౩౨½

మహాతేజుఁడవు బ్రాహ్మణుఁడవు నగువిశ్వామిత్రుఁడా! మిక్కిలియుఁ గొనియాడఁబడుచున్న నీమహాతపస్సును నేనును మహాత్ముఁడగు రాముఁడును వింటిమి. ౩౩½

సభకువచ్చియున్న సభికులును నీ పెక్కుగుణంబుల నాలకించిరి. ౩౪

విశ్వామిత్రుఁడా! బ్రహ్మదేవునియు శివునియుఁ తపోబలగుణంబులట్లు నీతపస్సును బలంబును గుణంబులును ఎల్లప్పుడును "ఇంత" అని లెక్కింప నలవిగావు. ౩౫

ఒడయుఁడవైన విశ్వామిత్రుఁడా! ఆశ్చర్యములుగానుండు నీకథ లెంత వినినను "జాలు" ననియే తోఁచ దయ్యె. ౩౬

మునిశ్రేష్ఠుఁడవగు విశ్వామిత్రుఁడా! సూర్యాస్తమయము కాఁబోవుచున్నది; కాన నేను సాయంకాలమునందుఁ జేయవలయు కర్మంబులఁ జేయఁబోయెదను. ౩౬½

మహాప్రభావుఁడ వగువిశ్వామిత్రుఁడా! రేపు ప్రాతఃకాలంబున నన్ను మఱలఁ జూడుము. ౩౭

తపస్సు సేయువారలలో శ్రేష్ఠుఁడ వగువిశ్వామిత్రుఁడా! నీకు స్వాగతమగుఁగాక! నా కనుజ్ఞయిమ్ము. అని జనకుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను.

ఏవముక్తో మునివరః ప్రశస్య పురుషర్షభమ్.
విససర్జాశు జనకం ప్రీతం ప్రీతిమనా స్తదా. ౩౮

ఏవముక్త్వా మునిశ్రేష్ఠం వైదేహో మిథిలాధిపః.
ప్రదక్షిణాం చకారాశు సోపాధ్యాయస్సబాంధవః. ౩౯

విశ్వామిత్రోఽపి ధర్మాత్మా సహరామస్సలక్ష్మణః,
స్వవాటమభిచక్రామ పూజ్యమానో మహర్షిభిః. ౪౦

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చషష్టితమస్సర్గః.

షట్షష్టితమస్సర్గః

తతః ప్రభాతే విమలే కృతకర్మా నరాధిపః,
విశ్వామిత్రం మహాత్మానమాజుహావ సరాఘవమ్. ౧

తమర్చయిత్వా ధర్మాత్మా శాస్త్రదృష్టేన కర్మణా,
రాఘవౌ చ మహాత్మానౌ తదా వాక్యమువాచహ. ౨
భగవన్ స్వాగతం తేఽస్తు కిం కరోమి తవానఘ,
భవానాజ్ఞాపయతు మామాజ్ఞాప్యో భవతా హ్యహమ్. ౩

ఏవముక్తస్స ధర్మాత్మా జనకేన మహాత్మనా,
ప్రత్యువాచ మునిర్వీరం వాక్యం వాక్యవిశారదః. ౪

పుత్రౌ దశరథస్యేమౌ క్షత్రియౌ లోకవిశ్రుతౌ,
ద్రష్టుకామౌ ధనుశ్శ్రేష్ఠం యదేతత్త్వయి తిష్ఠతి. ౫
ఏతద్దర్శయ భద్రం తే కృతకామౌ నృపాత్మజౌ,

అప్పుడు ఇట్లు జనకుఁడు చెప్పఁగా మునిశ్రేష్ఠుఁ డగువిశ్వామిత్రుఁడు సంతసించి యట్టు సంతసించియున్న పురుషశ్రేష్ఠుఁ డగుజనకుని గొనియాడి శీఘ్రముగాఁ బంపెను. ౩౮

ఇట్లు విదేహదేశమునకు రాజయిన జనకుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పి శీఘ్రముగా నుపాధ్యాయుని బంధువులనుగూడి యతనికిఁ బ్రదక్షిణంబు చేసెను. ౩౯

ధర్మాత్ముఁ డగువిశ్వామిత్రుఁడును రామలక్ష్మణులనుగూడి మహర్షులచేఁ బూజింపఁబడుచు తనవిడిదికిఁ బోయెను. ౪౦

ఇది యఱువదియయిదవ సర్గము.

అఱువదియాఱవ సర్గము

అంత స్వచ్ఛమయిన ప్రాతఃకాలముకాఁగా జనకుఁడు ప్రాతఃకాలమునందు చేయవలసిన కర్మంబులఁజేసి మహాత్ముఁడగు విశ్వామిత్రుని రామలక్ష్మణులను రప్పించెను. ౧

ధర్మాత్ముఁ డగుజనకుఁడు యథావిధిగ నావిశ్వామిత్రుని మహాత్ములగు రామలక్ష్మణులను బూజించి యిట్లని చెప్పెను. ౨

భగవంతుఁడవు పాపములేనివాఁడవు నగువిశ్వామిత్రుఁడా! నీకు స్వాగతంబగుఁగాక; నీ కేమి సేయుదును? నీవు నా కాజ్ఞాపింపుము. నేను నీచే నాజ్ఞాపింపఁదగిన వాఁడనే కదా! అని జనకుఁడు విశ్వామిత్రునితోఁ జెప్పెను.

ధర్మాత్ముఁడును మాటలాడుటయందుఁ బండితుఁడు నగు నావిశ్వామిత్రమహాముని మహాత్ముఁ డగుజనకునిమాట విని వీరుఁ డగు నతనిఁజూచి యిట్లని బదులుచెప్పెను. ౪

ఈదశరథునికొడుకు లిర్వురును క్షత్రియవంశోత్పన్నులు; లోకప్రసిద్ధులు; వీరలు నీయొద్దనుండు శివధనుస్సును జూడఁగోరెదరు. ౫

నీకు మంగళమగుఁగాక; ఈధనుస్సును జూపుము. ఈరాచకొమారులు

దర్శనాదస్య ధనుషో యథేష్టం ప్రతియాస్యతః. ౬

ఏవముక్తస్తు జనకః ప్రత్యువాచ మహామునిమ్. ౬½

శ్రూయతామస్య ధనుషో యదర్థమిహ తిష్ఠతి. ౭
దేవరాత ఇతి ఖ్యాతో నిమేష్షష్ఠో మహీపతిః,
న్యాసో౽యం తస్య భగవన్ హస్తే దత్తో మహాత్మనా. ౮

దక్షయజ్ఞవధే పూర్వం ధనురాయమ్య వీర్యవాన్,
రుద్రస్తు త్రిదశాన్ రోషాత్సలీల మిద మబ్రవీత్. ౯

యస్మాద్భాగార్థినో భాగాన్నాకల్పయత మే సురాః,
వరాంగాణి మహార్హాణి ధనుషా శాతయామి వః. ౧౦

తతో విమనసస్సర్వే దేవా వై మునిపుంగవ,
ప్రసాదయంతి దేవేశం తేషాం ప్రీతో౽భవద్భవః. ౧౧

ప్రీతియుక్తస్స సర్వేషాం దదౌ తేషాం మహాత్మనామ్. ౧౧½
తదేతద్దేవదేవస్య ధనూరత్నం మహాత్మనః,
న్యాసభూతం తదా న్యస్తమస్మాకం పూర్వకే విభో. ౧౨½

అథ మే కృషతః క్షేత్రం లాంగలాదుత్థితా మయా,
క్షేత్రం శోధయతా లబ్ధా నామ్నా సీతేతి విశ్రుతా. ౧౩½

భూతలాదుత్థితా సాతు వ్యవర్ధత మమాత్మజా. ౧౪

దానిం జూచి తమకోర్కెని బొంది యథేష్టంబుగా మఱల పోయెదరు. అని విశ్వామిత్రుఁడు జనకునితోఁ జెప్పెను. ౬

జనకుఁడు విశ్వామిత్రుఁడు చెప్పినమాటవిని విశ్వామిత్రమహామునిని జూచి యిట్లని చెప్పెను. ౬౹

ఈధను విచ్చుట యెందుకున్నదో ఆప్రయోజనమును జెప్పెద వినుండు.

భగవంతుఁడ వగువిశ్వామిత్రుఁడా! నిమిచక్రవర్తి కాఱవపురుషుఁడు దేవరాతుఁ డనురాజొకఁ డుండెను; శివుఁ డీధనుస్సును అతని చేతికి నిక్షేపము నుంచుకొనుటకై యిచ్చెను. ౭

మున్ను దక్షుని యాగమును ధ్వంసము సేయుకాలమునందు పరాక్రమశాలి యగుశివుండు ధనుస్సు నాకర్షించి కోపంబున దేవతలనుజూచి యిట్లని చెప్పెను. ౯

దేవతలారా! యాగమునందు నేను హవిర్భాగమును గోరఁగా నాకు భాగమును గలిగింపకైతిరి; కావున శ్రేష్ఠంబులగు మీశిరంబుల ధనువుచే ఛేదించెద నని శివుఁడు దేవతలతోఁ జెప్పెను. ౧౦

మునిశ్రేష్ఠుఁడ నగువిశ్వామిత్రుఁడా! అంత దేవతలందఱును దుఃఖంబు నొంది శివుని సంతోషపఱచిరి; శివుఁడును వారలవిషయమయి ప్రీతి నొందెను. ౧౧

శివుఁడు సంతోషము నొంది యీధనుస్సును దేవతలకందఱకు నిచ్చెను.

ఒడయుఁడనైన విశ్వామిత్రుఁడా! మహాత్ముఁడును దేవదేవుఁడు నగు శివునిదయినట్టి యీధనుస్సును మునుపు మాపూర్వపురుషుఁడైన దేవరాతునకు దేవత లొసంగిరి. ౧౨౹

అంత నేను యాగము సేయుటకై భూమినిదున్నుచుండఁగా నాఁగలి వలన నొకకన్యక పుట్టినది; అది నేను యాగభూమిని శోధింపుచుండఁగా నాఁగటిచాలునఁబుట్టినది కావున "సీత" యని ప్రసిద్ధినొందినది. ౧౩౹

ఇట్లు భూమివలనఁ బుట్టిన యీ సీతను నా కొమారితెగా నుంచికొని పెంచితిని. ౧౪

వీర్యశుల్కేతి మే కన్యా స్థాపితేయమయోనిజా. ౧౪½

భూతలాదుత్థితాం తాంతు వర్ధమానాం మమాత్మజామ్,
వరయామాసురాగమ్య రాజానో మునిపుంగవ. ౧౫½
తేషాం వరయతాం కన్యాం సర్వేషాం పృథివీక్షితామ్,
వీర్యశుల్కేతి భగవన్ న దదామి సుతామహమ్. ౧౬½

తతస్సర్వే నృపతయస్సమేత్య మునిపుంగవ,
మిథిలామభ్యుపాగమ్య వీర్యజిజ్ఞాసవస్తదా. ౧౭½
తేషాం జిజ్ఞాసమానానాం వీర్యం ధనురుపాహృతమ్. ౧౮

న శేకుర్గ్రహణే తస్య ధనుషస్తోలనేఽపివా. ౧౮½

తేషాం వీర్యవతాం వీర్యమల్పం జ్ఞాత్వా మహామునే,
ప్రత్యాఖ్యాతా నృపతయస్తన్నిబోధ తపోధన. ౧౯½

తతః పరమకోపేన రాజానో మునిపుంగవ,
న్యరుంధన్మిథిలాం సర్వే వీర్యసందేహమాగతాః. ౨౦½
ఆత్మాన మవధూతం తే విజ్ఞాయ నృపపుంగవాః,
రోషేణ మహతావిష్టాః పీడయన్ మిథిలాం పురీమ్. ౨౧½
తతస్సంవత్సరే పూర్ణే క్షయం యాతాని సర్వశః,
సాధనాని మునిశ్రేష్ఠ తతోఽహం భృశదుఃఖితః. ౨౨½
తతో దేవగణాన్ సర్వాన్ తపసాహం ప్రసాదయమ్,
దదుశ్చ పరమప్రీతాశ్చతురంగబలం సురాః. ౨౩½

ఈకూఁతురు అయోనిజకావున వీర్యవంతునకే యివ్వఁదగినదని యెంచి యెవ్వరికి నివ్వకయే యుంచితిని. ౧౪

మునిశ్రేష్ఠుండవగు విశ్వామిత్రుఁడా! రాజు లనేకులువచ్చి నేలఁబుట్టి వర్ధిల్లుచున్న నాకొమార్తె యగు సీత "నిమ్మని" యడిగిరి. ౧౫

భగవంతుండ వగువిశ్వామిత్రుఁడా! ఇట్లు కన్యను వరింపవచ్చినరాజుల కందఱకును "ఈకన్యక పరాక్రమముగలవానికే యివ్వఁదగినది" అని చెప్పి కొమార్తె నివ్వనైతిని. ౧౬

అంత రాజులందఱునుంజేరి మిథిలకువచ్చి కన్యంబొందుట కెట్టిపరాక్రమంబు గావలయునో దానిం దెలియఁగోరిరి. ౧౭

ఇట్లు కన్నియకు విలువయయిన పరాక్రమంబు తెలియంగోరిన యా రాజులకు శివధనువుం దెచ్చి చూపితి. ౧౮

ఆరాజులు ఆధనుస్సును ఎత్తుటకుఁగాని, ఇట్టట్టుఁ గదలించుటకుఁగాని శక్తులు కారైరి. ౧౯

తపోధనుండ వగు విశ్వామిత్రమహామునీ! పరాక్రమశాలురగు నారాజులపరాక్రమం బల్పంబుగాఁ దెలిసికొని యారాజుల నేను నిరాకరించితిని. అటువెనుకటివృత్తాంతంబు వినుము. ౧౯

మునిశ్రేష్ఠుండ వగువిశ్వామిత్రుఁడా! అంత రాజులందఱును పరాక్రమములేనివారనెడు సంశయంబుగలుగుటంజేసి మిక్కిలియుఁ గోపించి మిథిలచుట్టును ముట్టడించిరి. ౨౦

ఆరాజులు నాచేఁ దాము తిరస్కరింపఁబడిన ట్లెంచికొని చాలఁ గోపంబునొంది మిథిలాపట్టణంబును ముట్టడించి పీడగలుగునట్లు చేసిరి. ౨౧

అంత నొకసంవత్సరంబు నిండఁగానే నాదుసైన్యసామగ్రియంతయుఁ దఱిఁగినది; దానంజేసి నేను జాలదుఃఖంబు నొందితిని. ౨౨

అంతట నేను దపంబుగావించి దేవతలనందఱ సంతోషపఱిచితిని; దేవతలును జాల సంతోషపడి నాకుఁ జతురంగసేన నొసంగిరి. ౨౩

తతో భగ్నా నృపతయో హన్యమానా దిశో యయుః,
అవీర్యా వీర్యసందిగ్ధాస్సామాత్యాః పాపకర్మణః. ౨౪

తదేతన్మునిశార్దూల ధనుః పరమభాస్వరమ్,
రామలక్ష్మణయోశ్చాపి దర్శయిష్యామి సువ్రత. ౨౫
యద్యస్య ధనుషో రామః కుర్యాదారోపణం మునే,
సుతామయోనిజాం సీతాం దద్యాం దాశరథేరహమ్. ౨౬

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షట్షష్టితమస్సర్గః.

సప్తషష్టితమస్సర్గః

జనకస్య వచశ్శ్రుత్వా విశ్వామిత్రో మహామునిః,
ధనుర్దర్శయ రామాయ ఇతి హోవాచ పార్థివమ్. ౧
తతస్స రాజా జనకస్సామంతాన్వ్యదిదేశ హ,
ధనురానీయతాం దివ్యం గంధమాల్యవిభూషితమ్. ౨
జనకేన సమాదిష్టాస్సచివాః ప్రావిశన్ పురీమ్,
తద్ధనుః పురతః కృత్వా నిర్జగ్ముః పార్థివాజ్ఞయా. 3
నృణాం శతాని పంచాశద్వ్యాయతానాం మహాత్మనామ్,
మంజూషామష్టచక్రాం తాం సమూహుస్తే కథంచన. ౪

తామాదాయ తు మంజూషామాయసీం యత్ర తద్ధనుః,
సురోపమం తే జనకమూచుర్నృపతిమంత్రిణః. ౫
ఇదం ధనుర్వరం రాజన్ పూజితం సర్వరాజభిః,
మిథిలాధిప రాజేంద్ర దర్శనీయం యదిచ్ఛసి. ౬

పాపిష్ఠులును, బలాక్రమహీనులును, సంశయింపఁదగిన పరాక్రమము గలవారలు నగు నారాజులు మంత్రులతో నాసేనవలన నవమానపడి కొట్టఁబడి దిక్కులకుం బాఱిరి. ౨౪॥

సువ్రతుండవు మునిశ్రేష్ఠుండ వగువిశ్వామిత్రుఁడా! పరమభాస్వరం బగు నీధనుస్సును రామలక్ష్మణులకుం జూపెదను. ౨౫॥

విశ్వామిత్రుఁడా! రాముండు ఈధనువు నెక్కుపెట్టునేని నాకూఁతు రయిన యయోనిజ యగుసీతను దశరథపుత్త్రుం డగురామున కిత్తును. అని జనకుండు విశ్వామిత్రునకుఁ జెప్పెను. ౨౬॥

ఇది యఱువదియాఱవ సర్గము.

అఱువదియేడవ సర్గము

విశ్వామిత్రమహాముని జనకుండు చెప్పినమాట విని జనకుం జూచి "రామునకు శివధనువుం జూపుము" అని చెప్పెను. ౧

అంత జనకమహారాజు మంత్రులంబిలిచి "గంధమాల్యంబుచే నలంకరింపఁబడిన దివ్యంబగు శివధనువుం గొనితెండు" అని యాజ్ఞాపించెను. ౨

మంత్రు లిట్లు జనకునిచే నాజ్ఞాపింపఁబడి పట్టణంబుఁ బ్రవేశించి యొడయుని పంపునం జేసి శివధనువుఁ గైకొని మఱలివచ్చిరి. ౩

పొడువుగల దేహముగలవారలును, మహాబలులు నగునయిదువేల మందిపురుషులు ఎనిమిదిచక్రములుగల్గి బండివలెనుండు నాపెట్టికను లాగిరి; ఆయయిదువేలమందియు నతిప్రయాసంబుననే లాగుచుండిరి. ౪

ఆమంత్రులు ఆశివధనువుం బెట్టియున్న యినుపపెట్టియం దీసికొని దేవతుల్యుండగు జనకమహారాజుంజూచి యిట్లని చెప్పిరి. ౫

మిథిలకుఁ బ్రభుండవు రాజశ్రేష్ఠుండ వగు జనకమహారాజా! నీవు రామునకు దేనింజూపఁగోరితివో సమస్తరాజులచేతనుం బూజింపఁబడిన యాధనుశ్శ్రేష్ఠంబు తెచ్చితిమి; ఇదిగో చూడుము. ౬

తేషాన్నృపో వచశ్శ్రుత్వా కృతాంజలిరభాషత,
విశ్వామిత్రం మహాత్మానం తౌ చోభౌ రామలక్ష్మణౌ. ౭
ఇదం ధనుర్వరం బ్రహ్మన్ జనకైరభిపూజితమ్,
రాజభిశ్చ మహావీర్యైరశక్తైః పూరితుం పురా. ౮

నైతత్సురగణాస్సర్వే నాసురా న చ రాక్షసాః,
గంధర్వయక్షప్రవరాస్సకిన్నరమహోరగాః. ౯
క్వ గతిర్మానుషాణాం చ ధనుషోఽస్య ప్రపూరణే,
ఆరోపణే సమాయోగే వేపనే తోలనేఽపి వా. ౧౦

తదేతద్ధనుషాం శ్రేష్ఠమానీతం మునిపుంగవ,
దర్శయైతన్మహాభాగ అనయో రాజపుత్రయోః. ౧౧

విశ్వామిత్రస్తు ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితమ్,
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవమబ్రవీత్. ౧౨
బ్రహ్మర్షేర్వచనాద్రామో యత్ర తిష్ఠతి తద్ధనుః,
మంజూషాం తామపావృత్య దృష్ట్వా ధనురథాబ్రవీత్. ౧౩

ఇదం ధనుర్వరం బ్రహ్మన్ సంస్పృశామీహ పాణినా,
యత్నవాంశ్చ భవిష్యామి తోలనే పూరణేఽపివా. ౧౪
బాఢమిత్యేవ తం రాజా మునిశ్చ సమభాషత. ౧౪½

లీలయా స ధనుర్మధ్యే జగ్రాహ వచనాన్మునేః. ౧౫

464 (a)



శ్రీరాముడు శివుని విల్లును ద్రుంచుట—పుట. 464. బాల.

A

464(b)

జనకుం డామంత్రులమాట విని చేతులు మోడ్చి మహాత్ముండగు విశ్వామిత్రుని రామలక్ష్మణుల నిద్దఱనుం జూచి యిట్లని చెప్పెను. ౭

బ్రాహ్మణుండవగు విశ్వామిత్రుండా! ఈధనుస్సు పూర్వము మావంశస్థులగు జనకులచేతను దీని నెక్కుపెట్టంజాలని మహావీర్యులగు నితరరాజులచేతనుం బూజింపఁబడుచుండినది. ౮

దేవతలుగాని యసురులుగాని రాక్షసులుగాని గంధర్వులుగాని యక్షులుగాని కిన్నరులుగాని యురగులుగాని యీధనువు నెక్కిడఁజాలరు. ౯

దేవాదులకె యిట్లుండఁగా నీధనుస్సును వంచుటకుఁగాని యల్లెత్రాడు మోపెట్టుటకుఁగాని బాణంబుఁ గూర్చుటకుఁగాని అల్లెత్రాడు నీడ్చుటకుఁగాని యిటట్టు కదలించుటకుఁగాని మనుష్యులలో నెవ్వరునుం జాలరనుట సిద్ధంబె.

మునిశ్రేష్ఠుండవగు విశ్వామిత్రుండా! విండ్లలో శ్రేష్ఠంబును ఇదివఱ కెవ్వరిచేతను మోపిడంగూడనిదియునగు నీశివధనువు తేఁబడియున్నది; రాచకొమరులగు నీరామలక్ష్మణులకు దీనిఁ జూపుము. అని జనకుండు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౧౧

ధర్మాత్ముండగు విశ్వామిత్రుండు జనకుండు చెప్పినమాటను విని రామునిం జూచి "విల్లు చూడుము" అని చెప్పెను. ౧౨

రాముండు బ్రహ్మర్షియగు విశ్వామిత్రుని పంపుగైకొని ఆధనువు నుంచియుండు పేటికం దెఱచి ధనువుంజూచి యంత విశ్వామిత్రునితో నిట్లని చెప్పెను. ౧౩

బ్రాహ్మణుండవగు విశ్వామిత్రుండా! ఇప్పు డీధనుశ్శ్రేష్ఠంబును జేతముట్టెదను. మఱియు దానింగదలించుటకును మోపెట్టుటకునుం బ్రయత్నించెదను.

జనకమహారాజును విశ్వామిత్రమహామునియును రామునింజూచి 'మంచిది' అని చెప్పిరి. ౧౪౫

రాముండు విశ్వామిత్రుని యనుజ్ఞనొంది ఎంతమాత్రంబును బ్రయాసములేక లీలతో నాధనుర్మధ్యంబుఁ బట్టుకొనెను. ౧౬

పశ్యతాం నృసహస్రాణాం బహూనాం రఘునందనః,
ఆరోపయత్స ధర్మాత్మా సలీలమివ తద్ధనుః,
ఆరోపయిత్వా ధర్మాత్మా పూరయామాస తద్ధనుః. ౧౬

తద్బభంజ ధనుర్మధ్యే నరశ్రేష్ఠో మహాయశాః. ౧౬½

తస్య శబ్దో మహానాసీన్నిర్ఘాతసమనిస్వనః,
భూమికంపశ్చ సుమహాన్ పర్వతస్యేవ దీర్యతః. ౧౭½

నిపేతుశ్చ నరాస్సర్వే తేన శబ్దేన మోహితాః,
వర్జయిత్వా మునివరం రాజానం తౌ చ రాఘవౌ. ౧౮½
ప్రత్యాశ్వస్తే జనే తస్మిన్రాజా విగతసాధ్వసః,
ఉవాచ ప్రాంజలిర్వాక్యం వాక్యజ్ఞో మునిపుంగవమ్. ౧౯½

భగవన్ దృష్టవీర్యో మే రామో దశరథాత్మజః. ౨౦

అత్యద్భుతమచింత్యం చ న తర్కితమిదం మయా. ౨౦½

జనకానాం కులే కీర్తిమాహరిష్యతి మే సుతా,
సీతా భర్తారమాసాద్య రామం దశరథాత్మజమ్. ౨౧½
మమ సత్యా ప్రతిజ్ఞా చ వీర్యశుల్కేతి కౌశిక. ౨౨

సీతా ప్రాణైర్బహుమతా దేయా రామాయ మే సుతా. ౨౨½

పెక్కువేలజనంబులు చూచుచుండఁగా ధర్మాత్ముండగు నారాముఁడు శివధనువును ఎంతమాత్రంబును శ్రమంబులేకయె మోపెట్టెను.

ధర్మాత్ముఁడగు రాముఁడు ఇట్లు మోపెట్టి యాశివధనువును బాణముతోఁ బూరించెను. ౧౬

మహాయశుఁడును బురుషశ్రేష్ఠుఁడు నగు రాముఁడు ఆశివధనువును నడుమను విఱిచివేసెను. ౧౬½

ఆధనువు విఱుచుటంగలిగినధ్వని పిడుగుధ్వనింబోలి గొప్పదిగా నుండినది. పర్వతంబు పగులునప్పుడుంబోలె నప్పుడు భూమి మిక్కిలియు వడంకినది. ౧౭½

మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రుండును జనకమహారాజును రామలక్ష్మణులును దక్క దక్కినమనుష్యులందఱును ఆధ్వనికి మూర్ఛిల్లి నేలంబడిరి. ౧౮½

ఇట్లు మూర్ఛిల్లిపడిన జనులందఱు మూర్ఛదేఱఁగానే మాటలయందుఁ బండితుండగు జనకుండు నిర్భయుండై చేతులుమొగిడ్చి మునిశ్రేష్ఠుండగు విశ్వామిత్రుంజూచి యిట్లని చెప్పెను. ౧౯½

భగవంతుండవగు విశ్వామిత్రుఁడా! దశరథునిపుత్రుండగు రాముని పరాక్రమంబు నేను జూచితిని. ౨౦

ఎవ్వఁడైన నీ శివధనుస్సును వంచివిఱచునని నే నిదివఱకూహింపలేదు; దేవతలకు నశక్యమయినందున మనస్సుచేనైనఁ దలంచుట కవకాశంబుగల్గ దయ్యె; ఇంత బాలుం డింతటికార్యంబు సేయుట చాల నాశ్చర్యముగానున్నది.

నాకూఁతురగు సీత దశరథకుమారుఁడగు రామునిం బెనిమిటిగాఁబడసి జనకవంశంబునకుఁ గీర్తికలుగఁజేయును. ౨౧½

"సీతను పరాక్రమంబుగలవానికే యిచ్చెదను" అని నేనుజేసిన ప్రతినయును సత్యంబయినది. ౨౨

నాప్రాణంబులకన్న నెచ్చుగా నెన్నఁబడుచుండునదియు నాకొమార్తియు నగు సీతను రామున కొసంగెదను. ౨౨½

భవతోఽనుమతే బ్రహ్మన్ శీఘ్రం గచ్ఛంతు మంత్రిణః,
మమ కౌశిక భద్రం తే అయోధ్యాం త్వరితా రథైః. ౨౩½

రాజానం ప్రశ్రితైర్వాక్యైరానయంతు పురం మమ,
ప్రదానం వీర్యశుల్కాయాః కథయంతు చ సర్వశః. ౨౪½

మునిగుప్తౌ చ కాకుత్స్థౌ కథయంతు నృపాయ వై. ౨౫

ప్రీయమాణం తు రాజానమానయంతు సుశీఘ్రగాః. ౨౫½

కౌశికశ్చ తథేత్యాహ రాజా చాభాష్య మంత్రిణః. ౨౬
అయోధ్యాం ప్రేషయామాస ధర్మాత్మా కృతశాసనాన్,
యథావృత్తం సమాఖ్యాతుమానేతుం చ నృపం తదా. ౨౭

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తషష్టితమస్సర్గః.

అష్టషష్టితమస్సర్గః

జనకేన సమాదిష్టా దూతా స్తే క్లాంతవాహనాః,
త్రిరాత్రముషితా మార్గే తేఽయోధ్యాం ప్రావిశన్ పురీమ్.

(రాజ్ఞో భవన మాసాద్య ద్వారస్థానిద మబ్రువన్,

శీఘ్రం నివేద్యతాం రాజ్ఞే దూతాన్నో జనకస్య చ.

ఇత్యుక్తా ద్వారపాలా స్తే రాఘవాయ న్యవేదయన్.)

బ్రాహ్మణుండవగు విశ్వామిత్రుఁడా! నీకు మంగళమగుఁగాక; నీ యనుజ్ఞనొంది నాదుమంత్రులు వేగిరపడి రథంబులనెక్కి శీఘ్రంబుగా నయోధ్యకుఁ బోవుదురుగాక. ౨౩½

మంత్రులుపోయి వినయంబున నిచ్చటి వృత్తాంతములం జెప్పి, దశరథు నిటకుం దోడితెత్తురుగాక; పరాక్రమంబుగలవానికి యివ్వఁదగిన సీతను రామున కిచ్చుటకు నిశ్చయించుట మొదలగు వృత్తాంతమునంతయు నతనికిం జెప్పుదురుగాక. ౨౪½

మంత్రులు "రామలక్ష్మణులు విశ్వామిత్రమహాముని చే రక్షింపఁబడి యున్నవారు" అని దశరథునకుం జెప్పుదురుగాక. ౨౫

మంత్రులు శీఘ్రముగాఁబోయి యీమాటలు చెప్పఁగా సంతోషంబు నొందియుండు నాదశరథు నిటకుఁ దోడితెత్తురుగాక అని జనకుండు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౨౫½

విశ్వామిత్రుండు "నాలాగే" యనెను. ధర్మాత్ముండగు జనకుండును మంత్రులఁబిలిచి వివాహాహ్వానపత్రికల నిచ్చి "జరిగిన వృత్తాంతమునంతయుఁ జెప్పి దశరథుని దోడితెండు" అని యాజ్ఞాపించి యయోధ్యకుఁ బంపెను.

ఇది యఱువదియేడవ సర్గము.

అఱువదియెనిమిదవ సర్గము

జనకునిచే నాజ్ఞాపింపఁబడిన యావార్తాహరులు తమగుఱ్ఱము లలయునట్లు వేగిరముగా మూఁడురాత్రులు పయనముసేసి యయోధ్యాపట్టణము ప్రవేశించిరి. ౧

ఆదూతలు దశరథుని యిల్లుచేరి వాకిటనుండు కావలివాండ్రంజూచి యిట్లని చెప్పిరి.

"జనకుని దూతలమగు మేము వచ్చియున్నాము అని దశరథునకుం దెల్పుఁడు" అని దూతలు ద్వారపాలకులతోఁ జెప్పిరి.

ఆద్వారపాలకులు దూతలమాట విని "జనకునికడనుండి రాయబారులు వచ్చియున్నారు" అని దశరథునకుం దెల్పిరి.

తే రాజవచనాద్దూతా రాజవేశ్మ ప్రవేశితాః,
దదృశుర్దేవసంకాశం వృద్ధం దశరథం నృపమ్. ౨

బద్ధాంజలిపుటాస్సర్వే దూతా విగతసాధ్వసాః,
రాజానం ప్రయతా వాక్యమబ్రువన్మధురాక్షరమ్. ౩
మైథిలో జనకో రాజా సాగ్నిహోత్రపురస్కృతమ్,
కుశలం చావ్యయం చైవ సోపాధ్యాయపురోహితమ్. ౪
ముహుర్ముహుర్మధురయా స్నేహసంయుక్తయా గిరా,
జనకస్త్వాం మహారాజ పృచ్ఛతే సపురస్సరమ్. ౫
పృష్ట్వా కుశలమవ్యగ్రం వై దేహో మిథిలాధిపః,
కౌశికానుమతే వాక్యం భవంతమిదమబ్రవీత్. ౬
పూర్వం ప్రతిజ్ఞా విదితా వీర్యశుల్కా మమాత్మజా,
రాజానశ్చ కృతామర్షా నిర్వీర్యా విముఖీకృతాః. ౭

సేయం మమ సుతా రాజన్ విశ్వామిత్ర పురస్సరైః,
యదృచ్ఛయాగతైర్వీరైర్నిర్జితా తవ పుత్రకైః. ౮

తచ్చ రాజన్ ధనుర్దివ్యం మధ్యే భగ్నం మహాత్మనా,
రామేణ హి మహారాజ మహత్యాం జనసంసది. ౯

అస్మై దేయా మయా సీతా వీర్యశుల్కా మహాత్మనే,
ప్రతిజ్ఞాం కర్తుమిచ్ఛామి తదనుజ్ఞాతుమర్హసి. ౧౦

సోపాధ్యాయో మహారాజ పురోహితపురస్సరః,
శీఘ్రమాగచ్ఛ భద్రం తే ద్రష్టుమర్హసి రాఘవౌ. ౧౧

ఆరాయబారులు దశరథునిపంపున రాజగృహంబులోనికిం బోవఁ గావలివాండ్లచే విడువఁబడి దేవతుల్యుండును వృద్ధుండు నగు దశరథమహా రాజుం జూచిరి. ౨

ఆరాయబారులందఱును చేతులు మొగిడ్చి భయంబు వీడి పరిశుద్ధు లయి దశరథునింజూచి మధురంబుగా నిట్లని చెప్పిరి. ౩

దశరథమహారాజా! మిథిలాధిపతియగు జనకమహారాజు, "నీకును నీయగ్నిహోత్రంబులకును నీఋత్విజులకును బురోహితునకును నీపరివారజను లకును క్షేమంబె? యారోగ్యంబె" యని మాటిమాటికిని స్నేహంబున మధురం బగు వాక్యంబున నడుగుచున్నాఁడు. ౪, ౫

మిథిలకుఁ బ్రభువయిన జనకమహారాజు ఇటు కొఱంతలేని క్షేమం బడిగి విశ్వామిత్రునియనుమతిని నీతో నీమాట చెప్పుమనెను. ౬

"నాకొమార్తెను బరాక్రమంబుగలవానికె యిత్తును" అని మున్ను నేఁ జేసినప్రతిన మీకందఱకునుం దెలిసియేయున్నది; రాజులును గోపించి యుద్ధ మునకువచ్చి నిర్వీర్యులయి పరాజయంబునొందిరి అనునదియును దెలిసినదియె.

దశరథమహారాజా! అట్లు సమానరాజులకునుం గోర్కిగలిగి యెవ్వరి కినిం బొందరాని నాకూఁతురయిన సీతను నాభాగ్యంబున విశ్వామిత్రుని వెంట వచ్చిన పరాక్రమశాలియగు నీచిన్నికొడుకయిన రాముఁడు సాధించెను.

దశరథమహారాజా! ఇదివఱ కెవ్వరిచేనైనను గదలింపనుం గూడని దివ్యంబగు శివధనువును మహాపరాక్రమశాలియగు రాముండు పెక్కండ్రు జనులు చూడఁగా నడుమం బట్టి విఱిచెను. ౯

నేను బరాక్రమంబుగలవానికే యివ్వఁదగినసీతను, మహాపరాక్రమ శాలియగు రామున కిచ్చెదను; నాప్రతినను నెఱవేర్పఁగోరెదను; నీవు దాని కనుజ్ఞ యివ్వవలయును. ౧౦

దశరథమహారాజా! నీవు ఋత్విజులను బురోహితునింగూడి శీఘ్రం బుగా రావలయును; నీకు మంగళమగుఁగాక; నీవు రామలక్ష్మణులం జూడవల యును. ౧౧

ప్రీతిం చ మమ రాజేంద్ర నిర్వర్తయితుమర్హసి,
పుత్రయోరుభయోరేవ ప్రీతిం త్వమపి లప్స్యసే. ౧౨

ఏవం విదేహాధిపతిర్మధురం వాక్యమబ్రవీత్,
విశ్వామిత్రాభ్యనుజ్ఞాతశ్శతానందమతే స్థితః. ౧౩
(ఇత్యుక్త్వా విరతా దూతా రాజగౌరవశంకితాః)

దూతవాక్యం తు తచ్ఛ్రుత్వా రాజా పరమహర్షితః,
వసిష్ఠం వామదేవం చ మంత్రిణోఽన్యాంశ్చ సోఽబ్రవీత్. ౧౪

గుప్తః కుశికపుత్రేణ కౌసల్యానందవర్ధనః,
లక్ష్మణేన సహ భ్రాత్రా విదేహేషు వసత్యసౌ. ౧౫
దృష్టవీర్యస్తు కాకుత్స్థో జనకేన మహాత్మనా,
సంప్రదానం సుతాయాస్తు రాఘవే కర్తుమిచ్ఛతి. ౧౬
యది వో రోచతే వృత్తం జనకస్య మహాత్మనః,
పురీం గచ్ఛామహే శీఘ్రం మాభూత్కాలస్య పర్యయః. ౧౭
మంత్రిణో బాఢ మిత్యాహుస్సహసర్వైర్మహర్షిభిః. ౧౭½
సుప్రీతశ్చాబ్రవీద్రాజా శ్వోయాత్రేతి స మంత్రిణః. ౧౮
మంత్రిణస్తా న్నరేంద్రస్య రాత్రిం పరమసత్కృతాః,
ఊషుస్తే ముదితాస్సర్వే గుణైస్సర్వైస్సమన్వితాః. ౧౯

ఇతి శ్రీమద్బాలకాణ్డే, అష్టషష్టితమస్సర్గః.

రాజశ్రేష్ఠుండ వగుదశరథుఁడా! నాప్రార్థన నంగీకరించి నాకు సంతోషంబు సేయవలయును. నేను కూఁతులనిద్దఱ సంతోషంబునం జూచునట్లు నీవును నీయిద్దఱ కొడుకుల సంతోషంబునఁ జూడఁగలవని జనకుండు నీతోఁ జెప్పుమనెను. ౧౨

విదేహాధిపతి యగుజనకుండు విశ్వామిత్రుని యనుమతిని శతానందుని సమ్మతియు నొంది యీప్రకారముగా మధురంబగుమాటఁ జెప్పెను. ౧౩

(రాయబారులు ఈప్రకారము దశరథునితోఁ జెప్పి రాజుముందట నెచ్చుగా మాటలాడఁగూడదనందున నంత నూరకుండిరి.)

ఆరాయబారులమాట వినినంతటనే దశరథుండు సంతోషంబున నుప్పొంగి వసిష్ఠుని వామదేవుని మఱియు నితరులగు మంత్రులనుం జూచి యిట్లని చెప్పెను. ౧౪

కౌసల్యకు సంతోషమును వృద్ధిఁబొందించునట్టి మనరాముండు లక్ష్మణునింగూడి విశ్వామిత్రునిచే రక్షింపఁబడుచు నిప్పుడు విదేహదేశమందున్నాఁడు.

మహాపరాక్రమశాలియగు జనకుండు రామునిపరాక్రమంబు గనుంగొనెను; జనకుండు తనకూఁతును రామున కియ్యఁ గోరుచున్నాఁడు. ౧౫

మహాత్ముండగు జనకుండు పంపినవృత్తాంతము మీకుసమ్మతమగునేని శీఘ్రంబుగా మిథిలాపురి కరుగుదము; జాగు సేయరాదు. అని వసిష్ఠాదులతో ననెను.

మంత్రులను మహర్షులు నందఱును "మంచిది" అని చెప్పిరి. ౧౬౭

ఆదశరథమహారాజు పరమసంతుష్టుండై మంత్రులఁజూచి "రేపుబయనంబయ్యెదము" అని చెప్పెను. ౧౮

మంత్రిగుణంబులన్నియుం గలిగినట్టి యాజనకునిమంత్రు లందఱును దశరథునివలన మిక్కిలియును సత్కారమునొంది సంతోషంబున నారాత్రి నంతయు నుండిరి. ౧౯

ఇది యఱువదియెనిమిదవ సర్గము.

ఏకోనసప్తతితమస్సర్గః

తతో రాత్ర్యాం వ్యతీతాయాం సోపాధ్యాయస్సబాంధవః,
రాజా దశరథో హృష్ట స్సుమంత్ర మిద మబ్రవీత్. ౧
అద్య సర్వే ధనాధ్యక్షా ధనమాదాయ పుష్కలమ్,
వ్రజంత్వగ్రే సువిహితా నానారత్నసమన్వితాః. ౨
చతురంగబలం చాపి శీఘ్రం నిర్యాతు సర్వశః,
మమాజ్ఞాసమకాలంచ యానయుగ్యమనుత్తమమ్. ౩
వసిష్ఠో వామదేవశ్చ జాబాలి రథ కాశ్యపః,
మార్కండేయస్సుదీర్ఘాయుః ఋషిః కాత్యాయనస్తథా. ౪
ఏతే ద్విజాః ప్రయాంత్వగ్రే స్యందనం యోజయస్వ మే,
యథా కాలాత్యయో న స్యాద్దూతా హి త్వరయంతి మామ్.
వచనాత్తు నరేంద్రస్య సా సేనా చతురంగిణీ,
రాజానమృషిభిస్సార్ధం వ్రజంతం పృష్ఠతోఽన్వగాత్. ౬
గత్వా చతురహం మార్గం విదేహానభ్యుపేయివాన్,
రాజా తు జనకశ్శ్రీమాన్ శ్రుత్వా పూజామకల్పయత్. ౭

తతో రాజాన మాసాద్య వృద్ధం దశరథం నృపమ్,
జనకో ముదితో రాజా హర్షంచ పరమం యయౌ. ౮
ఉవాచ చ నరశ్రేష్ఠో నరశ్రేష్ఠం ముదాఽన్వితః. ౯

స్వాగతం తే మహారాజ దిష్ట్యా ప్రాప్తోఽసి రాఘవ,
పుత్రయోరుభయోః ప్రీతిం లప్స్యసే వీర్యనిర్జితామ్. ౧౦

దిష్ట్యా ప్రాప్తో మహాతేజా వసిష్ఠో భగవానృషిః,

అఱువదితొమ్మిదవ సర్గము

అంతనారాత్రి గడవఁగానే దశరథమహారాజు ఋత్విజులను బంధు
వులనుం గూడి సంతసించి సుమంత్రుంజూచి యిట్లని చెప్పెను. ౧
ఇప్పుడు కోశాధికారులందఱును శ్రేష్ఠంబగుధనంబుఁ దీసికొని నానా
విధంబులగు రత్నంబులతోఁ గూడి సిద్ధులయి పోవుదురుగాక. ౨
నేను, ఆజ్ఞ చేసినక్షణమందె చతురంగం బగు సేనయుఁను శ్రేష్ఠంబులగు
మేనాలు రథంబులు మొదలగునవియును అన్నియుఁను బయలువెడలుగాక. 3
జాగుకానట్లుగా వసిష్ఠుండును వామదేవుండును జాబాలియుఁను గాశ్య
పుండును, దీర్ఘాయువగు మార్కండేయుండును గాత్యాయనుండును ఈబ్రాహ్మ
ణులు ముందఱం బోవుదురుగాక. నన్ను దూతలు తొందరపఱచుచున్నారుగదా
అని దశరథుండు సుమంత్రునితోఁ జెప్పెను. ౪,౫.
దశరథమహారాజు నాజ్ఞను ఆచతురంగసేన ఋషులతోఁగూడఁ బోవు
చున్న దశరథమహారాజువెంట వెంబడించి వెళ్లెను. ౬
ఆదశరథుండు నాలుగుదినములు పయనంబుచేసి విదేహదేశంబు ప్రవే
శించెను. శ్రీమంతుండగు జనకుండును దశరథుండు తనదేశముఁ బ్రవేశించుటను
విని యచ్చట నచ్చట నతనికిఁ బూజఁగావించెను. ౭
అంత జనకమహారాజు వృద్ధుం డగుదశరథమహారాజుం జూచి సంత
సంబున మిక్కిలియు గగుర్పాటు నొందెను. ౮
పురుషశ్రేష్ఠుఁడగు జనకమహారాజు సంతోషంబునొంది పురుషశ్రేష్ఠుం
డగు దశరథునింజూచి యిట్లని చెప్పెను. ౧౪
రఘువంశంబునంబుట్టిన దశరథ మహారాజా! నీకు స్వాగతంబగుఁగాక;
మాభాగ్యంబున నీవిచ్చోటికి వచ్చితివి. నీయిద్దఱుకొడుకుల పరాక్రమంబునం
గలిగిన సంతోషంబు ననుభవింపఁగలవు. ౧౫
మహాతేజుండును భగవంతుండునగువసిష్ఠమహర్షి బ్రాహ్మణవర్యులనెల్లరం

సహ సర్వై ర్ద్విజశ్రేష్ఠైర్దేవైరివ శతక్రతుః. ౧౦౻

దిష్ట్యా మే నిర్జితా విఘ్నా దిష్ట్యా మే పూజితం కులమ్,
రాఘవైస్సహ సంబంధాద్వీర్యశ్రేష్ఠైర్మహాత్మభిః. ౧౧౻

శ్వః ప్రభాతే నరేంద్రేంద్ర నిర్వర్తయితుమర్హసి,
యజ్ఞస్యాంతే నరశ్రేష్ఠ వివాహమృషిసమ్మతమ్. ౧౨౻

తస్య తద్వచనం శ్రుత్వా ఋషిమధ్యే నరాధిపః,
వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠః ప్రత్యువాచ మహీపతిమ్. ౧౩౻

ప్రతిగ్రహో దాతృవశశ్శ్రుతమేతన్మయా పురా,
యథా వక్ష్యసి ధర్మజ్ఞ తత్కరిష్యామహే వయమ్. ౧౪౻

ధర్మిష్ఠం చ యశస్యం చ వచనం సత్యవాదినః,
శ్రుత్వా విదేహాధిపతిః పరం విస్మయ మాగతః. ౧౫౻

తతస్సర్వే మునిగణాః పరస్పరసమాగమే,
హర్షేణ మహతా యుక్తాస్తాం నిశామవసన్ సుఖమ్. ౧౬౻
రాజాచ రాఘవౌ పుత్రౌ నిశామ్య పరిహర్షితః,
ఉవాస పరమప్రీతో జనకేన సుపూజితః. ౧౭౻
జనకోఽపి మహాతేజాః క్రియాం ధర్మేణ తత్త్వవిత్,
యజ్ఞస్య చ సుతాభ్యాం చ కృత్వా రాత్రిమువాసహ. ౧౮౻

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకోనసప్తతితమస్సర్గః.

గూడి దేవతలంగూడి నూరు యాగంబులు చేసిన దేవేంద్రుండుం బోలె మా భాగ్యంబున నిచ్చోటికి కేతెంచె. ౧౦

పరాక్రమంబున శ్రేష్ఠులును మహాత్ములు నగురఘువంశంబునంబుట్టిన వారితో వియ్యంబు దొరకొనుటంజేసి నాభాగ్యంబున నావిఘ్నంబులు నశించినవి; నాభాగ్యంబున నాకులంబు ప్రశస్తంబైనది. ౧౧

పురుషశ్రేష్ఠుండవు రాజశ్రేష్ఠుండవు నగు దశరథుఁడా! రేపటిప్రాతఃకాలమునందు యాగాంతంబున ఋషులకు సమ్మతంబగునటుల వివాహంబు నెఱవేఱుపవలయునని జనకుండు దశరథునితోఁ జెప్పెను. ౧౨

ఆజనకుండు చెప్పినమాటవిని మాటలయందుఁ బండితులలో శ్రేష్ఠుండగు దశరథమహారాజు ఋషులనడుమ జనకమహారాజుం జూచి యిట్లని బదులు చెప్పెను. ౧౩

ఇచ్చువాఁడు ఎప్పుడిచ్చునో అప్పుడు పుచ్చుకొనువాఁడు పుచ్చుకొనునే గాని వేరు లేదు. కావున ప్రతిగ్రహము దాతయధీనము. నీవిట్లు కన్యాప్రదానము చేయుటను నేను వినియున్నాఁడను. నీవెట్లు చెప్పుదువో మేమట్లే చేయుదుము. అని దశరథుండు చెప్పెను. ౧౪

విదేహదేశంబున కధిపతియగు జనకుండు మిక్కిలియు ధర్మంబుతోఁ గూఁడినదియును కీర్తికరంబునగు నాదశరథునిమాట విని మిగుల నాశ్చర్యంబు నొందెను. ౧౫

అంత మునులందఱును ఒండొరులకును సమాగమంబు గలుగుటంజేసి మిగుల సంతసంబంది యారాత్రియంతయు సుఖంబుండిరి. ౧౬

దశరథమహారాజును దనకొడుకులగు రామలక్ష్మణులంజూచి సంతోషంబున గగుర్పాటునొంది జనకునిచేఁ బూజింపఁబడి మిగుల సంతసించుచుండెను.

మహాతేజుండును ధర్మతత్త్వంబు నెఱింగినవాఁడు నగుజనకుండును యాగమునకు మిగతపడిన కార్యము నిర్వర్తించి కొమార్తెలకును వివాహమునకు ముందు చేయవలసిన యంకురార్పణము మొదలగు కార్యములు నెఱవేర్చి యారాత్రియంతయు గడపెను. ౧౭

ఇది యఱువదితొమ్మిదవ సర్గము.

స ప్త తి త మ స్స ర్గః

తతః ప్రభాతే జనకః కృతకర్మా మహర్షిభిః,
ఉవాచ వాక్యం వాక్యజ్ఞశ్శతానందం పురోహితమ్. ౧

భ్రాతా మమ మహాతేజా యవీయానతిధార్మికః,
కుశధ్వజ ఇతి ఖ్యాతః పురీ మధ్యవసచ్ఛుభామ్. ౨
వార్యాఫలకపర్యంతాం పిబన్నిక్షుమతీం నదీమ్,
సాంకాశ్యాం పుణ్యసంకాశాం విమానమివ పుష్పకమ్. 3

తమహం ద్రష్టుమిచ్ఛామి యజ్ఞగోప్తా స మే మతః,
ప్రీతిం సోఽపి మహాతేజా ఇమాం భోక్తా మయా సహ. ౪

(ఏవ ముక్తే తు వచనే శతానందస్య సన్నిధౌ.
ఆగతాః కేచిదవ్యగ్రా జనక స్తాన్ సమాదిశత్.)
శాసనాత్తు నరేంద్రస్య ప్రయయుశ్శీఘ్రవాజిభిః,
సమానేతుం నరవ్యాఘ్రం విష్ణు మింద్రాజ్ఞయా యథా. ౫

(సాంకాశ్యాం తే సమాగత్య దదృశుశ్చ కుశధ్వజమ్,
న్యవేదయన్యథావృత్తం జనకస్య చ చింతితమ్.
తద్వృత్తం నృపతిశ్శ్రుత్వా దూతశ్రేష్ఠైర్మహాబలైః)
ఆజ్ఞయాఽథ నరేంద్రస్య ఆజగామ కుశధ్వజః. ౫½
స దదర్శ మహాత్మానం జనకం ధర్మవత్సలమ్. ౬

డెబ్బదియవ సర్గము

అంత ప్రాతఃకాలము కాఁగానే చక్కఁగా మాటలాడనెఱింగిన జనకుండును యాగీయకార్యముల నిర్వర్తించి మహర్షులం గూడి పురోహితుం డగు శతానందునింజూచి యిట్లని చెప్పెను. ౧

మహాపరాక్రమశాలియుఁ బరమధార్మికుండు నగు నాతమ్ముఁడు కుశధ్వజుండనువాఁడు శత్రువు రాకుండుటకై చుట్టును అగడ్తలయందుఁ బాఁతిపెట్టఁబడిన శూలములుగలిగి (చుట్టును నీటియంచిరికచెట్లు గలిగి మంగళకరంబై పుణ్యంబై పుష్పకవిమానంబుంబోలెఁగనుపట్టుచున్న సాంకాశ్యయనెడు పట్టణంబునందు ఇక్షుమతీనది నీళ్లుత్రావుచు నివసించుచున్నాఁడు. ౨, 3

నే నాకుశధ్వజునిం జూడఁగోరెదను; అతండు నాయాగంబురక్షించువాఁడు; మహాపరాక్రమశాలియగు నతండును ఈ శివధనుర్భంగంబునను సీతావివాహంబుననుం గల్గుసంతోషంబు ననుభవింప నర్హుండని జనకుండు శతానందునితోఁ జెప్పెను. ४

(జనకుం డిట్లు శతానందునిముందటఁ జెప్పఁగానే కొందఱుసోమరులుకానివారు వచ్చిరి; జనకుండు వారల కాజ్ఞాపించెను.)

వారలు జనకుం డాజ్ఞాపించినంతటనే పురుషశ్రేష్ఠుండగు కుశధ్వజుని దేవేంద్రునాజ్ఞను విష్ణుదేవునట్లు తోడ్కొనివచ్చుటకై వేగంబుగాఁ బోవు గుఱ్ఱంబులనెక్కి పోయిరి. ౫

ఆదూతలు సాంకాశ్యంజేరి కుశధ్వజునిజూచి రాముండు శివధనువును విఱుచుటమొదలగు జరిగినవృత్తాంతమును జనకుని యభిప్రాయంబునుం దెల్పిరి.

మనుష్యులకుఁ బ్రభువయిన కుశధ్వజుండు బలవంతులగు దూతశ్రేష్ఠుల వలన నావృత్తాంతమంతయువిని జనకమహారాజుపనుపునంజేసి మిథిలకువచ్చెను.

ఆకుశధ్వజుండు మహాత్ముండును ధర్మమునందు మిగుల నాసక్తుండు నగు జనకమహారాజుం జూచెను. ౬

సోఽభివాద్య శతానందం రాజానం చాపి ధార్మికమ్,
రాజార్హం పరమం దివ్యమాసనం చాధ్యరోహత. ౭

ఉపవిష్టావుభౌ తౌ తు భ్రాతరావమితతేజసౌ,
ప్రేషయామాసతుర్వీరౌ మంత్రిశ్రేష్ఠం సుదామనమ్. ౮

గచ్ఛ మంత్రిపతే శీఘ్రమైక్ష్వాకమమితప్రభమ్,
ఆత్మజైస్సహ దుర్ధర్షమానయస్వ సమంత్రిణమ్. ౯

ఔపకార్యం స గత్వా తు రఘూణాం కులవర్ధనమ్,
దదర్శ శిరసా చైన మభివాద్యేదమబ్రవీత్. ౧౦

అయోధ్యాధిపతే వీర వైదేహో మిథిలాధిపః,
స త్వాం ద్రష్టుం వ్యవసితస్సోపాధ్యాయపురోహితమ్. ౧౧

మంత్రిశ్రేష్ఠవచశ్శ్రుత్వా రాజా సర్షిగణస్తదా,
సబంధురగమత్తత్ర జనకో యత్ర వర్తతే. ౧౨
స రాజా మంత్రిసహితస్సోపాధ్యాయస్సబాంధవః,
వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠో వైదేహమిదమబ్రవీత్. ౧౩
విదితం తే మహారాజ ఇక్ష్వాకుకులదైవతమ్,
వక్తా సర్వేషు కృత్యేషు వసిష్ఠో భగవానృషిః. ౧౪

విశ్వామిత్రాభ్యనుజ్ఞాతస్సహ సర్వైర్మహర్షిభిః,
ఏష వక్ష్యతి ధర్మాత్మా వసిష్ఠో మే యథాక్రమమ్. ౧౫

ఆకుశధ్వజుండు శతానందునకును ధార్మికుం డగు జనకమహారాజున కును నమస్కారముచేసి రాజయోగ్యంబును మిగుల నున్నతంబును శ్రేష్ఠంబు నగు సింహాసనంబు నెక్కెను. ౭

పరాక్రమశాలులును దేజస్వులు నగుతోడంబుట్టువులయిన యాజనక కుశధ్వజులిర్వురును ఆసనంబునంగూర్చుండి మంత్రిశ్రేష్ఠుని సుదామనుండను వాని దశరథునికడకుఁ బంపిరి. ౮

మంత్రిశ్రేష్ఠుండవగు సుదామనుండా! నీవు శీఘ్రంబుగాఁబోయి కొలంత పెట్టరాసికాంతిగల్గి దుర్ధర్షుండై మంత్రులంగూడియున్న దశరథమహారాజును అతనికొడుకులనుం దోడితెమ్మని చెప్పి పంపిరి. ౯

ఆసుదామనుండు దశరథుండుండు విడిదికింబోయి యచ్చట రఘు వంశ వర్ధనుండగు దశరథునింజూచి యతనికి సాష్టాంగంబుగ నమస్కరించి యిట్లని చెప్పెను. ౧౦

పరాక్రమశాలివి అయోధ్యాధిపుఁడ వగు దశరథుఁడా! మిథిలాధి నాథుండగు నాజనకుండు ఋత్విజులతోను బురోహితునితోనుం గూడ నిన్నుఁ జూడఁగోరుచున్నాఁడని సుదామనుండు చెప్పెను. ౧౧

మంత్రిశ్రేష్ఠుండగు సుదామనుండు చెప్పినమాటను విని యప్పుడు దశ రథుండు ఋషులను బంధువులనుంగూడి జనకుం డున్నచోటికిం బోయెను.

మాటలయందుఁ బండితుండగు నాదశరథమహారాజు మంత్రులను ఋత్విజులను బంధువులనుగూడి జనకమహారాజుంజూచి యిట్లని చెప్పెను.

జనకమహారాజా! భగవంతుండగు వసిష్ఠమహర్షి ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవారి కిలువేల్పనియు వారికార్యములనన్నింటను మాటలాడువాఁడనియు నీకుఁ దెలిసియేయున్నది. ౧౪

ధర్మాత్ముండగు నీవసిష్ఠుండు విశ్వామిత్రుని యనుజ్ఞనొంది మహర్షుల నందఱంగూడి నావంశంబు క్రమంబుగాఁ జెప్పునని దశరథుండు జనకునితోఁ జెప్పెను. ౧౫

ఏవముక్త్వా నరశ్రేష్ఠే రాజ్ఞాం మధ్యే మహాత్మనామ్,
తూష్ణీంభూతే దశరథే వసిష్ఠో భగవానృషిః. ౧౬

ఉవాచ వాక్యం వాక్యజ్ఞో వైదేహం సపురోధసమ్. ౧౬½
అవ్యక్తప్రభవో బ్రహ్మా శాశ్వతో నిత్య అవ్యయః,
తస్మాన్మరీచిస్సంజజ్ఞే మరీచేః కాశ్యపస్సుతః. ౧౭½
వివస్వాన్ కాశ్యపాజ్జజ్ఞే మనుర్వైవస్వత స్స్మృతః,
మనుః ప్రజాపతిః పూర్వమిక్ష్వాకుస్తు మనోస్సుతః. ౧౮½
తమిక్ష్వాకుమయోధ్యాయాం రాజానం విద్ధి పూర్వకమ్. ౧౯
ఇక్ష్వాకోస్తు సుతశ్శ్రీమాన్ కుక్షిరిత్యేవ విశ్రుతః. ౧౯½
కుక్షేరథాత్మజశ్శ్రీమాన్ వికుక్షిరుదపద్యత.
వికుక్షేస్తు మహాతేజా బాణః పుత్రః ప్రతాపవాన్. ౨౦½

బాణస్య తు మహాతేజా అనరణ్యః ప్రతాపవాన్,
అనరణ్యాత్పృథుర్జజ్ఞే త్రిశంకుస్తు పృథోస్సుతః. ౨౧½
త్రిశంకోరభవత్పుత్రో దుందుమారో మహాయశాః,
యువనాశ్వసుతస్త్వాసీన్మాంధాతా పృథివీపతిః. ౨౨½

మాంధాతుస్తు సుతశ్శ్రీమాన్ సుసంధిరుదపద్యత,
సుసంధేరపి పుత్రౌ ద్వౌ ధ్రువసంధిః ప్రసేనజిత్. ౨౩½
భరతాత్తు మహాతేజా అసితో నామ జాతవాన్. ౨౪½

యస్యైతే ప్రతిరాజాన ఉదపద్యంత శత్రవః,
హైహయా స్తాలజంఘాశ్చ శూరాశ్చ శశిబిందవః. ౨౫½

పురుషశ్రేష్ఠుండగు దశరథుండు మహాత్ములగు రాజులనడుమ నిట్లుచెప్పి యూరకుండఁగానే మాటలయందుఁ బండితుండును భగవంతుండు నగు వసిష్ఠమహర్షి పురోహితునిం గూడియున్న జనకుంజూచి యిట్లని చెప్పెను. ౧౬½

ఎవ్వరికిం దెలియరాని కారణంబుగల్గి శాశ్వతుండై నిత్యుండై నాశరహితుండై యుండు బ్రహ్మకలఁడు; అతనికి మరీచి పుట్టెను; ఆమరీచికి కాశ్యపుఁడు పుట్టెను. ౧౭½

కాశ్యపునకు సూర్యుఁడు పుట్టెను; సూర్యుని కొడుకు మనువనువాఁడు; ఆమనువె మున్న రాజయ్యెను; ఆమనువునకు ఇక్ష్వాకుండనువాఁడు పుట్టెను.

ఆ ఇక్ష్వాకువె యయోధ్యయందు మొదటిరాజని యెఱుంగుము. ౧౯

ఇక్ష్వాకువు కొడుకు శ్రీమంతుం డగు కుక్షియయ్యెను. ౧౯½

కుక్షికి శ్రీమంతుండగు వికుక్షియనుకొడుకు పుట్టెను; వికుక్షికి మహాతేజుండును బరాక్రమశాలియునగు బాణుండను పుత్త్రుండు పుట్టెను. ౨౦½

బాణునకు మహాతేజుండును బరాక్రమశాలియు నగునరణ్యుండు పుట్టెను; అనరణ్యునకుఁ బృథువను వాఁడు పుట్టెను; పృథువుపుత్త్రుండు త్రిశంకువు.

త్రిశంకువునకు మహాయశుండగు దుందుమారుండను కొడుకు పుట్టెను; అతనికి యువనాశ్వుండను నామాంతరముగలదు; అతనికి మాంధాత యను వాఁడు పుత్త్రుండయ్యె. ౨౨½

మాంధాతకు శ్రీమంతుండగు సుసంధియనువాఁడు పుట్టెను; సుసంధికిని ధ్రువసంధియని ప్రసేనజిత్తని నిర్వురుకొడుకులు గల్గిరి. ౨౩½

ధ్రువసంధికిఁ గీర్తిశాలియగు భరతుం డనువాఁడు పుట్టెను; భరతునకు మహాపరాక్రమశాలి యయిన యసితుం డనుపుత్త్రుండు జనియించెను. ౨౪½

ఆయసితునకు హైహయులును దాలజంఘులును శూరులగు శశిబిందువులును ఈరాజులు శత్రువులయి హింససేయుచుండిరి. ౨౫½

తాంస్తు స ప్రతియుధ్యన్ వై యుద్ధే రాజా ప్రవాసితః. ౨౬

హిమవంతముపాగమ్య భృగుప్రస్రవణేఽవసత్,
అసితోఽల్పబలో రాజా మన్త్రిభిస్సహితస్తదా. ౨౭

ద్వేచాస్య భార్యే గర్భిణ్యౌ బభూవతురితి శ్రుతమ్. ౨౭½

ఏకా గర్భవినాశాయ సపత్న్యై సగరం దదౌ. ౨౮

తతశ్శైలవరం రమ్యం బభూవాభిరతో మునిః,
భార్గవశ్చ్యవనో నామ హిమవంతముపాశ్రితః. ౨౯

తత్రైకా తు మహాభాగా భార్గవం దేవవర్చసమ్,
వవందే పద్మపత్రాక్షీ కాంక్షంతీ సుతమాత్మనః. ౩౦

తమృషిం సాఽభ్యుపాగమ్య కాళిందీ చాభ్యవాదయత్. ౩౦½

స తామభ్యవదద్విప్రః పుత్రేప్సుం పుత్రజన్మని. ౩౧

తవ కుక్షౌ మహాభాగే సుపుత్రస్సుమహాబలః,
మహావీర్యో మహాతేజా అచిరాత్సంజనిష్యతి. ౩౨
గరేణ సహితశ్శ్రీమాన్మా శుచః కమలేక్షణే. ౩౨½
చ్యవనం తు నమస్కృత్య రాజపుత్రీ పతివ్రతా,
పతిశోకాతురా తస్మాత్పుత్రం దేవీ వ్యజాయత. ౩౩½

ఆయసితుండును వారలు యుద్ధమునకు రాఁగా వారలతోఁ బోరుచుం డఁగా నాయుద్ధమునందే పరాజితుండై యూరు వెడలఁగొట్టఁబడెను. ౨౬

అప్పుడు అసితుండు అల్పంబగు సేనంగూడి మంత్రులతో హిమవత్పర్వ తంబునకుఁబోయి యచ్చట భృగుప్రస్రవణంబను శిఖరంబున వాసముసేయు చుండెను. ౨౭

అప్పు డాయసితునిభార్య లిరువురును గర్భములు ధరించిరి అని విని యున్నాను. ౨౭½

ఆభార్యలలో నొక్కతె తనసవతికి దానిగర్భము నశించుటకై విషము పెట్టిన భక్ష్యంబు నిచ్చినది. ౨౮

అంత భృగువంశంబునంబుట్టిన చ్యవనుండనుమహర్షి యసితు ననుగ్ర హింపఁ గోరి రమణీయంబును బర్వతరాజంబునగు హిమవత్పర్వతంబునకు వచ్చెను. ౨౯

ఆయిరువురిలో మిక్కిలియు భాగ్యశాలియుఁ దామరపూరేకులవంటి కండ్లుగలదియు నగువిషంబు భక్షించినభార్య తనకొడుకు క్షేమంబుగాఁ బుట్ట వలెనని కోరి వేల్పునకుంబోలెఁ గాంతిగల భార్గవుండగు చ్యవనుని నమస్క రించెను. ౩౦

అట్లు సవతికి విషంబిడిన కాళిందియను మఱియొకభార్యయును ఆచ్య వను దగ్గరి యతనికి నమస్కారంబు గావించెను. ౩౦½

బ్రాహ్మణుండగు నాచ్యవనుండు కొడుకుంగోరి తనకు మొదట నమస్క రించిన విషంబు దిన్నదానిం జూచి కొడుకు జనించువిషయమై యిట్లని చెప్పెను. ౩౧

మహాభాగ్యశాలివగు చిన్నదానా! నీకడుపునందు మహాబలుండును మహాపరాక్రమశాలియును మహాతేజుండును శ్రీమంతుండునగు మంచిపుత్రుం డు విషముతోఁగూడినవాఁడై శీఘ్రంబుగాఁబుట్టును. అనిచ్యవనుండు చెప్పెను.

పతివ్రతయును బట్టపురాణియునగు నారాచకొమార్తె చ్యవనునకు మ్రొక్కి యంతఁ బెనిమిటి చనిపోవఁగా మిక్కిలి దుఃఖమునొంది చ్యవను ననుగ్రహంబునంజేసి పుత్రుంగనెను. ౩౩½

సపత్న్యాతు గరస్తస్యై దత్తో గర్భజిఘాంసయా,
సహ తేన గరేణైవ జాతస్స సగరోఽభవత్. ౩౩॥
సగరస్యాసమంజస్తు అసమంజాత్తథాంఽశుమాన్,
దిలీపోఽంశుమతః పుత్రో దిలీపస్య భగీరథః. ౩౪॥
భగీరథాత్కకుత్థ్సశ్చ కకుత్థ్సస్య రఘుస్సుతః. ౩౫
రఘోస్తు పుత్రస్తేజస్వీ ప్రవృద్ధః పురుషాదకః,
కల్మాషపాదో హ్యభవత్తస్మాజ్జాతస్తు శంఖణః. ౩౬
సుదర్శనశ్శంఖణస్య అగ్నివర్ణస్సుదర్శనాత్. ౩౭॥
శీఘ్రగస్త్వగ్నివర్ణస్య శీఘ్రగస్య మరుస్సుతః,
మరోః ప్రశుశ్రుకస్త్వాసీదంబరీషః ప్రశుశ్రుకాత్. ౩౮॥
అంబరీషస్య పుత్రోఽభూన్నహుషః పృథివీపతిః,
నహుషస్య యయాతిస్తు నాభాగస్తు యయాతిజః. ౩౯॥
నాభాగస్య బభూవాజః అజాద్దశరథోఽభవత్,
అస్మాద్దశరథాజ్జాతౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౪౦॥
ఆదివంశవిశుద్ధానాం రాజ్ఞాం పరమధర్మిణామ్,
ఇక్ష్వాకుకులజాతానాం వీరాణాం సత్యవాదినామ్. ౪౧॥
రామలక్ష్మణయోరర్థే త్వత్సుతే వరయే నృప,
సదృశాభ్యాం నరశ్రేష్ఠ సదృశే దాతుమర్హసి. ౪౨॥

ఇతి శ్రీమద్బాలకాణ్డే, సప్తతితమస్సర్గః.

ఆబిడకు చవతి గర్భమును బోఁగొట్టఁదలంచి విషముఁ బెట్టెను; ఆవిష
ముతోఁగూడనే పుట్టినందున నాపుత్త్రుండు సగరుం డనంబడెను. ౩౪

సగరున కసమంజుఁడు పుట్టెను; అసమంజున కంశుమంతుండు జనిం
చెను; అంశుమంతునకు దిలీపుఁ డనువాఁడు కల్గెను. దిలీపునకు భగీరథుండు
పుట్టెను. ౩౫

భగీరథునకుఁ గకుత్థ్సుండు పుట్టెను; కకుత్థ్సునకు రఘు వనువాఁడు
కలిగెను. ౩౬

రఘువునకుఁబూర్వము ప్రవృద్ధుండను పేరొంది యవ్వల వసిష్ఠుని
శాపంబున రాక్షసుండై పురుషాదుండను నామంబునొంది యంత దాను
వసిష్ఠునిశపింప జలము గ్రహించి తనభార్య యూఁఅడింపఁగా దానివిడిచిన నది
తనకాళ్లమీఁదం బడుటవలనఁ గల్మాషపాదుండను పేరం బ్రసిద్ధుండైన
పుత్త్రుండుగల్గెను; అతనికి శంఖణుం డనువాఁడు పుట్టెను. ౩౭

శంఖణునకు సుదర్శనుండు పుట్టెను; సుదర్శనునకగ్నివర్ణుండు జనించెను.

అగ్నివర్ణునకు శీఘ్రగుండు పుట్టెను; శీఘ్రగునకు మరువు జనించెను;
మరువునకుఁ బ్రశుశ్రుకుండు కలిగెను; ప్రశుశ్రుకున కంబరీషుండు పుట్టెను.

అంబరీషునకు భూపతియయిన నహుషుం డనువాఁడు పుత్త్రుండయ్యె;
నహుషునకు యయాతి పుట్టె; యయాతికి నాభాగుండనువాఁడు జనించె.

నాభాగున కజుండనువాఁడు పుట్టెను; అజునకు దశరథుండు జన్మిం
చెను; ఈదశరథునకు సహోదరులగు నీరామలక్ష్మణులు పుట్టిరి. ౪౦

జనకుఁడా ! మొదటనుండి పరిశుద్ధంబగు వంశంబుగల్గి పరమధార్మి
కులై పరాక్రమశాలులై సత్యవాదులయిన యిక్ష్వాకువంశ్యులగు రాజుల
కులమునందుఁబుట్టిన రామలక్ష్మణులకు నీకొమార్తెల నిమ్మని కోరెదను; వీరును
నీకొమార్తెలును రూపసౌందర్యంబుల నీడుగానున్నవారు; వీరికి నీకొమార్తెల
నిచ్చుట యుక్తంబగు అని వసిష్ఠుండు జనకునితోఁ జెప్పెను. ౪౧, ౪౨

ఇది డెబ్బదియవ సర్గము.

ఏ క స ప్త తి త మ స్స ర్గః

ఏవం బ్రువాణం జనకః ప్రత్యువాచ కృతాంజలిః. ౧

శ్రోతుమర్హసి భద్రం తే కులం నః పరికీర్తితమ్. ౧

ప్రదానే హి మునిశ్రేష్ఠ కులం నిరవశేషతః,
వక్తవ్యం కులజాతేన తన్నిబోధ మహామునే. ౨

రాజాఽభూత్త్రిషు లోకేషు విశ్రుతస్స్వేన కర్మణా,
నిమిః పరమధర్మాత్మా సర్వసత్త్వవతాం వరః. ౩
తస్య పుత్రో మిథిర్నామ మిథిలా యేన నిర్మితా,
ప్రథమో జనకో నామ జనకా దప్యుదావసుః. ౪
ఉదావసోస్తు ధర్మాత్మా జాతో వై నందివర్ధనః,
నందివర్ధనపుత్రస్తు సుకేతు ర్నామ నామతః. ౫
సుకేతోరపి ధర్మాత్మా దేవరాతో మహాబలః,
దేవరాతస్య రాజర్షే ర్బృహద్రథ ఇతి స్మృతః. ౬
బృహద్రథస్య శూరోఽభూన్మహావీరః ప్రతాపవాన్,
మహావీరస్య ధృతిమాన్ సుధృతిస్సత్యవిక్రమః. ౭
సుధృతే రపి ధర్మాత్మా దృష్టకేతు స్సుధార్మికః,
దృష్టకేతోస్తు రాజర్షే ర్హర్యశ్వ ఇతి విశ్రుతః. ౮
హర్యశ్వస్య మరుః పుత్రో మరోః పుత్రః ప్రతింధకః,
ప్రతింధకస్య ధర్మాత్మా రాజా కీర్తిరథ స్సుతః. ౯
పుత్రః కీర్తిరథస్యాపి దేవమీఢ ఇతి స్మృతః,
దేవమీఢస్య విబుధో విబుధస్య మహీధ్రకః. ౧౦

డెబ్బదియొకటవ సర్గము

వసిష్ఠుం డట్లు చెప్పఁగానే జనకుండు చేతులు మొగిడ్చి వసిష్ఠునకు బదులుచెప్పెను. ౯

నీకు మంగళమగుఁగాక; పొగడ్తకెక్కిన మావంశము నీవు వినవలయును. ౧

మునిశ్రేష్ఠుండ వగు వసిష్ఠుఁడా! మంచికులంబునందుఁ బుట్టినవాఁడు తాను గన్యాదానంబు సేయునపుడు తనవంశమునంతయు, నిశ్శేషంబుగాఁ జెప్పవలయును; నావంశము చెప్పెద వినుము. ౨

తనకర్మంబులచేత ముల్లోకంబులందును బ్రసిద్ధికెక్కి పరమధార్మికుండై బలవంతుల నెల్లరిలోను శ్రేష్ఠుండై నిమియను నొకరాజుండెను. ౩

ఆనిమికుమారుండు మిథియనువాఁడు; అతనిచేతనే యీమిథిల నిర్మింపఁబడినది. అతండే మొదటి జనకుండు; అతని కుదావసువు కలిగెను. ౪

ఉదావసువునకు ధర్మాత్ముం డగునందివర్ధనుండు పుట్టెను; నందివర్ధనునకు సుకేతువని ప్రసిద్ధుండయిన కొడుకు గల్గెను. ౫

సుకేతువునకు ధర్మాత్ముండును అధికమయిన బలముగలవాఁడునగు దేవరాతుండు జనించెను; రాజర్షి యగుదేవరాతునకు బృహద్రథుం డనువాఁడుకలిగెను.

బృహద్రథునకు శూరుండును బరాక్రమశాలియునగుమహావీరుండుకలిగెను; మహావీరునకుధైర్యశాలియు సత్యపరాక్రముండు నగుసుధృతి జన్మించెను.

సుధృతికి ధర్మంబు బుద్ధిగలిగి ధర్మంబు నాచరించుచుండిన దృష్టకేతువు జన్మించెను; రాజర్షి యగు దృష్టకేతువునకును హర్యశ్వుం డనువాఁడు కల్గెను.

హర్యశ్వునికొడుకు మరువనంబడియె; మరువునకుఁ బ్రతింధకుఁడు, ప్రతింధకునకు ధర్మబుద్ధిగల కీర్తిరథుండను పుత్రుండు గల్గె. ౮

కీర్తిరథునిపుత్రుండు దేవమీఢుం డనంబడెను; దేవమీఢునకు విబుధుండనువాఁడు కల్గెను; విబుధునకు మహీధ్రకుఁడు జన్మించె. ౧౦

మహీంధ్రకసుతో రాజా కీర్తిరాతో మహాబలః,
కీర్తిరాతస్య రాజర్షేర్మహారోమా వ్యజాయత. ౧౧
మహారోమ్ణస్తు ధర్మాత్మా స్వర్ణరోమా వ్యజాయత,
స్వర్ణరోమ్ణస్తు రాజర్షే ర్హ్రస్వరోమా వ్యజాయత. ౧౨
తస్య పుత్రద్వయం జజ్ఞే ధర్మజ్ఞస్య మహాత్మనః,
జ్యేష్ఠోఽహమనుజో భ్రాతా మమ వీరః కుశధ్వజః. ౧౩

మాం తు జ్యేష్ఠం పితా రాజ్యే సోఽభిషిచ్య నరాధిపః,
కుశధ్వజం సమావేశ్య భారం మయి వనం గతః. ౧౪

వృద్ధే పితరి స్వర్యాతే ధర్మేణ ధురమావహమ్,
భ్రాతరం దేవసంకాశం స్నేహాత్పశ్యన్ కుశధ్వజమ్. ౧౫
కస్యచిత్త్వథ కాలస్య సాంకాశ్యాదగమత్పురాత్,
సుధన్వా వీర్యవా న్రాజా మిథిలా మవరోధకః. ౧౬
స చ మే ప్రేషయామాస శైవం ధనురనుత్తమమ్,
సీతా కన్యా చ పద్మాక్షీ మహ్యం వై దీయతామితి. ౧౭
తస్యా ప్రదానాద్బ్రహ్మర్షే యుద్ధమాసీన్మయా సహ. ౧౭½
స హతో ఽభిముఖో రాజా సుధన్వా తు మయా రణే. ౧౮
నిహత్య తం మునిశ్రేష్ఠ సుధన్వానం నరాధిపమ్,
సాంకాశ్యే భ్రాతరం వీరమభ్యషించం కుశధ్వజమ్. ౧౯

కనీయానేష మే భ్రాతా అహం జ్యేష్ఠో మహామునే,
దదామి పరమప్రీతో వధ్వౌ తే మునిపుంగవ. ౨౦

మహీధ్రకునకు మహాబలుఁడగు కీర్తిరాతుఁ డనువాఁడు కల్గెను; రాజర్షి యగుకీర్తిరాతునకు మహారోముండు జన్మించెను. ౧౧

మహారోమునకు ధార్మికుండగు స్వర్ణరోముండు కల్గెను; రాజర్షియగు నాస్వర్ణరోమునకు హ్రస్వరోముండు జన్మించెను. ౧౨

ధర్మముల నెఱింగినవాఁడును మహాత్ముండు నగు నాహ్రస్వరోమునకు మే మిర్వురము కొడుకులము పుట్టితిమి; నేను బెద్దవాఁడను, నాతమ్ముండు పరాక్రమశాలియగు కుశధ్వజుండు. ౧౩

మాతండ్రియగు నాహ్రస్వరోముండు జ్యేష్ఠపుత్రుండ నగు నన్ను రాజ్యాభిషిక్తునింజేసి కుశధ్వజుని రక్షించుభారము నాయందుంచి తపోవనంబునకుం బోయెను. ౧౪

ముదుసలియగు తండ్రి చనిపోవఁగా నే నేను దేవసమానుండు దమ్ముండు నగుకుశధ్వజుని స్నేహంబునంజూచుచు ధర్మంబున రాజ్యభారంబు వహించితిని.

అంతఁగొంతకాలమయినపిమ్మట సాంకాశ్యపురంబునుండి పరాక్రమశాలియగు సుధన్వుం డనెడురాజు ముట్టడివేయుటకై మిథిలకు వచ్చెను. ౧౬

ఆసుధన్వుండును శ్రేష్ఠంబగు శివధనువును దామరపూలవంటి కన్నులు గల సీతను నాకీవలయును అని దూతల నాయొద్దికిఁ బంపెను ౧౭

బ్రహ్మర్షి వగువసిష్ఠుఁడా! నేనాసుధన్వునకు శివధనువు సీతను ఇవ్వకుండుట జేసి నాకును అతనికిని యుద్ధమైనది. ౧౮

ఆసుధన్వుండును యుద్ధమునందునా కెదురునడిచి నా చేఁజంపఁబడెను.

మునిశ్రేష్ఠుఁడ వగు వసిష్ఠుఁడా! మనుష్యులకుఁ బ్రభువయిన యీసుధన్వునిం జంపి సాంకాశ్యపట్టణమునందు పరాక్రమశాలియగు నాతమ్ముఁడయిన కుశధ్వజునిఁ బట్టాభిషిక్తునిఁ గావించితిని. ౧౯

మునిశ్రేష్ఠుండ వగు వసిష్ఠమహామునీ! వీఁడు నాతమ్ముండగు కుశధ్వజుఁడు; నేను జ్యేష్ఠుండను; నీవడిగినట్లు పరమసంతోషంబున నాయిద్దఱిఁ గోమార్తెల నిచ్చెదను. ౨౦

సీతాం రామాయ భద్రంతే ఊర్మిళాం లక్ష్మణాయచ. ౨౦౺
వీర్యశుల్కాం మమ సుతాం సీతాం సురసుతోపమామ్,
ద్వితీయామూర్మిళాం చైవ త్రిర్దదామి న సంశయః. ౨౧౺

దదామి పరమప్రీతో వధ్వౌ తే రఘునందన. ౨౨
రామలక్ష్మణయో రాజన్ గోదానం కారయస్వహ,
పితృకార్యం చ భద్రంతే తతో వైవాహికం కురు. ౨౩
మఘాహ్యద్య మహాబాహో తృతీయే దివసే ప్రభో,
ఫల్గున్యాముత్తరే రాజం స్తస్మిన్ వైవాహికం కురు. ౨౪

రామలక్ష్మణయో రాజన్ దానం కార్యం సుఖోదయమ్. ౨౪౺

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ఏకసప్తతితమస్సర్గః.

ద్విసప్తతితమస్సర్గః

తముక్తవంతం వైదేహం విశ్వామిత్రో మహామునిః,
ఉవాచ వచనం వీరం వసిష్ఠసహితో నృపమ్. ౧
అచింత్యాన్యప్రమేయాని కులాని నరపుంగవ,
ఇక్ష్వాకూణాం విదేహానాం నైషాం తుల్యోఽస్తి కశ్చన. ౨

సదృశో ధర్మసంబంధస్సదృశో రూపసంపదా,
రామలక్ష్మణయో రాజన్ సీతా చోర్మిళయా సహ. 3

నీకు మంగళమగుఁగాక; రామునకుసీతను లక్ష్మణున కూర్మిళను ఇచ్చెదను.

పరాక్రమంబు గలవానికె యిచ్చునట్లు నిశ్చయింపఁబడినదియు దేవపుత్రివంటిదియు నగు నాకూఁతురయిన సీతను రెండవకూఁతురయిన యూర్మిళను మనోవాక్కాయంబులచేతను ఇచ్చెదను; సందియంబులేదని వసిష్ఠునితోఁ జెప్పెను. ౨౧౪

దశరథుఁడా! నేను బరమసంతోషంబున సీతను ఊర్మిళను ఇచ్చెదను.

దశరథుఁడా! రామలక్ష్మణులకు సమావర్తనము చేయించుము! నీకు మంగళమగుఁగాక; ఆటుపిమ్మట నాందిశ్రాద్ధమును జేయించుము. ౨౩

మహాబాహుండవగు దశరథమహారాజా! ఈదినమునందు మఘానక్షత్రముగదా! ఇంక నేటికి మూఁడవదినమునందు శుభప్రదంబగు నుత్తరఫల్గునీనక్షత్రమునందు వివాహకార్యమును జేయించుము. ౨౪

దశరథమహారాజా! సుఖముగలిగించునట్టి గోదానాది దానంబులను రామలక్ష్మణులచేఁ జేయింపవలయును అని జనకుండు దశరథునితోఁ జెప్పెను.

ఇది డెబ్బదియొకటవ సర్గము.

డెబ్బదిరెండవ సర్గము

విశ్వామిత్రమహాముని వసిష్ఠునింగూడి ఇట్లుచెప్పి యూరకున్న పరాక్రమశాలియగు జనకమహారాజుం జూచి యిట్లని చెప్పెను. ౧

పురుషశ్రేష్ఠుండవగు జనకుఁడా! ఇక్ష్వాకువంశపురాజుల వంశమును విదేహదేశపురాజుల వంశమును తలంపను గొలతపెట్టనుం గూడనట్టిమహిమగలవి; వీరలకు సరి యెవ్వఁడును లేఁడు. ౨

ఈవివాహసంబంధము సమానంబులగుకులంబులకుఁ గల్గుటం జేసి తగియున్నది. వధూవరులకుంగల సౌందర్యముచేతను జాలనొప్పియున్నది. సీతయును ఊర్మిళయును రామలక్ష్మణులకుఁ దగియున్నవారు. రామలక్ష్మణులును సీతకును ఊర్మిళకును దగియున్నవారు. ౩

వక్తవ్యంచ నరశ్రేష్ఠ శ్రూయతాం వచనం మమ. ౩౫

భ్రాతా యవీయాన్ ధర్మజ్ఞ ఏషరాజా కుశధ్వజః. ౪

అస్య ధర్మాత్మనో రాజన్ రూపేణాప్రతిమం భువి,
సుతాద్వయం నరశ్రేష్ఠ పత్న్యర్థం వరయామహే. ౫

భరతస్య కుమారస్య శత్రుఘ్నస్య చ ధీమతః,
వరయామస్సుతే రాజన్ తయోరర్థే మహాత్మనోః. ౬

పుత్రా దశరథస్యేమే రూపయౌవనశాలినః,
లోకపాలోపమాస్సర్వే దేవతుల్యపరాక్రమాః. ౭

ఉభయోరపి రాజేంద్ర సంబంధేనానుబధ్యతామ్,
ఇక్ష్వాకోః కుల మవ్యగ్రం భవతః పుణ్యకర్మణః. ౮

విశ్వామిత్రవచశ్శ్రుత్వా వసిష్ఠస్య మతే తదా,
జనకః ప్రాంజలిర్వాక్యమువాచ మునిపుంగవౌ. ౯

కులం ధన్యమిదం మన్యే యేషాం నో మునిపుంగవౌ,
సదృశం కులసంబంధం యదాజ్ఞాపయథస్స్వయమ్. ౧౦

ఏవం భవతు భద్రం వః కుశధ్వజసుతే ఇమే,
పత్న్యౌ భజేతాం సహితౌ శత్రుఘ్నభరతావుభౌ. ౧౧

ఏకాహ్నా రాజపుత్రీణాం చతసౄణాం మహామునే,
పాణీన్ గృహ్ణంతు చత్వారో రాజపుత్రా మహాబలాః. ౧౨

పురుషశ్రేష్ఠుఁడవగు జనకుఁడా! ఇంకం జెప్పవలసినది కొంచెమున్నది. నాచెప్పునది వినుము. ౩ ౪

ఈకుశధ్వజమహారాజు నీకుందమ్ముండుచాలధర్మంబుల నెఱింగినవాఁడు.

పురుషశ్రేష్ఠుండవగు జనకుఁడా! ధర్మాత్ముండగు నీకుశధ్వజుని కూఁతుల నిద్దఱను రూపంబున భూమియం దెచ్చటను సరిలేనివారలను భార్యార్థముగా వరించెదము. ౫

జనకమహారాజా! భరతునికొఱకును ధీమంతుండగు శత్రుఘ్నునికొఱకును మహాపరాక్రమశాలురగు నీయిద్దఱికొఱకు కుశధ్వజుకూఁతుల నిద్దఱను వరించుచున్నాము. ౬

ఈదశరథుని కొడుకులందఱును సౌందర్యమునను యౌవనంబునను ఒప్పుచున్నవారు! దిక్పాలురతో సాటిసేయఁ దగుదురు; దేవతలకుంబోలెఁ బరాక్రమంబు గలవారలు. ౭

జనకుఁడా! నిర్దోషంబగు నిక్ష్వాకువంశమును బుణ్యకర్ముండవగు నీవంశమును ఈరెండును వియ్యముచేసి, చుట్టఱికముగలవగుఁగాక. అని విశ్వామిత్రుఁడు జనకునితోఁ జెప్పెను. ౮

అప్పుడు జనకమహారాజు విశ్వామిత్రుఁడు చెప్పినమాట విని వసిష్ఠుని యనుజ్ఞనొంది చేతులుమొగిడ్చికొని యావిశ్వామిత్ర వసిష్ఠులంజూచి యిట్లని చెప్పెను. ౯

మునిశ్రేష్ఠులరగు విశ్వామిత్ర వసిష్ఠులారా! మీరు మాకు సరియయిన వంశముతో వియ్యముచేయుమని మీరలయ్యే యాజ్ఞాపించుచున్నారు. కావున మావంశము ధన్యంబని తలంచుచున్నాను. ౧౦

మీరు చెప్పినట్లగుఁగాక; మీకు మంగళమగుఁగాక! శత్రుఘ్నుండును భరతుండును వీరిద్దఱునుంగూడి యీకుశధ్వజునికూఁతుల నిద్దఱును బెండ్లాడుదురు గాక. ౧౧

విశ్వామిత్రమహామునీ! మహాబలులగు రాజపుత్రులు నల్వురును ఒక్కపగటనే నల్వురరాజపుత్రులను బెండ్లాడుదురుగాక. ౧౨

ఉత్తరే దివసే బ్రహ్మన్ ఫల్గునీభ్యాం మనీషిణః,
వైవాహికం ప్రశంసంతి భగో యత్ర ప్రజాపతిః. ౧౩

ఏవముక్త్వా వచస్సౌమ్యం ప్రత్యుత్థాయ కృతాంజలిః,
ఉభౌ మునివరౌ రాజా జనకో వాక్య మబ్రవీత్. ౧౪
పరో ధర్మః కృతో మహ్యం శిష్యోఽస్మి భవతో స్సదా. ౧౪౺

ఇమాన్యాసనముఖ్యాని ఆసాతాం మునిపుంగవౌ. ౧౫

యథా దశరథస్యేయం తథాఽయోధ్యాపురీ మమ,
ప్రభుత్వే నాస్తి సందేహో యథార్హం కర్తు మర్హథ. ౧౬

తథా బ్రువతి వైదేహే జనకే రఘునందనః,
రాజా దశరథో హృష్టః ప్రత్యువాచ మహీపతిమ్. ౧౭
యువా మసంఖ్యేయగుణౌ భ్రాతరౌ మిథిలేశ్వరౌ,
ఋషయో రాజసంఘాశ్చ భవద్భ్యామభిపూజితాః. ౧౮
స్వస్తి ప్రాప్నుహి భద్రం తే గమిష్యామి స్వమాలయమ్,
శ్రాద్ధకర్మాణి సర్వాణి విధాస్యామీతి చాబ్రవీత్. ౧౯

తమాపృష్ట్వా నరపతిం రాజా దశరథ స్తథా,
మునీంద్రౌ తౌ పురస్కృత్య జగామాశు మహాయశాః. ౨౦

స గత్వా నిలయం రాజా శ్రాద్ధం కృత్వా విధానతః,
ప్రభాతే కాల్యముత్థాయ చక్రే గోదానముత్తమమ్. ౨౧

విశ్వామిత్రుఁడా! ప్రజాపతియగు భగుండు దేవతగాఁగల యుత్తర ఫల్గునీనక్షత్రమందుఁ బగలు వివాహము సేయుట ప్రశస్తమని పండితులు చెప్పుచున్నారని జనకుఁడు చెప్పెను. ౧౩

జనకమహారా జిట్లు తిన్నదనముగాఁ జెప్పి చేతులుమొగిడ్చి మునిశ్రేష్ఠులగు విశ్వామిత్రవసిష్ఠుల నెదుర్కొని యిట్లని చెప్పెను. ౧౪

మీరలు నాకుఁ గన్యాదానఫలం బొనగూర్చి చాలధర్మంబు గలుగఁ జేసినారలు; మీకు నే నెల్లప్పుడును శిష్యుఁడ నైతి. ౧౫

మునిశ్రేష్ఠుల రగు మీరలు ఈమూఁడుసింహాసనములనెక్కి నారాజ్యమును గుశధ్వజునిరాజ్యమును దశరథుని రాజ్యమునుం బాలింపుఁడు. ౧౬

ఈమిథిల యెట్లు దశరథునకు సొంతమో అట్లు అయోధ్యయును నాకు సొంతము. కావున నేను దశరథరాజ్యంబును మీకీవచ్చును. కాఁబట్టి మీకు మూఁడురాజ్యంబులందును ప్రభుత్వంబుగల్గుటయందు సందియంబు లేదు. యథాయోగ్యముగాఁ జేయుఁడు అని జనకుండు విశ్వామిత్రవసిష్ఠులతోఁ జెప్పెను.

విదేహాధిపుఁడగు జనకుఁ డట్లుచెప్పఁగా రఘువంశంబునంబుట్టిన దశరథమహారాజు సంతోషించి జనకమహారాజుం జూచి యిట్లని చెప్పెను. ౧౭

మిథిలకు నాథులరు సహోదరులరు నగు మీగుణంబుల లెక్కింప నలవిగాదు, మీరు ఋషులను దేవేంద్ర రాజులనుం జక్కఁగఁ బూజించితిరి. ౧౮

నీవు మంగళమును బొందుదువుగాక! నీకు మంగళమగుఁగాక! నా యింటికిం బోయెదను, నాందీశ్రాద్ధము మొదలగు కర్మంబులనన్నింటిని నెఱవేర్చెదను అని దశరథుఁడు జనకునితోఁ జెప్పెను. ౧౯

అప్పుడు మహాయశుండగు నాదశరథమహారాజు జనకమహారాజును వీడుకొని మునిశ్రేష్ఠులగు వసిష్ఠవిశ్వామిత్రుల మున్నిడికొని శీఘ్రంబుగాఁ బోయెను. ౨౦

ఆదశరథుండు తనవిడిదికింబోయి యథావిధిగా నాందీశ్రాద్ధము చేయించి ప్రాతఃకాలమునందు లేచి యప్పుడు చేయవలసిన యుత్తమంబగు సమావర్తనంబు చేయించెను. ౨౧

గవాం శతసహస్రాణి బ్రాహ్మణేభ్యో నరాధిపః,
ఏకైకశో దదౌ రాజా పుత్రానుద్దిశ్యధర్మతః. ౨౨
సువర్ణశృంగాస్సంపన్నాస్సవత్సాః కాంస్యదోహనాః,
గవాం శతసహస్రాణి చత్వారి పురుషర్షభః. ౨౩
విత్తమన్యచ్చ సుబహు ద్విజేభ్యో రఘునందనః,
దదౌ గోదానముద్దిశ్య పుత్రాణాం పుత్రవత్సలః. ౨౪

ససుతైః కృతగోదానై ర్వృతస్తు నృపతిస్తదా,
లోకపాలైరివాభాతి వృతస్సౌమ్యః ప్రజాపతిః. ౨౫

ఇతి శ్రీమద్బాలకాణ్డే, ద్విసప్తతితమస్సర్గః.

త్రిసప్తతితమస్సర్గః

యస్మింస్తు దివసే రాజా చక్రే గోదానముత్తమమ్,
తస్మింస్తు దివసే శూరో యుధాజిత్సముపేయివాన్. ౧
పుత్రః కేకయరాజస్య సాక్షాద్భరతమాతులః,
దృష్ట్వా పృష్ట్వా చ కుశలం రాజానమిదమబ్రవీత్. ౨
కేకయాధిపతీ రాజా స్నేహాత్కుశలమబ్రవీత్,
యేషాం కుశలకామోఽసి తేషాం సంప్రత్యనామయమ్. ౩
స్వస్రీయం మమ రాజేంద్ర ద్రష్టుకామో మహీపతిః,
తదర్థముపయాతోఽహ మయోధ్యాం రఘునందన. ౪

శ్రుత్వాత్వహమయోధ్యాయాం వివాహార్థం తవాత్మజాన్,
మిథిలా ముపయాతాంస్తు త్వయా సహ మహీపతే. ౫
త్వరయాభ్యుపయాతోఽహం ద్రష్టుకామస్స్వసుస్సుతమ్. ౫½

మనుష్యుల కధిపుఁడగు నాదశరథమహారాజు కొడుకుల కొక్కొక్కనికిఁ గాను లక్షగోవులచొప్పున బ్రాహ్మణుల కొసంగెను. ౨౨

పురుషశ్రేష్ఠుండగు నాదశరథమహారాజు పుత్త్రులయందు వాత్సల్యము గలవాఁడు కావున కొడుకులసమావర్తనోత్సవము నుద్దేశించి నాలుగులక్షల గోవులను బంగారుకొమ్ములును క్షీరసమృద్ధియును లేదూడలును గంచుతోఁ జేసిన దోహనపాత్త్రంబులును గల్గినవానిని మఱియు నధికముగా నితరమయిన ధనమును బ్రాహ్మణుల కొసంగెను. ౨౩, ౨౪

అప్పు డాదశరథమహారాజు సమావర్తనము చేసికొనిన కొడుకులచేఁ బరివేష్టింపఁబడి దిక్పాలురచేఁ బరివేష్టింపఁబడి ప్రసన్నుండై యుండు బ్రహ్మదేవుండుబోలెఁ బ్రకాశించెను. ౨౫

ఇది డెబ్బదిరెండవ సర్గము.

డెబ్బదిమూఁడవ సర్గము

ఏదినమునందు దశరథమహారాజు కొడుకుల కుత్తమంబగు సమావర్తనంబు చేసెనో ఆదినమునందే శూరుండగు యుధాజిత్తు దశరథునికడకు వచ్చెను.

భరతునకు తల్లితోడఁబుట్టిన మేనమామయును కేకయరాజునకుఁ గుమారుండు నగు యుధాజిత్తు దశరథుంజూచి కుశలంబడిగి యిట్లని చెప్పెను.

కేకయరాజు స్నేహంబున నీకుశలం బడుగుమనెను; నీవెవ్వరి క్షేమంబుకోరుదువో అట్టి మేమందఱము క్షేమంబుగనున్నవారము. 3

రాజశ్రేష్ఠుఁడవగు దశరథుఁడా! నాతండ్రియయిన కేకయరాజు నామేనల్లుండగు భరతుం జూడఁగోరుచున్నాఁడు; నేను అందునిమిత్తము భరతుం గొనిపోవుటకై యయోధ్యకుం బోతిని. ౪

దశరథమహారాజా! నే నయోధ్యాపట్టణమునందు "నీవును నీకొడుకులును వివాహార్థము మిథిలకు వచ్చియుండుటను విని నామేనల్లునిఁ జూడంగోరి శీఘ్రముగా వచ్చినాఁడ"నని యుధాజిత్తు దశరథునితోఁ జెప్పెను. ౫, ౬

అథ రాజా దశరథః ప్రియాతిథి ముపస్థితమ్,
దృష్ట్వా పరమసత్కారైః పూజార్హం సమపూజయత్. ౬½
తత స్తా ముషితో రాత్రిం సహపుత్రై ర్మహాత్మభిః. ౭

ప్రభాతే పున రుత్థాయ కృత్వా కర్మాణి కర్మవిత్,
ఋషీం స్తదా పురస్కృత్య యజ్ఞవాటముపాగమత్. ౮

యుక్తే ముహూర్తే విజయే సర్వాభరణభూషితైః,
భ్రాతృభిస్సహితో రామః కృతకౌతుకమంగళః. ౯
వసిష్ఠం పురతః కృత్వా మహర్షీనపరానపి. ౯½

పితుస్సమీపమాశ్రిత్య తస్థౌ భ్రాతృభిరావృతః. ౧౦
వసిష్ఠో భగవానేత్య వైదేహ మిద మబ్రవీత్. ౧౦½

రాజా దశరథో రాజన్ కృతకౌతుకమంగళైః,
పుత్రై ర్నరవరశ్రేష్ఠ దాతార మభికాంక్షతే. ౧౧
దాతృప్రతిగ్రహీతృభ్యాం సర్వార్థాః ప్రభవంతి హి,
స్వధర్మం ప్రతిపద్యస్వ కృత్వా వైవాహ్యముత్తమమ్. ౧౨

ఇత్యుక్తః పరమోదారో వసిష్ఠేన మహాత్మనా,
ప్రత్యువాచ మహాతేజా వాక్యం పరమధర్మవిత్. ౧౩

కస్థితః ప్రతిహారో మే కస్యాజ్ఞా సంప్రతీక్ష్యతే,
స్వగృహే కో విచారోఽస్తి యథా రాజ్యమిదం తవ. ౧౪

అంత దశరథమహారాజు ప్రియాతిథియయిన యుధాజిత్తు వచ్చుటం జూచి పూజార్హుండగు నతనిని మిక్కిలియుం బూజించెను. ౬½

అంత నాదశరథుండు మహాపరాక్రమశాలులగు పుత్రులంగూడి యారాత్రి యంతయుం గడపెను. ౭

ఏకాలమునం దేకర్మము చేయవలయునో వానినన్నింటి నెఱింగిన దశరథుండు ప్రాతఃకాలమునందు మేల్కని యప్పటికర్మంబులం దీర్చి యంత ఋషులం బురస్కరించికొని యాగశాలకుం బోయెను. ౮

రాముఁడు సమస్తభూషణంబులచేతను అలంకరింపఁబడియున్న తమ్ములం గూడి తోరముగట్టుకొని వివాహంబునకుం దగినవిజయం బనెడు ముహూర్తంబునందు వసిష్ఠుని మఱియుం బెక్కండ్రమహర్షులను మున్నిడికొని తండ్రి వెంటం బోయెను. ౯, ౯½

ఇట్లు రాముఁడు తమ్ములంగూడి తండ్రిసమీపంబునం దుండెను. ౧౦

భగవంతుండగు వసిష్ఠుండు ముందుగా జనకునికడకుంబోయి యిట్లని చెప్పెను. ౧౦½

రాజశ్రేష్ఠుండవగు జనకమహారాజా! దశరథమహారాజు తోరముగట్టుకొనియున్న కొడుకులతోఁగూడ దాతవగు నిన్నెదురుచూచుచున్నాఁడు. ౧౧

దాతకును బ్రతిగృహీతకును వీరలకిద్దఱకును సమస్తపురుషార్థములును సమకూరును. కావున నీవు కన్యాదానము చేసి నీ ప్రతిజ్ఞను దీర్చికొనుమని వసిష్ఠుఁడు జనకునితోఁ జెప్పెను. ౧౨

పరమోదారుండును సమస్తధర్మంబుల నెఱింగినవాఁడును మహాపరాక్రమశాలియు నగు జనకుండు మహాబుద్ధిశాలియగు వసిష్ఠునిమాటను విని యిట్లని బదులుచెప్పెను. ౧౩

నాద్వారపాలకుం డెవ్వఁడు కావలియున్నాఁడు! ఏల లోపలికి రాఁగూడదు? ఎవరియాజ్ఞకుం గనిపెట్టియున్నావు? స్వగృహమునం దేమి విచారమున్నది? నీరాజ్యము నీకెట్లో నాయీరాజ్యమును నీకట్లేసొంతము. ౧౪

NARLA LIBRARY Acc. No.

కృతకౌతుకసర్వస్వా వేదిమూలముపాగతాః,
మమ కన్యా మునిశ్రేష్ఠ దీప్తా వహ్నేరివార్చిషః. ౧౪

సజ్జోఽహం త్వత్ప్రతీక్షోఽస్మి వేద్యామస్యాం ప్రతిష్ఠితః,
అవిఘ్నం కురుతాం రాజా కిమర్థ మవలంబతే. ౧౫

తద్వాక్యం జనకేనోక్తం శ్రుత్వా దశరథ స్తదా,
ప్రవేశయామాస సుతా౯ సర్వానృషిగణానపి. ౧౬
తతో రాజా విదేహానాం వసిష్ఠ మిద మబ్రవీత్. ౧౬౺

కారయస్వ ఋషే సర్వ మృషిభి స్సహధార్మిక,
రామస్య లోకరామస్య క్రియాం వైవాహికీం విభో. ౧౭౺

తథేత్యుక్త్వా తు జనకం వసిష్ఠో భగవానృషిః. ౧౯
విశ్వామిత్రం పురస్కృత్య శతానందం చ ధార్మికమ్,
ప్రపామధ్యేతు విధివద్వేదిం కృత్వా మహాతపాః. ౨౦
అలంచకార తాం వేదిం గంధపుష్పై స్సమంతతః,
సువర్ణపాలికాభిశ్చ ఛిద్రకుంభైశ్చ సాంకురైః. ౨౧
అంకురాఢ్యైశ్శరావైశ్చ ధూపపాత్రై స్సధూపకైః,
శంఖపాత్రై స్స్రువై స్స్రుగ్భిః పాత్రై రర్ఘ్యాభిపూరితైః. ౨౨
లాజపూర్ణైశ్చ పాత్రీభి రక్షతై రభిసంస్కృతైః. ౨౨౺

దర్భై స్సమై స్సమాస్తీర్య విధివన్మంత్రపూర్వకమ్. ౨౩
అగ్నిమాదాయ వేద్యాం తు విధిమంత్రపురస్కృతమ్,
జుహావాగ్నౌ మహాతేజా వసిష్ఠో భగవానృషిః. ౨౪

మునిశ్రేష్ఠుండవగు వసిష్ఠుఁడా! నాకొమార్తెలు వివాహమునకుఁ గావల
సిన మంగళములనన్నింటిని చేసికొని వేదిమూలమునందు నుండుచున్న యగ్ని
జ్వాలలుఁబోలె వెలుంగుచున్నవారు. ౧౫

నేను సిద్ధుండనై యీవేదియందుండి మిమ్ముల నెదురుచూచుచున్నాఁ
డను; దశరథుండు నిర్విఘ్నంబుగఁ జేయుఁగాక; జాగు సేయనేల? అని జన
కుండు వసిష్ఠునితోఁ జెప్పెను. ౧౬

జనకుండుచెప్పిన యామాటను విని దశరథుఁడు తనకొడుకులను
ఋషులనందఱనుగూడఁ దీసికొని యాగశాలఁ బ్రవేశించెను. ౧౭

అంత విదేహదేశంబునకు రాజయిన జనకుండు వసిష్ఠుంజూచి యిట్లని
చెప్పెను. ౧౭½

వసిష్ఠమహర్షీ! నీవు ధార్మికుఁడవు; నీవ మాకుఁ బ్రభుఁడవు; లోకుల
నందఱను రమియింపఁ జేయఁగల రామునకు వివాహకర్మంబునంతయు నీవు
ఋషులంగూడి చేయింపుము. ౧౮½

అధికంబగు తపస్సుగలవాఁడును భగవంతుండు నగు వసిష్ఠమహర్షి జన
కునకు "అలాగే" యని చెప్పి విశ్వామిత్రుని ధార్మికుండగు శతానందునిం
బురస్కరించికొని పెండ్లిపందిలినడుమను వేదిని గల్పించి యావేదికిం జుట్టును
గంధపుష్పంబులును జాజాలతో నిండియుండు బంగారుపాలికలును జాజా
లతోఁగూడిన అడుగులేని పాత్రలును మూఁకుళ్లును ధూపముతోఁగూడిన ధూప
పాత్రలును శంఖమువంటి పాత్రంబులును స్రుక్స్రువంబులును అర్ఘ్యపాత్రం
బులును బేలాలతోనిండిన పాత్రంబులును ఉంచి యలంకరించెను. ౧౯-౨౨½

మహాతేజుండును భగవంతుండు నగు వసిష్ఠమహర్షి వేదియాం దగ్నిం
బ్రతిష్ఠించి శాస్త్రపద్ధతిని సమంత్రకముగా నొకదాని కొకటి యెచ్చుతక్కు
వలులేని దర్భలంబఱిచి వైదికమంత్రంబులచే వధూవరుల కభ్యుదయార్థంబు
హోమముచేసెను. ౨౩, ౨౪

తతస్సీతాం సమానీయ సర్వాభరణభూషితామ్,
సమక్షమగ్నేః సంస్థాప్య రాఘవాభిముఖే తదా. ౨౫
అబ్రవీ జ్జనకో రాజా కౌసల్యానన్దవర్ధనమ్. ౨౫½
ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ,
ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా. ౨౬½

పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా. ౨౭

ఇత్యుక్త్వా ప్రాక్షిపద్రాజా మంత్రపూతం జలం తదా. ౨౭½

సాధు సాధ్వితి దేవానా మృషీణాం వదతాం తదా,
దేవదుందుభినిర్ఘోషః పుష్పవర్షో మహానభూత్. ౨౮½
ఏవం దత్వా తదా సీతాం మంత్రోదకపురస్కృతామ్,
అబ్రవీజ్జనకో రాజా హర్షేణాభిపరిప్లుతః. ౨౯½
లక్ష్మణాగచ్ఛ భద్రం తే ఊర్మిళాముద్యతాం మయా,
ప్రతీచ్ఛ పాణిం గృహ్ణీష్వ మాభూత్కాలస్య పర్యయః. ౩౦½
తమేవ ముక్త్వా జనకో భరతం చాభ్యభాషత. ౩౧
గృహాణ పాణిం మాండవ్యాః పాణినా రఘునందన. ౩౧½

శత్రుఘ్నం చాపి ధర్మాత్మా అబ్రవీజ్జనకేశ్వరః. ౩౨
శ్రుతకీర్త్యా మహాబాహో పాణిం గృహ్ణీష్వ పాణినా. ౩౨½

సర్వే భవంతస్సౌమ్యాశ్చ సర్వే సుచరితవ్రతాః,

అంత నప్పుడు జనకమహారాజు సొమ్ములన్నియుఁ బెట్టి యలంకరింపఁ బడియున్న సీతం దోడ్కొనివచ్చి యగ్నికిని రామునకును ఎదుటను నిల్పి కౌసల్యకు సంతోషవృద్ధిచేయురామునిం జూచి యిట్లని చెప్పెను. ౨౫, ౨౫½

నాకొమార్తె సీత యిదిగో ! ఈబిడ నీకు ధర్మపత్ని కాఁగలదు; ఈబిడను బ్రతిగ్రహింపుము; నీకు మంగళమగుఁగాక; నీహస్తమున నీబిడ హస్తము గ్రహింపుము. ౨౬½

ఈసీత పతివ్రతయయి మహాభాగ్యంబునొంది నిన్ను నీడవలె ననుసరింపుచుండం గలదని జనకుండు రామునితోఁ జెప్పెను. ౨౭

అప్పుడు జనకమహారా జిట్లుచెప్పి రామునిహస్తంబున సమంత్రకంబుగా నీళ్లు విడిచెను. ౨౭½

అప్పుడు దేవతలును ఋషులును "బలే! బలే!" అని చెప్పిరి; దేవతలు భేరులు వాయించిరి. పూలవానఁ గురిపించిరి. ౨౮½

అప్పుడు జనకమహారాజు ఇట్లు మంత్రజలంబులతోఁగూడ సీతను రామున కొసంగి సంతోషంబునం దడిసి నిట్లని చెప్పెను. ౨౯½

లక్ష్మణుఁడా; రమ్ము. నీకు మంగళమగుఁగాక; నేను నీ కూర్మిళ నిచ్చెద నంగీకరింపుము; పాణిగ్రహణముం జేయుము; జాగు సేయకు మని జనకుండు లక్ష్మణునితోఁ చెప్పెను. ౩౦½

జనకుండు ఇట్లు లక్ష్మణునితోఁ జెప్పి భరతునితోను ఇట్లని చెప్పెను.

భరతుఁడా! మాండవిహస్తమును హస్తంబునం బట్టుకొనుమని జనకుండు భరతునితోఁ జెప్పెను. ౩౧½

ధర్మాత్ముండగు జనకమహారాజు శత్రుఘ్నుంజూచి యిట్లని చెప్పెను.

మహాబాహుండ వగు శత్రుఘ్నుఁడా! శ్రుతకీర్తిహస్తంబును నీ హస్తంబునం బట్టుకొనుమని జనకుండు శత్రుఘ్నునితోఁ జెప్పెను. ౩౨½

రామలక్ష్మణభరతశత్రుఘ్నులారా; మీరందఱును సౌమ్యులరు; మీరందఱును చక్కఁగా వ్రతంబుల నాచరించినవారలు; భార్యలం బొందుఁడు

పత్నీభిస్సన్తు కాకుత్స్థా మాభూత్కాలస్య పర్యయః. ౩౩½
జనకస్య వచశ్శ్రుత్వా పాణీన్ పాణిభిరస్పృశన్,
చత్వారస్తే చతసృణాం వసిష్ఠస్య మతే స్థితాః. ౩౪½

అగ్నిం ప్రదక్షిణీకృత్య వేదిం రాజాన మేవచ. ౩౫
ఋషీంశ్చైవ మహాత్మానస్సభార్యా రఘుసత్తమాః,
యథోక్తేన తదా చక్రుర్వివాహం విధిపూర్వకమ్. ౩౬

కాకుత్స్థైశ్చ గృహీతేషు లలితేషు చ పాణిషు,
పుష్పవృష్టిర్మహత్యాసీదంతరిక్షాత్సుభాస్వరా. ౩౬½
దివ్యదుందుభినిర్ఘోషైర్గీతవాదిత్రనిస్వనైః,
ననృతుశ్చాప్సరస్సంఘా గంధర్వాశ్చ జగుః కళమ్. ౩౭½
వివాహే రఘుముఖ్యానాం తదద్భుత మదృశ్యత. ౩౮

ఈదృశే వర్తమానే తు తూర్యోద్ఘుష్టనినాదితే,
త్రిరగ్నిం తే పరిక్రమ్య ఊహుర్భార్యాం మహౌజసః. ౩౯

అథోపకార్యాం జగ్ముస్తే సభార్యా రఘునందనాః,
రాజాప్యనుయయౌ పశ్యంత్సర్షిసంఘస్సబాంధవః. ౪౦

ఇతి శ్రీమద్బాలకాణ్డే, త్రిసప్తతితమస్సర్గః.

జాగు సేయవలదని యందఱితోను జనకుండు చెప్పెను. ౩౩

ఆరామలక్ష్మణభరతశత్రుఘ్నులు నల్వురును జనకునిమాటను విని వసిష్ఠు నను జ్ఞ నొంది రాజపుత్రికల నల్వురిహస్తంబులను దమహస్తంబులచేఁ దాఁకిరి. ౩౪

అప్పుడు మహాత్ములగు రామలక్ష్మణభరతశత్రుఘ్నులు తమతమభార్యలం గూడి అగ్నిహోత్రమునకును వేదికిని జనకమహారాజునకును ఋషులకును బ్రదక్షిణంబుచేసి శాస్త్రపద్ధతిని గల్పసూత్రంబుప్రకారము వివాహంబు చేసికొనిరి. ౩౫, ౩౬

రామలక్ష్మణభరతశత్రుఘ్నులు సుందరం బగు తమభార్యలహస్తంబులఁ బట్టుకొనఁగానే ఆకాశమునుండి పరమభాస్వరంబగు గొప్పపూలవాన కలిగినది.

స్వర్గంబున భేరులు మ్రోగినవి; పాటలు వాద్యములు మించినవి; అప్సరస లాడిరి; గంధర్వులు మధురంబుగాఁ బాడిరి. ౩౭

రామలక్ష్మణభరతశత్రుఘ్నుల వివాహమునందు పుష్పవృష్టి గురియుట యప్సరసలాడుట. గంధర్వులు పాడుట మొదలగు నాశ్చర్యములు చూడఁబడినవి. ౩౮

ఇట్లు నృత్తగీతవాద్యములచేఁ బ్రపంచంబంతయుఁ బ్రతిధ్వనిగల్గి శబ్దాయమానంబగుచుండఁగానే మిక్కిలియును గాంతిగల ఆ రామలక్ష్మణభరత శత్రుఘ్నులు మూఁడుమాఱు లగ్నికిఁ బ్రదక్షిణంబు చేసి భార్యలం బెండ్లాడిరి.

అంత నారామలక్ష్మణభరతశత్రుఘ్నులు విడిదికిఁ బోయిరి; దశరథమహారాజును ఋషులును బంధువులనుంగూడి భార్యలతోఁగూడిన కొడుకులం జూచుచు వెంబడించి వెళ్లెను. ౪౦

ఇది డెబ్బదిమూఁడవ సర్గము.

చతుస్సప్తతితమస్సర్గః

అథ రాత్ర్యాం వ్యతీతాయాం విశ్వామిత్రో మహామునిః,
ఆపృష్ట్వా తౌ చ రాజానౌ జగామోత్తరపర్వతమ్. ౧
ఆశీర్భిః పూరయిత్వా చ కుమారాంశ్చ సరాఘవాన్,
విశ్వామిత్రే గతే రాజా వైదేహం మిథిలాధిపమ్,
ఆపృష్ట్వాఽథ జగామాశు రాజా దశరథః పురీమ్. ౨

గచ్ఛంతం తం తు రాజానమన్వగచ్ఛన్నరాధిపః. ౨½

అథరాజా విదేహానాం దదౌ కన్యాధనం బహు. 3
గవాం శతసహస్రాణి బహూని మిథిలేశ్వరః,
కంబళానాం చ ముఖ్యానాం క్షౌమకోట్యంబరాణిచ. ౪
హస్త్యశ్వరథపాదాతం దివ్యరూపం స్వలంకృతమ్,
దదౌ కన్యాపితా తాసాం దాసీదాస మనుత్తమమ్. ౫
హిరణ్యస్య సువర్ణస్య ముక్తానాం విద్రుమస్యచ,
దదౌ పరమసంహృష్టః కన్యాధన మనుత్తమమ్. ౬

దత్త్వా బహుధనం రాజా సమనుజ్ఞాప్య పార్థివమ్,
ప్రవివేశ స్వనిలయం మిథిలాం మిథిలేశ్వరః. ౭
రాజాప్యయోధ్యాధిపతిస్సహపుత్రైర్మహాత్మభిః,
ఋషీన్ సర్వాన్ పురస్కృత్య జగామ సబలానుగః. ౮

గచ్ఛంతం తం నరవ్యాఘ్రం సర్షిసంఘం సరాఘవమ్,
ఘోరాస్స్మ పక్షిణో వాచో వ్యాహరంతి తతస్తతః. ౯

డెబ్బదినాల్గవ సర్గము

అంత నారాత్రి కడవఁగానే విశ్వామిత్రమహాముని జనకమహారాజును దశరథమహారాజును వీడ్కొని రామలక్ష్మణభరతశత్రుఘ్నులను సీతోర్మిళామాండవీశ్రుతకీర్తులను ఆశీర్వదించి హిమవత్పర్వతంబునకుఁ బోయెను. ౧

విశ్వామిత్రుండు పోయినపిమ్మట దశరథమహారాజు మిథిలకుఁ బ్రభువయిన జనకమహారాజును వీడ్కొని శీఘ్రముగాఁ దనపట్టణమయిన యయోధ్యకుఁ బోయెను. ౨

దశరథుండు పోవుచుండఁగా జనకమహారాజు కొంతదూరము దారి విడుచుటకై వెంబడించెను. ౩

అంత విదేహదేశప్రభుండగు జనకుం డధికముగా నరణం బొసంగెను.

మిథిలకుఁ బ్రభువయిన జనకమహారాజు పెక్కులక్షలావులును బెక్కులక్షలు శ్రేష్ఠంబులగు కంబళవస్త్రములును శ్రేష్ఠములయిన పట్టువస్త్రంబులును చక్కనిరూపంబుగలిగి యలంకరింపఁబడిన యేనుఁగులును గుఱ్ఱములునుం బదాతులును చక్కని దాసదాసీజనంబులను దనకొమార్తెల కొసంగెను. ౪,౫

జనకుండు మిగుల సంతోషంబున పెక్కులక్షలు వెండినాణెములును పెక్కులక్షలు బంగారు నాణెములును అట్లు ముత్తెములు పవడములు పెక్కులక్షలును కొమార్తెల కరణంబుగా నిచ్చెను. ౬

మిథిలానాథుండగు జనకుండు ఇట్లు కొమార్తెలకు బహుధనంబొసంగి దశరథునివీడ్కొని తనపట్టణంబైన మిథిలం బ్రవేశించెను. ౭

అయోధ్యకుఁ బ్రభువయిన దశరథుండును సైనికులను గింకరులనుం గూడి మహాపరాక్రమశాలురగు కొడుకులతో ఋషులనందఱం బురస్కరించికొని పోయెను. ౮

పురుషశ్రేష్ఠుండగు నాదశరథుండు ఋషులను రామునింగూడి పోవుచుండఁగా నతనిఁగుఱించి యచ్చటచ్చట భయంకరంబులగు పక్షులు కూసినవి. ఇట్లాకాశంబున దుశ్శకునంబు కాన్పించినది. ౯

భౌమాశ్చైవ మృగాస్సర్వే గచ్ఛంతిస్మ ప్రదక్షిణమ్. ౯

తాన్ దృష్ట్వా రాజశార్దూలో వసిష్ఠం పర్యపృచ్ఛత. ౧౦

అసౌమ్యాః పక్షిణో ఘోరా మృగాశ్చాపి ప్రదక్షిణాః,
కిమిదం హృదయోత్కంపి మనో మమ విషీదతి. ౧౧

రాజ్ఞో దశరథస్యైతచ్ఛ్రుత్వా వాక్యం మహానృషిః,
ఉవాచ మధురాం వాణీం శ్రూయతామస్య యత్ఫలమ్. ౧౨

ఉపస్థితం భయం ఘోరం దివ్యం పక్షిముఖాచ్చ్యుతమ్,
మృగాః ప్రశమయంత్యేతే సంతాపస్త్యజ్యతామయమ్. ౧౩

తేషాం సంవదతాం తత్ర వాయుః ప్రాదుర్బభూవహ,
కంపయన్ పృథివీం సర్వాం పాతయంశ్చ ద్రుమాంచ్ఛుభాన్. ౧౪
తమసా సంవృత స్సూర్య స్సర్వా న ప్రబభు ర్దిశః,
భస్మనా చావృతం సర్వం సమ్మూఢ మివ తద్బలమ్. ౧౫
వసిష్ఠశ్చర్షయశ్చాన్యే రాజా చ ససుత స్తదా,
ససంజ్ఞా ఇవ తత్రాసన్ సర్వ మన్యద్విచేతనమ్. ౧౬

తస్మిం స్తమసి ఘోరే తు భస్మచ్ఛన్నేవ సా చమూః. ౧౭

భూమియందలి మృగంబులన్నియు నతనికిఁ బ్రదక్షిణంబుగా నడచినవి; ఇట్లు భూమియందు శుభశకునంబుఁ గన్గినది. ౯

రాజశ్రేష్ఠుండగు దశరథుండు అట్లు ఆకాశంబునందు భయంకరంబుగాఁ బక్షులుకూయుటయు భూమియందు మృగంబులు ప్రదక్షిణంబుగా నడచుటయుంజూచి వసిష్ఠునితో నిట్లని చెప్పెను. ౧౦

క్రూరంబు లగుపక్షులు భయంకరంబుగాఁ గూయుచున్నవి; దానంజేసి యశుభనిమిత్తంబు దోఁచెడు; మృగంబులు ప్రదక్షిణంబుగా నడచుచున్నవి; దీన శుభనిమిత్తంబు గాన్పించుచున్నది; ఇదియేమి; నాగుండెయదరుచున్నది; మనంబునకుదుఃఖంబగుచున్నది చెప్పుము. అనిదశరథుండువసిష్ఠునితోఁ జెప్పెను.

పూజ్యుండగు వసిష్ఠమహర్షి దశరథమహారాజు చెప్పినమాటను విని యతనికి మధురంబుగ నిట్లని చెప్పెను. దీనివలనంగల్గు ఫలంబు చెప్పెదను వినుము. ౧౨

ఇప్పుడు మనకుఁ గలుగంబోవు భయంకరమగు భయంబు నాకాశంబునందు పక్షికూఁతలు సూచించుచున్నవి; ఈభూమియందలి మృగంబులు చేయు ప్రదక్షిణంబులు దాని నుపశమింపఁజేయును. కావున భయంబు వదలుమని వసిష్ఠుఁడు దశరథునకుఁ జెప్పెను. ౧౩

అచ్చో వారలిట్లు మాటలాడుచుండఁగా వాయువు భూమియం దంతయుం గదలించుచు శుభంబులగు వృక్షంబులం బడఁద్రోయుచు వీచెను. ౧౪

చీఁకట్లు సూర్యునిం గ్రమ్మెను; దిక్కులు ప్రకాశింపవయ్యె. ఆసేనయంతయు దుమ్మున మునింగి మూర్ఛబొందిన ట్లయినది. ౧౫

అప్పు డచ్చట వసిష్ఠుండు ఇతరులయిన ఋషులును దశరథుండును అతనికొడుకులును మాత్రము సంజ్ఞగలిగిన ట్లుండిరి; తక్కినవారందఱు మూర్ఛిల్లిరి. ౧౬

అట్లు భయంకరంబుగాఁ జీఁకటి క్రమ్మఁగా నప్పు డాసేన బూడిదచేఁ గప్పఁబడిన ట్లుండినది. ౧౮

దదర్శ భీమసంకాశం జటామండలధారిణమ్. ౧౭
భార్గవం జామదగ్న్యం తం రాజరాజవిమర్దినమ్,
కైలాసమివ దుర్ధర్షం కాలాగ్నిమివ దుస్సహమ్. ౧౮
జ్వలంతమివ తేజోభిర్దుర్నిరీక్ష్యం పృథగ్జనైః,
స్కంధే చాసజ్య పరశుం ధనుర్విద్యుద్గణోపమమ్. ౧౯
ప్రగృహ్య శరముఖ్యం చ త్రిపురఘ్నం యథా శివమ్. ౧౯½

తం దృష్ట్వా భీమసంకాశం జ్వలంతమివ పావకమ్. ౨౦
వసిష్ఠప్రముఖా విప్రా జపహోమపరాయణాః,
సంగతా మునయస్సర్వే సంజజల్పురథో మిథః. ౨౧
కచ్చిత్పితృవధామర్షీ క్షత్రం నోత్సాదయిష్యతి. ౨౧½

పూర్వం క్షత్రవధం కృత్వా గతమన్యుర్గతజ్వరః,
క్షత్రస్యోత్సాదనం భూయో న ఖల్వస్య చికీర్షితమ్. ౨౨½

ఏవముక్త్వాఽర్ఘ్యమాదాయ భార్గవం భీమదర్శనమ్,
ఋషయో రామరామేతి వచో మధురమబ్రువన్. ౨౩½

ప్రతిగృహ్య తు తాం పూజామృషిదత్తాం ప్రతాపవాన్,
రామం దాశరథిం రామో జామదగ్న్యోఽభ్యభాషత. ౨౪½

ఇతి శ్రీమద్బాలకాణ్డే, చతుస్సప్తతితమస్సర్గః.

ఆసేన భయంకరుండై కనుపట్టుచు జడలధరించి కైలాసముఁ బోలె దుర్ధర్షుండై ప్రళయకాలమునందలి యగ్నిహోత్రుఁడుం బోలె సహింపఁ గూడనివాఁడై కాంతులం బ్రజ్వరిల్లునట్లు దేజరిల్లుచు పామరులకుం జూడ నశక్యుఁడై మూఁపునం బరశువు నిడికొని ధనువును మెఱపులగుంపుఁబోలు బాణంబునుం బట్టుకొని త్రిపురాసురులఁ జంపఁజూచు శివుండో యనం బ్రకాశించుచున్నవాఁడును రాజులం జంపినవాఁడును భార్గవుఁడు నగు పరశురాముం జూచెను. ౧౭-౧౯॥

భయంకరుండై మండుచున్న నిప్పుంబోలె నున్న యా పరశురాముం జూచి ఎల్లప్పుడును జపమును హోమమును విడువక చేయుచుండు వసిష్ఠుఁడు మొదలగు బ్రహ్మర్షులందఱు నొకటిగాఁజేరి పరస్పరము మాటలాడికొనిరి. ౨౧

క్షత్రియులు తండ్రింజంపుటచేఁ గోపించియుండు నీపరశురాముం డిప్పుడు మరల క్షత్రియులం జంపునా! చంపఁడా? ౨౧॥

ఈపరశురాముండు మున్న క్షత్రియులనందఱం జంపి కోపంబును దాపంబును వీడియున్నవాఁడు; ఇతఁడు మఱల క్షత్రియులం జంపఁ దలంపు గొనఁడు. అని ఋషులు పరస్పరము చెప్పుకొనిరి. ౨౨॥

ఋషు లిట్లు పరస్పరము మాటలాడుకొని అర్ఘ్యంబుఁగొని భీమదర్శనుఁ డగు పరశురామునిఁ [illegible]ని మధురంబుగా "రాముఁడా! రాముఁడా!" యని పిలిచి యతనిం బూజించిరి. ౨౩॥

జమదగ్నికొడుకు పరాక్రమశాలియగు పరశురాముఁడు ఋషు లొసంగిన పూజనుమాత్రము ప్రతిగ్రహించి దశరథపుత్రుండగు రామునిం జూచి యిట్లని చెప్పెను. ౨౪॥

ఇది డెబ్బదినాలవ సర్గము.

పఞ్చసప్తతితమస్సర్గః

రామ దాశరథే రామ వీర్యం తే శ్రూయతే ఽద్భుతమ్,
ధనుషో భేదనం చైవ నిఖిలేన మయా శ్రుతమ్. ౧

తదద్భుతమచింత్యం చ భేదనం ధనుషస్త్వయా,
తచ్ఛ్రుత్వాఽహమనుప్రాప్తో ధనుర్గృహ్యాపరం శుభమ్. ౨

తదిదం ఘోరసంకాశం జామదగ్న్యం మహద్ధనుః,
పూరయస్వ శరేణైవ స్వబలం దర్శయస్వ చ. ౩
తదహం తే బలం దృష్ట్వా ధనుషో ఽస్య ప్రపూరణే,
ద్వంద్వయుద్ధం ప్రదాస్యామి వీర్యశ్లాఘ్యస్య రాఘవ. ౪

తస్య తద్వచనం శ్రుత్వా రాజా దశరథస్తదా,
విషణ్ణవదనో దీనః ప్రాంజలిర్వాక్యమబ్రవీత్. ౫
క్షత్రరోషాత్ప్రశాంతస్త్వం బ్రాహ్మణశ్చ మహాయశాః,
బాలానాం మమ పుత్రాణామభయం దాతుమర్హసి. ౬

భార్గవాణాం కులే జాతస్స్వాధ్యాయవ్రతశాలినామ్,
సహస్రాక్షే ప్రతిజ్ఞాయ శస్త్రం నిక్షిప్తవానసి. ౭
స త్వం ధర్మపరో భూత్వా కాశ్యపాయ వసుంధరామ్,
దత్త్వా వనముపాగమ్య మహేంద్రకృతకేతనః. ౮
మమ సర్వవినాశాయ సంప్రాప్తస్త్వం మహామునే,
న చైకస్మిన్ హతే రామే సర్వే జీవామహే వయమ్. ౯

డెబ్బదియైదవ సర్గము

దశరథపుత్రుండవగు రాముఁడా! రాముఁడా! ఆశ్చర్యకరంబగు నీ పరాక్రమంబు లోకంబులనన్నిటను వినంబడుచున్నది; శివునివిల్లు విఱుచుట తాటకంజంపుట విశ్వామిత్రయాగముఁ గాచుట మొదలగు నీకార్యంబుల నంతయు నేను వింటిని. ౧

నీవు శివునివిల్లు విఱుచుట యనునది చాల నాశ్చర్యకరము; మనంబునను దలంపఁగూడనిది; దానివిని నేను శుభంబగు మఱియొక్క ధనువుం గైకొని వచ్చినాఁడను. ౨

భయంకరంబును మాతండ్రియగు జమదగ్ని నాకొసంగినదియును గొప్పదియును నగు నీధనువును బాణంబునం బూరించి నీబలంబునుం జూపుము. ౩

రాముఁడా! అప్పుడు నీ వీధనువును బూరింపఁగా నీబలం బెఱింగి పరాక్రమంబున మెచ్చఁదగిన నీతో ద్వంద్వయుద్ధము చేసెదనని పరశురాముఁడు రామునితోఁ జెప్పెను. ౪

అప్పుడు దశరథమహారాజు ఆపరశురామునిమాట విని దుఃఖంబున వెల్వెలంబాఱిన మొగంబుగలిగి భయంబునం జేమోడ్చి యిట్లని చెప్పెను. ౫

నీవు క్షత్రియులయందలి కోపంబువదలి శాంతుండవైతివి; మఱియు బ్రాహ్మణుండవు: మహాయశుండవు: నాకొడుకులు బాలురు, వీరల కభయం బొసంగుము. ౬

ఎన్నఁడును వేదాధ్యయనము మొదలగు వ్రతంబులం జేయుచుండు భార్గవులవంశమునం బుట్టితివి; ఇంద్రునియొద్దఁ బ్రతిజ్ఞచేసి శస్త్రంబువిడిచినాఁడవు. ౭

అట్లు నీవు ధర్మపరుండవై భూమియంతయుఁ గాశ్యపున కొసంగి యడవిఁజేరి మహేంద్రపర్వతమునందు వాసము సేయుచున్నావు. ౮

మహామునివగు పరశురాముఁడా! నాదియంతయు నశించుటకై నీవిచ్చటి కేతెంచితివి. రాముఁ డొకఁడు చంపఁబడఁగానే మేమందఱమును బ్రాణంబు విడుతుము అని దశరథుఁడు పరశురామునితోఁ జెప్పెను. ౯

బ్రువత్యేవం దశరథే జామదగ్న్యః ప్రతాపవాన్,
అనాదృత్యైవ తద్వాక్యం రామమేవాభ్యభాషత. ౧౦
ఇమే ద్వే ధనుషీ శ్రేష్ఠే దివ్యే లోకాభివిశ్రుతే,
దృఢే బలవతీ ముఖ్యే సుకృతే విశ్వకర్మణా. ౧౧

అతిసృష్టం సురైరేకం త్ర్యంబకాయ యుయుత్సవే,
త్రిపురఘ్నం నరశ్రేష్ఠ భగ్నం కాకుత్స్థ యత్త్వయా. ౧౨

(ఇదం ద్వితీయం దుర్ధర్షం విష్ణోర్దత్తం సురోత్తమైః,)
తదిదం వైష్ణవం రామ ధనుః పరమభాస్వరమ్,
సమానసారం కాకుత్స్థ రౌద్రేణ ధనుషా త్విదమ్. ౧౩
తదా తు దేవతాస్సర్వాః పృచ్ఛంతి స్మ పితామహమ్,
శితికంఠస్య విష్ణోశ్చ బలాబలనిరీక్షయా. ౧౪

అభిప్రాయం తు విజ్ఞాయ దేవతానాం పితామహః,
విరోధం జనయామాస తయోస్సత్యవతాం వరః. ౧౫
విరోధే చ మహద్యుద్ధమభవద్రోమహర్షణమ్,
శితికంఠస్య విష్ణోశ్చ పరస్పరజిగీషిణోః. ౧౬
తదా తు జృంభితం శైవం ధనుర్భీమపరాక్రమమ్,
హుంకారేణ మహాదేవస్తంభితోఽథ త్రిలోచనః. ౧౭

దేవైస్తదా సమాగమ్య సర్షిసంఘైస్సచారణైః,
యాచితౌ ప్రశమం తత్ర జగ్మతుస్తౌ సురోత్తమౌ. ౧౮
జృంభితం తద్ధనుర్దృష్ట్వా శైవం విష్ణుపరాక్రమైః,
అధికం మేనిరే విష్ణుం దేవాస్సర్షిగణాస్తదా. ౧౯

దశరథుం డట్లు చెప్పుచుండఁగా పరాక్రమశాలియగు పరశురాముఁడు దశరథునిమాటను సరకుసేయక రామునితోనే యిట్లని చెప్పెను. ౧౦

నీవు విఱిచినది నాయొద్దనుండినది యీరెండుధనువులును శ్రేష్ఠంబులు; స్వర్గంబున బుట్టినవి; లోకంబులం బ్రసిద్ధములైనవి; దృఢంబులు, సారంబు గల్గినవి, ప్రధానములు. వీనిని విశ్వకర్మ బ్రయత్నంబునం జక్కఁగాఁ జేసెను.

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! ఆరెంటిలో నొకటి త్రిపురాసురులతో యుద్ధముసేయఁగోరిన శివునకు దేవతలొసంగిరి; అది యప్పుడు త్రిపురులం జంపినది; అదియె నీచేత విఱువంబడినది. ౧౨

దుర్ధర్షంబగు నీరెండవధనుస్సును దేవతలు విష్ణుదేవున కిచ్చిరి.

రాముఁడా! పరమభాస్వరంబగు నీధనువు విష్ణుదేవునిది. ఇదియును శివునివింటి కున్నంతటిసారంబు గలది. ౧౩

అప్పుడు దేవతలందఱును శివకేశవుల యెచ్చుతక్కువల నెఱుంగఁగోరి బ్రహ్మదేవుని 'శివుఁడు బలవంతుఁడా? లేక విష్ణుఁడు బలవంతుఁడా?' అని యడిగిరి. ౧౪

సత్యవంతులలో శ్రేష్ఠుండగు బ్రహ్మదేవుండు దేవతలయభిప్రాయంబు నెఱింగి శివునికి విష్ణునకునుఁ బగపుట్టించెను. ౧౫

ఇట్లు పగ గలుగఁగానే శివుండును విష్ణుండును ఒండొరుల జయింప నిచ్చగొని రోమహర్షణంబగు గొప్పయుద్ధము చేసిరి. ౧౬

అప్పుడు విష్ణుండు హుంకారము సేయఁగా భయంకరంబగు శక్తిగలదైనను శివునిధనువు జడమయినది; మూఁడుకండ్లుగల మహాదేవుండగు శివుండును స్తంభితుఁడయ్యె. ౧౭

అచ్చట దేవతాశ్రేష్ఠులగు నాశివవిష్ణువులు అప్పుడు దేవతలును ఋషులును జారణులును వచ్చి ప్రార్థింపఁగా శాంతిఁబొందిరి. ౧౮

అప్పుడు దేవతలును ఋషులును విష్ణుదేవునిపరాక్రమంబున శివుని ధనువు జడంబగుటం జూచి శివునికన్న విష్ణుం డధికుఁడని తలంచిరి. ౧౯

ధనూ రుద్రస్తు సంక్రుద్ధో విదేహేషు మహాయశాః,
దేవరాతస్య రాజర్షేర్దదౌ హస్తే ససాయకమ్. ౧౦

ఇదం చ వైష్ణవం రామ ధనుః పరపురంజయమ్,
ఋచీకే భార్గవే ప్రాదాద్విష్ణుస్సన్న్యాసముత్తమమ్. ౧౧

ఋచీకస్తు మహాతేజాః పుత్రస్యాప్రతికర్మణః,
పితుర్మమ దదౌ దివ్యం జమదగ్నేర్మహాత్మనః. ౧౨

న్యస్తశస్త్రే పితరి మే తపోబలసమన్వితే,
అర్జునో విదధే మృత్యుం ప్రాకృతాం బుద్ధిమాస్థితః. ౧౩
వధమప్రతిరూపం తు పితుశ్శ్రుత్వా సుదారుణమ్,
క్షత్రముత్సాదయన్రోషాజ్జాతం జాతమనేకశః. ౧౪
పృథివీం చాఖిలాం ప్రాప్య కాశ్యపాయ మహాత్మనే,
యజ్ఞస్యాన్తే తదా రామ దక్షిణాం పుణ్యకర్మణే. ౧౫
దత్త్వా మహేన్ద్రనిలయస్తపోబలసమన్వితః. ౧౫½

(స్థితోఽస్మి తస్మింస్తపస్యన్వై సుసుఖం సురసేవితే,

అద్య తూత్తమవీర్యేణ త్వయా రామ మహాబల.)
శ్రుతవాన్ ధనుషో భేదం తతోఽహం ద్రుతమాగతః. ౧౬

తదిదం వైష్ణవం రామ పితృపైతామహం మహత్,
క్షత్రధర్మం పురస్కృత్య గృహ్ణీష్వ ధనురుత్తమమ్. ౧౭

మహాయశుఁడగు శివుఁడును గోపించి యాధనువును బాణంబుతోఁ గూడ విదేహదేశంబున దేవరాతుఁడను రాజర్షి చేతి క్కిచ్చెను. ౨౦

రాముఁడా! శత్రువులపట్టణంబుల జయించునట్టిదియు విష్ణుదేవు నిదియు నగు నాచేతనుండు నీధనువును విష్ణుఁడు భార్గవుండగు ఋచీకునకు "నీయొద్ద నుంచుకొనియుండు" మని యిచ్చెను. ౨౧

మహాప్రభావుఁడగు ఋచీకుఁడును ప్రతీకారములేని కార్యములు చేయువాఁడును అతనికిఁ గొడుకును నాకుఁ దండ్రియునగు మహాత్ముండయిన జమదగ్నికి దివ్యంబగు నాధనువు నిచ్చెను. ౨౨

మాతండ్రి యాయుధంబువిడిచి తపస్సు సేయుచుండఁగా కార్తవీర్యార్జునుండు పామరబుద్ధినొంది మాతండ్రిం జంపెను. ౨౩

రాముఁడా! నేను అట్లు లోకంబునకు విరుద్ధంబుగా భయంకరంబుగాఁ గార్తవీర్యార్జునుండు నాతండ్రింజంపుట విని క్షత్రియులయందుఁ గోపంబు పూని పెక్కుమాఱులు అప్పుడప్పుడు పుట్టుచున్న క్షత్రియులంజంపి భూమి యంతయుంబొంది అప్పుడు యాగాంతంబునందు ఆభూమినంతయు మహాత్ముండును బరిశుద్ధంబులగు కార్యంబులు సేయువాఁడు నగు కాశ్యపునకు దక్షిణగానొసంగి మహేంద్రపర్వతంబునందు వాసము సేయుచుఁ దపోబలంబు గల్గియున్నవాఁడను. ౨౪, ౨౫

నేను దేవతాసేవితంబగు నామహేంద్రపర్వతమునందు తపంబు సేయుచు మిగుల సుఖంబుగా నున్నవాఁడను.

మహాబలుండవగు రాముఁడా! ఇప్పుడు ఉత్తమంబగు పరాక్రమంబు గల నీవు శివునివిల్లు విఱుచుటను వింటిని; అందువలన నేనిచ్చటికి శీఘ్రముగా వచ్చినాఁడను. ౨౬

రాముఁడా! ఇది యావిష్ణుదేవుని ధనువు; ఇది శ్రేష్ఠమయినది; పూజ్యమయినది; నాకుఁ దండ్రితాతలనుండి క్రమంబుగా వచ్చినది; క్షత్రధర్మం బవలంబించి యోడక దీని గ్రహింపుము. ౨౭

యోజయస్వ ధనుశ్శ్రేష్ఠే శరం పరపురంజయమ్,
యది శక్నోషి కాకుత్థ్స ద్వంద్వం దాస్యామి తే తతః. ౨౮

ఇతి శ్రీమద్బాలకాణ్డే, పఞ్చసప్తతితమస్సర్గః.

షట్సప్తతితమస్సర్గః

శ్రుత్వా తజ్జామదగ్న్యస్య వాక్యం దాశరథిస్తదా,
గౌరవాద్యంత్రితకథః పితూ రామ మథాబ్రవీత్. ౧

శ్రుతవానస్మి యత్కర్మ కృతవానసి భార్గవ,
అనురుంధ్యామహే బ్రహ్మన్ పితురానృణ్యమాస్థితమ్. ౨

వీర్యహీన మివాశక్తం క్షత్రధర్మేణ భార్గవ,
అవజానాసి మే తేజః పశ్య మేఽద్య పరాక్రమమ్. 3

ఇత్యుక్త్వా రాఘవః క్రుద్ధో భార్గవస్య శరాసనమ్,
శరం చ ప్రతిజగ్రాహ హస్తాల్లఘుపరాక్రమః. ౪

ఆరోప్య స ధనూ రామశ్శరం సజ్యం చకార హ,
జామదగ్న్యం తతో రామం రామః క్రుద్ధోఽబ్రవీద్వచః. ౫
బ్రాహ్మణోఽసీతి పూజ్యో మే విశ్వామిత్రకృతేన చ,
తస్మాచ్ఛక్తో న తే రామ మోక్తుం ప్రాణహరం శరమ్. ౬

రాముఁడా! శ్రేష్ఠంబగు నీధనువునందు శత్రువులపట్టణంబుల జయింపం గల్గు బాణంబుఁగూర్పుము; నీవు దీనియందు బాణము గూర్పంజాలితివేని నీతోఁ ద్వంద్వయుద్ధము చేసెదనని పరశురాముఁడు రామునితోఁ జెప్పెను.

ఇది డెబ్బదియైదవ సర్గము.

డెబ్బదియాఱవ సర్గము

దశరథునికొడుకైన రాముండు అప్పుడు పరశురాముఁడు చెప్పినమాట విని తండ్రిదగ్గి అనుండుటవలనఁ దండ్రియందలి గౌరవంబునంజేసి కొంత వినయంబున నిట్లని చెప్పెను. ౧

భృగువంశమునందుఁ బుట్టిన పరశురాముఁడా! నీవు చేసినకర్మంబుల నన్నియుం వింటిని; ఇట్లు తండ్రిఋణంబులఁ దీర్చికొనిన నిన్ను మెచ్చుకొను చున్నాను. ౨

భృగువంశమునందుఁ బుట్టినపరశురాముఁడా? నీవు నన్ను క్షత్రియ ధర్మంబుచేఁ బరాక్రమంబు లేనివానిఁగాను అసమర్థునిఁగానుం దలంచి యవ మానించుచున్నావు; దీనిమాత్రము సహింపను; నాతేజంబును బరాక్రమం బునుం జూడుమని రాముండు పరశురామునికిఁ జెప్పెను. 3

శీఘ్రంబుగాఁ బరులఁ బరిభవింపంగలరాముఁడు ఇట్లు చెప్పి కోపంబు నొంది హస్తంబున పరశురాముని ధనువును బాణంబును అతండు విష్ణుని యవ తారంబగుటంజేసి యతనియందుండు విష్ణుభక్తినిం బ్రతిగ్రహించెను. ౪

రాముఁడు ధనువును మోపెట్టి బాణంబు నల్లెత్రాడునం గూర్చెను; అంత రాముఁడు కుపితుఁడై పరశురామునింజూచి యిట్లని చెప్పెను. ౫

పరశురాముఁడా! నీవు బ్రాహ్మణుండవవుటవలనను విశ్వామిత్రుని బంధుండగుటవలనను నాకుఁబూజ్యుండవైతివి; అందువలన ప్రాణంబులం బుచ్చుకొను నీబాణంబును నీమీఁదం బ్రయోగింప నొల్లను. ౬

ఇమాం పాదగతిం రామ తపోబలసమార్జితాన్,
లోకానప్రతిమాన్వా తే హనిష్యామి యదిచ్ఛసి. ౭

న హ్యయం వైష్ణవో దివ్యశ్శరః పురపురంజయః,
మోఘః పతతి వీర్యేణ బల(పర)దర్పవినాశనః. ౮

వరాయుధధరం రామం ద్రష్టుం సర్షిగణాస్సురాః,
పితామహం పురస్కృత్య సమేతా స్తత్ర సంఘశః, ౯
గంధర్వాప్సరసశ్చైవ సిద్ధచారణకిన్నరాః,
యక్షరాక్షసనాగాశ్చ తద్ద్రష్టుం మహదద్భుతమ్. ౧౦
జడీకృతే తదా లోకే రామే వరధనుర్ధరే,
నిర్వీర్యో జామదగ్న్యోఽసౌ రామో రామముదైక్షత. ౧౧

తేజోభిహతవీర్యత్వాజ్జామదగ్న్యో జడీకృతః,
రామం కమలపత్రాక్షం మందంమందమువాచ హ. ౧౨

కాశ్యపాయ మయా దత్తా యదాపూర్వం వసుంధరా,
విషయే మే న వస్తవ్యమితి మాం కాశ్యపోఽబ్రవీత్. ౧౩
సోఽహం గురువచః కుర్వన్ పృథివ్యాం న వసే నిశామ్,
కృతా ప్రతిజ్ఞా కాకుత్థ్స కృతా భూః కాశ్యపస్య హి. ౧౪

తదిమాం త్వం గతిం వీర హంతుం నార్హసి రాఘవ,
మనోజవం గమిష్యామి మహేంద్రం పర్వతోత్తమమ్. ౧౫
లోకాస్త్వప్రతిమా రామ నిర్జితాస్తపసా మయా,
జహి తాన్ శరముఖ్యేన మా భూత్కాలస్య పర్యయః. ౧౬

పరశురాముఁడా! నీకిప్పుడు గలిగియుండు పాదగతినైనను నీవు చేసిన తపంబునకుం గలుగు లోకంబులనైనను రెంటిలో నీవు దేనిఁ గోరుదువో దానిం గొట్టెదను. ౮

విష్ణుదేవునిపై శత్రువులపట్టణంబుల జయింపంగల్గునదియై వీర్యంబున శత్రువులబలంబును గర్వంబునుఁ బోఁగొట్టునదియైయుండు నీబాణంబు గుఱి దప్పి, వ్యర్థముగా నేలంబడదుగదా! అనిరాముఁడు పరశురామునితోఁ జెప్పెను.

అచ్చట ఋషులును దేవతలును గంధర్వులును అప్సరసలును సిద్ధులును చారణులును కిన్నరులును యక్షులును రాక్షసులు ఉరగులును విష్ణుదేవునిధనువును జేతంబట్టి క్రాలుచుండురాముని అతండు సేయునాశ్చర్యంబునుం జూచుటకు బ్రహ్మదేవుం బురస్కరించికొని గుంపులుగా వచ్చిరి. ౯, ౧౦

అప్పుడు రాముఁడు విష్ణుధనువును ధరింపఁగా లోకంబంతయు స్తబ్ధంబు కాఁగా జమదగ్నికొడుకైన పరశురాముఁడు తనయందుండు విష్ణుతేజంబు చే విడువఁబడి యద్భుతంబునొంది రాముం జూచెను. ౧౧

పరశురాముఁడు తన తేజస్సును రాముని తేజస్సపహరించుటం జేసి స్తబ్ధుండై తామరపూరేకులంబోలు కండ్లుగలరామునిం జూచి తిన్నతిన్నగా నిట్లని చెప్పెను. ౧౨

మున్ను నేను గాశ్యపునకు భూమియంతయు నిచ్చినప్పు డతండు నన్నుఁజూచి "నీవు నాదేశమున వాసము సేయకుము" అని చెప్పెను. ౧౩

అంత నేను నాయాగంబున నధ్వర్యువుగానుండిన కాశ్యపునిమాటప్రకారము నడుచుచు రాతిరికాలము భూమినుండుటలేదు; రాముఁడా! అట్లు భూమియంతయుఁ గాశ్యపునిదిగాఁ జేసినానుగదా! ౧౪

పరాక్రమశాలివగు రాముఁడా! కావున నీవు నాపాదగతిం గొట్టవలదు; మహేంద్రంబను పర్వతంబునకు మనోవేగంబునం బోవలయును. ౧౫

రాముఁడా! నేను దపంబు చేసి సరిలేనిలోకంబులను జయించియున్నాను, నీ వీబాణశ్రేష్ఠంబున వాని నేయుము; జాగు సేయవలదు. ౧౬

అక్షయ్యం మధుహంతారం జానామి త్వాం సురేశ్వరమ్,
ధనుషోఽస్య పరామర్శాత్స్వస్తి తేఽస్తు పరంతప. ౧౭

ఏతే సురగణాస్సర్వే నిరీక్షంతే సమాగతాః,
త్వామప్రతిమకర్మాణమప్రతిద్వంద్వమాహవే. ౧౮
న చేయం మమ కాకుత్స్థవ్రీళా భవితుమర్హతి,
త్వయా త్రైలోక్యనాథేన యదహం విముఖీకృతః. ౧౯
శరమప్రతిమం రామ మోక్తుమర్హసి సువ్రత,
శరమోక్షే గమిష్యామి మహేంద్రం పర్వతోత్తమమ్. ౨౦

తథా బ్రువతి రామే తు జామదగ్న్యే ప్రతాపవాన్,
రామో దాశరథిశ్శ్రీమాన్ చిక్షేప శరముత్తమమ్. ౨౧

స హతాన్ దృశ్య రామేణ స్వాన్ లోకాంస్తపసార్జితాన్,
జామదగ్న్యో జగామాశు మహేంద్రం పర్వతోత్తమమ్. ౨౨
తతో వితిమిరాస్సర్వా దిశశ్చోపదిశస్తథా,
సురాస్సర్షిగణా రామం ప్రశశంసురుదాయుధమ్. ౨౩
రామం దాశరథిం రామో జామదగ్న్యః ప్రశస్య చ,
తతః ప్రదక్షిణీకృత్య జగామాత్మగతిం ప్రభుః. ౨౪

ఇతి శ్రీమద్బాలకాణ్డే, షట్సప్తతితమస్సర్గః.

సప్తసప్తతితమస్సర్గః

గతే రామే ప్రశాంతాత్మా రామో దాశరథిర్ధనుః,
వరుణాయాప్రమేయాయ దదౌ హస్తే ససాయకమ్. ౧

ఈధనువు నారోపించుటంజేసి నీవు నాశరహితుండును దేవతలకును ప్రభువునగు సాక్షాద్విష్ణుదేవుండవని తెలిసికొంటిని. శత్రువులఁ దపింపఁజేయు నట్టి రామా! నీకు మంగళమగుఁగాక. ౧౮

ఈదేవతలందఱును ఇచ్చటికివచ్చి అసదృశంబులగు కార్యములు సేయు వాఁడవు యుద్ధంబున నెదురులేనివాఁడవు నగునిన్నుం జూచుచున్నారలు.

నీవు ముల్లోకంబులకును నాథుఁడవు కావున నీవలన నాకుఁ బరాభవంబు గలుగుట నాకెంతమాత్రంబు తక్కువకాదు. ౧౯

మంచివ్రతంబులు సేయునట్టిరాముఁడా! అసదృశంబగు నీబాణమును విడువుము; బాణమును విడిచినవెనుక మహేంద్రపర్వతంబునకుఁ బోయెద నని పరశురాముఁడు రామునితోఁ జెప్పెను. ౨౦

జమదగ్నికుమారుఁడు పరశురాముఁ డట్లు చెప్పుచుండఁగానే పరాక్రమశాలియు సర్వాతిశాయియు నగు దశరథపుత్రుఁడైనరాముఁడు ఉత్తమంబగు నాబాణంబు విడిచెను. ౨౧

ఆపరశురాముఁడు తాను తపంబున సంపాదించినలోకంబులను రాముఁడుకొట్టివేయుటం జూచి శీఘ్రంబుగా మహేంద్రపర్వతమునకుఁ బోయెను.

అంత దిక్కులును విదిక్కులును జీఁకట్లు వీడి ప్రకాశించినవి; దేవతలును ఋషులును ధనుర్ధరుండగు రామునిం బొగడిరి. ౨౩

సమర్థుఁడగు పరశురాముఁడు దశరథకుమారుఁడయిన రామునిం బొగడి ప్రదక్షిణంబుచేసి తనస్థానం బగుమహేంద్రపర్వతంబునకుఁ బోయెను. ౨౪

ఇది డెబ్బదియాఱవ సర్గము.

డెబ్బదియేడవ సర్గము

పరశురాముఁడు పోఁగానే దశరథునిపుత్రుఁ డగురాముఁడు కోపంబు విడిచి యావిష్ణుధనువును బాణంబుతోఁగూడ నప్రమేయంబగు మహిమగల వరుణుని చేతికిచ్చెను. ౧

అభివాద్య తతో రామో వసిష్ఠప్రముఖానృషీన్,
పితరం విహ్వలం దృష్ట్వా ప్రోవాచ రఘునందనః. ౨

జామదగ్న్యో గతో రామః ప్రయాతు చతురంగిణీ,
అయోధ్యాభిముఖీ సేనా త్వయా నాథేన పాలితా. 3
(సందిశస్వ మహారాజ సేనాం త్వచ్ఛాసనే స్థితామ్,
శాసనం కాంక్షతే సేనా చాతకాళిర్జలం యథా.)

రామస్య వచనం శ్రుత్వా రాజా దశరథస్సుతమ్,
బాహుభ్యాం సంపరిష్వజ్య మూర్ధ్ని చాఘ్రాయ రాఘవమ్. ౪
గతో రామ ఇతి శ్రుత్వా హృష్టః ప్రముదితో నృపః,
పునర్జాతం తదా మేనే పుత్ర మాత్మాన మేవ చ. ౫
చోదయామాస తాం సేనాం జగామాశు తతః పురీమ్. ౫½

పతాకాధ్వజినీం రమ్యాం తూర్యోద్ఘుష్టనినాదితామ్. ౬
సిక్తరాజపథాం రమ్యాం ప్రకీర్ణకుసుమోత్కరామ్,
రాజప్రవేశసుముఖైః పౌరైర్మంగళవాదిభిః. ౭
సంపూర్ణాం ప్రావిశద్రాజా జనౌఘైస్సమలంకృతామ్. ౭½

పౌరైః ప్రత్యుద్గతో దూరం ద్విజైశ్చ పురవాసిభిః. ౮
పుత్రైరనుగతశ్శ్రీమాన్ శ్రీమద్భిశ్చ మహాయశాః,
ప్రవివేశ గృహం రాజా హిమవత్సదృశం పునః. ౯

అంత రఘువంశమునందుఁబుట్టినవారికెల్లరకు సంతసము సేయుచు రాముఁడు వసిష్ఠుఁడు మొదలగు ఋషులకు నమస్కరించిపరశురామునివలనిభయంబునఁ బరవశుండై యుండుతండ్రినిం జూచి యిట్లని చెప్పెను. ౨

పరశురాముండు పోయెను; అయోధ్యకుఁ బోవుచుండు నీచతురంగ సేనయు నాథుఁడవగు నీవు పాలించుచుండఁగాఁ బయనంబగుఁగాక. 3

దశరథమహారాజా! నీయాజ్ఞనువర్తించుచున్న యీదండు నాజ్ఞాపింపుము; చాతకపక్షులు పర్జన్య మేఘంబువలని జలంబు గోరునట్లు లీసేన నీయాజ్ఞం గోరుచున్నదని రాముఁడు దశరథునితోఁ జెప్పెను.

దశరథమహారాజు పరవశుఁడై యుండుటంజేసి రామునిమాటను విని నను సవిశేషంబుగా నెఱుంగంజాలక రాముం గౌఁగిలించికొని శిరంబున మూర్కొని రాముండు మరలఁ జెప్పఁగాఁ బరశురాముండు పోవుటం దెలిసికొని సంతసించి గగుర్పాటునొంది తన్నును దనకొడుకును బునర్జన్మమునొందినవారలఁగా దలంచెను. ౪, ౫

దశరథుఁడు తన సేన నడువ నాజ్ఞాపించి యంత శీఘ్రంబుగా నయోధ్యాపురిం బోం దెను. ౬

దశరథమహారాజు చిన్నవియుఁ బెద్దవియునగుధ్వజంబులచే నలంకరింపఁబడియుండుటంజేసి సుందరంబై యుండునదియు నెల్లెడలను మ్రోఁగుచున్న వాద్యంబులధ్వనిగలిగి జలంబులం దడుపఁబడిన రాజవీథులు గలిగియుండుటను మనోహరంబై అన్నిచోట్లను వెదచల్లియుండుపుష్పంబులతావిఁగ్రాలుచు రాజు పట్టణంబు ప్రవేశింపఁగలం డను సంతోషంబుతో నలరారుముఖంబులుగలిగి మంగళంబులు వలుకుచున్నపట్టణవాసజనులచేతను మఱియు విదేశంబులనుండి వేడుకం జూడవచ్చియున్న నితరజనంబులచేతను నిండి యొప్పుచున్న యయోధ్యాపురిం బ్రవేశించెను. ౭, ౮

శ్రీమంతుఁడును గొప్పకీర్తిగలవాఁడు నగుదశరథుఁడు బ్రాహ్మణులు మున్నగుపట్టణంబునందుండు జనులచేఁ జాలదూర మెదుర్కొనంబడి శ్రీమంతులగు తనకొడుకులు వెంటనంటినడువఁగా హిమవత్పర్వతంబుతో సాటిసేయందగు తనగృహంబును మరలఁ బ్రవేశించెను. ౯, ౧౦

ననంద సజనో రాజా గృహే కామైస్సుపూజితః. ౯౹

కౌసల్యా చ సుమిత్రా చ కైకేయీ చ సుమధ్యమా,
వధూప్రతిగ్రహే యుక్తా యాశ్చాన్యా రాజయోషితః. ౧౦౹

తతస్సీతాం మహాభాగామూర్మిళాం చ యశస్వినీమ్,
కుశధ్వజసుతే చోభే జగృహుర్నృపపత్నయః. ౧౧౹
మంగళాలాపనైశ్చాపి శోభితాః క్షౌమవాససః,
దేవతాయతనాన్యాశు సర్వాస్తాః ప్రత్యపూజయన్. ౧౨౹
అభివాద్యాభివాద్యాంశ్చ సర్వా రాజసుతా స్తదా. ౧౩
(స్వం స్వం గృహమథాసాద్య కుబేరభవనోపమమ్,
గోభిర్ధనైశ్చ ధాన్యైశ్చ తర్పయిత్వా ద్విజోత్తమాన్.)
రేమిరే ముదితాస్సర్వా భర్తృభిస్సహితా రహః. ౧౩౹
కుమారాశ్చ మహాత్మానో వీర్యేణాప్రతిమా భువి. ౧౪
కృతదారాః కృతాస్త్రాశ్చ సధనాస్ససుహృజ్జనాః,
శుశ్రూషమాణాః పితరం వర్తయంతి నరర్షభాః. ౧౪౹
(కాలేకాలే తు నీతిజ్ఞాస్తోషయంతో గురుం గుణైః,)

కస్యచిత్త్వథ కాలస్య రాజా దశరథస్సుతమ్,
భరతం కైకయీపుత్ర మబ్రవీద్రఘునందనః. ౧౫

అయం కేకయరాజస్య పుత్రో వసతి పుత్రక,
త్వాం నేతుమాగతో వీర యుధాజిన్మాతులస్తవ. ౧౬

ప్రార్థితస్తేన ధర్మజ్ఞ మిథిలాయా మహం తథా,

ఆరాజగృహంబుననుండుజనులును జాలసంతసించిరి; రాజయిన దశరథుండును తనయింటనుండువారిచే గంధాదులఁ జక్కఁగాఁ బూజింపఁబడెను.

కౌసల్యయుఁ, సుమిత్రయుఁ, మంచినడుముగల కైకేయియు మున్నుగాఁగల రాజస్త్రీలందఱును గోడండ్ర నుపచారముచేసి లోనికిఁ గొనిపోవుటయందాసక్తలయిరి. ౧౦౪

అంత రాజభార్యలు మహాభాగ్యురాలగుసీతను ప్రశస్తమగుకీర్తిగలయూర్మిళను, కుశధ్వజునికూఁతుల నిద్దఱను లోనికిఁ గొనిపోయిరి. ౧౧౪

ఆకోడండ్రందఱును మంగళకరంబులగు నాశీర్వచనములను(నలంకారములను) బొంది పట్టుబట్టలఁగట్టుకొని గృహదేవతా విగ్రహంబులఁబూజించిరి.

అప్పుడు రాచకొమార్తెలందఱును నమస్కరించి కుబేరుని యింటికి సరివచ్చు తమతమగృహంబుం బ్రవేశించి గోవులను, ధనంబులను, ధాన్యంబులను బ్రాహ్మణోత్తములంబూజించి రహస్యంబునందుఁ బెనిమిటులతోఁగూడి క్రీడించుచుండిరి. ౧౩౪

మహాత్ములయి పరాక్రమంబున భూలోకంబులో నెచ్చటను సాటిలేనివారలై వివాహంబాడి యస్త్రంబుల నేర్చికొని ధనంబుగలిగి స్నేహితులంగూడి మెలంగుచుఁ బురుషశ్రేష్ఠులును రాజనీతి నెఱింగినవారునగు రామలక్ష్మణభరతశత్రుఘ్నులును దండ్రికి శుశ్రూష సేయుచు సర్వకాలంబులం దండ్రిని గుణంబులచే సంతోషపఱచుచుఁ దండ్రియాజ్ఞ మేరకుం బ్రవర్తించుచుండిరి.

అంతఁ గొంతకాలమయిన పిమ్మట రఘువంశమునం బుట్టినవారల నానందింపఁజేయు దశరథమహారాజు కైకేయికొడుకయిన భరతుఁజూచి యిట్లని చెప్పెను. ౧౬

పరాక్రమశాలివగు చిన్నికొమరుండవయిన భరతుఁడా! కేకయరాజు కొడుకును నీకు మేనమామ యగు యుధాజిత్తు నిన్ను గొనిపోవుటకై వచ్చియున్నాఁడు. ౧౭

భరతుఁడా! నీవు సమస్తధర్మంబులును దెలియుదును; ఆయుధాజిత్తు

ఋషిమధ్యే తు తస్య త్వం ప్రీతిం కర్తుమిహార్హసి. ౧౮

శ్రుత్వా దశరథస్యైతద్భరతః కైకయీసుతః,
అభివాద్య గురుం రామం పరిష్వజ్య చ లక్ష్మణమ్. ౧౯
గమనాయాభిచక్రామ శత్రుఘ్న సహిత స్తదా. ౧౯½
ఆపృచ్ఛ్య పితరం శూరో రామం చాక్లిష్టకారిణమ్,
మాతౄశ్చాపి నరశ్రేష్ఠశ్శత్రుఘ్నసహితో యయౌ. ౨౦½

గతే తు భరతే రామో లక్ష్మణశ్చ మహాబలః,
పితరం దేవసంకాశం పూజయామాసతు స్తదా. ౨౧½
పితురాజ్ఞాం పురస్కృత్య పౌరకార్యాణి సర్వశః,
చకార రామో ధర్మాత్మా ప్రియాణి చ హితాని చ. ౨౨½

మాతృభ్యో మాతృకార్యాణి కృత్వా పరమయన్త్రితః,
గురూణాం గురుకార్యాణి కాలేకాలేఽన్వవైక్షత. ౨౩½

ఏవం దశరథః ప్రీతో బ్రాహ్మణా నైగమా స్తదా,
రామస్య శీలవృత్తేన సర్వే విషయవాసినః. ౨౪½

తేషామతియశా లోకే రామస్సత్యపరాక్రమః,
స్వయమ్భూరివ భూతానాం బభూవ గుణవత్తరః. ౨౫½

రామస్తు సీతయా సార్ధం విజహార బహూనృతూన్,
మనస్వీ తద్గత స్తస్యా నిత్యం హృది సమర్పితః. ౨౬½

నన్ను మిథిలయందె యట్లు ఋషులందఱు వినఁ బ్రార్థించెను. నీవిప్పు డతనికి సంతోషము గలుగునట్లు నడువుమని దశరథుఁడు భరతునకుఁ జెప్పెను. ౧౮

కైకేయికొడుకయిన భరతుండు దశరథుండు సెప్పిన యీమాటనువిని యప్పుడు తండ్రియగు దశరథునకును రామునకును నమస్కరించి లక్ష్మణుం గౌఁగిలించికొని శత్రుఘ్నుంగూడి పోవుటకు బయలుదేఱెను. ౧౯½

యుద్ధమునందు భయపడనివాఁడును, బురుషశ్రేష్ఠుఁడునగు భరతుఁడు శత్రుఘ్నునింగూడి తండ్రియగు దశరథుని, రాముని, దల్లులను వీడ్కొని పోయెను. ౨౦½

భరతుండు పోఁగానే యప్పుడు రాముండును మహాబలుండగు లక్ష్మణుండును దేవతలతో సరివచ్చు దశరథునిం బూజించుచుండిరి. ౨౧½

ధర్మాత్ముండగు రాముండు తండ్రియాజ్ఞ ననుసరించి పట్టణవాసిజనంబులకు మేలుగలిగించుచుఁ గీడు దొలఁగించునట్టి కార్యంబుల నన్నింటినిం జేయుచుండెను. ౨౨½

రాముఁడు మిక్కిలియుఁ శాస్త్రనియమమునకు బద్ధుఁడై తల్లులకుఁ జేయవలసిన కార్యములను దల్లులకుఁజేయుచు, గురువులకు జేయవలసినకార్యములను గురువుల కయ్యైకాలంబులం గనిపెట్టి చేయుచుండెను. ౨౩½

రాముం డిట్లు మంచిస్వభావంబును, మంచినడతయుఁ గలిగియుంటం జేసి దశరథుండును, బ్రాహ్మణులును, బట్టణవాసిజనంబులును, అట్లు ఆదేశంబుననుండు జనులందఱును సంతసించిరి. ౨౪½

అధికమయిన కీర్తిగలవాఁడును, సత్యపరాక్రముఁడు నగురాముఁడు ఆబ్రాహ్మణులు మొదలగు జనంబులకు భూతములకు బ్రహ్మదేవుఁడుంబోలెఁ బ్రపంచమందంతయు మిక్కిలియుఁ బ్రియుఁడయ్యెను. ౨౫½

మంచి మనంబుగలరాముఁడు సీతతోఁగూడ సీతయందే లీనమయియుండు మనంబుగలిగి యాసీతహృదయమందును ఎల్లప్పుడు ధ్యానింపఁబడువాఁడై పెక్కుఋతువులు క్రీడించెను. ౨౬½

ప్రియా తు సీతా రామస్య దారాః పితృకృతా ఇతి,
గుణాద్రూపగుణాచ్చాపి ప్రీతిర్భూయో ఽభ్యవర్ధత. ౨౭

తస్యాశ్చ భర్తా ద్విగుణం హృదయే పరివర్తతే,
అన్తర్గతమపి వ్యక్తమాఖ్యాతి హృదయం హృదా. ౨౮

తస్య భూయో విశేషేణ మైథిలీ జనకాత్మజా,
దేవతాభిస్సమా రూపే సీతా శ్రీరివ రూపిణీ. ౨౯

తయా స రాజర్షిసుతోఽభిరామయా
సమేయివానుత్తమరాజకన్యయా,
అతీవ రామశ్శుశుభేఽతికామయా
విభుశ్శ్రియా విష్ణురివామరేశ్వరః. 30

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే, శ్రీమద్వాల్మీకీయే,
చతుర్వింశత్సహస్రికాయాం సంహితాయాం, బాలకాణ్డే,
సప్తసప్తతితమస్సర్గః.

చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్,
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.
యదక్షరపదభ్రష్టం మాత్రాహీనం చ యద్భవేత్,
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోఽస్తుతే.

సీత రామునకు తండ్రియగు దశరథుండు కూర్చిన భార్యయగుటం జేసి ప్రియయయ్యెను. మఱియు సీతకుం గల వినయాదిగుణంబులవలనను సౌందర్యాది గుణంబులవలనను రామునకు సీతయందుఁ బ్రేమ యింకం బెఱిగినది.

సీతకు, రామునికి సీతయందుండుదానికి రెండింతలుగా ననురాగంబుండినది. రాముఁడు సీతమనంబున నతిగాఢముగానుండు తనయందలి యనురాగంబునుంగూడ బుద్ధిబలంబున చేష్టితంబులమూలంబునఁ దెలిసికొనుచుండెను.

మిథిలానగరంబునఁ బుట్టుటంజేసి సాధారణముగా మిథిలయందు వసించుజనుల కుండునట్లు ప్రసిద్ధంబయిన పరులయింగితంబు గ్రహించుటయందు సామర్థ్యంబు గలదియు, జనకునికూఁతు రగుటవలన సహజముగా పాండిత్యంబు గలదియు, సౌందర్యంబున దేవతలతో సాటి సేయఁదగినదియును, జనులకుఁ జూడఁదగి యుండుటకై యాకారంబు వహించియుండు లక్ష్మీదేవి యనందగియుండు తనయభిప్రాయంబును దెలిసికొనుటకన్న హెచ్చుగా రాముండు తనయందుఁ బ్రేమగలిగియుండుటం దెలిసికొనుచుండెను. ౨౯౪

మహారాజుపుత్రుండైన యారాముండు సౌందర్యవతియు, మిక్కిలియు ననురాగముగలదియును, మహారాజుకూఁతురునగు సీతంగూడి మహాలక్ష్మిం గూడిన విష్ణుదేవుఁడుంబోలెఁ బ్రకాశించెను. ౩౦౪

ఇది శ్రీవాల్మీకిమహర్షిప్రోక్తంబును, ఆదికావ్యంబును, చతుర్వింశత్సాహస్రిక సంహితారూపంబు నగు శ్రీరామాయణమందు బాలకాండమున

డెబ్బదియేడవసర్గము.

బాలకాండము ముగిసెను.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1963

సంస్కృతగ్రంథములు

ఇతిహాస పురాణములు

		ప్రతి 1-కి రు.	న.పై.
బాలరామాయణము, పెద్దచ్చు	...	0	13
„ సటీక	...	0	31
శ్రీమద్వాల్మీకిరామాయణము, మూలము			
„ బాలకాండము „	...	2	50
„ అయోధ్యాకాండము „	...	4	50
„ అరణ్యకాండము „	...	3	00
„ కిష్కింధాకాండము „	...	3	00
„ సుందరకాండము „	...	3	50
„ యుద్ధకాండము „	...	5	00
„ ఉత్తరకాండము, రఫ్ ప్రతి	...	2	00
శ్రీమద్రామాయణము, ఆంధ్రతాత్పర్యసహితము			
అయోధ్యాకాండము „	...	7	50
అరణ్యకాండము „	...	5	00
కిష్కింధాకాండము „	...	5	00
సుందరకాండము „	...	6	50
యుద్ధకాండము „	...	10	50
ఉత్తరకాండము „	...		అచ్చు
అధ్యాత్మరామాయణము, మూలము	...	2	50
„ ఆంధ్రటీకాతాత్పర్యసహితము		13	50
శ్రీరామోదన్తమ్	...	0	25
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	1	00
కార్తీకమాహాత్మ్యము (స్కాందము) తాత్పర్యము	...	2	00
గయామాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	75

గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్ర తాత్పర్యసహితము		అచ్చు
జగన్నాథమాహాత్మ్యము, తెనుఁగువచనము ...		అచ్చు
ధనుర్మాసమాహాత్మ్యము, సాంధ్ర తాత్పర్యము ...	0	25
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, సాంధ్ర తాత్పర్యము	5	00
భవిష్యపురాణము - బ్రాహ్మపర్వము, ఆంధ్ర తాత్పర్యసహితము		అచ్చు
సింహాచలక్షేత్ర మాహాత్మ్యము, తెనుఁగువచనము ...	0	50

వైదికగ్రంథములు

అమావాస్యాతర్పణము ...	0	19
అభిశ్రవణమ్ ...	0	50
ఆపస్తంబగృహ్యసూత్రములు ...	0	25
ఆపస్తంబప్రవరకాండము ...	0	25
ఆశ్వలాయనప్రవరకాండము ...	0	25
ఆంధ్రద్రావిడసంధ్యావందనము ...	0	25
ఋగ్వేదదేవతార్చన, బ్రహ్మయజ్ఞము, సస్వరము ...	0	25
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము (ఆశ్వలాయనము), చిన్నసైజు	0	50
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శమ్ ...	3	50
ఋగ్వేదసంధ్యావందనము, సటీక ...	0	25
తిథిమంత్రములు, (ఆరాధ్యులది) ...	0	25
తైత్తిరీయ ఆరణ్యకోపనిషత్తులు, పితృమేధము, మంత్ర పన్నములు సహా, సస్వరము ...	3	00
దేవతార్చన ...	0	13
నవగ్రహారాధనమ్ ...		అచ్చు
పంచసూక్తములు, సస్వరము ...	0	25
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, సస్వరము ...	1	25
పంచోపనిషత్తులు, బ్రహ్మమేధసహితము ...	0	37
పితృతర్పణము, చిన్నసైజు ...	0	19
పుదూరుద్రావిడసంధ్యావందనము ...	0	25

		ప్రతి 1-కి రూ.	న.పై.
బ్రహ్మయజ్ఞము	...	0	25
మంత్రప్రశ్నములు, సస్వరము	...		అచ్చు
మంత్రపుష్పము, సటీక	...	0	13
మహాన్యాసము, సస్వరము	...	1	50
ఉపాకర్మ ప్రయోగః	...	0	50
యజ్ఞోపవీతధారణవిధి	...	0	15
యజుర్వేదసంధ్యావందనభాష్యము	...	1	29
యజుర్వేదసంధ్యావందనము, సస్వరము	...	0	25
,, సంధ్యావందనము, పురుషసూక్త శ్రీసూక్తములు, ఆంధ్రటీకాసహితము	...	0	50
,, ఆబ్దికమంత్రములు	...	1	25
యాజుషపూర్వప్రయోగచంద్రిక, సస్వరము	...	7	00
రుద్రము, సస్వరము	...	0	25
రుద్రాధ్యాయము, భాష్యము, సాంధ్రటీక	...	2	50
వైదికమతచరిత్రము, శ్రీగోపరాజు వైకుంఠరావుగారిది		3	50
శ్రీవైష్ణవాహ్నికము	...	0	50
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము	...	0	50
వ్రతరత్నాకరము, ప్రథమభాగము	...	1	50
,, ద్వితీయభాగము	...	3	00
వేదమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	13
వేదములోని వ్యవసాయము	...	0	13
శ్రుతిరత్నమాలికా, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	25
సత్యనారాయణవ్రతకల్పము, తాత్పర్యసహితము	...	0	75
సూర్యనమస్కారము, చిన్నసైజు	...	0	25
సూర్యనమస్కారపటము	...	1	00

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

పోస్టుబాక్సు 1372. 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి-1.

BCI

V.R. NARLA MEMORIAL LIBRARY

BC
AOUA1OUB107

సంస్కృతగ్రంథములు

ప్రతి 1-కి రు. పై.

శ్రీమద్వాల్మీకిరామాయణము, మూలము

బాలకాండము	2-50	సుందరకాండము	3-50
అయోధ్యాకాండము	4-50	యుద్ధకాండము	5-00
అరణ్యకాండము	3-00	ఉత్తరకాండము, రఫ్	2-00
కిష్కింధాకాండము	3-00		

శ్రీమద్రామాయణము, ఆంధ్రతాత్పర్యసహితము

అయోధ్యాకాండము	7-50	సుందరకాండము	6-50
అరణ్యకాండము	5-00	యుద్ధకాండము	10-50
కిష్కింధాకాండము	5-00	ఉత్తరకాండము	అచ్చు.

వాల్మీకిరామాయణము, తెనుఁగువచనము

బాలకాండము	2-50	సుందరకాండము	3-00
అయోధ్యాకాండము	3-00	యుద్ధకాండము	9-00
అరణ్యకాండము	2-50	ఉత్తరకాండము	3-50
కిష్కింధాకాండము	2-50		

భాస్కరరామాయణము, పద్యకావ్యము ...	12-00
అధ్యాత్మరామాయణము, మూలము ...	2-50
,, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ...	13-50
తులసీదాసురామాయణము, వచనము ...	15-00
కార్తీకమాహాత్మ్యము (స్కాందము) తాత్పర్యసహితము	2-00
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, సాంధ్రతాత్పర్యము	5-00

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, చెన్నపురి-1.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	**AOUA104B107**
పుస్తకం పేరు	శ్రీమద్రామాయణాంతర్గతబాలకాండము
తారీఖు	**31 December 2025**
ముందు అట్ట	[illegible]
వెనుక అట్ట	[illegible]
మొత్తం పేజీలు	547
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	CI, 48 (b), 188 (b)
లేని పేజీలు	
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	BUJJI
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good

[illegible]

464 (b), BCI